శ్రీరామ శ్శరణమ్ మమ

శ్రీ

రామాయణ సారోద్ధారము

ఉత్తరకాండము - ప్రథమభాగము

(ఆంధ్ర తాత్పర్యసహితము)

పండిత పరిష్కృతము

ఈ గ్రంథ గ్రథనకర్తలు :

పౌరాణిక విశారద, రామాయణ సుధాసాగర, అభినవ
వాల్మీకి, విద్వన్మకాగ్రేసర, బాలసరస్వతి,
కాశీపండిత యిత్యాది బిరుదాంకితులు

బ్రహ్మశ్రీ పులుకుట్ల నరసింహావధానీ పాకయాజీ గారు

దేవీ పబ్లికేషన్స్

గవర్నర్ పేట :: విజయవాడ-2.

[illegible]

రు. 5-00

"రామాయణ ప్రవచన విరించి"
శ్రీ టి.వి. నారాయణరావు గారికి,
నమస్సులతో,
మైలవరపు రామమూర్తి
c/o రామలక్ష్మి
209 శ్రీనివాస
రాజమహేంద్రవరం-5
31-12-2016

శ్రీరామ శ్శరణం మమ

చతుర్వింశత్యార్ష రామాయణ గుణోపసంహారాత్మక మగు

శ్రీ రామాయణ సారోద్ధారము

ఉత్తరకాండము

ఆంధ్ర తాత్పర్యయుత ప్రథమ భాగము



ఈ గ్రంథకర్త

(1) పౌరాణిక విశారద (2) రామాయణ సుధాసాగర (3) అభినవవాల్మీకి
(4) విమర్శకాగ్రేసర (5) బాల సరస్వతి ఇత్యాది బిరుదాంకితులును,
శ్రీ కాశీ పండితులునగు

బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానీ పాకయాజీగారు

(రామాయణశాస్త్రులు గారని ప్రసిద్ధి)

ఆంగ్లేయ 1969 సంవత్సరమునాటికి 77 సంవత్సరముల వయోవృద్ధులు.

చిత్రకూటాశ్రమం - కృష్ణలంక - విజయవాడ-2.

సర్వస్వామ్యములు గ్రంథకర్తగారివి.

కాపీరైటు రిజిష్టర్డు]

[వెల రు. 15-00

ఈ గ్రంథ ముద్రణకై

ధన సాహాయ్య మొనరించిన శ్రీరామభక్తులు

1. బ్ర॥ ములుకుట్ల నరసింహావధానీ శర్మా పాకయాజీ గారి ధర్మపత్ని చి॥ సౌ॥ కీ. శే. శ్రీమతి సీతారామమ్మగారి పేరిట ఆమె భర్త ఇచ్చినది — రు. 558-00
2. శ్రీమతి హేమలత, శ్రీ శేషగిరి రావు గార్లును, వారి కుమార్డు చిరంజీవి అకాసు మిల్లి శరత్ బాబున్ను — రు. 553-00
3. శ్రీమతి పువ్వుల రత్నమాల గారును, ఆమె కుమారుడు చి॥ పువ్వుల సాయిసుబ్రహ్మణ్యేశ్వర రావున్ను — రు. 558-00
4. శ్రీయుత మద్దాల నాగరాజన్ గారును, వీరి భార్య శ్రీమతి సౌ॥ వరలక్ష్మమ్మగారున్ను — రు. 553-00
5. చి. వీరమల్లు సీతారామమ్మగారు — రు. 558-00
6. గం. ఓరుగంటి శ్రీలక్ష్మమ్మగారు — రు. 116-00
7. గం. చలివేంద్ర ఆదిలక్ష్మమ్మగారు — రు. 116-00
8. చి. దాసరి బుల్లెమ్మగారు — రు. 116-00

ఈ పైవారందరికిని సాంగసపరివార చిన్మయ శ్రీ సీతారామచంద్రమూర్తి ఇహపర సౌఖ్యముల నొసగుగాక.

ఇట్లు

గ్రంథకర్త

ములుకుట్ల నరసింహావధానీశర్మా పాకయాజీ

ఆంధ్ర తాత్పర్యసహిత శ్రీ రామాయణ సారోద్ధార

ఉత్తరకాండ ప్రథమభాగ భూమికా

విషయసూచిక

****

	పేజీనుండి	పేజీవరకు
1. సర్వవందితాభిప్రాయములు	1	24
2. ఉత్తరకాండ భూమిక	1	9
3. రామాయణ మనగా సాక్షాద్వేదమే యగును	10	19
4. రామాయణ శబ్ద నిర్వచనము	20	21
5. శతకోటి రామాయణ గ్రంథ విభాగ విస్తారము	22	25
6. శ్రీ మద్వాల్మీకి రామాయణోత్తరకాండ స్వరూప నిర్ణయము	26	39
7. శ్రీమద్వాల్మీకి రామాయణ స్వరూప నిర్ణయము	40	47
8. శ్రీ రామనామ మాహాత్మ్యము	48	51
9. శ్రీరామచంద్రుని దేవీ స్వరూపత్వ నిరూపణము	52	59
10. శ్రీరామచంద్రుని శివస్వరూపనిరూపణము	60	63
" శ్రీదేవీ తత్త్వోపన్యాసము	64	65
" పూర్వపక్షము	66	72
" సిద్ధాంతము	72	113
" శ్రీ విద్యారామ మహోపాదుకోపాసనదీక్ష విధానము	114	147
11. శ్రీరామ మంత్రమే సర్వ మంత్రాత్మక మని నిరూపించుట	148	150

12. శ[illegible]మార్గ, శ్రీరామోపాసనము	151	155
13. శ్రీరామావతార ప్రాశస్త్యము	156	159
14. శ్రీరామచంద్రుడరణ్యవాస కాలమున మాంస		
ము భక్షించలేదు అని నిరూపించుట.	161	247
15. శ్రీరామనామ తారకత్వ వివేచనము	249	255
16. శ్రీరామ పంచోపనిషన్మయ విగ్రహత్వ నిరూ		
పణము	255	267
18. అధ్యాత్మ, వాల్మీకి రామాయణములలో నేది మొదటి		
దను నిర్ణయము	267	275
19. లంకా రావణాది శబ్దముల నిరుక్తి	275	287
20. ఉత్తరకాండ శబ్దార్థ నిర్వచనమును - దాని ప్రయోజన		
నిరూపణమును	287	295
21. కావ్య ప్రశంస	297	307
22. శ్రీ వాల్మీకి రామాయణమందు శ్రీరామచంద్రునకును		
సీతాదేవికిని గల సర్వజ్ఞత్వాది నిరూపణము	307	331
23. శ్రీరామచంద్రు డయోనిజ సంభవు డని నిరూ		
పించుట	333	341
24. ఇక నీ గ్రంథకర్త చేయు విజ్ఞప్తి	341	348

335 పేజీనుండి 427 పేజీవరకు వేద రామాయణము

1 వ పేజీ నుంచి 7 వ పేజీ వరకు వేదరామాయణ . 11

తప్పొప్పుల పట్టిక

శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణ వైభవము

(మూడవమారు 1 వ పేజీ నుండి)

1 వ సర్గ. శివప్రసన్నాత్మకము	1	11
2 వ సర్గ. సప్తర్షి సందేశము	12	35
3 వ సర్గ. హైమవతీ పరమేశ్వర దివ్య కల్యాణ		
వైభవము	36	59

ఉత్తర కాండము - ప్రథమ భాగము

1 వ సర్గ. పట్టాభిషేకానంతర శ్రీరామ రాజ్య వైభవము	61	79
2 వ సర్గ విహంగమ గీతములు - శ్రీరామ నిత్యాను		
ష్ఠాన ప్రవర్తనాదులును	80	99
3 వ సర్గ. సీతారామాంజనేయ సంవాదమును,		
శ్రీరామహృదయమును, తారక యోగా		
ఒమనస్క విభాగమును	100	144
4 వ సర్గ. హనుమత్కృత శ్రీరామ స్తోత్రము	145	150
" వానర రాక్షసాదుల విసర్జనము	150	151
" పార్వతీదేవి శ్రీరామ ప్రవర్తనమును గూర్చి		
ప్రశ్నించుట - పరమేశ్వరుడు చెప్పనారం		
భించుట.	152	153
" శ్రీరామకృత గంగాది పూజనము కీకట		
దేశ సముద్ధరణము	154	156

„	కుంభోదర సమాగమము	158	160
5 వ సర్గ.	శ్రీరామచంద్రుని తీర్థయాత్రయు - అశ్వమేధయాగ ప్రారంభమును	161	175
6 వ సర్గ.	అశ్వమేధయాగ నిర్వహణము-శంకరాదిద్విజుల సత్కారము, సాకేతమందు శ్రీరామ సుఖావాసము-	176	191

శ్రీరామశ్శరణం మమ.

శ్లో॥ యం శైవాస్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి వేదాంతినః
బౌద్ధా బుద్ధ ఇతి ప్రమాణపటవః కర్తేతి నైయ్యాయికాః
అర్హన్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః
సోఽయంనో విదధాతు వాంఛితఫలం శ్రీరామచంద్రో హరిః॥

శ్రీరామనామ సంకీర్తనం.

1. కీర్తన జంఝూటిరాగః — ఆదితాళం

పిబరే రామరసం హే రసనే పిబరే రామరసం॥
దూరీకృతపాతక సంసర్గం। పూరిత నానావిధ ఫలవర్గం।
జననమరణ భయశోకవిదూరం। సకలశాస్త్రనిగమాగమసారం
పరిపాలిత సరసిజ గర్భాండం। పరమ పవిత్రీకృత పాషండం॥
శుద్ధపరమహంసాశ్రమగీతం। శుకశౌనక కౌశిక ముఖ పీతం॥

2. కీర్తన సురటరాగం — ఆదితాళం.

చేతః శ్రీరామం - హే చింతయ - జీమూత శ్యామం
అంగీకృత తుంబురు సంగీతం। హనుమద్గవయ గవాక్షసమేతం।
నవరత్నస్థాపిత కోటీరం నవ తులసీదళ కల్పితహారం॥
పరమహంస హృద్గోపురదీపం। చరణదళిత మునితరుణీశాపం॥

3. అఠాణారాగః — ఆదితాళం.

ఖేలతి మమ హృదయే - రామః - ఖేలతి మమ హృదయే
మోహమహార్ణవ తారక కారీ। రాగద్వేష ముఖాసురమారీ॥
శాంతివిదేహ సుతాసహచారీ। దహరాయోధ్యానగరవిహారీ॥
పరమహంస సామ్రాజ్యోద్ధారీ। సత్యజ్ఞానానంద శరీరీ॥

శ్రీరామశ్శరణం మమ

శ్రీ చిత్రకూటాశ్రమ చిన్మయ శ్రీరామ ప్రార్థనాష్టకమ్.

శ్లో॥ భాస్కరం భగవతిం సర్వజ్ఞం కేశవం
గణపతిం పంచధాగణ్యమానం హరిం
నిర్గుణం నిర్మలం నిత్య సత్యం భజే
చిత్రకూటాలయం చిన్మయం రాఘవం॥ 1

శ్లో॥ సచ్చిదానంద మాత్రాత్మ కూటస్థకం
సాక్షిణం చేశ్వరం వాసుదేవం పరం
సద్ధిరణ్యాత్మకం స్వచ్ఛజీవం భజే॥చిత్ర॥ 2

శ్లో॥ ఆదినారాయణం అఖిల విశ్వాత్మకం
బ్రహ్మదేవం హరిం సర్వజ్ఞం చిద్ఘనం
వ్యూహరూపాత్మకం వైభవంతం భజే॥చిత్ర॥ 3

శ్లో॥ మత్స్య కూర్మాత్మకం మహిత వారాహకం
నారసింహం వటుం సవ్య త్రైవిక్రమం
భార్గవం రాఘవం బాలకృష్ణం భజే॥చిత్ర॥ 4

శ్లో॥ బుద్ధ కల్క్యాత్మకం భూతభవ్యప్రభుం
అర్ధ నారీశ్వరం కనకదుర్గాత్మకం
కృష్ణవేణీనదీం విష్ణుమీశం భజే॥చిత్ర॥ 5

శ్లో॥ మాయయామానుషం స్వీయచిన్మాత్రకం
సార్వభౌమం శివం సర్వ దేవాత్మకం
సర్వదం ముక్తిదం సత్యరూపం భజే॥చిత్ర॥ 6

శ్లో॥ శంఖినం చక్రిణం శార్ఙ్గ పంచాయుధం
భక్తిముక్తిప్రదం భక్తపాలం హరిం
భూషణైర్భూషితం పుణ్యరాశిం భజే॥చిత్ర॥ 7

శ్లో॥ విజయవాట్యంతరే విదిత కృష్ణాతటే
చిత్రకూటాశ్రమే శ్రీనృసింహార్చితం
సాంగదేవైర్యుతం సగుణ రామం భజే॥చిత్ర॥ 8

ఇతి శ్రీరామ ప్రార్థనాష్టకం సంపూర్ణం - హరిః ఓం తత్సత్.
సర్వం సాంగసపరివార చిన్మయ శ్రీరామచంద్రార్పణమస్తు.

"శ్రీరామ శ్శరణం మమ"

పండితాభిప్రాయములు

శ్రీమత్పౌరాణిక విశారద, రామాయణ సుధాసాగర, అభినవవాల్మీకి, విమర్శకాగ్రేసర, బాలసరస్వతీ-ఇత్యాది బిరుదావళీవిరాజమానులును ఇటీవల శ్రీపరాభవనామ సంవత్సర అధికశ్రావణమాసము మొదలుకొని ఒకమండలము రోజులు శ్రీకాశీక్షేత్రమందు శ్రీరామాయణ సారోద్ధారప్రవచనము గావించి అచ్చటగల పండితబృందముచే సత్కరింపబడిన కాశీ పండితులునగు బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానీ పాకయాజిగారికి లోగడ శ్రీరామాయణ సారోద్ధార షట్కాండములం దుదహరింపబడినవిగాక ఇంకనుగల పండితాభిప్రాయములను హిందీ, ఇంగ్లీషు, సంస్కృత, నాగరాక్షరముల యందున్నవాటిని క్లుప్తపరచి, వ్రాసి వాటిని నే నీ శ్రీరామాయణ సారోద్ధార ఉత్తరకాండ భూమికాదియందు ప్రకటించుచున్నాను. మహద్భ్యో నమః.

ఇట్లు
బుధజనవిధేయుడు,
చిట్టి పురుషోత్తమ సోమయాజీ
సిద్ధాంతకల్పవల్లీ, సిద్ధాంతదర్శనము, పరమార్థసారము, అద్వైతమకరన్దము మొదలగు
గ్రంథానువాదకుడు.

1. నెల్లూరు, వేదసంస్కృతకళాశాల యందు గల పండితోత్తమ బృందమువారి పండితాభినందన పత్రికాసారము

(6-9-39)

శ్లో॥ ములుకుట్లాఖ్యే మహతివిమలే వంశకే పావనేస్మిన్
ఉద్భూతోయం కవికులగళాలంకృతో దోషహీనః
ముక్తాహారం సుజనశ్రవణానందదం సత్యసారం
నానారామాయణమథనజం నిర్మమే గ్రంథ మేకం.

శ్రీమ దభినవ వాల్మీ క్యా ద్యనేక బిరుదభూషణైః బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానిభిః సంగ్రథిత శ్రీరామాయణ సారోద్ధారాఖ్య గ్రంథ మామూలం శ్రీమద్రామాయణ సందిగ్ధార్థనివారకత్వేన, అపూర్వార్థప్రకాశకత్వేన, నాతి విస్తృతత్వేనచ- సర్వేషాం నితరా మానంద మాదధాతి.

1. బ్ర. శ్రీ గా. హనుమచ్ఛాస్త్రీ, ప్రధానోపాధ్యాయః
2. ,, వఝల గురుమూర్తిశాస్త్రీ, జ్యోతిషోపాధ్యాయః
3. యన్. యన్. హరిహరశాస్త్రి, ఫస్టుఅసిస్టెంటు
4. ,, వై. ఆంజనేయశర్మా, రీసర్చిస్కాలర్
5. ,, పి. నరసింహశాస్త్రీ, ఆయుర్వేదాచార్యః
6. ,, శింగరాజు వేంకటేశ్వరశాస్త్రీ, సాహిత్యాచార్యః
7. ,, అ. కృష్ణమూర్తి ఘనపాఠీ, సలక్షణవిద్వాన్,
యజుర్వేద ప్రధానాధ్యాపకః.

2. బ్ర. శ్రీ ఇంకొలను సుబ్బరామ శాస్త్రిగారు

నెల్లూరు, 27-7-39

భోః! ములుకుట్లాన్వవాయ క్షీరవారాసి సుధాకరాః, నృసింహావధానినః భవద్భి స్సంగ్రథిత శ్రీరామాయణ సారోద్ధార నామక గ్రంథో మ యావలోకితః సమ్యక్తరాం ప్రతిభాతి.

---

3. విక్రమసింహపురీవాస్తవ్యై స్సమర్పితం వినతిపత్రమ్

10-7-38

భోః, పండితప్రవర ములుకుట్ల నరసింహావధానినః ! అస్మన్నగరవాసి తపోవిశేషపరిణామశామ్యాయ మస్మన్నగర మాగత్య శ్రీమదాంజనేయదేవాలయాంత ర్విరాజమాన శ్రీ శివరామకృష్ణ భజనమందిరే శ్రీరామాయణ సారోద్ధారగ్రంథం ప్రావోచత. శ్రీరామచంద్ర కథాసుధారసోఽయ మస్మాభి ర్బహుభ్యః పండితేభ్యః శ్రవణాంజలిపుటైః పీత ఏవ. ఏతాదృశానాం భవతాం చంద్రస్య జీర్ణవస్త్రతంతు మివ నతిశతీ సమర్పయామః.

---

4. మహేశ్వరం వీరాచార్యకవిగారు, కంకిపాడు

7-7-47

రామాయణశాస్త్రిలుగా రని ప్రఖ్యాతిగాంచిన బ్రహ్మ ములుకుట్ల నరసింహావధానిగారు ప్రవచనము గావించి శ్రీరామాయణసారోద్ధారమును వింటిమి. దానిచే నామిత్రు కిట్లు మనవిచేయుచున్నాను. దానిని మీ రవధరించి నన్ను దీవించుడు.

సీ॥ ఉభయభాషలలోన నుత్తీర్ణులై గొప్ప
శాంతమూర్తులునైన శాస్త్రిగారు
వేదమంత్రాభ్యాస విధివత్ప్రవర్తన
సాధనలెరిగిన శాస్త్రిగారు
ఇతరభాషాజ్ఞానవిద్య లభ్యాసించి
సత్యమేదో తెలుపు శాస్త్రిగారు
కలిగినదానితో కడుతృప్తినొందిన
సజ్జనమూర్తి శ్రీ శాస్త్రిగారు
శౌరిశ్రీపాదభక్తుడు శాస్త్రిగారు
సకలలోక మెరిగినట్టి శాస్త్రిగారు
సంతతానంద నరసింహశాస్త్రిగారు
శాస్త్రపద్ధతి నడచెడి శాస్త్రిగారు!

——

5. బందరు శ్రీ నాగేశ్వరాలయు భక్తబృందము

15-5-54.

ఉ. వక్తవుగా చెలంగుటయొ, భావముస్పష్టముగా వెలార్చుటో
యుక్తులసొంపునింపి సమయోచితహాస్యములన్వచించుటో
భక్తిని ముంచుటో భవదుపాసిత దైవబలంబొ పురా
ణోక్తుల నేమహత్వ మిక నున్నదొ తెల్పు నృసింహధీమణీ!

ఉ॥ పుట్టకమున్నె నేర్చితివొ, పుట్టినమీదట నేర్చినాడవో
మెట్టిన దేశదేశముల మేటిరహస్యములన్ గ్రహించియె
ట్టెట్టి విచిత్రముల్ విన వచింతువు నిత్యపురాణగాధలన్
దిట్ట! త్వదీయ వాగ్ఝరులు తేనియవాకలుగా స్రవింపగన్॥

సీ॥ వేదాంతవీధుల విహరింపగా జేసి,
యుత్సాహమున ముంతు వొక్కమాటు
వైరాగ్యసీమ గన్పరచి యీజగమెల్ల
నుత్తదే యనిపింతు వొక్కమాటు
భక్తిభూమికలందు పర్యటింపగ జేసి
యున్మత్తులను జేతు వొక్కమాటు
హాస్యవారిధి నోలలాడించు నెడ కడు
పుబ్బగా నవ్వింతు వొక్కమాటు

సారమొలికింతు వొకట నిస్సారజగతి
సమయ సముచిత వివిధరసప్రసంగ
రుచుల దనియించి మము కృతార్థులనొనర్చు
శ్రీనృసింహార్య తే నమస్తే మహాత్మా !

6. బ్ర. శ్రీ కలగ ఆంజనేయశాస్త్రిగారు

కంకిపాడు, 7-8-47

విజయోక్తి

శ్లో॥ ములుకుట్ల మహావంశ సంభవస్య మహౌజసః।
విజయోక్తి మహం వక్ష్యే శ్రీ నృసింహావధానినః॥

ఉ॥ శ్రీములుకుట్లవంశ్య కవిశేఖరసన్నుత నారసింహ వి
ద్యామహితాత్మ నీవు కడుధన్యుడవయ్యును నెల్లవేళలన్
రామకథాసుధారసము ప్రాజ్ఞులు మెచ్చ సభాస్థలంబులన్
పామరసజ్జనాళి కిడి భవ్యుల జేసితివయ్య ధీమణీ!

గీ॥ మా॥ శంకరానందమైనట్టి కంకిపురిని
సప్తసప్తాహ మను దాని సంస్మరించి
దీక్ష నలుబదితొమ్మిదిదినము లుండి
భక్తసంతృప్తిగావించి ప్రబలినాడ
వనఘ ములుకుట్ల నారసింహావధాని!
అమల వాల్మీకిరామాయణాభిధాన
కావ్యమును లక్ష్యముగ నెంచి శ్రావ్యముగను
హాయి నిరువదినాల్గు రామాయణముల
గూర్చి యవధానివైతి వీ కుతలమందు॥

---

7. శ్రీ టి. కృష్ణన్‌గారు

ఆంధ్ర అసోసియేషన్ లైబ్రేరియన్, పూనా 23-12-65

బ్ర. శ్రీ ములుకుట్ల నరసింహావధానిగారికి నమస్కృతులు. తమచే పరిష్కృతమైన శ్రీరామాయణ సారోద్ధారమును మా సంఘమువారు చదివి ఆనందించెదరనియు, తద్ధర్మాచరణము చేయగలరనియు తమను మనవి చేయుచున్నాను. దానిచే నీ సంఘమువారు ధన్యు లగుదురు.

---

8. కవిప్రశంసా

ప్రొఫెసర్ కె. సెల్డనల్, మార్సై, పూనా

బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానినం ప్రతి నమస్కారపూర్వక మిదం ప్రశంసాశ్లోకం లిఖ్యతే। స్వీకురుధ్వమితి ప్రార్థ్యతే॥

శ్లో॥ వచస్సుధామయం కావ్యం పీత్వాహం తృప్తిమానసః
కృతజ్ఞోభిప్రశంసామి భవంతం కవిశేఖరం॥

---

9. శ్రీ రామాయణసారోద్ధార ప్రవచనాకాలక్షేప ప్రకటనము - కాశీ

శ్రీ వారాణసీక్షేత్ర నివాసశ్రోతలు
శ్రీరామతారక ఆంధ్రాశ్రమము-మానససరోవర స్థానము
కే దా ర ఘా ట్ - శ్రీ కా శీ.

(హిందీ-సంస్కృతాంగ్లభాషాపరివర్తనము.)

శ్రీ బాలసరస్వతీత్యాద్యనేక బిరుదావళీ విరాజమానులగు బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానీ పాకయాజిగారు యాత్రార్థమై శ్రీ కాశీక్షేత్రమున కరుదెంచి శ్రీరామతారక ఆంధ్రాశ్రమమున శ్రీరామచంద్రసాన్నిధ్యమందు ఒక మండలము దినములు శ్రీరామాయణసారోద్ధారప్రవచనమును గావించి శ్రోతలను సంతోషపరచిరి.

ఈ కాలక్షేపమునకు పర్యవేక్షక పండితమహాశయులీక్రింద నుదహరించిన కాశీవాసులు :

1. బ్రహ్మశ్రీ రాజేశ్వరశాస్త్రిగారు, ద్రవిడశ్రీ- కాశీరాజాస్థాన పండితులు- సాంగవేద పాఠశాలాధ్యక్షులు, బ్రహ్మఘాట్.
2. బ్ర. శ్రీ వి. యస్. రామచంద్రశాస్త్రిగారు, శ్రీ కాశీ హిందూయూనివర్సిటీ సంస్కృత మహావిశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్, శ్రీ శృంగేరీమఠాస్థాన మహావిద్వాన్, వి. హెచ్. యు. (కేదారఘాట్.)

3. బ్ర. శ్రీ వేదాంతం ఆంగీరసశాస్త్రిగారు, శ్రీ బిందుమాధవస్వామి మందిరాస్థాన పండితులు, పంచగంగాఘాట్.
4. శ్రీ మాధవచైతన్యబ్రహ్మచారిగారు, న్యాయమీమాంసాచార్య, వేదాంతశిరోమణి, విద్యావారినిధి, పి. హెచ్. డి. ముకుటేశ్వరమందిరం, సురాభాండేశ్వరస్వామివీధి.
5. బ్ర. శ్రీ సుబ్రహ్మణ్యఘనపాఠీగారు, సంస్కృతవిద్వాన్, హనుమాన్‌ఘాట్.
6. బ్ర. శ్రీ నారాయణఘనపాఠీగారు, హనుమాన్‌ఘాట్.
7. బ్ర. శ్రీ దేవర భట్టుశాస్త్రిగారు, తర్కవిద్వాన్, హనుమాన్‌ఘాట్
8. శ్రీ ద్వైత మధ్వాచార్యులుగారు, సంస్కృత విద్వాన్, రాఘవేంద్రమఠం.
9. బ్ర. శ్రీ రామనాథదీక్షితులుగారు, సంస్కృత విద్వాన్, బి. హెచ్. యు. చింతామణిగణపతిరోడ్డు, కేదార్‌ఘాట్.
10. బ్ర. శ్రీ రామచంద్రదీక్షితులుగారు, సంస్కృతవిద్వాన్, శుకదేవమఠము, హనుమాన్‌ఘాట్.
11. బ్ర. శ్రీ నారాయణశాస్త్రిగారు, హనుమాన్‌ఘాట్.
12. శ్రీ ద్వైత గోపాలాచార్యులుగారు, తృణదే ఉత్తరాది మఠం, హనుమాన్‌ఘాట్.
13. బ్ర. శ్రీ ఆర్. విశ్వనాథశాస్త్రిగారు, స్వామిమ్మైలై, హనుమాన్‌ఘాట్.
14. బ్ర. శ్రీ రామకృష్ణశాస్త్రిగారు, భజనమఠము.
15. బ్ర. శ్రీ నాగప్పగారు, **Personal Assistant to U. P. Govt. (Retd.)**, హనుమాన్‌ఘాట్.

16. బ్ర. శ్రీ చల్లా లక్ష్మణశాస్త్రిగారు, క్షేత్రపురోహితులు,
17. బ్ర. శ్రీ రాయవరపు విశ్వనాథశాస్త్రి క్షేత్రపురోహితులు,
18. బ్ర. శ్రీ జానకీరామజోషీగారు, క్షేత్రపురోహితులు,
19. బ్ర. శ్రీ సీతారామ జోషీగారు, క్షేత్ర పురోహితులు, అన్నపూర్ణాఘాట్.
20. బ్ర. శ్రీ పండిత గజాననజోషీగారు, క్షేత్రపురోహితులు,

తదితరశ్రోత లనేకమంది కలరు.

---

10. మాధవచైతన్య బ్రహ్మచారిగారు

కాశీపండితులు, న్యాయమీమాంసాచార్య,
వేదాంత శిరోమణి, విద్యావారినిధి, పి. హెచ్. డి.
ముకుటేశ్వరమందిరం, సురాభాండేశ్వర మందిరంపైను,
వారణాసి, 31—8—66.

శ్రీరామాయణ సారోద్ధార ప్రణేతృాన్ప్రతీదం మయాలిఖ్యతే॥

శ్లో॥ దృష్ట్వా పండితవర్య తావక కృతిః పుష్టా వచస్సంపదా
జుష్టా కావ్యగుణాదిభి ర్వ్యకవే హృష్టంచ మే మానసమ్
కష్టాచేద్భృశో దివ్యకావ్యరచనా దిష్ట్యా భవన్నిర్మితా।
వ్యాచష్టాం కిమయంచ మాదృశజనస్తాదృగ్విపశ్చిత్కృతౌ॥

శ్లో॥ నానారామచరిత్రజాతమసకృద్వ్యాలోడ్య సారోత్రహి।
పుష్పేభ్య స్సరఘేవ మధ్వివ మహాయత్నాత్సముద్ధారితః
యోవేదం చరితామృతం నిజహృది శ్రద్ధాన్వితో ధారయేత్
సంసారార్ణవదుఃఖతోఽపి పరమా ముద్ధారయేద్ధి ధ్రువం॥

11. బ్ర. శ్రీ వి. పూర్ణానందశర్మా, ఎం. ఏ.

ఈ పండితునిచే రచింపబడిన "మానవతాజారాహేపర్" అను గ్రంథమునకు యీ క్రింది పండితమహాశయులును ఇతరులును తమ యభిప్రాయముల నొసగి వీరిని గౌరవించిరి:

1) అనంత శ్రీ విభూషిత జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు, శ్రీ కాశీస్థ ఊర్ధ్వామ్నాయ సుమేరుపీఠాధీశ్వరస్వామీ శ్రీ మహేశ్వరానంద సరస్వతీ మహారాజ్, 2) మహామహోపాధ్యాయ, పద్మవిభూషణ శ్రీ గోపీనాథ కవిరాజ్ (ఎం. ఏ. డి. లిట్) గారు. 3) బొంబాయికిని, అస్సామునకును భూతపూర్వరాజ్యపాలశ్రీ శ్రీ ప్రకాశ్ గారు, 4) శ్రీ కాంతిప్రియ ద్వివేదీ లాలాబిహారీమిశ్ర వ్యాకరణ, ధర్మశాస్త్ర సాహిత్యాచార్య గారును, తదితర పండితులును మెచ్చిరి.

"శ్రీ కాశీక్షేత్రమందు కేదారఘాట్ సమీపమునగల శ్రీ రామతారకాంధ్రాశ్రమమున బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానీసోమయాజిగారిచే ప్రవచనము గావింపబడిన శ్రీరామాయణసారోద్ధార గ్రంథార్థమును శ్రవణము గావించు సౌభాగ్యము మాకు లభించినది. వీరు సాంగవేదాధ్యయనము గావించుటేగాక ధర్మశాస్త్ర, వేదాంత, కావ్య, పురాణములు వీరి పురాణశ్రవణమువలన శ్రోతలకు విశేషజ్ఞానప్రాప్తి కలిగినది. ఇరువదినాల్గు (24) ఆర్షరామాయణముల సారము తీసి శ్రీ రామాయణసారోద్ధార మను గ్రంథమును వీరు చక్కగా కూర్చిరి. దీనివలన రామాయణమందున్న సందేహము లన్నిటికిని సమాధానము చెప్పినట్లయినది. శీఘ్రముగ నీగ్రంథము నాగరలిపితో ముద్రితమగునట్లు చేయుమని భగవంతుని ప్రార్థించుచున్నాము. ప్రవచనముగావించిన పండితుల కనేక నమస్కృతులు.

12. బ్ర. శ్రీ గోసుకొండ వేంకట్రామశాస్త్రి

అయి భోః విద్వత్ప్రవరాః! పూజ్యతమాః, వేదశాస్త్రవిద్యానిదానాః, పౌరాణిక విశారదేత్యన్వర్థ బిరుదాంకితాః, ములుకుట్ల నరసింహావధానీపాకయాజినః!

శ్రుత మస్మాభిః పండిత గజాననజోషీమహోదయప్రభృతిభిః భవత్కృత శ్రీరామాయణసారోద్ధారప్రవచనమ్. అనవరతశ్రీరామసంకీర్తనమాధురీభూతియా అత్యంతపేశలయా వాచా భవదుచ్యమానం శ్రీ రా మ చ రి త మామూలాగ్రం మహానందేన శ్రుత్వా సఫలీకృత మస్మదీయ జన్మ. వేదవేదాంతధర్మశాస్త్రపురాణానిషు సర్వత్రాపి బహుముఖం త్వదీయప్రజ్ఞాం దృష్ట్వావిస్మయతేఽస్మాకం హృదయం. తథాహి-

శ్లో॥ నానామునీంద్రరచితంపృథగధ్వజుష్టం శ్రీరామదివ్యచరితం బహుగ్రంథదృష్టం సమ్యక్సమన్వయ విరోధవినాశనాద్యై రేకీకృతంచ భవతా సుగృహీతసారం.

13. బ్ర. శ్రీ వి. యస్. రామచంద్రశాస్త్రి

శ్రీ కాశీ హిందూ విశ్వవిద్యాలయస్య సంస్కృత మహావిద్యాలయప్రిన్సిపాల్, శ్రీ శృంగారీ మఠాస్థానవిద్వాన్, కేదారఘాట్.

శ్రీః బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానిభిః రచితస్య శ్రీరామాయణసారోద్ధారగ్రంథస్య సుందరకాండభాగం క్వచిత్క్వచి దవలోకయమ్. రామాయణప్రతిపాద్యానాం సారాంశానాం తత్రత్యప్రామాణ్యవచన సంగ్రహపూర్వకం, నిరూపణం గ్రంథాంతరేభ్యో ఽస్య వైశిష్ట్యం. తథా చైతద్రామాయణోపన్యాసః పండితానాం పామరాణాంచ హృదయంగమా నితరాం సంతోష ముత్పాదయంతి. భగవాన్ శ్రీరామచంద్రః ఏతేషాం కల్యాణం వితరతాది త్యాశాసే॥ 16-8-66

---

14. శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకేత్యాది శ్రీరామభద్రేంద్ర సరస్వతీ దండీస్వామీమహాశయః

సాంప్రతం బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానీ పాకయాజీ యాత్రార్థ మత్రాశ్రమ మాగత్య శ్రీరామచంద్రసన్నిధౌ స్వీయసంగ్రథితశ్రీరామాయణసారోద్ధారగ్రంథప్రవచనాకాలక్షేపం మండలదినపర్యంతం కృత్వా శ్రీవారణాసీక్షేత్రస్థ పండితపామరజనమనాంసి రంజయిత్వా తైర్దత్తాని పండితాభినందనపత్రాణి బహూని సన్మానాని చావాప్య అతీవాస్మద్హృదయానంద మకరోత్.

తేషాం నిరంతర మితోఽధిక్యశ్రీరామానుగ్రహో భూయా దిత్యహం శ్రీనారాయణస్మరణపూర్వకం శాంతి బహుమతిప్రదానం కరోమి.

15. బ్ర. శ్రీ కె. ఆర్. చంద్రశేఖరశాస్త్రిగారు,

M. A. B. Ed.,

వ్యాకరణవిద్వాన్

(శ్రీ వారణాసీ శృంగగిరి మఠాస్థాన పండితులగు బ్రహ్మశ్రీ ప్రతాప సీతారామశాస్త్రిగారి ముఖ్యశిష్యులు)

వారణాసి 19-8-66

బ్రహ్మశ్రీ పౌరాణికవిశారదా ద్యనేక బిరుదాంకితులును, ఆంధ్రప్రదేశ్ విజయవాడ - కృష్ణలంకలోగల చిత్రకూటాశ్రమ నిర్మాతలు నగు బ్ర. శ్రీ ములుకుట్ల నరసింహావధానీపాకయాజిగారు యాత్రార్థమై వారణాసికిదయచేసి శ్రీరామాయణ సారోద్ధారప్రవచనము గావించిరి. వారి వ్యాఖ్యానమును వారణాసీశ్రోతలు శ్రద్ధతో శ్రవణము చేసిరి. బహుకాలమునుండి మేము కోరినకోరిక నేటికి నెరవేరినది. శ్రీశాస్త్రిగారు వేదాంత మీమాంసాశాస్త్ర విశారదులు. ఇంకను వారు క్రమాంత స్వాధ్యాయపరులు. వారివ్యాఖ్యానమునందు నేను నియమముగ పాల్గొనగలిగితిని. వారుచెప్పునది రామాయణకథయైనను అందులో మానవులకు జీవితాంతము ఉపయోగించు వేదాంత మిమిడియున్నది. వారు రామాయణమును వేద శ్రుతిప్రామాణ్యముతో పూర్వపక్షములఖండించుచు శ్రోతలకు విజ్ఞానక్రాంతితుల్యమగు పరివర్తన మొనరించినారు. వారిబోధ ప్రామాణ్యమైనదిగాన శ్రోతలకు విజ్ఞానబలము తప్పక కలుగగలదు.

---

16. శ్రీ పౌరాణిక, చామర్తి శివరామశాస్త్రీ

వారణాసీ - 27-8-66

శ్రీ భారతీయాస్తిక మహాశయులకు నేచేయు విజ్ఞాపన మేమన మా పూర్వపుణ్యముచే విజయవాడయందు చిత్రకూటాశ్రమ నిర్మాతలగు బ్ర. శ్రీ ములుకుట్ల నరసింహావధానీ పాకయాజీగారు యాత్రార్థమై కాశీక్షేత్రమరుగుదెంచి శ్రీరామ తారకాంధ్రాశ్రమమున నొక మండలదినములు వారిచే సంగ్రథితమగు శ్రీ రామాయణసారోద్ధార గ్రంథము ప్రవచనము గావించిరి. కాశీవాస పండితపామరులీ ప్రవచనమును శ్రద్ధగా శ్రవణము చేసి సంతోషించిరి. వారిలో కొందరు పండితులు సన్మానపత్రము లొసగిరి. వారెవరన

1) న్యాయమీమాంసాచార్య, వేదాంతశిరోమణి, విద్యావారినిధి, పి. హెచ్. డి. శ్రీ మాధవచైతన్య బ్రహ్మచారిగారు, 2) శ్రీ కాశీ హిందూ విశ్వవిద్యాలయసంబంధ సంస్కృతమహావిద్యాలయ ప్రిన్సిపాల్ గారును, శ్రీ శృంగగిరి మఠాస్థాన విద్వాంసులునగు వి. యస్. రామచంద్రశాస్త్రి గారును; 3) బహుపండిత సన్మానగ్రంథకర్తలగు వి. పూర్ణానందశర్మ, యం. ఏ. గారును; 4) శ్రీ వారణాసీ శృంగగిరి మఠాస్థాన పండితులు; బ్ర. శ్రీ ప్రతాప శీతారామశాస్త్రిగారి ముఖ్యశిష్యులును, వ్యాకరణవిద్వాన్ బ్ర. శ్రీ కె. ఆర్. చంద్రశేఖరశాస్త్రి యం. ఏ, బి. ఇడి. (బేసిక్) గారును; 5) బ్ర. శ్రీ గోసుకొండ వెంకట్రామశాస్త్రిగారును; 6) శ్రీరామతారకాంధ్రాశ్రమనిర్మాతలగు శ్రీరామభద్రేంద్ర దండీస్వామిగారును సన్మానించిరి.

ఇవికాక జగత్ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ పరమహంసేత్యా
కరపాత్రస్వాములవారు శ్రీ రామాయణశాస్త్రిగారిని నా
యణ స్మరణపూర్వకముగ స్వహస్తాక్షరములతో నాశీర్వ
దించి "వేదప్రమాణమీమాంస" యను స్వవిరచితగ్రంథమ
నను గ్రహించిరి. పంచగంగాఘాటు సమీపమున రామఘాట
నందున్న సాంగవేదాధ్యయన పాఠశాలాధ్యక్షులును శ్రీ కా
రాజాస్థాన పండితులునగు బ్ర. శ్రీ ద్రవిడరాజేశ్వరశా
గారును స్వవిరచిత "ధర్మనిర్ణయ" మను గ్రంథము నాశీర
చనపూర్వకముగనిచ్చి సన్మానించిరి. శ్రీ రామాయణశా
గారంతకుమున్నె దక్షిణయాత్రయందు, 1 జంబుకేశ్వరం
2. రామేశ్వరములందున్న శ్రీ కంచికామకోటి స్వామివా
శంకరమఠమందు శాలువను బహుమానమంది, ఉత్త
యాత్రకువచ్చి శ్రీ బదరీనారాయణక్షేత్రమున గల శ్రీ
దష్టాక్షరీ రామానుజకూట నిర్మాతలగు ఉభయవేదాం
శ్రీమాన్ రామానుజజియ్యర్ త్రిదండీస్వామివారివలనను
ఋషీకేశమందాంధ్రాశ్రమ నిర్మాతలగు శ్రీ శ్రీ శ్రీ సచ్చిదా
నంద సరస్వతీస్వామివారివలన ఉన్నిశాలువలు, కంబళ్ళు
చిత్రాసనముద్రికలను వారు యాశీర్వాదపూర్వకముగ నొస
గ్రహించిరి. కాశీపట్టణ రామాయణశ్రోతలు వస్త్రములన
త్రాత్మకమండలమును, గడియారమును ప్రీతితో నొసగ వాటి
సంతోషముగ స్వీకరించిరి. బ్రహ్మశ్రీ దోనెపూడి నారాయణ
శాస్త్రిగారు భక్తితో శ్రీ రామాయణశాస్త్రిగారి కన్నివి
ములతోడుపడి సేవించిరి. వీరి రామాయణసారోద్ధారప్రవచన
శ్రవణసౌఖ్యమును మా జీవితపర్యంతము మరువజాలము. వీరి
మా సహస్రాధిక సాష్టాంగవందనములు.

16. బ్రహ్మశ్రీ కర్రా అగ్నిహోత్రశాస్త్రీ మహాశయః
వ్యాకరణ. వేదాంత, వేదార్థ విద్వాన్, సత్పద పారమార్థిక పాదరేణుః
సప్తగోదావరీవరక్షేత్రవాసీ. లూటుకుఱ్ఱు గ్రామాభిజనః

17-10-56

బ్రహ్మశ్రీ యుక్తైః ములుకుట్లోపపద నృసింహావధానీ మహోదయైః శ్రీ రామాయణ సారోద్ధారనామ్నా సత్రియా వేదవేద్యాష్టాచక్రా నవద్వారా దేవపురీతి విరాజితాయోధ్యా నగరీ నిర్మిత ప్రభృతి లోకాలోక చక్రవాళాచలాంతకాల కార్మ్య కూటస్థాత్మ ప్రత్యక్ష విభూత్యనుభూయమాన పూర్వాభి ర్యత్నస్తర్షి మండలాధిపాపార మహాహర్షప్రద శ్రీ గౌరీ కన్యావరణ సందేశాఖ్య కథాపురస్సరం శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణాఖ్యం ఖండకావ్య నిర్మాణాఖ్యా కర్మ కృతం తత్త్వార్థి యాకేనై వాత్మచక్షుషా స్థాలీపులాకన్యా యేన పరిశీలితం దృష్టంచ. ఇదంతు సర్వేషాం ప్రేక్షావతా మనపేక్షం స్వతఃప్రమాణం వేదవాఙ్మయమివ బహూపకరో తీతి విశ్వసిమి.

" శ్రీరామస్మరణం శుభం "

శ్రీ రామాయణ సారోద్ధార గ్రంథమున

ప్రస్తుతము నేను ప్రకటించిన పండితాభిప్రాయములు మాత్రమే కాక లోగడనే బ్ర॥ శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రులు గారి శిష్యులగు బ్రహ్మశ్రీ పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి గారిచే బాలకాండము మొదలు యుద్ధకాండము వరకును ప్రకటింపబడిన అభిప్రాయము లొసగిన మహనీయులగు పండిత మహాశయుల నామములు మాత్రమే ఇచ్చట చేర్చబడుచున్నవి.

బాలకాండమున ప్రకటింపబడినవారు

1 బ్రహ్మశ్రీ లక్కావఝల కృష్ణశాస్త్రిగారు బెజవాడ
2 అమరవాది నీలకంఠయజ్వగారు
3 వేదాంతం రామకృష్ణశాస్త్రిగారు
4 సోమయాజుల వేంకటసుబ్బరామకవిగారు
5 పువ్వాడ శేషగిరిరావుగారు బందరు
6 శ్రీరామమోహన గ్రంథాలయమువారు
7 క్రొత్తగుళ్ళలో సనాతన వర్ణాశ్రమధర్మసంఘమువారు
9 వెన్నెలకంటి సూర్యనారాయణపంతులుగారు వంగోలు
10 చన్నావఝల సుబ్రహ్మణ్య మహాగ్నిచిద్యజ్వగారు చింతలపూడి
11 ముత్తినూతలపాటి గోపాలకృష్ణశాస్త్రిగారు వంగోలు
12 శ్రీమాన్ ఆదూరి వెంకటరంగాచార్యులుగారు
13 విక్రమసింహపుర సంఘ సభ్యులు నెల్లూరు
14 శివరామకృష్ణ భజనసంఘ సభ్యులు

ఇక నయోధ్యాకాండమున

15 బ్రహ్మశ్రీ పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, బెజవాడ

16 బ్రహ్మశ్రీ కె. ఆర్. విశ్వనాథశాస్త్రి కన్నకుక్కటి రామనాథపురంజిల్లా
17 కురుగంటి శ్రీరామశాస్త్రిగారు తెనాలి
18 ముదిగొండ నాగలింగశాస్త్రి అయవార్లంగారు తెనాలి
19 ముఱుకుట్ల రాఘవశాస్త్రులుగారు ఇంకొల్లు
20 శిష్ట్లా లక్ష్మీకాంత శాస్త్రులుగారు బెజవాడ
21 అయ్యగారి వీరభద్రరాయకవి ఆచంట-గోదావరి జిల్లా
22 మహారాజరాజశ్రీ విక్రమదేవవర్మగారు జైపూర్ మహారాజా విశాఖపట్టణం
23 చెళ్లపిళ వేంకటశాస్త్రిగారు,కడియం తూర్పుగోదావరిజిల్లా
24 వావిలికొలను సుబ్బదాసుగారు ఆంధ్రాశ్రమము-సత్తెనపల్లి
25 కోన వేంకటరామశర్మ-పాలవంచ - నైజాము
26 పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి-పరశువాకం-మదాను
27 చిలుకూరి చల్లయ్యశాస్త్రి-కంచుమర్తి
28 సిరాట్ల మృత్యుంజయశాస్త్రి-కాకినాడ
29 బొమ్మకంటి నృసింహశాస్త్రి-కాకినాడ
30 కురుగంటి పిచ్చయ్యశాస్త్రి-వేమూరు
31 ప్రక్కి సూర్యనారాయణశాస్త్రి. కొవ్వూరు
32 చింతలపాటి సూర్యనారాయణశాస్త్రి. కొవ్వూరం
33 అంబటిపూడి నరసింహశాస్త్రి-పుష్పగిరి
34 తాడేపల్లి వేంకటప్పయ్యశాస్త్రి-చందోలు
35 నారపరాజు సీతారామశర్మ-చీరాల
36 పిళ్లా వేంకటరత్నం పాత్రుడు-బెజవాడ
37 వేదాంతం శ్రీరామశాస్త్రులు- భద్రాచలం
38 ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారు-బెజవాడ
39 శ్రీ శ్రీరాజా మంత్రిప్రెగ్గడ భుజంగరావుబహద్దరు-ఏలూరు
40 ఆసిభట్ల నారాయణదాసు-విజయనగరం
41 పద్దాది సుబ్బారాయుడు-రాజమండ్రి
42 మల్లాది అంజనేయశాస్త్రి-గుంటూరు

43 బ్రహ్మశ్రీ కొణిదెన బాలకృష్ణయ్యగారు-చీరాల
44 లంకా సాంబశివశాస్త్రులు-చినఅగ్రహారం
45 బందా ఆదినారాయణశర్మ-చీరాల
46 చల్లా పిచ్చయ్యశాస్త్రులు-ఇంటూరు
47 ములుకుట్ల కృష్ణశాస్త్రి-తెనాలి
48 లంకా సుందరరామశాస్త్రి-అంబాపురం
49 శ్రీమాన్ దూపాటి కొంతమాచార్యులు-చీరాల
50 బ్రహ్మశ్రీ బండ్లమూడి గురుమూర్తిశాస్త్రి-తెనాలి
51 రాణీ వేంకట లక్ష్మీచయనులు-బెజవాడ
52 మల్లాది అచ్యుతరామశాస్త్రి-ధూళిపూడి
53 అంబటిపూడి రామనాధభాగవతులు-గుంటూరు
54 పాతూరి మధుసూదనశాస్త్రి-ధూళిపూడి
55 శంకరమంచి లక్ష్మీనారాయణశాస్త్రి-నరసారావుపేట
56 రాణీ వేంకటచలపతిశాస్త్రి-బెజవాడ
57 మైలవరపు వేంకటేశ్వరశాస్త్రి
58 వ్యాఖ్యాన వాచస్పతి మల్లాది రామకృష్ణవిద్వచ్ఛయనులు
59 గొడ్డిబొట్ల వీరయ్యగారు
60 ఒక్కపెద్ది సుబ్రహ్మణ్యశాస్త్రులు-ఇరవలపాడు
61 అంబటిపూడి సీతారామశాస్త్రి-వల్లభాపురం
62 లేళ్ళపల్లి వేంకటశాస్త్రి-వెల్లాటూరు
63 కంభంపాటి రామకృష్ణశాస్త్రి
64 శ్రీమాన్ మరుధూరి తాతాచార్యులు-కనుకుదురు
65 బ్రహ్మశ్రీ బి. యస్. సుందరశాస్త్రి-తంజావూరు
66 వేమూరి శ్రీరామశాస్త్రులు-బెజవాడ
67 వెంపటి కోటేశ్వరశాస్త్రి-నంగంబాగర్లమూడి
68 లంకా గోపాలకృష్ణశాస్త్రి-ఒప్పిచర్ల, పల్నాడు
69 డి. కృష్ణశాస్త్రి-తిరువెన్పై-మద్రాసు
70 లంకా నరసింహశాస్త్రులు-కాయపురాగ్రహారం
71 ముదిగొండ వెంకటరామశాస్త్రీ-చౌటపాపాయపాలెం

72 బ్రహ్మశ్రీ అవిరుత్తరై సీతారామ సోమయాజి-కాకవాకాగ్రహారం
73 విజయవాడ గ్రంథాలయ సంఘంవారు—బెజవాడ
74 శ్రీమాన్ పరవస్తు రంగాచార్యులుగారి కుమారుడు
లక్ష్మీనరసింహస్వామి-విశాఖపట్టణం
75 వడ్లమాని వరహాలుశాస్త్రి
76 శ్రీపాద లక్ష్మీనరసింహశాస్త్రి-నరేంద్రపురం

ఆరణ్యకాండమున

77 బ్రహ్మశ్రీ బాకూరుపండా వేంకటరమణమూర్తిగారు- విశాఖపట్టణం
78 పుల్య ఉమామహేశ్వరశాస్త్రి-ముంగొండ అగ్రహారం
79 జనమంచి శేషాద్రిశర్మ-కడప
80 యేలేశ్వరపు వేంకటకృష్ణమూర్తి-మొగల్తుర్రు, ప. గోదావరి
81 పిఠపాటి చిదంబరశాస్త్రి-పిఠాపురం
82 గాదె పాపరాజు-విశాఖపట్టణం

కిష్కింధాకాండమున

83 నిష్ఠల సుబ్బరామశాస్త్రి
84 వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి- దేవాద అగ్రహారం
85 చిదంబర స్వామిశాస్త్రి-రేగాగ్రహారం-విశాఖపట్టణం
86 సోమయాజుల పురుషోత్తమశాస్త్రి-రేపల్లె
87 వేదుల కామేశ్వరశాస్త్రి-దేవాదాగ్రహారం-విశాఖపట్టణం
88 అయ్యంసోమయాజుల విశ్వనాధశాస్త్రి
89 బెంగాల్ నాగపూర్ రైల్వే ఉద్యోగ సంఘంవారు

సుందర కాండమున

90 మల్లాది రామకృష్ణ విద్వచ్ఛయనులు-బెజవాడ
91 దెందుకూరి నరసింహశాస్త్రి-నల్లబాడు-గుంటూరు
92 శిష్ట్లా యోగానందశాస్త్రి-కైతేపల్లి, రేపల్లె తాలూకా
93 బండ్లమూడి వేంకటశాస్త్రి-నల్లబాడు-గుంటూరుజిల్లా
94 లేళ్ళపల్లి వేంకటశాస్త్రి-వేమూరు

95 బ్రహ్మశ్రీ చిట్టి పురుషోత్తమసోమయాజిశర్మ-రేపల్లె
96 కాను రాఘవకవి-పెంటపాడు
97 కూచిభొట్ల ప్రభాకరశాస్త్రి-కొలూరు
98 శాయి వెంకటేశ్వర్లు బి. ఏ. బి ఎల్. చామర్లకోట
99 శ్రీ వేంకటేశ్వర సంఘసభ్యులు-కొల్లూరు
100 పాదు! సూర్యప్రకాశశర్మ-పాలకొల్లు

యుద్ధకాండ ప్రథమ భాగమున

151 వేద సంస్కృతకలాశాలా-నెల్లూరు
102 మంచాలకట్ట గోవిందాచార్యులు
108 గొట్టిముక్కల నరసింహశాస్త్రి-నెల్లూరు
104 ముప్పరాల వెంకటనారాయణశాస్త్రి
105 ఇందుకూరు వేంకటరామశాస్త్రి-నెల్లూరు
106 చెరుకుపల్లి సుబ్బరామశాస్త్రి
107 దీపాల పిచ్చయ్యశాస్త్రి
108 ఇంగువ వెంకటసీతారామశర్మ
109 పులుగుండ్ల నరసింహశాస్త్రులు 110 మహిళాసంఘంవారు
111 పుష్పగిరి వెంకటకృష్ణశాస్త్రి 112 ఇంకొలను సీతారామశాస్త్రి
113 శ్రీమాన్ రంగరామానుజాచార్యులు
113 బ్రహ్మశ్రీ జటావల్లభుల పురుషోత్తమశాస్త్రి-కొవ్వూరు
115 ముదిగొండ పిచ్చయ్యశాస్త్రి-కందిపాడు-సత్తెనపల్లి తా॥
116 రాజనాల శంకరశాస్త్రి-ప్రత్తిపాడు-గుంటూరుజిల్లా
117 అబ్బరాజు హనుమంతరాయశర్మ-సంతగుడిపాడు
118 ఉంగుటూరి వరదరాజశర్మ-నెల్లూరు
119 శిష్ట్లా లక్ష్మీకాంతశాస్త్రి-బెజవాడ
120 చక్రాల రామచంద్రశర్మ-నెల్లూరు
121 శిఖాకొల్లు గురవయ్య
122 శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయసంఘంవారు

128 శ్రీ మత్పరమహంస పరివ్రాజక శ్రీ చంద్రశేఖర
స్వామి వారు కామకోటి పీఠాధీశ్వరులు-కంచి
124 బ్రహ్మశ్రీ ఆకిలి శంకరయ్య 125 పాకల సుబ్బారావు
126 వంగోలు వెంకటరమణయ్యపంతులు

ఇక యుద్ధకాండ రెండవభాగమందు

127 కొప్పరపు సోదరకవులు - కొప్పరం
128 శ్రీమాన్ విక్రాల రామచంద్రాచార్యులు
విద్యారణ్యపంచానన - కలికివాయి. కందుకూరు

N. B, ఇవిగాక మిగిలినవి నేను ఈ ఉత్తరకాండాదియందు ప్రకటించు చున్నాను.

---

17. బ్రహ్మశ్రీ నాదెళ్ళ దక్షిణామూర్తి శాస్త్రి

బందరు

దుర్ముఖి ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి సోమవారః

శ్లో॥ శ్రీరామైక కథాప్రదర్శిత నిజప్రజ్ఞా విశేషోల్బణ
స్ఫూర్త్యా శ్రీ ములుకుట్ల వంశ్య నృహరి స్సత్ప్రేరి సందేశతః
శ్రీమచ్ఛ్రిత నగాత్మజాపరిణయ శ్శోచత్ప్రసన్న భక్త్యాన్వితం
శైవంచాప్యధునా ప్రకల్ప్య నితరాం భాతి శ్శివాపాదకః.

శ్లో॥ యో వేదాధ్యయనా దధీత బహుళ ప్రాచేతసవ్యాసవాన్
ప్రస్థానత్రయ దీపితాగ్ర్య మనసా శ్రీరామ పాదార్చనాత్
గీర్వాణాంధ్ర వచో విచారకలనా న్నానావిధోద్బోధనా
త్సోయం శ్రీనరసింహశేమణి రహో జేజేతి మత్సోదరః.

ఉపద

పండిత మహాశయులారా!

ఈ మొదలగు పండితసన్మానపత్రములను నేను ప్రకటించితిని. నా ఈ సంతోషమునకు కారణము బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానిపాకయాజిగారు తన ముప్పదవ వయస్సునందే శ్రీరంగమున ఉత్తరాది పీఠస్థులగు మధ్వశ్రీస్వాములచే నాశీర్వాద పురస్సరముగ సంభావింపబడుట వలనను, తదుపరి కర్ణాటక ద్రవిడాంధ్రదేశములందనేక పండిత మహాశయులచే 'పౌరాణిక విశారద' 'రామాయణ సుధాసాగర' 'అభినవ వాల్మీకి' 'విమర్శకాగ్రేసర' 'బాల సరస్వతీ' త్యాది బిరుదావళుల స్వీకరించి, ఇటీవల విశ్వావసు సంవత్సర మాఘమాసమున సేతుబంధ రామేశ్వరమందును, పరాభవ సంవత్సర ఆషాఢమాసమున బదరీనారాయణక్షేత్రమందును, అధికశ్రావణమున వారణాసియందును, ఆయా చోట్ల అనేక పండిత మహాశయులచే సన్మానింపబడిరి. కావున నేనును స్వల్పముగ నా సన్మానము నొక శ్లోకరూపమున సమర్పించుచున్నాను.

శ్రీ కాశీపండిత ప్రశంసా శ్లోకః

శ్లో॥ ములుకుట్లాన్వయ దుగ్ధసాగర శశీ శ్రీరామసేవారత
శ్రీరామాయణతత్త్వబోధనచణో వేదాంత విద్యాధికః
కాశీపండిత సంస్తుతామలయశః శ్రీనారసింహః కవిః
శ్రీరామానుగ్రహతత్పరోఽతిజయతా త్సత్పాకయాజీ
చిరం॥

యలకుర్రు
కృష్ణాజిల్లా }

ఇతి, కవితాభూషణ
చిట్టి పురుషోత్తమసోమయాజి

"శ్రీరామశ్శరణం మమ"

శ్రీ చతుర్వింశత్యార్ష రామాయణసారోద్ధారగ్రంథ
ఉత్తరకాండ భూమికా

—: గజానన ప్రార్థనా :—

శ్లో॥ అంతరాయ తిమిరోపశాంతయే। శాంతపావన మచింత్యవైభవం
తన్నరం వపుషి కుంజరం ముఖే। మన్మహే కిమపి తుందిలం మహః॥

శ్లో॥ జేతుం యస్త్రిపురం హరేణ హరిణా సాఖిద్బలిం బధ్నతా
స్రష్టుం వారిభవోద్భవేన భువనం, శేషేణ ధర్తుం ధరాం
పార్వత్యా మహిషాసుర ప్రమథనే సిద్ధాధిపైః స్సిద్ధయే
ధ్యాతః పంచశరేణ విశ్వజితయే పాయాత్స నాగాననః ॥

—: సరస్వతీ ప్రార్థనా :—

శ్లో॥ శరదిందరసదృశ మఖిలం భువనతలం యత్ప్రసాదతః కవయః
పశ్యంతి సూక్ష్మమతయ స్సా జయతి సరస్వతీదేవీ ॥

—: హరిహరౌ :—

శ్లో॥ గంగాయమున యోగేన తుల్యం హరిహరం వపుః
పాతు వాక్యగతం శ్లోకం యస్య తన్మధ్యగం యథా॥

—: శ్రీరామచంద్ర ప్రార్థనా :—

శ్లో॥ యన్మాయావశవర్తి విశ్వ మఖిలం బ్రహ్మాదిదేవాసురా
యత్సత్వాదమృషైవ భాతి సకలం రజ్జౌ యథాఽహేర్భ్రమః
యత్పాదప్లవమేవహి భవాంభోధి స్తితీర్షావతాం
వందేహం త మశేష కారణపరం రామాఖ్య మీశం వరం॥

—: ఆంజనేయ ప్రార్థనా :—

శ్లో॥ అశేష లంకాపతిసైన్యహంతా శ్రీరామ సేవైక సమగ్రకర్తా
అనేక దుఃఖాహతలోకగోప్తా త్వసౌ హనూమాన్ మమ సౌఖ్యకర్తా॥

"శ్రీరామశ్శరణం మమ"

శ్రీమచ్చతుర్వింశత్యార్ష రామాయణసారోద్ధార గ్రంథ

ఉత్తరకాండ భూమికా

శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే
చతుర్వింశ త్రేతాయుగే త్వవతారభూత

— : శ్రీరామచంద్ర ప్రార్థనాయుత ప్రస్తావనా :—

శ్లో॥ మజ్జీవం మదనుగ్రహం మదధిపం మద్భావనం మత్సుఖమ్।
మద్భాగ్యం మమ సద్గురుం మమవరం మోహాంధకోచ్ఛేదనమ్।
మత్పుణ్యం మదనేక బాంధవజనం మత్స్వామినం మన్నిధిం
మత్సిద్ధిం మమ సర్వకర్మ సుకృతం రామం భజే తారకమ్॥

భో, భో, నానామతావలమ్బిన శ్రీరామభక్తాః దత్తశ్రవసి మద్వచసి; నావిదితం తత్ర భవతామేతత్। యచ్ఛ్రీరామాయణసారోద్ధారాఖ్యం. శ్రీరామవైభవం కాండషట్కపర్యంతం గ్రంథం సాక్షాచ్చిత్రకూటాశ్రమ శ్రీరామచంద్రప్రేరణయా మయా సంగ్రథిత మితి. ముద్రాప్య ప్రాచీకశంచేతః పూర్వమేవేతిచ.

"శ్రీరామశ్శరణం మమ"

శ్రీమచ్చతుర్వింశత్యార్ష రామాయణసారోద్ధారగ్రంథ

ఉత్తరకాండ భూమిక.

1. శ్రీరామచంద్రప్రార్థనతో నుత్తరకాండప్రస్తావనము

శ్రీరామచంద్ర దైవమే నా జీవము. నా కనుగ్రహ స్వరూపము. నా కధిపతి. నా భావము. నా సుఖస్వరూపము. నా భాగ్యము. నా సద్గురుమూర్తి. నా సర్వస్వము. నాదు మోహాంధకారము తొలగించు జ్ఞానప్రకాశము, నా పుణ్యరాశి, నా సర్వబంధుస్వరూపము, నా యేలిక, నా పెన్నిధి. నా సర్వసిద్ధి. నా సర్వకర్మ సుకృతస్వరూపము. అట్టి శ్రీరామ తారక స్వరూపమును భజించుచున్నాను.

లోకమున గల మోక్షమార్గములలో దేని ననుసరించినను సర్వాత్మకు డగు శ్రీరామునే భజించెడివా రగుదురు. అట్టి సర్వదేవాత్మక శ్రీరామభక్త భాగవత మహాశయులారా! నా వాక్యముల వినుటకు మీ శ్రోత్రముల కించుకంత నవకాశ మొసంగుడు. నే జెప్పబోయెడి విషయము మీకు తెలియనిది కాదు. అ దే దందురా- వినుడు.

ఇదివరలో చిత్రకూటాశ్రమ శ్రీరామచంద్రమూర్తి నాచే శ్రీరామాయణ సారోద్ధార మనుగ్రంథము నాచే గ్రథనమును చేయించి అందు షట్కాండములను ముద్రితము గావింపజేసి ప్రకటనము గావించెను అను విషయము.

తత్రతు శ్రీరామలీలాప్రతిపాదకే ష్వనేకార్షరామాయణేషు సత్స్వపి ఇదానీంతన. శ్రీరామచంద్రమాయామానుష లీలావిశేషమాత్ర ముపవర్ణిత చతుర్వింశ త్యార్షరామాయణా న్యుపలబ్ధమాత్రాణి స్వీకృత్య తేషు సుప్రసిద్ధ వాల్మీకి రామాయణాऽవిరుద్ధ సామాన్యవిశేషరూపాణి గుణోపసంహారమార్గ మనుసృత్య యే యే -

శ్లో॥ శ్లోకే రామాయణే శ్రేష్ఠాః తత్ర తత్ర వ్యవస్థితాః।
తుల్యార్థసహితా న్సర్వాన్ యోజితం సంగ్రహేణహి॥

శ్లో॥ సర్వాన్ శ్లోకా న్సమాహర్తుం కశ్శక్తో రాఘవం వినా
శక్తః క స్సర్వరత్నాని సముద్ధర్తుం మహార్ణవాత్ ॥

ఇతి విజ్ఞాపయామి. ఇత్యేత ద్గ్రంథమపి శ్లో॥ న చ ప్రజ్ఞాభిమానేన మయాకర్తుం సముద్యతః కింతు శ్రీరామచంద్రేణ వివశం మా మనూనదత్ । తస్మాహో రాఘవః ప్రీత్యై పరాధీనాంతరాత్మనః క్షంతవ్యం పండితై రేవ మయాయం ప్రయాసేऽధునా । ఇతి నతిశతపూర్వకం సంప్రార్థ్య ప్రథమతః శ్రీరామాయణాఖ్యగ్రంథావిర్భవ తత్స్వరూపాదికం యథా శాస్త్రం యథామతి యథావకాశం తథా విశదీక్రియతే॥

ఆ గ్రంథమందు శ్రీరామలీలాప్రతిపాదకము లగు ననేకార్షరామాయణములు లోకమం దుండినను ప్రస్తుతమందు జరుగుచున్న శ్వేతవారాహకల్పీయ వైవస్వత మన్వంతరమందు ఇరువదినాల్గవ త్రేతాయుగమున నవతరించిన శ్రీరామచంద్రుని మాయామానుషలీలా మహిమాదుల మాత్రమే వర్ణింపబడిన చతుర్వింశత్యార్షరామాయణములందు ఉపలబ్ధములైన విశేషములను మాత్రమే స్వీకరించి వాటియందు సుప్రసిద్ధమగు శ్రీమద్వాల్మీకిరామాయణాऽవిరోధమార్గమున సామాన్యవిశేషరూపవిశేషముల గుణోపసంహారమార్గముల ననుసరించి "యే యే రామాయణములం దేయే శ్లోకములు శ్రేష్ఠమైనవో వాటి నచ్చటచ్చట సమానార్థకములుగ చొప్పించి" అతి సంగ్రహముగ రామాయణ సారోద్ధారగ్రంథము వ్రాయబడినది, "అంశమాత్రమేకాక ఆయా రామాయణములందు గల శ్లోకము లన్నియును సంగ్రహించుటకు శ్రీరామచంద్రునకు తప్ప తదితరులకు సాధ్యముకాదు. సముద్రమందుగల సర్వరత్నములను సాధించుట కేరికైనను తరముకాదు గదా! అని విజ్ఞాపనము గావించుచున్నాను. ఇట్టిదగు నీ గ్రంథమునైనను 'నా కింత ప్రజ్ఞ కలదని అభిమానముచే లోకము నెదుర్కొనుటకు వ్రాయబడలేదు." కాని తనకు స్వాధీనపడిన నాచే శ్రీరామచంద్రుడే వ్రాయించెను. నాకు ఏ వ్రాయుచున్నానని కొద్దిగా తెలియునుగాని ఇది శ్రీరామచంద్రునకు ఇష్టము కాబోలు నని పరాధీనుడనై వ్రాయుచున్నా ననుకొని సమ్మతించిన నా సాహసమును పండితులు క్షమింతురుగాక యని నతిశతపూర్వకముగ ప్రార్థించి మొదట శ్రీరామాయణ మను గ్రంథావిర్భావ తత్స్వరూపాదులను యథాశాస్త్రముగను యథామతి యథా సావకాశమో అంతవరకు వివరించుచున్నాను. సావధానులరై వినుడు.—

2. శ్రీరామాయణ గ్రంథావిర్భావ తత్స్వరూపాది వివరణమ్

శ్లో॥ శ్రీమద్బ్రహ్మ తదేవబీజ మమలం యస్యాంకుర శ్చిన్మయః
కాండై స్సప్తభి రన్వితో௨తివితతో ఋష్యాల వాలోదితః
పత్రై స్తత్త్వ రహస్యకై సువిలస చ్ఛాఖాశతైః పంచభి
శ్చాత్మప్రాప్తి ఫలప్రదో విజయతే రామాయణ స్స్వస్తరుః॥

శబ్దైకగమ్యేషు ప్రమేయేషు ఆస్తికానా మస్మాకం యథావచన ముపదిశతి తథైవ ప్రవృత్తి ర్న్యాయ్యా 'వచనాత్ప్రవృత్తి ర్వచనా న్నివృత్తి' రితి ప్రామాణికై ర్వాక్యన్యాయవిద్భిః సహృదయై రంగీకృత విషయమేవ ఖలు "తృణై ర్విధీయతే రజ్జుః బధ్యంతే హి తయా ద్విపాః తథాచ. జడత్వ వాక్యైరపి మంత్రసామర్థ్యా న్మాత్రః స మంత్రాధీనంతు దైవత' మిత్యుక్త శక్తిత్వం సంభవతి. తస్మాన్మాతాపితృ సహస్రేభ్యో௨పి వత్సలతరత్వం శాస్త్రస్య స్వాశ్రితానాం జంతుత్వసాధారణాత్ ఉద్ధృత్య విశేషమానుషభూత మాపాదవత్వ సామర్థ్యాత్. అతఏవోక్తమ్ "ధిగ్జీవితం శాస్త్రవికోజ్ఝిత'స్యేతి. తథాపి మూర్ఖాణాం బోధకో రిపు రిత్యుక్తిస్సు కేవల మూర్ఖజనవిషయం. తాదృశా స్త్వధికోన్నతస్థానే స్థితో௨పి ప్రాసాదశిఖరస్థోపి "కాకః కిం గరుడాయతే" ఇత్యుక్త్యా

2. శ్రీరామాయణ గ్రంథావిర్భావ తత్స్వరూపాది వివరణము

(శ్లో॥తా. ఈ రామాయణ మను కల్పతరువునకు బీజము సచ్చిదానంద పరబ్రహ్మము. చిన్మయ మగు కూటస్థ పరబ్రహ్మతత్త్వమే అంకురము సప్తకాండములను మహదాది సప్తపౌరంతో మహర్షు లను పాదుచే వర్ధిల్లి ఆయిదువందల సర్గ లను శాఖలచే 24 వేల శ్లోకములను తత్త్వరహస్య బోధము లను పత్రములచే వర్ధిల్లి జీవబ్రహ్మైక్య మను ఫలము విరాజిల్లుచున్నది.

ఆస్తికులైన మనకు శబ్దమువలననే తెలిసికొనదగిన విషయము లందు, 1 వేదాది వచన మెట్లుపదేశించిన నట్లే గ్రహించుట న్యాయమే కదా! "వచనాత్ప్రవృత్తి ర్వచనాన్నివృత్తి"యని వాక్యవిదులైన ప్రామాణికులును, సహృదయులైన న్యాయశాస్త్రవిదులును అంగీకరించిన విషయమే కదా! కావున _

ఇవి చిన్నిమాటలైనను "సామాన్య తృణములచే కల్పించిన త్రాటిచే నేనుగులు బంధింపబడును గదా! మంత్రాక్షరములు జడములైనను జపించు మంత్రయొక్క సామర్థ్యముచే 'మంత్రాధీనంతు దైవతం' అనునట్లంతటి శక్తి సంభవించును గదా! కావుననే శాస్త్ర మనునది మాతాపితృసహస్రాధిక వాత్సల్యము గలది. ఏలయన తన నాశ్రయించిన వారలను జంతుత్వ సాధారణ సంఘమునుండి విశేషముగ మానుషత్వము కలిగించుటవలన _ ఈ కారణముననే శాస్త్రవిధుల ననుసరింపని వాని జీవనము వ్యర్థమని చెప్పబడినది.

అట్లయినను "మూర్ఖజనులకు శాస్త్రబోధకుడే శత్రు"వను సామెత మూర్ఖజన పదము మాత్రమే. అట్టి మూర్ఖు లెంత ఉన్నతస్థానమును వహించినను "ఏడంతస్తుల మేడపై కూర్చున్నంతమాత్రమున కాకి గరుత్మంతుడగునా" యను సామ్యముచే వారి ప్రసక్తిని పూర్తిగా మాని

తేషాం ప్రసక్తి ర్విహాయ — అత్రత్య పండిత భాగవత భక్తానాం భవదీయ సన్నిధౌ. "శ్లో॥ రామాయణస్య మాహాత్మ్యం వక్తుం వర్షశతైరపి, అశక్యం విస్తరాద్వక్తుం సంక్షేపాద్వచ్మి సాంప్రతం॥" తథాప్యస్త్యేవ లోకసిద్ధోఽయ మనుభవః. సర్వేషాం సామాన్యానాం యదాత్మీయోత్కట రాగాదివిషయాసక్తానాం కాంతాపుత్రాదౌ గుణవిశేషావిశ మనుభవేప జ్ఞాత్వాఽపి అన్యేన చతురవాక్యైః పునః బోధ్యమానం. శ్రావం శ్రావం పురుషాది రానందాబ్ధౌ నిమజ్జతీతి. కిం పున రానందసేచనకేఽమృతవర్షప్రాయే సకలకల్యాణ గుణభాజనే పురుషోత్తమే శ్రీరామే భక్తిభరితాంతఃకరణానాం భక్తభాగవతానాం పరమాత్మప్రాప్తి ఫలదాయక శ్రీరామాయణ కథా సంకీర్తన శ్రవణాది విషయే. తథాపి 'శ్లో॥ శ్రుతిశ్చ భిన్నా స్మృతయశ్చ భిన్నా మహాఋషీణాం మతయశ్చ భిన్నా, ధర్మస్య తత్త్వం నిహితం గుహాయామ్'॥ మహాజనో యేన గతా స్సపంథా ఇతివత్। శాస్త్రీయ శ్రీరామాయణ గ్రంథ స్వరూప మత్ర శ్రీరామచంద్ర ప్రేరణయా వక్తు ముద్యుక్తోఽస్మి తేన తర్కపండిత ప్రాబల్యాత్పరాభవప్రాప్తేపి - పరాభవోఽప్యుత్సాహఏవ యోగినాం ఇతి వచ్చ తర్కాప్రతిష్ఠానాత్. తర్కాలాపాన్ విసృజే దితి వచనానుసారేణ తదప్యనాదృత్య శాస్త్రవిద సాధుసన్నిధౌ చంద్ర చందనయోశ్చాపి శీతలా సాధుసంగతి రిత్యుక్త్యా తత్తుల్య యుష్మచ్ఛ్రవణాంజలిషు యత్కించిత్ వార్తాం నిక్షిప్యతే. తథాహి-

ఇచ్చట గల గొప్ప పండిత భక్తభాగవతులగు మీ సన్నిధియందు "శ్లో. తా. శ్రీరామాయణ మాహాత్మ్యమును నూరు సంవత్సరములు చెప్పినను పూర్తి చేయుటకు శక్యముగాని నా శక్తికొలది శ్రీరామాజ్ఞచే సంక్షేపముగా చెప్పదలచితిని. అయినను లోకమున నొక ప్రసిద్ధమగు ననుభవము సామాన్య జను లందరకును కలదు. తమ యందు గల ప్రబల రాగాది విషయాసక్తులకు తమ కాంతాపుత్రాదుల గుణవిశేషము లనుభవముచే తెలిసినవే యైనను ఇతరులచే చమత్కార వాక్యములచే మరల బోధింపబడుటను విని స్త్రీపురుషాదు లానందవార్ధి నిమగ్నులగుట చూచుచున్నారము గదా. అట్టి సాధారణమైనది గాక ఆనందామృతవర్ష సేచన ప్రాయమగు అనంత కల్యాణ గుణాలయుడగు సాక్షాత్ పురుషోత్తము డగు శ్రీరామచంద్ర భక్తిపూరితాంతఃకరణులగు మీబోటి భక్త భాగవతులకు పరమాత్మప్రాప్తి ఫలదాయకమగు శ్రీ రామాయణ కథా సంకీర్తన శ్రవణాది విషయములందు మీకు చెప్పవలసిన దేమి కలదు? అయినను శ్రుతిస్మృతి మహర్షుల మతములు భిన్నములు. ధర్మరహస్యము పెద్దల హృదయములందు దాగియున్నది. గాన "మహాజనో యేన గత స్సపంథా" అనునట్లు పెద్ద లనుసరించిన శాస్త్రీయ శ్రీరామాయణ గ్రంథస్వరూపమును కొద్దిగా శ్రీరామచంద్ర ప్రేరణచే చెప్పుట కుద్యుక్తుడ నైతిని.

దీనివలన తర్కపండిత ప్రాబల్యమువలన పరాభవము ప్రాప్తించినను "యోగులైనవారికి పరాభవమును ఉత్సాహకరమే" అనునట్లును, "తర్కమునకు నిలుకడలేదు." తర్కాలాపములను విసర్జింపవలయు" నను వచనానుసారమున దాని నాదరణము గావించి శాస్త్రవిదులును సాధువులు నగు మీ సన్నిధిని చంద్రునికన్నను చందనము కన్నను సాధు సంగతి సుఖశీతలమైన దనునట్లు తమ శ్రవణము లను హస్తములందు నా చిన్ని వాక్యముల నుంచుచున్నాను. స్వీకరింపుడు.

3. రామాయణం నామ సాక్షాద్వేదఏవ

"శ్లో॥ వేదవేద్యే పరేపుంసి జాతే దశరథాత్మజే। వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా॥ ఇత్యుక్త్వా స్మృష్ట్యాదౌ మహాభారతోక్త్యా బ్రహ్మపుత్ర రూప ప్రాచేతస దశక జ్యేష్ఠేన ప్రాచేతసాఖ్యేన. ప్రథమత వేదఏవ రామాయణాఖ్యయా శతకోటిశ్లోక ప్రవిస్తరరూపే ణావిర్బభూవ. సఏవ ప్రాచేతసో శాపకారణేన వాల్మీకి రభవత్. అత ఏవోచ్యతే. శ్రీమ ద్వాల్మీకిరామాయణోత్తర కాండే సాక్షా ద్వాల్మీకిముఖేనైవ శ్రీరామసన్నిధౌ. "శ్లో॥ ప్రాచేతసోఽహం దశమః పుత్రః ఇతి. తాదృక్ వాల్మీకిరపి పరమభాగవత నారదేన బ్రహ్మలోకస్థ శతకోటిప్రవిస్తర రామాయణం సంగ్రహేణ సంశ్రుత్య చతుర్వింశ త్సహస్ర శ్లోకరూపేణ స్వీయకవితా కావ్యరూపేణ రచితవాన్। తన్మధ్యేకాలే ష్వనేకై ర్మహర్షిభిః శతకోటిరామాయణ భాగాన్ విదిత్వా స్వీయాభిధానేన రామాయణా న్యనేకార్ష రామాయణాని సంగ్రథితాని ఇత్యేత త్ప్రస్తావనాంశం శ్రీమ ద్వాల్మీకిరామాయణేఽపి - బాలకాండ ప్రథమసర్గే సప్తమ సంఖ్యాక శ్లోకే "మునే ర్వక్ష్యామ్యహం బుద్ధ్వా" ఇత్యుక్త శ్లోకస్య గోవిందరాజవ్యాఖ్యానేపి ద్రష్టుం శక్యతే। తత్పశ్చా చ్చిన్న వేదయతే। ఇత్యేతావతా – రామాయణం సాక్షా ద్వేద ఏవేతి జ్ఞాయతే అత ఏవోక్తం. వాల్మీకిరామాయణ బాల కాండ ప్రథమసర్గాంతిమశ్లోకేపి– "శ్లో॥ ఇదం పవిత్రం

3. రామాయణ మనగా సాక్షాద్వేదమే యగును.

శ్లో॥ వేదవేద్యులైన సాక్షాత్పరమాత్మ దేవతల ప్రార్థనచే దుష్టులగు రావణాదుల శిక్షించుటకును శిష్టులగు విభీషణాదుల రక్షించుటకును దశరథుని కుమారునివలె మాయామానుష రూపమున శ్రీరామచంద్రుడై యవతరింప అట్టి వేదమే ప్రాచేతసునిచే శతకోటి శ్లోకరూపమున అకవి యవతారమగు వాల్మీకిచే మరల 24 వేల శ్లోక పరిమితిగం శ్రీరామా యణ స్వరూపమున నయ్యెను. (అను వచనముచేత శ్రీమహాభారతమందు చెప్పబడినట్లు ప్రచేతసుతను బ్రహ్మపుత్రులలో జ్యేష్ఠుడగు ప్రాచేతసునిచే మొదట శతకోటి శ్లోకరూపమునను మరల నాతడే శాపవశమున వాల్మీకి యై పుట్టి నాతనిచే 24 వేల శ్లోకములచే కావ్యరూపమునను గ్రంథ మేర్పడి రామాయణ మని ప్రసిద్ధిగాంచెను.

ప్రాచేతసుడే వాల్మీకియనుటకు వాల్మీకి రామాయణోత్తరకాండ మున వాల్మీకియే శ్రీరామచంద్రునితో శ్లో॥ నేను ప్రాచేతసునకును బ్రహ్మ పుత్రుల పదుగురిలో జ్యేష్ఠుడ నని చెప్పెను (అట్టి వాల్మీకి సహితము పరమభాగవతుడగు నారదమహర్షిచే నాతని తండ్రి వద్ద బ్రహ్మలోకమున గల శతకోటి రామాయణసారము సంగ్రహముగ నుపదేశమంది) బ్రహ్మానుగ్రహమున 24 వేల స్వీయకవితా శ్లోకములచే కావ్యరూపమున రామాయణమును రచించెను.

ఈ మధ్యకాలమున ననేకమహర్షులచే ననేక శతకోటి రామాయణ భాగములచే నుపదేశింపబడి తమ తమ నామ పూర్వకముగ ననేకార్ష రామాయణముల గ్రథనము గావించిరి. ఇట్టి ప్రస్తావనయే శ్రీమద్వాల్మీకి రామాయణ బాలకాండ ప్రథమసర్గలోని సప్తమశ్లోకమగు "శ్లో॥ మునే ర్వక్ష్యామ్యహం బుద్ధ్వా" యను శ్లోకము వరకును గోవిందరాజవ్యాఖ్యాన మందును చూడనగును. దానిని పిమ్మట వివేచింపబడును. ఈ యుపన్యా సముచే రామాయణ మన సాక్షా ద్వేదమనియే తెలియనున్నది. కావుననే వాల్మీకిరామాయణ ప్రథమసర్గాంతిమశ్లోకమందును "ఈ ధాన్యాయుష్యము

పాపఘ్నం పుణ్యం వేదైశ్చ సమ్మితమ్। యః పఠేద్రామచరితం సర్వపాపైః ప్రముచ్యతే" ఇతి. తస్య శ్లోకస్య గోవిందరాజ వ్యాఖ్యానే. "వేదైశ్చ సమ్మితం" సర్వవేద సదృశ మిద మిత్యర్థః. ఇదం సంక్షేపరామచరితం పఠేత్. వేదవత్ నియమేన ప్రతిదినమితి.

ఏవ మేతస్యైవ శ్లోకస్య మాహేశ్వరతీర్థవ్యాఖ్యానే "వేదైశ్చ సమ్మితం" సర్వవేదార్థప్రతిపాదన తుల్యత్వ మితి.

తిలకవ్యాఖ్యానేతు "వేదైశ్చ సమ్మితం" సకల వేద రహస్యప్రతిపాదకతుల్యం - ఇతి ప్రతిపాదనం దృశ్యతే॥ నచైతావన్మాత్రం తతః పునశ్చ వాల్మీకిరామాయణావిర్భావాది ప్రస్తావనారూప బాలకాండ చతుర్థసర్గేపి॥ "శ్లో॥ వేదోపబృంహణార్థాయ తావగ్రాహయత ప్రభుః। ఇత్యస్య శ్లోకస్యాపి "వ్యాఖ్యానతో విశేషప్రతిపత్తి" రితి న్యాయేన విశిష్టవ్యాఖ్యాకర్తృభి స్సంకలితానా మర్థానాం పరిగ్రాహ్యతమత్వాత్. గోవిందరాజ వ్యాఖ్యానేతు వేదోపబృంహణ ప్రయోజనాయ - ఉపబృంహణం నామ నానాశాఖానుసారేణ నిర్ణీత వేదార్థప్రతిపాదక గ్రంథ ఇత్యస్తి అతఏవోచ్యతే. - స్మృ - శ్లో॥ ఇతిహాస పురాణాభ్యాం వేదః సముపబృంహయేత్. బిభేత్యల్పశ్రుతా ద్వేదో మామయం ప్రహరిష్యతీతి - పునః తస్యైవ శ్లోకస్య మాహేశ్వరతీర్థవ్యాఖ్యానేపి వేదార్థవ్యక్తీకరణాయే" త్యస్తి. తిలకవ్యాఖ్యానేఽపి అనేక శ్రుతితాత్పర్య విషయీభూతార్థ ప్రతిపాదనతయా ప్రమాణ్య స్సోపాదేయత్వం సూచిత మితి దృశ్యతే"

పవిత్రము, పాపనాశనకరము, పుణ్యరూపము - వేదసమ్మతము. కావున నే మానవుడీ రామాయణమును పఠించునో యాతడు సర్వపాపములచే విడువబడును." అని యీ విషయమే చెప్పబడెను. ఈ శ్లోకమునకు గోవిందరాజవ్యాఖ్యాన మిట్లు కలదు. "వేదైశ్చ సమ్మిత" మనగా సర్వ వేద సదృశము. కావున నీ సంక్షేపరామాయణమును వేదమువలె నిత్యమును పారాయణము చేయవలయునని మఱల నాశ్లోకమునకే మాహేశ్వర తీర్థవ్యాఖ్యానమున "వేదైశ్చ సమ్మిత" మనగా సర్వవేదార్థ ప్రతిపాదన తుల్యమనియును (తిలకవ్యాఖ్యానమున) సకల వేదరహస్య ప్రతిపాదన తుల్యమనియును కలదు. ఇంతమాత్రమేకాక వాల్మీకిరామాయణావిర్భావాది ప్రస్తావనారూపమగు బాలకాండమున నాల్గవసర్గయందు" శ్లో. తా. వేదార్థప్రయోజనార్థమై యీ రామాయణ మా వాల్మీకి కుశలవుల కనుగ్రహించెను. (అను శ్లోకమునకు) వ్యాఖ్యానముచే విశేష విజ్ఞాన మేర్పడును. అను న్యాయమువలన గొప్పపండితులగు వ్యాఖ్యాకర్తలచే చెప్పబడిన నర్థము తప్పక స్వీకరింపదగినదగుటచేత గోవిందరాజ వ్యాఖ్యానమందు వేదోపబృంహణప్రయోజనార్థమనియును ఉపబృంహణ మనగా నానాశాఖానుసారమున నిర్ణయింపబడిన వేదరప్రతిపాదక గ్రంథమని కలదు.

కావుననే స్మృతి "శ్లో తా. ఇతిహాసపురాణముల కనుకూలముగనే వేదార్థము చెప్పవలయును. అట్లు చెప్పనివానిగూర్చి, ఆ వేదమే యీతని కేమియు తెలియదు, నన్ను బాధించుచున్నాడు" అని భయపడును. (అని చెప్పబడినది) మరల వేదోపబృంహణమను నా శ్లోకమునకే తిలక వ్యాఖ్యానమం దిట్లు కలదు. "ఉపబృంహణ మనగా_అనేక శ్రుతితాత్పర్య రహస్యార్థమును ప్రతిపాదించునదికావుననే పురాణేతిహాసముల నత్యంత ప్రమాణరూపమున స్వీకరింపవలయునని సూచింపబడిన"దని కలదు.

ప్రామాణ్యనిరూపణేతు "ప్రమాణం పరమం శ్రుతిః" ఇతి కిల మహాప్రామాణికాంగీకృత మార్గం. అతఏవ సాక్షాత్సర్వవేదశిరాత్మక పంచోపనిషత్స్వపి శ్రీరామచంద్రస్య సగుణనిర్గుణాత్మక స్వరూప సర్వలీలాధర్మప్రవర్తనాదిక మపి శ్రూయతే॥ ఇత్యతః - రామాయణంనామ సాక్షాద్వేదస్వరూప మేవేతి విజ్ఞాతవ్యమేవ. అతఏవ ఖలు ఇతఃపూర్వమేవ మయా సాక్షాచ్ఛ్రీరామచంద్రప్రేరణయా ఋగ్వేదాద్భాష్య సహితం సతాత్పర్యం - వేదరామాయణమితి సముద్ధృత్య విరచయ్య ముద్రాపయిత్వా ప్రత్యేక గ్రంథరూపేణ - కేవల సంస్కృతం అన్య దాంధ్రతాత్పర్యసహితం సంగ్రథ్య పునస్స దేవ సుందర యుద్ధకాండయోశ్చైతదుత్తరకాండేఽపి గ్రంథాదౌ తత్తత్కాండస్థ కథాపురస్కృతం అతః సుందరే సంపూర్ణత శ్చోత్తరకాండేఽపి నిక్షిప్తం. తస్మాదస్మిన్విషయే సందిహానైః ప్రత్యక్షీక్రియతా మితి." తథాచ "శ్రీమద్వాల్మీకిరామాయణం నామ సాక్షాద్వేద ఏవేతి నిరూపణార్థం వేదసమర్థన ప్రకాశగ్రంథకర్త్రా "శ్లో॥ తేషు వేదస్థమంత్రాణాం బుద్ధిమా నుద్ధరేత్ సుఖం." ఇతి భారద్వాజోక్త్యా "శ్రీమద్వాల్మీకిరామాయణశ్లోకాత్ కృష్ణ యజుర్వేదీయ ప్రథమకాండే ప్రశ్నాష్టక ముద్ధృత్య తద్గ్రంథం పండితానాం హస్తే నిక్షిప్తం. పునశ్చ ఋగ్వేదే వర్గచతుష్టయం తథైవ సామవేదసూక్తమపి చేతి. న తావన్మాత్రేణ తద్రామాయణం 1. వేదత్వేన, 2. ధర్మశాస్త్రత్వేన, 3. పురాణేతిహాస కావ్యత్వేనాపి పురాణేషు ప్రతిపాదనం.

ముఖ్యమగు ప్రామాణ్యనిరూపణమందు "వేదమే పరమప్రమాణమనికదా ప్రామాణికు లంగీకరించినమార్గము। కావుననే వేదశిరస్సులగు పంచోపనిషత్తులందు సహితము శ్రీరామచంద్రుని సగుణనిర్గుణాత్మకమగు సర్వలీలాధర్మప్రవర్తనాదికమంతయును వినిపింపబడినది.

ఇట్లు చెప్పబడుటచేత శ్రీరామాయణము సాక్షాద్వేదరూపమనియే తెలియుచున్నది. ఆ కారణముననేకదా ఇంతకుపూర్వము నాచేత శ్రీరామచంద్రప్రేరణచే సుప్రసిద్ధ ఋగ్వేదమునుండి భాష్యసహితముగ తాత్పర్యముగ ఆయా మంత్రముల నుద్ధరించి వ్రాయబడి, వేదరామాయణమను వేదగ్రంథమును భాష్యసహితము సంస్కృతమందును, దాని కాంధ్రతాత్పర్యయుతముగను ముద్రింపింపబడి మరల దాని విభజించి శ్రీరామాయణ సారోద్ధార సుందరకాండమున మొదటినుండి యా కాండకథవరకును యుద్ధకాండమున నా కథవరకును చేర్చబడి ప్రస్తుతోత్తరకాండమున సంపూర్ణముగను చేర్చబడినది. కావున నీ విషయమందు సందేహము గలవా రా గ్రంథమును పరిశీలింపుడని వేడుచున్నాను. మరియును శ్రీమద్వాల్మీకిరామాయణ మనగా సాక్షాద్వేదమే యగునని నిరూపించుటకై వేద సమర్థనప్రకాశ గ్రంథకర్త శ్లో. తా. వాల్మీకిరామాయణము కేవలవేదమే యగును, బుద్ధిమంతులైనవారు దానినుండి వేదమంత్రము లుద్ధరింపుడను భరద్వాజవచనానుసారము శ్రీమద్వాల్మీకిరామాయణ శ్లోకములనుండి - కృష్ణయజుర్వేదీయ ప్రథమ కాండమందు 8 ప్రశ్నలు నుద్ధరించి ఆగ్రంథమును పండితుల హస్తములం దుంచెను. మరల నా గ్రంథమందు ఋగ్వేదమున 4 వర్గములును సామవేదసూక్తము సహితము నుద్ధరింపబడెను.

అంతమాత్రమేగాక రామాయణము 1. వేదమనియును, 2. ధర్మశాస్త్రమనియు, 3. సంహితాపురాణేతిహాసమనియును పురాణములందు

దృశ్యతే, అంతతః రామాయణగ్రంథే "శ్లో॥ యదిహాస్తి తదన్యత్ర, యన్నేహాస్తి న తత్క్వచిత్. ఇతి ప్రతిజ్ఞాపూర్వక సిద్ధాంతవచనమ ప్యుమాసంహితాదిషు ప్రతిపాదిత వచన ముపలభ్యతే. అతఏవ వేదస్వరూపవివరణే విద్యారణ్యభాష్యేపి నిరుక్తసూత్ర మిద ముదాహృతం. "మంత్రబ్రాహ్మణస్య (వేదస్య) లోకవృత్త మితిహాసస్యచ లోకవ్యవస్థాపన ధర్మశాస్త్రవిషయః తత ఏకేన – సర్వాం వ్యవస్థాప్యతే ఇతి. అతఏ వోచ్యతే. శ్రీరామవ ద్వర్తితవ్యం – న రావణవ దితి. తస్మా ద్బ్రాహ్మణవ ద్రామాయణస్యాఽపి గ్రాహ్యం భవతి, వేదే, మంత్రబ్రాహ్మణయో ర్వేదనామ ధేయ మిత్యుక్త్వాత్. "శ్రు" యద్బ్రాహ్మణా నితిహాసాన్పురాణాని కల్పా న్గాథా నారాశగ్ంసీః ప్రీణాతి. ఇతి వేద స్వరూప నిరూపణత్వాచ్చ. శుక్లయజుర్వేదీయ శతపథ బ్రాహ్మణేతు– బ్రహ్మన్ శబ్దస్య అణ్ ప్రత్యయ సంయోగేన "బ్రాహ్మణశబ్ద స్సంబభూవ" బ్రాహ్మణం నామ – మంత్ర వైరుక్త్య వినియోగ ప్రయోజన ప్రతిష్ఠాది విజ్ఞాన రూప ఇతిహాస మిత్యస్తి. తస్మిన్ పౌరాణి కేతిహాసోక్తానేన కథాప్రశంసాదిక మస్తి.

తథాహి = ఋగ్వేద సం. 10-71-3 శ్రు॥ యజ్ఞేన వాచంపంనీయమాయం స్తా మన్వవింద న్నృషిషు ప్రవిష్టాం ఇతి– శ్రుతిం పశ్యంతి మునయః వదంతిచ తథా స్మృతిం ఇతి. భారతే శాంతిపర్వణి 210అ. 19శ్లో। యుగాం తేఽన్తర్హితాన్వేదా

ప్రతిపాదింపబడెను. చివరకు – ఉమాసంహితయందు "శ్లో. తా. ఈ రామాయణమందున్న విషయమే సర్వత్ర కలదు. రామాయణమునందులేని భావము ప్రపంచమం దెచ్చటను లేదు." అని ప్రతిజ్ఞాపూర్వకముగ చెప్పబడినది, కావుననే వేదస్వరూపవివరణమందు విద్యారణ్యభాష్యమందీ నిరుక్తసూక్త ముదహరింపబడెను. "సూ. తా. మంత్రబ్రాహ్మణములను రెండిటికిని వేదమని పేరు, అట్టి వేదమునకు లోకవృత్తమగు నితిహాసము – లోకవ్యవస్థాధర్మస్థాపన వ్యవస్థావిషయరూపము. కావున దానివలననే సర్వధర్మసిద్ధాంతములను నిర్ణయింపబడినవి." అని. కావుననే "శ్రీరామాదులవలె ప్రవర్తింపవలయును." "రావణాదులవలె ప్రవర్తింపరాదు."అనుసామ్యముకలదు. వేదమందును "మంత్రబ్రాహ్మణముల వేదనామధేయములనియును, కావుననే బ్రాహ్మణములగు పురాణేతిహాస కల్పగాథలను వరుల ధర్మప్రవర్తనము సహితము ప్రమాణమైనదే యనియు కలదు.

శుక్ల యజుర్వేదీయ శతపథబ్రాహ్మణమందు ఇట్లు కలదు. బ్రహ్మన్ శబ్దమునకు అణ్ ప్రత్యయము చేర్ప బ్రాహ్మణ మను శబ్దము యేర్పడెను. బ్రాహ్మణ మనగా మంత్రనిరుక్తము వినియోగ ప్రయోజన ప్రతిష్ఠాది విజ్ఞానరూప ఇతిహాసమని అర్థము. దానియం దనేక పౌరాణికేతిహాసకథలు కలవు.

ఋగ్వేదసంహిత (10-71-3 శ్రుతి) వేదమువలన చెప్పబడిన విషయమునే మహర్షులు తమ తపోబలముచే తెలిసికొనగల్గిరి అనియును. మనుస్మృతియందు, మహర్షులు వేదార్థమును తెలిసికొని పలికిన పలుకులకే స్మృతులని పేరు అనియును, మహాభారతశాంతిపర్వ 210 అధ్యాయమున 19 శ్లోకమందు పూర్వకల్పాంతమున నష్టమైన వేదములను

దా న్నేతిహాసాన్మహర్షయః। లేభిరే తపసా పూర్వమనుజ్ఞాతా
స్స్వయంభువా ఇతి. తపసా కింభవేదితి చేదుచ్యతే. 'శ్లో॥ య
ద్దుఃఖం యద్దురారాపం యత్కష్టం యచ్చ దుస్తరం।' "త
త్సర్వం తపసా సాధ్యం తపోహి దురతిక్రమమితి."చారిత్రంతు
సతాం వృత్త"మితి. "ఆచారశ్చ సతాం ధర్మః, సంతశ్చా
చారలక్షణా" ఇతి మహాభారతోక్తేశ్చ,అతఏవోక్తం.పతం
జలినా "సూ॥ స్వాధ్యాయాదీశ్వర ప్రణిధానాద్వా ఇత్యుక్తం.
పునశ్చ మనుస్మృతౌ- శ్లో॥అనాదినిధనా నిత్యా వాగుత్సృష్టా
స్వయంభువా। ఆదౌ వేదమయీ దివ్యాయతస్సర్వాః ప్రవృ
త్తయః॥ ఇతి. శ్రు॥ యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో
వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై। ఇత్యుక్త శ్రుతిస్మృతి
వచనైస్సర్వపురాణేతిహాసరూపేణ వేదఏవ ప్రకాశ్యతేతి
జ్ఞాయతే। అతఏవ పురాణేతిహాస్య ప్రమాణానీత్యుక్తి
ర్నసంగచ్ఛతే। పూర్వమీమాంసా సూ 1-2-7.

పురాణేతిహాసాదికమర్థవాదరూపమపి ప్రమాణమేవ
విధినా త్వేకవాక్యత్వా త్స్తుత్యర్థేన విధీనాం. ఇతి నిర్ణీతం
దృశ్యతే. అపిచ స్మృతిః 'శ్లో॥ పురాణం సర్వశాస్త్రాణాం
ప్రథమం బ్రహ్మణా స్మృతం।అనంతరంతు వక్త్రేభ్యో వేదా
స్తస్య వినిర్గతాః॥ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహ
యేత్। బిభే త్యల్పశ్రుతా ద్వేదో మామయం ప్రహరి
ష్యతి. ఇత్యాది నిర్ణయవాక్యైః రామాయణంనామ వేద
ప్రతిపాద్యమాన పరమపురుషస్య శ్రీరామచంద్రస్య సాక్షా
న్మహాలీలావిశేషవర్ణనాత్ - వేదతుల్యత్వం - వేదార్థప్రతి

మహర్షులు తమ తపోబలముచే బ్రహ్మదేవుని యాజ్ఞవలన మొదట తెలిసి
కొని రనియును తపస్సుచే నేమియగు ననినచో "శ్లో. తా. యేది దుఃఖము
చేతనైనను సాధింపరానిదో ఏది ప్రాప్తించుటకు వీలులేనిదో ఏది దుస్తర
మైనదో అదంతయును తపశ్శక్తిచే సాధింపవచ్చును కావున తపశ్శక్తిని
దాటుట కేరితరమును గాదు. పెద్దల వృత్తమంతయును చారిత్రాత్మకమని
యును శిష్టాచారమే పెద్దల కాచరింపతగిన ధర్మమనియును ఆచారమే
పెద్దలను తెలియజేయు ధర్మమనియును భారతమందు చెప్పబడుటవలనను
పతంజలి మహర్షి. "సూ. సద్విషయకమగు శ్రవణ మననము లాచరించి
అందుచెప్పబడినట్లు ఈశ్వరారాధనముచేసినగాని ఈశ్వరానుగ్రహము కలుగ
దని చెప్పెను. మరల మనుస్మృతియందు శ్లో. తా. ఆ స్వయంభువగు
బ్రహ్మ తన తపశ్శక్తిచే సృష్ట్యాదియందు ఆదిమధ్యాంతరహితమగు వేద
మును గ్రహించి వేదమును వెలిపరచెను. దానివలననే సర్వధర్మప్రవర్త
నము లేర్పడె" ననియును. 'శ్రు. తా. ఏ పరమాత్మ సృష్ట్యాదియందు
బ్రహ్మదేవుని సృష్టించి ఆయనకు వేదములు స్ఫురింపజేసెనో అట్టి సర్వ
బుద్ధిప్రకాశకుడగు పరమాత్ముని మోక్షాసక్తిచే శరణము వేడుచున్నాను."
అను టాదిగాగల శ్రుతిస్మృతిసంహితావచనములవలన సర్వపురాణేతిహాస
రూపమున వేదమే ప్రకాశించుచున్నది గావున పురాణేతిహాసముల ప్రమా
ణములు అనుట సరికాదు. పూర్వ మీ మాం సా 1-2-7 సూత్ర
మందును ఇట్లు కలదు. "పురాణేతిహాసము లర్థవాదరూపములైనను
ప్రమాణములే యని 'సూ. పురాణేతిహాసములు స్తుత్యర్థమున విధితో నేకీ
భవించునుగాన ప్రమాణములే"యని నిర్ణయింపబడెను. స్మృతులందును
'శ్లో. తా. బ్రహ్మదేవుడు సృష్ట్యాదియందు పురాణములనే స్మరించెను.
తదనంతరము తన ముఖమునుండి వేదములు వెలువడినవి. అట్టి పురా
ణేతిహాసములచే వేదార్థము పూర్తియగుచున్నది. వాని నెఱుగని వేదార్థము
చెప్పువానిగూర్చిన నీతడు నన్ను ప్రహరించుచున్నాడని వేదము భయ
పడును"అని కలదు.ఇత్యాది నిర్ణయవాక్యముచే సనకు వేదప్రతిపాద్యమా
నుడైనపరమపురుషుడగు శ్రీరామచంద్రరూపుడగు సాక్షాన్నారాయణుని లీలా
విశేషవర్ణన గ్రంథమగుటచే రామాయణము వేదతుల్యమనియును వేదార్థ

పాదన గ్రంథమేవేతి వ్యజ్యతే॥ అతఏవ శ్రీరామమాహాత్మ్య మపి విశదీకృతం వేదవేదాంత పురాణేతిహాసాదిషు సర్వత్ర.

స్కాందేతు, కేదారఖండే, "శ్లో॥ నతత్పురాణం నహి యత్ర రామో। యస్యాం న రామో నచ సంహితాచ॥ న చేతిహాసో నహి యత్ర రామః। కావ్యం న తస్యా న్నహి యత్ర రామః॥ ఇతి. పునశ్చ ఇతిహాస సముచ్చయేఽప్యేవ మేవ ప్రతిపాద్యతే. తస్మాద్రామ ఏవ పరంబ్రహ్మేత్యాది నా పరశ్శత శ్రుతివచనా న్యుపలభ్యంతే॥ సర్వత్రచ.

4. అథ రామాయణశబ్ద నిర్వచనమ్.

న తావన్మాత్రేణ. రామాయణశబ్ద నిర్వచనమ ప్యేత ద్విధయా పండితమహాశయైః నిర్ణీతాః. తథాహి -

1. రామ మయతి ప్రాపయతీతి రామాయణ మితి వా.
2. రామ మయతి ఖ్యాపయతీతి రామాయణ మితివా.
3. రామస్య - అయనం స్థానం ప్రాపయతీతి - వా.
4. రామః అయ్యతే ప్రాప్యతే అనేనేతివా
5. వాల్మీకిరామాయణే, 'శ్లో॥ కావ్యం రామాయణం కృత్స్నం సీతాయాశ్చరితం మహత్ ।పౌలస్త్యవధమిత్యేవ చకార చరితవ్రత ఇతి దృశ్యమానత్వాత్.
6. రామాయాః - సీతాయాః పాతివ్రత్యాది చరితం ఖ్యాపయతీతి రామాయణ మితివా.
7. శ్రీరామచంద్ర స్యానంతకల్యాణ సద్గుణలీలా ధర్మప్రవర్తనా ద్యాఖ్యాత్వాచ్చ -

ప్రతిపాదన గ్రంథమనియును తెలియుచున్నది. కావుననే వేదవేదాంత ధర్మశాస్త్రసంహితాపురాణేతిహాసము లన్నిటియందును శ్రీరామ మాహాత్మ్యము విశదముగా గలదు. స్కాందపురాణమున కేదారఖండమందును, ఇతిహాస సముచ్చయమందును యీ క్రింది శ్లోకము కలదు. అదేదందురా- వినుడు, "శ్లో. తా. ఏ పురాణమందు శ్రీరామచంద్రుని ప్రసక్తిలేదో అది పురాణము కాదు. అటులనే అవి సంహితా ఇతిహాసకావ్యములును కావు." అని. కావుననే శ్రీరామచంద్రమూర్తియే పరబ్రహ్మ యని పరశ్శతవచనములు సర్వత్ర కనుపడును.

4. రామాయణ శబ్దనిర్వచనము

ఇంతమాత్రమేకాదు. రామాయణ శబ్దనిర్వచనము యీక్రింది విధమున పండితమహాశయులు నిర్ణయించిరి. అదేదందురా? వినుడు. 1. శ్రీరామచంద్రుని ప్రాపింపచేయునుగాన నీగ్రంథమునకు రామాయణమను పేరేర్పడెను. లేక 2 శ్రీరాముని తెలియునుగాన రామాయణము. 3. శ్రీరామస్థానమును ప్రాపింపచేయును గాన రామాయణము. 4. దీని వలన శ్రీరాముడు తప్పక ప్రాపించునుగాన రామాయణము. 5. వాల్మీకి రామాయణమందే ఈ రామాయణ కావ్యమంతయును గొప్పదైన సీతాదేవి చరిత్రమనియును - పౌలస్త్యవధయను నుద్దేశ్య సద్వ్రతాచరణపరాయణు డగు వాల్మీకి రచించెను." అని కలదు. గావున సీతాచరిత్రము గాన రామాయణ మని దీనికి పేరు."అని కలదు. అదెట్లందురా- వినుడు. రామాయణమన స్త్రీ లింగ మగుటచే రామా యను పేరగు సీతాచరిత్రము గాన రామాయణము. 6. శ్రీరామచంద్రుని అనంతకల్యాణ ధర్మసద్గుణలీలాప్రవర్తనాదుల చరిత్రము గావున రామాయణమని అనేకవిధములుగ వివరించిరి,

సారం నారదేన శ్రుత్వా రామాయణకావ్యం 24 సహస్ర శ్లోకరూపేణ చకారేతి వేదితవ్యమ్ ॥

తదేవోక్తం. శ్రీమద్వాల్మీకి రామాయణే, బాల కాండే, ప్రథమసర్గే, సప్తమశ్లోకే వాల్మీకింప్రతి నారదేన- "శ్లో॥ మునే వక్ష్యామ్యహం బుద్ధ్వా, తైర్యుక్తం శ్రూయతాం నరః॥" ఇతి. తచ్ఛ్లోకస్య గోవిందరాజవ్యాఖ్యేదం - వ్యా"బుద్ధ్వావక్ష్యామితి=మత్పితృసకాశాత్ శతకోటిరామాయణముఖేన విదిత్వా త్వాం వక్ష్యామీతి. పునః అత్రైవ అతఃపూర్వస్థ "తపస్స్వాధ్యాయ నిరత"మితి శ్లోకస్య శ్రీరామ పండితకృత తిలకవ్యాఖ్యానే - ఏవం దృశ్యతే. బ్రహ్మాంశ భూతఏవ వాల్మీకిః స్వకృతం శతకోటి రామాయణసార భూతం చతుర్వింశత్యక్షర గాయత్ర్యాఖ్య పరబ్రహ్మవిద్యా విలాసభూతం రామాయణం చతుర్వింశతి సహస్రశ్లోకం కృత్వా కుశలవాభ్యామగ్రాహయత్॥ ఇతి॥ మహేశ్వర తీర్థీయ వ్యాఖ్యానేతు - బ్రహ్మలోకప్రసిద్ధం శతకోటి ప్రవిస్తరం రామాయణం భూలోకవర్తినాం చతుర్ణాం వర్ణానాం తాపత్రయవిమోచనార్థం సంక్షిప్య రచయితుముద్యుక్తః పరమకారుణికో బ్రహ్మా వాల్మీకిరూపేణ భూమౌ స్వాంశేన సమభవత్। తథాచ స్కాందే - 'శ్లో॥ వాల్మీకిరభవద్బ్రహ్మ ...". మత్స్యపురాణే 58 అ.శ్లో॥ వాల్మీకినాచ యత్ప్రోక్తం రామోపాఖ్యానముత్తమం। బ్రహ్మలోకస్థితం తచ్చ శతకోటి ప్రవిస్తరం। ఆహృత్య నారదేనైవ వాల్మీకాయ నివేదితం। ఇత్యస్తి. శ్రీమద్వాల్మీకిరామాయణోత్పత్తికాలనిర్ణయే

యణ సారమును నారదుని యుపదేశమున గ్రహించి కావ్యరూపమున రచించెనని తెలియవలెను.

ఆ విషయమే వాల్మీకిరామాయణమున ప్రథమసర్గయందు 7 వ శ్లోకమున వాల్మీకిప్రశ్నకు సమాధానముగ నారదుడు "శ్లో. తా. ఓ వాల్మీకిమునిచంద్రమా! మీ రడిగిన సద్గుణములుగల వానిని బాగుగ జ్ఞప్తికి దెచ్చుకొని, చెప్పెదను వినుము" అనెను. ఈ శ్లోకమునకు గోవిందరాజవ్యాఖ్యానమిట్లు కలదు. "బుద్ధ్వావక్ష్యామి" అనగా మాతండ్రి యగు బ్రహ్మదేవునిసన్నిధినిగల శతకోటిశ్లోకరామాయణమందు మీ రడిగినట్టి వ్యక్తిని జ్ఞాపకము తెచ్చుకొని చెప్పెద"నని కలదు. మరల నచ్చటనే అంతకుపూర్వమందుగల "తపస్స్వాధ్యాయనిరత"మను శ్లోకమునకు శ్రీరామపండిత తిలక వ్యాఖ్యానమున నిట్లు కలదు. "వాల్మీకి మహర్షి సాక్షద్బ్రహ్మాంశసంభూతు డగుటచే తత్పూర్వము తనచే రచింపబడిన శతకోటి శ్లోకపరిమిత రామాయణసారమును (24) గాయత్రీ మంత్రాక్షర పరవిద్యావిలాసరూపమును సంపుటితముచేసి 24 వేల శ్లోకపరిమితముగ రామాయణమును రచించి కుశలవుల కనుగ్రహించెను." అని కలదు. ఆ శ్లోకమునకే మాహేశ్వర తీర్థవ్యాఖ్యానమం దీ విధమున కలదు. బ్రహ్మలోక ప్రసిద్ధమగు శతకోటి శ్లోకపరిమిత రామాయణమునే భూలోకమునందుగల చాతుర్వర్ణములవారికి నీ తాపత్రయముల తొలంగించుటకొరకై సంక్షేపముగా చెప్పదలచి" ఆ బ్రహ్మయే వాల్మీకి మహర్షి రూపమున నీ భూలోకమున స్వాంశతో నవతరించెను. కావుననే స్కాంద పురాణమందు "శ్లో. తా. బ్రహ్మదేవుడే వాల్మీకి మహర్షి యయ్యెనని కలదు. మత్స్యపురాణమందు 58 వ సర్గయందు "శ్లో. తా. శ్రీమద్వాల్మీకి మహర్షిచే రచింపబడిన 24 వేల కావ్యశ్లోకములుగల రామాయణమున సహితము బ్రహ్మలోకమునగల శతకోటి రామాయణమును సంగ్రహపరచి వాల్మీకి ఉపదేశింపబడెను." అని కలదు.

శ్రీమ ద్వాల్మీకిరామాయణో త్తరకాండే, ఏవ ముచ్యతే ।
'శ్లో॥ ప్రాప్తరాజ్యస్య రామస్య వాల్మీకి ర్భగవాన్ ఋషిః ॥
చకార చరితం కృత్స్నం విచిత్రపద మాత్మవాన్" - ఇతి ॥
పునశ్చ "శ్లో॥ రామస్సీతా మనుప్రాప్య రాజ్యం పున రవాప్తవాన్ । ఇతి బాలకాండే పూర్వమే వోక్తం । అపి చాత్ర రచనాముఖ్యకాలనిర్ణయ ముత్తరకాండే-"శ్లో॥ తథాఽనయో ర్విహరత స్సీతారాఘవయో శ్చిరం 'దశవర్ష సహస్రాణి గతాని సుమహాత్మనోః'॥ ఇతి ॥ తదనంతరమేవ సీతాదేవ్యాః వాల్మీకాశ్రమ ప్రవేశః కుశలవోత్పత్తిశ్చ। తేషా ముపనయన వేదాధ్యయనానంతరం నారదాగమనం ప్రశ్నప్రతివచనానంతరమేవ మానిషాద" ఇతి శ్లోకోత్పత్తి రిత్యురరీకృతం దృశ్యతేతిచ - సుస్పష్టం । ఏత త్సర్వ మాలోచ్య సృష్ట్యాదౌ ప్రాచేతసేన శతకోటి రామాయణావిర్భావ ఇతిచ - తదనంతరమే వానేకార్ష రామాయణా నీతిహాసరూపాణీతిచ. అంతతః ప్రాచేతసావతారరూప శ్రీమద్వాల్మీకిమహర్షిణా శ్రీరామ రాజ్యకాలేఏవ కావ్యలక్షణలక్షిత శ్రీమద్రామాయణ మాది కావ్యోత్పత్తి రితిచ సిద్ధాంతీక్రియతే ॥

6, శ్రీమద్వాల్మీకిరామాయణో త్తరకాండ స్వరూప నిర్ణయః

అథ వాల్మీకిరామాయణో త్తరకాండ స్వరూప నిర్ణయః క్రియతే. తత్రానేకభేదవాద దర్శనాత్ । తేషు ప్రధాన మల్లనిబర్హణన్యాయేన వాదత్రయ ముపన్యస్య సిద్ధాంత

శ్రీమద్వాల్మీకి రామాయణోత్పత్తి కాలము తెలిసికొనుటకు - శ్రీమద్వాల్మీకిరామాయణో త్తరకాండమునందే ఇట్లు చెప్పబడినది. "శ్లో. తా. శ్రీరామచంద్రుడు రావణుని సంహరించి మరల సీతను అయోధ్యాపురమునకు తీసికొనివచ్చి రాజ్యమును స్వీకరించెను. అనియును శ్రీరామచంద్రుడు రాజ్యముచేయు కాలమున భగవంతుడగు వాల్మీకిమహర్షి విచిత్రపదములచే ఆత్మజ్ఞానియగుటచే రామాయణమును పూర్తిగా రచించెను।" అని బాలకాండమున చెప్పబడినది. అట్టి రాజ్యకాలమందు రామాయణ రచనకు ముఖ్యకాలమేది యనిన యీ క్రిందివిధమున నుత్తరకాండమున గలదు. "శ్లో. తా. అటుల సీతారాములు అయోధ్యయందు విహరించుచుండగా పదివేల సంవత్సరముల కాల మా మహాత్ములకు జరిగిపోయెను" అని. తదనంతరమే శ్రీరామచంద్రుడు సీతాదేవిని వాల్మీకాశ్రమమునకు పంపుట, అచ్చటనే కుశలవులు పుట్టుట, వారి కుపనయన వేదాధ్యయనానంతరము నారదాగమనము, వాల్మీకి నారద ప్రశ్న ప్రతివచనములును, మానిషాద శ్లోకోత్పత్తియనియును సుస్పష్టముగ నిర్ణయింపబడినది.

ఇదంతయు కలిపి తెలిసికొనినచో సృష్ట్యాదియందే ప్రాచేతసుడను బ్రహ్మపుత్ర జ్యేష్ఠునిచే శతకోటిశ్లోక రామాయణోత్పత్తి యనియును, తదనంతర మనేకార్ష రామాయణములున్నూ ఇతిహాసరూపములు ఏర్పడెననియును, పిమ్మటనే ప్రాచేతసావతారమగు వాల్మీకిమహర్షిచే శ్రీరామరాజ్యకాలమందే కావ్యలక్షణ రామాయణోత్పత్తి యనియును సిద్ధాంతము అని తెలియుచున్నది.

శ్రీమద్వాల్మీకి రామాయణోత్తరకాండ స్వరూప నిర్ణయము

ఇక రామాయణోత్తరకాండ స్వరూపము నిర్ణయము చేయబడుచున్నది. ఈ విషయమున ననేక భేదవాదము లుండుటవలన నిది ముఖ్యము. అందు ప్రధాన మల్లనిబర్హణ న్యాయమున మూడువిధము

ముచ్యతే. గుణోపసంహారరూపేణ, తథాహి- తేషు ప్రథమాః (1) శ్రీమద్వాల్మీకిమహర్షిణా శ్రీమద్రామాయణం శ్రీరామపట్టాభిషేకాంతం షట్కాండాత్మకమేవ. "శ్లో॥ తపస్స్వాధ్యాయ" మిత్యాది శ్లోకాదారభ్య కృతవాన్. అతఏవ పద్మపురాణే, పాతాళఖండే, 67 అధ్యాయేతు శ్రీమద్వాల్మీకిరామాయణ - 1 బాల, - 2 అయోధ్య, 3 అరణ్య, 4 కిష్కింధా, 5 సుందర, 6 యుద్ధకాండాంత పారాయణఫలం నిరూప్య, తతః "శ్లో॥ ఇతి షట్కాండ మాఖ్యాతం బ్రహ్మహత్యాఽపనోదనం। సంక్షేపతో మయా తుభ్య మాఖ్యాతం సుమనోహరం। చతుర్వింశతి సాహస్రం షట్కాండపరిచిహ్నితం। తద్వై రామాయణం ప్రోక్తం మహాపాతకనాశనం॥ ఇత్యుక్తం. పునశ్చ బ్రహ్మాండపురాణే ఏకపంచాశ దుత్తరశతత మాధ్యాయే సనత్కుమారంప్రతి- శివః "శ్లో॥ ఆచార్యాః కేచి దూచుర్వై పరమార్థప్రకాశకాః"॥ ఇత్యారభ్య ఉత్తరకాండ మిత్యేకగ్రంథమస్తీతి శ్రూయమాణత్వేపి తన్నగ్రాహ్య మిత్యర్థేన "శ్లో॥ దేవాలయేషు సర్వేషు నవరాత్రిదిషు ద్విజః। తథాన్యేషుచ సర్వేషు వ్రతోద్యాపనకర్మసు॥ ఉత్తరో నైవ పాఠ్యస్స్యా న్నైవ శ్రావ్యః కదాచనేతి ప్రతిపాదనం దృశ్యతే. అతఏవ శ్రీమద్రామాయణబాలకాండేపి-'తదుఃగతి సమాససంధియోగం, సమమధురోఽపనతార్థవాక్యబద్ధం। రఘువరచరితం మునిప్రణీతం దశశిరసశ్చ వధం నిశామయధ్వ' మితి ఘంటాఘోషేణ యుద్ధకాండాంతశ్రవణ మాత్రమేవ ప్రతిపాదితం. ఇత్యతోఽప్య

లైన వాదములు పూర్వపక్షమునమాత్రి ముపన్యసించి వాటిని ఖండించి సిద్ధాంతము చెప్పబడుచున్నది.

అందు మొదటి వాదమునా రిట్లు చెప్పెదరు. "వాల్మీకి రచిత శ్రీమద్రామాయణమన శ్రీరామ పట్టాభిషేకాంతమగు షట్కాండములు మాత్రిమే యగును. ఏల యందురా! వినుడు. శ్లో. తపస్స్వాధ్యాయనిరత మను శ్లోకము మొదలిడి శ్రీమద్వాల్మీకి 6 కాండల రామాయణమే రచించెను. కావుననే పద్మపురాణమున పాతాళఖండమందు 67 వ అధ్యాయమందు 1 బాల, 2 అయోధ్య, 3 ఆరణ్య. 4 కిష్కింధా, 5 సుందర, 6 యుద్ధకాండ ఫలముల నిరూపించి అటుపిమ్మట "శ్లో. ఇట్లు శ్రీమద్వాల్మీకిరామాయణమని షట్కాండల ఫలమును, బ్రహ్మహత్యాఽపనోదన మనిమాత్రిమే చెప్పబడినది, కావున రామాయణ మనగా మహాపాతకనాశనకరమగు షట్కాండ పరిమితమైనదే యగును. 24 వేల శ్లోకములందే కలవు. అని తెలిసికొనవలయును. మరల నా బ్రహ్మాండపురాణమందే 151 వ అధ్యాయమున సనత్కుమారునిగూర్చి శివు డిట్లు చెప్పెను. శ్లో. తా. కొందరు పరమార్థ ప్రకాశకులగు గురువులు ఇట్లు చెప్పుదురు" అని ఆరంభించి ఉత్తరకాండ మను గ్రంథము కలదందురు అని కలదు. కాని అది గ్రహింపదగినది కాదను అర్థము వచ్చునట్లు మరల నీ విధముగా చెప్పబడినది. (శ్లో. తా. సర్వదేవాలయములందును నవరాత్రిదీక్షలందును అటులనే సర్వవ్రతోద్యాపనాదులందును బ్రాహ్మణులు ఉత్తరకాండము పారాయణమును శ్రవణమును ఎప్పుడును చేయరాదు") అని ప్రతిపాదింపబడెను. అది సక్రమమైనది కావుననే బాలకాండమందు "శ్లో. తా. ఈ వాల్మీకిరామాయణము మంచి సమాసములు, సంధులు - అంతటను మధురమగు చక్కని అర్థములతో కూడియుండునట్లుగ శ్రీమద్వాల్మీకి మహర్షి రావణవధను వ్రాసెను. కావున దీని నందరును శ్రవణాదులు గావింపుడు" అని ఘంటాఘోషముగ యుద్ధకాండాంత మాత్రరామాయణశ్రవణమే గావింపవలయును, అని ప్రతిపాదింపబడినది. కావున

త్సిద్ధాంతమేవ సత్యమితి. యద్వా ఉత్తరకాండాఖ్యమపి రామాయణషట్కాండాంతర్గత మేవేతి. కుత ఇతి చేత్- శ్రీరామపట్టాభిషేకపర్యంతం యుద్ధకాండస్య పూర్వకాండమితి తదుత్తరసైన్య విసర్జన పఠన పాఠన ఫలశ్రవణాదిక ముత్తరకాండమితిచ యుద్ధకాండాత్మకమేవ ద్విధా పరిగణ్యతే తిచ. మహతా పరికరబంధేన స్వీయసంఘమధ్యే హస్తతాడన పూర్వకం కేచన వక్ష్యంతి. ఇదం సర్వేషాం విదితమేవ.

ద్వితీయాస్తు- తద్విరుద్ధతయా ఏవ ముద్ఘోషయంతి। తథాహి=ఉత్తరకాండాఖ్యమపి శ్రీమద్వాల్మీకిమహర్షిణైవ కృతం, అతఏవ ప్రోచ్యతే. సంగ్రహరామాయణే వాల్మీకిం ప్రతి నారదేన "శ్లో॥ దశవర్షసహస్రాణి దశవర్షశతానిచ। రామో రాజ్య ముపాసిత్వా బ్రహ్మలోకం గమిష్య" తీతి॥ ప్రథమపక్షీయ నిరూపిత పద్మపురాణ, బ్రహ్మాండపురాణాఖ్య గ్రంథద్వయేఽపి వాల్మీకిరామాయణ ముత్తరకాండమపి- 'శ్లో॥ సీతావివాహపర్యంతం పాఠం కృత్వా సమాపయేత్'- ఇత్యుక్త్వాచ్చ. శ్రీమద్వాల్మీకిరామాయణేపి- బాలకాండే తృతీయసర్గే 'శ్లో॥ రఘువంశస్య చరితం చకార భగవాన్ ఋషిః రామాభిషేకాభ్యుదయం సర్వసైన్యవిసర్జనం॥ స్వరాష్ట్రరంజనంచైవ వైదేహ్యాశ్చ విసర్జనం। అనాగతంచ యత్కించిత్ రామస్య వసుధాతలే। తచ్చకారోత్తరే కావ్యే వాల్మీకి ర్భగవాన్ ఋషిః॥" ఇతి ప్రతిపాదనం దృశ్యతే. పునస్తత్రస్థ- అనాగత మిత్యుక్త వచనస్య గోవిందరాజ వ్యాఖ్యానే తచ్చ వైదేహ్యాశ్చ విసర్జన మిత్యంతం వాల్మీకిః

మా సిద్ధాంతమే సత్యము. లేక ఒకవేళ ఉత్తరకాండ మొకటి కలదను వచన మెచ్చటనైనను కనబడినను అదియును షట్కాండాంతర్గతమే యగును. ఏలయన్నచో శ్రీరామ పట్టాభిషేకాంతము యుద్ధకాండయందు పూర్వకాండమనియును పిమ్మటగల సైన్యవిసర్జనాది పఠనశ్రవణఫలాదిక మంతయు నుత్తరకాండ మనియును రామాయణయుద్ధకాండము రెండుగా పరిగణింపబడెననుచు, తమతమపైనున్న యుత్తరీయముల గొప్పగా నడుముల బిగించుకొని సాటివారుగల సంఘములందు చేతులు తట్టుచు చెప్పుకొందురు. ఇది యందరికును తెలియును.

ఇక రెండవ వాదమువారు - దానికి విరుద్ధముగా నిట్లు ఉద్ఘోషింతురు. అదే దందురా - వినుడు. ఉత్తరకాండ సహితము శ్రీమద్వాల్మీకి రచితమే యగును. కావుననే సంగ్రహణ రామాయణమునందు వాల్మీకి ప్రశ్నకు నారదుని ప్రతివచన మిట్లు కలదు. "శ్లో. తా. పదివేల సంవత్సరములను పిమ్మట పదినూర్ల సంవత్సరములను శ్రీరామచంద్రుడు రాజ్యమును ధర్మయుక్తముగ పాలించి తదుపరి బ్రహ్మలోకమున కేగగలడు" అని. కావుననే మొదటి పక్షమువారు ఉదహరించిన పద్మపురాణ బ్రహ్మాండపురాణములను రెండు గ్రంథములందును వాల్మీకి రామాయణోత్తర కాండమును సీతాత్యాగపర్యంతము పారాయణము చేసి గ్రంథ సమాపనము చేయవలయును అని గలదు. కావున శ్రీమద్వాల్మీకి రామాయణములోని బాలకాండ మూడవసర్గయందు "శ్లో. తా. శ్రీరాముని చరిత్ర మీ విధమున శ్రీమద్వాల్మీకి రచించెను. శ్రీరామపట్టాభిషేకమును సైన్యాదులను విసర్జించి స్వరాజ్య ప్రజారంజకమును సీతావిసర్జన మాదిగాగల రాబోవురామచరిత్ర మాతడీ భూలోకముననున్న ఉత్తరకావ్యమును రచించెనని కలదు. మరియును ఈ శ్లోకమందుగల- రాబోవు చరిత్రమను చోట శ్రీ గోవిందరాజవ్యాఖ్యాన మిట్లు కలదు. సీతావిసర్జనకథయే అంతముగాగల రామాయణమును వాల్మీకి రచించెనని. దానికి తార్కాణముగాగల శ్రీరామచంద్రుని పట్టాభిషేకానంతరము సీతతో పదివేల సంవత్సరములను, పిమ్మట పదినూర్ల సంవత్సరములను శ్రీరాముడు భూలోకమున

రామాయణం రచితవా నిత్యస్తి. తథాచ. శ్రీరామపట్టాభిషేకాంతం దశవర్ష సహస్రవర్షాణి తదనంతరమపి సహస్రవర్షాణ్యపి శ్రీరామావతారం భూమౌ స్థితత్వాత్॥ ఉత్తరకాండ పారాయణ శ్రవణాదికమపి సీతావిసర్జనపర్యంతమేవ శ్రీమద్వాల్మీకి రామాయణమితి జ్ఞేయం."తతఃపరం రామాయణం ఉత్తరకాండం న భవతి. తస్మా త్తద్వచనాత్ తత్పారాయణం మాస్త్విత్యుక్తం భవతి. అతఏవ - శ్రీమద్వాల్మీకి రామాయణే బాలకాండే "శ్లో॥ తతః పశ్యతి ధర్మాత్మా తత్సర్వం యోగమాస్థితః। పురా యత్తత్ర నిర్వృత్తం పాణావామలకం యథా॥ ఇతి ప్రతిపాదితం. తత్రవిభవ్య ద్వృత్తాంతవాక్యం నైవ ఏతేన- సీతావిసర్జనానంతరమేవ రామాయణ రచనారంభత్వాత్. తావత్పూర్వవృత్తం స్వీయ యోగ శక్త్యా బ్రహ్మదేవానుగ్రహేణ దృష్ట్వా రామాయణం రచితవానితి ద్యోత్యతే" అత ఏవోచ్యతే. బాలకాండే 'శ్లో॥ కావ్యం రామాయణం కృత్స్నం సీతాయా శ్చరితం మహ'దితి సుస్పష్ట ముక్తం. తస్మా ద్వాల్మీకిరామాయణం నామ సప్తకాండాత్మకమ్. ఉత్తరకాండంనామ సీతావియోగాంత మితి సిద్ధాంతత్వా త్తావత్పర్యంతం పారాయణ కర్తవ్య మితి. వక్షస్థలతాడనం కుర్వంతి.

అథ తృతీయపక్షీయవాద ఏతత్ ప్రతిపాద్యతే. తథాహి- పూర్వోక్త వాదద్వయమపి న సంగచ్ఛతే కుత ఇతిచేత్. సీతావియోగపర్యంతం పఠనీయ మితి కిల తత్తు దశవర్షశతానంతర కథాభాగమేవ ఖలు శ్రీరామస్య దశవర్షసహస్రశ

సుండెనని నారదవాక్యానుసారము తెలియుచున్నది గావున నుత్తరకాండ పారాయణ శ్రవణాదికము సీతావిసర్జనాంతమువరకును చేయవలసినదే. అటుపిమ్మటగల గ్రంథ మక్కరలేదు. పిమ్మటగల ఉత్తరకాండ పారాయణమని రామాయణమే కాదుగాన - అక్కరలేదని పూర్వవచనములకు తాత్పర్యము అని అర్థము. కావుననే వాల్మీకిరామాయణ బాలకాండమున, "శ్లో.తా. బ్రహ్మదేవుని వరప్రదానానంతరము వాల్మీకి తన యోగదృష్టిచే అంతవరకు జరిగిన శ్రీరామచంద్రుని ప్రవర్తనమంతయు కరతలామలకముగ చూచెను." అని మాత్రమే కలదు కాని భవిష్యద్వృత్తాంతము చూచినట్లు అచ్చటలేదు. కావున సీతావిసర్జనమువరకే అదివరకు జరిగిన శ్రీరామప్రవర్తనమును మాత్రమే బ్రహ్మదేవుని యనుగ్రహమున స్వీయయోగ దృష్టిచే తెలిసికొని రామాయణమును రచించెను. కావున సీతావిసర్జనాంతము ఉత్తరకాండమునుకూడ పారాయణముచేయవలసినదే. కావుననే బాలకాండయందు "శ్లో.తా. ఈ రామాయణ కావ్యమంతయును సీతాదేవిచరిత్రము మాత్రమే. (అని స్పష్టముగా చెప్పబడెను.) దీనివలన శ్రీమద్వాల్మీకిరామాయణ మనగా సప్తకాండాత్మకము. అందేదవది సీతావిసర్జనాంతముగల ఉత్తరకాండము కావున నంతవరకును పారాయణము చేయవలసినదేయని సిద్ధాంతము చేయుచు వక్షఃస్థల తాడనము గావించుకొందురు.

ఇక మూడవపక్షమువారి వాద మేదందురా? వినుము. లోగడ చెప్పబడిన రెండుపక్షములవారి వాదములు కుదరవు. అదెట్లందురా? వినుము. సీతావియోగపర్యంతము పారాయణము చేయవలసినదేకదా? అట్టి కథ దశవర్షానంతరమే జరిగినది."శ్రీరామచంద్రునకు సీతావిసర్జనము పూర్వమే

సీతావియోగా త్పూర్వమేవ గతాని॥ కుతఇతి చేత్. శ్రీమద్వా
ల్మీకి రామాయణోత్తరకాండే ఏవ- సీతావిసర్జనా త్పూర్వ
కాల నిర్ణయరూప వచనం- శ్లో॥ తథానయో ర్విహరత స్సీతా
రాఘవయో శ్చిరం దశవర్షసహస్రాణి గతాని సుమహాత్మ
నోః॥ ఇతి సుస్పష్టం నిర్ణీతత్వాత్. పూర్వోక్త ప్రథమ ద్వితీ
యఃక్షీనాం ప్రతిపాదన మసత్యమేవ. సిద్ధాంతవాదః కథ
మితి చే దుచ్యతే. బ్రహ్మాండపురాణేఏవ. శివవచనం త్వేతత్.
"శ్లో॥ రామాయణ స్యోత్తరంతు యశ్శృణోతి పఠేతవా
సీతారామ ప్రసాదేన సర్వం లభతే ధ్రువం। సహస్రాణాం
చతుర్వింశ చ్ఛ్లోకానాం సంఖ్యయాయుతం। ఉపాదిశ మహం
తస్య వాల్మీకే ర్భావితాత్మనః। తామేవ సంహితాం చోమా
పఠత్యన్వహ మాదరాత్॥ కృత్స్నం రామాయణం కావ్యం
శృణుతే శ్రావయేతవా సర్వబంధ వినిర్ముక్తో బ్రహ్మ
భూయాయ కల్పతే। చతుర్వింశతి సంఖ్యాక గాయత్రీ వర్ణ
సంయుతాః శ్లోకేచ ప్రతిసాహస్రం ప్రథమే ప్రథమే క్రమాత్।
గాయత్ర్యక్షర మేకైకం స్థాపయామాస వై మునిః॥
గాయత్ర్యా త్రీణి (3) చత్వారి (4), త్రీణి (3), ద్వే (2),
సుందరేతువై – చత్వారి (4) పంచ (5) త్రీణ్యే (3), వ
క్రమశః మునిరాట్స్వయం బాలాది సప్తకాండేషు స్థాపితా
న్యక్షరాణితు యద్వా- శ్లో॥ గాయత్ర్యా త్రీణి చత్వారి ద్వే
ద్వే త్రీణ్యథ షట్ క్రమాత్। చత్వారి సప్తకాండేషు స్థాపితా
న్యక్షరాణితు॥ ఇతి ప్రతిపాద్య, తతఃపరం 146 అధ్యాయే

పదివేల సంవత్సరములు గడచినవి. అదెట్లందురా? వినుడు. శ్రీమద్వా
ల్మీకిరామాయణోత్తర కాండమందే సీతావిసర్జన పూర్వకాల నిర్ణయమందే
"శ్లో.తా. ఆ సీతారాము లా విధమున చిరకాలము విహరించుచుండ పది
వేల సంవత్సరములు గడచిపోయెను" అని సుస్పష్టముగ నిర్ణయింపబడి
నందువలన మిగతా పదివందల సంవత్సరముల కథ రామాయణముకాదా?
ఈ కారణమున లోగడ చెప్పబడిన రెండుపక్షముల వాదములు నసత్యమే
యగును. ఇక మీ సిద్ధాంతమే దందురా - వినుడు. బ్రహ్మాండపురాణ
మందే శివ వచన మిట్లు కలదు. "శ్లో. తా. శ్రీమద్వాల్మీకిరామాయణ
మందుగల ఉత్తరకాండము ఏ మానవుడు పఠించునో, వినునో అతనికి
శ్రీ సీతారామప్రసాదమువలన సర్వమును ధ్రువముగా లభించును. నే నా
వాల్మీకి మహర్షికి 24 వేల శ్లోకములను స్ఫురింపజేసితిని. ఆ సంహితా
భాగమును మాత్రమే పార్వతీదేవి నిత్యమును పారాయణమును జేయును.
అట్టి 24 వేల శ్లోకములను పూర్తిగా వినిపించిన మానవుడు సర్వబంధ
విముక్తుడై బ్రహ్మదేవునంతటి సౌఖ్యము కలవాడగును. అట్టి 24 వేల
శ్లోకముల ప్రతి సహస్రశ్లోకారంభమునందును నా యాజ్ఞచే గాయత్రీ
మంత్రాక్షరములందు వరుసగా నొక్కటిగా వాల్మీకిముని స్థాపించి రామా
యణమును బాలకాండమున 3 ను, అయోధ్యాకాండమున 4 ను, ఆరణ్య
కాండయందు 3 ను, కిష్కింధాకాండమున 2 ను, సుందరకాండమందు
4 ను, యుద్ధకాండమందు 5 ను, ఉత్తరకాండమందు 3 ను. వెరసి 24
అక్షరములను (3+4+2+2+3+6+4) స్థాపించి రామాయణ
మును పూర్తిగా వాల్మీకిముని రచించెను,

ఉత్తరకాండపారాయణ ఫలనిర్ణయరూపం పునరిత్థ ముక్తం॥
శ్లో॥ అగస్త్యాది మునిస్తుత్యం వాంఛితార్థప్రదాయకం। సర్వ
దేవోత్తమం ధ్యాయే దుత్తరేకాండ ఉత్తమే॥ ఇతి తథాచ
చతుర్వింశ త్సహస్రాంతిమ సహస్రశ్లోకాది గాయత్ర్యక్షర
పూర్వక శ్లోకంతు ఉత్తరకాండే ఏవం ప్రతిపాదితం॥ శ్లో॥
యామేవ రాత్రిం శత్రుఘ్నః పర్ణశాలా ముపావిశత్ - తామే
వ రాత్రౌ సీతాఽపి ప్రసూతా దారకద్వయ మిత్యుక్త శ్లోక
త్వాత్తదా దుత్తరకాండాంత పర్యంతమపి వాల్మీకినైవ కృత
మితి ద్యోత్యతే. అత ఏవోక్తం. స్కాందే శ్రీరామాయణ
మాహాత్మ్యే 23 అధ్యాయే నారదంప్రతి బ్రహ్మణో వచనం-
శ్లో॥ శృణు నారద వక్ష్యామి శ్రీరామాయణవైభవం।
యస్యస్మరణమాత్రేణ నరః పాపాత్ప్రముచ్యతే. సప్తకాండా
హ్యయా శాఖా సప్తరూప ఫలప్రదాః॥ (వ్యా॥ సప్తభూమికా
ఫలద ఇత్యర్థః.)

బ్రహ్మాండపురాణేతు- శ్రీమద్వాల్మీకిరామాయణ
స్యోత్తరకాండ పారాయణఫలమేవ తథా ప్రతిపాదితం.
తథాహి- శ్లో॥ ప్రాప్తరాజ్యస్య రామస్య తత్రత్య ప్రథమా
క్షరం కృత్వైకవింశ ద్గాయత్ర్యా కౌబేరవసతి ర్ధ్రువా॥ దేవ
దానవగంధర్వై రిత్యాదిమ మక్షరం। యశ్శృణోతి పరా
భక్త్యా సూర్యలోకం సగచ్ఛతి. (తత్రైవ శ్లో॥ "చలనాదితి"
శ్లోకః 23 అక్షరం) యామేవరాత్రి మిత్యత్ర గాయత్ర్యా
బీజముత్తమం చతుర్వింశంతు మనుజ శ్శృత్వా మోక్ష
మాప్నుయాత్। తద్వదేవ పద్మపురాణే పాతాళఖండే

అని ప్రతిపాదించి అటుపిమ్మట 146 అధ్యాయమున నుత్తర
కాండ పారాయణ ఫల నిర్ణయ మిట్లు చెప్పెను. 'శ్లో.తా, అగస్త్యాది ముని
లచే స్తుతింపబడి సర్వవాంఛితార్థముల నొసగెడి సర్వదేవోత్తములగు
శ్రీరాముని ఉత్తరకాండమున ధ్యానింపవలయును" అని కావున నిరువది
నాల్గవ సహస్రాదిమ గాయత్రీ మంత్రాంత్యాక్షరమగు 'యా' యనునది
ఉత్తరకాండమున నిట్లు ఉపపాదింపబడెను. శ్లో. తా. ఏ రాత్రియందు
శ్రీరామాజ్ఞచే శత్రుఘ్నుడు వాల్మీక్యాశ్రమము ప్రవేశించెనో నాటిరాత్రి
యందే సీతాదేవి ఇద్దర కుమారుల కనెను' అని. అది గాయత్రీమం
త్రాంతిమాక్షరము గావున నది మొదలు వేయి శ్లోకములవరకును వాల్మీకి
మహర్షిచే వ్రాయబడినదే కావున జరిగిన కథవరకు మాత్రమేకాక భవి
ష్యత్తునుకూడ పారాయణముచేయవలసినదే యగును. స్కాందమందున
శ్రీరామాయణ మాహాత్మ్యమున 23 అధ్యాయమున నారదునిగూర్చి
బ్రహ్మదేవుని వచన మిట్లు గలదు, "శ్లో.తా. నారదా! వినుము. శ్రీరామా
యణ ప్రభావమును చెప్పుచున్నాను. రామాయణ స్మరణమాత్రముననే
మానవుడు సర్వపాపములను పోగొట్టుకొనగలడు. శ్రీరామాయణ
కల్పవృక్షమునకుగల సప్తకాండములను నేడు శాఖలును సప్తభూమికల
ఫలప్రదములు" అని కలదు.

బ్రహ్మాండపురాణమందు శ్రీమద్వాల్మీకి రామాయణోత్తరకాండ
పారాయణఫల మీ విధముగ చెప్పబడినది. 'శ్లో. తా. వాల్మీకిరామాయ
ణోత్తరకాండయందు "ప్రాప్తరాజస్య రామస్య" అను శ్లోకప్రథమాక్ష
రము గాయత్రీమంత్రమందు 24 వది గావున నా శ్లోకపఠన శ్రవణ
మాత్రముననే మానవుడు ధృఢముగ కుబేరభవనము జేరగలడు."శ్లో.తా.
అటులనే "దేవదానవగంధర్వ" యను శ్లోకాదినిగల గాయత్రీమంత్ర
22 వ అక్షరము గావున దానిని పఠించిన సూర్యలోకప్రాప్తి కలుగును.
"శ్లో. చలనాత్పర్వతేంద్రస్య" యను 23 వ అక్షరాత్మక శ్లోక ప్రథమా
క్షరమును, అటులనే 'శ్లో. యామేవరాత్రి" యను శ్లోకాద్యక్షరము
గాయత్రీమంత్ర 24 వ అక్షరము గావున దానిని పఠించినవారికి సాక్షా
న్మోక్షప్రాప్తి కలుగును. అనికలదు.

(67 అ) వాత్స్యాయనం ప్రతి శేషః. శ్లో॥ ఉత్తరే ఋషి సంవాదో యజ్ఞప్రారంభ ఏవచ । తత్రానేక రామకథాః శృణ్వతాం పాపనాశనం॥ షడబ్దకృచ్ఛ్రా ద్యత్పుణ్యం తత్పుణ్యం సేతుమధ్యగే, తత్పుణ్యం లభతే । మర్త్యః శ్రీరామాయణకీర్తనాత్॥ శ్రుత్వా రామాయణం పుణ్యం పూజయేద్వస్తువాచకం. తేన బ్రహ్మాచ రుద్రశ్చ విశ్వేదేవా స్తథాశ్వినౌ। పూజితశ్చ నసందేహ ఏవ మాహ పితామహః, ఇతి॥ అపిచ బ్రహ్మాండే 151 సర్గే "శ్లో॥ సమాప్యైవం మహామంత్రం సహస్రయుత సంఖ్యయా।గాయత్ర్యాహావనం కుర్యాదాజ్యై నైవాతిభక్తితః ॥ఇతి॥ తత్త్వసంగ్రహ రామాయణేతు- శ్లో॥ సంస్కృతం రామచరితం పరిత్యజ్య నరాధమః। పఠేత్ భాషేతర కృతం కథం తరతి పాతకః। క్షుణ్ణివృత్తి ర్భోజనేన వినా తత్కథనే నహి॥ శ్రీమద్వాల్మీకిరామాయణే బాలకాండే తృతీయసర్గే- "శ్లో॥ స్వరాష్ట్రరంజనం చైవ సీతాయాశ్చ విసర్జనం। అనాగతంచ యత్కించి ద్రామస్య వసుధాతలే। తచ్చకారోత్తరే కావ్యే వాల్మీకి ర్భగవాన్ ఋషిః॥" ఇతి. తత్రత్య అనాగత మిత్యత్ర మాహేశ్వరతీర్థ వ్యాఖ్యానే "అనాగతంచ యత్కించి దిత్యనేన- సీతావిసర్జనా త్పూర్వకాల భూయస్త్వం- అనంతరకాల స్యాల్పత్వం ద్యోత్యతే॥ ఇతి. ఏతేన సీతావిసర్జనానంతర మపి సహస్రవర్ష పర్యంతం శ్రీరామరూపేణ భగవాన్ స్థితయితి. తత్కాలీన

అటులనే పద్మపురాణ పాతాళఖండమందు 67 వ అధ్యాయమున వాత్స్యాయనునితో శేషు డిట్లు చెప్పుచున్నాడు. శ్రీమద్వాల్మీకి రామాయణోత్తరకాండమందుగల మహర్షి సంవాదమును యజ్ఞప్రారంభము మొదలుగాగల ననేక శ్రీరామకథలను వినినచో సర్వపాపహర మగును. సేతుబంధ రామేశ్వరమందు షడబ్దకృచ్ఛ్ర మాచరించిన నే ఫల మబ్బునో శ్రీరామాయణ పఠనశ్రవణములవలన నట్టి పుణ్యము కలుగును. "శ్రీమద్వాల్మీకి రామాయణమంతయు విని - వక్తను పూజించినచో వారిచే త్రిమూర్తులును, విశ్వేదేవాశ్వినులును పూజింపబడినవారగుదురు " అని కలదు.

మఱల బ్రహ్మాండ పురాణమున 151 సర్గయందు " ఈ విధమున నప్తకాండ రామాయణమంత్రము 24 వేల శ్లోకాత్మపారాయణ శ్రవణముల గావించి 24 వేల గాయత్రీ మంత్రముచే అజ్య హోమమును భక్తితో గావింపవలయును." అని యున్నది. ఇక తత్త్వసంగ్రహరామాయణమందు "ఏ మానవుడు సంస్కృత రామకథలను పరిత్యజించి కేవలం భాషాంతరీకృత రామాయణములను పఠించునో ఆతడు పాపముల నెట్లు బాయలేడు, అదెట్లనినచో క్షుద్బాధాశాంతి భోజనము చేయుటచే నగును గాని భోజనప్రసంగ శ్రవణముచే కానివిధమున" అని కలదు.

కావుననే వాల్మీకిరామాయణ బాలకాండమున మూడవసర్గయందు "వాల్మీకి మహర్షి భగవంతుడగు శ్రీరామచంద్రుడు పట్టాభిషిక్తుడై స్వరాష్ట్ర ప్రజారంజనము గావించుట - సీతను విసర్జించుట - అంతవరకు జరిగిన చరిత్రమును జరుగబోవు శ్రీరామచంద్రుడు భూమియం దుండు నంతవరకుగల కొద్దిచరిత్రము నంతయును ఉత్తరకాండమందే చేర్చి రామాయణమును రచించెను" అని కలదు. ఈ శ్లోకమందుగల 'అనాగత' మను శబ్దమునకు మాహేశ్వరతీర్థ వ్యాఖ్యాన మిట్లు కలదు. 'యత్కించిత్' అనగా - ఉత్తరకాండమందు సీతావిసర్జనమునకు పూర్వకాల చరిత్రము గొప్పదనియును, తదనంతర రామకథ స్వల్పమనియును తెలియుచున్నది.

శ్రీరామప్రవర్తన మపి - శ్లో॥ తతః పశ్యతి ధర్మాత్మా తత్సర్వం యోగమాస్థితః" ఇత్యుక్త్వా భావికాల వృత్తమపి బ్రహ్మణోఽనుగ్రహాత్ క్రాంతదర్శిత్వా ద్విదిత్వా వాల్మీకిస్తు స్వయమేవ ఉత్తరకాండాంత (111) సర్గపర్యంతం రచితవా నితి వ్యజ్యతే॥ తస్మాదుత్తరకాండాంతపర్యంతం వాల్మీకి రామాయణ మితి తత్సర్వం పఠన పాఠనం కర్తవ్యమితి— దేవాలయాదిషు షట్కాండపారాయణఫల మితి వచనంతు సుందరకాండపారాయణవ త్తత్కాలీనమేవవా, న సార్వకాలీన మిత్యస్మదీయ సిద్ధాంతఏవ సర్వతో ప్రమాణాం అతఏవ. బ్రహ్మాండపురాణేపి బాలకాండాది యుద్ధకాండాంతఫల నిరూపణవత్॥ యశ్శృణో త్యుత్తరం కాండం భక్తిశ్రద్ధాసమన్వితః। తస్య రామప్రసాదేన సర్వసిద్ధి ర్భవిష్యతీతి, ఉత్తరకాండపారాయణ శ్రవణఫలమపి నిరూపిత మితి ఘంటాఘోషేణ ప్రవదంతి ఘోషయంతిచ.

తథాచేత్, కోవా సిద్ధాంత ఇతిచే దుచ్యతే॥

7. శ్రీమద్వాల్మీకి రామాయణస్వరూప నిరూపణమ్

యథాతథావా భవతు. శ్రీమ ద్వాల్మీకిరామాయణం గాయత్రీమంత్రాద్యక్షర ప్రతి సహస్రశ్లోకసహితం చతుర్వింశ త్సహస్రశ్లోకాః స్థాతవ్యమ్ కిల॥ తత్తు ప్రథమ కక్ష్యా ద్వితీయకక్ష్యాచ స్వప్నేపి నసిద్ధ్యతి. తస్మా దర్ధజరతీయ న్యాయేన తౌ ప్రలపంతి కుత ఇతిచేత్. తేషా ముదాహృత శ్లోకోపరి బ్రహ్మాండపురాణస్థ శ్లోకమిదం. "శ్లో॥ తదుత్తరం సోఽత్తరంవై సంశ్రావ్య మనుజోత్తమః। సీతావివాహ

అని. దీనివలన శ్రీరామావతారము సీతావిసర్జనానంతరము వేయిసంవత్సరములవరకు ఈ భూమియం దుండెననియు జరుగబోవు శ్రీరామప్రవర్తనము సహితము "ధర్మాత్ముడగు వాల్మీకి తన యోగదృష్టిచే చూచెనని యుండుటవలన భవిష్యద్వృత్తాంతము సహితము బ్రహ్మానుగ్రహమున స్వయముగా క్రాంతదర్శి యగుటచే తెలిసికొని ఉత్తరకాండము 111 సర్గపర్యంతము పూర్తిగా రచించెనని తెలియుటవలన ఉత్తరకాండాంతము వరకును వాల్మీకి రామాయణ మనియును అంతవరకును పఠన పాఠన శ్రవణాదులు చేయవలసినదే ననియును; దేవాలయోత్సవాదులందు మాత్రము షట్కాండల పారాయణము జేసిన చాలుననుట వచనము సుందరకాండ పారాయణవత్-తాత్కాలీనమేగాని, సార్వత్రికము కాదనియును, ఈ మా సిద్ధాంతమే సర్వప్రమాణ మూర్ధన్యమనియును చెప్పుదుము. మరల వారు, ఇట్లుకావుననే బ్రహ్మాండపురాణమందును రామాయణ బాలకాండాది యుద్ధకాండల శ్రవణ పారాయణము చెప్పినట్లే. "ఇట్టి ఉత్తరకాండమునే మానవుడు భక్తిశ్రద్ధాపూర్వకముగ శ్రవణము గావించునో అతనికి శ్రీరామప్రసాదము వలన సర్వసిద్ధు లేర్పడును" అని ఉత్తరకాండ పారాయణ శ్రవణఫలము సహితము నిరూపింపబడెనను విషయము అని ఘంటాఘోషముగా పెద్ద గొంతుకలతో చెప్పెదరు.

ఆట్లయిన నేది సిద్ధాంతమందురా? వినుడు.

7. శ్రీమద్వాల్మీకి రామాయణ స్వరూప నిరూపణము

ఎవరెట్లు చెప్పినను ఏది ఎట్లయినను అనుఱ శ్రీమద్వాల్మీకి రామాయణము గాయత్రీమంత్రాద్యక్షరసహితముగ ఇరువదినాల్గువేల శ్లోకము లుండవలయునుగదా! అవి మొదటి పక్షవాదులకును రెండవపక్షవాదులకును స్వప్నమున సైతము సిద్ధింపదు. కావున వారు అర్ధజరతీయన్యాయము నవలంబించి నేదేదో సంభాషించెదరు. అదెట్లందురా వినుడు. వారుదహరించిన శ్లోకములకు పూర్వమే బ్రహ్మాండపురాణమునగల శ్లోకమిది వినుడు. "మనుజోత్తముడు సర్వోత్తమమగు నుత్తరకాండమును సంపూర్ణముగ పారాయణశ్రవణముల గావించి మరల బాలకాండమున సీతావివాహపర్యంతము

పర్యంతం కథాం కృత్వా సమాపయేత్. ఇత్యుక్త శ్లోకానం
తరం- "శ్లో॥ సోత్తరం క్రమశో పాఠ్యో నైవ శ్రావ్య ఇతి కేవ
లోత్తరకాండపారాయణమాత్రం నగ్రాహ్య మిత్యుక్త శ్లోకా
స్సంతి తత్తు తత్కాలీనాన్యేవ.

అతఏవ తపస్స్వాధ్యాయ మిత్యుక్త శ్రీమద్వాల్మీకి
రామాయణ ప్రథమశ్లోక వ్యాఖ్యానే మహేశ్వరతీర్థః ఏవం
ప్రతిపాదితః॥ తథాహి-ఇత్యుత్తరకాండే గాయత్రీమంత్రాంతి
మాక్షరత్రితయ పరిమితం "చోదయాత్" ఇత్యుక్త ప్రధాన
క్రియావచనాత్మక కథాప్రసంగేతు అంతిమం చతుర్వింశా
త్మకం యకారాద్యం - "శ్లో॥ యామేవ రాత్రిం శత్రుఘ్నః
పర్ణశాలా ముపావిశత్, తామేవ రాత్రిం సీతాఽపి ప్రసూతా
దారకద్వయం" ఇత్యుక్త శ్లోకాదారభ్య సహస్రశ్లోకపర్యంత
ముత్తరకాండమితి నిర్ణయం రామాయణగ్రంథ మితి భవతి.న
తత్ర ద్వాపరః "సర్వేషాం పండితానాం సమ్మతత్వాత్.
అత్రాపి కించిద్వక్తవ్యమస్తి తత్కిమితి చేత్.ఉత్తరకాండాం
తిమ (111, సర్గాంతపఠనేనాపి చతుర్వింశత్సహస్రశ్లోకసంపూ
ర్ణత్వం న భవతి.

ఇత్యతః యథా శ్రీమద్వాల్మీకిరామాయణ స్వరూప
తత్త్వవిదాం పండితమహాశయానాం సాంప్రదాయ నిర్ణయం
యదస్తి తదత్ర సుస్పష్టం విశదీక్రియతే॥ "సుందరం"
తథాహి - శ్రీమద్వాల్మీకిరామాయణం తదితి గాయత్రీ

పారాయణమును గావించి పూర్తిచేయవలయును. కాని కేవల ఉత్తర
కాండముతో నిలుపరాదు. అని చెప్పి తదనంతర శ్లోకముగా వా రుదహ
రించిన "ఉత్తరకాండము మాత్రమే పారాయణశ్రవణములు చేయరాదు"
అను శ్లోకములు గలవు. కావున ఉత్తరకాండానంతరమున మరల పీఠాకర్మా
ణమువరకును పారాయణ శ్రవణముల గావింపవలయును. "దేవాలయాను
లందు మాత్రమే మూరు కాండములు మాత్రమే చాలుననుట తాత్కాలీనమే
యగును. కావుననే "తపస్స్వాధ్యాయ"మను శ్రీ వాల్మీకిరామాయణమందు
గల మొదటి శ్లోకవ్యాఖ్యానము మాహేశ్వతీర్థు లిట్లు గావించిరి.

ఆ విధమున నుత్తరకాండమందు శ్రీ గాయత్రీమంత్రాక్షరాంతిమ
మున గల "చోదయాత్" అను మూడక్షరముల ప్రధానక్రియావచనాత్మక
చరిత్రమందు అంతిమరూపము - "య" యనునది అది మొదలిడి వాల్మీకి
రచించియున్న 24 వ సహస్రాదిమ శ్లోకము "శ్లో॥ యామేవ రాత్రి"
యనునది కావున నా శ్లోకము మొదలు సహస్రశ్లోకములవరకును ఉత్తర
కాండమని నిర్ణయము.

దీనివలన శ్రీమద్వాల్మీకిరామాయణ మనునది యుద్ధకాండాంతము
గల 6 కాండములేకాక నేడవదగు నుత్తరకాండముతో 24 వేల శ్లోకము
లందవలయు ననునదే దృఢమైన సిద్ధాంత మగుచున్నది. ఈ విషయము
సర్వపండితసమ్మతమైన దగుటచే సందేహింప నవసరములేదు.

ఇచ్చటగల సిద్ధాంతమందును కొంత వక్తవ్యాంశము లేకపోలేదు.
అదేది యన వాల్మీకిరామాయణోత్తరకాండాంతము 111 సర్గలు పఠించి
నను 24 సహస్రశ్లోకములు సంపూర్తికాజాలవు.

కావున నిచ్చట శ్రీమద్వాల్మీకిరామాయణ స్వరూపవిదులగు పండిత
మహాశయులగు రామాయణ సాంప్రదాయ ప్రవర్తకుల నిర్ణయ మెట్లు
కలదో దాని నిచ్చట సుస్పష్టముగా విశదీకరింపబడుచున్నది.ఆ నిర్ణయమును
విన్నచో నది చక్కగా కుదురును.

మంత్రాద్యక్షర మారభ్య - 'ద' ఇత్యంతం త్రయోవింశత్సహస్రశ్లోకానంతర మంతిమం - య - కారాద్యం "శ్లో॥ యామేవ రాత్రిమిత్యుక్త ఉత్తరకాండాంతిమే 66 సర్గాదా ప్రతిపాదిత కుశలవోత్పత్తికథా మారభ్య సహస్రసంఖ్యా శ్లోకపరిగణనేతు ఉత్తరకాండ 197 సర్గే సీతాభూతలప్రవేశాంత శ్లోకపరిగణనేపి 313 శ్లోకా ఏవ సంతి - తథాతదుత్తరకాండాంతిమ 111 సర్గాంత శ్లోకగణనేపి 319 శ్లోకా ఏవ దృశ్యంతే. తదుభయ మాహత్య 632 శ్లోకా ఏవ భవంతి॥ కింతు పూర్వోక్తవిధయా యామేవరాత్రిత్యుక్త శ్లోకాదారభ్య సహస్రశ్లోకపర్యంత ముత్తరకాండమిత్యేవ విజ్ఞాయతే. తథైవ స్థితేసతి చతుర్వింశత్సహస్రశ్లోక సంపూర్తి ర్భవిష్యతి. అతః (1000) సహస్రసంఖ్యా కోత్తరకాండశ్లోకేషు - 632 శ్లోకాని ప్రహస్వీకరణేతు - శిష్టాని - 368 శ్లోకాని న్యూనాని సహస్రసంఖ్యాకే - అవశ్యం భవిష్యంతి. తస్మాదత్ర కిం కర్తవ్యమిత్యుక్తే - ఉచ్యతే.

తత్రైవం రామాయణ తత్త్వవిదాం మహాత్మానాం స్త్విదం వాల్మీకిరామాయణ పారాయణపరా శ్చోత్తరకాండస్థ "యామేవరాత్రి మిత్యారభ్య తత్కాండాంతిమ 111 సర్గాంతం 632 శ్లోకాని పారాయణం కృత్వా శ్రావయిత్వాచ. బ్రహ్మాండపురాణోక్త్యా పునః బాలకాండేతు షట్షష్టితమ సర్గాదస్థ "శ్లో. తతః ప్రభాతే విమలే కృతకర్మా నరాధిపః। విశ్వామిత్రం మహాత్మానమాజుహావ సరాఘవం॥

అదేదందురా - వినుడు. శ్రీమద్వాల్మీకిరామాయణము 'త' యను గాయత్రీమంత్ర ప్రథమాక్షరసహితశ్లోకము మొదలు 'ద' యను ఇరువది మూడవ అక్షరాదిమ శ్లోకమువరకు ఇరువదిమూడు సహస్రము లగును. పిమ్మట - ఉత్తరకాండమందుగల 66 వ సర్గాదినిగల 'య' యను అక్షర యుక్తమగు "శ్లో॥ యామేవరాత్రి' యను కుశలవోత్పత్తి కథను చెప్పు శ్లోకము మొదలు వేయి శ్లోకము లుండవలెనుగదా। రామాయణమందా శ్లోకము మొదలుకొని సీతాభూతలప్రవేశాంతమువరకును ఉత్తరకాండ లోని 97 వ సర్గవరకును గల శ్లోకములు వరుసగా లెక్కించినచో 313 శ్లోకములు మాత్రమే గలవు. అది మొదలు 111 సర్గాంతము గల శ్లోకములును 319 మాత్రమే కావున నీ రెండును కలిపినచో 632 శ్లోకముల సంఖ్యాకమే యగును. పెద్దలు నిర్ణయించిన విధానమున వేయి శ్లోకములవరకును ఉత్తరకాండమనియే తెలియుచున్నది. అటులైనగాని 24 వేల శ్లోకములను పూర్తికాజాలవు. కావలసిన వేయి శ్లోకములలో అంతవరకున్న శ్లో. 632ల ను తీసివేసినను ఇంకను 368 శ్లోకములు తక్కువ యగును కావున నీ సందర్భమున నేమి సిద్ధాంతము నిర్ణయించి రనినచో చెప్పబడుచున్నది - వినుడు,

ఈ సందర్భమున రామాయణార్థ విదులగు మహాత్ముల యభిప్రాయ మీ విధమున కలదు. శ్రీ మద్వాల్మీకిరామాయణ పారాయణపరులు బాలకాండము మొదలు ఉత్తరకాండాంత 111 వ సర్గాంతము వరకును పారాయణ శ్రవణాదు లాచరించి బ్రహ్మాండపురాణమున చెప్పబడిన విధానమున మరల బాలకాండాంతమున గల 64 వ సర్గాదియందుగల "శ్లో. రా. అంత ప్రభాతమై, అరుణోదయమందు జనకమహారాజు సంధ్యావందనాదు లాచరించి శ్రీరామలక్ష్మణులతో విశ్వామిత్రుని తన సభాస్థానమునకు నకు పిలిపించెను." అను శ్లోకము మొదలిడి యా బాలకాండాంతిమసర

ఇత్యుక్త శ్లోకాదారభ్య బాలకాండాంతిమ సర్గాంతస్థ "శ్లో॥ తతో తయా రాజసుతో౽భిరామయా। సమే ఇవా నుత్తమ రాజకన్యయా। అతీవరామ శ్శుశుభే౽తికామయా। విభుః శ్రియా విష్ణురివా మరేశ్వరః॥ ఇత్యంతం 368 శ్లోకపారాయణ ప్రవచన శ్రవణాదికరణేన శ్రీమద్వాల్మీకిరామాయణ స్యోత్తర కాండసహితం చతుర్వింశత్సహస్ర సంఖ్యాక శ్లోకపారాయణ ప్రవచన శ్రవణాదికరణేన సంపూర్ణఫలం లభతేతి నిర్దుష్టం సుష్ఠుసిద్ధాంత ఇతి. పర్యవస్యతి॥ అథవా కేచన ఇత్థమన్యథా నిర్ణీతాః

అథవా శ్రీమద్వాల్మీకి రామాయణ బాలకాండస్థ పంచమసర్గాదౌ పరిదృశ్యమాన "శ్లో॥ తదిదం వర్తయిష్యామీతి శ్లోకాదారభ్యైవ రామాయణమితి శ్రీగోవిందరాజాది వ్యాఖ్యాకర్తౄణా మభిప్రాయత్వాత్। తత్పూర్వస్థ సర్గచతుష్టయమపి శ్రీమద్వాల్మీకిరామాయణోత్పత్త్యుపోద్ఘాతరూప ఉత్తరకాండత్వాచ్చ. తత్సర్గచతుష్టయేష్వపి విద్యమాన 218 శ్లోకానపి ఉత్తరకాండ ఏవేతి పారాయణం కృత్వా తతః పరం బాలకాండాంతిమ 73 సర్గా దారభ్య కాండాంత 150 శ్లోకాః సీతావివాహకథాప్రసంగత్వా త్తదుభయశ్లోకాన్ 368 సంఖ్యాకా న్వ్యాహృత్య పారాయణం కృత్వా శ్రావయేత్. ఇతి బ్రహ్మాండపురాణోక్త్యా శ్రీమద్వాల్మీకిరామాయణాత్మక చతుర్వింశత్సహస్రశ్లోకపారాయణ స్వరూపతత్త్వవిదాం మహర్షితుల్యానాం నిగర్వపండితానాం పరమాశయః। అతఏవోచ్యతే - శ్లో॥ అగాధజలసంచారీ సగర్వం యాతి రోహితః

మందు గల "శ్లో. తా. అంతట శ్రీరామచంద్రుడు ఉత్తమ రాజకన్యయై మనోభిరామయగు సీతాదేవితో కలసి సమస్త సుఖము లనుభవించుచు లక్ష్మీదేవితోడ శ్రీమహావిష్ణువువలె శోభించెను." అను శ్లోకాంతమువరకును గల 368 శ్లోకములను పారాయణ శ్రవణాదులు గావించి పూర్తి చేసినగాని శ్రీమద్వాల్మీకి రామాయణము ఉత్తరకాండ సహితముగ 24 వేల శ్లోకముల ప్రవచన పారాయణ ప్రవచనశ్రవణముల గావించినచో సంపూర్ణరామాయణ పారాయణముచే వచ్చెడి పుణ్యము లభించునని నిర్దుష్టమయిన సిద్ధాంతము అని తేలును.

లేక మరొక విధముగ కొందరు నిర్ణయించిరి.

శ్రీమద్వాల్మీకిరామాయణమందు పంచమసర్గమందు శ్లో॥ తదిదం వర్తయిష్యామి అను శ్లోకము మొదలుకొని వాల్మీకి రామాయణమని గోవిందరాజాది వ్యాఖ్యానకర్తల అభిప్రాయ మగుట వలనను, అంతకుపూర్వముగల నాలుగు సర్గలును రామాయణోత్పత్తిరూప రామాయణోద్ఘాతమయిన ఉత్తరకాండమే యగుటవలనను ఆ నాలుగు సర్గలందుగల 218 శ్లోకములను ఉత్తరకాండముతో పారాయణము చేసి పిమ్మట బాలకాండాంతమున గల 73 సర్గ శ్లో॥ యస్మింస్తు దివసే రాజా" అని మొదలిడి బాలకాండాంతమువరకునుగల 150 శ్లోకములను సీతాకల్యాణకథయే కావున నా మొత్తము శ్లోకములు 368 యగునుగాన వాటిని కూడా పారాయణ శ్రవణాదులుగావించినచో దానిచే బ్రహ్మాండపురాణోక్త విధానమున శ్రీమద్వాల్మీకిరామాయణము 24 వేల శ్లోక పారాయణము చేసినట్లగును. అప్పుడు దాని ఫలము లభించును అని శ్రీమద్వాల్మీకి రామాయణస్వరూపతత్త్వవిదులగు మహర్షితుల్య నిగర్వ పండితుల పరమాశయము. కావుననే — శ్లో. తా. సముద్రమందగాధజల సంచారియగు రోహితమను జంతు వెప్పుడును గర్వపడదు. (అని చెప్పబడినది)

ఇతి. అతఏవోక్తం బ్రహ్మాండపురాణే 150 అధ్యాయే శ్లో॥ చతుర్వింశత్సహస్రంతు రామాయణ మతంద్రితః। యః పఠే చ్ఛృణుయద్వాపి వైకుంఠం పదమశ్నుతే" శ్లో. రామాయణకథాం పూర్ణం యశ్శృణోతి నరోత్తమః విధూతపాపా స్తే యాతి బ్రహ్మలోక మనామయం" ఇత్యుక్త్వా అశక్తానాంతు విషయేతు "శ్లో॥ రామాయణస్య వాక్యంవా పాదంవా పదమేవవా భుక్త్వాంతేతు ప్రయుంజానః బ్రహ్మ భూయాయ కల్పతే॥ ఇతిచోక్తం అతఏవైత త్సపూర్ణ పారాయణ సాంప్రదాయ మేవంవిధ ఇతి సిద్ధాంతః.

శ్రీరామనామ మాహాత్మ్యమ్

ఇతఃపరం శ్రీ రామనామమాహాత్మ్యం కించి దత్ర సంక్షేపేణ ప్రతిపాద్యతే- శ్లో॥ కల్యాణోల్లాససీమా కలయతు కుశలం కాలమేఘాభిరామా। కాచి త్సాకేతసీమా భవ గహనగతి క్లాంతిహారిప్రణామా। సౌందర్యాహ్లాదకామా ధృతజనకసుతా సావరాహాంగధామా। దిక్షు ప్రఖ్యాతసీమా దివిమదభిమతా దేవతా రామనామా॥ శ్లో॥ మధురమధుర మేతన్మంగళం మంగళానాం సకల నిగమవల్లీ సత్ఫలం చిత్స్వరూపం సకృదపి పరిగీతం శ్రద్ధయా హేలయా వా కలిమల నరసంఘం తారయేద్రామనామ॥ శ్లో॥ రామేతి వర్ణద్వయ మాదరేణ సదా స్మరన్ముక్తి ముపైతి జంతుః। కలౌ యుగే కల్మష మానసానా మన్యత్ర ధర్మే ఖలు నాధికారః శ్లో॥ రాశబ్దోచ్చారమాత్రేణ ముఖా న్నిర్యాంతి పాతకాః

కావుననే బ్రహ్మాండపురాణమందు 150 అధ్యాయమున శ్లో. తా. 24 వేల శ్లోకములుగల వాల్మీకిరామాయణమును నియమముగ నే మానవుడు పఠించునో, వినునో ఆతడు సాక్షాద్వైకుంఠపదమును చేరును. శ్లో. తా. ఏ మానవోత్తము డీ సంపూర్ణ రామాయణ కథను వినునో అతడు సర్వపాపములనుండి విడివడి బ్రహ్మలోకమును జేరి సుఖించును. అశక్తుని విషయమై భోజనానంతరమందు ఒకవాక్యముగాని ఒక పాదముగాని పదమైనను పఠన శ్రవణ మే మానవు డొనరించునో ఆతడును బ్రహ్మను చేరగలడు. అనియు చెప్పబడెను. కావున సంపూర్ణ రామాయణము పారాయణచేయు విధ మిట్లు అని సిద్ధాంతము చేయబడినది.

శ్రీ రామనామ మాహాత్మ్యము

ఇక మీదట శ్రీరామనామ మాహాత్మ్యము సంక్షేపముగ నిచట ప్రతిపాదింపబడుచున్నది. శ్లో. తా. కల్యాణస్థానము కాలమేఘ స్వరూపము శ్రీరామరూపమున సాకేతమందు వెలసినది. నమస్కరించిన మాత్రముననే భవాంధకార హరణము చేయునది. సౌందర్యము, సంతోషము మొదలైన సద్గుణములు గలట్టిది. జనకరాజపుత్రికయగు సీతాదేవికి సర్వము స్వాధీనము. సర్వలోకములు సర్వదిశలందు ప్రఖ్యాతమైన ప్రదేశము దేవతలచే మతింపబడు దేవతమైన శ్రీరామనామము మాకు సర్వక్షేమములు నొసగుగాక.

శ్లో తా. మఱి యట్టి రామనామము మధురములకు మధురము మధురమైనది మంగళములన్నింటికి మంగళ స్వరూపము సకల వేద లతాంతములందు ఫలరూపమగు సచ్చిత్స్వరూపము. చింతనీయము ఒక్కమారు శ్రద్ధాశ్రద్ధలతో గానీ పరిహాసముగానో నుచ్చరించిన మాత్రమున కలికల్మషగ్రస్తులగు సర్వ మానవ సంఘమును పాపము బాపి ఉద్ధరించును. శ్లో. తా. రామనామమునందలి 'రా' యను శబ్ద ముచ్చరించినంత మాత్రముననే ఆ పాపి నోటినుంచి సర్వ

పునః ప్రవేశభీత్యాగ్రే మకారస్తు కవాటవత్॥

శ్లో॥ వనేచ రామో వసునాపహరామో । నదీం స్తరామో నభయం స్మరామః। ఇతీరయంతో విపినే కిరాతా ముక్తిం గతా రామపదానుసంగాత్॥ శ్లో॥ జానాతి రామ తవనామ రుచిర్మహేశః। జానాతిగౌతమసతీ చరణ ప్రభావమ్। జానాతి దోర్బల పరాక్రమ మీశచాపం। జానాత్యమోఘ పటుబాణగతిం పయోధిః॥

ఇతి పురాణేషు ప్రతిపాదితం దృశ్యతే. తతః ఇత్యాదినా శ్రీరామనామమాహాత్మ్యం పరశ్శతవచనై స్సర్వత్ర సుప్రసిద్ధం విరాజతే। కింతు శ్రీరామమంత్ర ఫలాధిక్య వివరణే సప్తకోటిమహామంత్ర ఫలాధిక్య మితి వేదశిరాత్మకోపనిష త్స్వేవ శ్రూయతే॥ తథాహి-శ్రుతిః- గాణాపత్యేషు శైవేషు శాక్తసౌరే ష్వభీష్టదః- వైష్ణవేష్వపి సర్వేషు రామమంత్రః ఫలాధికః గాణాపత్యాది మంత్రేభ్యః కోటి కోటి గుణాధికః। ఇత్యాద్యనేక శ్రుతిస్మృతి పురాణేతిహాస మంత్రతంత్రాంగమాదిషు సర్వత్ర సర్వోత్తమరూపేణ స్మర్యతే రామమంత్రః.

పునశ్చ మంత్రలక్షణనిరూపణేతు పూర్వమీమాంసా శాస్త్రే ద్వితీయాధ్యాయే ఏవం ప్రతిపాద్యతే। తథాహ- శిష్టైః యస్యవాక్యస్య మంత్రత్వేన గృహ్యంతే। స ఏవ

ప్రాకారమును వెలపడును. అవి మరల ప్రవేశించునను భయములేకుండ చక్కై కవాటమును బంధించునట్లు 'మ' యను అక్షరమని చెప్పబడెను. ఒకానొకప్పుడు కొందరు దొంగలు వారిభాషలో నీ క్రిందివిధముగ చెప్పుకొనుచు హఠాత్తుగ ముక్తులైరి. వారు చెప్పుకొనిన భాష యిది. శ్లో॥ తా. మనము వనములందు - చరామః- సంచరించు చున్నాము. కావలసినంత ధనమును దొంగతనముచేసి- హరామః హరించుచున్నాము. అడ్డము వచ్చిన నదులను - తరామః. ఈది దాటుచున్నాము. మన కేమియు భయములేదని - స్మరామః అనుకొనుచున్నాము. అను వాక్యము లందుగల రామపదానుషంగముచే సహితము వారు ఉచ్చరించిన మాత్ర మున ముక్తులైరి. కావుననే - శ్లో. తా. శ్రీరామచంద్రా! నీ నామరుచి సాక్షా న్మహేశ్వరునకు మాత్రమే తెలియును. గౌతముని భార్యయగు సహల్యకు నీచరణప్రభావము తెలియును. నీ బాణసామర్థ్యము సాగరు నకు తెలియును- అని పురాణములందు కలదు.

ఈ మొదలైన శ్రీరామనామ మాహాత్మ్యమును పరశ్శతవచనము లచే సర్వత్ర విరాజిల్లుచున్నది. అందు విశేష మేమన శ్రీరామమంత్ర ఫలాధిక్య వివరణమందు సప్తకోటి మహామంత్రఫలముకంటె నధిక మని వేదశిరములగు నుపనిషత్తులందే చెప్పబడినది, అదే దందురా - వినుడు. "శ్రు॥ కోరిన కోర్కె లొసగెడి 1 గాణాపత్య, 2 శైవ, 3 శాక్త 4 సౌర, 5 వైష్ణవ సంబంధములగు మంత్రోపాసనములచే గల్గు ఫలము కంటెను, శ్రీ రామ మంత్రోపాసనవలన గల్గు ఫలమధికము. ఒక్కొక్క మంత్రము కంటెను కోటి కోటి గుణాధిక్యము గలది రామమంత్రము. అను విత్యాది శ్రుతిస్మృతి పురాణేతిహాసాగమ తంత్రాదులందు సర్వత్ర శ్రీరామమంత్రము సర్వోత్తమమని స్మరింప బడుచున్నది.

అదియునుగాక మంత్రలక్షణ స్వరూప నిరూపణమునందు పూర్వమీమాంసాశాస్త్ర ద్వితీయాధ్యాయమున యీ ప్రకారము ప్రతి పాదింప బడినది. ఎట్లన - మంత్ర ద్రష్టలగు శిష్టులవలన ఏయే వాక్య ములు మంత్రములుగా గ్రహింపబడినవో అవియే మంత్రములు. తదితర

మంత్రః । అన్యేషాం మంత్రీకరణానాం అవ్యాప్త్యతి వ్యాప్త్యాది దోషదూషితత్వాత్-న గ్రాహ్యం తేతి,నిరూపితం అత్ర కించిచ్ఛంకావాదం క్రియతే॥

శబ్దానామపి వీర్యవత్వేన మంత్రత్వం ప్రమాణారూఢ మేవ. తథాఽపి బీజకోశాది ఘటితయా తేషాం మంత్ర విశేషత్వం- అత ఏవ విష్ణుసహస్రనామ పూర్ణసామ్య మేకస్య శ్రీరామ మంత్రస్యేతి నిరూపితం సాక్షాదీశ్వరేణ। శాస్త్రజ్ఞై ర్నిర్ణీత అభేద పంచకమధ్యే మంత్రదేవతయోరప్యభేద సిద్ధాంతాంగీకారాత్। తదేవ సత్యం. యచ్ఛ్రీరామచంద్రస్య మంత్రస్తు పుంసంత్ర వ్యధికమితి వచనంతు తత్సామా న్యత్వ ద్గ్రాహ్యమేవ. కింతు అద్వితీయ శాక్తేయ స్త్రీత్వ మంత్రాణామేవ ముఖత్వాత్ తేష్వప్యాధిక్యత్వంచ- కథం సంగ చ్ఛేత ఇతిచే దుచ్యతే। శ్రీరామస్వరూపమపి స్త్రీప్రాయ త్వాత్. తథాహి-

శ్రీరామచంద్రస్య దేవీస్వరూప నిరూపణమ్

కాకినాడపట్టణ వాస్తవ్యైః బొమ్మకంటి పండిత భ్రాతృపటక మితి ప్రసిద్ధసోదరేషు తురీయ సంఖ్యాక బ్రహ్మశ్రీ నృసింహశాస్త్రిభిః ఇతః పూర్వమేవ శ్రీమద్వాల్మీకిరామా యణం నామ కేవలం దేవీమహాత్మ్యమేవేతి ప్రతిపాదన పూర్వకం శ్రీమద్రామాయణ కల్పవల్లీ నామకః గ్రంథ ముద్రితమ్ తదేతద్విషయే సందిహానైః ప్రత్యక్షీక్రియతాం.

ములు అవ్యాప్త్యతివ్యాప్త్యాది దోషదూషితము లగుటవలన మంత్రములుగా స్వీకరింపబడవు అని ఇచ్చట కొంచెము శంకావాదము చేయబడుచున్నది. అదేదందురా వినుడు.

తదితర నామవాచక శబ్దములకు మించిన వీర్యవత్తరమైనవే మంత్రములనుట ప్రమాణారూఢమైనదే - అట్టి మంత్రములలో బీజకోశాదులచే ఘటింప బడినవాటి కంతకంటెను విశేషత్వము రామతారకము రా - మ - యను బీజఘటితము గావుననే విష్ణు సహస్రనామ సామ్యమని సాక్షాచ్ఛివునిచే నిరూపింప బడినది. శాస్త్రజ్ఞులు నిర్ణయించిన అభేద పంచకమందు మంత్రదేవతల కభేదమను సిద్ధాంత మంగీకరించుటవలన మీరు చెప్పినది సత్యమే యగుగాక, ఏ శ్రీరామ మంత్రముకలదో అది పురుష మంత్రమగుటచే సర్వపురుష మంత్రములలో నధిక మనుట సామాన్యమే యగుటచే గ్రాహ్యమే కాని" అద్వితీయమగు శాక్తేయ స్త్రీత్వ మంత్రములు మాత్రమే ముఖ్యములు. వాటికంటెను శ్రీరామ మంత్రమున కాధిక్య మెట్లు కుదురును? అనిన - చెప్పబడుచున్నది- వినుడు.

శ్రీరామచంద్రస్య దేవీస్వరూప నిరూపణమ్

ఈ నిర్ణయమందు కాకినాడ వాస్తవ్యులగు శ్రీ బొమ్మకంటి పండిత షట్క సోదరులలో నాల్గవ వ్యక్తి బ్ర. శ్రీ నృసింహశాస్త్రిగారు ఇంతకు పూర్వమందే శ్రీమద్వాల్మీకి రామాయణ మనగా సాక్షాద్దేవీమాహాత్మ్యమే యగునని ప్రతిపాదించు విధమున "శ్రీమద్రామాయణ కల్పవల్లీ" యను గ్రంథమును రచించిరి, శ్రీరామచంద్రుడు దేవి యెట్లగునని సందేహించు వారా గ్రంథమును రావించి పరిశీలింపుడు. ఆ విషయమై ఇచ్చట కొద్దిగా చెప్పబడుచున్నది. అదేదందురా- వినుడు.

అత్రాపి కించిదుచ్యతే। మహర్షివాల్మీకినా స్వీయ రామాయణే ప్రతిసహస్రశ్లోకాదావపి శ్రు॥ "గాయత్రీవా ఇదగ్ం సర్వం" ఇత్యుక్త్వా, చతుర్వేద మాతృభూత చతుర్వింశత్యక్షరాత్మక గాయత్రీ మంత్రాక్షర నిక్షేపణేనైవాస్య గ్రంథస్య శ్రీరామాత్మక శ్రీదేవీమహాత్మ్యమితి జ్ఞాప్యతే। తద్గాయత్ర్యాస్థానంతు వ్యాహృతిత్రయం ఉపనయనే హ్యాదౌ మాణవకానాం వ్యాహృతిమిశ్రగాయత్రీమంత్రోపదేశకారణాత్। గాయత్రీ నామ సాక్షాచ్ఛ్రీదేవ్యేవేతి శ్రీదేవీభాగవతమేరు తంత్రాది గ్రంథేషు ప్రతిపాదనాచ్చ. తద్వ్యాహృత్యర్థ వివరణేతు తత్రైవ "శ్లో॥ భూకారశ్చతు భూర్లోకో భువర్లోకో భువస్తథా। స్వకారస్సురలోకశ్చ గాయత్ర్యాః స్థాననిర్ణయః॥ ఇచ్ఛాశక్తిస్తు భూర్లోకః। క్రియాశక్తిర్భువస్తథా। స్వకారో జ్ఞానశక్తిశ్చ భూర్భువస్స్వస్వరూపతః॥ ఇత్యుక్త్వాచ్చ. మూర్తిత్రయాత్మకా దేవీత్యుక్త్వా శ్రీదేవీభాగవతే దేవీగీతాసు శ్రీదేవ్యైవ స్వయం॥ శ్లో॥ సృష్ట్యర్థమాత్మనో రూపం మయైవ స్వేచ్ఛయాపి తత్। కృతం ద్విధా నగశ్రేష్ఠ స్త్రీపుమానితి భేదతః। శివః పురుష ఉక్తశ్చ స్త్రీశక్తిః పరమా శివా। శివశక్త్యాత్మకం బ్రహ్మేత్యుచ్యతే తత్త్వదర్శిభిః॥ మూర్తిత్రయాత్మకం మాంహి విద్ధి శక్త్యాత్మకం జగత్। సృజామి బ్రహ్మరూపేణ జగదేతచ్చరాచరం సంహరామి మహారుద్రరూపేణాంతే నిజేచ్ఛయా। దుర్వృత్తశమనార్థాయ విష్ణుః పరమపూరుషః। భూత్వాహం జగదేతత్కృత్స్నం పాలయామి మహీపతే॥ ఇత్యుక్త్వా త్రేషు సాక్షాద్విష్ణ్వవ

శ్రీ మద్వాల్మీకి రచించిన 24వేల శ్లోకములుగల రామాయణమందు ప్రతి సహస్ర శ్లోకారంభమందును "శ్రు॥ సర్వమును గాయత్రి" అని శ్రుతివలన చతుర్వేద మాతృస్వరూపమగు 24 గాయత్రీ మంత్రాక్షరములుంచి వ్రాయుటచే నది శ్రీరామాత్మక దేవీమాహాత్మ్యమనియే తెలియుచున్నది. అట్టి గాయత్రీ స్థానములు వ్యాహృతిత్రయమని ఉపనయనమందు మొదట గాయత్రీమంత్రోపదేశము చేయుటకు వాటిని కలిపియే ఉపదేశించుటవలన నిశ్చయింప బడుచున్నది. కావుననే మేరుతంత్ర శ్రీదేవీ భాగవతాది గ్రంథములందు గాయత్రీ సాక్షాచ్ఛ్రీదేవియనియే ప్రతిపాదింపబడినది. (ఆ వ్యాహృతుల కర్థ వివరణమందు అచ్చటనే శ్లో. తా. భూః అనగా భూలోకము. భువః యనగా భువర్లోకము, సువఃయనగా స్వర్గలోకము- ఇవి గాయత్రీ స్థానములనియును ఇచ్ఛాశక్తియే భూలోకము. క్రియాశక్తి భువర్లోకము, జ్ఞానశక్తియే స్వర్లోకము, ఇదియే - భూర్భువస్సువః అనుట అర్థము (మూర్తిత్రయాత్మకమే శ్రీ దేవీ స్వరూపము అనుటకు - శ్రీదేవీ భాగవత దేవీగీతలందు సాక్షాత్పరదేవియే హిమవంతునకిట్లు చెప్పెను.) "శ్లో. తా. నేను సృష్టిచేయుట కొరకై మొదట రెండు రూపములుగ నా స్వేచ్ఛచే నేనే అయితిని" అందు ప్రధాన స్వరూపమే శివుడును, శక్త్యాత్మకమే పార్వతియు నగును. కావుననే తత్త్వజ్ఞులు బ్రహ్మ శివ విష్ణుమూర్తులు శక్త్యాత్మకమని చెప్పెదరు. మరల నాశక్త్యాత్మకమగు నీజగత్తు నా బ్రహ్మరూపముచే సృజించి, నా రుద్రరూపముచే సంహరింతును. నా విష్ణురూపముచే దుష్టులను సంహరించి యీ జగమును కాపాడుదును. అన్నింటికిని ప్రధానమైనది నాశక్తి స్వరూపమే యగును.' అని చెప్పుటచేత వాటియందు సాక్షాద్విష్ణ్వవతారభూతుడగు శ్రీరామచంద్రుడును శక్తిస్వరూపుడనియే చెప్పినట్లైనది. కావు

కారభూత శ్రీరామచంద్రోఽపి శక్తిస్వరూప ఏ వేత్యుక్తం భవతి. అతఏవ కూర్మపురాణేఽపి తత్ప్రధానశక్తిరూపం నిర్గుణ మితి. శ్లో॥ యత్తు మే నిర్గుణం రూపం చిదాత్మకం కేవలం శివం। సర్వోపాధివినిర్ముక్త మేకమేవ పరాత్పరం। జ్ఞానేనైకేన తల్లభ్యం సాక్షాత్తత్పరమం పదం। అశక్తోయది మాం ధ్యాతుం ఐశ్వర్యం రూపమవ్యయం॥ యదేవరూపం మే తాత మనసా గోచరం తవ। తన్నిష్ఠస్తత్పరోభూత్వా మదర్చనపరోభవ। ఇత్యుక్తత్వా ద్వాల్మీకిరపి స్వాత్మాభీష్ట దేవీ విభవాత్మస్వరూప శ్రీరామతత్త్వం ప్రణీతవానితి॥ అతఏవాయోధ్యాకాండే 30 సర్గే శ్రీరామంప్రతి సీతాదేవ్యపి 'శ్లో॥కిం త్వామన్యత వైదేహః పితా మే మిథిలాధిపః। రామ జామాతరం ప్రాప్య స్త్రియం పురుష విగ్రహం॥ ఇత్యుక్తవతీ॥ అస్యార్థ స్త్విదం॥ హే శ్రీరామ, త్వాం విగ్రహమాత్రేణ పురుషవ దవభాసమానం జామాతరం మోహవశాత్సంప్రాప్య విదేహ త్వాదిదానీం విజ్ఞానవశాత్త్వాం స్త్రియం త్రిపురసుందరీ మిత్యమన్యత కిం- ఇత్యర్థః అతఏవోక్తం - త్రిపురసుందరీధ్యానే॥ అశేషజనమోహినీ మితి॥ యథార్థతః విద్యమాన జగత్కారణవస్తునిరూపణే న కేవలం బ్రహ్మజగత్కారణం శుద్ధ నిర్వికారత్వాత్। నాపి కేవలం మాయాశక్తి కారణం స్వాతంత్ర్యాభావాత్। తస్మాదుభయం మిళిత్వైవ జగత్కారణం భవతీతి ద్యోత్యతే॥ అతఏవోక్తం- దేవీ- తద్వితయమహమేవేతి। తథైవ బహ్వృచోపనిషత్సు - శ్రు॥ ఓమ్ దేవ్యేకాగ్ర ఆసీత్ - తస్యా ఏవ బ్రహ్మా

నని కూర్మపురాణమందున ఆ ప్రధానశక్తిస్వరూపము నిర్గుణమని యును 'శ్లో.తా। ఏ మా రూపునకు కేవల సచ్చిదానందాత్మక నిర్గుణమును నాకేవల సుఖాత్మకమును పరాత్పరమై సర్వోపాధివర్జితమైనదియును జ్ఞానమునందనే తెలిసికొనదగినట్టిదై ఏకమగు నా పరాత్పర పరమపదస్వరూపమును తెలిసికొని ధ్యానమును చేయుటకు శక్తిలేదో అతడు అవ్యయమైన నాదగు నైశ్వర్యాద్యనంతరూపములలో తన కిష్టమైన రూపమును గైకొని దానినారాధించి తత్పరమభక్తి చేసినచో నదియు నా స్వరూపమే కావున నన్నర్చించిన వాడగును.' అని చెప్పియుండుటచే శ్రీ వాల్మీకిమహర్షి స్వాత్మాభీష్ట శ్రీదేవీ విభవాత్మకస్వరూపునగు శ్రీరామ తత్వమును వర్ణించెననియును, కావుననే శ్రీమద్వాల్మీకిరామాయణాయోధ్యాకాండమున 30 వసర్గయందు శ్రీరామచంద్రుని గూర్చి స్వయముగా సీతాదేవియే "శ్లో. తా. ఓ రామచంద్రా! నీవు సామాన్యముగ చూచుటకు పురుషరూపముచే నున్నందున పొరపాటున భ్రమించి అల్లునిగా స్వీకరించి అతడు విదేహుడగుటచే తెలిసికొని ప్రస్తుతము తన విజ్ఞానమువలన సాక్షాత్ త్రిపురసుందరీదేవివని అనుకొనెనా ఏమి"యని పల్కెను. "మోహము చెందుటకు కారణమేమనినచో నా త్రిపురసుందరీ ధ్యానమున "అశేషజనమోహినీం" అని యున్నది గదా - అను భావము కలదు.

యథార్థముగా నీ కనుపడుచున్న జగత్తునకు కారణమేదని విచారించినచో- కేవల పరబ్రహ్మమాత్రమే జగత్కారణము కాదు. ఏలయన నాతడు నిర్వికారుడు గావున. లేక కేవల మాయాశక్తియును కాజాలదు - దానికి స్వాతంత్ర్యమే లేకపోవుటవలన, మరేదన, నా రెండును కలిసినచో నదియే జగత్కారణమగు నని నే తెలియుచున్నది. కావుననే "ఆ రెండు స్వరూపములును నేనేయని" దేవి పల్కెను. బహ్వృచోపనిషత్తునందును "శ్రు. ఈ సృష్ట్యాదియందు దేవియను నొకే వస్తు వుండెను. దాని

అజీజనత్। విష్ణు రజీజనత్। రుద్రోఽజీజనత్। ఇతి, తస్మా చ్ఛ్రీరామః సాక్షాత్పరదేవత్యుక్తం భవతి॥

మంత్రదేవీభాగవతే- పర్వతచలన కాలకృత్య సంభాషణానంతరం తన్నిదర్శనార్థం పార్వతీంప్రతి పరమేశ్వర వచనం: శ్లో॥ యదిమే త్వం ప్రపన్నాసి తదా పుంస్త్వ మవాప్నుహి। అత్రచి త్పృథివీపృష్ఠే యాస్యేహం స్త్రీస్వరూపతాం॥ ఇతి ఉక్త వక్ష్యమాణ శ్రుతిస్మృతివచనై శ్శివ రామయో రభేదత్వా చ్చేతదపి సంగచ్ఛతే। — అపిచ శ్రీ దేవీ భాగవతేతు- శ్లో॥ అహంచ లలితాదేవీ పుంరూపా కృష్ణ విగ్రహా ఇతి శ్రీ రామకృష్ణయో రభేదత్వ శ్రీ దేవ్యావచనాచ్చ। పునస్తత్రైవ- "శ్లో॥ శ్రీరామ శ్శ్యామలాదేవీ శ్రీకృష్ణో లలితాంబికా" ఇత్యుక్త్వాచ। — పద్మపురాణే పాతాళఖండే, 75 అధ్యాయే— "శ్లో॥ అహం చ లలితాదేవీ రాధికాయాచ గీయతే॥ సత్యం యోషిత్స్వరూపాహం యోషిచ్చాహం సనాతనీ ఇతి- శ్రీ మహావిష్ణు వచనాచ్చ॥ బ్రహ్మాండపురాణోత్తరఖండే శ్రీ లలితోపాఖ్యానే 13 అధ్యాయ ప్రథమ శ్లోకే దక్షయజ్ఞే స్వీయచక్రాయుధం వీరభద్రేణ గళితకాలే- దేవాన్ ప్రతి శ్రీమహావిష్ణువచనరూపేణ-శ్లో॥ ఆద్యశక్తి ర్మహేశస్య చతుర్ధావిభిన్న విగ్రహా। భోగే భవానీరూపా సాదుర్గా రూపాచ సంగరే కోపేచ కాళికాదేవీ పుంరూపాచ మదాత్మికా। తస్మాన్మమచ శంభోశ్చ మాభేదఇతి నిశ్చయః। అచ్చాపిచ కార్యాణి కల్పితా న్యేవేత్యర్థః। ఇత్యుక్త వచన పర్యాలోచనయాచ-పునస్తత్రైవ 22 అధ్యాయే అగస్త్యంప్రతి

నుండియే బ్రహ్మవిష్ణుమహేశ్వరులు జనించిరనియే కలదు. ఈ కారణములవలన శ్రీరామచంద్రుడు సాక్షాత్పరదేవతయనియే అని చెప్పబడినది.

శ్రీరామస్వరూపము సహితము స్త్రీప్రాయమగుటవలన భేదము లేదు. అదెట్లందువా వినుడు. మంత్రదేవీభాగవతమందు రావణునిచే పర్వతచాలనకృత్యసంభాషణానంతరము పార్వతిని గూర్చి పరమేశ్వరవచనము - "శ్లో తా. ఓ పార్వతీ। నీవు నాకు ప్రసన్నురాలవైతివేని నీవు పురుషత్వమునొందుము. ఒక దేశమున భూమినుండి స్త్రీస్వరూపమున నేను వెలివడుదును. అను నిదివరకు చెప్పిన ముందు చెప్పబోయెడి వచనములవలన శివరాముల కభేదమగుటచే నది తప్పక కుదురును, అటులనే శ్రీ దేవీభాగవతమందును శ్రీ పరాశక్తియే "శ్లో తా. నేను స్త్రీరూపమున లలితాదేవిని. పురుషరూపమున శ్రీకృష్ణుడనని రామకృష్ణుల కభేదముగ చెప్పుటవలనను మరల నచ్చటనే-శ్లో. తా. శ్యామలాదేవియే శ్రీరామచంద్రుడు - లలితాదేవియే శ్రీకృష్ణుడని చెప్పబడియుండుటవలనను పద్మపురాణమందు 75వ అధ్యాయమున శ్రీమహావిష్ణుమూర్తియే "శ్లో తా. నేను రాధిక యని చెప్పబడు సాక్షాల్లలితాదేవిని నేను సత్యముగ సనాతనియగు స్త్రీస్వరూపమును" అని చెప్పబడుటవలనను బ్రహ్మాండపురాణోత్తరఖండమున లలితోపాఖ్యానమందు 13 వ అధ్యాయమున ప్రథమశ్లోకమందు దక్షుని యజ్ఞమున దానిని ధ్వంసము చేయవచ్చిన వీరభద్రునిపై శ్రీమహావిష్ణువు స్వీయచక్రమును వేయ నాతడు దానిని మింగినకాలమున దేవతలనుగూర్చి నారాయణుడిట్లు పల్కెను. "శ్లో. తా. మాహేశ్వరుని ఆదిశక్తి నాల్గు విధములుగ మొదట విభజింపబడెను. భోగమందు భవానిగను, సంగరమందు దుర్గాదేవిగను, కోపమందు కాళికాదేవిగను పుంరూపమున నేనుగ నుంటిమి. కావున నాకును ఈశ్వరునకును భేదమేలేదు, అని. కాన నొకొక్కకాలమందొకొక్క శక్తి విజృంభించును. వేరొకటి తగ్గునుగాన మాలో ఉన్న నీచభావములు కల్పితములే యగునని అర్థము. మరల నచ్చటనే 22 వ అధ్యా

హయగ్రీవవచనే – "శ్లో॥ సహర్జసా॥ కరాంగుళినఖాగ్రేభ్య మత్స్య కూర్మాదికా స్సమాః– ఇత్యస్తి"

అతఏవ శ్వేతాశ్వతరోపనిషది– "శ్రు॥ దేవాత్మశక్తిం స్వగుణైర్నిగూఢాం" ఇత్యస్య మంత్రస్య శ్రీ మచ్ఛంకర భగవత్పాదభాష్యే – దేవాత్మనా ఈశ్వరరూపేణావస్థితాః శక్తిం ఇత్యర్థః॥ బ్రహ్మవిష్ణుమహేశ్వరా బ్రహ్మ ప్రధానా బ్రహ్మశక్తయః!– ఇత్యుక్త్వాత్. ఇత్యస్తి, పునస్తత్రైవ – 4 అధ్యాయే 3 మంత్రే "శ్రు॥ త్వం స్త్రీ పుమానసి" ఇత్యస్తి, శ్రీ దేవీ భాగవతే, 9 స్కంధే, 2 అధ్యాయే– "శ్లో॥ సకృష్ణస్సర్వస్రష్టాదౌ సిసృక్షన్నేక ఏవచ। స్వేచ్ఛామయయాచైచ్ఛకవేవ ద్విధారూపో బభూవహ। స్త్రీరూపో వామభాగాంశో దక్షిణాంశః పుమాన్ స్మృతః॥ కృష్ణో రామరూపేణ సీతయాసహ జాయతే॥ ఇత్యాది వరిశ్రుతవచన పర్యాలోచనయా శ్రీ రామస్యాపి స్త్రీరూపవత్త్వ మస్తీతి జ్ఞాయతే॥

15. శ్రీరామచంద్రస్య శివస్వరూపత్వమ్.

నను పునస్సంశయః సత్యం తత్తథైవే త్యంగీకుర్మః కింతు– శ్రీ మన్నారాయణావతారస్య శ్రీ రామచంద్రస్య శివత్వం కథం సంగచ్ఛతేతిచే దుచ్యతే।– తథాహి– శ్రీ రామరహస్యోపనిషది– "శ్రు॥ రామం త్రినేత్రం సోమార్ధధారిణం శూలినం పరం। భస్మోద్ధూళిత సర్వాంగం కపర్దిన ముపాస్మహే॥ రామాభిరామాం సౌందర్యసీమాం సోమావతంసికాం। పాశాంకుశధరాం బాలాం సీతాం ధ్యాయే త్రిలోచనాం॥"– ఇతి

యమున అగస్త్యునిగూర్చి హయగ్రీవవచనమందు శ్లో॥ తా, ఆదేవి తన రెండు హస్తములందుగల వ్రేళ్ళ చివరలతో శ్రీ విష్ణుదేవుని దశావతారములను కల్పించి విడిచెను" అని కలదు. ఇక వేదమందు శ్వేతాశ్వతరోపనిషత్తునందు 'శ్రు॥ ఈ సృష్టికంతకును కారణము తన గుణములను తనలో దాచుకొన్న దేవాత్మశక్తియే కాని వేరులేదు." అను మంత్రమునకు శ్రీమచ్ఛంకర భగవత్పాదుల భాష్యమున నిట్లు కలదు. భాష్య:– దేవాత్మకముగ నీశ్వరరూపముననున్న శక్తియే ఈ జగత్తునకు కారణమని యర్థము. బ్రహ్మ విష్ణు మహేశ్వరు లనువారు ఆ ప్రధాన బ్రహ్మశక్తి ముఖ్యస్వరూపులని చెప్పుటవలన, అని. మరల నచ్చటనే 4 వ అధ్యాయమున 3 వ శ్రుతి – బ్రహ్మమునుగూర్చి "శ్రు॥ నీవు స్త్రీయగుదువు, పురుషుడవు నగుదువు, అనికలదు. శ్రీ దేవీభాగవతమున 4 స్కంధమందు 2 అధ్యాయమున— "శ్లో॥ తా. ఆ సర్వస్రష్టయగు శ్రీకృష్ణుడు తాను మొదట నొకడేయైనను స్వేచ్ఛామయుడు గావున స్వేచ్ఛచే రెండు రూపములుగ వామాంగమున స్త్రీ రూపముగను దక్షిణాంగమున పురుష రూపముగను ఏర్పడెను. మరల నా కృష్ణుడే ఆ స్త్రీ పురుష భాగములతో సీతారామరూపుడై వెలసెను. (ఇత్యాద్యనేక వచనములచే శ్రీ రామచంద్రునకును స్త్రీరూపము కలదని తెలియుచున్నది.)

10. శ్రీరామచంద్రుని శివస్వరూపణము

అటులైనను మరల నొక సంశయముకలదు. మీరు చెప్పినది నిజమేనని మేమును తీర్మానించుచుంటిమి. కాని శ్రీమన్నారాయణుని యవతారమగు శ్రీరామచంద్రునకు శివత్వము ఎట్లు కుదురుననినచో చెప్పబడుచున్నది వినుడు. శ్రీరామరహస్యోపనిషత్తునందు శ్రు॥ మూడు నేత్రములు కలిగి అర్ధచంద్రుని శిరమున నిడి శూలమును ధరించి భస్మోద్ధూళిత సర్వాంగుడై యున్న పరాత్పరుడైన శ్రీరామచంద్రుని నుపాసించెదను" అనియును, స్త్రీలు సహితము మోహించెడి సౌందర్యముతో అర్ధచంద్రుని ధరించిన కిరీటముతో మూడు నేత్రములతో పాశాంకుశముల ధరించియున్న సీతాదేవిని ధ్యానించుచున్నాను. (అని వివరింపబడినది)

శ్రూయతే। అతఏవ పాద్మే ఉత్తరఖండే ఋషీన్ప్రతి రావణ
వధయే శివవచనం త్రిదశా చ్ఛ్రుతే। అహం మానుషరూపేణ
రామో భూత్వా హరామి తం। రామో మయాంశసంభూతో
సీతాం గిరిజాంశజా। ఇతి. మహాభారత ఆశ్చర్యపర్వణి (శేష
ధర్మే) వాలివధఘట్టే - 'శ్లో॥ శంకర స్సర్వభక్తానాం తదా
రామత్వ మాప్తవాన్। పంపాసరోవరం గత్వా రామ ఖ్యో
భగవాన్ హరః వాలినం పాతయామాస" ఇత్యస్తి శ్రీమ
ద్వాల్మీకిరామాయణేపి యుద్ధకాండే, 120 సర్గే రావణవధా
నంతరం శ్రీరామచంద్రంప్రతి బ్రహ్మణో వచనం॥ - "శ్లో॥
త్రయాణాంత్వంహి లోకానా మాదికర్తా స్వయంప్రభుః
రుద్రాణాం త్వష్టమో రుద్రః - ఇత్యస్య శ్లోకస్య మాహేశ్వర
తీర్థీయ వ్యాఖ్యా॥ రుద్రాణాం త్వష్టమోరుద్రః మహాదేవ
ఇత్యర్థః ఇత్యస్తి. తత్రైవ వాల్మీకిరామాయణే అరణ్యకాండే
24 సర్గే. ఖరాదివధాకాలే - శ్లో॥ రూప మప్రతిమంతస్య
రామస్యాక్లిష్టకర్మణః। బభూవ రూపం క్రుద్ధస్య రుద్రస్యేవ
పినాకినః ఇతి. తత్రైవ 36 సర్గే- "శ్లో॥ దక్షస్యేవ క్రతుం
హర్తుం ఉద్యతస్య పినాకినః। అవిష్టం తేజసా రామం సంగ్రామ
శిరసి స్థితం। దృష్ట్వా సర్వాణి భూతాని భయార్తాని ప్రదు
ద్రువుః" ఇత్యస్య శ్లోకస్థఇవ శబ్దో ఏవ కారార్థః। ఇతి
వ్యాఖ్యాయ తత్సూచనాయైవ స్కాందపురాణస్థ శ్లోకమిత్థం
ప్రతిపాదితః। తథాహి- "శ్లో॥ రుద్రతేజో విలసితం దృష్ట్వా
రామకళేబరం। శంఖం చ క్రంచ శూలంచ పినాకం ఖేటమే
వచ। ఖట్వాం ఘంటాంచ డమరుం బాణం పాశాంకుశౌ

కావుననే పద్మపురాణోత్తర ఖండమందు మహర్షులతో శివు డిట్లు రావణ
వధనుగూర్చి చక్కగాపలికెను. "శ్లో॥ తా. నేను భూమియందు మాయా
మానుష శ్రీరాముడనై ఆ రావణుని వధించెదను; శ్రీరామచంద్రుడు
నా యంశమే. సీతాదేవియును, పార్వతీదేవి యంశమే యగును. మహా
భారతమున నాశ్చర్యపర్వ శేషపర్మమందు వాలివధ ఘట్టమున, శ్లో॥ తా
సర్వభక్త సుఖకరుడగు నా శంకరుడా సమయమున శ్రీరామచంద్రు
డయ్యెను. అట్టి రామచంద్ర నామధేయుడైన భగవంతుడగు శివుడు పంపా
సరోవరప్రాంతమున కరిగి వాలిని సంహరించెనని కలదు. శ్రీమద్వా
ల్మీకి రామాయణమందు సహితము యుద్ధకాండమున 100 వ సర్గయందు
రావణవధా నంతరమందు శ్రీరామచంద్రునిగూర్చి బ్రహ్మదేవు
డిట్లనెను. "శ్లో॥ తా, ఈ లోకత్రయమునకు నాదికర్తవు నీవే, స్వయం
ప్రభుడవగుదువు, ఏకాదశరుద్రులలో నెన్మిదవవాడవు నీవే యగుదువు.
అని కలదు. దీనికి మాహేశ్వర తీర్థీయ వ్యాఖ్యానమున ఏకాదశరుద్రులలో
నెన్మిదవ వాడగు మహేశ్వరుడవు నీవని అర్థము కలదు. మరియు నా
వాల్మీకిరామాయణ అరణ్యకాండమున 24 వ సర్గయందు ఖరాదివధ సమ
యమున "శ్లో॥ తా. ఖరాదుల వధింపబూను సమయమున శ్రీరామ
చంద్రునిరూపము దక్షయజ్ఞ వినాశసమయమున క్రోధావిష్టుడై పినాకమును
ధరించిన అపమానరుద్రరూపమున కించుకైనను భేదము లేకుండెనని
యును, 36 వ సర్గయందు శ్లో॥ తా, అవిధముగ దక్షయజ్ఞవినాశనము
గావించుట కుద్యమించిన పినాకమను ధనువును ధరించిన సాక్షాత్పరమేశ్వర
తేజస్సుచే సంగ్రామముఖము నందున్న శ్రీరామచంద్రునిజూచి సర్వ
భూతములును భయార్తములై పరుగిడుచు వెడలిపోయెను. ఈ శ్లోకమందు
గల ఇవశబ్దమునకు ఏవకారార్థమని వ్యాఖ్యయందు చెప్పబడుచు అదే
సమయమున స్కాందపురాణ శ్లోకము నీ విధముగ ప్రతిపాదింప
బడినది. "శ్లో॥ తా. ఆ సమయమున శ్రీరామ, చంద్రు
డష్టాదశభుజములు గలవాడై వాటిచే 1 శంఖ. 2 చక్ర. 3 శూల.
4 ధనుః, 5 ఖేట, 6 ఖడ్గ 7 ఘంటా, 8 డమరు. 9 బాణ, 10 పాశ.

తథా । చాపంచ వజ్రంచ ఖడ్గంచ పరశుం త్రాసకారణం।
జయశ్రియంచ గంగాంచ దదృశు స్సిద్ధచారణాః॥ ఇతి వరదాభయయుతాష్టాదశభుజ శ్రీరామచంద్ర స్వరూప ముక్తం॥ అన్యత్ర గ్రంథాంతరేషు- షోడశభుజా అష్టషట్ చతుర్భుజ రామ వర్ణనమపి దృశ్యతే। ఇత్యతః శ్రీరామచంద్రస్య రుద్రత్వ మస్త్యేవేతి విజ్ఞాయతే। నకేవలమాత్రం మూల బలనాశేపి అనంతరామత్వం స్మర్యతే॥

ఇత్థం శివశక్త్యాత్మక శ్రీరామ - ఇత్యుచ్యమాన ప్రసంగే తత్రస్థైకేన శాక్తేయ శాస్త్రివర్యేణ ఇత్థం సంభాషితం । తథాహి అయిభోః శ్రీ రామాయణ సిద్ధాంత శాస్త్రిన్ః । యదుక్తం భవతా తత్సర్వం సత్యమేవ భవతు । తథాఽపి తాని వచనాని సర్వాణ్యపి శ్రీరామోఽపి శివశక్త్యంశ ఏవేత్యర్థే ఏవోపయుజ్యంతే। తేన సర్వాధికా శ్రీలలితా భట్టారికాంబికా శ్రీశక్తిరేవేతి। పూర్వోక్త సిద్ధాంతస్యాసు - న-కించిదపిహానిః । ఇత్యుక్తే శ్రీరామోపాసక సిద్ధాంతినా పునరేతథా । ఉపన్యాసః క్రియతే॥ తథాహి ।

—: శ్రీ దేవీ తత్వోపన్యాసః ;—

అయిభోః శాక్తేయ సమయ దక్షిణాచార మార్గ శ్రీవిద్యోపాసక శాస్త్రివర్య! అవధత్తమద్వచనే. యదుక్తం భవతా పూర్వవత్ సర్వాధికా శ్రీలలితా పరాభట్టారికాంబికా శ్రీశక్తిరేవేతి రేవేతి।-

11 అంకుశము. 12 మరొక చాపమును. 13 వజ్రాయుధము. 14 ఖడ్గము. 15 భయంకరమైన పరశువు. 16 ప్రళయాగ్ని. 17. 18 వరదాభయములు ధరించి జయశ్రీ గంగాయుతుడై రుద్రతేజోవిలసితుడై యున్న శ్రీరామ చంద్రుని సిద్ధ చారణులు చూచిరి-అని కలదు. (ఇట్లు అష్టాదశభుజ శ్రీరామ రూపమిచ్చట చెప్పబడినది గ్రంథాంతరములందు శ్రీరామునకు $16 \times 7 \times 4 \times 2$ భుజములయు కలవు. ఈ వాక్యములవలన శ్రీరామ చంద్రునకు రుద్రస్వరూపము కలదనియే తెలియుచున్నది. ఇంతమాత్రమే కాక మూలబలనాశనమందు అనంతరామత్వముకూడ స్మరింపబడినది.

అని యీ విధమున శివ శక్త్యాత్మకుగు శ్రీరామచంద్రుడు అని చెప్పుచున్న ప్రసంగసందర్భమున- అచ్చటగల ఒకానొక శాక్తేయశాస్త్రి గారిచే నీవిధమున సంభాషింపబడెను.

అయ్యా- శ్రీరామాయణ సిద్ధాంతివర్యా! మీరేదేది చెప్పితిరో అదంతయును సత్యమే కావచ్చును. ఐనను- చంద్రుడును శివశక్త్యంశ సంభూతుడే యగును. అను సర్థమందుమాత్రమే ఉపయోగపడును. కావున దీనిచే సర్వాధికురాలా శ్రీలలితాభట్టారికాంబికాశక్తి మాత్రమే యగును. పూర్వము చెప్పబడిన సిద్ధాంతమునకేమాత్రమైనను హానిలేదు. అన విని శ్రీరామోపాసక సిద్ధాంతి లోగడ చెప్పినదిగాక మరల నీవిధ మున ఉపన్యాసము గావించుచున్నాడు, వినుడు.

—• శ్రీ దేవీ తత్త్వోపన్యాసము •—

ఓహోహో! శాక్తేయ సమయ దక్షిణాచార మార్గమున శ్రీవిద్యోపాసనముచేయు శాక్తేయ శాస్త్రివర్యా! చెవియొగ్గి గమనించి నావచనముల వినుడు. ప్రస్తుతము మరల మీరు శ్రీశక్తియే సర్వాధికమని ఏదైతె చెప్పితిరో ఆ వాక్యము శక్త్యుపాసకులలో వామాచార తాంత్రికాచార ప్రవర్తకులచే చెప్పబడతగినది కాదు. ప్రస్తుతము తమరైనను- నేనును శాక్తేయుడనే కదా- యను శక్తి పక్షాభిమానముచే నావిధమున చెప్పితిరనుకొనెదను.

తత్తు కేవల వామాచార తాంత్రిక కౌలాగమశాక్తేయ శ్రీ శక్త్యుపాసనాపరై రేవ వక్తు ముచితః। న భవాదృశై ర్వైదిక సాంప్రదాయైః॥

తద్భవానపి స్వయం శాక్తేయత్వాభిమానే నైవ తథోక్త వానసీతి మన్యే॥ యథావా భవతు తత్సుతరాం న సంగచ్ఛతే। కుత ఇతిచేత్॥ శ్రీమ చ్ఛంకరభగవత్పాదాచార్య సమ్మత షణ్మతాత్మక వైదిక సాంప్రదాయానాం విరోధాత్. తానితు తత్తత్సాంప్రదాయ దేవతా ప్రతీక బ్రహ్మోపాసనా రూప త్వాచ్చ॥ తద్బ్రహ్మాపి "శ్రు॥ ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ, "శ్రు॥ సజాతీయ విజాతీయ స్వగతభేదరహితం బ్రహ్మ" "శ్రు॥ నద్వితీయోఽస్తి కశ్చిత్." "శ్రు॥ ద్వితీయాద్వై భయం భవతి- ఇత్యా ద్యనేకోఽపనిష చ్ఛ్రుతి స్మృతి బ్రహ్మసూత్ర భగవద్గీతాఖ్య ప్రస్థానత్రయ విరోధాచ్చ। తద్విధ షణ్మతానేవ శ్రీమ దాదిశంకర భగవత్పాదాచార్యైః స్థాపితత్వాచ్చ॥ తేష్వంతర్గత ఏవ- శాక్తేయమాద్వైతమపి శ్రీచక్రాది రూప ప్రతీక బ్రహ్మోపాసనా ఏవేతి ఖ్యాపయామి। ఇత్యుక్తే తిచ్ఛ్రుత్యాఽపి శాక్తేయశాస్త్రిణా పూర్వపక్షః ఇత్థం క్రియతే- తథాహి.

పూర్వపక్షః

నను తథాచేత్। తాస్వేవోపనిషత్సు శ్వేతాశ్వతరోఽపనిషది - "శ్రు॥ బ్రహ్మ విష్ణు శివా బ్రహ్మన్ ప్రధానా దేవి శక్తయః" ఇతి- శ్రూయమాణత్వాత్। కేవల పరశక్తిరూపే

ఎట్లయిననేమి? అట్టినిర్ణయము పూర్తిగా కుదరలేదు. ఏ కారణముచే నందురా- వినుడు. శ్రీమ చ్ఛంకరభగవత్పాదాచార్య సమ్మతమగు వైదిక షణ్మతములకును అట్లనుట విరోధమగును గాన అవన్నియును ఆ యా మత సాంప్రదాయ దేవతా ప్రతీక బ్రహ్మోపాసనములే యగుట వలనను, అట్టి బ్రహ్మము శ్రు॥ రెండవది లేని ఏకస్వరూపమైనదే బ్రహ్మము అనియును. శ్రు॥ అట్టిది మరొకటిగాని దానివంటిదిగాని. ఆ బ్రహ్మములో మరొకవస్తువుగాని లేనిదే బ్రహ్మమనియును. శ్రు॥ బ్రహ్మేతరమైనది కొంచెమైనను వేరుగా లేదనియును, శ్రు॥ రెండవది యుండుటచే భయ కారణమనియును: శ్రు॥ అట్టిబ్రహ్మము తానని తెలిసికొనిన వాడా పరబ్రహ్మమే యగుననియు- ఇత్యాదిగా ననేక శ్రుతి స్మృతి - బ్రహ్మసూత్ర భగవద్గీత యను ప్రస్థానత్రయమునకును ఆ వాక్యము విరోధమగుటవలన నట్లనరాదు. శ్రీమ చ్ఛంకర భగవత్పాదులు ఆరుమతములుమాత్రమే స్థాపించిరి. వాటిలోనికే శాక్తేయమనునదొకటి. శ్రీచక్రాది ప్రతీకబ్రహ్మోపాసనమని తమకు జ్ఞాపకముచేయుచున్నాను. (అనిచెప్ప విని,) పూర్వపక్షశాక్తేయశాస్త్రిగారు పూర్వపక్షము గావించుచున్నాడు. అదెట్లందురా- వినుడు.)

—♦ పూర్వపక్షము ♦—

అయ్యా, మీరు చెప్పినదే నిజమైనచో అట్టి ప్రమాణరూపమగు సుపనిషత్తులందే - శ్వేతాశ్వతరోపనిషత్తునందు శ్రు॥ ఓ వేదవిదుడైన శిష్యా? వినుము: బ్రహ్మ విష్ణు శివు లను ప్రధానదేవతలు ముప్పురును శ్రీదేవియొక్క శక్తిస్వరూపములే అని శ్రుత మగుచుండుట వలనను - సదావరణ శ్రీచక్రమును తత్పూజావిధానాదికముసహితము ఉపనిషత్తు

స్త్రైవ నవావరణాత్మక శ్రీచక్రంచ। తత్పూజావిధానాదికమపి ఉపనిషత్స్వేవ శ్రూయమాణత్వాత్। పునస్తత్రైవ శక్త్యేతర సర్వస్వమపి శక్త్యేతర సర్వస్వమపి శక్త్యంతర్గతత్వేన శ్రూయమాణత్వాత్। శ్రీమ దాదిశంకరాచార్యైరపి స్వకీయ సౌందర్యలహర్యాం – "శ్లో॥ చతుర్భిః శ్రీకంఠైః శివయువతిభిః పంచభి రపి ప్రభిన్నాభి శ్శంభో ర్నవభిరపి మూలప్రకృతిభిః॥" ఇతి తచ్ఛ్రీచక్రాంతర్గత చక్రనవకే ప్యధిక సంఖ్యాక శ్రీచక్రతోక్త్యాచ. పునశ్చ– 2.శ్లో॥ శివ శ్శక్త్యాయుక్తో యది భవతి శక్తః ప్రభవితుం। నచేదేవం దేవో న ఖలు కుశల స్స్పందితు మపి। అత స్త్వా మారాధ్యాం హరిహర విరిఞ్చాదిభి రపి ప్రణంతుం స్తోతుంవా కథ మకృతపుణ్యః ప్రభవతి॥ ఇతి మూర్తిత్రయారాధ్యత్వం, శ్రీచక్ర శ్రీ దేవ్యర్చనా రహితా స్సర్వే ప్యపుణ్యా ఏవేతిచ నిరూపణాత్॥ శ్రుతి సమూహోక్త శ్రీ లలితా సహస్రనామే ష్వపి – "శ్లో॥ శివదూతీ శివారాధ్యా" – ఇత్యాదినా సర్వదేవతాధిక్యత్వ నిర్ణయాత్॥ "శ్లో॥ పరోపి శక్త్యారహితః శక్తః కర్తుం న కించన। శక్తస్యాత్పరమేశాని శక్త్యాయుక్తో భవే ద్యది॥" ఇత్యుక్తత్వాత్. స్కాందేపి పార్వతీంప్రతి సాక్షా చ్ఛివేనైవ "శ్లో॥ త్వా మాశ్రితా మహాభాగే। ప్రాప్నువం త్యచిరేణ మాం। కేవలం త్వామనాదృత్య మాం భజంతో విచేతనాః। నాప్నువంతి మమసాయుజ్యం కల్పకోటి శతైరపి॥ ఇత్యుక్తత్వాత్। పునశ్చ త్రిపురాతాపినీ– బహ్వృచోపనిషదాదిషు – శ్రీమ దగస్త్యోక్త శ్రీ విద్యాదీపికా గ్రంథేచ। శ్రీదేవ్యాః 1. షోడశీ, 2. పంచ

అందే – శక్త్యేతరముగ భాసించునదంతయును శక్త్యంతర్గతమే యని శ్రుత మగుటవలనను, శ్రీమ దాదిశంకరభగవత్పాదులు సహితము తాము స్వయముగా రచించిన సౌందర్యలహరియందు – శ్లో॥ శ్రీచక్రమందుగల నవావరణములలో నాలుగుమాత్రమే శివసంబంధములు కాని మిగతా 5 చక్రములును శ్రీ శక్తిసంబంధములుగ సాక్షాన్మూలప్రకృతిశక్తిచేతనే ఏర్పాటు గావింపబడినవని, అధిక సంఖ్యాకముగా శ్రీచక్రముల విధించుట వలనను – మరల రెండవశ్లోకమున "శ్లో॥ సాక్షాత్తుగా పరమాత్మ యింతవాడైనను శక్తితో కలసినచో నాశక్తిసామర్థ్యమునగాని సృష్టింపలేడు. ఆ శక్తితో కూడుకొననిచో తుదకు కదలుటకైనను అశక్తుడే యగును. కావున నోదేవీ! నీవే పూజింప దగినదానవు." కావుననే నిన్ను త్రిమూర్తులును పూజించుచున్నారు. ఇట్టి నిన్ను పూజించుటకు "గొప్పపుణ్యము లేనివారు అర్హులగుదురా" అని శ్రీశక్తి మూర్తిత్రయముచే పూజింపబడుటయు అట్టి శ్రీచక్రారాధనము చేయనివారందరును మహాపాపులే యగుదురు యని నిరూపించుటవలనను, సర్వశ్రుతులనుచేరి ఏకగ్రీవముగా చెప్పిన శ్రీ లలితా సహస్రనామములందు సహితము శ్రీశక్తి– శివుడే దూతగా గలది, శివునిచే నారాధింపబడునది– యని యుండుటవలనను, శ్లో ॥ పరమాత్మ ఎంత గొప్పవాడైనను, శ్రీశక్తిసహాయములేనివాడైనచో నేమియు చేయలేని యశక్తుడేయగును. ఇక నాశక్తిసహాయమున్నచో సర్వమును చేయుటకు శక్తు డగునని చెప్పబడుట వలనను, స్కాందమున పార్వతీ దేవినిగూర్చి సాక్షాత్పరశివుడే– శ్లో॥ ఓ మహాభాగ్యవంతురాలవగు పార్వతీ! వినుము– ఏభక్తుడైనను మొదట నిన్నాశ్రయించినవాడు మాత్రమే శీఘ్రముగ నన్ను చేరగలడు. లేక ఏ బుద్ధిహీనుడు నిన్ను గౌరవింపక నన్నే భజించునో వాడు నూరుకోట్ల కల్పముల పిమ్మటనైనను నా సాయుజ్యమును పొందుట కర్హుడుగాడు " అని చెప్పుటవలనను, త్రిపురాతాపినీ బహ్వృచోపనిషాదులందును – అటులనే అగస్త్యునిచే చెప్పబడిన విద్యాదీపికాగ్రంథమందును – శ్రీదేవీసంబంధమగు 1 షోడశీ, 2 పంచదశీ, 3 త్రిపురసుందరీ, 4 బాలా, 5 బగళా, 6 చండీ– ఇత్యాది మంత్రము

దశీ, 3. త్రిపురసుందరీ, 4. బాలా, 5. బగళా, 6. చండీ–
ఇత్యాది మంత్ర సర్వస్వమపి– సాక్షా ద్గాయత్రీ మంత్రా దేవ
సముద్ధృతా ఇతి దర్శనాత్॥ శ్రు॥ 'గాయత్రీవా ఇదగ్ం
సర్వం' 'న గాయత్ర్యాః పరం మంత్రం' ఇత్యుక్తత్వాత్। శ్రీ
గాయత్రీ పరదేవతాపి సాక్షాత్ శ్రీరూప పరదేవ్యా స్వరూప
త్వాత్। కింతు– తత్రితు తదాచే ద్గాయత్రీ మంత్రస్యైవాలం
కిలకి మేతేవ మంత్రబాహుళ్యే నేతి చేత్। తద్గాయత్రీ
మంత్రస్తు కేవ లోపనీత ద్విజై రేవోపాసితు మర్హత్వా
తదితరాణా మంతతః స్త్రీణా మప్యుపాసనానుకూలార్థమేవ
తథా విధ క్తఇతి తత్రైవో క్తత్వాచ్చ॥ శ్రీవిద్యాయాం ప్రతి
పాదిత శ్రీ లలితానామ నిర్వచనేఽపి। శ్లో॥ గోకానతీత్య
యాశక్తి ర్లలితా తేన ప్రోచ్యతే।"ఇతి ప్రతిపాదనాత్. శ్రీమ
దష్టాదశ పురాణ మూలభూత బ్రహ్మాండ పురాణేఽపి —
శ్లో॥ కలౌ పాపైకబహులే– ధర్మానుష్ఠాన వర్జితే। నామ
సంకీర్తనం ముక్త్వా– నృణాం నాన్యత్పరాయణం। లౌకికా
ద్వచనా న్ముఖ్యం విష్ణో ర్నామైక ముత్తమం। విష్ణోర్నా
సహస్రేభ్య శ్శివనామైక ముత్తమం। తస్మా త్సంకీర్తయే ద్దేవీం
కలిదోష నివృత్తయే॥ ఇతి దేవ్యాధిక్యత్వం సహస్రధా
సిద్ధాంతీకరణాచ్చ॥ కి మేతేన– సాంప్రతం భవ త్సంగ్రథిత
శ్రీ రామాయణ సారోద్ధారగ్రంథోత్తరకాండ భూమికోఽ
పన్యాసేపి సర్వదేవాత్మక శ్రీరామచంద్రేతి ప్రతిపాదితు
ముద్యుక్త సాక్షా చ్ఛ్రీరామచంద్రోపి శ్రీదేవ్యుపాసక విష్ణో
రవతార ఏవేతి భవానపి స్వీకృతవా నేవ ఖలు। తథా చేత్–
"విష్ణురూపిణ్యై నమః॥ ఇతి శ్రీ దేవ్యానామ సుప్రసిద్ధత్వాత్।

లన్నియును సాక్షాద్గాయత్రీ మంత్రమునుండియే ఉద్ధరింపబడినవని చెప్ప
బడుటవలనను, శ్రు॥ యీ కనుబడునదంతయును శ్రీగాయత్రీ స్వరూపమే
యగును– అనియును శ్రు॥ శ్రీ గాయత్రీ మంత్రమునకు సాటియైనది
ఇతరమైన మంత్రమే లేదనియుండుటవలనను, లేక దానికంటె నెక్కువైన
మంత్రములేదని యర్థముండుటవలనను– అట్టి గాయత్రీదేవి సాక్షాత్–
శ్రీరూపిణియగు పరదేవీ స్వరూపమే యగుటవలనను– ఒకవేళ మీరు– అటు
లైన నా గాయత్రీమంత్రమే చాలునుగదా– ఈ దేవీ మంత్ర మాహాత్మ్య
మెందుకనినచో శ్రీ గాయత్ర్యానుష్ఠానమును– ఉపనీతులైన ద్విజుల
మాత్రమే అర్హులయియుండుటచేత దదితరులకును, స్త్రీలకును సహితము ఉపా
సించుటకు వీలగుటకుగాను– ఈ విధమున విభజింపబడెనని యాగ్రంథము
లందే యుండుటవలనను– అట్టి శ్రీ విద్యా ప్రతిపాదితమగు శ్రీదేవి
యొక్క– 'లలితా' యను నామ నిర్వచనమందు– శ్లో॥ సర్వలోకాతీతమగు
శక్తి యేదిగలదో– నది యామె స్వరూపమే యగుటవలన నామెకు 'లలిత'
యను పేరని యచ్చటనే నిర్వచనము గావింపబడుటవలనను– శ్రీమ
దష్టాదశ పురాణ మూలభూతమగు బ్రహ్మాండపురాణమందు సహితము–
శ్లో॥ పాపబాహుళ్యమగు నీ కలియుగమందు కర్మానుష్ఠానవర్జితులైనవారికి
నామసంకీర్తనముతప్ప వేరు గత్యంతరం లేదు. అట్టినామములు మనుష్య
కల్పితమైన వేయింటికంటె విష్ణుసహస్రనామములం దొక విష్ణు
నామము గొప్పదనియు, అట్టి విష్ణుసహస్రనామములు వేయికన్న నొక
శివనామము ముఖ్యము. అట్టి శివసహస్రనామములకన్న నొక దేవీ
నామము ముఖ్యము. కావున నాదేవీనామసంకీర్తనము మాత్రమే కలి
దోష నివృత్తికై గావింపుమని శ్రీదేవ్యాధిక్యతను వేయినోళ్ళచే చెప్పుచు
సిద్ధాంతము గావింపబడుటవలనను, ఇదంతయునేల – ప్రస్తుతము మీచే
గ్రథితము గావింపబడు శ్రీరామాయణసారోద్ధార ఉత్తరకాండ భూమి
కోపన్యాసమందు సహితము సర్వదేవతాస్వరూపుడు శ్రీరామచంద్రుడని
ప్రతిపాదించుటకై మీచే ప్రయత్నింపబడుచున్న సాక్షాచ్ఛ్రీరామ
చంద్రుడు సహితము శ్రీశక్త్యంశమగు విష్ణ్వవతారుడని మీచేనయినను

యద్వా- భవతా శ్రీరామచంద్రస్తు న కేవల విష్ణ్వవతార మూర్తిమాత్రః। కింతు_ బ్రహ్మాది దేవర్షయః క్షీరాబ్ధిశాయినం సాక్షాన్నారాయణం సంప్రార్థ్య- తేనైవాహం శ్రీరామత్వే నావతరిష్యామీతి వరం లబ్ధ్వా ఆగతా ఇత్యుక్తత్వా చ్ఛ్రీరామో సాక్షాన్నారాయణాంశ సంభూత ఏవ ఇత్యుక్తేఽపి। సాత్విక పురాణాంతర్గత శ్రీకూర్మ విష్ణు పురాణేషు॥ శ్రీదేవీం ప్రతి_ శ్లో॥ సహస్రమూర్ధాన మనంత శక్తిం సహస్రబాహుం పురుషం పురాణం। శయాన మబ్ధౌ లలితే తవైవ నారాయణాఖ్యం ప్రణతోఽస్మి నిత్యం। ఇతి శివోక్త్యాచ_ సాక్షాన్నారాయణోఽపి శ్రీ దేవ్యంశరూప ఏవేతి సుస్పష్టప్రతిపాదనాత్। కిం బహునా ఇత్యాది పరశ్శత ప్రమాణ వచనై ర్నిర్ణీత శ్రీ దేవ్యా స్సర్వ దేవతాధిక్య తాత్వం తు సుతరాం కుతో న సంగచ్ఛతే। ఉచ్యతాం॥ ఇత్యయం పూర్వః పక్షః॥

ఇతి పూర్వపక్షశాక్తేయశాస్త్రిణా పూర్వపక్షము క్తేపి_ పున స్సిద్ధాంతినా తత్సర్వవాక్య సమాధాన పూర్వకం శ్రీశక్తి శ్రీచక్రస్వరూప వివరణ ప్రమాణవచన రూపేణ తత్సమాధాన ముక్త్వా సిద్ధాంత ముచ్యతే। తథాహి॥_

సిద్ధాంతః

అయి భోః! పూర్వపక్ష శాక్తేయ శాస్త్రివర్య! మా విస్మర భవదీయ పూర్వ వైదిక స్వస్వరూపం భవాన్ స్వయం సాంప్రతం కేవల శాక్తేయాద్వైత మార్గస్థోఽపి వైదిక ఏవ।

స్వీకరింపబడినదేగదా। అటులైనచో "విష్ణురూపిణ్యైనమః" అని దేవికి సుప్రసిద్ధమగునామము శ్రీలలితా సహస్రనామములం దుండుటవలనను మీరొకవేళ మా శ్రీరామచంద్రుడు కేవల విష్ణ్వవతారము మాత్రమేకాదు, పూర్వము బ్రహ్మాది దేవర్షులందరును, క్షీరాబ్ధికేగి అచ్చటగల శ్రీమన్నారాయణుని ప్రార్థింప - అతడు నేను 'శ్రీరాము'డను పేరున నవతరింతు నని చెప్ప వారు మరల వచ్చిరని యుండుట వలన శ్రీరామచంద్రు డా సాక్షాన్నారాయణావతారమే నని చెప్పినచో — దానికి నీ సాత్వికపురాణమగు కూర్మపురాణ మను విష్ణుపురాణమందు-సాక్షాత్పరశివుడే శ్రీదేవినిగూర్చి - శ్లో॥ సహస్రశిరములు బాహువులు మొదలైనవి గల అనంతశక్త్యాత్మకుడై క్షీరాబ్ధిని శేషశయ్యపై శయనించిన నీ స్వరూపమగు శ్రీమన్నారాయణునకు నేను నిత్యమును నమస్కరించుచున్నా నని సాక్షాత్పరశివుని చేతనే చెప్పబడుటవలన మీరు చెప్పిన శ్రీమన్నారాయణుడు సహితము శ్రీదేవ్యంశ స్వరూపుడే నని స్పష్టముగా ప్రతిపాదింపబడుటవలనను - ఇంత యేల - ఈలాటి పరశ్శత వచనములచేత నిర్ణయింపబడిన శ్రీదేవియొక్క సర్వాధికతాత్వము ఏకారణమువలన బొత్తుగా కుదరదని మీరేల చెప్పితిరి?_ కావున దీనికి సమాధానము చెప్పుడు. ఇదియే నా పూర్వపక్షము. (అని పూర్వపక్షశాస్త్రిగారిచే పూర్వపక్షము గావింపబడినను మర సిద్ధాంతిచేత నాతనిచే చెప్పబడిన సర్వవాక్యములకును యథార్థము చెప్పుచు-శ్రీశక్తి శ్రీచక్రముల యథార్థస్వరూప వివరణపూర్వకముగ సమాధానము చెప్పి సిద్ధాంతము గావించుచున్నాడు.)

సిద్ధాంతము :- అయ్యా। పూర్వపక్షశాక్తేయ శాస్త్రివర్యా। వినుడు. మీరగు పూర్వవైదిక స్వరూపమును మరవకుడు. తా మిప్పుడు కేవల శాక్తేయాద్వైత మార్గప్రవర్తకులైనను వైదికులే యగుదురుసుమీ.

సాంప్రతం కేవల శాక్తేయాద్వైత మార్గస్థోఽపి వైదిక ఏవ। తథాపి అహం శాక్తేయ ఏవేతి కల్పిత వామతంత్రమార్గాభినివేశేన- యద్యదుక్తం పూర్వపక్షం తత్సర్వం సమాధీయతే సావధానేన శృణుధ్వం. భవాన్పూర్వపక్షోదావేవ శ్వేతాశ్వతరోపనిషన్మంత్రం యదుదీరితం. 'శ్రీ॥ బ్రహ్మ విష్ణు శివా బ్రహ్మన్ ప్రధానా దేవశక్తయః। ఇతి తదేవాలం భవదీయ శాక్తేయావేశ నిరూపణే తత్ర న తథాస్తి కింతు- ప్రధానా బ్రహ్మశక్తయ ఇత్యేవాస్తి। పశ్యతాం తద్గ్రంథం. పునశ్చ॥ పరబ్రహ్మ య మహత్తు మిశ్రిత్వమేవ నారాయణస్యస్వరూపమితి ఛాందోగ్యే, 6 ప్రపాఠకే శ్రూయతే. తథాచ- తన్మంత్రస్యాయ మే వార్థః॥ హే శిష్యరూప బ్రాహ్మణ! అంతతః ప్రపంచహేతు ప్రధాన రూప త్రిమూర్తయోఽపి మాయాశబలిత బ్రహ్మణ ప్రధానశక్తిస్వరూపాత్మకా ఏవేతి ఖలు - కిం తత్ర శ్రీదేవ్యాధిక్యతాస్తి? తస్మా దేత త్పరిదృశ్యమాన నామరూపాత్మక మాయాయాః సత్యత్వబుద్ధిం విహాయ, కేవల సత్యాత్మక, సచ్చిదానంద నీరూప నిర్గుణ నిరంజన పరబ్రహ్మణం సాధన చతుష్టయ సంపత్త్యా విజ్ఞాయ, అహం బ్రహ్మాస్మీతి భావనయా మానవ స్స్వయం జీవోఽపి జీవబ్రహ్మైక్య సాయుజ్యం ప్రాప్తవ్యమితి. పునశ్చ తన్మార్గాఽనర్హాణా మపి తద్విజ్ఞానార్థం ద్వాత్రింశ దుపాసనాని చాపి ప్రతిపాదితానీతి. సర్వోపనిషత్స్వేకవాక్యేన ప్రతిపాదితం బ్రహ్మవిద్యాయాం. తదేవ శ్వేతాశ్వతరోపనిషత్స్వపి ప్రతిపాద్యతే. తథాహి-తత్కిమర్థ మితిచేదుక్తంహి-శ్రీరామపూర్వ

పరబ్రహ్మయు మహత్తుమిశ్ర స్వరూపమునకే నారాయణుడని పేరని ఛాందోగ్య 6 వ ప్రపాఠకమున కలదు. అటులైనను నేను కేవలం శాక్తేయుడనే యగుదు నను కల్పితతంత్ర వామాచార శాక్తేయమార్గమందుగల యభినివేశముచే-నేదేమి పూర్వపక్షమందు నిరూపించితిరో వాటన్నిటికిని సమాధానము చెప్పి మిమ్ము తృప్తిపరచెదను. కాని నా వాక్యములు సమాధానముగ వినవలయును. మీరు మీ పూర్వపక్షాదియందే - శ్వేతాశ్వతరోపనిష న్మంత్రమని "శ్రీ॥ బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మువ్వురును శ్రీదేవియొక్క ప్రధానమైన శక్తులని' ఏదని చెప్పితిరో ఆ మాత్రమే చాలును - మీరావేశపూరితులై వ్రాసియున్నా రనుటకు - ఆ ఉపనిషత్తునం దా విధమున లేదు. మరెట్లుండెనందురా? వినుడు. "ప్రధానా బ్రహ్మశక్తయః" అని యచ్చట కలదు. ఒకమా రా గ్రంథమును మరల పఠింపుడు. ఆ మంత్రమున కిదియే యర్థము. హే శిష్యరూపబ్రాహ్మణుడా! ఈసమస్త ప్రపంచ సృష్టి స్థితి లయ కారకులగు త్రిమూర్తులు సహితము - మాయా శబలిత పరబ్రహ్మము యొక్క ప్రధానశక్తిరూపులేసుమీ యనికదా - అటులైనచో దీనివలన శ్రీశక్తికి ఆధిక్యత ఏమి కలదు? కావున నటులనే ఉపనిషన్మత మేమన నీ పరిదృశ్యమానజగత్తునందు మాయచే నేర్పడిన నామరూపాత్మక నానాత్వమందు సత్యత్వబుద్ధిని విడచి, నిజమైన సచ్చిదానంద నీరూప నిర్గుణ నిరంజన పరబ్రహ్మమునే సాధన చతుష్టయ సంపత్తిచే తెలిసికొని 'అహం' అను జీవుడే అపరబ్రహ్మ మని భావించినచో ఆ మానవు డదివరకు జీవు డనుకొనినను - అజ్ఞానముచే జీవ బ్రహ్మైక్యరూపమగు సాయుజ్యముక్తిని జెందగల డనియును - లేక నట్టి మార్గానర్హులకు సహిత మావిజ్ఞాన మేర్పడుటకై 32 ఉపాసనలు ఉపనిషత్తులందే ఏర్పాటు గావింపబడినవి. ఇదియే సర్వోపనిష త్ప్రతిపాదితమగు బ్రహ్మవిద్య యగును. అదియే శ్వేతాశ్వతరోపనిషత్తునందును ప్రతిపాదింపబడినది. ఆ విధమున నేల గావింపబడినదనినచో శ్రీరామ పూర్వతాపి

తాపిన్యుపనిషది - "శ్రు॥ చిన్మయాస్యాఽద్వితీయస్య నిష్కలస్యాఽశరీరిణః। ఉపాసకానాం దార్ఢ్యార్థం బ్రహ్మణో రూపకల్పనా ఇత్యుక్త్వా మాయయా పరబ్రహ్మణః మిథ్యానామ రూపకల్పనేనాపి తత్తత్ప్రతీకే బ్రహ్మభావం కృత్వా పరబ్రహ్మైవోపాసితవ్య మితి నతు తత్తత్ప్రతీక సత్యత్వదృష్ట్యా ఉపాసితవ్య మిత్యేవబహ్వత్రోచ్యతే। తథాపి తాన్యుపాసనా న్యనేకవిధానాని - 1 అహంగ్రహోపాసనా, 2 పర్యంకోపాసనాదీని తే ష్వేకః ప్రతీకోపాసనాపి। తత్ప్రతీకా న్యనంతాని మాయాకల్పిత నామరూపాత్మకాని. తే ష్వేకః శ్రీచక్రప్రతీకబ్రహ్మోపాసనాపి తేషు న్యూనాధిక్య భావనాంచ - అంతతః సత్యత్వదృష్టించాపి విహాయ - తత్తన్నిమిత్తేన బ్రహ్మోపాసనమేవ కర్తవ్యమి త్యేవోపనిషత్సిద్ధాంతః 'శ్రు॥ అనంతశక్తి ర్వివిధాచ శ్రూయతే - స్వాభావికీ జ్ఞానబలక్రియాచ. ఇత్యుక్తత్వాత్.

ఇత్యేవ తత్ప్రతీకాఽసత్యత్వ సిద్ధాంత మనాదృత్య భవతః ప్రమాణవచన నిరూపణార్థం భవత్ప్రతిపాదిత శ్రీశక్త్యాత్మికార్థ ద్వితీయోఽదాహరణాత్మక శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య ప్రణీత సౌందర్యలహరీశ్లోక ఏవాలం తత్ప్రతివచనార్థం తత్రైవ - ఏకస్య బ్రహ్మణశ్చ హ్యనేక ఇవ దర్శనకారణం కిమితిచేత్ ఉక్తంహి - తచ్ఛ్లోకే - "శ్లో॥ చతుర్భిః శ్రీకంఠైః శివయువతిభిః పంచభిరపి ప్రభిన్నాభి శ్శంభో ర్నవభి రపి మూలప్రకృతిభిః ఇతి॥ ఏకస్య శంభోఃపరమాత్మనః స్వరూపంతు కేవల మూల ప్రకృతిభిః। శివచక్రి

మ్యుపనిషత్తునం దీవిధమున జెప్పబడినది. "శ్రు॥ రెండవది లేనివాడును నిర్గుణుడును అశరీరుడు నగు సాక్షాత్ జ్ఞానమయుడగు పరమాత్మను ఉపాసకుల కనుగ్రహించుటకొరకై మాయచే నతని కల్పింపబడినవి - అవి కలదు. అట్టి మాయాప్రకృతిచే మిథ్యాకల్పితమైనవాటియం దేదో నొక వస్తువును ప్రతీకముగా గైకొని ఆ ప్రతీకవస్తువునందు సత్యత్వదృష్టిని మరచి తన్నిమిత్తమున నా పరబ్రహ్మమునే ఉపాసింపవలయు ననియేకదా- ఆ ఉపనిష ద్వాక్యార్థము అటుల చెప్పబడినను ఉపాసనము లనేకములు కలవు. అందు అహంగ్రహోపాసనము, పర్యంకోపాసనము మొదలగునవి. ప్రతీకోపాసన మనునదియు ఆ మువ్వది రెంటిలో నొకటియే యగును. మరల నా ప్రతీకము లనంతములు, మాయాకల్పితము లగు నామరూపాత్మకములు. అయిన నేమి? - వాటియందు న్యూనాధిక్యభావనగాని - అవి సత్యములనిగాని భావింపక వాటిని నిమిత్తముగ జేసికొని బ్రహ్మమునే ఉపాసింపవలయు ననియే సర్వోపనిష త్సిద్ధాంతము. ఇట్టి నిర్గుణ పరబ్రహ్మము - మాయావశమున ననేక విధములుగ చెప్పబడును. కాని అతడు స్వభావముచే కేవల జ్ఞాన బల క్రియలను స్వరూపము గలవాడు. ఇట్టి సిద్ధాంతమును అనాదరణము గావించి మీచే చెప్పబడిన - శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య ప్రణీత సౌందర్యలహరీశ్లోకమే చాలును - మీకు సమాధానము చెప్పుటకు. అచ్చట నాశ్లోకమందు ఒక్కడైన పరబ్రహ్మ కనేకత్వము కనిపించుటకు కారణ మేమన అప్రశ్నకు నీవిధముగ సమాధానము చెప్పబడినది. శ్లో॥ ఒక్కడైన పరబ్రహ్మమునకు నవావరణాత్మకమైన

చతుష్కతయా - పంచధా - శంభోర్యువతి శక్తిచక్రస్వ
రూపతయా విభక్తమితి। తన్మాయాప్రభావశక్త్యైవ నిర్దిష్టమేవ
ఖలు తత్ర తాత్పర్యం? కింతు తథా అధిక చక్రాత్మకత్వం
శ్రీదేవ్యా, ఇతి ప్రతిపాదితేపి తత్సర్వాణ్యపి. శంభోర్నవభి
రిత్యుక్త్యా ఈశస్వరూపాణ్యేవ ఖలు. ఏతేన - శ్రీచక్ర
మపి సాక్షాచ్ఛక్తిరూపమితి వక్తుం నయుజ్యతే. శ్లో॥ శ్రీచక్రం
శివయో ర్వపుః ఇత్యుక్తత్వాత్॥ ఆచార్యోపి - ప్రథమ
వచన భావదార్ఢ్యార్థమేవ ద్వితీయశ్లోకే తదా మిథ్యాకల్పనా
సామర్థ్యం మాయయా ఏవేత్యుక్తమపి తత్స్వరూపం శివ
స్యైవఖలు. తత్సర్వమపి మాయయైవ కల్పితమితి. తస్యాశ్శ
బళితత్వం నోచేత్ మిథ్యాసృష్టి ర్నభవత్యేవ. సతు కేవలా
చలత్వాత్స్పందితుమపి స నజానాతీత్యేవార్థః - సోఽపి -
'శ్లో॥ శక్త్యా యుక్తశ్చేదేవ' తథా మిథ్యా సృష్టిం కల్పితుం
శక్తఇవ భాతి నోచేత్స్వయం స్పందనమపి నక్రియతే త్యర్థః।
తథా ఏకస్య బహుత్వేన మిథ్యాకల్పనమపి మాయాయాః న
స్వీయశక్తిః తత్సర్వం శివవైభవమేవ ఏకత్వేన బహుత్వేనచ
దృశ్యతే మాయయా ఇతి తద్యథా ఇతిచే దుచ్యతే। ఏకస్య
చంద్రస్య సద్వితీయఇవ దర్శన కారణరూప కాచదోషమపి
నేత్రోద్భవమేవఖలు. తథా దర్శనసామర్థ్యమపి నేత్రస్యైవహి
ఖలు! న కాచాదిదోష మాత్రస్య. తద్వత్తథా ఏకరూప
పరమాత్మాన మనేకఇవ కల్పనాసామర్థ్యమాత్రమేవ మూల
ప్రకృతేః తత్సర్వం శివస్యైవ స్వరూపమేవేతి సిద్ధాంతః

శ్రీచక్రస్వరూపమును మరల నందు నాల్గు శివచక్రములుగను ఐదు శివుని
శక్తిచక్రములుగను మూలప్రకృతిచే కల్పింపబడెను. అని యుండుటచే
అట్టి మిథ్యాకల్పనాశక్తిమాత్రమే ఆ దేవికి కలదని యచ్చట గలదు. ఒక
వేళ నైదు చక్రములు దేవీస్వరూపములుగ చెప్పబడినను అవన్నియును
"శ్లో॥ శంభో ర్నవభిరపి మూలప్రకృతిభిః" అని యుండుటవలన సాక్షా
త్తుగా నవన్నియు శివస్వరూపమే యగును. దీనివలన శ్రీ చక్రమైనను -
సాక్షాద్దేవీరూపమని చెప్పుటకు వీలులేదు. "శ్లో॥ శ్రీచక్ర మన పార్వతీ
పరమేశ్వర స్వరూపమేకాని కేవల శక్తిరూపము గాదు. అని ప్రమాణవచన
ముండుటవలన, శ్రీమ దాచార్యవర్యులైనను మొదటిశ్లోకార్థ దార్ఢ్యార్థమై
రెండవ శ్లోకమున నట్టి మిథ్యాకల్పన సామర్థ్య మా మాయావశమైనను
తత్స్వరూపము శివుదేకదా? - శ్లో॥ అట్టి మాయాశబలితుడు కానిచో కేవల
పరమాత్మచే నీ సృష్టి కల్పనము కానేరదు, తుద కాత డచలుడగుటచే
మాయాశబలితుడు కానిచో కదలుటకైన నాతనికి శక్తిలేదు. అటుల నొక్క
డైన పరమాత్మనే అనేకముగ నున్నట్లు భ్రాంతి కల్పించుశక్తి మాయదే
యైనను అదంతయును శివునివైభవమే యగును. అదెట్లనిన - ఒక్కడైన
చంద్రుడు ఇద్దరుగ కనిపించుటకు కారణము. కంటియం దుద్భవించిన
కాచదోషమే కారణమైనను అదియును నేత్రమందే జనించుటవలనను -
అటుల రెండుగ జూచుశక్తి కంటిదేగాని కాచదోషశక్తి ఏమాత్రమును
కాదుగదా। అటులనే ఒక్కడైన పరమాత్మ నన్నేకముగ కన్పింపజేయు
సామర్థ్యముగల శక్తిసహితము శివున కనన్య రూపమైనదేకదా। కావున
సర్వ మా పరమాత్మస్వరూపమనియే సిద్ధాంతము.

కిం బహునా శాక్తేయ మిత్యేవ ఖలు తత్సాంప్రదాయ నామధేయం కేవల శక్తే రభావాత్। తస్యాః నామరూపత్వా భావాచ్చ అతఏవ శక్తిరిత్యుక్తే కస్యవా శక్తిః- ఇత్యా కాంక్షాయా ముక్తం॥ 'శ్వేతాశ్వతరోపనిషద్యేవ' శ్రు॥ దేవాత్మ శక్తిం స్వగుణై ర్నిగూఢాం' ఇతి సా పరమాత్మనశ్శక్తి రేవ తథాపి సా న స్వతంత్రా యథా దీపసత్త్వే తత్ప్రకాశ సత్త్వం దీపాఽభావేతు-తత్ప్రకాశాఽభావఏవ ఖలు తస్మాత్ సాశక్తి రస్వతంత్రాపి దీపస్వరూపైవ న బ్రహ్మేతరాఽద్వితీయాచ తర్కనిర్ణయేపి-పంచైక్యత్వ నిర్ణయే। యత్సత్త్వే యత్సత్త్వం యదభావే తదభావః। తద్ద్వయమప్యేక ఇత్యేవ తథా తత్ బ్రహ్మైకమేవ మాయయా చానేకథా దృశ్యమానత్వే ఏకఏవేతి నిర్ణీతం తస్యైవ పరమాత్మశ్శక్తే రేవ అవ్యక్తమితి, 2.మూలప్రకృతిరితి, 3.అవిద్యా, 4.మాయా-ఇత్యనేకథా శ్రూయతే। తథాఽపి సాశక్తిః జడత్వా త్కేవలాఽస్వతంత్రా చైతన్యరహితత్వా న్నసత్యస్వరూపాచ సాన దృశ్యతే తథాపి తత్కల్పిత సర్వవస్తూన్యపి దృశ్యమానత్వా ద్దృశ్యరూపైవ సా న దృగ్రూపా కింతు దృశ్యరూపైవ యద్వా భవాదృశాః శాక్తేయత్వాత్, న తథా సాపి స్వతంత్రైవే త్యుక్తంచేత్।తత్సాంప్రదాయస్తు సాంఖ్యమతాంతర్గతత్వా త్తత్క్షణమేవ సతు బహిష్క్రియతే అద్వైత దర్శనాత్॥ తథాచ సాప్యస్వతంత్రా ఏవ అపి చోచ్యతే.తద్యథాగ్ని తప్తాఽయఃఖండేన మదీయం గృహం దగ్ధమిత్యుక్తేఽపి తద్దహనశక్తిః నాఽయఃఖండస్య కింతు కేవల తదాశ్రితాగ్ని

ఇంతయేల ? - శాక్తేయ మనియేకదా తత్సాంప్రదాయమునకు పేరు? అటులే యైన కేవలశక్తి యనునదే లోకమునలేదుగదా। అది వస్తువు నాశ్రయించి ఉండును. దానికి ప్రత్యేక నామరూపము లేమాత్రమును లేకపోవుటవలన దానికి ప్రత్యేకత లేదు. కావుననే వేదమందు శక్తి యని చెప్పినవెంటనే అది యెవరి శక్తియని శిష్యుడడుగ శ్వేతాశ్వతరోపనిషచ్ఛ్రుతి యీ విధమున జెప్పుచున్నది. శ్రు॥ శక్తి యన తన గుణముల దాచుకొని పరమాత్మ ననుసరించియున్న సాక్షాత్ పరమాత్మయొక్క శక్తియే యనియును అటులయిన నట్టి శక్తి అస్వతంత్రరూపమే యగునని-.కదా? అదెట్లందురా- వినుడు, దీపప్రకాశశక్తి దీపమున కనన్యమై దీపము నాశ్రయించియే యున్నను దీపము లేనిచో నా ప్రకాశమునకు నామరూపములే లేనందున నా ప్రకాశము అస్వతంత్రమయిన దీపశక్తియే యగును గదా। ఆ పరమాత్మ శక్తియును అట్టిదనియే యర్థము. తర్కనిర్ణయ ప్రకారమయిన పంచైక్యస్వరూప వివరణమునందు, యే వస్తువున్నచో నేది యుండునో యేది లేనిచో నేది లేకుండునో అవి రెండుగా తోచినను ఒకే పదార్థమని యుండుటవలన అట్టి బ్రహ్మ మేకమైనను మాయచే ననేకమువలె తోచినను అవన్నియును ఒక్కటే యగు పరమాత్మశక్తి యగునని నిర్ణయింపబడినది. అట్టి పరమాత్మశక్తికే 1. అవ్యక్తము. 2. మూలప్రకృతి. 3. అవిద్యా, 4. మాయా, అను టాదిగా ననేకనామములు వేదములందు వినబడుచున్నవి.

ఇటులయినను ఆ శక్తి యనునది జడమగుటచే స్వతంత్రస్వరూపమును చైతన్యజ్ఞానము లేనిదగుటచే దానికి మిథ్యారూపమేకాని నిజమైన రూపమే లేనిదగును. అది కనుపించకపోయినను దానిచే కల్పింపబడి ఒక్కడైన పరమాత్మ అనేకముగ కన్పించుటచేత నా శక్తియును దృశ్యమానమగు ప్రపంచ స్వరూపమే యగునుగాని దృగ్రూపమున పరమాత్మ కాజాలదు. అని సిద్ధాంతము.

ఒకవేళ శాక్తేయులైన మీ రా విధమున నాశక్తి అస్వతంత్రురాలు కాదు.స్వతంత్రముగలదే యగుననినచో- ఆటులపల్కెడి సాంప్రదాయము సాంఖ్యమతస్థుల దగుటచే వారిని తక్షణమే అద్వైతమతమునుండి బహిష్కృతుల జేయబడ దగును. తుదకు వారు సాంఖ్యులే యగుదురు. కావున నాశక్తి యస్వతంత్రయే యగును. అదెట్లనిన ఇంకను చెప్పబడుచున్నది.

నైవ దగ్ధ మిత్యేవ ఖలుజ్ఞేయం ఇత్యతః శక్త్యైవ సర్వాధికా ఇతి తదుపాసకా ఏవ సర్వశ్రేష్ఠా ఇతిచ కేనాపి వక్తుం నయుజ్యతే ఇత్యుక్తం మయా. తదసాంప్రదాయ వామాచారాది తాంత్రికారబ్ధత్వాత్ వైదికానా మస్మాకం తథావక్తుం నోచిత మిత్యేవేతి సిద్ధాంతః. తథాచే ద్విధివిహిత సమయాచార శాక్తేయోపాసనమార్గః కథం వక్తవ్యమితిచే దుచ్యతే॥

తదితః పూర్వమేవోక్తం మయా. శాక్తేయంనామ శక్తిప్రతీక బ్రహ్మోపాసనమితి॥ శ్రీ జగద్గురు శ్రీశంకరాచార్యైరేవ తదుపాసనాపద్ధతిః "వినా తంత్రాగమోక్తమార్గం" కేవల వైదికేనమార్గేణైవ శ్రీచక్రార్చనా విధాన సర్వస్వమపి శాక్తాద్వైతమితి సమయ దక్షిణాచారమార్గమితి నిరూపితః స్వపీఠేఽనుష్ఠితంచ తదేవ శ్రీవిద్యేత్యుచ్యతే యయా విద్యయా బ్రహ్మణం వేత్తుం శక్యతే సాహి విద్యా ఇతిఖలు. తత్సాంప్రదాయ విరుద్ధశాక్తేయస్య కేవల శ్రీవిద్యేత్యేవ నామ న తేషాం శ్రీవిద్యానామత్వం పునశ్చ శ్రీవిద్యానామ కిమితిచేత్ దశప్రణవాంతర్గత శ్రీం ఇత్యుక్త బీజ ప్రధానాత్మకం బ్రహ్మవిద్యేత్యర్థః కుతఇతిచేత్ "తదంతస్థశ వర్ణస్య బ్రహ్మజ్ఞానమితి ఇ వర్ణస్య బ్రహ్మశక్తిరితి రేఫోనామ తత్కేవలప్రకాశ ఇత్యేవార్థత్వాత్" కింతు తత్ప్రకాశస్తు న స్త్రీ,పుం, నపుంసకనామ రూప మిత్యేవ॥ అంతతః తదుపాసనేన బిందోః కేవలమోక్షఇత్యేవార్థః" తథాచ శ్రీవిద్యేతి తన్నామ॥ తస్మాన్మాయాకల్పితనామ రూపాత్మకం సర్వమపి మాయా శబలిత పరమాత్మస్వరూపమేవ. మాయయా తథా

ఒకడు అగ్నిచే కాల్పబడిన నెరాని ఇనుపకడ్డీచే నాకాంప తగులిబడెనని చెప్పినను ఆ తగులబెట్టు శక్తి ఇనుప కడ్డీదేమాత్రమును కాదు. దాని నాశ్రయించిన యగ్నిశక్తియే యగును- అనియేకదా గ్రహింపవలయును. కావున శక్తియే సర్వాధికురాలనియును సర్వశ్రేష్ఠురాలనియును చెప్పుట కెవ్వరికిని స్మరించుటకైనను సాధ్యపడదు. చెప్పినను కుదరదని నేను మొదటనే చెప్పితిని. అటులె చెప్పుటకు కేవల మసాంప్రదాయులగు వామాచారాది తాంత్రిక మార్గస్థులకే దగునుగాని మనబోటి వైదికాచార నిరతులకే మాత్రమును తగదనుటయే సిద్ధాంతము.

అటులైనచో విధి విహితమగు సమయాచార శాక్తేయోపాసనా మార్గ మేవిధమున చెప్పవలయునో చెప్పుడందురా? - ఆమార్గమింతకు పూర్వమే నాచే చెప్పబడినది. శాక్తేయమనగా కేవల శక్తిప్రతీక బ్రహ్మోపాసన మని అటు శ్రీ జగద్గురు శంకర భగవత్పాదాచార్యులవారే ఆ ఉపాసనా పద్ధతినిగల తంత్రాగమాచారాది వెదిక మార్గముల ఖండించి కేవల వైదిక మార్గముననే శ్రీ చక్రార్చనా విధానమంతయును నిర్ణయించి దానికి సమయాచార, దక్షిణాచార మార్గమని పేరిడి సిద్ధాంతముగావించి స్వీయ పీఠానుష్ఠాన మందును, పీఠార్చన యందు స్థాపించిరి. దానికి మాత్రమే శ్రీ విద్య యని పేరు. విద్యయనగా: నే యుపాయానుసారమున సాక్షాత్పర బ్రహ్మమును తెలిసికొనుటకు వీలగునో అది యని అర్థము. ఆమార్గమునకే శ్రీవిద్యయని పేరనియేకదా తాత్పర్యము। అట్టి సాంప్రదాయమునకు విరుద్ధమైన వామాచార తంత్రాగమము లన్నియును శ్రీ విద్యలే యగును. గాన వాటికి శ్రీవిద్యయను పేరు లేదు. యథార్థమున శ్రీ విద్య యనగా దశ ప్రణవములం దొకటి యగు- శ్రీం - బీజప్రధానము నగు బ్రహ్మవిద్య యని యర్థము. దానికి కారణమేమన "శ్రీం" అనుబీజ మందుగల శవర్ణమునకు బ్రహ్మజ్ఞానమనియును, ఇ వర్ణమునకు పరబ్రహ్మ శక్తియనియును, రవర్ణమునకు ప్రకాశమనియును బిందువునకు కేవల మోక్షమనియే యర్థము గావున నట్టిది కేవల ప్రకాశాత్మకమైన పరబ్రహ్మ మని తాత్పర్యము .అట్టి ప్రకాశమునకు స్త్రీ పుం నపుంసకాది నామరూపములు

భాతీతి అంతతః తథా మాయాశక్తేరపి తత్పరబ్రహ్మణాఽభిన్నస్వరూపిణ్యేవేతి విజ్ఞేయమ్. ఇత్యేతద్విజ్ఞానేన ॥శ్రు॥ బ్రహ్మణోఽన్యం న కించనఇత్యుక్త్యా;జీవబ్రహ్మైక్యవిజ్ఞానం భవతి "శ్రు"జ్ఞానాదేవతు కైవల్యం 'శ్రు॥నాన్యః పంథా విద్యతేఽయనాయ' ఇత్యుక్త్వాత్

నను వేదాంతేతు వినా మంత్ర జపార్చనాదికం కేవల భావనామాత్రేణ కిం వా ప్రయోజనం భవతీత్యుక్తే ఉచ్యతే తథా లలితా సహస్రనామేష్వపి "భావనామాత్ర సంతుష్ట హృదయా"ఇత్యుక్తత్వాత్ తథైవ శ్రీ విష్ణుసహస్రనామేపి "స్తవైరర్చే జ్జనార్దనం"ఇత్యస్తి. తస్యశ్రీ శంకరభగవత్పాద భాష్యే "అంతతః పూజాక్రియాష్వపి పుష్ప తులసీదళ ఛేదనారూప హింసాస్తి తత్ర స్తవార్చనేతు తదపి నాస్తీతి కిలే"ఽత్యస్తి యజపూజాయామిత్యేవఖలూక్తం తథాచ తత్ కేవలాఽహింసాత్మకమేవ. భావనాఇతి తద్భావనాపి త్రివిధా- 1భావనా, 2 అసంభావనా,3 విపరీతభావనాచేతి॥ తేషు భావనా స్వరూపముక్తం 2అసంభావనాఇత్యత్ర- శాస్త్రీయాఽసుక్త్వాఽవైదిక సాంప్రదాయ వివిధయా భావనా। 3 విపరీత భావనానామ- ఉపాసనాకాలేఏవ కించిన్నియమేన స్థిత్వా తదితరత్ర అశాస్త్రీయ ప్రవర్తనమిత్యేవ తాత్పర్యత్వాత్. లోకేకూర్మపురాణస్యవైష్ణవాస్సామసత్వేనపరిగణనాత్.అస్తి

లేవు. కావుననే శ్రీ విద్యయనిదానికి పేరు. దీనిచే మాయాకల్పితనామరూపాత్మక ప్రపంచ మంతయును మాయాశబలిత పరబ్రహ్మ స్వరూపమేయగును కావున మాయవలన నావిధమున నానాగా కనుపడుచున్నదని యర్థము. తుదకావిధమున కల్పించిన మాయశక్తియును సాక్షాత్పరమాత్మకు అభిన్న స్వరూపిణియే యగునని తెలిసికొనవలయును. ఇట్టి విజ్ఞానముచే -"శ్రు॥ బ్రహ్మ కితరమైన వస్తువే లేదను శ్రుతి శాసనమువలన జీవ బ్రహ్మైక్య విజ్ఞానము తప్పక కలుగును. శ్రు॥జ్ఞానమువలననే కైవల్యమబ్బుననియును, మోక్షమునకింత కంటె వేరుమార్గములేదనియును శ్రుతి వలుకుట విజమగుటవలన. అటులైనచో వేదాంతమందు మంత్ర జప అర్చనాద్యుపచారములు లేకనే కేవల భావనా మాత్రము చేతనే నేమి ప్రయోజనము సంప్రాప్తించు ననినచో-వినుడు.అటులనే శ్రీ లలితా సహస్రనామములందు "భావనా మాత్రముచే సంతోషించెడి హృదయముగలది-అపరదేవత"యనియుండుట వలనను, అటులనే శ్రీ విష్ణుసహస్ర నామములందును - "స్తోత్రము చేతనే జనార్దనపూజనమును గావింపవలయును. అని మాత్రమే కలదు. అచ్చట శ్రీ శంకర భగవత్పాదుల భాష్యమీ విధమున నున్నది. తుదకా విష్ణుదేవుని వెలుపల పూజించుటయను క్రతువునందు సహితము పుష్ప, తులసీ దళ ఛేదనాత్మకమగు హింస కలదు కదా। యజ్ఞ మనగా పూజయే గాన నదియును హింసాత్మకమగు యజ్ఞమందే జేయుమగాన స్తోత్రమందే మాత్రము హింసయును లేదుగావున నదియే ప్రశస్తమని కలదు. అట్టి భావనయును 1. భావనా, 2. అసంభావనా, 3 విపరీతభావనా యని మూడు విధములు. వానియందుగల భావనా స్వరూపము ఇంతవరకు చెప్పబడినది. ఇక 2వ అసంభావన యన శాస్త్రీయములగు మార్గములను వదలి అవైదిక సాంప్రదాయములయందు భావన. ఇక 3వ విపరీత భావన యన ఉపాసనాకాలమందు మాత్రమే కొద్దిగా నియమ మనుసరించినట్లుండి అటు పిమ్మట అశాస్త్రీయమగు కేవల స్వేచ్ఛాప్రవర్తనమందుండుట యని తాత్పర్యము. అదియునుగాక-మీరు కూర్మ పురాణము సాత్వికమని చెప్పిరి. దానిని వైష్ణవులు తామసపురాణమని నిరాకరించిరి. లోకమందొక సామెత గలదు. ఒక వైష్ణవుడు కూర్మపురాణము మన విష్ణు సంబంధమే కదా

కిలాఽభాణకవచనం. శ్లో॥ ఆస్తః కూర్మఇతి భ్రాంత్యా వయం నష్టా బభూమిరే "ఇతి"

అన్యచ్చ- యదుక్తం పూర్వపక్ష శాస్త్రవయస్యేన సాక్షాచ్ఛ్రీదేవీ గాయత్రీ స్వరూపత్వాత్ సాఽపి స్త్రీరూపత్వాత్ త్రిపురాతాపినీబహ్వృచోపనిషదాదిషు శ్రీదేవ్యాష్షోడశీ పంచదస్యాది సర్వేమంత్రాః సాక్షాద్గాయత్రీ మంత్రాదేవ సముద్ధృతా ఇత్యుక్త్వాచ్చ శ్రీ దేవ్యాయేవ సర్వాధిక్యరూపేతి. తత్సుతరాం శ్రీ దేవ్యాధిక్యోక్తి ర్నసంగచ్ఛతే కుతయితిచేత్ శ్రీ గాయత్ర్యాః స్త్రీత్వనిర్దేశస్తు కేవల శాక్తేయ స్మార్తానాంసాంప్రదాయే ఏవాస్తి.అతయేవోచ్యంతే స్మార్తదూషణే — తదితరమతస్థాః

శ్లో॥ అంతశ్శాక్తం బహిశ్శైవం సభాయాం వైష్ణవం తథా అనుష్ఠానేతు సౌరత్వం గాణాపత్యంతు భావనేతి ఇత్యేతావన్మాత్రమేవ. న తేషాం స్మార్తానాం విజ్ఞానం నతదీయ సర్వాత్మభావనాచ- తేషామపి ఇతోప్యతిశయేనతదితరాఃనిందంతిశాక్తస్మార్తైర్వినా తదితర శైవ వైష్ణవ సౌర గాణాపత్యేషు తత్తదభీష్టపుందేవతా స్వరూపత్వేనైవోపాసనంక్రియతే సందిహానైః ప్రత్యక్షీక్రియతాం శ్రు॥ నగాయత్ర్యాః పరం మంత్రం ॥ "గాయత్రీవా ఇదగ్ సర్వం" ఇత్యుక్తత్వాత్తేషాం మతానామపి ప్రమాణమస్త్యేవ.చాందోగ్యోపని షదితృతీయప్రపాఠకే గాయత్రీనామ సవితృప్రతీకబ్రహ్మవిద్యే వేత్యాస్తికిల తద్విశేషే కారణం కిమితుచేదుచ్యతే। శృణుధ్వం శ్రీ గాయత్రీ మంత్ర

యని పారాయణ మారంభింప నదంతయు శివమయముగానే యుండుటవలన ఆ మహా పొరపాటు కూర్మావతారము మన విష్ణుమూర్తిదే కదా యని చదువ మొదలిడితిని తుదకు అది శివమాహాత్మ్యమగుటచే చాలా నష్టపడితి ననెనట

ఇదంతయు నటులుండనిండు. పూర్వపక్ష శాస్త్రిచే శ్రీ గాయత్రీ దేవి స్త్రీరూపమగుటవలనను త్రిపురాతాపినీ బహ్వృచోపనిషత్తులనుండి శ్రీ దేవీ షోడశీ మొదలగు మంత్రము లుద్ధరింపబడినవనియును దానివలన శ్రీదేవి సర్వాధిక్యతగలదని ఏదైతే చెప్పబడినదో అది బొత్తుగా శ్రీదేవ్యాధిక్యతను చెప్పుటకు పనికిరాదు. అదెట్లన-వినుడు. శ్రీ గాయత్రీదేవత స్త్రీ రూపమని శాక్తేయులును, స్మార్తులును మాత్రమే వప్పుకొందురుగాని, తదితర మతములవారు పురుషుడనియే ఉపాసింతురు. అందువలననే అందరును కలసి స్మార్తుల నీ విధమున దూషింతురు. శ్లో॥ స్మార్తులు.... లోపల శాక్తేయులు, వెలుపలి వేషమున శైవులు సభా మధ్యమున సంభాషించునపుడు వైష్ణవులును, అనుష్ఠానమందు సౌరులును భావనయందు గాణాపత్యులగుదురు. అని వారికింతమాత్రమే వారికి తెలిసినదిగాని అద్వైతుల సర్వాత్మభావము- వారికింక ననేక జన్మలకుగాని తెలియరాదు ఏమిప్రయోజనము? వారిని వారి మతేతరులు దూషింతురు కదా? కావున శాక్తేయ స్మార్త మార్గానుసారులు తప్ప తదితర 1 వైష్ణవ, 2 శైవ 3, సౌర 4 గాణాపత్యమతములందు వారి వారి మత ప్రకారము గాయత్రీదేవిని వారి ఇష్టమగు పురుషస్వరూపముగనే ఉపాసింతురు ఇది తెలియనివారు ఆ మతములవారల నడిగి తెలిసికొనుడు. అటులగుటవలన శ్రు-గాయత్రీమంత్రముకన్న నెక్కుడగు మంత్రమేలేదు. శ్రు॥ సర్వ మా గాయత్రి స్వరూపమే యగును, అని యుండుటవలనను వారనుసరించినదియును ప్రమాణమే యగును. అటుల భేదమేర్పడుటకు కారణ మేమందురా? చెప్పెదను వినుడు. గాయత్రి మంత్ర ద్రష్టలగు

ద్రిష్టారో మహర్షయః బహవస్సంతి తేషు- 1 బ్రహ్మ 2 వసిష్ఠః, 3. విశ్వామిత్రః, 4 అగస్త్యః, 5 వాల్మీకిః, 6 భరద్వాజః, 7 నారదాదయ స్సప్త సంఖ్యాకా ఏవ ప్రధానాః తే సర్వేపి- గాయత్రీస్వరూపంతు-భర్గో దేవస్యధీమహీతి కేవల తేజోముఖ్యత్వాత్ స్వేష్ట దేవతాస్వరూపేణ,గాయత్రీ దేవతాముపాశిషాః సిద్ధింప్రాప్తాశ్చ । అతః గాయత్రీ నామ కేవల తేజస్వరూప ఇత్యేవఖిలు. తదేవ దేవతాశబ్దార్థః । తేషు విశ్వామిత్రాగస్త్యమహర్షి ద్వయమేవ శ్రీగాయత్ర్యాః స్త్రీత్వేనోపాసితాః । తేషుసాక్షాద్వాల్మీకిస్తు "శ్రు" "అథో రామాసావిత్రౌ" ఇత్యుక్త శ్రుత్వా అథశ్శబ్దశ్శ్యామ ఇత్యర్థత్వాచ్చ- శ్యామలానామ సదా షోడశవర్ష వయస్కా- ఇత్యర్థత్వాత్ - తథాచ శ్రీ సీతారామౌ సాక్షాద్గాయత్రీ స్వరూపిణావితికృత్వా స్వీయాభీష్ట శ్రీ సీతారామ ప్రతీకా స్వరూపత్వమేవ గాయత్రీ ఇతికృత్వా శ్రీ గాయత్రీ దేవ్యా మంత్రాక్షరాణి 24 ప్రతిసహస్రాదౌ ప్రనిక్షిప్యైవ శ్రీరామాయణాఖ్య గ్రంథమపి విరచితవాన్.అతఏవోత్తరకాండే (111) సర్గే శ్లో॥ తద్గాయత్ర్యా స్వరూపం తద్రామాయణ మనుత్తమం. ఇతి శ్రీ మద్వాల్మీకి మహర్షిణైవోక్త వచనం దృశ్యతే అతః శ్రీమచ్ఛంకర భగవత్పాదై రుక్త మహిమ్న స్తోత్రే ప్రతిపాదిత అతద్వ్యావృత్తి లక్షణయా తత్సర్వ మపి ప్రమాణమిత్యేవ సమన్వయం భవత్యేవం.ఏకత్వానేకసమన్వయాత్. ఇతి.

వారిలో - విశ్వామిత్రుడును, అగస్త్యుడును మాత్రమే గాయత్రీదేవతను స్త్రీరూపమున నుపాసించిరి. శాక్తేయసాంప్రదాయ మహర్షి అగస్త్యుడు. స్మార్తసాంప్రదాయ మహర్షి విశ్వామిత్రుడును గావున. అటులనే శ్రీమద్వాల్మీకి మహర్షియును - 'శ్రు॥ ఆ సీతారాములు సాక్షాద్గాయత్రీ స్వరూపులు' అని శ్రుతిచోదితమున శ్రీ సీతారాములను గాయత్రీస్వరూపులుగ భావించి ఆ గాయత్రీమంత్రాక్షరముల నిరువదినాల్గింటి నొక్కొక సహస్రాదియందు ప్రతిపాదించి 24 వేల శ్లోకములచే శ్రీ మద్వాల్మీకి రామాయణ మను కావ్యరూపగ్రంథమును రచించెను. కావుననే శ్రీవాల్మీకి రామాయణోత్తరకాండమున 111 సర్గయందు - శ్లో॥ అట్టి సాక్షాద్గాయత్రీ స్వరూపమే ఈసర్వోత్తమ మగు శ్రీమద్రామాయణము అని శ్రీ వాల్మీకి మహర్షి చేతనే చెప్పబడిన శ్లోకము కలదు. అట్టి భావము శ్రీమ దాదిశంకర భగవత్పాద రచితమగు - మహిమ్న స్తోత్రమందు నిరూపింపబడిన - 'అతద్వ్యావృత్తిలక్షణ'చే చెప్పబడినది. దీనిచే నాచే చెప్పబడిన నీ యుపన్యాసమంతయును చక్కగా సమన్వయ మగును. ఆ లక్షణము ఏకత్వానేకత్వ సమన్వయభావ మగుటవలన కుదురును. అతద్వ్యావృత్తి లక్షణ మనగా నేమనినచో చెప్పెదను - వినుము. దీపమును, దాని ప్రకాశమును రెండుగా కనుపడినను ఒకే పదార్థమని తెలిసినదేకదా ! అందు దీపస్వరూపమున "శ్రు॥ రెండవదిలేని ఒకే స్వరూపమైనదే బ్రహ్మమగును"-అను శ్రుతివలన నా దీపేతర మేమియును కొంచెమైనను లేదుగదా ; అటులైనను ఆ దీపమున కితరముగాని ప్రకాశమందు అనేక నామరూపవస్తువులు కనుపడును. అటులనే ఆ కనుపడున దంతయును ఒక్కడైన పరమాత్మయే మాయాకారణమున ననేక నామరూపములలో కనుపడినను పరమాత్మేతర మంతయును కనుపడినను లేనిదే యగును. ఆ పరమాత్మ కనన్యమగు నా మాయయును దాని వశమున కనుపడున దంతయును పరమాత్మేతరము కాదని గ్రహించు లక్షణములకే అతద్వ్యావృత్తి లక్షణ మనిపేరు. దీపము

అత ద్వాయవృత్తిలక్షణానామ కి ఖితిచే దుచ్యతే। దీప ప్రకాశయోరివ తయో రభేద సత్యత్వేపి! తద్దీపేతు శ్రు॥ 'ఏకమేవాద్వితీయం బ్రహ్మ' ఇత్యుక్త్యా కిమపి ద్వైతభావ నాఽపి నాస్తి. తథాపి తత్ప్రకాశేపివ నామరూపాది భేద ప్రపంచ మవభాసతే కిల. తథా మాయయా బహుధా దృశ్య మానేపి న ఏకత్వ పరమాత్మస్వరూపభంగః. తత్తు మిథ్యాత్మక కేవల దీపశక్త్యేవ. న సుతరాం ప్రకాశశక్తిః. తత్ దీపాభావేతు తత్ప్రకాశ స్వరూపత్వాఽభావాత్. తత్రైవ ఏకస్య పరమాత్మనస్యాపి మాయావశేన నానాత్వదర్శనం భవతి. తథాపి తత్సర్వం దీపవైభవ మేవేతి-న ప్రకాశవైభవ మేవేతి వ్యజ్యతే. తదనన్యత్వాత్. నాస్త్యత్ర అద్వైతభంగ ఇత్యేవ- 'అతద్వ్యావృత్తి' రిత్యుచ్యతే। తథాచ శ్రీవిద్యా ఇత్యుక్తి మాత్రేణ పరబ్రహ్మశక్తి విద్యాకారణాత్। శాక్తేయ మితి. పునశ్చ సా కేవల స్త్రీస్వరూప ఇతి న మన్తవ్యం. శక్తి రిత్యత్ర కేవల పరబ్రహ్మస్య సామర్థ్యరూప ఏవేతి ప్రమాణేషు సర్వత్ర శ్రూయమాణత్వాత్। అత ఏవోచ్యతే. శ్లో॥ సచ్చిన్మయ శ్శివస్సాక్షాత్। తస్యానందమయీ శివా। స్త్రీరూపాం చింతయే ద్దేవీం పుంరూపా మథవేశ్వరీం. అథవా నిష్కళం ధ్యాయే త్సచ్చిదానందవిగ్రహం. శివశక్త్యాత్మకం జ్ఞేయం 'శ్రీచక్రం శివయో ర్వపుః। న శివేనవినా శక్తిః- న శక్తి రహిత శ్శివః.' ఇతి- తస్మాత్ తౌ ప్రదీప తచ్ఛక్తిరూప ప్రకాశావివ ఏక రూపావేవ. ఇత్యాది ప్రమాణోక్త్యా తత్పర

లేనిచో నట్టి వెలుతురును దానియందు కనుపడు వస్తువులును లేనివే యగును గదా। కావున నింతవరకును చెప్పవలసిన దేమనగా శ్రీవిద్య యనినంత మాత్రముననే అది స్త్రీవిద్యకాజాలదు. మరేదన కేవల పరమాత్మ తేజోరూప విజ్ఞానమునకే శ్రీవిద్య యనిపేరు. జ్ఞాన మనునది సాక్షాత్పరమాత్మశక్తియే యగుటచే నావిద్య శాక్తేయ మనబరగెను. శక్తి యనినంత మాత్రముననే అది స్త్రీస్వరూపమని యనుకొనగూడదు. కావుననే- శ్లో॥ సచ్చిదానందమూర్తి సాక్షాత్పరమాత్మయగు శివుడనియును ఆతని యానందశక్తికే మాయ యను 'శివా' యనిపేరు - యనియును అట్టి మాయాశక్తిని స్త్రీరూపముగను పుంరూపముగను - లేక కేవల మోక్ష స్వరూపముగను ధ్యానింపవచ్చు ననియును శివశక్త్యాత్మకమైనదే శ్రీచక్రముగాని, కేవల స్త్రీకాదనియును శివుని విడచిన శక్తిగాని, శక్తిని విడచిన శివుడుగాని ఉండదనియును వారు దీప ప్రకాశముల వంటివారును - ఈ మొదలైన ప్రమాణములవలన- నా పరమాత్మశక్తిని స్త్రీగాగాని పురుషుడుగా గాని భావింపవచ్చును లేక కేవల విజ్ఞానమోక్షస్వరూప మనియును ఉపాసింపవచ్చును - అని నిరూపింపబడి యుండుటవలన.

ఓపూర్వపక్షశాక్తేయశాస్త్రివర్యా ॥ మీరు స్త్రీ స్వరూపశక్తియే అధికమని చెప్పకూడదు. అటుల చెప్పినను కుదరదు. అసలు ఉపాసన యన శాస్త్రముచే చెప్పబడిన ప్రకార మాయుపాసనామూర్తిని 'దృగ్దృశ్యద్రష్టల' ఏకీకరణమునకే విషయమని పేరుగాన తాను, తనభావము- ఉపాస్యదేవతల నొకటిగా భావించి తైలధారవలె ఎడతెగని ఏకప్రవాహమున దీర్ఘకాలము నుండుట కుపాసన మనిపేరు. అట్టి భావసమీపమున నిరంతర ముండుటకు ఉపాసన మనిపేరు.' ఇక ఉపచారమనగా- శ్లో॥ విధిప్రకార ఆచరణమునకే ఉపచారమని స్మృతులందు చెప్పబడినది. అసలు ఈ శాక్తేయవిద్య ఏయే గ్రంథములందు చెప్పబడిన దందురా- వినుడు.

మాతృశక్తిం స్త్రీత్వేన పుంరూపేణచ భావితుం శక్యతే। తౌ కేవల పరమాత్మా తచ్ఛక్తిరూపౌ. అతః భోః, పూర్వపక్షశాస్త్రివర్య! 'శ్రీశక్తిరేవ సర్వాధికా' ఇతి వక్తుం నయుజ్యతే. ఉపాసనం నామ- ఉప-సమీపే-ఆసనం ఉపాసనం. తథాచ యథా శాస్త్రముపాస్యస్యార్థస్య- స్వవిషయాకరణేన సామీప్య ముపగమ్య- తైలధారావత్ సమాన ప్రత్యయ ప్రవాహేణ దీర్ఘ కాలం యదాసనం తదుపాసన మిత్యాచక్షతే॥ ఇత్యేవార్థః. తతః ఉపచారోనామ- 'శ్లో॥ విధినా చరణం ప్రోక్త ముపచారమితి స్మృతం' ఇత్యర్థః. అథ శ్రీదేవీతత్వ ప్రకాశకాని గ్రంథానికా నీతిచే దుచ్యతే. 1. చిద్గగన చంద్రికా, 2. శారదాతిలకం, 3. విజ్ఞానలతికా 4 మేరు తంత్రం, 5. సనత్కుమారతంత్రం, 6. వారాహీతంత్రం, 7. శివాగమం, 8. కులచూడామణిః, 9. చతుశ్శతి- ఇతా దిస్వేవ. తేషు కేచి ద్వైదికాని. శేషా ణ్యవైదికాని. కేచిత్ ఉభయాథాఽపి- శ్లో॥ శ్రీచక్రమంత్రార్చనతత్పరాణాం భోగశ్చ మోక్షశ్చ కరస్థ ఏవేత్యుక్తః. తథాపి తేషు వైదికా న్యేవ మోక్షప్రదాని. నేతరేషాం 'శ్రు॥ జ్ఞానాదేవతు కైవల్య' మిత్యుక్తత్వాత్। కిం వైదికమార్గ మిత్యుక్తే దక్షిణాచారోక్త కేవల పుంస్వరూపిణ్యేవ పరశివవేవ వక్ష్యతి. శ్రీదేవీభాగవతే- 'శ్లో॥ మమరూపాసి దేవి, త్వం న భేదోస్తి త్వయా మమ' ఇతి॥ నవావరణ శ్రీచక్రేతు- 1. బిందుః, 2 అష్టదళం, 3 షోడశారం, 4 భూపురాఖ్యచక్రచతుష్టయం సాక్షాచ్ఛివస్యేతి॥ తత్రైవ-

1. చిద్గగనచంద్రికా, 2. శారదాతిలకము, 3. విజ్ఞానలతికా, 4. మేరు తంత్రము, 5. సనత్కుమార తంత్రము, 6. వారాహీతంత్రము, 7. శివాగమము, 8. కులచూడామణి, 9. చతుశ్శతి యనునవి. ఆ గ్రంథములు శాక్తేయములందు ముఖ్యములు. వాటియందు కొన్ని మాత్రమే వైదికములు. మరికొన్ని మిశ్రములు. ఇవి కానివన్నియును కేవల అవైదిక తాంత్రికములే యగును. వీట్ల యన్నిటయందును శ్లో॥ శ్రీచక్రార్చనమును శ్రీవిద్యామంత్ర జపతత్పరులకు భోగమోక్షములు అరచేత నుండును. అని చెప్పబడియున్నను అందు వైదికములగు దక్షిణాసమయములు మాత్రము మోక్షప్రదములు. తదితరము కేవలము భోగప్రదములు మాత్రమే యగును. "శ్రు॥ జ్ఞానమువలననే మోక్షము గాని- తదితరమార్గమున నది అబ్బదు- అని యుండుటవలన నదియ నిజము వైదికమార్గ మెట్లుండు నన సాక్షాత్ పరమేశ్వరుడే దేవీభాగవత మున దేవితో నిట్లు బలికెను. శ్లో॥ ఓదేవీ ! నీవు సాక్షాత్ నాస్వరూపమే యగుదువు. నాకును నీకును భేద మనునదే లేదు- అని- కావున నట్టి శ్రీచక్రమందు గల నవావరణములందు 1. ప్రధానమగు బిందువు. 2. అష్టదళము. 3. షోడశారము. 4. భూపురము అను నాలుగు చక్రములును సాక్షాత్పరశివచక్రములు. ఇక నటులనే - 1. త్రికోణము. 2. అష్టదళము. 3. దశారములు రెండును. 5 చతుర్దశారమన నైదుచక్రములను శ్రీదేవీచక్రములు- అనగా అసలు ఆతొమ్మిదియును మాయా శబళిత శివచక్రము లని తెలియవలెను. మరల దక్షిణాచార మనగా నర్థమేమన చెప్పెదను వినుడు. సమయః- అనగా స = పరమేశ్వర, మయం = సమయం అనగా శివశక్తులకు గల పంచవిధ సామ్యమును కలియు సాంప్రదాయ మని అర్థము. ఇక ఉపాసకుడు- 'శ్లో॥ నే నా పరా శక్తినేకాని తదితరమును కాను. (అనగా) నేనే బ్రహ్మమునుగాన

1 ప్రధానభూత త్రికోణం, 2 అష్టకోణం, 3 దశారద్వయం, 4 చతుర్దశారాఖ్యాని, పంచ- మాయాశబలిత శివచక్రాని సాక్షాచ్ఛ్రీదేవీచక్రాణీతి జ్ఞేయాని. పునశ్చ దక్షిణాచార, సమయాచారో నామ కి ఋతిచే దుచ్యతే। ఉపాసక స్వీయ దహరాకాశే- శ్రీచక్రం. విభావ్య తదుపాసనం॥ సమయం నామ- శివశక్త్యోః పంచవిధ శివశక్తిరూప సామ్యం సమయ మిత్యేవార్థః। ఉపాసకస్తు- 'శ్లో॥ అహం దేవీ నచాన్యోస్మి బ్రహ్మైవాహం న శోకభాక్। సచ్చిదానందరూపోహ మాత్మాన మితి చింతయే- దిత్యేవార్థః'॥ అతఏవోక్తం గాయత్రీవిషయే వసిష్ఠ భరద్వాజౌ 'శ్లో॥ నభిన్నాం ప్రతిపద్యేత- గాయత్రీం బ్రహ్మణాసహ। అహం బ్రహ్మే త్యుపాసీత. విధినా యేన కేనచిత్ ॥ఇతి॥ ఇ త్యేతదుక్త త్వద్వైదికమార్గనిందాపూర్వకా సాంప్రదాయ ప్రవర్తనా మ్యేవ వామ-కౌళ-తంత్రాదికం తత్తంత్రమార్గ మపి కించి దుచ్యతా మిత్యుక్తే- ఉచ్యతే॥ కులార్ణవ తంత్ర నామక గ్రంథం త్వేకాదశోల్లాస సహితమస్తి॥ త త్రతు (1) ఉల్లాసే- 'శ్లో॥ సర్వేభ్యశ్చోత్తమా వేదా, వేదేభ్యో వైష్ణవం పరం। వైష్ణవా దుత్తమం శైవం, శైవా ద్దక్షిణ ముత్తమం। దక్షిణా దుత్తమం వామం వామా త్సిద్ధాంత ముత్తమం। సిద్ధాంతా దుత్తమం కౌలం, కౌలా త్పరతరం నహి। ఇతి॥ 2-ఉల్లాసే- "శ్లో॥ తృణంవా ప్యవిధానేన ఛేదయే న్నకదాచన "కౌలమార్గవిధినా గాం ద్విజంవాపి హత్వా పాపై ర్నలిప్యతే" ఇతి॥ 11 ఉల్లాసేతు- శ్లో॥ మాతరం పితరం

నాకు శోక మెక్కడిది? నేనా సచ్చిదానంద పరబ్రహ్మమునేకాని ఇతర మును కాను- అని ఉపాసకుడు సర్వదా భావించుకొనుచుండవలయును. కావుననే వసిష్ఠ, భరద్వాజు లీవిధమున శ్రీగాయత్రీదేవీస్వరూప నిరూపణమునందు పలికిరి. శ్లో॥ శ్రీ గాయత్రీపరదేవతను సాక్షాత్ పరబ్రహ్మమునకు భిన్నస్వరూపమని భావింపరాదు. ఆ గాయత్రీ ఉపాసకుడును ఏదోవిధమగు నుపాసనామార్గమున నే నాపరబ్రహ్మమునే యని భావింపవలయును. అని- ఇట్టి వైదికమార్గ నిందాపూర్వకముగ ప్రవర్తించు సాంప్రదాయములకే 1. వామ, 2. కౌళ, 3. తంత్రాది- కేవల మవైదిక మార్గము లనిపేరు. అట్టి తంత్రమార్గము లెట్లుండునో మాకు కొద్దిగా సూచించుడందురా చెప్పెదను వినుడు. వాటిలో కులార్ణవ తంత్రమనునది 11 ఉల్లాసములు గల గొప్పగ్రంథము. అందు ప్రథమోల్లాసమున నిట్లు కలదు. శ్లో॥ అన్నిటికంటెను ఉత్తమములైనవి- 1. వేదములు, 2. వాటికంటె వైష్ణవాగమములు, 3. వాటికంటె శైవాగమములు, 4. వాటికంటె దేవీసమయాదక్షిణాచారము. 5. దానికన్న వామాచార ముత్తమము, 6. దానికంటె సిద్ధాంతాచారమును, 7. దానికన్న కౌలమార్గ ముత్తమము. దానికన్న నుత్తమమైనది లేదుగాన కౌలశాస్త్రేయమే ముఖ్యము - అనికలదు.

ఇక రెండవఉల్లాసమున - శ్లో॥ కౌలమార్గమందు చెప్పబడని - తృణమైనను ఒకప్పుడైనను ఛేదింపరాదు. కాని కౌల మార్గమందు చెప్పబడిన విధిప్రకారము - గోవునైనను, బ్రాహ్మణునైనను చంపవచ్చును. పాప మేమాత్రమును ఆమార్గస్థున కంటదు. అని కలదు ఇక 11వ ఉల్లాసమున - శ్లో॥ తల్లినిగాని, తండ్రినిగాని, భార్యనుగాని, సోదరునిగాని, బాంధవునిగాని తుదకు పుత్రునిగాని - కౌలమార్గనిందను గావించినవారి నందరినైనను చంపవచ్చును. (అని) కలదు. అట్టి శ్రీ చక్రము 4 విధములు:- 1. ఇదివరకు మనము ప్రస్తావించుకొన్న నవావరణాత్మకమే 1. శ్రీచక్రము, 2. బృందచక్రము, 3. శక్తిచక్రము, 4. భైరవీచక్రము.

భార్యాం భ్రాతరం బాంధవం సుతం కులనిందాకరం దేవి హన్యా ద్దేవాఽవిచారయన్ ఇత్యస్తి- పునశ్చ శ్రీచక్రం చతుర్విధం- 1. శ్రీచక్రం, 2 బృందచక్రం, 3 శక్తిచక్రం, 4 భైరవీచక్ర మితి తత్రైవ జగన్నాథక్షేత్రే 'శ్లో॥ ప్రవృత్తే భైరవచక్రే సర్వేవర్ణాః ద్విజాతయః। నివృత్తే భైరవచక్రే సర్వవర్ణాః పృథక్ పృథక్॥ ఇత్యలం. తతః దక్షిణసమయాచారాఖ్య వైదిక శాక్తేయమార్గేతు- తథా సర్వోపాదానకారణంతు సాక్షాత్పరబ్రహ్మైవ। కింతు- నిమిత్తమాత్రకారణమేవ తస్య ప్రకాశశక్తేర్నామైవ మాయా ఇతి॥ సా తథాఽనేక నామ రూపభేదే నైవైకస్య ఈశ్వరస్య రూపం కల్పితత్వేపి॥ తత్తు అపహ్నవత్వా న్మిథ్యైవ। అపహ్నవో నామ కిమితిచే దుచ్యతే॥ "శ్రు॥ యత్రచిన్మాత్రకలనా, యాత్యపహ్నవమంజసా। తచ్చిన్మాత్ర మఖండైకరసం బ్రహ్మ భవామ్యహమ్॥" సూర్యాతపేతు- మరుమరీచికాయాం జలతరంగాదికం దృశ్యమానత్వేపి తన్మిథ్యైవ। న సత్యవస్తురూపం। ఇతి విజ్ఞానరూపమే వాపహ్నవాఖ్య మాయామిథ్యాస్వరూపేణ తథా దృశ్యతేతి। అతఏవ తత్పరమాత్మనశ్శక్తి నామ నిర్వచనేపి। చిత్ప్రకాశత్వాచ్చిదగ్నిరూపా ఇత్యేవ నిర్దిష్టః। శ్రీదేవ్యా అపి॥ చిదగ్నికుండ సంభూతా ఇత్యేవఖలు శ్రీలలితా సహస్రనామేష్వస్తి. 'తచ్చిదగ్ని తేజసాత్మక శ్రీశక్తిః 'దేవానాం ధామనామాసి' ఇత్యుక్త్యా సర్వదేవతాస్వరూపేణ భావనార్హ స్వరూపిణ్యేవ సర్వదేవోపాసకా భారతీయా అపి- 'శ్రు॥ అగ్నిమిచ్ఛధ్వం భారతాః'

అందు భైరవీచక్రమే మన జగన్నాథము. దాని మాహాత్మ్యమేమందురా- వినుడు. శ్లో॥ ఆ భైరవీచక్రమును చేరిన అన్నివర్ణములవారును బ్రాహ్మణులే యగుదురు. మరల నా ప్రదేశమును విడచినచో పూర్వ మేవర్ణము గలవారో వారందరును మరల నావర్ణస్థులే యగుదురు - అని కలదు. ఈ ప్రసంగ మింతమాత్రము చాలును. విరమింతము.

ఇక సమయాచార మను కేవల వైదిక దక్షిణాచార మార్గమందు - సర్వోపాదాన కారణ మా పరమాత్మయే యగును (ఉపాదాన కారణ మనగా ప్రధానకారణము) ఇక నాపరబ్రహ్మశక్తికి నిమిత్తకారణము మాత్రమే ప్రతీకము. నిమిత్తకారణమనగా కొద్దిసహాయకారణ మనిపేరు. మాయ యన ఆయన ప్రకాశశక్తిరూపమేకాన నామాయాశక్తి ఒక్కడైన పరమాత్మ ననేకమువలె కన్పింపచేయును. అటుల కన్పింపజేసినను-అది తుద కపహ్నవమే యగుటవలన లేనిదే యగును. ఎచ్చట కేవల చిన్మాత్రమైన పరబ్రహ్మము అనేకముగా కన్పడునో అట్టి కారణమును మాయకే అపహ్నవ మని పేరు. అపహ్నవ మనగా నేమియో- వినుడు ఎండమావులందు జలతరంగ ప్రతిబింబాదులు ఉన్నట్లే కాన్పించుచున్నను అవి లేనివే యగును. అవి నిజముగా లేవను యథార్థవిజ్ఞానమే మాయావశమున నట్లు నానావిధముగ నగుపడును. అట్టి పరమాత్మ శక్తి యొక్క నామ నిర్వచనమందు - చిత్ అను పరమాత్మశక్తియగు తేజోరూపమే గావున- దానికి చిదగ్నియని పేరు కలదు. కావుననే శ్రీదేవికిని '-దగ్నికుండ సంభూతా' అని శ్రీ లలితా సహస్రనామము లందు నామము కలదు. ఆ చిదగ్నితేజసాత్మక మగు నా శ్రీశక్తి సర్వదేవతా స్వరూపముగ భావింపదగినదే యగును. శ్రు॥ 'గాయత్రియను శబ్దమునకు సర్వదేవతా మూలస్థాన మనిపేరు. మన భారతీయులు అనేకదేవోపాసకులే యగుదురు గదా! ఈ విషయమందు- శ్రు॥ ఓ భారతీయులారా! మీరంద రేకీభావమున నగ్నినే భావించి ఉపాసింపుడు - అని శ్రుతి చెప్పెను. భారతీయు లనగా - 'ప్రకాశమందే రమించు వా రగుటచే భారతీయు లనబరగిరి'

ఇతి శ్రూయమాణత్వాత్. 'భాసు యేషు రతా స్తేవై భారతా' ఇతి వ్యుత్పత్త్యాచ సాంప్రతం నానామతావలంబి నానేక దేవతోపాసకా భారతీయా స్సర్వేఽపి తద్బ్రహ్మతేజోపాసకా ఇత్యేవ. అతఏవ శాక్తేయా ఇతి వక్తుం శక్యత్యేవ. అగ్న్యుపాసకాత్వాత్॥ శ్రు॥ అగ్ని స్సర్వా దేవతాః॥ ఇత్యుక్తత్వాచ్చ। తదాచే త్తేషు కస్యవా న్యూనత్వం కస్యవాధిక్యత్వం? సర్వం తద్బ్రహ్మశక్తిరూపత్వాత్। తథాచ కేవలం స్త్రీస్వరూపం బ్రహ్మశక్తేః। అతఏవ శ్వేతాశ్వతరోఽపనిషది- 5 అ. 10వ మంత్రే "శ్రు॥ నైవస్త్రీ న పుమా నేష నచైవాయం నపుంసకః। యద్యచ్ఛరీర మాధత్తే తేన తేనచ లక్ష్యతే॥" ఇత్యాదినా తచ్ఛక్తే స్స్వరూపం శ్రూయమాణత్వాత్। తద్బ్రహ్మశక్త్యాత్మకవస్తు ష్వేకం. 'శ్రు॥ ఉద్యంత మస్తంయంత' మితివత్. గృహీత్వా తత్ప్రతీకే బ్రహ్మదృష్ట్యా ప్రతీకోపాసనా కర్తవ్య ఇత్యేవ సిద్ధాంతః. తత్ర తత్ప్రతీకేషు యత్రకుత్రాపి సత్యత్వ న్యూనాధిక్యత్వదృష్టి ర్నకర్తవ్య ఇత్యేవ వ్యజ్యతే। తత్సర్వ భేదత్వమపి మాయయా మిథ్యాకల్పితత్వాత్। బ్రహ్మేతర వస్త్వభావాచ్చ। అత్రాయం దృష్టాంతః - "యథా జడ స్యాయః ఖండస్యాపి- అయఃకాంతశిలాసమీపే - చలనత్వం దృశ్యమానేపి- తత్తు అయఃకాంతశిలాశక్త్యేవ। నాఽయః ఖండశక్తిః। తథైవ మాయాయామపీతి సిద్ధాంతః॥

తథాఽపి శ్రుతి శ్రోతృహితైషిణీ- ఇత్యుక్త్యా। తదుప బృంహణరూప స్మృతి పురాణేతి హాసేష్వపి - విధివాక్యదా

యను వ్యుత్పత్తి వలనను ప్రస్తుతమందు మన భారతీయు లందరును నానామత దేవతోపాసకులైనను ఆ పరబ్రహ్మతేజోపాసకులే యగుటచే సర్వులను శాక్తేయు లనియే చెప్పవచ్చును. అగ్న్యుపాసకులే భారతీయు లని యుండుటవలన ఆ యగ్నినిగూర్చి శ్రుతులందు - శ్రు॥ అగ్ని యనునది సర్వదేవతాత్మక స్వరూపమని చెప్పబడుటవలనను పై విధమున విమర్శించినచో నాయా ప్రతీకములందు న్యూనత్వశ్రేష్ఠత్వము దేనికి చెప్ప వీలుబడును? అదంతయును నా పరబ్రహ్మశక్తి తేజో రూపమే యగుటవలన న ట్లనరాదు. ఇందుచే నా పరబ్రహ్మశక్తి కేవల స్త్రీరూపమే కాదు కావుననే శ్వేతాశ్వతరోపనిషత్తు-అధ్యా 5, మంత్రము 10 - 'శ్రు॥ ఆ పరబ్రహ్మ తేజశ్శక్తి స్త్రీ. పుం. నపుంసక నామరూప ములు కలదిగాదు. అయినను - ఆ శక్తి ఏయే నామరూపములందు ప్రకాశించునో దాని కదియే పే రగునని తోచును.' ఈ విధమగు నా బ్రహ్మ తేజశ్శక్త్యాత్మక వస్తువులం దొకదాని నా బ్రహ్మప్రతీకముగా గ్రహించి శ్రు॥ ఉదయాస్తమయుడగు సూర్యునందువలె తత్ప్రతీక బ్రహ్మోపాస నమే గావింపవలయునని తెలియుచున్న దనియే సిద్ధాంతము.

ఆప్రతీకములందు దేనికైనను న్యూనాధిక్యభావము కల్పింపరా దనియే తెలియుచున్నది. ఆభేదమంతయును మాయాకల్పిత బ్రహ్మ స్వరూపమే యగుటవలనను, బ్రహ్మేతరవస్తువే లేనందువలనను- ఇటుల చెప్పబడుచున్నది. ఆమాయాశక్తిసహితము బ్రహ్మశక్త్యంతర్భూతమే యగును. ఎట్లనిన- జడమగు నినుపముక్కను శక్తిగల సూదంటురాయి సమీపమున నుంచినచో దానికి చలనశక్తి యేర్పడును. అట్టి చలనశక్తి సూదంటురాయిదిగాని, నా యినుపముక్కది కాదు. అటులనే సర్వ మాయావిలసితము తోచినను బ్రహ్మశక్తియనియే సిద్ధాంతము.

ఇటుల నుండినను వేదాదులును, వాటి కుపబ్రాహ్మణరూపము లగు స్మృతిపురాణేతిహాసాదులును "శ్రుతి శ్రోతలకు హితమైనవిధము

రార్థం స్తుత్యర్థ వాదాని బహూని విద్యంతే। తద్యథా క్రతుషు-హవిస్స్వీకరణార్థ మింద్రాద్యాహ్వానే- హే ఇంద్ర! త్వమేవ సర్వోత్కృష్ట ఇతి, తథైవాగ్న్యాహ్వానేపి- యమాద్యాహ్వానేపి- త్వమేవ సర్వోత్కృష్ట ఇతి స్తుతిపూర్వక, తదితర నిందాపూర్వక వచనాని శ్రూయంతే. తథైవ పురాణాదిష్వపిచ తత్ర సమన్వయం కథమితిచేత్। పూర్వమీమాంసా శాస్త్రే నహి నిందా న్యాయేనైవ సమన్వయః కర్తవ్య ఇత్యేవ నిర్ణీతః॥ నహి నిందా న్యాయోనామ కిమితిచే దుచ్యతే. 'సూ॥ నహి నిందా నిందితుం ప్రవృత్త అపిచ స్తుత్యం స్తోతుం ప్రవృత్త ఇత్యేవ। నహి నిందాన్యాయః. పురాణాది సమన్వయమ ప్యేతథైవ కర్తవ్యం। తస్మాత్తేషు తత్తన్మత సాంప్రదాయకా స్వీయ దేవతా స్తుతిమాత్ర వచనాని స్వీకృత్య మదీయేష్ట దేవతైవ శ్రేష్ఠ ఇతి తదుపాసకా వయమేవోత్కృష్టా ఇత్యజ్ఞానేన- తదితరా దేవా స్సర్వేపి నికృష్టా ఇతి వక్తుం న యుజ్యతే- అశాస్త్రీయత్వాత్। ఇత్యేతావతా॥ స్మృ॥ "బ్రహ్మసత్యం- జగన్మిథ్యా, జీవో బ్రహ్మైవ నాఽపరః॥" ఇత్యేవ నిర్ణయత్వాత్। పూర్వోక్త సిద్ధాంతస్యైవ సత్యత్వం। తద్బ్రహ్మణంచ తచ్ఛక్త్యా కల్పితనామరూప జగత్స్వరూప నిరూపణే తూపనిషచ్ఛ్రుతి రేవం శ్రూయతే॥ తథాహి- శ్రు॥ అస్తి భాతి ప్రియం రూపం నామ ఇత్యంశపంచకమ్॥ ఆద్యత్రయం బ్రహ్మరూపం నామరూపాత్మకం జగత్ ॥ఇతి॥ తస్మాన్నామరూపాత్మక షణ్మతదర్శనేషు ప్రతిపాదిత దేవ

బోధించునను ప్రకారము''విధివాక్యదార్ఢ్యార్థమై స్తుత్యర్థవాదముల ననేకముగ చెప్పును. ఆదెట్లన యజ్ఞములందు హవిస్సు ప్రతిగ్రహించుటకై ఇంద్రాదుల నాహ్వానించు మంత్రములందు- ఇంద్రునిగూర్చి ఓదేవేంద్రా! నీవే సర్వశ్రేష్ఠుడవని ఇంద్రుని చెప్పి, ఆవెంటనే అగ్న్యాదులనుగూర్చి నదేవిధముగ స్తుతించుచు తదితర నిందాపూర్వకముగ పల్కును. అట్లైనచో సర్వులు నధికులే, సర్వులు హీనులే యగుదురుగదా! ఇచట సమన్వయ మెటుల చేయవలయు ననగా- ఈసందేహము పూర్వమీమాంసాశాస్త్రమునకే కలిగి- 'నహినిందాన్యాయము' చెప్పి సమన్వయపరచెను. నహినిందాన్యాయ మనగా నేమందురా- వినుడు. ''సూ॥ వేదాదులందు చెప్పబడిన దేవతానిందల కాయా దేవతానిందయందు తాత్పర్యముగాదు'' మరేదన- అచ్చట స్తుతించు ఆదేవతలయొక్క గొప్పతనమందే తాత్పర్యమని. ఇదియే నహినిందాన్యాయము. ఇటులనే పురాణాది సమన్వయము గావించి చెప్పవలయును. ప్రస్తుతమందు మతావేశముచే మనవారిలో కొందరు తమతమ దేవతాస్తుతి వాక్యములను మాత్రమే స్వీకరించి మాయిష్టదైవమే శ్రేష్ఠమనియును, ఆదేవోపాసకుల మగు మేమే గొప్పవార మనియును, అజ్ఞానవశముచే ఇతర దేవతలనందరిని నిందింతురు. అది వారికి తగదు. కేవలము అశాస్త్రీయ మగుట వలన. ఇంతకును 'శ్రు॥ బ్రహ్మయనున దొక్కటే సత్యము. తదితర జగత్తంతయు లేనిదే యగును' జీవు డనువాడు అజ్ఞానము తొలగించు కొనిన బ్రహ్మమే యగును_ అని నిర్ణయముండుటవలన పూర్వోక్త సిద్ధాంతమే నిజమైన దని తెలియవలెను. అట్టి పరబ్రహ్మస్వరూపమును ఆబ్రహ్మాత్మశక్తిచే కల్పింపబడిన నామరూపాత్మక జగత్స్వరూపమును నిరూపించుటకై శ్రుతి యీవిధమున ఘోషించెను. 'శ్రు॥ బ్రహ్మస్వరూప మేదన- 1. ఉన్నది, 2. ప్రకాశించుచున్నది, 3. ఆనందస్వరూపము, 4. నామము, 5. రూపము అను నైదే వస్తువులు లోకమందు

తాస్సర్వే౽పి సాక్షాత్పరబ్రహ్మప్రతీకా న్యేవేతి విజ్ఞాయ మోక్షార్థీ తత్తత్ప్రతీక బ్రహ్మోపాసనమేవ కర్తవ్యః. ఇత్యేవ సిద్ధాంతః॥

అతఏ వైతద్విషయే౽ప్యుక్త మాదిశంకరభగవత్పాదైః- ‘శ్లో॥ నారాయణఃపరో వ్యక్తా దండ మవ్యక్తసంభవమ్। అండమధ్యా స్త్విమే లోకా స్సప్తద్వీపా స్ససాగరాః॥ ఇతి॥ ఇత్యేత న్నిర్ణయానుసారేణ॥ శ్రీదేవ్యుపాసనమపి సమయాచార దక్షిణాచార మార్గవిధానేన- శాక్తేయ బ్రహ్మవిద్యోపాసనా రూపం కర్తవ్యమేవ. దక్షిణాఖ్య తత్సమయాచారంతు కేవలం వైదికమార్గం- అతఏ వైతత్సర్వమపి తచ్ఛ్రుతిస్మృత్యుప బృంహణరూప శ్రీమ ద్దేవీభాగవతే౽పి- శ్రీదేవీగీతాసు సాక్షా త్పరదేవ్యైవ హిమవంతం ప్రత్యేతథా స్వస్వరూపోపదేశః కృతవతీ॥ తథాహి- ‘శ్లో॥ అహమేవాస పూర్వంతు నాన్య త్కించి న్నగాధిప। తదాత్మరూపం చిత్సంవిత్ పరబ్రహ్మైవ నామకం। అప్రతర్క్య మనిర్దేశ్య మనౌపమ మనామయం। తస్య కాచిత్స్వతస్సిద్ధా శక్తి ర్మాయేతి విశ్రుతా। నసతీ నాసతీ సాచ నోభయాత్మా నిరోధతః। చంద్రస్య చంద్రికేవేయం మమేయం సహజా ధ్రువా। కేచి త్తాం తప ఇత్యాహు స్తమః కేచి జ్జడం పరే। జ్ఞానం మాయాం ప్రధానంచ। ప్రకృతిం శక్తి మప్యహం। అవిద్యా మితరే ప్రాహు ర్వేదతత్త్వార్థచింతకాః। తస్యాం జడత్వం దృశ్యత్వాత్। జ్ఞాననాశా త్తతో౽సతీ। అవ్యాకృతం తదవ్యక్తం మాయాశబళ మిత్యపి। హ్రీంకార

గలవు. అందు మొదటి మూడును బ్రహ్మస్వరూపము- శేషించిన రెండు మాత్రమే లేని జగత్స్వరూపము అని.'' కావున నామరూపాత్మకమగు షణ్మత దర్శన ప్రతిపాదన దేవతలందరును సాక్షాత్పరబ్రహ్మప్రతీకములే యగుదురు. గాన వాటియందు భేదభావము పాటింపక దేనినైనను గ్రహించి తత్ప్రతీక బ్రహ్మోపాసనము గావించుట న్యాయమే యగునని సిద్ధాంతము. ఈవిషయమున శ్రీమ దాదిశంకరభగవత్పాదు లిట్లను గ్రహించిరి. ''శ్లో॥ అవ్యక్తమను నీశ్వరానన్యశక్తి యొకటి కలదు. నారాయణుడను పరమాత్మ దానికి పరుడు. ఈబ్రహ్మాండ మంతయును ఆ యవ్యక్తశక్తిచే నుద్భవించెను. ఆ బ్రహ్మాండమందే సప్తసాగర ద్వీపస్థావర జంగమాదు లన్నియును కలవని.'' ఈనిర్ణయము ననుసరించి శ్రీదేవ్యుపాసనము సమయ దక్షిణాచారమార్గ విధానముననే శాక్తేయ బ్రహ్మవిద్యోపాసనము గావింపవలయును. అట్టి సమయదక్షిణాచారమే కేవల వైదికమార్గము. తదితరములు కావు.

కావుననే నీ చెప్పబడిన దంతయును శ్రుతిస్మృత్యుపబృంహణ రూపమగు శ్రీ దేవీభాగవతమున గల శ్రీ దేవీగీతలందు సాక్షాత్పరదేవతయే హిమవంతునిగూర్చి నీ విధమున నిరూపించి యుపదేశించెను. వినుడు. ‘శ్రు॥ ఓ నగాధిరాజా ! వినుము- ఈసృష్టికి పూర్వము రెండవది లేని ఏకస్వరూపమగు పరబ్రహ్మ మను నేను మాత్రమే ఉంటిని. అదియే నా మొదటి సచ్చిదానంద పరబ్రహ్మరూపము. అది ఇట్టిదని చెప్పుటకు వీలులేనిది. ఊహించుట కందనిది. ఉపమానము లేనిది. ఏలోపము లేనిది. అనగా సజాతీయ, విజాతీయ స్వగత భేదరహిత మైనది. కాని అట్టి నా పరబ్రహ్మస్వరూపమునకు స్వతస్సిద్ధమైన మాయ యను శక్తి కలదు. అది నాకంటె వేరుకాదు స్త్రీ పుం నపుంసకరూపము లాశక్తికి లేవు. చంద్రునకు వెన్నెల ఎట్లు సహజమో అటులనే బ్రహ్మకది సహజశక్తియే కాని ఇతరముకాదు. కొందరా శక్తిని తపము (అనగా ప్రయత్నము) అందురు. అది శాస్త్రీయము కానిచో తలక్రిందులై ‘పతన

మంత్రవాచ్యత్వం తదాదిత్వం తదుచ్యతే। హకార స్థూలదేహస్స్యాద్రికారం సూక్ష్మదేహకం। ఈకారః కారణాత్మాసౌ హ్రీంకారోఽహం తురీయకం। ఇత్యాదినా॥

ఏతేన- దేవ్యైవ ప్రశ్నమతః-పరబ్రహ్మేతి వాచ్య పరమాత్మేతి। తదభిన్న బహిరాగత తచ్ఛక్తియుత (కూటస్థబ్రహ్మణోఽపి- బ్రహ్మపదవాచ్య ఏవేతి.) తతఃపరం అస జ్జడాత్మక ప్రాకృతశక్తి రేవాహమితి। తదా ద్యహంతు యుష్మత్ప్రిత్యయరూపత్వం ఇదం। ఇత్యేవ మన్నామఇతి ప్రపంచాత్మకశక్తి రేవాహ మిత్యుక్తం భవతి॥ అతఏవ పూర్వోపన్యాస భావం సత్యమేమేతి విజ్ఞాయతే॥

అతఏవోక్తం శ్వేతాశ్వతరోఽపనిషది-'అస్య పరిదృశ్యమానరూప ప్రపంచతయాపేణ బ్రహ్మణ మేకమేవం కల్పిత కారణాత్మకమస్తు'-నామ కిం తత్కారణమితిచే దుచ్యతే 'శ్రు॥ దేవాత్మశక్తిం స్వగుణైర్నిగూఢాం' ఇతి॥ తస్య శ్రీమ దాది శంకరభగవత్పాదాచార్యభాష్యేతు- దేవస్య ద్యోతనాత్మకస్య మాయినో మహేశ్వరస్య పరమాత్మనః। ఆత్మభూతా మస్వతంత్రాం పృథగ్భూతాం మాయాఖ్య మిత్యేవ కారణ మిత్యస్తి. ఇత్యేత ద్వైదికసాంప్రదాయ శ్రుతిస్మృతి పురాణేతిహాస వచనభావ సర్వస్య మనుసృత్యైవ। శ్రీమ దాదిశంకరభగవత్పాదాచార్యైః సమయాచార దక్షిణాచార ఇతినామ్నా సాక్షాచ్ఛక్త్యైయ శ్రీవిద్యాం ప్రతిపాదితః। తదేత చ్ఛక్తి ప్రతీక బ్రహ్మోపాసన మిత్యేవ భవతి॥ ఏతన్మార్గేతర సాంప్ర

మని. యగును- అనియందురు. మరికొందరు, 1. తమము (చీకటి-అజ్ఞానము-పొరబాటు-భ్రాంతి) అనియు తదితరములు, 2. జడము, 3. అజ్ఞానము, 4. మాయా 5. ప్రధానము, 6. ప్రకృతి, 7. శక్తి యను 8. నేను అవిద్యా - అని యందురు. అంతవరకును పరబ్రహ్మమేకాని వెలువడిన మాయతో కూడినందున (కూటస్థుడ నగుటవలన నాకు) నేనని-పరబ్రహ్మమనియే నాకుపేరు. అట్టి కూటస్థుని శక్తికే- 1. అవిద్య, 2. అవ్యక్తము, 3. అవ్యాకృతము, 4. మాయ యని పేరు. అది కనిపించకపోయినను దానిచే కల్పింపబడు వస్తువులు కన్పించుటవలన నదియు దృశ్యమే యగును. వసంతాది ఋతువులవలె కనిపించునుగాన దానిని జడమందురు. విజ్ఞానము లేనిదే యగుటవలన నదిలేనిదే యని యందురు. ఇక మిగిలిన వన్నియును మాయాశబలితములే యగునని యందురు ఆ సమూహశక్తికే 'హ్రీం' అను మంత్రనామధేయము హ్రీం- అనగా నర్థమేమన- (అదివరకు బ్రహ్మకు స్థూలసూక్ష్మ కారణదేహములు లేవు. వాటిని కల్పించుశక్తి ఆ హ్రీంకారమునకే కలదు.) హ్రీంకారమందుగల హకారమునకు స్థూలదేహ మనిపేరు. ర కారమునకు సూక్ష్మదేహమనియును, ఈ కారమునకు కారణదేహ మనియు నర్థము. 1. హ్రీంకార మను నది వీటికి పైది అని యర్థము. అట్టి హ్రీంకారము మొదలు నాకు "నే ననుపేరు పోయి. నీవు (అది) అని మాత్రమే నాకు పేరు. అనగా సద్వితీయత్వారంభ మని యర్థము. మొదట బ్రహ్మభావము నేనైనను నాకి దేహకల్పనాది శక్తులు నాలో నేకీభవించియే యుండెను. కూటస్థుని అనుసరించినది మొదలు నాలోని గుణములు వెలువడినవి." అని సాక్షచ్ఛ్రీదేవియే ఉపదేశించెను. కావుననే శ్వేతాశ్వతరోపనిషత్తునందు - ఈ దృశ్యమాన ప్రపంచమునకు కారణ మేమను ప్రశ్నకు సమాధానముగ శ్రు॥ సాక్షాత్పరబ్రహ్మభిన్నమగు తచ్ఛక్తియేకాని వేరుకాదు. బ్రహ్మయందున్నప్పుడా (సృష్టి - స్థితి-సంహార) గుణములు - దాని స్వరూపముననే దాగియుండును. అని

దాయాణ్యేవ- స్త్రీవిద్యాత్మక వామాచారా ద్యాగమతాంత్రికోక్త శాక్తేయమార్గాణీతి జ్ఞేయం। పునః అస్య సమయాచార శ్రీవిద్యాయాః। దక్షిణాచార వామాచార నామకత్వం కుత ఇతిచే దుచ్యతే। ఉక్తంహి-శ్రీదేవీభాగవతే ఏవ। పూర్వోక్త విధయా మాయాశబలిత బ్రహ్మైవ బ్రహ్మాత్మక విశ్వవిరాట్పురుషస్వరూప ఇవాస్తి. తస్యతు శ్రీదేవీభాగవతోక్త్యా, శ్లో॥ స్త్రీరూపో వామభాగాంగో దక్షిణాంగ స్సదాశివః। 'శివశక్త్యాత్మకం జ్ఞేయం శ్రీచక్రం శివయోర్వపుః' ఇత్యుక్తత్వాత్। శ్రీచక్రంనామ విశ్వవిరాట్స్వరూపమితి। తస్య శ్రీచక్రస్య పురుషాఖ్య దక్షిణభాగ ఏవ బ్రహ్మప్రధానత్వే నోపాసిత శ్రీవిద్యాయాః దక్షిణాచారత్వం తస్యైవ వామాంగరూప ప్రకృత్యాత్మక స్త్రీప్రధానత్వోపాసిత శ్రీవిద్యాయాఏవ వామాచారత్వ మిత్యేవోక్తం భవతి॥

త ద్వామాచారాది తాంత్రికాగమోక్తాని సర్వాణ్యపి బ్రాహ్మణై రగ్రాహ్యా ణీత్యుక్తం। శ్రీపద్మపురాణే- శ్లో॥ వైదికం బ్రాహ్మణానాంతు। రాజ్ఞాం వైదిక తాంత్రికం. సత్త్రం త్రం వైశ్యశూద్రాణాం భ్రష్టానాం తాంత్రికం వరమితి॥ శ్రీమద్దేవీభాగవతేపి- 7 స్కంధే, 36 అధ్యాయే, 27 శ్లో॥ 'శ్రుతిస్మృతివిరుద్ధాని తామసాన్యేవ సర్వశః- శ్లో॥ 1 వామం,

చెప్పబడినది.' దీనివలన కూటస్థుని శక్తియగు మాయవలననే నాశక్తి గుణములు వెలువడిన వని తెలియుచున్నది ఆ శ్రుతికి శ్రీమచ్ఛంకర భగవత్పాదుల భాష్యమున "ప్రకాశాత్మక పరబ్రహ్మ కాత్మశక్తి గలదు. దానికే మాయ యని పేరు. కావుననే మాయగలవా డని ఆతనికి పేరు. అది బ్రహ్మయందు జ్ఞానస్వరూపమున నుండును. కూటస్థునందు వెలుపల ప్రసరించును. ఎటులైనను ఆ శక్తి కేవల అస్వతంత్ర జడమే యగును. అనగా బ్రహ్మ నావరించినగాని సృష్టిచేయలేదని అర్థము" కలదు.

అను నిట్టి కేవల వైదిక సాంప్రదాయకములగు శ్రుతి స్మృతి పురాణేతిహాస వచనభావముల ననుసరించి సాక్షా చ్ఛ్రీశంకరభగవత్పాదులు సమయాచార దక్షిణాచార మని సాక్షా చ్ఛాక్తేయ శ్రీవిద్యను ప్రతిపాదించిరి. దానికే శక్తిప్రతీక బ్రహ్మవిద్య యనిపేరు.

ఈమార్గేతర సాంప్రదాయ శాక్తేయోపాసన లన్నియు శ్రీవిద్య లనబడు వామాచార తాంత్రి కాగమానుసారములేకాని వైదికములు కావని తెలియవలెను. అది సరియే కానిండు. ఈశాక్తేయ సమయాచారమునకు "దక్షిణాచార మనియును వామాచార మనియును పేరు." ఏకారణముచే నేర్పడినదనినచో వినుడు. పూర్వమందు చెప్పబడినరీతిగా మాయా శబళిత బ్రహ్మయే విశ్వవిరాట్పురుషుడనిగదా తెలిసికొంటిమి. ఆ విరాట్పురుషునకు శ్రీ దేవీ భాగవతమందు - 'శ్లో॥ వామాంగమనెడి వామ పార్శ్వము స్త్రీ స్వరూపమనియును. దక్షిణాంగమను కుడిపార్శ్వమునకు పురుషుడనబడు సదాశివుడనియును మొత్తమా విరాట్పురుషుడే శ్రీచక్ర స్వరూపమనియును. కావుననే శ్రీచక్రమనునది శివశక్త్యాత్మకమనియును. చెప్పబడియుండుటవలన ఆ విరాట్పురుష - దక్షిణభాగమగు పురుష పరబ్రహ్మ ప్రధానోపాసనా విధానమునకు దక్షిణాచార మనియును. స్త్రీ ప్రధానోపాసనకు వామాచారమనియును పేరు. దీనికే తాంత్రికమనిపేరు.

అట్టి తంత్రాగమోక్తాచారములన్నియును బ్రాహ్మణులకు అగ్రా

2 కాపాలికంచైవ, 3 కౌలకం, 4 భైరవాగమం। శివేన మోహనార్థాయ ప్రణీతో నాన్యహేతునా। 1 శైవాశ్చ, 2 వైష్ణవాశ్చైవ, 3 సౌర, 4 శాక్తా స్తథైవచ। 5 గాణాపత్యాద్యాగమాశ్చ ప్రణీతా శంకరేణతు। యో వేదధర్మ ముత్సృజ్య ధర్మమన్యం సమాచరేత్। బ్రాహ్మణై ర్నచ సంభాష్యః పంక్తిగ్రాహ్యో న చ ద్విజైః॥ ఇతి దారుకావనమునిమోహనార్థం మద్రూపేణ శివేనైవ తథా కల్పితమితి పార్వతీంప్రతి పరమేశ్వరేణై వోక్తత్వాత్॥ తా న్యగ్రాహ్యాణి వైదికై రితి జ్ఞాయతే॥ సమయాచారేతు సర్వమస్తి- కిమర్థం వామాచార ప్రవర్తనం వైదికానాం? స్త్రీ పుం నపుంసక దేవతాత్మక సర్వ మంత్రాణ్యపి- శ్రీవిద్యాయాం షడామ్నాయే ష్వంతర్గతాన్యేవ॥ శాబరాణి శతకపంచకాన్యపి- శ్రీవనదుర్గా మహావిద్యాంతర్గతాని ప్రకాశ్యంతే కిల॥

పునశ్చ కాని తాని స్త్రీ, పుం, నపుంసకాఖ్యాని- శాబరాఖ్యాని మంత్రాణీతిచే దుచ్యతే। శ్రీమద్గీర్వాణేంద్ర విరచిత ప్రపంచసారాఖ్యగ్రంథే- ఏతథా ప్రతిపాదితంహి మంత్రాంతేతు యత్ర 'హుం-ఫట్'- ఇతి విద్యంతే తాని సర్వాణి పుంలింగమంత్రాణీతి. స్వాహాంతాని స్త్రీలింగానీతి. నమ ఇత్యంతాన్యేవ నపుంసకాని మంత్రాణీతి అపి చైకదా

హ్యములని శ్రీపాద్మపురాణమున "బ్రాహ్మణులకు కేవల వైదికశాక్తే
యము మాత్రమే ఉపాసనాయోగ్యమనియును క్షత్రియులకు వైదికములో
కలిసిన తాంత్రికములును వైశ్యశూద్రులకు కొద్ది వేదాచారయుత తంత్ర
మును, భ్రష్టులకు మాత్రము కేవల తంత్రములు మాత్రమే ఉపాసనా
యోగ్యములని చెప్పబడినది''. అదేవిధమున శ్రీ దేవీభాగవతమందును,
7వ స్కంధమున 36 అధ్యాయమందు 27 వ శ్లోకరూపమున - "శ్లో॥
శ్రుతి స్మృతి విరుద్ధమార్గము లన్నియును తామసములే యగును. అవి
ఏవన - 1 వామాచారము. 2 కాపాలికము, 3 కౌలము, 4 భైరవాగమము
ఈమొదలైనవి (దారుకావనమహర్షి మోహనార్థమై సాక్షాత్పరశివునిచేతనే
చెప్పబడినవి.) అంతమాత్రమేకాక - 1 శైవాగమము, 2 వైష్ణవాగ
మము, 3 సౌర, 4 శాక్త, 5 గాణాపత్యాగమాదులన్నియును ఆకారణము
చేతనే శంకరునిచే కల్పింపబడినవి. ఏ బ్రాహ్మణుడు వేదధర్మమును
విడచి అవైదికమార్గ మవలంబించునో ఆతడు బ్రాహ్మణులతో సంభా
షింప తగినవాడు కాడు తుదకు పంక్తిబాహ్యు డగునుగాని బ్రాహ్మణు
లలో చేరడు", అని పార్వతీదేవితో పరమేశ్వరుడే చెప్పుటవలన అవి
బ్రాహ్మణులచే గ్రహింపరాని వామాచారములు. కావున వాటి నేమాత్ర
మును వైదికులు గ్రహింపరాదు. గ్రహించినచో భ్రష్టులగుదురు. సర్వ
మును సమయాచారమందు గలదుగదా ! ఇక వైదికులకు వామాచార
ముతో పనియేమున్నది ? సమయాచారమందుగల షడామ్నాయములలో -
స్త్రీ, పుం, నపుంసక దేవతాత్మకమగు మంత్రములన్నియును కలవుగదా-
పంచశత శాబరమంత్రములును శ్రీ వనదుర్గా మహావిద్యాంతర్గతములే
యగును - అని సర్వులకును తెలియుచునే యున్నదిగదా ? అటులైనచో
నా స్త్రీ, పుం, నపుంసక, శాబరాది దేవతామంత్రము లెట్లుండునో చెప్పు
మని యందురా - వినుడు. శ్రీమద్గీర్వాణేంద్రులచే రచింపబడిన ప్రపంచ
సారమను గ్రంథమునం దిట్లు కలదు. ఏయే మంత్రాంతములందు -

శబరరూపధారిణా శివేనైవ- శబరీరూపధారిణీం వనదుర్గాం ప్రతి లోకోద్ధారణార్థ ముక్తాని సర్వాణి మంత్రాణ్యపి శాబరాణీతిచ। తావన్మాత్రాణ్యేవ- బ్రాహ్మణైర్గ్రాహ్యాణీతి। శాస్త్రేష్వస్తీ త్యస్తి తద్గ్రంథే॥

శ్రీదేవీపూజాదివిషయేతు, సమయ వామాచారయో రత్యంతభేద ప్రవర్తనాస్తి. తత్కిమితిచే దుచ్యతే॥ యథా- 'నారుద్రో రుద్రమర్చయే దితి॥ నావిష్ణు ర్విష్ణురర్చయే' దితి పంచసాంప్రదాయపూజాస్వపి నియమోస్తి తథైవ- దేవీపూజాయామపి దేవీభూత్వా దేవీం యజే దిత్యస్తి. తద్వాక్య రహస్యార్థాఽవిజ్ఞానేన పరంపరయా వామాచారై స్స్వయం స్త్రీవేషం కృత్వైవ- శ్రీచక్రపూజాదికం కుర్వంతి। వైదిక శ్రీవిద్యాయాం తథా న కర్తవ్యం। తత్రతు కథం దేవీభూత్వా వైదికా దేవీం యజంతీత్యుక్తే- న కేవల వేషధారణమాత్రేణ- తథాహి- ఆదౌ ఉపాసకః స్వకులోచిత స్నానసంధ్యాది కృత్యాని నిర్వర్త్య- దేవీ ప్రతీకసన్నిధి ముపవేశ్య భూశుద్ధిః భూతశుద్ధిః అంతర్మాతృకా- బహిర్మాతృకాదికం కృత్వా, మంత్రాధీనంతు దైవత మిత్యుక్త్యా స్వీయానుష్ఠిత మంత్రేణైవ స్వస్య దేహేంద్రియాంతఃకరణకర్తారం జీవాఖ్యాత్మానం 82 విధ న్యాసైః కేవల దేవీస్వరూపం విభావ్య- తచ్ఛక్తిం శ్రీచక్రాది

హుం-ఫట్ - అని యుండునో అవిమాత్రమే పురుషమంత్రములు. స్వాహాంతములు స్త్రీ మంత్రములు. 'నమః' అని చివరగల మంత్రములు నపుంసకములనియును ఒకప్పుడు - శబర కిరాతరూపముధరించిన శివునిచే శబరీ, కిరాతినీ రూపముధరించిన పార్వతీ (దుర్గా) దేవికి లోకోద్ధారణముకొరకు చెప్పబడిన మంత్రములన్నియును శాబరములు అనియును - అరెంటివి మాత్రమే విప్రులు స్వీకరింపవచ్చుననియును శాస్త్రములందు కలదని ఆగ్రంథమందు కలదు.

ఆ శ్రీదేవీపూజా విధానాది విషయమందు సమయ వామాచారు లుభయులకు అత్యంత భేదము కలదు. అవి ఏవందురా- వినుడు. అందు ప్రధానమైన - శివపూజ యందు తాను రుద్రుడు కానిదీ. రుద్రుని పూజించుట కర్హుడుగాడు - అనియును. అటులనే తాను విష్ణుదేవుడు కాని వాడు విష్ణ్వారాధనమునకు పనికిరాడనియును. అటులనే తదితర సౌర గాణాపత్యములం దున్నటులే శాక్తేయమందును, తాను మొదట దేవియై శ్రీ దేవిని పూజింపవలయునని కలదు. ఆ వాక్యరహస్యార్థమును తెలిసికొనలేక వామాచారులు పరంపరగా ఉపాసకులు స్త్రీ వేషమును ధరించి తుదకు పయ్యెద, కట్టువస్త్రము కలిసిన రక్తవర్ణముగల చీరెనైనను ధరించిగాని, శ్రీ చక్రారాధనమును చేయుదు. వైదిక సమయ దక్షిణాచార శాక్తేయ విద్యయం దది దూష్యము. అటులైనచో మొదట తాను దేవియై దేవిని పూజింపవలయునను వాక్య మెటుల సార్థకపడునందురా? వినుడు కేవల స్త్రీ వేషము ధరించినమాత్రమున ఉపాసకుడు దేవీస్వరూపము కాజాలడు. మరేవిధమున దేవియగు నన ఉపాసకుడు మొదట స్నాన సంధ్యాది నిత్యకృత్యము లాచరించి శ్రీ దేవీప్రతీక సన్నిధిని కూర్చుండి భూశుద్ధియును భూతశుద్ధియును అంతర్మాతృకా, బహిర్మాతృకాదుల నాచరించి దైవ మెప్పుడును మంత్రమున కధీనమైయుండునని యుండుటచే తనచే ననుష్ఠింపబడిన మంత్రముచేతనే తన దేహేంద్రియాంతఃకరణావకర్తయగు జీవాత్మయగు తనను 82 న్యాసములచే సాక్షాత్పరదేవీస్వరూప

ప్రతీకేషు ప్రాణప్రతిష్ఠారూపేణ సంస్థాప్య కళాన్యాసాదికం కృత్వా పునః స్వయం తదుపాసక జీవభావేనైవ– చతుష్షష్ట్యుప చారైస్సంపూజ్య అంతతః పూజాంతే– తచ్ఛక్తి మాత్మ న్యారోప్య, 'అహం కేవల బ్రహ్మశక్తిరూపోఽహం' ఇతి భావ యేత్॥ ఏవం దినదినాభివృద్ధ్యా శ్రీదేవీపూజనేన భ్రమరకీట న్యాయేన ఉపాసకోఽపి స్వయం శ్రీదేవీస్వరూప ఆత్మజ్ఞాన వాన్ భవతి। తత స్తద్దేవ్యా స్స్వసరూపం బ్రహ్మైవేతి తథై వాత్మాన మపి పరబ్రహ్మైవేతి త్రికరణశుద్ధభావనేన సాక్షా జ్జీవబ్రహ్మైక్యరూపసాయుజ్యం లభ్యతే। అతఏవ వోచ్యతే– "శ్లో॥ దేహబుద్ధ్యాతు దాసోఽస్మి, జీవబుద్ధ్యా త్వదంశకః। ఆత్మబుద్ధ్యా త్వమేవాహ మితి మే నిశ్చితామతిః" ఇతి హనుమ దుక్తిః॥ఇత్యేతద్వైదికమాత్రోపాసనామార్గస్థోపాసకా వక్ష్యంతి। నతు స్త్రీవేషధారణమాత్రేణ న దేవీ భవతి। గౌడదేశే హింసా ప్యస్తి దేవీపూజాయాం.

అయి భోః! పూర్వపక్షశాక్తేయోపాసకశాస్త్రివర్య! శ్రుతం కిల ఏతావత్పర్యంతం భవదీయోక్త పూర్వపక్ష ప్రశ్నోత్తరరూప సంభాషణం కృతం। ఇతఃపరం భవా నస్మ ద్విషయమపి అత్యంత దయయా శ్రుణుధ్వం। 'అసూయైకా గుణాన్ హంతి' ఇత్యుక్తిః స్మర। తథాహి–

ముగా భావించి, ఆదేవీశక్తిని ఆ శ్రీచక్రాదిప్రతీకములందు ప్రాణప్రతిష్ఠాపనాది విధానమున నావహింపజేసి కళాన్యాసాదుల గావించి, మరల తాను ఉపాసక జీవభావుడ నని భావించి, 64 ఉపచారముల విధానమున నా శ్రీదేవిని పూజించి పూజానంతరమం దా శ్రీదేవిని తన జీవాత్మయం దాత్మారోపణము గావించుకొని నే నాపరబ్రహ్మశక్తిస్వరూపమునే యగుదు నని భావింపవలెను. ఇట్లు దినదినాభివృద్ధిచే భ్రమరకీటన్యాయమున ఉపాసకుడుసహితము శ్రీదేవీస్వరూపు డగును. పిమ్మట నాదేవీస్వస్వరూపము బ్రహ్మమే కావున నేనును ఆ పరబ్రహ్మమే నను త్రికరణశుద్ధి భావనచే సాక్షజ్జీవబ్రహ్మైక్యరూప సాయుజ్యమోక్షమును శాక్తేయోపాసకుడు జెందగలడు. కావుననే శ్లో॥ నేను దేహమును అనుభ్రాంతి నాకు కలిగినప్పుడు – ఓపరమాత్మా ! నీకు నేను దాసుడనగుదును. జీవుడను – నీయంశమే నేనైన నీవంటివాడను – నీవే నే ననుకొనునప్పుడు – నేనే నీవను బ్రహ్మమగుదు ననుటే నా యభిప్రాయమని హనుమంతునిచే చెప్పబడెను. ఇట్టి వైదికోక్తమార్గోపాసనము మాత్రమే శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యులు స్థాపించిరి. దానికే సమయాచార, దక్షిణాచార మను ప్రతీక బ్రహ్మోపాసన మను శాక్తేయాద్వైతమని దాని నామార్గనిరతు లందురు. అటులనే దాని నాచరింపవలయును. గాని కేవల స్త్రీవేషమును వైచికొనినంతమాత్రముననే ఉపాసకుడు సాక్షాచ్ఛ్రీదేవి కాజాలడు. గౌడ దేశమున శాక్తేయమందు జీవహింసయును కలదు. పానమును కలదు. తుదకు పంచమకారస్వీకారమును కలదు.

అయ్యా! పూర్వపక్ష శాక్తేయోపాసక శాస్త్రివర్య; అంతయు వింటిరిగదా! ఇంతవరకును మీదగు పూర్వపక్ష ప్రశ్నమునకు సమాధానము చెప్పు విషయమున ఉపన్యాసము గావింపబడిన సంభాషణము మాత్రమే యగును. ఇకమీద మా శ్రీరామోపాసనము చెప్పబడును. కాని ఎవనికైనను అసూయయను దుర్గుణ మొకటున్నచో – తాము దయచేసి వినగోరెదను. అదెట్లందురా ? వినుడు. నది సర్వసద్గుణముల చెరచును. గాన దానిని వదలి వినుడు.

* శ్రీవిద్యారామ మహాపాదుకోపాసనాదీక్షావిధిః *

యథా శాక్తేయాః శ్రీవిద్యోపాసకా వయం శ్రీదేవీ మహాపాదుకాంతదీక్షాం స్వీకృతాస్మ ఇతి అస్మదీయ శ్రీరామోపాసనమపి సర్వ శ్రుతిస్మృతిపురాణేతిహాస ప్రమాణసమన్వయపూర్వకం సాక్షాచ్ఛ్రీమ చ్ఛంకరాచార్యసమ్మతపూర్వకంచేతి సంభాషణం కుర్వంతి। తథైవ కేవల వైదికైః అనాద్యపౌరుషేయ పంచోపనిషత్సు తదుపబృంహణరూప పురాణేతిహాస స్మృత్యాదిషు- శతద్వయాధికార్ష రామాయణేషుచ ప్రతిపాదిత సుప్రసిద్ధ శ్రీవిద్యారామ మహాపాదుకోపాసనాదీక్షా విధాయక పూర్వోత్తరాంగసహిత శ్రీరామదీక్షా ప్యస్తి॥ తథైవ శ్రీవిద్యా నృసింహ గోపాల త్రిపురసుందరీ మహాపాదుకా ప్యస్తీతిశ్రుతం। కింతు-అత్ర ప్రకృత మస్మదుపాసిత శ్రీవిద్యారామ మహాపాదుకదీక్షాహి ప్రస్తూయతే। ఏతత్ అస్మదాంధదేశేతు కాదాచిత్కం - అస్మద్గురువర్యోఽపి ఉత్తరదేశేషు। 30 వర్షపర్యంతం స్థిత్వా గంగోత్తరీ యమునోత్తరీపర్యంతం పాదచారేణ యాత్రాం విధాయ స్వయం బ్రహ్మచారిత్వా త్తత్తన్మహనీయోపాసకానా మాశ్రిత్య ఏతదుపాసనాం పిజ్ఞాయ స్వీయపరంపరాగత శ్రీదేవీమహాపాదుకాం మదీయ భావుకం ప్రతి దత్త్వా మాం ప్రత్యేత ద్విద్యోపదేశం కృతవాన్। అస్మద్గురుపాదోఽపి అద్య సన్యాసాశ్రమత్వాత్ శ్రీమత్పరమహంస పరివ్రాజక శ్రీరామచంద్రసరస్వతీతిలింగేన నంద్యాల ప్రాంత బొల్లవర గ్రామే సర్వేశ్వరమందిరం సంస్థాప్య

శ్రీ విద్యారామ మహా పాదుకోపాసనాదీక్షావిధానము

శ్రీవిద్యోపాసకు లేవిధమున శ్రీదేవీ మహాపాదుకాంత దీక్షను
స్వీకరించి. ఇట్టి మా శ్రీదేవ్యుపాసనము సర్వ శ్రుతి స్మృతిపురాణేతి
హాస ప్రమాణ సమన్వయపూర్వకముగ సాక్షా చ్ఛ్రీ శంకరాచార్యులవారి
సమ్మతమైనదని సంభాషింతురో - అటులనే శ్రీరామదీక్షాపరులమైన
మేమును వైదికములై - యనాద్యపౌరుషేయములగు పంచోపనిషత్తులందు
మాత్రమేకాక తదుపబృంహణరూప శ్రుతి స్మృతి పురాణేతిహాసము
లందును శతకోటి ప్రవిస్తర రామాయణమందును రెండునూర్ల ఆర్ష రామా
యణములందును ప్రతిపాదింపబడెను. ప్రసిద్ధమైయున్న "పూర్వోత్త
రాంగసహిత శ్రీవిద్యారామ మహాపాదుకాంతదీక్ష యనున వొకటి కలదని
స్పష్టముగా చెప్పుదుము. మరల నిటువలెనే శ్రీవిద్యా నృసింహ-గోపాల-
త్రిపురసుందరీ మహావిద్యా పాదుకావిద్యలును కలవని వింటిని. కాని
ప్రస్తుతము నేనును నాకు పూర్వు లుపాసించెడి శ్రీ విద్యారామ మహా
పాదుకాంతదీక్ష యనునది మన ఆంధ్రదేశమందు మాత్రము కాదా
చిత్కము అగుటచే మా గురుపాదు లుత్తరదేశమందు ముప్పది సంవత్స
రము లచ్చటి భక్తియోగ ఉపాసకులగు జ్ఞానులతో నివసించి గంగోత్తరీ,
యమునోత్తరీ పర్యంత యాత్రలన్నియును పాదచారియై పర్యటించి ఆ
దేశమందుగల మహనీయులను తాను బ్రహ్మచారియేగాన సేవించి యీ
మహాపాదుకాదీక్ష యుపాసనము స్వీకరించి వారి వంశపరంపరాగతమైన
శ్రీవిద్యను నా మేనమామ కుమారున కనుగ్రహించి నేను పూర్వ మనేక
జన్మలచే చేయబడిన పుణ్యఫల విశేషఫలస్వరూపమున నాకీ శ్రీవిద్యా
రామ మహాపాదుకాంతదీక్ష ననుగ్రహించిరి. అట్టి మా సద్గురుపాదులును
ప్రస్తుతము సన్యాసాశ్రమమును స్వీకరించుటవలన శ్రీరామచంద్రేంద్ర
సరస్వతీస్వామి యను మకుటనామధేయమున పరమహంస పరివ్రాజకులై
నంద్యాల ప్రాంతమున బొల్లవర మను గ్రామమున సర్వేశ్వరమందిరమును
నిర్మింపించి అచ్చటనే వారు సిద్ధిపొందిరి. అట్టి మా సాక్షాత్సద్గురువర్యుని

తత్ మందిరే స్థిత్వా సిద్ధింగతః. తం సాక్షాత్ గురుం సంస్మృత్య శ్రీరామపాదుకాదీక్షాం వక్ష్యామి। అహంతు తద్విద్యారామ మహాపాదుకాంత దీక్షితే ష్వధమాధమః । తథాపి తచ్ఛ్రీరామచంద్ర స్స్వీయానుగ్రహాదేవ శ్రీరామాయణ సారోద్ధారాది పంచాశద్గ్రంథాని మాం నిమిత్తీకృత్య గ్రథనం కృతవాన్ । ఇతివక్తుం సంతోషం జనయతి । తదాచేత్ సంక్షేపేణ తద్విద్యారామోపాసనం తస్య స్వరూపమ ప్యుచ్యతా మిత్యుక్తే తత్సంగ్రహేణ వక్ష్యామి - శ్రుణుధ్వం - తథాహి - "శ్రు॥ రమంతే యోగినోఽనంతే నిత్యానందే చిదాత్మని" ఇతి రామపదే నాసౌ పరబ్రహ్మాఽభిధీయతే। ఇత్యాది శ్రుత్యుక్త్యా తద్విద్యాప్రధానమూర్తి శ్రీరామనామకః సాక్షాత్ పరమాత్మైవ॥ ఇత్యతః పరమాత్మనః 'రాం' ఇత్యేవ నామ ఇతి॥ తత్స్వరూపాదికం కేవల సచ్చిదానందాత్మక మేవేతి; నామరూపాదికం తస్య నాస్తీతి తస్య శక్త్యైవ మాయానామికా ఇత్యమాత్రాహూపా, తదాత్మికైవ ఇతి. తన్మాయాపి॥ తస్యానందరూపాత్మికా భవతీతి. తయాసహ సానన్యా ఇతి తథాపి తన్మాయాబహిర్గత పరమాత్మస్వరూప స్యైవ కూటస్థఇతిచ శ్రూయమాణత్వాత్ । అతఃపూర్వం దారుమయరూపాత్. బహిర్గత అగ్నివత్ । తత్సర్వకారణ భూత బహిర్గతశక్తియుతఏవ కూటస్థః ఇతిచ। తస్యతు ఇత్యేవ

స్మరించి ఆ విద్యావివరమును చెప్పుచున్నాను. వినుడు అట్టి విద్యారామ మహాపాదుకాంత దీక్షను స్వీకరించినవారిలో నే నధమాధముడను అటులైనను నాయందా శ్రీరామచంద్రునకుగల యనుగ్రహవశముచే నన్ను నిమిత్తముగా జేసికొని శ్రీ రామాయణసారోద్ధారము మొదలుగాగల యేబదిగ్రంథములా శ్రీరామమూర్తియే గ్రథనము గావించెనని చెప్పుటకు సంతసించుచున్నాను.

అటులైనచో నా విద్యారామోపాసనయును ఆ శ్రీరామస్వరూపమును సంగ్రహముగ మాకు తెలియజేయు డందురా? సరి. అటులనే చెప్పెదను వినుడు. శ్రుత్యంతములగు పంచోపనిషత్తులం దిట్లు కలదు. 'శ్రు॥ జ్ఞానయోగుల హృదయములందు నిరంతరమును జీవబ్రహ్మైక్య రూపానుభవానందము రమింపబడుటవలన - నాసచ్చిదానంద పరబ్రహ్మము నకు "రాం" అని - పేరునియుండుటవలన ఈ విద్యాప్రధానమూర్తి రామనామక పరబ్రహ్మమే యగును. అట్టి శ్రీరామేతరము కొంచెమైనను లేదుకాని - ఆయన కనన్యమగు తదీయ ప్రకాశమగు కేవల మాయ యనునది తన్మయమై ఆ పరబ్రహ్మానందరూపముననే తన స్వభావమును తోబరచుకొని తన్మాయానన్యరూపియైన విజ్ఞానరూపమున నుండును. అటులైనను తన మాయ బహిర్గతమై తన ననుసరించినప్పు డాపరమాత్మకే కూటస్థపరబ్రహ్మ మనబరగెకు ఆ కూటస్థపరబ్రహ్మమే సర్వకారణ కారణమయ్యెను. అ దెట్లందురా - వినుడు దారువులం దంతర్గతమగు నగ్ని తన దహనశక్తిని దాచుకొని దారుమయమై చల్లగనే యుండి ఏదో మథనాదికారణములచే వెలివడి తన మాయాస్వరూపమగు నా దారువును సహితము కాల్చునట్లు ఆ పరమాత్మయం దణగియున్న మాయ కూటస్థ పరబ్రహ్మమందు బహిర్గతమై దీపమును. దాని తేజమునువలె తదాత్మకమై యనుసరించియుండెను. అట్టి కూటస్థ పరబ్రహ్మమే సర్వకారణ కారణ స్వరూప మయ్యెను. ఆ కూటస్థ పరబ్రహ్మకే 'రామ' అని పేరు. 'శ్రు॥ మర్రివిత్తుయందే విధమున గొప్ప మఱ్ఱిచెట్టు ఎట్లిమిడియుండునో అటు

నామ ఇతి- తత్సర్వకారణ కారణ మభూత్॥ 'శ్రు॥ యథైవ వటబీజస్థః ప్రాకృతశ్చ మహాన్ ద్రుమః । తథైవ రామబీజస్థం జగదేత చ్చరాచర' మిత్యుక్త్వా శ్రుత్యా తస్యకూటస్థస్య నామ 'రాం' ఇతి బీజపూర్వక రాం ఇత్యేవేతి॥ 'రాం'-పరమాత్మా శ్రీరామః కూటస్థఇతి । తథాత్ర-రాం రామః ఇత్యుక్త్వా తత్కూటస్థ స్థానస్యైవ విద్యారామఇతి ఉపాసకానాం భావనార్థ ఇతి॥ తస్య తత్వమసీతి రామఇతి నామ । తస్య రామనామ నిర్వచ నేన పూర్వవ త్సచ్చిదానందాత్మక మాత్మానం - రాం ఇతి సాంప్రతం రామ ఇతి నామ భవతి. కింతు- "శ్రు॥ ఆద్యో 'రా' తత్పదార్థస్యా న్మకార స్త్వం పదార్థవాన్ । తయోస్సం యోజన మసీత్యేవం తత్త్వవిదో విదు" రిత్యుక్త్వా శ్రుత్యా - కూటస్థో నామ ఏకత్వాస ద్వితీయత్వ కారణస్థానరూప పరమాత్మ మాత్ర ఏవేతి ఏతావత్పర్యంతమేవ పరమాద్వైత మితి. తస్య శక్తే రేవ తదన్యత్వరూప మూలప్రకృతి ర్నామేతి॥ అతఏవ ఉపనిష దుపబృంహణాత్మ కాధ్యాత్మరామాయణేతు - తదేవ శక్తిస్వరూపత్వా చ్ఛాక్తేయ విద్యాప్రకాశకాఽగ స్త్యేనైవ శ్లో॥ ప్రాహు ర్మాయేతి కేచన।' ఇత్యుక్తత్వా త్తత్కూట స్థైవ మాయాశబలిత్వాత్. మూలప్రకృతి రితి । అతఏవ కూటస్థపరబ్రహ్మవిద్యైవ శ్రీవిద్యారామ విద్యేతి॥ తచ్ఛక్తి ప్రధానవిద్యా శ్రీవిద్యేతి జ్ఞేయం. ఇతఃపరం భాగత్యాగ

లనే ఆ పరమాత్మయగు 'రామ' బీజమందు - యీ చరాచరాత్మకమగు ప్రపంచ మిమిడియుండెను - అను శ్రుతిచే నా పరబ్రహ్మమునకు 'రాం' అని నామధేయము. కాని పరమాత్మనుండి వెలివడిన మాయగల కూటస్థ పరబ్రహ్మకు మాత్రము 'రాం - రామః' అని పేరు.

రాం అనినను రామః'- అనినను ఒకటే యగునుగాని, రాం - అన శుద్ధ పరమాత్మ 'రాం రామ' యన విడివడిన మాయయను స్వీయశక్తితోగల కూటస్థపరమాత్మ యనిపేరు. ఈ విద్యారామవిద్యకు ఆ కూటస్థ పరబ్రహ్మమే స్వరూపమగును. ఆ స్వరూపమే ఉపాసకులకును జ్ఞానులకును భావనార్హము. ఆకూటస్థ పరబ్రహ్మమునకే తత్వమని యనియును 'రాం 'రామః' యనియును పేరు. ఆవిద్య కదిపరకు సచ్చిదానంద పరబ్రహ్మ మనియును 'రాం' అని పేరైనను అది మొదట రాం రామః' అనియే పేరు. అట్టి రామనామ నిర్వచనము - శ్రు॥ ఆ రామనామమందుగల మొదటి రా - యనుదానికి తత్ - అని అర్థము. మః - అనుదానికి త్వం - అని యర్థము. ఆరెంటి సంయోగస్థానమునకే ఐతివి - అవి అర్థముగాన 'తత్వమసి' - (ఆపరబ్రహ్మమే నీవైతి వని అర్థము. అని తత్వవిదులు తెలిసికొని రని - ఉపనిషచ్ఛ్రుతిచే చెప్పబడినది. ఈకూటస్థ పరబ్రహ్మపర్యంత బ్రహ్మవిద్యకే పరమాద్వైత మనిపేరు. కూటస్థ డనగా - విశ్వకర్మ సమీపమునగల దాకలి యను ఇనుపదిమ్మె = బంగారమును ఆభరణములుగను - ఆభరణములను మరల నణగగొట్టి బంగారముగను చేయు కారణశక్తి అన , ఉపాసకుని ప్రపంచమును తొలగించి పరబ్రహ్మమును చేయును. లేక మాయచే నీయుపాసక ప్రపంచరూపమున తానే యగును. ఆతని వైభవమునకే శక్తియని పేరు. అనగా రామ వైభవమే రామాయణముగాన, నదియును శాక్తేయవిద్యయే యగును. ఆ శక్తికే మూలప్రకృతి యనియును, అవ్యక్తమనియును, కూటస్థ పరబ్రహ్మమనియు. 'రాం రామః' అనియును పేరు. కావుననే శాక్తేయ విద్యాప్రకాశకుడగు నగస్త్యుడు సాక్షా దుపనిష దుపబృంహకాధ్యాత్మ

లక్షణాత్మక విజ్ఞానాద్వైతమితిచ । శ్రు॥ బ్రహ్మణో రవ్యక్తిః మాయయా చావిద్యాచ స్వయమేవ భవతి॥ ఇతిశ్రుత్యాచ - శ్రు॥ తత్తేజోఽసృజత్ । ఇత్యుక్త తేజో రూప తన్మాయాశబలిత పరబ్రహ్మణస్యైవ । ఈశ్వరో నామ కేవల సాక్షిరూప ఇతి॥ అవిద్యాశబలిత బ్రహ్మణస్యైవ- హిరణ్యగర్భాఖ్య ప్రథమజీవ ఇతి । తయోరపి పూర్వోక్తశ్రుత్యా 'శ్రీరామ' ఇత్యేవ నామఇతి॥ తదారభ్యైవ స్త్రీపురుష విశేషత్వాత్ । తత్సర్వస్యాపి విష్ణుపురాణే-5-9-56 శ్లోకే తదారభ్య లోకేతు - యత్రయత్ర పరిదృశ్యమాన శ్లో॥ స్త్రీలింగం స్త్రీషు యచ్చిహ్నం తత్సర్వం జానకీస్మృతా। పుం నామ లాంఛితం వస్తు తత్సర్వంహి భవాన్ ప్రభో। ఇతి. పరమేశ్వరోక్త్యాత తత్సర్వస్యాపి సీతారామేతి నామఇతి॥ శ్వేతాశ్వతరోపనిషది - 5అ, 10శ్లో॥ శ్రు॥ నైవస్త్రీ న పుమాన్ నేష నచైవాయం నపుంసకః । యద్యచ్ఛరీరమాధత్తే తేన తేనచ లక్ష్యతే॥ ఇతిస్మృత్యా, 'తత్ర స్త్రీపురుషాత్మకంతు శ్రు॥ ఉపాసకానాం దార్థ్యార్థం బ్రహ్మణో రూపకల్పనా । ఇతి శ్రుత్యా తదాది బ్రహ్మణో రూపనామకల్పనం కేవల మాయావశాదేవ తదీయ అప్రాకృత తేజోరూప దేహాద్యేవ ఉపాసనార్థ రూప కల్పన మాసీత్॥ తథాచ - తత్సర్వేషాం శ్రీసీతారామవిద్యేవ నామ ఇతి. సఏవ 'శ్రీరామః, పునః

రామాయణమందు శ్రీరామచంద్రుని గూర్చి యీ విధమున పలికెను. శ్లో॥ ఓ శ్రీరామచంద్రా ! నీ నిర్గుణస్వరూపమును నీ స్వభావశక్తిచే నావరింపబడినచో - నిన్నే మూలప్రకృతి యనియును, మాయ యనియును పిలుతురు. (అని.) కావున మూలస్థబ్రహ్మప్రధానమగు విద్యయే శ్రీవిద్యా రామవిద్య. ఆతని యావరించి ఆతని వశమునగల పరబ్రహ్మశక్తి ప్రధానమగుదానికే శ్రీవిద్య యని పేరని తెలియవలెను. ఇటుపైన భాగ త్యాగ లక్షణాత్మక విజ్ఞానాద్వైతమని పేరు. కావుననే - శ్రు॥ ఆ మూలస్థపరబ్రహ్మనుండి అవ్యక్తమేర్పడెను. మరల నాయవ్యక్తమే స్వయముగ మాయ యనియును, అవిద్య యనియును రెండు విధములుగ మారెను. అను శ్రుతి సూత్రోక్త వచనములవలన అట్టి మాయాశబలిత పరబ్రహ్మమునకే - హిరణ్యగర్భుడను ప్రథమజీవుని పేరనియును, వారిద్దరికినీ పూర్వోక్త శ్రుతి నిర్దేశమున "శ్రీరామః" అనియే పేరగును. అదిమొదలుకొని అది వరకు లింగభేదము లేని బ్రహ్మకు స్త్రీ - పుం. భేదస్వరూపారంభ మయ్యెను. (అనగా ఈశ్వరుడు పురుషుడనియును - ఆతని శక్తి ఈశ్వరి యును స్త్రీ యనియును) అటులనే హిరణ్యగర్భునకు కారణబ్రహ్మ యని యనియును, ఆతని శక్తికి కార్యబ్రహ్మణి యనియును పేరు యేర్పడెను. వాటికంతటికినీ శ్రీ విష్ణుపురాణమున 5×9×56 శ్లో॥ స్త్రీలింగములను స్త్రీ స్వరూప చిహ్నములను ఎచ్చటెచ్చట భావింపబడునో - ఆ సమూహమున కంతటికిని సీత యని పేరు. (అనగా "స - ఇ - తా = సీతా పర మాత్మశక్తి యని పేరు.) అటులనే పుంలింగములను, పురుషస్వరూప తచ్చిహ్నములను యెచ్చటెచ్చట భావింపబడునో అంతయును 'శ్రీరామ చంద్రా ! నీవే యనియును' సాక్షాత్పరమేశ్వరవచన ముండుటవలన నంతటికీ సీతా రాములనియే ఆ యద్వితీయపరమాత్మకు పేరని తెలియు చున్నది. యథార్థము విచారింప నా పరమాత్మకీ స్త్రీపురుష వ్యవహారమే లేదు. అయినను మాయాశబలత్వముచే నిట్లేర్పడెను. కావుననే శ్వేతాశ్వతరో పనిషత్తునందు 5 అధ్యా, 10 వ. శ్రు॥ ఆ పరమాత్మకు యథార్థమున స్త్రీ పుం నపుంసకాది స్వరూపము లేనేలేదు. కాని మాయావశమున నా పర

బృహ ద్బ్రహ్మ సంహితాది ప్రమాణగ్రంథోక్త్యా - గోలో
కాఖ్య పరమపదస్థ ఈశ్వరాంశస్య పరమపద వాసుదేవస్య
తస్య స్వీయజ్ఞానశక్తిస్వరూపోఽస్తి తథైవ - శ్రీ సీతారామ
ఇత్యేవ నామ ఇతి. ఇత్యేతావత్పర్యంతం తేజః తతఃపద
మాహః. తతః పరమపద వాసుదేవాంశం నిమిత్తీకృత్య ఆపో
మయనారాయణ పర్యంతం విశిష్టాద్వైతమితి. తతఃపరం విశి
ష్టాద్వైతమితి చ. క్షీరాబ్ధిశాయినో నారాయణస్యచ తదీయ
మూర్తిత్రయస్యచ హిరణ్యగర్భ సంకల్పాత్మస్వరూపస్య
అన్నరూపచిజ్జడస్వరూపాత్మకస్య మూలవిశ్వవిరాడ్రూపస్యచ
తస్యాంతర్గత చరాచరాత్మకస్య ప్రపంచస్యచ తన్నిర్వాహక
బ్రహ్మవిష్ణు మహేశాది దేవతాస్వరూపస్య చాపి శ్రీ సీతా
రామ ఇత్యేవ నామ ఇతివ్యజ్యతే. అస్య విశ్వవిరాట్స్వరూప
మారభ్య ద్వైతమితి జ్ఞేయం. కిం తత్తు శ్రీ లక్ష్మీనారాయ
ణాత్మకం అన్నమయం అప్రాకృత స్థూలం అన్యథా వ్యాక
రణశాస్త్ర ప్రవృత్త "అ-ఇ-ఉణ్-" ఇత్యాది 16 అజంతాని
కేవల శక్తిరూపాణ్యేవేతి. తతః_ హ య-వ-రట్-లణ్' ఇ
త్యాది 34 సంఖ్యాక హలంతానితు కేవల శివరూపాణీతి
తయోశ్చైవ శివాక్షరసమ్మేళనేతు- అకారాది క్షకారాంత
పంచాశ దక్షరాణ్యభూ దితి వ్యజ్యతే। త దక్షరార్థవివర
ణేతు- శ్రీమదానందరామాయణే, రాజ్యకాండే, 14వ సర్గే.

బ్రహ్మమే యే దేవశరీరములందు భాసించునో అవ్వు దా నామముల పేర్ల
చేతనే పరబ్రహ్మము చెప్పబడును - అని చెప్పబడెను. ఆ విధముగ
నామరూపరహితుడగు పరమాత్మకు - ఉపాసకుల కనుకూలమగుటకుగాను
అనామరూపుడగు పరబ్రహ్మకు శ్రుతిచే నామ రూపములు కల్పించ
బడెను. అవన్నియును అప్రాకృతతేజోరూపములే యగును. కావున
పూర్వము చెప్పబడిన విధమున వాటికన్నిటికినీ సీతారాములనియే పేరని
తెలియుచున్నది. ఆ పరమాత్మయే శ్రీరామచంద్రుడు. మరల బృహ
ద్బ్రహ్మసంహిత యను ప్రమాణగ్రంథమందు చెప్పబడిన విధమున గో
లోకమనబడు పరమపదమునగల మాయాశబలిత యీశ్వరాంశుడగు పరమ
పదవాసుదేవుడును ఆతని జ్ఞానశక్తి అటులనే అవిద్యాశబలితుడగు గర్భాంశ
మున శరీరద్వయముచే భాసిల్లెడి సపరివారులగు గోలోకవాసులైన శ్రీరామ
శ్రీకృష్ణులను - వారివారి స్వీయశక్త్యాత్మక వైభవాదులును శ్రీ సీతారామా
త్మకము అనియే పేరు, ఇంతవరకును తేజస్సను జ్ఞానస్వరూపము,
తదుపరి పరమపద వాసుదేవాంశము నిమిత్తముగా గైకొని విశిష్టాద్వైతము
వాసుదేవాంశ సంభూతుడు నగు సాక్షాన్మాయాశబలిత లోకసంరక్షణ అపో
రూప నారాయణస్వరూపమును ధరించి క్షీరాబ్ధియందు శయనించి స్వాత్మ
నిరీక్షణముచేయు నారాయణునకు సర్వాత్మక ఆపోరూపమును ఆతని సృష్టి
సంకల్పమున నాతడు ధరించిన బ్రహ్మ విష్ణు మహేశ్వరులను ముమ్మూ
ర్తులకును - మరల నా హిరణ్యగర్భ సంకల్పాత్మక చిజ్జడస్వరూపు డగు
స్థూల అన్నరూప విశ్వవిరాడ్రూపమునకును తత్స్వరూపాంతర్గతమగు నీ
చరాచరాత్మకమగు నీ ప్రపంచమునకును, దాని బహిర్గత సృష్టిస్థితికారణ
స్వరూపులగు త్రిమూర్తులకును, సుర నర మృగ ఖగ కృమి కీటకాదుల
కంతటికినీ శ్రీసీతారాములనియే నామమగును. ఈ విశ్వవిరాట్స్వరూపము
మొదలుకొని ద్వైతముకాని అది శ్రీలక్ష్మీనారాయణాత్మకము. అప్రా
కృత అన్నాకృత స్థూలము. ఇదిగాక వ్యాకరణశాస్త్రోక్తముగ - అఇఉణ్-
ఋఌక్ - ఇత్యాది అజంతము లగు నచ్చులు 16ను స్త్రీరూపము లగుయును
తదుపరి-హ య వ ర ట్ లణ్-అను 34 సంఖ్యగలహల్లులు కేవలపురుష

శ్రీరామంప్రతి సాక్షాద్వాల్మీకినైవ- శ్లో॥ లౌకికే వైదికే
వాపి - అకారాద్యాస్తు షోడశ స్వరా స్తథైవ వర్ణాశ్చ చతు
స్త్రింశ చ్ఛుభావహాః కకారాది క్షకారాంతా మంత్రరూపా
చ్ఛుభావహాః । చరాచరాణాం సర్వేషాం యాని నామాని
తాని తే॥ ఇత్యుక్తత్వాత్ - పరిదృశ్యమాన వేద, శాస్త్ర,
స్మృతి, పురాణేతిహాస, కావ్యాదిషు యద్యదక్షరా
ణ్యుక్తాని తథైవ సర్వమంత్రోపాసనాక్షరాణ్యపి శ్రీ సీతా
రామ నామకా న్యేవేతి స్మర్యమాణత్వాత్॥ స్కాందేపి-
'శ్లో॥ రామో విష్ణుశ్చ రుద్రశ్చ త్రయోదేవాశ్చ దేవతాః ।
సీతాచ పార్వతీ లక్ష్మీ ర్వాణీ దేవాస్త్రయోపిచ॥' ఇతి తథై
వాధ్యాత్మ రామాయణేపి ప్రతిపాదనాచ్చ. శ్రుతిషు గాయ
త్రీవా ఇదగ్ం సర్వం న గాయత్ర్యాః పరం మంత్ర మితి ।
సర్వాత్మకత్వేనోక్త శ్రీగాయత్రీదేవతా స్వరూపత్వేన
శ్రీరామచంద్రం తస్య చారిత్రమపి - శ్రీమద్వాల్మీకి
రామాయణే చోత్తరకాండే 111 వ సర్గే - 'శ్లో॥ తద్గాయ
త్ర్యాః స్వరూపం తద్రామాయణ మనుత్తమం॥ ఇతి శ్రీమ
ద్వాల్మీకి మహర్షిణైవ శ్రీ గాయత్రీమంత్రద్రష్టేషు పరి
గణితే నైవ ఉక్తత్వాత్ - 'శ్రు॥ అథో రామా సావిత్రా
విత్యుక్త శ్రుత్యాచ - సర్వం రామమయం జగత్॥ ఇతివత్
రామ ఏవ వామదక్షిణభేదేన శ్రీ సీతారామత్వేన ద్విధా

రూపములనియును - అవియే శివశివాత్మకము లనియును - ఆ రెండును
కలసి అకారాది క్షకారాంత మేబదియక్షరము లయ్యె నని తెలియుచున్నది
గదా । అట్టి 50 అక్షరముల కర్థమే మనువివరణమున - నానందరామా
యణ రాజ్యకాండయందు 14 సర్గమున - శ్రీరామునితో శ్రీమద్వాల్మీకి
మహర్షియే - యీవిధమున దానిని నిర్ణయించెను. శ్లో॥ వైదికములగు
శ్రుతి స్మృతి పురాణేతిహాసాదులందుగాని, లేక - లౌకికగ్రంథములందు
గాని విలసిల్లెడి అకారము మొదలగు 16 అచ్చులును, కకారాది 34 హల్లు
లును, వెరశి 50 అక్షరములుగల కకారాది క్షకారాంతాక్షరమయమగు
మంత్రరూపాదికమును చరాచరప్రపంచమున గల సర్వవస్తునామములన్ని
యును మీ దంపతులగు సీతారామనామాత్మకములే యగును - అని చెప్ప
బడియుండుటవలన - మన కగుపడుచున్న వేద శాస్త్ర స్మృతిసూత్ర
పురాణేతిహాస కావ్యనాటకాదులయందు గల అక్షరములును, అటులనే
సర్వ మంత్రాక్షరములును - వాటికి గల అర్థమును మొత్తమున సర్వము
నకును ఆ సీతారాములే అర్థమని స్మరింపబడుటవలనను - స్కాందపురాణ
మున - శ్లో॥ శ్రీరామచంద్రుడే బ్రహ్మ విష్ణు మహేశ్వరు లను ముమ్మూ
ర్తులు మొదలుగాగల సర్వదేవతలయినది సీతాదేవియే.

సరస్వతీ, లక్ష్మీ, పార్వతీదేవి మొదలుగాగలవారుదేవతాస్త్రీ లైరని
అధ్యాత్మరామాయణమందు చెప్పబడినరీతిగా చెప్పబడుట వలనను
శ్రుతులయందు యీ సర్వమును గాయత్రీదేవియే యగుననియును, గాయత్రీ
మంత్రముకన్న నెక్కువయగు మంత్రమే లేదు. అని సర్వాత్మకముగ -
గాయత్రీ దేవతాస్వరూపమున శ్రీరామచంద్రుడు చెప్పబడుటయే గాక
శ్రీమద్వాల్మీకి రామాయణోత్తర కాండాంతమున 1 1 వసర్గమున -
శ్లో॥ ఈసర్వోత్తమమగు రామాయణమంతయును సాక్షాద్గాయత్రీస్వరూపమే
యగునని - శ్రీ గాయత్రీ మంత్రద్రష్టలలో నొకడగు సాక్షాచ్ఛ్రీమద్వా
ల్మీకి మహర్షి చేతనే చెప్పబడుటవలనను-" సర్వం రా-మయం జగత్"
అని యుండుటవలన - ఒకడైన శ్రీరామచంద్రుడే వామ దక్షిణ భాగ భేద
మున సీతారామరూపమున ఇద్దరుగ కనబడుటవలనను, సర్వాత్మకమగు

దర్శనాచ్చ॥ సర్వాత్మక శ్రీమ ద్విద్యారామ మహాపాదుకో
పాసనం కృతాః ముముక్షవో మహానుభావాః స్వశిష్యై రను
గృహీతాశ్చ । ఏతత్తైవ విద్యారామమంత్రదీక్షా తథాత్వే -
న్యూనాధిక్యత్వ శబ్దప్రసంగస్య ప్రకాశఏవ న విద్యతే.
సర్వత్ర స్థితిం శ్రీసీతారామాత్మక పరబ్రహ్మ స్వరూప
మాత్రత్వాత్ । తథా సర్వాత్మక శ్రీరామపరబ్రహ్మో
పాసకంతు - శ్రీరామోపాసకాః తత్పరమాత్మానమేవ శ్రీ
రామత్వేన - శ్రీవిద్యారామ పాదుకాంతదీక్షాం కేవల
వేదోక్తమార్గే ణోపాస్యంతే - తథాకరణం తు - తదేవ
శ్రేష్ఠమితి. తదితర న్యూనత్వబుద్ధ్యా నోపాస్యంతే । తే
మహానుభావాః కింతు - శ్రీతత్త్వసంగ్రహణ రామాయ
ణేతు పార్వతీం ప్రతి పరమేశ్వరేణ - శ్లో॥ భజంతు రుద్రం
కతిచిద్ధరింవా దేవీం గణేశం రవి మన్యదేవాన్ । వయం
భజామః పరజీవరూప మాత్మాన మానంద మనంత రామం॥
ఇతి యథోక్తం. తథా తేషా మభిప్రాయః । తథావిధ శ్రీ
రామోపాసకానాం పాదరేణు మహమపి - శ్రీరామకటాక్షే
ణైవ శ్రీవిద్యారామమహాపాదుకాంతదీక్షాం స్వీకృత్య సాక్షా
త్పరమాత్మనఏవ శ్రీమద్దశరథాత్మజ శ్రీరామేతి బుద్ధ్యా
శ్రీరామోపాసనం యథాశక్త్యా కరోమి । వశిష్ఠోపి తద్దశర
థాత్మజ శ్రీరామోపి సాక్షాన్నారాయణాఖ్య విష్ణో రవతా

శ్రీ విద్యారామ మహాపాదుకాదీక్షోపాసనము ముముక్షువులైన మహాను
భావులగు పూర్వమహర్షులు గావించి శిష్యుల కొసగిరి. అదియే నా పూర్వ
పుణ్యముచే నాకు లభించినది. ఇదియే శ్రీవిద్యారామ మంత్రదీక్ష పరిస్థితి.
కావున నిచ్చట నెచ్చటనైననూ న్యూనాధిక్యతా శబ్దప్రసక్తిగానితత్ప్రసంగా
వకాశమని నాచే చెప్పబడలేదు. ఎచ్చట చూసినను - ఆ సీతారామ పర
బ్రహ్మస్వరూపముమాత్రమేయగుట వలన నట్టి సర్వాత్మక శ్రీరామ
బ్రహ్మోపాసనమున శ్రీరామోపాసకులు - ఆ పరమాత్మనే శ్రీరామచం
ద్రునిగ భావించి శ్రీ విద్యారామమహాపాదుకాంత దీక్షను కేవల వైదిక
మార్గముననే శ్రీరామోపాసకులు ఉపాసించుచున్నారు. అటుల భావించుట
అదే శ్రేష్ఠమనియును శేషించిన దంతయును దానికి తక్కువైనదే యను
బుద్ధిచే కాదు. ఆమహానుభావులైనవా రుపాసించుట । మరేభావము నంటరా
- అదియే తత్వసంగ్రహరామాయణమున పార్వతీదేవితో సాక్షాత్పరమేశ్వరు
డీ విధముగ చెప్పెను - వినుడు - శ్లో॥ లోకమున కొందరు హరిని- మరి
కొందరుశివుని-అటులనే రవి, శక్తి, వినాయకులను భజింతురు.వారంద
రటులనేభజింపనిమ్ము. మనముమాత్రము ఆజీవబ్రహ్మైక్యస్వరూపుడును కేవల
పరమాత్మయు నానందపరబ్రహ్మయగు శ్రీమదనంతరామబ్రహ్మము నేభజిం
తము.(అని) కావున నటులనే శ్రీరామోపాసకుల పాదరేణువగు నేనును శ్రీ
విద్యారామ మహాపాదుకాంతదీక్షను ఆ శ్రీరామానుగ్రహముచే స్వీకరించి,
సాక్షాత్పరమాత్మయే - శ్రీ మద్దశరథాత్మజుడగు శ్రీరామచంద్రు డను
బుద్ధిచే శ్రీరామోపాసనమును యథాశక్తిగా చేయుచున్నాను. వశిష్ఠబ్రహ్మర్షి
యును, అట్టి దశరథాత్మజుడగు శ్రీరామచంద్రుడును సాక్షాన్నారాయణు
డనబడు శ్రీ మహావిష్ణ్వవతారమే యగుటవలనను, అప్రాకృత దివ్య

రత్వా దపాకృత దివ్యమంగళ విగ్రహవత్వా దయోనిజత్వా
త్తథాత్వ సీతాపతిత్వాత్ హేయగుణరహిత సర్వోత్తమ గుణ
యుతత్వాత్ - లోకత్రయోద్ధారకత్వాచ్చ సఏవ పూర్వోక్త
శ్రుతిస్మృతిప్రసిద్ధ పరమాత్మాన మితి. మనసి విజ్ఞాయ -
మాయయా మానవలక్షణ లక్షితస్య లీలాదికం సంస్మృ
త్యైవ. దశరథంప్రతి శ్రీరామేతి నామకరణం కారయిత
వాన్॥ ఇత్యేవ శ్రీరామోపాసనావిధిః ॥ తస్య శ్రీరామ
ప్రవర్తనం శతకోటి ప్రవిస్తరం పునశ్చ శ్రీమద్వాల్మీకి
రామాయణా ద్యార్ష రామాయణేషు ద్విశతసహస్ర సంఖ్యాకే
ష్వపి ప్రతిపాదితం. తద్రహస్యంతు శ్రీమ దధ్యాత్మరామా
యణే - శ్రీరామహృదయే పరమేశ్వరేణ పార్వతీంప్రతి -
'రామో న గచ్ఛతి, న తిష్ఠతి, నానుశోచ త్యాకాంక్షతే ।
త్యజతి నో నకరోతి కించిత్ । ఆనందమూర్తి రచలః పరి
ణామహీనః మాయాగుణా ననుగతోహి తథా విభాతి॥
ఇత్యుక్తత్వా దస్యనామరూపాదికం సర్వం తదనన్య మాయా
విలాస మేవేతి శ్రీరామస్తు కేవల సపరమాత్మస్వరూపత్వం
తు నకదాపి త్యక్త్వా నిత్యేవ సిద్ధాంతత్వా త్తదుపాసనమే
వాఽహంగ్రహోపాసనమేవ భవతీతి మహతా మాశయః॥

తథాచేత్ - తేషు రామేషు కోవా శ్రీరామ ఇతి ఉపాసి
తవ్య ఇత్యుక్తే॥ యథా క్రతుర్న్యాయేన- శ్రు॥ యం

మంగళవిగ్రహుం డా శ్రీరామచంద్రుడగుటవలనను, అయోనిసంభవుడగుట
వలనను, అట్టివంటిదేయగు సీతకు భర్తయగుటవలనను, హేయగుణ
రహిత సర్వోత్తమగుణ సంయుతు డగుటవలనను, అతడే పూర్వమందు
చెప్పబడిన శ్రుతి స్మృతి పురాణేతిహాసములందు ప్రతిపాదింపబడిన పర
మాత్మయని మానసమునందు బాగుగా తెలిసికొని ఆ శ్రీరామచంద్రుని
మాయామానుష లక్షణలక్షిత చేతలన్నియును సంస్మరించియే - దశరథు
నిచే "శ్రీరామః" అని నామకరణమును బ్రహ్మర్షియగు వశిష్ఠుని గావింప
జేసెను. ఇదియే శ్రీరామోపాసనావిధి.

అట్టి శ్రీరామచంద్రుని ప్రవర్తన మంతయును ప్రాచేతసుడును
పిమ్మట శ్రీమద్వాల్మీకి మొదలగు శతసహస్రసంఖ్యాకులగు మహర్షుల
శతకోటిరామాయణ మనుసరించి రామాయణములను రచించిరి! ఆ గ్రంథ
ములయందు గల శ్రీరామస్వరూప రహస్యమంతయు నధ్యాత్మరామాయణ
మున నిటుల పార్వతీదేవికి పరమేశ్వరునిచే చెప్పబడినది. శ్లో॥ రామా
యణమునందు గల శ్రీరామప్రవర్తన మంతయును శ్రీరామచంద్రు డాచ
రింపనేలేదు. అనగా శ్రీరామస్వరూప మేమందురా - వినుము. శ్రీరామ
చంద్రు డా నిర్గుణ నిరంజనానందాత్మక పరమాత్మయే యగుటచే - నడు
వడు, నిలువడు, దుఃఖించడు, కదలడు, నవ్వడు, ఏడ్వడు, దేనిని
కోరడు, వలదనడు, ఏ కొంచెముపనియైనను చేయడు. ఆతడచలుడు.
పరిణామ రహితుడు. కాని మాయాశబలితు డగుటచే నా మాయచే చేయ
బడున దంతయును ఆత డాచరించునట్లే యగుపడును. అది యుండుటచే
తత్ప్రవర్తన మంతయును మాయావిలాసమే యగును. శ్రీరాము డెప్పు
డును తన స్వరూపలక్షణమును విడువలేదు - అని సిద్ధాంతము గాన నట్టి
శ్రీరామోపాసనమును చేయుట అహంగ్రహోపాసనమే యగునని పెద్దలగు
శ్రీరామోపాసకుల యభిప్రాయము.

యం క్రతు మధీతే తేన తేనా స్వేష్టం భవతీతి శ్రుత్యాచ- 'శ్లో॥ యే యథా మాం ప్రపద్యంతే తాం స్తథైవ భజామ్యహ మితి గీతాస్మృత్యాచ. యః శాస్త్రోక్త యద్విధరామ ముపాసితుం యోగ్యతాస్తి తద్విధ రామస్వరూపమేవోపాసితవ్య మిత్యేవ తత్ఫలమపి తావన్మాత్రమేవోపలభ్యతేతిచ. కిముత సర్వాత్మక శ్రీరామపరబ్రహ్మోపాసనేతు కిం వక్తవ్య మస్తి తస్యతు సంపూర్ణ జీవబ్రహ్మైక్య రూప సాయుజ్య మోక్ష మేవ లభ్యతేత్యేవ సిద్ధాంతః పరిదృశ్యమాన ప్రపంచసృష్టిః కథ మభూ దితిచేత్- వేదాంతేష్వేవ పంచీకరణ త్రివృత్కరణ రూపేణై వాభూదితి శ్రూయతే. పంచీకరణభూతాత్మకం సర్వేషాం విదితమేవ. కింతు తత్పూర్వరూపాత్మకం త్రివృత్కరణమితి జ్ఞేయం. తత్తు కూటస్థ పరబ్రహ్మాది హిరణ్యగర్భపర్యంతమపి తేజోబ్రహ్మాత్మక త్రివృత్కరణే తేజోనామక జ్ఞానాత్మసృష్టిరితి తత్రాపి సాత్త్విక సత్వ రూపౌ, ఈశ్వరవాసుదేవా వితి. గోలోకస్థ రామాదయో రజోరూపావేతిచ సాత్త్విక తమోరూప ప్రథమజీవరూపఏవ హిరణ్యగర్భ ఇతిచ- శ్రుతం. సతు హిరణ్యగర్భ ఏవ. స్వతః సర్వాత్మక. స్థూలసూక్ష్మాత్మక, అహోమయాత్మక నారాయణ ఇతి అన్నమయాత్మక స్థూలరూప విశ్వవిరాడ్రూప ఇతిచ త్రివృత్కరణమితి తతః హిరణ్యగర్భస్య సంకల్పాదేవ

అటులైనచో నందేరామస్వరూప ముపాసింపవలయు ననినచో - దానికే యథాక్రతుర్న్యాయ్యము (అనగా ఆయా క్రతువులకు దగిన ఫలమా క్రతువుల నాచరించినవారి కేర్పడు నని యర్థము.) శ్రు॥ ఏయే క్రతు సంబంధమైన మంత్రముల వైదికుడు పారాయణముగావించునో ఆ క్రతువునకు తగిన ఫలము మాత్రమే అతడు బడయగలడు, (అనియును) భ. గీతలందు - శ్లో॥ ఏ భక్తుడు నన్నే భావమున భజించునో - వారివారి కంతమాత్రఫలమే యిచ్చి వారిని నే ననుసరింతు నను స్మృతివచనప్రకారము - ఏ ముముక్షువుడు ఏ విధమైన రామోపాసనము చేయుటకు తనకు యోగ్యత కలదో ఆ స్థితియగు రామోపాసనమే గావింపవలయును. దానికి తగిన ఫలము మాత్రమే ఆ ఉపాసకునకు వచ్చును. లేక సర్వాత్మక శ్రీరామబ్రహ్మోపాసనమే గావించినచో అతని విషయమై చెప్పవలసిన దేమున్నది ? అతనికి సంపూర్ణమగు జీవబ్రహ్మైక్య రూప సాయుజ్య మోక్షమే తప్పక లభించునని సిద్ధాంతము. ఈ కనుపడెడి ప్రపంచసృష్టి ఎట్లేర్పడెననిన వేదాంతములందు త్రివృత్కరణ పంచీకరణ రూపముచే నయ్యెనని కలదు. పంచీకరణ మనునది సర్వులకు తెలిసినదే. కాని దానికి పూర్వమున - తేజోభిన్నాత్మకమగు త్రివృత్కరణము కలదని తెలియవలయును. అది కూటస్థ పరబ్రహ్మ మొదలు హిరణ్యగర్భపర్యంతము త్రివృత్కరణమందు గల తేజోనామక జ్ఞానాత్మక మనియును మరల దాని

పంచీకరణమాశ్రీదితి మహతామాశయః. ఏతావతా కూటస్థ బ్రహ్మణస్స్యైవ అవ్యక్త మూలప్రకృతినామ ఇతి. ఈశ్వరపరమపద వాసుదేవ గోలోకవాసినామేవ మహాంతి. హిరణ్యగర్భస్యైవ అహంకారఇతిచ తేనైవ పంచీకరణావిర్భావ ఇతి జ్ఞేయం.

ప్రకృత మనుసరామః. ఇత్యేత త్సర్వాత్మక శ్రీరామోపాసనా వివరణార్థమేవ । శ్రీమద్రామాయణసారోద్ధారోత్తరకాండ భూమికాయాం శ్రీరామః సర్వదేవాత్మకః సాక్షాద్దేవీస్వరూపశ్చ శివస్య రూపశ్చైవేత్యుక్తే తత్కథం సర్వాధికశక్తే స్స్వరూపం శ్రీరామస్య భవతీతి ! భవదీయోక్తి తత్సమాధానార్థ మిదం శాస్త్రీక ముక్తం. భవాన్ తచ్ఛ్రుత్వాపి - తథైవోరరీకృత మిత్యుక్త్వాపి పునశ్చ భవతా తూష్ణీం స్థిత్వా శ్రీమన్నారాయణావతారస్య శ్రీరామస్య శివత్వం కథ మిత్యుక్తవానసి. తస్యాపి సమాధానం తదా ఉక్తం. తదనుపదమేవ అకారణేనైవ యుగ్మా? శాక్తేయావేశేనవా భవాన్ శివశక్త్యాత్మక శ్రీరామశ్చేత్ । వయం కిముపాసితవ్య మితి. భవాన్మాం హుంకారేణ నివార్య మాంప్రతి, భవదుక్త ప్రమాణవచనాని సర్వాణ్యపి శ్రీరామోపి దేవ్యంశ ఇత్యేవార్థే వినియుజ్యంతే. తేన శ్రీదేవ్యా స్సర్వాధిక్యతా సిద్ధాంతస్య నకాపి హాని రిత్యుక్త్వా మదీయ సమాధాన మనాదృత్య పూర్వవత్

యందుగల సాత్త్వికాంశమే ఈశ్వరపరమపద వాసుదేవు లనియును - రాజసాంశమే గోలోకస్థులనియును తమోరూపాంశమే ప్రధానజీవుడగు హిరణ్యగర్భుడనియును చెప్పబడెను. పిమ్మట సర్వాత్మక సూక్ష్మ స్థూల రూపాత్మకుడే ఆపోమయ నారాయణుడనియును, అన్నాత్మక స్థూలరూపమే విశ్వవిరాడ్రూపు డనియును అటుపిమ్మట హిరణ్యగర్భుని సంకల్పరూపమునను పంచీకరణ సృష్టి యేర్పడెననియును మహాత్ములను వేదాంత విదులు నగు పెద్దల యభిప్రాయము. కావున కూటస్థబ్రహ్మకే అవ్యక్త మూలప్రకృతి యనియును ఈశ్వరవాసుదేవుడే లోకాదియగు మహత్తనియును, హిరణ్యగర్భున కహంకార మనియును చెప్పబడినది. పిమ్మట ప్రకృత మనుసరింతము.

ఈ విధమున గల సర్వాత్మకుడగు శ్రీరామోపాసనమును వివరించుటకై నేను శ్రీమద్రామాయణ సారోద్ధారోత్తరకాండ భూమికయందు శ్రీరామచంద్రుడు సాక్షాద్దేవీస్వరూపు డనియును, శివస్వరూపుడనియును చెప్పినంతనే మీరు తీవ్రతగా సర్వాధికురాలగు శ్రీదేవీశక్తి స్వరూప మా శ్రీరామచంద్రునకు ఎట్లు తగునని ప్రశ్నింప - దానికి శాస్త్రోక్తముగ సమాధానము నాచే చెప్పబడెను. అది వినియు - సరి - మేమును అట్లనే తీర్మానించుకొంటి మని తాము చెప్పియును కొంతసేపూరకుండి - మరల శ్రీమన్నారాయణావతారమగు శ్రీరామచంద్రునకు శివత్వ మెట్లని ప్రశ్నింప - దానికి నీ సమాధానము చెప్పితిని.

దానిని విని వెంటనే ఆకారణముగా లేక స్వకీయ శాక్తేయత్వావేశమున కాబోలును - అట్లయిన, శివశక్త్యాత్మక మా శ్రీరామచంద్రుడే యైనచో ఇక మే ముపాసింపతగిన దేదని మీరు 'హుం' అని నన్ను నిరాకరించి మీ రిదివరకు చెప్పిన ప్రమాణవచనము లన్నియును శ్రీరామచంద్రుడును దేవ్యంశసంభూతుడే సుమా యను నర్థమున మాత్రమే

పూర్వపక్షరూపేణ కృతప్రశ్న సమాధాన యథార్థ సిద్ధాంత ప్రతిపాదనార్థమేతత్సర్వం ఉపన్యాసః కర్తవ్య మాసీత్। ఇతి స్మారయామి భవంతం ఏతావతా. అహో శాక్తేయ పూర్వపక్షిశాస్త్రివర్య! శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్య స్థాపిత షణ్మతేష్వపి ఈషద్వైషమ్యేన ఏతదేవ విధయా ముక్తి యోక్త మార్గేణైవ తత్తన్మతాద్వైతతత్త్వ ఏవ నిర్ణయతే తద్భవాన్ స్వకీయ [illegible]రత్వాత్ త్వదీయ శాక్తేయోపాసనా మార్గమప్యేతన్నైవ సిద్ధాంతీకరణీయత్వాత్ తథా శక్త్యాధిక్య త్వోక్తిర్నసంగచ్ఛత ఇత్యుక్తం. సర్వాత్మకత్వాత్ పరమాత్మన.

ఇత్యేతన్మయోక్తోపన్యాసే యత్రకుత్రాపి శ్రీరామ ఏవ సర్వోత్తమః తదితరా స్సామాన్యా ఏవేత్యుక్త వచన గంధస్యాపి నాస్తి కిల! తథానోక్తం న వచ్మి. వక్తవ్యం. ఉక్తం చేదపి తన్నయు[illegible]తే. కుత ఇతిచేత్! బ్రహ్మేతర సత్యవస్త్వభావాత్। మాయయా తథావిద్యత ఇవ దర్శనాదపి తన్మిథ్యాత్వా న్నకించిదపి ప్రమాణత్వం. తేషాన్నైవ భవతి। కిం ప్రయోజనం? కేవల వాచాడంబర కంఠశోషణ వాక్యవ్యయేనేతి।। ఇతఃపరం భవానపి, శివ శక్త్యభిన్నత్వా స్సాక్షాత్పరబ్రహ్మరూపత్వా త్తచ్ఛక్తి ప్రతీక బ్రహ్మోపాసనమేవ కురుధ్వ మితి సోదరత్వ ప్రేమ్ణా

ఉపయోగపడును. దానిచే శ్రీ దేవ్యాధిక్యత్వ సిద్ధాంతమున కేమాత్రమును హానిలేదని పూర్వ - వలెనే సంభాషించిన ప్రశ్నకు సమాధానార్థము. దాని యథార్థసిద్ధాంత ప్రతిపాదనార్థమై - ఇంత పెద్ద యుపన్యాసము కావింప వలసివచ్చెనని జ్ఞాపకపరచుచున్నాను. తమకు - ఇంతకు చెప్పునదేమన -

ఓయీ, పూర్వపక్షశాస్త్రీయ మహాశయా! శ్రీమదాదిశంకరభగవత్పాదాచార్యులచే స్థాపింపబడిన షణ్మతములకును కొంచెము మెచ్చుతగ్గు విధముగ నద్వైతతత్వ సిద్ధాంతమందే తాత్పర్యము. కావున ఆ మతములలో నొక్కటియగు శాక్తేయసిద్ధాంతమును సహిత మీ విధమైనదే కావున వారును నాకు సోదరప్రాయులేకాని యితరులు కారు. కావున మీరుపాసించు శాక్తేయ బ్రహ్మవిద్యోపాసనము సహితము ఇటులనే సిద్ధాంతము చేయబడిన దగుటవలన మీ రనిన కేవలశక్త్యాధిక్యత ఏమాత్రము కుదరదు అని మాత్రమే తెలియవలెను.

ఇంతవరకును నాచే చెప్పబడిన శ్రీ రామ తత్వోపన్యాసమందు ఎచ్చటనైనను శ్రీరామచంద్రుడే సర్వోత్తముడు, తదితరులు సామాన్యులే యగుదురను వచన గంధలేశమైనను రాలేదుకదా? నేనట్లు చెప్పలేదు. చెప్పనూరాదు. చెప్పినను కుదరదు- అదేల యన- బ్రహ్మేతరమగు సత్య వస్తువే లే పోవుటవలన మాయావశమున రెండవ వస్తువున్నట్లు తోచినను అది మిథ్యయేకావున దానివలన కొంచెమైనను ప్రయోజనము లేదు. అది ప్రమాణమును కాదు. కావున మీ కేవల వాచాడంబర కంఠశోషణ వాక్య వ్యయము వ్యర్థమేకదా! కావున యికమీదట తమరును శక్తి యన పరమాత్మ కభిన్నమైనదే యగుటవలన నట్టి శక్తిప్రతీక బ్రహ్మోపాసనమే చేయుడని మీకు సోదరత్వ ప్రేమచే చెప్పుచున్నాడను. ఈ వాక్యము పూర్వపక్ష సిద్ధాంత వైఖరీ మార్గ విశేషణములోనిది కాదు. కావున మీరు స్వస్థచిత్తులు కండని విజ్ఞాపనముచేసి గ్రంథవిస్తరభీతిచే నింతటితో నీ యుపన్యాసము విరమించుచున్నాను.

వక్ష్యామి । న పూర్వపక్ష సిద్ధాంత వైఖరీ మార్గవిశేషేణ ।.. తథాచ స్వస్థచిత్తో భవేతి జ్ఞాప్య గ్రంథవిస్తరభయా దితో విరమ్యతే.

ఇత్యేతద్విజ్ఞానసర్వస్వమపి- కేవల శ్రీరామచంద్ర స్వరూపాఽస్మ త్సద్గురు ప్రసాదఏవ – మన్నిమిత్తేన బహిరాగతఇతి విజ్ఞాతం మయా॥

కుత ఇతిచేత్? శ్లో॥ యథా ఘటశ్చ కలశో కుంభశ్చైకార్థవాచకాః । తథా మంత్రో దేవతాశ్చ గురుశ్చైకార్థ వాచకాః- ఇత్యుక్తత్వాత్॥ తథాచ తత్సద్గురుదత్త మంత్రసిద్ధిరపి॥- శ్లో॥ ఉపదేశస్యసామర్థ్యాత్ శ్రీగురోశ్చ ప్రసాదతః । మంత్రప్రభావా ద్భక్త్యాచ మంత్రసిద్ధిః ప్రజాయతే॥ ఇతి నిర్ణయాచ్చ॥ 'మంతారం త్రాయతఇతి మంత్ర' ఇత్యుక్త్యా తత్ర కేవల మంత్రా ప్రయత్నమేవ ప్రధానమితి వ్యజ్యతే. తన్మంత్రాస్తు సప్తకోటి సంఖ్యకాః॥ తథాపి- తాని సర్వాణ్యపి శ్రీరామమంత్రఏవ - విలీయ విద్యంతే - ఇతి శ్రుతిషు ప్రతిపాదనమస్తి.

యథార్థతః కర్మయోగ భక్త్యుపాసనాని సర్వాణ్యపి పురుషతంత్రాణ్యేవ. కేవల పుణ్యలోక ప్రాప్తి కారణాని తే. కింతు- బ్రహ్మజ్ఞానమేవ సాధారణేంద్రియ సహకార యుక్తమపి- కేవల వస్తుతంత్రత్వాత్ కేవల కైవల్యమోక్ష

ఇచ్చట చెప్పబడిన విజ్ఞాన సర్వస్వము కేవలము శ్రీరామచంద్ర స్వరూపులగు మదీయ సద్గురు ప్రసాదమే యగుననియు, అది నా నిమిత్తమున వెలువడినదని మనవి చేయుచున్నాను. అదెట్లన- శ్లో॥ లోకమునందు ఘట మనినను, కుంభ మనినను, కలశ మనినను యెట్లు ఏకార్థమగునో యటులనే మంత్రమనినను, యా మంత్రాధిష్ఠాన దేవత యనినను, అట్టి మంత్రోపదేశ మొసగిన గురువనినను ఏకార్థవాచకము లని యుండుటవలనను, మంత్రసిద్ధి యనునది సద్గురుదత్త మంత్రమువలనను, ఉపదేశకాల సామర్థ్యము వలనను ఆ సద్గురుని యనుగ్రహము వలనను- అట్టి కేవల మంత్ర ప్రభావము వలనను, ఉపాసకుని భక్తి శ్రద్ధల వలనను - మంత్రసిద్ధి యేర్పడునని నిర్ణయ ముండుట వలనను - మంత్రము జపించువానికి మంత యని పేరు గావున అట్టి మంతను రక్షించునది గావున దానికి మంత్ర మని పేరేర్పడె నని యుండుట వలనను, ఆ మంత్రసిద్ధికి కేవలము మంత్రముయొక్క ప్రయత్నమే ప్రధానమని తెలియుచున్నది. అట్టి మహామంత్రములు సప్తకోటి సంఖ్యాకములు. ఐనను అవన్నియును శ్రీరామమంత్రమునందే లీనమై యుండును. అని శ్రుతి కలదు.

యథార్థము విచారించినచో 1 కర్మ- 2 యోగ- 3 భక్తి ఉపాసనాదులన్నియును కేవల పురుషతంత్రములే యగుటచే నవి సర్వము పుణ్యలోకప్రాప్తి కారణములే-యగును గాని బ్రహ్మజ్ఞాన మనునది సాధారణేంద్రియ సాహాయ్యమున్నను - అది కేవల బ్రహ్మవస్తుతంత్ర మగుటచేత సాక్షాత్కైవల్య మోక్షసాధనమగును. కావుననే ప్రవృత్తులందును 'శ్రు॥ ఆత్మవిజ్ఞానము వలననె మోక్ష' మనియును శ్రు॥ ఆత్మజ్ఞాని మాత్రమే ప్రపంచ శోకసాగరమును దాటును. 'శ్రు॥ ఆ పరబ్రహ్మ తానని తెలిసికొని జన్మజరామరణాది మృత్యురూపమును గెల్చును. ఇది తప్ప నితర

సాధనం భవతి. అతఏవోక్తం - శ్రుతిషు 'జ్ఞానాదేవతు కైవల్యం'; 'తరతి శోక మాత్మవిత్'; 'తమేవం విదిత్వాఽతి మృత్యుమేతి'; 'నాన్యః పంథా విద్యతేఽయనాయ'- ఇత్యాదినా । కించ - తత్కర్మోపాసనాన్యపి - యదేవ విద్యయా కరోతి । తదేవ వీర్యవత్తరం భవతీతి. శ్రుత్యా వస్తుతంత్రపూర్వకం కృతంచేత్. కేవల ముక్తిసాధనాత్మక జ్ఞానదాయకం భవతి. నోచేత్ యథా క్రతున్యాయేన సామాన్యఫలప్రాప్తిరేవ భవతి. యథా క్రతుర్న్యాయోన్యాయోనామ. కిమితి చేత్ - ఉచ్యతే - 'శ్రు॥ యథా క్రతు రస్మిన్ లోకే పురుషో భవతి । తదేత ప్రేత్యచ భవతి ॥ ఇత్యేవ. తస్య భాష్యం క్రతుర్నామ సంకల్పో ధ్యానమితి భావః॥ ఇతి నామరూపాదికం సర్వమపి బ్రహ్మణి కల్పనామాత్రత్వాత్ । తత్సామాన్యమేవ తద్యథా - బాలైః పరిశుద్ధే రూపరహితే వ్యోమ్ని - తలమలినత్వాది పరికల్పితేఽపి తత్తలమలినత్వ విశిష్టం వ్యోమ నభవతి. తథాపి తత్ప్రదేశసూచకమాత్రం తద్భవతి కిల. తస్మాత్ - కర్మ యోగ భక్త్యుపాసనాన్యపి న నిష్ప్రయోజనం. తథాపి - తానితు - శ్రు॥ యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతీతి శ్రుత్యా జగద్గురు శ్రీమదాదిశంకరభగవత్పాదైః సారాఖ్యసమయ దక్షిణాచారమార్గేణైవ. శాక్తేయాఖ్య శక్తిప్రతీక బ్రహ్మ విద్యామార్గ మనుగృహీతవాన్ । అతఏవ శ్రీ దేవీమాహాత్మ్యే.

మైన మార్గమే లేదు. అని చెప్పబడినది. కాని పూర్వకర్మ భక్తి యోగోపాసనలు వస్తుతంత్రముచే నాచరించిన నట్టి విద్యచే నవి వీర్యవత్తరము లగును అనగా నవి బ్రహ్మాత్మకములని భావించుటచే నవియును జ్ఞానప్రదములై మోక్షసాధనము లగును. లేనిచో యథాక్రతున్యాయముచే సాధారణఫలప్రాప్తికరములే యగునని చెప్పబడినది. యథాక్రతున్యాయ మనగా నేమందురా - వినుడు, శ్రు॥ పరమాత్మను యీ లోకమునందే విధమున మానవు డుపాసించునో ఆతని కంతమాత్రఫలమే - మరొక జన్మమందు గలుగును. అని. ఈ శ్రుతికి భాష్యమున క్రతువనగా సంకల్ప ధ్యానమని కలదు. అస్తి, భాతి, ప్రియము - తప్ప నామరూపాత్మక మంతయును బ్రహ్మయందు కల్పింపబడినదే కదా । - అది బ్రహ్మసంబంధమగునుగాని బ్రహ్మ మెట్లగును? అదెట్లన రూపములేని పరిశుద్ధమగు నాకాశమును జూచి - అజ్ఞానులగు బాలురు కాఫీగింజలు వేయించి బోర్లించిన బాణలివలె నీయాకాశము మధ్యన ఎత్తు, చుట్టును పల్లము - నలుపైనదే యగును. అని తలమలినత్వములు కల్పించిన మాత్రమున నాకాశమటువంటిది కాజాలదు గదా? అయినను ఆ ప్రదేశసూచకము మాత్రము కాకపోదు. కావుననే కర్మయోగ భక్త్యుపాసనలు మానుషతంత్రములైనను కొంత ఫలము మాత్రము లేకపోదు. కావుననె శ్రు॥ కర్మ భక్తి యోగోపాసనలు బ్రహ్మసంబంధమగు విద్యచే నాచరించినచో నవి వీర్యవత్తరము లగును, అను శ్రుత్యర్థము ననుసరించి జగద్గురువగు శ్రీమదాదిశంకర భగవత్పాదాచార్యులు ప్రపంచసార మను సమయదక్షిణాచార మార్గమున

ప్రతిపాదక- శ్రీదేవీభాగవతేఽపి గర్భగీతాసు- శ్లో॥ నానా శాస్త్రం పఠేల్లోకే నానాదేవాన్ప్రపూజయేత్। ఆత్మ జ్ఞానం వినా పార్థ సర్వకర్మ నిరర్థక' మితి ఉక్తం. ఇత్యేత ద్ద్విధయైవ షణ్మతాన్యపి సాక్షాచ్ఛంకర భగవత్పాదైః స్థాపితవాన్॥ తదేవ లక్షాత్మక స్కాందపురాణ దేవీసంహితాంతర్గత శ్రీ త్రిపురారహస్యేఽపి ఇత్థం స్మరతి 'శ్లో॥ వైదికం వైష్ణవం శాక్తం శైవం పాశుపతం తథా। గాణాపత్యం చ సౌరంచ బ్రహ్మాత్మజ్ఞానమేవహి॥ ఇతి సిద్ధాంతితం. ఏతద్గ్రంథస్య శ్రీనివాసపండితీయ వ్యాఖ్యానమప్యస్తి ఏతద్రహస్యంతు సాక్షాత్పరశురామేణ హేమచూడంప్రతి ఉపదిష్టమ్। పునశ్చ తద్గ్రంథే ఏవ॥- శ్లో॥ సర్వకర్త్రాఽస్వతంత్రాచ యచ్ఛక్త్యా నియతం జగత్. తం విష్ణుమాహుః కేచిద్వై శివమన్యే గణేశ్వరం। ఈశ్వరోఽపి జగజ్జాల ప్రతియోగాత్పరో భవేత్। సఃవిష్ణుః స్రష్టా శివో ధాతా గణేశో శక్తిరేవహి। సఏవ సర్వథా సర్వస్సర్వైరపి నిరూపితః॥ ఇత్యస్తి. తస్మాత్- అతః పూర్వం పరమాత్మ స్వరూపేణ స్థితమపి యేనకేనాపికారణేన బహిర్గత తచ్ఛక్తియుతపరమాత్మాన మేవహి కూటస్థఇతి నామ్నా సర్వత్ర ప్రథితమస్తి. ఇత్థంసర్వగ్రంథేష్వపి తస్యశక్తేః కేవలాఽస్వతంత్రత్వాత్ తత్కూటస్థసహితోపాస్య ఏవ శక్తిర్వ్యమితి వ్యజ్యతే చ- కేవల అసదాత్మకశక్తిరూపత్వాత్ సదాత్మకయుత శక్త్యుపాసితవ్య మితి సిద్ధాంతః.

శాక్తేయమను శక్తిప్రతీక బ్రహ్మవిద్యామార్గము ననుగ్రహించిరి. కావుననే శ్రీదేవీమాహాత్మ్య ప్రతిపాదక రూపమగు శ్రీదేవీభాగవతమందును, గర్భగీతలలోని ॥ వ శ్లోకము వ • అర్జునా! యీ లోకమందు యథార్థమును విచారింపక నానాశాస్త్రములను పఠింతురు. నానాదేవతలను పూజింతురు. అవి ఆత్మజ్ఞానరహితములైనచో నిరర్థకములే యగును. అని చెప్పబడినది.

ఈ విధమైన షణ్మతములను సాక్షాచ్ఛ్రీశంకర భగవత్పాదులు స్థాపించిరి. అదియే లక్షసంఖ్యాక స్కాందపురాణమున దేవీసంహితాంతర్గత త్రిపురారహస్యమను గ్రంథమందు నీ విధముగ గలదు. శ్లో॥ వైదికము, శాక్తేయము, శైవము, పాశుపతము, గాణాపత్యము, సౌరము - ఇవి అన్నియు బ్రహ్మాత్మనిరూపణములే యగునని సిద్ధాంతముగ చెప్పబడినది. ఈ గ్రంథమునకు శ్రీనివాసపండితీయ వ్యాఖ్యానమును గలదు. ఈ రహస్యము సాక్షాత్ పరశురామునిచే హేమచూడునికి ఉపదేశింపబడినది. ఇంతమాత్రమే గాక మరల నా గ్రంథమందే - శ్లో॥ బ్రహ్మముతో గూడిన సర్వకర్తయును లేనిచో నస్వతంత్రయు నగు నే శక్తి గలదో దానిచే నీ జగమంతయు కల్పింపబడినది. అట్టి పరమాత్మశక్తినే కొందరు విష్ణువనియు, ఇతరులు శివుడనియు, గణేశ్వరుడనియు, జగదుత్పత్తిస్థితిలయ కారకు డందురు. కావున నాతడే బ్రహ్మ యనియు, విష్ణువనియు, శివుడనియు శక్తియు నని సర్వులచే నిరూపింపబడినదని తలచు. కావున మొదల నిర్గుణనిరంజన పరబ్రహ్మస్వరూపమున నున్న పరమాత్మయే ఒక కారణమున బహిర్గత తచ్ఛక్తి కలవా డయ్యెను. అట్టి పరమాత్మకే కూటస్థుడు సర్వగ్రంథములందు చెప్పబడినది. కావున నా శక్తి అస్వతంత్రయైనను కూటస్థునితో కలసిన సర్వశక్తి గలది యగుటచే శివశక్త్యుపాసనమే సర్వమతస్థులు చేయవలసినదని తెలియుచున్నది. లేనిచో శక్తిమాత్ర మసద్వస్త్వాత్మకమగుటచే సదాత్మకమగు పరబ్రహ్మయుక్తముగనే ఉపాసింపవలయు నని సిద్ధాంతము.

తదేవోక్తం - ముక్తికోపనిషత్సు - శ్రు॥ అఖండ సచ్చిత్సుఖరూప మద్వయం. నిరంజనం నిర్మలజ్యోతిర్భావం। అనామరూపం కృతరూప మవ్యయం శ్రీరామ మాత్మాన మహం భజామి॥ ఇతి శ్రుతం సాక్షాచ్ఛ్రీశంకర భగవత్పాదాచార్యోఽపి శ్రీరామతత్వం నామరూపాత్మక సగుణ నిర్గుణాత్మక మితి నిర్ణీతమేవ మచ్యుతాష్టకే అనుగృహీతవాన్. తథాహి- శ్లో॥ అచ్యుతం కేశవం రామ నారాయణం కృష్ణ దామోదరం వాసుదేవం హరిం। శ్రీధరం మాధవం గోపికావల్లభం జానకీనాయకం రామచంద్రం భజే॥ ఇతి. శ్రీరామభుజంగప్రయాత స్తోత్రేతు - విశుద్ధం సచ్చిదానంద రూపం గుణాధార మాధారహీనం వరేణ్యం। మహాంతం విభాంతం గుహాంతం గుణాంతం సుఖాంతం స్వయం రామ ధామ ప్రపద్యే॥ ఇతిచ. శ్లో॥ హరే రామ సీతాపతే రావణారే ఖరారే మురారే సురారే పరేతి। లపంతం నయంతం సదా కాలమేవం సమాలోకయా లోకయాఽశేషబంధో॥ ఇతిచ శ్రీరామతత్వం సగుణ నిర్గుణాత్మక మితి. అపహ్నవవిధయా నిరూపితః తదేవ వేదాంతనిర్ణయః అపహ్నవో నామ మహోపనిషత్సు 5 అధ్యాయే - శ్రు॥ మరుభూమౌ జలం సర్వం మరుభూమాత్రమేవహి॥ ఇతి శ్రూయతే

తన్మార్గమనుసృత్యైవ సర్వోపనిషత్తాత్పర్యగ్రంథ కర్త్రాఽపి తత్తదుపనిషదాదౌ తత్తాత్పర్యభావం శ్రీమరా తత్వార్థత్వే నైవం ప్రకటితవాన్॥ తథాహి -

ఈ విషయమే ముక్తికోపనిషత్తునం దీ విధముగ చెప్పబడినది, శ్రు॥ నిరంజన నిర్మల జ్యోతిర్భావమైనదియును - నామరూపములు లేనిదైనను కల్పిత నామరూపములు కలదియును అవ్యయమును ఆత్మస్వరూపము నగు శ్రీరామతత్వమును భజించెదనని శాసించెను. అటులనే సాక్షాచ్ఛ్రీశంకర భగవత్పాదులును శ్రీరామతత్వమును నామరూపాత్మక సగుణముగను - నిర్గుణస్వరూపముగను నిర్ణయించుట కీ విధముగ నచ్యుతాష్టకమున ననుగ్రహించిరి. అదెట్లందురా వినుడు, శ్లో॥ అచ్యుతుడు, కేశవుడు, శ్రీరాముడు, నారాయణుడు, శ్రీకృష్ణుడు, దామోదరుడు, వాసుదేవుడు, శ్రీహరి, శ్రీధరుడు, మాధవుడు, గోపికావల్లభుడు, జానకీనాయకుడు అని చెప్పబడు శ్రీరామచంద్రుని భజించెదను. అనియును, మరల శ్రీరామ భుజంగప్రయాత స్తోత్రమునందు - శ్లో॥ పరిశుద్ధము, సచ్చిదానందస్వరూపము, గుణముల కాధారమై తన కే యాధారమును లేనివాడును, సర్వశ్రేష్ఠుడు, మహాత్ముడు, స్వయంప్రకాశుడు, గుణములకును సుఖములకును తుదిని గలవాడును, సాటిలేని స్వరూపమగు శ్రీరామతత్వమును శరణు వేడెదను. అనియును, శ్లో॥ ఓ శ్రీహరీ - రామ - సీతాపతీ - రావణారీ - ఖరారీ - మురారీ - సురారీ - పరమాత్మా - శ్రీరామ యని నిన్నెల్లప్పుడును స్మరించు భక్తులకు నీ వశేషబంధుడవైనను వీరిని కరుణచే వీక్షింపుము. అను విధమున శ్రీరామతత్వమును సగుణ నిర్గుణాత్మక సర్వాత్మకముగ "నపహ్నవకారణమున నిర్ణయించెను." ఇదియే కదా! వేదాంతసిద్ధాంతము. అపహ్నవమనగా నేమన మహోపనిషత్తునందు 5 అధ్యాయమున నిట్లని చెప్పబడినది. శ్రు॥ ఎడారి మరుభూమియందు లేకనే కనుపించెడి ఎండమావుల జలమంతయును ఆ మరుభూమియే కదా! అటులనే పరిశుద్ధమగు పరమాత్మయందు కల్పితమగు నామరూపాదికమంతయు నా పరమాత్మ స్వరూపేతరము కాదని తాత్పర్యము.

ఈ మార్గమనుసరించి సర్వోపనిషత్తాత్పర్య గ్రంథకర్తయును ఆయా ఉపనిషత్తాత్పర్యము ఆయా ఉపనిషదాదియం దీ విధమున శ్రీరామ తత్వస్వరూపమని వివరించెను. శ్లో॥ ఏ తత్వస్వరూపుని ప్రసాదమున

శ్లో॥ యోగైశ్వర్యంచ కైవల్యం జాయతే యత్ప్రసాదతః।
తదేవైష్ణవం యోగతత్వం రామచంద్రపదం భజే॥ ఇతి.
శ్లో॥ ద్వైతాఽసంభవవిజ్ఞాన సంసిద్ధాఽద్వయతారకం।
తారకబ్రహ్మేతిగీతం వందే శ్రీరామవైభవమ్॥ ఇతి.
శ్లో॥ సర్వాపహ్నవసంసిద్ధబ్రహ్మసూత్రితయోజ్వలం। పదం
శ్రీరామతత్వంతు స్వమాత్రమితి భావయే॥ ఇతి.
శ్లో॥ సౌభాగ్య కైవల్య లక్ష్మీ విద్యావేద్యసుఖాకృతి। త్రిపా
న్నారాయణానందం రామచంద్రపదం భజే॥ ఇతిచ.

నచైతావన్మాత్రం. శ్రీ దేవీతత్వాత్మక శ్రీవిద్యా ప్రతిపాదిత శ్రీ శక్త్యాత్మక వస్త్వపి। శ్రీ రామాత్మకత్వేనైవ ప్రతిపాదితః॥ తథాహి - శ్లో॥ స్వాఽవిద్యాపద తత్కార్యం శ్రీచక్రోపరి భాసురం। బిందురూపం శివాకారం రామచంద్రపదం భజే। ఇతి. శ్లో॥ సావిత్ర్యుపనిషద్వేద్య చిత్సావిత్రి పరోజ్వలం। ప్రతియోగి వినిర్ముక్తం రామచంద్రపదం భజే॥ ఇత్యుక్త్వా. అంతతః శ్లో॥ బ్రహ్మాధిపం బ్రహ్మణోఽపి యత్ర విశ్రాంతి మాప్నుయాత్। తదఖండ సుఖాకారం రామచంద్రపదం భజే॥ ఇతి. హిరణ్యగర్భ తత్వాధికస్యాపి తస్యవిశ్రాంతిస్థానాత్మక బ్రహ్మణోపి శ్రీరామత్వేనైవ సిద్ధాంతీకృతవాన్। అతఏవోపనిషస్వపి సర్వాత్మక శ్రీరామతారకమంత్ర మాహాత్మ్యమేవం శ్రూయతే।

యోగైశ్వర్యమును కైవల్యమును లభించునో అట్టి సర్వాత్మక మగు శ్రీరామతత్వమును భజించెదను. అనియు శ్లో॥ ఏ మాత్రము ద్వైతములేని విజ్ఞానప్రాప్తికరమగు అద్వయ తారకబ్రహ్మ మనబడు శ్రీరామవైభవమునకు నమస్కరించెదను. అనియును - శ్లో॥ (లోగడ చెప్పబడిన) సర్వాపహ్నవ రహితమై బ్రహ్మసూత్రార్థ రూపమున ప్రకాశించెడి శ్రీరాతమత్వమును నే నాత్మస్వరూపముగ భావించుచున్నా ననియును - శ్లో॥ సౌభాగ్య లక్ష్మీ కైవల్య విద్యా వేద్యసుఖాకారమయిన త్రిపాన్నారాయణానందాత్మకమగు శ్రీరామతత్వమును భజించెదను. అని చెప్పుటయే గాక శ్రీవిద్య యని చెప్పబడు శ్రీదేవీతత్వస్వరూపము సహితము శ్రీరామాత్మకముగనే ప్రతిపాదింపబడెను. అదెట్లంటిరా? వినుడు. శ్లో॥ తన కితరముగాని అవిద్యా తత్కార్య సహితమై శ్రీచక్రముపైని బిందురూపమున నున్న శివాకారమగు శ్రీరామతత్వమును భజించెదను. అనియు - శ్లో॥ సావిత్రి ఉపనిషత్తునందు సావిత్రి యని చెప్పబడెడి సాటిలేని గాయత్రి విద్యాస్వరూపమగు శ్రీరామతత్వమును భజించెదను. అనియు - శ్లో॥ శ్రీదేవ్యుపనిషత్తు నందు తెలియదగిన త్రిపాద్విభూతి సుఖాకార మగు శ్రీరామతత్వమును భజించెదను, అను టాదిగా ప్రతిపాదించి తుదకు శ్లో॥ చతుర్ముఖ బ్రహ్మాధిపతియును కారణబ్రహ్మయగు హిరణ్యగర్భబ్రహ్మకు సహితము విశ్రాంతి చెందదగిన స్థానమగు - నఖండ సచ్చిత్సుఖాకారమగు శ్రీరామతత్వమును భజించుచున్నాను. అని (సన్యాసాశ్రమ బ్రహ్మవిదులకు) ప్రాప్తిస్థానమగు హిరణ్యగర్భతత్వమును, దానికి విశ్రాంతి స్థానమును శ్రీరామతత్వమని సిద్ధాంతీకరించెను.

శ్రీరామతారక షడక్షరమహామంత్ర మాహాత్మ్యశ్రుతిః.
షడక్షరస్య మాహాత్మ్యం శివో జానాతి తత్పరః। ప్రణవత్వా
త్సదా ధ్యేయో యతీనాంచ విశేషత, రామమంత్రార్థ
విజ్ఞానీ జీవన్ముక్తో నసంశయః. సదా రామోహ మస్మీతి
తత్త్వతః ప్రవదంతి యే న తే సంసారిణోఽనూనం రామఏవ
న సంశయః. సర్వమంత్రేష్వనాయాస ఫలదోఽయం షడ
క్షరః మంత్రరాజ ఇతి శ్రుతి శ్రావయిత్వా తన్మంత్రాను
ష్ఠానఫలమ ప్యేవం నిర్దిశతి. తథాహి - శ్రు॥ బ్రహ్మ
హత్యా సహస్రాణి జ్ఞానాజ్ఞాన కృతానిచ। స్వర్ణస్తేయ
సురాపాన గురుతల్పాయుతానిచ। కోటికోటిసహస్రాణి
ఉపపాతకజాన్యపి. సర్వాణ్యపి ప్రణశ్యంతి రామమంత్రాను
కీర్తనాత్। భూతప్రేతపిశాచాద్యాః కూశ్మాండగ్రహరాక్ష
సాః దూరాదేవ ప్రధావంతి రామమంత్రజపాత్ క్షణాత్।
ఇతి నిర్ణీతః శ్రుతిరేవ.

కావుననే ఉపనిషత్తులందు సహితము సర్వాత్మకమగు శ్రీరామ
తారకమంత్ర మాహాత్మ్య మీ విధమున వినబడుచున్నది. శ్రీరామతారక
షడక్షర మంత్ర మాహాత్మ్య శ్రుతి॥ ఈ శ్రీరామతారక షడక్షరమంత్ర
మాహాత్మ్య మా మంత్రతత్పరుడగు పరశివునకు మాత్రమే తెలియును.
ఇది ప్రణవస్వరూపము గావున సన్యాసాశ్రమస్థులును సదా ధ్యానింప
వలయును. ఇది విశేషశాస్త్రము. రామమంత్రార్థవిజ్ఞాని తప్పక జీవన్ముక్తుఁడే
యగును. సంశయము లేదు. ఏ మానవుడు నిరంతర మా రామతత్వమే
నేనని త్రికరణశుద్ధిగ భావించునో ఆతడు సాక్షాచ్ఛ్రీరాముడే యగును. కావి
సంసారి కాజాలడు. సప్తకోటి మహామంత్రములలో అనాయాసముగ
సిద్ధించెడి దీ శ్రీరామతారక షడక్షరీ మంత్రమే యగును, గావున దీనికి
సర్వోత్తమ మంత్రరాజమని పేరు, అని ఉపనిషచ్ఛ్రుతి వినిపించి - మరల
నీ శ్రీరామతారక షడక్షరీ మంత్రానుష్ఠాన ఫల మీ విధమున శాసించెను.
శ్రు॥ సహస్ర బ్రహ్మహత్యలు జ్ఞానాజ్ఞానములచే గావింపబడినవాటి
నైనను, అట్టివే - బంగారమును దొంగిలించుట, కల్లును త్రాగుట, గురు
ద్రోహాదులును, కోటికోట్ల ఉపపాతకములును, భూత ప్రేత పిశాచ
కూశ్మాండ రాక్షస గ్రహబాధలును శ్రీరామతారక షడక్షర మంత్రానుష్ఠాన
పరుని జూచి తక్షణమే దూరముగ తొలగి చనును, అనియే నియమించెను,
సాక్షా చ్ఛ్రుతి.

11. శ్రీరామమంత్రస్య సర్వమంత్రాత్మకతా నిరూపణమ్.

అతఏవోక్తం. శ్రీరామః ఆదిత్యాంబికా విష్ణు గణనాథ మహేశ్వర స్వరూప ఇతి – తేషాం సర్వేషాం మంత్రాదపి శ్రీరామమంత్రమేవ కోటి కోట్యధిక ఫలదాయక మితి చోక్తం. తన్మంత్రాః సప్తకోటీతి విదితమేవ సర్వేషాం. తథాపి పూర్వం మహర్షయో మంత్రద్రష్టారః లోకానామైహికాముష్మిక ఫలలాభార్థం సర్వమంత్రానుష్ఠానం కృత్వా తత్తత్ఫల మనుభూయ శిష్యాణా ముపదిశ్య తన్మంత్ర సర్వస్వ సారభూతే మంత్రద్వయ మేవేతిచ నిర్ణీతాః. తే కే ఇత్యాకాంక్షాయాం ప్రథమం శివపంచాక్షర మహామంత్ర ఇతి – ద్వితీయం నారాయణాష్టాక్షర మహామంత్ర ఇతిచ – విజ్ఞాయ తయోర్నారాయణాష్టాక్షర్యాం జీవభూతం "రా" ఇత్యక్షరం – తథైవ శివపంచాక్షర్యాం జీవభూతం "మః" ఇత్యుక్తోపనిషన్నిర్ణీత్య మురరీకృత్య "రామః" ఇత్యుక్త ద్వ్యక్షరమంత్రమేవ తారక మితి విజ్ఞాయానుష్ఠానం కృత్వా ఫలమనుభూత్వా శిష్యోపదేశ పరంపర యాస్మదీయ సదృశానామప్యనుగృహీతా ఇతి విజ్ఞాయతే. కుత ఇతిచేదుచ్యతే. నారాయణాష్టాక్షరేతు "రా" ఇత్యక్షరం విహాయోచ్చారణే నమో నాయణాయ ఇత్యేవ భవతి. తేన మోక్షార్థంనేతి తం నమ ఇత్యుక్త మర్థం ప్రతీయతే। తథైవ శివపంచాక్షరేఽపి "మః" – ఇత్యక్షరం వినా న శివాయేత్యుక్తం భవతి।

11 శ్రీరామమంత్రమే సర్వమంత్రాత్మకమని నిరూపించుట.

కావుననే శ్రీరాముడాదిత్యాంబికా విష్ణు గణనాథ మహేశ్వర స్వరూపుడనియును ఆయా మంత్రముల కంటెను శ్రీరామ మంత్రము కోటికోట్యధిక ఫలదాయకమనియును చెప్పబడినది.

మహామంత్రములు సప్తకోటులని సర్వులకు తెలిసినదే కదా! అట్లున్నను మంత్రద్రష్టలగు మహర్షులు పూర్వము లోకుల కైహికాముష్మిక ఫలలాభార్థమై సర్వమంత్రానుష్ఠానమును గావించి, తత్ఫల మనుభవించి శిష్యుల కుపదేశించి తత్సర్వమంత్రసారభూతములు రెండే మంత్రములని యును వాటిలో మొదటిది శివపంచాక్షరీ మంత్రమనియును, రెండవది నారాయణాష్టాక్షరీ మహామంత్ర మనియును గ్రహించి – అందు నారాయణాష్టాక్షరమందు జీవభూతమగు "రా" అనుఅక్షరమును శివపంచాక్షరమందు జీవభూతమైన "మః" అను అక్షరమనియును చెప్పబడిన ఉపనిషత్ సిద్ధాంతమును స్వీకరించి – "రామః" అను ద్వ్యక్షరమంత్రమే తారకమని తెలిసికొని అనుష్ఠానము చేసి ఫలమనుభవించి శిష్యోపదేశపరంపరగా మనబోటివారికి సహిత మనుగ్రహించిరని తెలియుచున్నది. "రా" యనునదియు "మః" యనునదియు ఆ మంత్రద్వయమునందు ముఖ్యములెట్లయిన వందురా – చెప్పుచున్నాను – వినుము. నారాయణాష్టాక్షర మంత్రమందు "రా" యను యక్షరము లేనిచో "నమో నాయణాయ" యగును. ముక్తికి పనికిరాని వస్తువును గూర్చి నమస్కారమని దాని కర్థమగును.

అటులనే శివపంచాక్షరమందును "మః" అనునది లేనిచో మంగళప్రదుడు కాడను నర్థ మేర్పడును. కావున నా రెండు మంత్రములకు

తదాచ మంగళప్రదో నభవతీ త్యర్థోఽవగమ్యతే-అత స్తయో ర్మంత్రయోః ప్రధానభూతే - "రా - మః" ఇత్యక్షరద్వయేతి సిద్ధ్యతి - తదాచ రామోనామ హరిహరాత్మకఇతి సప్తకోటి మహామంత్ర సారవత్వాచ్చ - సకల పాపహరణ పూర్వక ఐహికాముష్మిక ఫలదఇతి సిద్ధాంతితం భవతి. అత ఏవ శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యైరపి - 'శ్లో॥ రామ స్మరణా దన్య దుపాయో నహి పశ్యామో భవతరణే' - ఇత నుగృహీతః. తథాచ శ్రీరామతారకమంత్రఇతి తన్నామధేయ మభూత్। తత్పునః సగుణ నిర్గుణ సర్వాత్మకత్వం భవతి.

12. భక్తిమార్గ శ్రీరామోపాసనమ్

అపిచ - ఉపాసనారూపతయా తదేవ భక్తిమార్గే అధికార ప్రధానతయా ప్రతిపాద్యతే। భక్తిమార్గేఽపి భవతరణార్థే ఏకాదశభూమికాః ప్రతిపాదితాః । తథాగా - శ్లో॥ (1) ప్రథమం మహతాం సేవా, (2) తద్దయా పాత్రతా తతః । (3) శ్రద్ధా తేషాంచ ధర్మేషు, (4 తతో హరిగుణశ్రుతిః, (5) అతో రత్యంకురోత్పత్తిః (6) స్వరూపాధిగతి స్తతః, (7) ప్రేమవృద్ధిః పరానందే, (8) తస్యార్థస్ఫురణం తతః, (9) భగవద్ధర్మనిష్ఠాఽతః (10) స్వస్మిన్ తద్గుణశాలితా, (11) ప్రేమోదః పరమాకాష్ఠాః కథితా భక్తిభూమయః ఇతి॥

ప్రధానభూతము లా రెండక్షరములే యగును, కావున "రామః" యన హరిహరాత్మక మంత్రమనియును - సప్తకోటిమంత్రసారమగుటచే విధి సకలపాపహరణ పూర్వకముగ నైహికాముష్మిక ఫలప్రద మనుట సిద్ధాంతమే యయినది.

కావుననే శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యులు సహితము 1 శ్లో.తా. భవతరణమునకు శ్రీరామనామస్మరణము తప్ప మరొక ఉపాయమే లేదని యనుగ్రహించిరి.

కావున రామతారకమంత్రమని ఆ మంత్రమునకు పేరయ్యెను.

12. భక్తిమార్గ శ్రీరామోపాసనము

రామరూపము నిర్గుణాత్మక మయ్యును మాయావశమున సగుణాత్మక మగుచున్నది. తుదకు అనంత కల్యాణగుణ స్వరూపాత్మకమై ఉపాసనాయోగ్యరూప భక్తిమార్గమం దీ రామనామము ప్రధానముగ ప్రతిపాదింపబడినది. అట్టి భక్తిమార్గమందు భవతరణార్థమై 11 భూమికలు ప్రతిపాదింపబడినవి, అవి యేవందురా - వినుడు. శ్లో. తా. (1) మహాత్ముల సేవ, (2) ఏ విధమున నయినను వారిదయకు పాత్రుడగుట, (3) వారు చెప్పెడి ధర్మములందు శ్రద్ధ, (4) ఎల్లప్పుడును భగవద్గుణాదుల శ్రవణము, (5) దానియం దత్యంతాభిరుచి, (6) భగవత్స్వరూపము నవలోకింపగోరుట, (7) ఆ పరానందాత్మయందు ఇతరవిశేషములకంటె అత్యంత ప్రేమ, (8) దాని ప్రయోజనానుభవ స్ఫురణము, (9) నిరంతర భగవత్కృత్యము, (10) ఆ భగవంతుని కల్యాణగుణములు తనయం దారోపించుకొనగలుగుట, (11) దానిచే గలిగిన బ్రహ్మానందానుభవము అని పదునొకండు విధములుగ భక్తిస్థానములు చెప్పబడినవి.

పునశ్చతద్భక్తిమార్గా అపినవవిధాః. తథాహి- శ్లో॥1. శ్రవణం 2. కీర్తనం, 3. విష్ణోస్స్మరణం. 4. పాదసేవనం, 5. అర్చనం, 6. వందనం, 7. దాస్యం, 8. సఖ్యం, 9. ఆత్మనివేదనం - ఇతి ప్రతిపాద్య తత్తన్మార్గావలంబినాం నామాన్యపి కథితా స్తత్రైవ పురాణేషు - శ్లో॥ 1 కథాశ్రుతేః పరీక్షిచ్చ, 2. కథాగానాచ్చ నారదః, 3. నామస్మృతేశ్చ ప్రహ్లాదో, 4. గరుత్మాన్ వందనేనచ।, 5. పాదసేవేన సౌమిత్రిః 6. అంబరీషోఽర్చనేన చ, 7. దాస్యేచహనుమాన్ 8. బద్ధసఖ్యేనతు ధనంజయః, 9. ఆత్మార్పణేన గోప్యశ్చ క్రమాన్ముక్తిముపాగతా। ఇతి. ఇత్యేత త్సర్వవిధభక్తాః చతుర్విధ ఇత్యుక్తం. భగవద్గీతాసు శ్రీకృష్ణపరమాత్మనా - తథాహి - శ్లో॥ చతుర్విధా భజంతే మాం వరాస్సుకృతినోఽర్జున। 1 ఆర్తో, 2. జిజ్ఞాసుః 3 అర్థార్థీ, 4. జ్ఞానీచ భరతర్షభ ఇతి॥ తన్మార్గ చతుష్టయానుసారిణామపి నామవివరణేతు॥ పురాణోక్త్యాః - శ్లో॥ ఆర్తభక్తో గజేంద్రస్తు జిజ్ఞాసుర్నర ఏవచ। అర్థార్థీ ద్రౌపదీ ప్రోక్తా, జ్ఞానీ జనక ఏవహి॥ ఇత్యతః శాస్త్రోక్త భక్తిమార్గేణాఽపి శ్రీరామానుగ్రహం సాధయితుం శక్యమితి గమ్యతే॥ శ్రీరామ స్సర్వదేవాత్మకత్వాత్॥

మరల నా భక్తిమార్గము 9 విధము లనియును కలవు, అవేవన - శ్లో, తా. 1. భగవత్కథా శ్రవణము, 2. భగవన్నామ సంకీర్తనము 3, నిరంతర స్మరణము, 4. భగవత్పాదసేవనము, 5. భగవ దర్చనము. 6. భగవత్స్వరూపముగ సర్వమును భావించి వందనమాచరించుట, 7. భగవద్దాస్యము, 8. భగవంతునితో సఖ్యము, 9. ఆత్మసమర్పణ. (అవి చెప్ప ఆయా భక్తిమార్గావలంబుల నామములు సహిత మా పురాణములందే ఈ విధమున చెప్పబడినవి) శ్లో. తా. 1. కథాశ్రవణముచే పరీక్షిత్తును, 2. హరికథాగానముచే నారదుడును, 3. భగవన్నామ సంకీర్తనముచే ప్రహ్లాదుడును, 4. వందనముచే గరుత్మంతుడును, 5. పాదసేవచే లక్ష్మణుడును. 6. అర్చనముచే అంబరీషుడును, 7. దాస్యముచే హనుమంతుడును. 8. సఖ్యముచే నర్జునుడును, 9. ఆత్మసమర్పణముచే గోపికలును, వరుసగా ముక్తిని చెందిరి. అని చెప్పబడినది. ఈ చెప్పబడిన భక్తిమార్గము లన్నియు నాలుగు విధములని శ్రీమద్భగవద్గీతలందు శ్రీకృష్ణపరమాత్మచే చెప్పబడినది.) అదేదందురా? వినుము.- శ్లో.తా. 1. ఆర్తభక్తి, 2. తెలియగోరు భక్తి. 3. ప్రయోజనార్థభక్తి, 4. జ్ఞానభక్తి - యని భక్తి నాలుగు విధములు. అర్జునాది పుణ్యాత్ములైన మానవు లీ నాలుగు విధముల నన్ను భజింతురు. ఈ నాలుగు విధము లాచరించిన వారెవరనినచో పురాణముల యందిట్లు చెప్పబడినది.) శ్లో॥తా. 1. ఆర్తభక్తుడు గజేంద్రుడు, 2. తెలియగోరు భక్తుడు, అర్జునుడు 3. ప్రయోజనార్థ భక్తురాలు ద్రౌపది, 4. జ్ఞాన భక్తుడు జనకుడు (అని కావున శాస్త్రోక్త భక్తిమార్గమున సహితము శ్రీరామానుగ్రహము సాధించుట శక్యమే యగును) శ్రీరామచంద్రుడు సర్వదేవాత్మకు డగుటవలన నన్నియు సమకూరును.

13 శ్రీరామావతార ప్రాశస్త్యమ్

అన్యచ్చ - భగవదనంతావతారేషు శ్రీరామావతారస్యైవ ముఖ్యత్వేన శ్రుతిస్మృత్యాదిషు ప్రతిపాదనం కిమర్థ మితిచే దుచ్యతే। అవతార ముఖ్యప్రయోజనం కేవల ధర్మసంస్థాపన మేవేతి. అతఏవోక్తం. శ్రీమద్భగవద్గీతాసు స్వయమేవ భగవతా శ్రీకృష్ణేన - శ్లో॥ యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత । అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం॥ ఇతి. తేష్వనంతావతారేషు ఏకవింశతిరేవ విశిష్టా ఇత్యుక్తం. శ్రీమద్భాగవతే తేష్వపి దశావతారా ప్రసిద్ధా ఇతి పురాణాంతరేషు ప్రతిపాదితాః. తత్రాపి కేచిత్ పూర్ణావతారాః. అన్యే అంశావతారాః. ఇతరే అంశాంశావతారాః. అంతతః ఆవేశావతారాఅపి సంతి. పూర్ణావతారా శ్చత్వారః - 1. త్రివిక్రమ, 2. నారసింహ, 3. శ్రీరామ, 4. శ్రీకృష్ణ నామ ఇతి. శంఖస్మృతౌ త్రీణ్యేవేత్యుచ్యతే॥ తథాహి - శ్లో ॥ దీపాద్దీపఇవోత్పన్నా జగతో రక్షణాయతే । నృసింహ రామకృష్ణేషు షాడ్గుణ్యం పరిపూరితం ఇతి తేష్వపి ప్రథమ స్త్రివిక్రమో బలిమోహనార్థ ప్రధాన కారణాత్. ద్వితీయో నారసింహోఽపి కేవల క్రోధప్రధానత్వాత్। అంతిమశ్శ్రీకృష్ణోపి అనంతలీలా ప్రధానాత్మకత్వా జ్జగన్మోహన విగ్రహత్వాచ్చ । తేషు తృతీయ శ్శ్రీరామచంద్రఏవ కేవల సాత్విక మాయామానుష విగ్రహత్వేపి ప్రధానః. ధర్మనాశసపూర్వకం ధర్మస్థాపనార్థమేవ

13. శ్రీరామావతార ప్రాశస్త్యము.

ముక్తికోపనిషత్తునందు ఈ విధముగ శ్రుతి వివిపించినది. 'శ్రు॥ అఖండమై, సచ్చిదానందాద్వయమై అనామమైన పరమాత్మ సరూపమయ్యును తన - అవ్యయ నిరంజన నిర్మల జ్యోతిర్భావమును విడువని ఆత్మస్వరూపమగు శ్రీరామచంద్రుని భజించెద' నని కలదు.

మరొక విధముగ భగవంతుని అనంతావతారము లందును శ్రీరామావతారమే ముఖ్యమని శ్రుతిస్మృత్యాదులందు ఏ కారణమున చెప్పబడినదందురా - వినుడు, అవతార ముఖ్యప్రయోజనము కేవల ధర్మస్థాపనమే యగుటవలన అని తెలియనగును. కావుననే భగవద్గీతలందు శ్రీకృష్ణునిచే 'శ్లో. తా॥ ఎప్పుడెప్పుడు ధర్మమునకు కొరత యేర్పడునో అట్టి కొరతలను తొలగించుటకుగాను దానికి తగిన రూపమున నన్ను నేను సృజించుకొని యవతరింతును. (అని చెప్పబడినది.) అట్టి అనంతావతారములలో నిరువదియొకటి మాత్రమే ముఖ్యములని శ్రీమద్భాగవతమందు చెప్పబడెను. వాటియందును కొన్ని పూర్ణావతారము లవియును, కొన్ని అంశావతారము లవియును, మరికొన్ని అంశాంశావతారము లవియును. తుదకు మిగిలినవి ఆవేశావతారములు, నాలుగు మాత్రమే. అవేవన - 1. త్రివిక్రమావతారము, 2. నారసింహావతారము, 3. శ్రీ రామావతారము 4. శ్రీకృష్ణావతార మని, శంఖస్మృతియందు మూడు మాత్రమే నని ఇట్లు చెప్పబడినది. శ్లో॥ తా. జగద్రక్షణార్థ భగవత్స్వరూపము దీపమునుండి దీపమువలె 1. నృసింహ 2. శ్రీరామ, . కృష్ణావతారములందు మాత్రమే భగవంతుని షాడ్గుణ్య పరిపూర్ణత్వ మేర్పడినది. అని వాటియందును 1. త్రివిక్రమావతారము కేవల బలిమోహనార్థ ప్రధానకారణ మగుటవలనను, 2, నారసింహావతారమైనను కేవల క్రోధ ప్రధాన మగుటవలనను 4 వది శ్రీకృష్ణావతారము సహితము - అనంత లీలాత్మక జగన్మోహన

అవతార కారణాత్। ధర్మస్వరూపత్వా న్ముఖ్య ఇతి భక్త
భాగవత శిష్టపండిత బృందానాం సిద్ధాంతాభిప్రాయః. అత
ఏవోచ్యతే - శ్రీమద్వాల్మీకి రామాయణే - "శ్లో॥ రామో
విగ్రహవాన్ ధర్మః." ఇతి "రాక్షసప్రకృతియుక్త మారీచ
వచనేన" పునశ్చ తత్రైవ. "శ్లో॥ చాతుర్వర్ణ్యంచ లోకే
ఽస్మిన్ స్వే స్వే ధర్మే నియోక్ష్యతీతి పరమభాగవత నార
దేన." వాలినం ప్రతి శ్రీరామస్స్వయమేవ. "శ్లో॥ విద్ధి మా
మృషిభిస్తుల్యం కేవలం ధర్మమాస్థిత" మితి. ఇతరత్ర "శ్లో॥
రామో ద్వి ర్నాభిభాషతేతి శ్రీరామ ఏవ స్స్వయం శపథ
పూర్వ ముక్తత్వాచ్చ। పునః- శ్లో॥ ధర్మాత్మా సత్యసంధశ్చ
రామో దాశరథిర్యదీతి॥ ఇంద్రజి ద్వధార్థం శ్రీ లక్ష్మణ
ప్రతిజ్ఞావచనాత్। పునశ్చ- శ్లో॥ త్వం లోకానాం పరో
ధర్మ ఇతి॥ శ్లో॥ యస్మి న్న చలతే ధర్మ ఇతి॥ శ్రీశుక
బ్రహ్మవాక్యేనచ శ్రీరామ స్సాక్షాద్ధర్మస్వరూప ఇత్యుక్తం
భవతి. అతఏవోచ్యతే. శ్రీమద్వాల్మీకిరామాయణే శ్లో॥
'రామో రామో రామ' ఇతి ప్రజానా మభవ త్కథాః।
రామభూతం జగత్సర్వం రామే రాజ్యం ప్రశాసతి ఇతి
యుద్ధకాండేచ. అయోధ్యాకాండేపి 50 సర్గే శ్రీరామస్యా
రణ్యవాస గమనానంతరం దశరథం ప్రతి సుమంత్రః -
శ్లో॥ విషయే తే మహారాజ రామవ్యసనకర్శితాః। అపివృక్షాః
పరిమ్లానాః స పుష్పాంకుర కోరకా ఇతి॥ కిమేతేన శ్రీరామ
ఏవోచ్యతే। కిమితిచేత్॥ తత్రైవ 63 సర్గే 7 శ్లోకే గురు

ప్రధానమగుట వలనను, 3 వ దగు శ్రీరామావతారమే కేవల సాత్త్వికము
మాయమానుషావతార మయినను ప్రధానముగ నధర్మనాశన పూర్వకము,
ధర్మసంస్థాపన చేయుటకే యవతరించుటవలన ముఖ్యమని భగవద్భాగవత
శిష్ట పండితబృందము యొక్క సిద్ధాంతాభిప్రాయము. కావుననే శ్రీమ
ద్వాల్మీకిరామాయణమునం దీ విషముగ నిరూపింప బడినది. అదెట్లన
వినుడు. శ్లో॥ తా. విగ్రహస్వరూపమును ధరించిన ధర్మమే శ్రీరామ
చంద్రుడు (అని రావణునితో రాక్షసప్రకృతిగల మారీచుని వచనము
వలనను, మరల నచ్చటనే- (శ్లో॥ తా రామచంద్రుడు బ్రహ్మ క్షత్రియ
శూద్రు లను నాలుగు వర్ణములవారిని వారివారి ధర్మములందు నియమించు
నని పరమభాగవతుడగు నారదుని వచనమువలనను- "శ్రీరామచంద్రుడే
స్వయముగా వాలిని గూర్చి) శ్లో॥ తా. నీవు నన్ను మహర్షివలె కేవల
ధర్మమార్గమందే సంచరించువానినిగా తెలుసుకొను మని చెప్పుటవలనను
అచ్చటచ్చట రామాయణమందే శ్లో॥ తా. శ్రీరామచంద్రుడు మాట
తప్పెడువాడు కా డను శ్రీరామచంద్రుని వచనము శపథపూర్వక మగు
వచన ముండుటవలనను, ఇంద్రజిద్వధార్థమై లక్ష్మణుడు మా దశరథాత్మజు
డగు శ్రీరామచంద్రుడు 'శ్లో॥ ధర్మాత్ముడును, సత్యసంధుడు నైనచో' నని
ప్రతిజ్ఞ చేయుట వలనను - అన్యత్ర 'శ్లో॥ ఏ శ్రీరామచంద్రునియందు
ధర్మము చలింపకుండునో' యను శ్రీ శుకబ్రహ్మ వచనమువలన - అటు
లనే శ్రీమద్వాల్మీకిరామాయణమందు శ్లో॥ శ్రీరామచంద్రుడు, శ్రీరామ
చంద్రుడు, శ్రీరామచంద్రుడు - అని ప్రతి ధర్మదృష్టాంతమునందును
ప్రజలు శ్రీరాము బేర్కొనుచుండిరి. అట్లు శ్రీరామచంద్రుడు రాజ్యమేలు
కాలమున జగమంతయును రామమయ మయ్యెను, (అను నీవిధమగు వచ
నములవలనను - మరల అయోధ్యాకాండ 50 వ సర్గ 4 శ్లో॥ 'ఓ దశరథ
మహారాజా! నీ రాజ్యమందు శ్రీరాము డడవికి బోవుటవలన నాతని
వియోగము సహింపలేక పుష్పాంకురకోరక సహిత వృక్షములు వంది

లాఘవ మర్థాన మారంభే కర్మణాం ఫలం । దోషంవా యో నజానాతి స బాల ఇతి హోచ్యతే॥ ఇతి. శ్లో॥ మద్విధావా పితుః పుత్రః సుహృదోవా భవద్విధ ఇతి - లక్ష్మణం ప్రతి- పునశ్చ. శ్లో॥ స సర్వే భ్రాతర స్తాత భవంతి భరతోపమా ఇతిచ. అన్యచ్చ యథా శ్రీమద్భాగవతే విష్ణుదేవేన దుర్వాససంప్రతి ప్రయుక్తస్య చక్రస్య యథా అనివార్యత్వం ప్రథితం. తథా కాకాసుర విషయేఽభిమంత్రితస్య తృణలేశ స్యాఽపి అనివార్యత్వ శ్రవణేన శ్రీరామచంద్రస్య వీర్యమపి సుప్రసిద్ధం.

పున శ్చాయోధ్యాకాండేతు భగవత్పారతంత్ర్యాత్వా ద్వినా శత్రుఘ్నం భరత లక్ష్మణాభ్యాం మాతాపితు ర్వధోద్యమ కథాశ్రవణాచ్చ శ్లో॥ తేషాం కేతురివ జ్యేష్ఠో రామో రతికరః పితుః ఇత్యాద్యుక్త వక్తవ్యానేక వచనాచ్చ శ్రీ రామావతారస్తు కేవలం ధర్మోత్థాపనపూర్వక సాక్షాద్ధర్మ సంస్థాపనార్థమే వోపయుక్తత్వాచ్చ శ్రీరామావతార ఏవ సర్వోత్తమ ఇత్యురరీక్రియతే నచ తావన్మాత్రం శ్రీరామ నామస్యాఽపి తారకత్వేన సంసారార్ణవ తారకత్వాచ్చ. పంచోపనిషత్సు పరబ్రహ్మేతి ప్రతిపాదనాచ్చ శ్రీరామావ తార సర్వాత్మక ఇతి వక్తుం శక్యతే విశేషతః. శ్రీ రామావ తా రావిర్భావకాలే అవతార మధ్యే హ్యంతే అవతార పరివర్తనకాలే చ తదర్హాణాం స్వస్య విరాడ్రూపప్రదర్శనా త్పూర్వోక్తం సర్వసిద్ధాంతమేవ భవతీతి.

బోయెను అనియు, 2. ఎట్లు దూర్వాసునిపై శ్రీమహావిష్ణువుచే ప్రయోగింపబడిన చక్రమున కనివార్య పరాక్రమత్వమని ప్రసిద్ధమో అట్లనె కాకాసురుని విషయమై శ్రీరామచంద్రునిచే నభిమంత్రితమగు గడ్డిపోచకు సహితము అనివార్య పరాక్రమమగు శక్తి కలిగించు శక్తి శ్రీరామచంద్రునియం దుండుటవలనను. పిమ్మట - 3 అయోధ్యాకాండయందు శత్రుఘ్నుడు కేవల భాగవత పారతంత్ర్య దగుటవలనను, నాతని విడిచి భరత లక్ష్మణులిర్వురును, మాతాపితృ వధోద్యమముల కుద్యమించుటకు వినబడుటవలనను, శ్రీరామచంద్రుడు వారందరిలో జ్యేష్ఠుడును సత్యపరాక్రముడు నగును. 2 కావుననే శ్రీమద్వాల్మీకి రామాయణమందు శ్రీరామచంద్రుడే స్వయముగా లక్ష్మణునితో నిట్లనెను. 63 సర్గ 7 శ్లో॥ బాలత మనగా చిన్నతనము మాత్రమే గాదు. ఏ మానవునకు తా జేయబోవు చిన్నా పెద్దా కార్యములకు మొదటనే యీ ఫలము, యీ దోషము అని తెలియకపోవుదానికే బాల్యమని పేరు. లక్ష్మణా ! తండ్రులకు నావంటి పుత్రుడును, నీవంటి సుహృదుడు కార్యనిర్వాహకత్వమునకును, అన్నలకు భరతునివంటి సోదరుడును సంభవింపడు. (అని చెప్పుటవలనను శ్రీరామచంద్రుని సర్వాత్మత్వము తెలియుచున్నది.) 4 కావుననే సాక్షచ్ఛ్రీరామావతారము అధర్మమును నశింపజేసి ధర్మసంస్థాపనకే యగుట వలనను శ్రీరామనామము సహితము సంసారార్ణవతారక మగుటవలనను, ఉపనిషత్తులందు సర్వోత్తమ పరబ్రహ్మమని ప్రతిపాదించుటాదిగా గల వచన కారణములచే శ్రీరామావతారమే సర్వశ్రేష్ఠమని అనేకవేల పర్యాయములు చెప్పుటకు శక్యమగును. మరియును శ్రీరామచంద్రుడు తన యవతారాది మధ్యాంతములందు అర్హులయిన భక్తులకు తన స్వీయ శ్రీమన్నారాయణ స్వరూపమును చూపించుటవలనను సర్వోత్తమత్వము నిర్ణయించుటకు శక్యమే యగును.

14. శ్రీరామ స్త్వారణ్యవాసకాలే న మాంసభక్షణం కృతవాన్,

అథ సాంప్రత మస్మిన్ శ్రీరామ ధర్మగుణకృత్య విషయకోపన్యాసః । ప్రశ్నప్రతివచన రూపేణ క్రియతే । ఉపన్యాసో నామ వక్తృహృదయస్థ విషయజాతం సర్వమపి శ్రోతృజన హృదయేషు నిక్షేపణమేవ అతఏవ॥ ఉపసమీపే న్యస్యత ఇత్యుపన్యాస ఇత్యుచ్యతే. త త్పంచవిధం.

శ్లో॥ విషయో విశయశ్చైవ పూర్వపక్ష స్తథోత్తరం । సిద్ధాంత ఇతి తత్రాద్యం విషయం తూక్తమేవ గ । తదేవ శ్రీరామచంద్రస్య సద్గుణధర్మకృత్య వివరణ మితి. ద్వితీయంతు విశయోనామ సంశయ ఇత్యర్థః॥ తదేవేత్థం ప్రతిపాద్యతే॥ తథాహి- అత్రాయం సందేహః కిమితి చేత్ ! ఉచ్యతే రఘువంశ క్షత్రియోత్తమస్య శ్రీరామచంద్రస్యాఽపి అయోధ్యాయాం స్వీయ దివ్య సౌధాంతర నివాసకాలేహి స్వకులోచితధర్మ పర్వకాల మాంసభక్షణ మస్త్యేవ ఖలు తత్తు స్మృతిసర్వార్థసారే - శ్లో॥ క్షత్రియాణాం హి యో దృష్టో విధిస్తమపి మేశ్రుణు వీర్యేణోపార్జితం మాంసం తథా ఖాద న్నదుష్యతి ఇత్యుక్తత్వాత్. తథాపి సతు పిత్రాజ్ఞయా త్వరణ్యవాస చతుర్దశవార్షిక దీక్షాధర్మ నిర్వహణ కాలేపి యదా కదావా అంతతః ఆపద్ధర్మ మనుసృత్యాపి మాంసభక్షణం కృతవాన్వా? న వేతి ? విశయః. తృతీయంతు తత్రాయం పూర్వఃపక్షః. రామాయణార్థ సారవిదా తర్క-

14. శ్రీరామచంద్రుఁ డారణ్యవాసకాలమున మాంసమును భక్షింపలేదు.

ఇక నిప్పుడు శ్రీరామచంద్రుని ధర్మగుణకృత్య సంబంధమైన యుపన్యాసము ప్రశ్న ప్రతివచన రూపమున చెప్పఁబడుచున్నది.

ఉపన్యాసమనగా వక్తృహృదయమందుగల సముద్దేశవిషయ రహస్యమంతయును శ్రోతలగు మహాజనుల హృదయమం దుంచుటయే యని యర్థము. కావుననే దానికి ఉప=సమీపే న్యస్యతి - ఇత్యుపన్యాసః అని శాస్త్రములందు చెప్పఁబడెను.

అట్టి యుపన్యాస మైదు విధములు. అవేవన 1. విషయము, 2. విశయము (అనగా సంశయము), 3. పూర్వపక్షము (అనగా అవిషయ లోప నిరూపణము), 4. సమాధానము (అనగా అతడు చెప్పిన లోపములకన్నిటికిని సమాధానము చెప్పుట, 5. సిద్ధాంతము (అనగా తీర్మానము).

అట్టి యైదింటిలోగల విషయము ప్రారంభమందే శ్రీరామచంద్రుని సద్గుణకృత్య వివరణమని చెప్పఁబడినది. ఇక రెండవ దగు సంశయ మీ విధమున సందేహింపఁబడుచున్నది. అ దెట్లందురా ? వినుడు. క్షత్రియోత్తమ రఘువంశజాతుడగు శ్రీరామచంద్రునకు సహితము అయోధ్యానగరమందు స్వీయ దివ్య సౌధాంతరమందు నివసించియున్నప్పుడు స్వకులోచిత ధర్మమగు పర్వకాల మాంసభక్షణము కలదు కదా । ఇట్లనే స్మృత్యర్థసారగ్రంథమున శ్లో॥ క్షత్రియులకు తన వీర్యోపార్జిత మాంసభక్షణము ధర్మశాస్త్రవిధప్రకారము దూష్యము కాదు - ధర్మమే యగునని యుండుటచే నది ధర్మమే యగును. కాని సాక్షాత్పిత్రాజ్ఞచే పదునాల్గు వర్షముల పర్యంత మాచరించిన ధర్మనిర్వహణకాలమందు ఎప్పుడో ఒకప్పుడయినను తుద కాపద్ధర్మ మనుసరించియైనను శ్రీరామచంద్రుఁడు మాంసభక్షణ మాచరించెనా, లేదా ? అని సందేహము.

శాస్త్రిణా ఏతద్విధయా పూర్వపక్షః నిరూపితమ్ । తత్కథమితి చేత్? ఉచ్యతే. తథాహి - అయి భోః, పూర్వపక్షశాస్త్రివర్య! భవాన్ రామాయణ తాత్పర్యార్థ వివేకినాం మాదృశానాం శ్రీమద్వాల్మీకిరామాయణే అయోధ్యాకాండాదౌ విద్యమాన శ్లోకార్థ పర్యాలోచనయా శ్రీరామస్యారణ్యవాసే ప్రతిదినం మాంసభక్షణం న కృతవానేవ । తథాపి తత్ర తత్ర అరణ్యవాసదీక్షాసమయేతి మాంసభక్షణం కృతవానితి జ్ఞాయతే। తత్సత్యమేవ । న తత్ర ద్వాపరః. తథాపి భవాన్ చతుర్వింశత్యార్ష రామాయణార్థ తత్త్వవిదః సంపూర్ణ శ్రీరామపాదుకాదీక్షారూప శ్రీరామోపాసకః బహుశ్రుతశ్చ । అతఏవ భవానేవ స్వయం శ్రీమద్వాల్మీకి రామాయణేతు అయోధ్యాకాండాదిషు సందేహార్థస్ఫురణ శ్లోకానుదాహృత్య అస్మత్కృత పూర్వపక్షానుసారేణ సమాధానం కృత్వా సిద్ధాంతం కుర్వంతు ఇతి సహస్రసాష్టాంగ నమస్కారపూర్వకం ప్రార్థయామః । ఇత్యుక్తవంతః తత్ప్రచ్ఛత్వాహమపి శ్రీ విజయవాడ చిత్రకూటాశ్రమస్థ సాంగసపరివార శ్రీరామచంద్రం నమస్కృత్య తత్ప్రేరణయా చతుర్థ సమాధానపూర్వక పంచమసప్రమాణ మురరీ క్రియతే.

దానిపైని మూడవదగు పూర్వపక్ష మనునది శ్రీమద్వాల్మీకిరామాయణ గ్రంథార్థవిదయిన తర్కశాస్త్రిచే నీ క్రింది విధమున గావింపబడుచున్నది. అదెట్లన - అయ్యా! బాగుగ తెలియని మాబోంట్లకు శ్రీమద్వాల్మీకిరామాయణాయోధ్యారణ్యకాండము లందు గల శ్లోకార్థములను విచారించినచో సర్వకాల మాచరింపకపోయినను అప్పుడప్పు డచ్చటచ్చట నారణ్యవాస దీక్షాసమయమందు సహితము శ్రీరామచంద్రుడు మాంసభక్షణ మాచరించె ననియే సుస్పష్టముగా తెలియుచున్నది. ఇది సత్యమే యగును. సందేహము లేదు. ఐనను ఓ రామాయణశాస్త్రివరేణ్యా! మీరు 24 ఆర్ష రామాయణార్థ తత్వ మెరింగినవారును, సంపూర్ణ శ్రీరామపాదుకాంత దీక్షితులును, సాక్షాచ్ఛ్రీరామోపాసకులును, బహుశ్రుతులు నగుదురు. కావుననే మీరు శ్రీమద్రామాయణ సాంప్రదాయ తత్వార్థవిదులు అని మే మిదివరకే నిర్ణయించుకొనినారము. ఆ కారణమున మీరే స్వయముగ శ్రీమద్వాల్మీకి రామాయణమందు సందేహార్థము స్ఫురించు శ్లోకము లనుదహరించి, మేము చేయు పూర్వపక్షభావ మనుసరించి ఈ విషయమునకు తగిన సమాధానమును చక్కగా చెప్పి సిద్ధాంతము గావింపుడు. అని మిమ్ముల నతివినయయుతమగు సహస్ర సాష్టాంగ నమస్కార పూర్వకముగ ప్రార్థించుచున్నారము. అని ప్రార్థింప విని, శ్రీ విజయవాడ చిత్రకూటాశ్రమమందుగల సాంగస పరివార చిన్మయ శ్రీరామచంద్రునకు నమస్కరించి శ్రీరామ ప్రేరణచే దానికి సిద్ధాంతియగు శ్రీ రామాయణశాస్త్రిచే నాలుగవదగు సమాధానము, నైదవదగు సమాధాన నిరూపణ పూర్వక సిద్ధాంతమును చెప్పబడుచున్నది.

అయి భోః ! నానామతావలంబినోపి పరిగృహీత శ్రీ రామభక్తాగ్రేసరాః శ్రోతారః పూర్వపక్షశాస్త్రి మహాశయశ్చ అవధత్వ మద్వచనే । దత్తశ్రీవసి మద్వచసి సువిదిత తరమేవ యుష్మాకం రామాయణంతు - భారతీయానాం సర్వేషా మాబాలగోపాలపర్యంతం అవగతమేవ. తథాపి పూర్వపక్షశాస్త్రికృత పూర్వపక్షస్య సమాధాన ముచ్యతే। శృణుధ్వం। శ్రీమద్వాల్మీకిరామాయణస్య శ్లోకాని సర్వాణి ఉపక్రమోపసంహారాది శాస్త్రోక్త నియమపూర్వకం తేషాం శ్లోకానాం రహస్యార్థం సాక్షా ద్రామాయణ తత్వార్థవిద సద్గురుసేవాం కృత్వా, విదిత్వా, వక్ష్యామి । శ్రీరామః స్వీయ చతుర్దశవర్షీయారణ్యవాసదీక్షాపరిసమాప్తిమధ్యే అయోధ్యాకాండేవా తథైవారణ్యకాండేవా శ్రీరామోపి మాంసభక్షణం కృతవా నితి స్ఫురణం తత్ర తత్ర దృశ్యతే విమర్శకానాం. తథాపి తత్తచ్ఛ్లోక యాథార్థ్య తత్వార్థ విమర్శనేన శ్రీరామో మాంసభక్షణంవా అంతతః తత్స్పర్శనమపి వా న కృతవా నిత్యేవార్థః ఘంటాఘోషేణ ఉత్కంఠతః వక్తవ్యమేవ స్యాత్ । తత్కథమితి చేత్ శ్రూయతాం.

చతుర్థపూర్వపక్షస్య సమాధానం:- శ్రీమద్వాల్మీకి రామాయణే అయోధ్యాకాండే 20 సర్గే, 29 శ్లోకే తత్పూర్వం శ్రీరామచంద్రః - 'రామో ద్విర్నాభిభాషతే' ఇతి

ఓహో ! నానామతముల నవలంబించినను శ్రీరామభక్తిని వీడని సభాసదులారా ! భక్తాగ్రేసరులారా ! పూర్వపక్ష మహాశయ శాస్త్రివర్యా ! నా వాక్యములను చెవియొగ్గి పూర్తిగా వినుడు. రామాయణ - మనేమో మీకు తెలియనిది కాదు. మీకే కాదీ భారతవర్షమున విద్వాంసుడు మొదలు గొల్లవానికి సహితము తెలిసినదే యగును. అయినను మీలో పూర్వపక్షశాస్త్రిగారు ప్రశ్నించిన శ్రీరామచంద్రు డరణ్యవాసకాలమున మాంసమును భక్షించె నను ఆక్షేపమును సమూలముగ నిరసింపబోవుచున్నాను. వినుడు.

శ్రీమద్వాల్మీకిరామాయణగ్రంథమందుగల శ్లోకముల నన్నిటిని విమర్శించి ఉపక్రమోపసంహారాది శాస్త్రోక్తవిధమున సాక్షా ద్ధాత్వర్థ తత్వ నిరూపణపూర్వకముగ భావార్థ మేదిగలదో దానిని శ్రీమద్రామాయణ తత్వవిదులగు సద్గురువులవలన తెలిసికొని శ్రీరామచంద్రు డరణ్యవాసరూపమగు పదునాల్గు సంవత్సరముల ధర్మాచరణ దీక్షామధ్యయందు మాత్రము శ్రీమద్వాల్మీకిరామాయణా యోధ్యాకాండమునందుగాని తదితరకాండములందు గాని, ఆ యరణ్యకాండ ప్రవర్తనమును వివరించు ప్రసంగమందుగాని ఒకప్పుడయినను తుద కాపద్ధర్మ మనువర్తించియైనను మాంసభక్షణము గాని, తుదకు దాని స్పర్శనమయినను చేయలేదనియే ఘంటాఘోషముతో ఉత్కంఠతతో చెప్పవలసినదేయగును. అదెట్లందురా ? వినుడు. పై 4వ పూర్వపక్షమునకు సమాధానము - శ్రీమద్వాల్మీకిరామాయణ అయోధ్యాకాండమునందే - 20 సర్గలోని 29 శ్లోకమందు "శ్లో॥ శ్రీరామచంద్రుడు రెండు విధములుగ పలుకడు." అను శ్రీరాముని రామత్వ లక్షణ లక్షితుడైన సాక్షా చ్ఛ్రీరామచంద్రమూర్తియే

రామత్వ లక్షణలక్షిత బిరుదాంకితః స్వయం సీతాలక్ష్మణ సహితః స్వీయజననీభూత కౌసల్యాదేవిసన్నిధౌ ఏత ద్విధయా సత్ప్రమాణ మారణ్యవాసదీక్షాయాం భావిన్యాం ప్రవర్తన ముక్తవాన్ । తథాహి ।- అయోధ్యాకాండే “శ్లో॥ చతుర్దశహి వర్షాణి వత్స్యామి విజనే వనే । కందమూలఫలైర్జీవన్ హిత్వా మునివదామిషమ్॥” ఇతి ప్రతిజ్ఞాం కృత్వా సత్యవాక్యధురీణః శ్రీరామచంద్రః సీతాలక్ష్మణసహితః అరణ్యవాసార్థం గతవాన్ । తథావిధ శ్రీరామచంద్రః దీక్షామధ్యే తథా మాంసభక్షణం కుతో క్రియతే? తథా న కృతవా నేతి సిద్ధాంతః॥ తథాపి మహానుభావాః శ్రీమద్వాల్మీకిరామాయణ వ్యాఖ్యాన కర్తారః ఏతచ్ఛ్లోకస్య యథా తథా లిఖ్యంతు । తత్ఖండన మండనే నాహం సముత్థః కింతు.- శాస్త్రేషు అప్రకృతవచనాని వికల్ప్య స్వీయ వాగ్ఝరీరూపేణ వక్తవ్య మనుచితం । తథాహి - “రూఢిర్యోగమపహరతి” ఇత్యుక్త ప్రమాణమపి స్వకర్తవ్యమేవ। కింతు- తద్గ్రంథే ప్రకరణే యత్ర యత్ర పూర్వోత్తర విరోధరూప రూఢివచనస్యాపి నిరాకృత్య యోగార్థకం ఆశ్రయణీయమేవ ఇత్యేవ న్యాయశాస్త్రసిద్ధాంతః । తథాహి - మేదినీ

స్వయముగా నారణ్యవాసమునకు బోవుచు సీతాలక్ష్మణసమేతుడై తన తల్లియగు కౌసల్యాదేవి సన్నిధికి వచ్చి ఆమెతో నీ క్రిందివిధమున ప్రమాణ పూర్వకముగ నిట్లుచెప్పెను. “శ్లో॥ నే నీ పదునాల్గువర్షముల పర్యంతమును పట్టణోద్యాన వనములందు నివసింపక కేవల నిర్జనారణ్యములందే నివసించెదను. అంతమాత్రమే కాక మునులవలె మాంసాహారమును పరిత్యజించి జీవనార్థమై కేవల కందమూలఫలములు మాత్రమే భుజించెదను.” అని ప్రతిజ్ఞ గావించిన సత్యవాక్యధురీణుడగు సాక్షాచ్ఛ్రీరామచంద్రుడు సహితము తన తల్లివద్ద తాను జేసిన ప్రమాణమును వదలి ఆరణ్యవాసమున మాంసభక్షణ మేల జేయును? కావున శ్రీరామచంద్రుడు వనవాసముపూర్తి వరకును ఒకమారైనను మాంసభక్షణము గావింపలేదనియే సిద్ధాంతము నిరూపింపబడుచున్నది.

ఇటులైనను మహానుభావులైన శ్రీమద్రామాయణ వ్యాఖ్యానకర్తలు యీ శ్లోకమునకు ఏ విధముగ వ్యాఖ్యానము గావించినను గావింపనిండు. వాటి ఖండన ముండన మండనములయందు నాకు పట్టుదల ఏమాత్రమును లేదు. కాని శాస్త్రములయందు ప్రకృత గానివచనము లేనిపోని సంబంధము కల్పించుటకే ఉపయోగపడును. అనియును ప్రసిద్ధిని అతిక్రమించి చెప్పిన వాక్యము అప్రమాణము అనియును రూఢియోగమును నిరాకరించును. అను న్యాయమార్గము ననుసరింపవలసినదే యగునుగాని ఆగ్రంథ ప్రకరణమం దెచ్చటెచ్చట పూర్వోత్తరసంబంధ విరోధవచనముల మధ్య భాగమందుండునో అచ్చటచ్చట మాత్రము సర్వులును రూఢ్యర్థమును నిరాకరించి యోగార్థ మాశ్రయింపవలసినదే నని న్యాయశాస్త్ర సిద్ధాంతము. ఆ యోగ మెటువలె నుండునన చెప్పెదను వినుడు. మేదినీకోశమందు

శ్లో॥ శ్లో॥ శ్లో॥

శ్లోకే — 460 పుటే "రాఘవః" ఇత్యుక్త శబ్దస్య సముద్ర ఇతి మహామత్స్య ఇతి రఘువంశజాతస్యాపి అర్థః ఇత్యస్తి. తథైవ పూర్వోత్తరగ్రంథ అవిరోధేన తదర్థమేవ వక్తవ్యం కిల । తథాచ భోః పూర్వపక్షిశాస్త్రివర్య! భవాన్ మదీయ అభిప్రాయమేవ ఉచ్యతా మితి - ఉక్తత్వాత్ - మదభిప్రాయస్తు గురూపసదనేనాహం యథా శ్రుతవానస్మి. తావన్మాత్ర మేవ శ్రీరామచంద్రప్రేరణయా వక్ష్యామి సావధానేన శ్రుణుధ్వం - తథాహి - సాక్షా చ్ఛ్రీరామచంద్ర స్వరూప సద్గుణ ధర్మప్రవర్తనాది విషయేతు - శ్రీమద్వాల్మీకి రామాయణేఏవ "రామో విగ్రహవాన్ ధర్మః" ఇతి॥ 'శ్లో॥ చాతుర్వర్ణ్యంచ లోకేస్మిన్ స్వేస్వే ధర్మే నియోక్ష్యతి॥' శ్లో॥ అనృతం నోక్తం పూర్వం మే న చ వక్ష్యే కదాచన । త్యాద్యనృతవచన రాహిత్యాది సద్గుణ ధర్మత్వ వర్ణనపరాణి వాక్యాని పరశ్శతా న్యుపలభ్యంతే కిల। కిం బహునా - శ్రీమద్వాల్మీకిరామాయణం నామ శ్రీమద్వాల్మీకిమహర్షిణ "శ్లో॥ కోన్వస్మిన్ సాంప్రతం లోకే గుణవాన్" సాక్షాన్నారదం ప్రతి సంప్రశ్నే తస్యోత్తరరూపం నారదేన "శ్లో॥ ఇక్ష్వాకువంశప్రభవో రామోనామ జనైశ్శ్రుతః। స చ సర్వ గుణోపేతః కౌసల్యానందవర్ధనః॥" ఇత్యుక్త్వా కేవల తదీయ సద్గుణ వివరణరూప కథాసహిత గ్రంథఏవఖలు! తథావిధ సర్వ

460 పేజీలో శ్లో॥ రాఘవః అను శబ్దమునకు సముద్రమనియును మహామత్స్యమనియును రఘుకులమందు పుట్టినవారికిని పేరుఅని అర్థము కలదు. కాన నా యర్థములలో ఏ సమయమందే యర్థము చెప్పవలయునో దానిని మాత్రమే స్వీకరింపవలయునుగాని సర్వత్ర నొకే యర్థమును చెప్పరాదు. కావున నో పూర్వపక్షశాస్త్రివర్యా। మీరు ప్రస్తుతము నా యభిప్రాయమును గూర్చి మాత్రమే గదా ప్రశ్నించితిరి. కావున నే నీ విషయమందు సద్గురువులచే నేవిధమున తెలిసికొంటినో అంతమాత్రమే శ్రీరామచంద్రప్రేరణచే చెప్పుచున్నాను. సావధానముగ వినుడు. ముఖ్యముగ శ్రీరామచంద్రుని సద్గుణ ధర్మప్రవర్తనముల ప్రకటించు విషయమున శ్రీమద్వాల్మీకిరామాయణమందే సర్వత్ర "శ్లో॥ రామచంద్రుడు అనగా - సర్వధర్మముల నేకముచేయగా నేర్పడిన విగ్రహము" అనియును, తాను ధర్మమాచరించుటమాత్రమేకాక, లోకమందు- శ్లో॥ చాతుర్వర్ణములవారిని వారివారి ధర్మములందే సంచరింపజేయు కేవలధర్మమూర్తి యనియును శ్రీరామచంద్రుడు స్వయముగా "ననృతవాక్యము నేనిదివరకు పలుకలేదు. ఇకమీద నయినను నా జీవితకాలపర్యంతము పలుకను" అని చెప్పెను. అనుటాది అనృతవచన రాహిత్యము మొదలగు సద్గుణ ధర్మప్రవర్తనలను వర్ణించెడి వాక్యములు నూరు (పదలను) సంఖ్యలు గలవుగదా। ఇంతయేల? శ్రీమద్వాల్మీకిరామాయణ గ్రంథమున మొదట శ్రీమద్వాల్మీకిమహర్షి నారదుని గూర్చి శ్లో॥ ప్రస్తుతమం దీ మనుష్యలోకమునందు సర్వసద్గుణములు గల వ్యక్తి యెవరని యడిగిన దానికి సమాధానముగా శ్రీమన్నారదమహర్షి ఇక్ష్వాకువంశమం దవతరించిన శ్రీరామచంద్రు డను మహానుభావు డందరికినీ తెలిసినవాడా యగును. అత డొకడే సర్వ సద్గుణ సంపన్నుడు. అని చెప్పి అత డాసద్గుణముల నెచ్చటెచ్చట నేయే విధమున తద్ధర్మము నుపయోగించెనో అట్టి వివరమును తెలుపు కథయనియేకదా అర్థము. అట్టి సర్వ

సద్గుణ సత్యవాగ్ధురీణ శ్రీరామచంద్రశ్చాపి 'శ్లో॥ పితుశ్శత గుణం మాతే త్యక్తస్వమాతృ కౌసల్యాదేవీసన్నిధౌ । ప్రతిజ్ఞాత స్స్వీయ ప్రతిజ్ఞాం విహాయ అరణ్యవాసకాలేపి కథం మాంసభక్షణం కరిష్యతి?' తస్మాచ్ఛ్రీరామస్స్వారణ్యవాసకాలే న కదాపి మాంసభక్షణం కృతవా నిత్యేవ సిద్ధాంతః.

నను - అథ పూర్వపక్షః - తథాచేత్ - శ్రీమద్వాల్మీకిరామాయణాయోధ్యాకాండేఏవ52 సర్గే, 102శ్లోకే- అరణ్యవాసాయ అయోధ్యాతో నిర్గమన మారభ్య తృతీయ దివసే మహదరణ్యే శ్రీమద్భరద్వాజాశ్రమ గమనమార్గే సాయంకాలేతు'శ్లో॥ తౌ తత్ర హత్వా చతురో మహామృగాన్[1] వరాహ మృశ్యం పృషతం మహారురుం । ఆదాయ మేధ్యం త్వరితౌ బుభుక్షితౌ । వాసాయ కాలే యయతు ర్వనస్పతిం॥ ఇతిస్పష్టతయా మాంసాహారం కృతవంతఇత్యుక్త శ్లోకస్య కా వా గతి రితిచేదుచ్యతే - సిద్ధాంతినా - రామాయణగ్రంథ స్వరూపపూర్వకం. తథాహి - శ్రీమద్వాల్మీకి రామాయణంతు సాక్షాద్వేదఏవేతి పూర్వమేవ ప్రతిపాదితం కిల? అత స్తత్రస్థ వాక్యార్థాని సర్వాణ్యపి వేదఇవ శ్రీమద్రామాయణతత్వార్థకోవిద సద్గురుపండిత ముఖాదేవ జ్ఞాతవ్యం న స్వీయ పాండిత్యవిశేషేణ-తస్మాత్తత్ర శ్రీరామ లక్ష్మణౌ మాంసభక్షణం కృతా విత్యర్థస్ఫురణవాక్యానాం పూర్వోత్తర గ్రంథావిరోధేన ధాతూనా మనేకార్థత్వాత్. ధాత్వర్థ నైఘంటిక పర్యాయవచనార్థ ధ్వన్యర్థ భావార్థ మను స్మృత్య కథంసమన్వయార్థం వక్తవ్యమితి పృష్ట్వా వృద్ధానుసర

గుణసంపన్న సత్యవాగ్ధురీణుడగు శ్రీరామచంద్రుడే స్వయముగా శ్లో॥ తండ్రికన్న నూరుపాళ్ళు తల్లి ఎక్కువయని చెప్పబడిన తన తల్లియగు కౌసల్యాదేవి సన్నిధియందు చేయబడిన తన ప్రతిజ్ఞను సహితము విసర్జించి ఆరణ్యవాసకాలమందయినను మాంసభక్షణ మెట్లు చేయును ? ఎన్నటికీ చేయజాలడు. కావున శ్రీరామచంద్రుడారణ్యవాసకాలమున నొకప్పుడయినను మాంసమును స్వీకరింపలేదనియే సిద్ధాంతము. (అని చెప్పు పూర్వపక్షశాస్త్రి మరల పూర్వపక్షము ఈ విధముగ చేయుచున్నాడు)

అట్టి సిద్ధాంతమే నిశ్చయమైన దైనచో శ్రీమద్వాల్మీకిరామాయణాయోధ్యాకాండమున 52 సర్గలోని-102- వ శ్లోకమందు "శ్రీరామచంద్రుడారణ్యవాసార్థ మయోధ్యను విడచిన మూడవనాటి సాయంకాలమందు మహారణ్యమున భారద్వాజాశ్రమమునకు బోవుమార్గమున శ్లో॥ ఆ శ్రీరామలక్ష్మణు లిర్వురును అచ్చట నాలుగు మహామృగములను జంపిరి. అవేవన (1) వరాహము, (2) ఋశ్యము, (3) పృషతము, (4) మహారురువు-అనునవి. అట్టి పవిత్రద్రవ్యమును అత్యాతురతతో వారు తెచ్చి భుజించి అంతసాయంకాల మగుటచే వారు శయనించుటకై అచ్చట గల నొక వృక్షమూలమునకు చేరిరి" అని సుస్పష్టముగ మాంసాహారమును భుజించిరని చెప్పబడిన వాక్యమునకు గతియేమన — సిద్ధాంతి శ్రీమద్వాల్మీకిరామాయణ గ్రంథస్వరూపమును మొదట చెప్పి పిమ్మట దానికి సమాధానము చెప్పుచున్నాడు.

శ్రీమద్వాల్మీకిరామాయణమను సాక్షాద్వేదమే యగునని ఈ గ్రంథమందు మొదటనే నాచే చెప్పబడెనుగదా । కావున అందు గల వాక్యార్థము లన్నియును వేదమువలెనే శ్రీమద్రామాయణతత్వార్థ కోవిదులగు పండిత సద్గురువులవలననే తెలిసికొనవలయును గాని - తన కెంత పాండిత్యమున్నను ప్రయోజనము లేదు. కావున నచ్చట వారు మాంసభక్షణ మ

ణేనైవ వేదితవ్యం. తాదృశాః పండితాః సాంప్రతం ప్రసారిత కలికాలేపి బహవస్సంత్యేవ- తథాపి ఇదానీంతన సాధారణ పండితాదనినశ్చ న తేషామనుసరంతి. కింతు స్వీయగృహాగతా నేవ పృచ్ఛంతి తేపి స్వీయాభిమతార్థమేవ వక్ష్యంతి. శృణ్వంతి చ అతఏవోచ్యతే - శ్లో॥ "ఆ కంఠజలమగ్నోపి శ్వా లిహత్యేవ జిహ్వయే త్యాభాణక వచనం। తాదృశాః వేత్తార స్సర్వజ్ఞాః పండితాస్తు కేవలస్వోదరపూరణార్థం సర్వత్ర నసంచరన్తి తస్మాత్తేషాం సన్నిధింగత్వా- గీతా శ్లో॥ -"తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయే త్యుక్త్యాసంప్రార్థనేన తు గీ. శ్లో॥ ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః॥" ఇతివ దుపదిశంత్యేవ. తేన - శ్లో॥ అప్రాప్యంనామ నేహాస్తి ధీరస్య వ్యవసాయినే॥ ఇతివత్ తదర్థం జ్ఞాతుం శక్యతే। అహ మిదానీం తథా విదితార్థేతు యథామతి వక్ష్యామి శృణుధ్వం -

లోకేతు- శ్రీమద్వాల్మీకిరామాయణాఖ్య మహాకావ్య గ్రంథంతు న సర్వసాధారణగ్రంథరూపం॥ కింతు-శ్లో॥ కావ్యం రామాయణం కృత్స్నం॥ ఇతి॥ శ్లో॥ పరం కవీనా మాధార మిత్యుక్త్యాచ తత్పూర్వానుక్త కావ్య లక్షణోపదేశ లక్షణలక్షితం॥ తస్మాత్కావ్యాదర్శాదయో గ్రంథాః - తన్మూలకా ఏవేతి వ్యజ్యతే అత స్తద్వినా సంపూర్ణ కావ్యజ్ఞానం తదితర శాస్త్రప్రావీణ్యబలేన న కేనాపి తదర్థం వక్తుం శక్యతే॥ ప్రాయశః తత్రస్థ శ్లోకాస్సర్వేపి వేదాంగోక్త ఛందో లక్షణ వాక్య పూర్ణరూపాః। వాక్యంనామ శబ్దమయం కిల॥

రించిరని స్ఫురించెడి వాక్యముల కన్నిటికిని పూర్వోత్తర గ్రంథావిరోధమున ధాతువు లనేకార్థములు గలవి కావున అట్టి ధాత్వర్థ - ధ్వన్యర్థ - భావార్థ నిఘంటుగ్రంథములందు గల పర్యాయవచనార్థముల గైకొని అందేది చెప్పినచో సమన్వయార్థ మేర్పడునో దానిని చెప్పుదని యథీగి తెలుసుకొని పెద్దలాచరించిన మార్గముననే తెలిసికొనవలయును. కావున నట్టి పండితు లీ కలికాలమందును ఇంకను చాలామంది మహానుభావులు కలరు. కాని ఏమి ప్రయోజనము? ఈ కాలమందు గల సాధారణ పండితులును, ధనవంతులును, దాతలును అట్టివారి ననుసరింపక తమవద్దకు వచ్చెడివారిని మాత్రమే ప్రశ్నింతురు. వారైనను తమకు తెలియకున్నను వారనుకొనిన అర్థమును మాత్రమే చెప్పెదరు. వినువారు వాటినే తృప్తిగా ననుసరింతురు. కావుననే "శ్వానము తన కంఠమువరకును గల జలములో నిలచియును తన నాలుకచేత నాకి ఆ జలమునే చప్పరించునుగాని పీల్చి త్రాగలేదు, అని లోకమందొక సామ్యము గలదు. పూర్వమందు చెప్పబడినట్టి సర్వజ్ఞులగు మహాపండితులు కేవలము తమపొట్టనుమాత్రమే నింపుకొనుటకై మాత్రమే అంతటను సంచరింపరు. కావున మనము వారి సన్నిధికేగి భగవద్గీతలందు చెప్పబడినయట్లు ప్రార్థనముచేయుటయు, సేవచేయుటయు అడుగదగినరీతిని అడుగుటయును గావించినచో యథార్థముతెలిసినవారు తప్పకవాటియథార్థము మనకు ఉపదేశించెదరు. దానిచే శ్లో॥ ధీరుడై శ్రమయనక ప్రయత్నించిన వానికి ప్రాప్తింపని వస్తు వొకటి కలదా? అనుటవలె అట్టివారిచే నాయా రామాయణ శ్లోకార్థభావముల తెలిసికొనవచ్చును. నేనా విధమున తెలిసి కొన్నవాటిలో నాకు తెలిసి జ్ఞాపక మున్నంతమాత్రమే చెప్పగను. చెప్పుచున్నాను, వినుడు.

ఈ లోకమందు శ్రీమద్వాల్మీకిరామాయణమను నాదికావ్యగ్రంథము మాత్రము తదితర సర్వసాధారణ పురాణేతిహాసాది గ్రంథముల వంటిది

శబ్దోనామ ద్రవ్యమితి మీమాంసకాః, గుణమితి నైయాయికాః వక్ష్యంతి. యథా తథావా భవతు. గ్రంథస్థ శ్లోకానాం తాత్పర్యార్థ నిర్ణయేతు- 1. శబ్దశక్తిః, 2 అర్థశక్తిః 3. లక్షణాశక్తిః, 4. వ్యంజక, 5. గౌణాది శక్తిరిత్యావా భాట్ట ప్రభాకరోక్త్యా న్యనుసృత్య 1. చక్రికాపత్తి, 2. అన్యోన్యాశ్రయాది దోషరహితం - అంతతః 1. రూఢ్యావా 2. ధ్వన్యావా 3. వ్యంజక, 4 ఉపచార, విధయావా. తత్తత్ప్రకరణేషు. ఉపక్రమోపసంహారాది భావ మనుసృత్య - వక్తవ్యమేవ. న తావన్మాత్రేణ॥ 1. అనుకార, 2. అపదేశ, 3. నిర్దేశ, 4. సంజ్ఞా, 5. ఇంగిత, 6. అవార్యాద్యభినయ భేదేనార్థభేదోజాయతే తత్రశబ్దానాం తత్ర తావతు శబ్దస్య కేవల సహకారమాత్ర ఏవోపయుజ్యతే - కింతు వ్యంజకత్వమేవ తత్ర శరణ్యాం భవతి.

తేషు లక్షణా న్యనేకాని సంతి. లక్షణానామ ఆరోపిత శబ్దవ్యాపారమేవ "సాంతరార్థ నిష్ఠ వ్యాపారఏవ - లక్షణా ఇత్యుక్తత్వాత్ । తత్క్రమమితిచే దుచ్యతే- 'విషం భుంక్ష్వ' ఇత్యుక్తశబ్దస్య శత్రుగృహే విషప్రాయ మన్నాదికం భుంక్ష్వ ఇత్యేవార్థః. తత్తు కేవల విషప్రాయ ఇత్యుక్తత్వాత్॥ నిషేధ స్యైవార్థః జహత్స్వార్థేతు స్వార్థం హిత్వా భావార్థ ఏవ గ్రాహ్యం॥ తద్యథా - గ్రామం నామ సంగీతశాస్త్రేతు స్వర సందోహే ఇత్యేవార్థః॥ తథైవ జహదజహత్స్వార్థేతు శ్లో॥ అంశభేద ముపాదాయ జహాతి న జహాతిచ శబ్దస్వార్థం.

కాదు. దానికి కారణ మేమన - శ్లో॥ ఈ రామాయణ మనునదంతయును కావ్యరూపమే యనియును - శ్లో॥ ఇది ఇకమీద కావ్యరచన మాచరించు కవులకు మార్గరూపమైన ఆధారమనియును అదివరకులేని కావ్యలక్షణలక్షిత మగు గ్రంథమని యుండుటవలన దీనిచే కావ్యాదర్శాది కావ్యగ్రంథము లన్నియును శ్రీమద్వాల్మీకిరామాయణాధారమున కల్పింపబడినవే యని తెలియుచున్నది. కావున సంపూర్ణ కావ్యశాస్త్రజ్ఞానము లేక తదితర శాస్త్ర ప్రావీణ్యబలముచే నెంతవారికైనను శ్రీమద్వాల్మీకిరామాయణార్థము చెప్పుటకు సాధ్యము కాదు.

సాధారణముగ శ్లోకము లన్నియును వేదాంగమందు చెప్పబడిన ఛందోక్త లక్షణలక్షిత వాక్యమయములే యగును. ఆ వాక్యములు కేవల శబ్దయుతములు. "శబ్దమన ద్రవ్యమని మీమాంసకులును - గుణమని నైయ్యాయికులు నందురు." అదెట్లయినను కానిండు. ఆ గ్రంథమందు గల శ్లోకములకు తాత్పర్యము నిర్ణయించుటకు (1) శబ్దశక్తి, (2) అర్థశక్తి (3) లక్షణాశక్తి, (4) వ్యంజక, (5) గౌణాదిశక్తి -రీతిని ఆయా సమయానుకూలముగా భాట్ట ప్రభాకరాది మీమాంసాకావ్యలక్షణ గ్రంథానుకూలమున (1) చక్రికాపత్తి, ( ) అన్యోన్యాశ్రయాది దోషరహితముగ - తుదకు (1) రూఢి, (2) ధ్వని (3) వ్యంజక, (4) ఉపచారాది విధముననైనను ఆయా ప్రకరణములందుగల ఉపక్రమోపసంహారాది భావముల ననుసరించి అచ్చట గల శబ్దములకర్థము చెప్పవలయును గాని కేవల శబ్దములకు మాత్రమే రామాయణమునందు అర్థము చెప్పగూడదు.

ఇంతమాత్రమే కాక - నింకను (1) అనుకారము, (2) అపదేశము, (3) నిర్దేశము, (4) సంజ్ఞా, (5) ఇంగితము, (6) అభావాద్యభినయభేదమువలన సహితము శబ్దముల కర్థభేదమేర్పడును. కావున నచ్చట కేవల శబ్దము సహకారమాత్రముగనే ఉపయోగపడును. తుదకు వ్యంజ

యది జహ దజహత్స్వార్థలక్షణ మిత్యుక్తత్వాత్॥ సింహో మాణవకః - అగ్ని రధీతే ఇత్యత్ర తదుపచార లక్షణేతి భాట్టమతే. ప్రాభాకరమతేతు - పదప్రయోగ రహితేనాపి వాక్యతాత్పర్యం యత్ర భవతి తదభిధా గౌణీత్యుక్తం॥ తద్ గౌణ లక్షణానామ వాక్య తాత్పర్య జ్ఞానానంతరమేవ పదప్రయోజనా జ్ఞానమేవ॥ వాక్యార్థో సత్క్రియామైవ-సవ్యాపారో వ్యంజనం భవే దిత్యుక్తత్వాత్॥ శ్లో॥ అర్థోఽపి వ్యంజక స్తత్ర సహకారితయా మతః॥ ఇత్యుక్తత్వాచ్చ॥ జీవనం-ప్రాణం - జలం బాడబః (వాలినం ప్రతి) తారాపతిః ఇతి వత్ ... కుపితో గరుడధ్వజః - ఇతి వాక్యస్య దేవాలయ ధ్వజ స్తంభే శ్రీమహావిష్ణౌ చ తాత్పర్యత్వాత్. తస్మాదర్థ శక్తి మూలక ధ్వన్యర్థే శబ్దస్య కేవల సహకారమాత్రమే వోపయుజ్యతే॥ శ్లో॥ వక్తృబోద్ధవ్య వాక్యానాం వాక్య వాచ్యార్థ సన్నిధేః। ప్రస్తావదేశ కాలాదేర్వైశిష్ట్యాది ప్రభాజుషాం॥ ఇత్యుక్తత్వాత్॥ తత్ర శబ్దస్తు కేవల సహకారమాత్రమేవేతి వ్యజ్యతే। తథాచ వ్యంజకమేవ వినా శబ్దస్పర్శం ప్రత్యక్షాది ప్రమాణ ప్రోక్తాదీనాం వ్యంజకత్వమేవ శరణ్యం భవతీతి కావ్యప్రకాశకాకారేణైవోక్తం। తస్మాదత్ర శ్రీమద్వాల్మీకిరామాయణేతు ఏతదర్థ స్వరూపదర్శనార్థమేవ విపరీతార్థబోధక పదవాక్య ప్రయోగాన్యపి దృశ్యంతే। తత్ర తత్ర కుత్రచి ల్లింగభేదేనోక్తాపి నార్థభేదః. తద్యథా ఇతిచేత్ - మిత్రం దృశ్యతాం. మిత్రో దృశ్యత. సా నాసికా- సఘ్రాణ

కత్వమే శరణ్య మగును, అందు లక్షణలును అనేకవిధములు కలవు, లక్షణ యనగా ఆరోపింపబడిన శబ్దార్థవ్యాపారమే యగును. అదెట్లందురా వినుడు. అచ్చటగల శబ్దములకు ప్రకరణమునకు తగిన అంతరార్థము నిరూపించి చెప్పుటకే 'లక్షణ'యని పేరు, అవియుండుటవలన. అదెట్లుండు నన - పిలువబడి శత్రువి యింట భుజించుటకు వెళ్ళువానిని గూర్చి ఆతని మిత్రుడు - 'పొమ్ము, విషము తినుము' - అని చెప్పబడిన శబ్దమునకు "విషమని" అర్థము కాదు, మరేదన - శత్రునియింట భోజనము విష ప్రాయమగుటవలన నచ్చట భుజింపకు మనియే యర్థము. ఇదియే జహల్లక్షణ. జహల్లక్షణయందు స్వార్థమును వదలి అచ్చటగల భావార్థమును మాత్రమే గ్రహించుట యని యుండుటవలన, దాని కింకొక నిదర్శనము. "గ్రామము" అను శబ్దమునకు సంగీతశాస్త్రమందు స్వరసందోహమందే తాత్పర్యము గాని 'ఊరు' అని అర్థము కాదు.

ఇక "జహదజహల్లక్షణ" యింతకంటె నాశ్చర్యము. వినుడు శ్లో॥ శబ్దమందు అంశభేదములు కల్పించి - దానిలో నొకటి స్వీకరించి - మరొకటిని వదలుటకు (విడిచీ విడువని) జహదజహల్లక్షణ యని యుండుట వలన. అదెట్లన - మాశిష్యుడు సింహము - అగ్ని వేదము చదువుచున్నా డను శబ్దములకు "మాశిష్యుడు మంచి పరాక్రమము కలవాడు. అగ్ని యను నా పుత్రు డధ్యయనము చేయుచున్నా" డని మాత్రమే అర్థము. ఇది భాట్టమతము. ఇక ప్రాభాకరమతమందు కేవలాశ్చర్యము. అదేదందురా? వినుడు. పదప్రయోగము లేకున్నను ఆ వాక్యమునకు తాత్పర్యము, ఆ ప్రకరణ మనుసరించి చెప్పుటకు "గౌణి" యను లక్షణ మని కలదు. అనగా గౌణలక్షణమందు మొదలా శ్లోకమందుగల వాక్య తాత్పర్యమునుతెలిసికొని తదనంతరమందు ఆ వాక్యమందు మరల శబ్దములకు యేదోవిధమున నర్థమును చెప్పుట. దీనికే వ్యంజనాలక్షణ మనియును

పేరు. సూ॥ వాక్యార్థమును ప్రధానముగ జేసికొని పదముల కర్థమును చెప్పు వ్యాపారమునకే "వ్యంజన" మని యుండుటవలన నచ్చట గల శబ్దములకు కేవల వాక్యములకు సహకారముగ మాత్రమే అర్థము గ్రహించుటకే "వ్యంజన" యను లక్షణమని యుండుటవలన ప్రకరణవాక్యార్థమే గ్రాహ్యము. అదెట్లందురా? వినుడు. 1. జీవన, 2. ప్రాణము. 3. జలము 4. (వాలిని గూర్చి) తారాపతి యనుటవలె. ఇంకను చెప్పబడుచున్నది. "కుపితో గరుడధ్వజః" అనుచోట దేవాలయ ధ్వజస్తంభమునకును, విష్ణుదేవునకును అర్థము కావచ్చును గదా। కావున అర్థశక్తి మూలకమగు ధ్వన్యర్థము చెప్పునప్పుడు శబ్దము కేవల సహకారమాత్రముగనే ఉపయోగించును గాని ప్రధానము కాదు. కావుననే "శ్లో॥ వక్తృచేత బోధింపబడు వాక్యములకు - ప్రకరణ, ప్రస్తావన, దేశ, కాల, ఉపక్రమోపసంహారాదులందే ముఖ్య తాత్పర్యము లగుటయే విశేషమని చెప్పబడుట వలన నచ్చట శబ్దములు కేవల సహకారమాత్రములే యగును. అని తెలియవలెను.

కావ్యప్రకాశికాగ్రంథకారు లీ క్రిందివిధమున నీ విషయము స్పష్టముగ శాసించిరి. అచ్చట శబ్దస్పర్శము నిమిత్తమై వ్యంజకత్వమే శరణ్యమని. కావున వాల్మీకిరామాయణ మాదికావ్య మగుటవలన నీ చెప్పబడిన లక్షణములేకాక ఇంక ననేక కావ్యాది లక్షణముల బోధించుటకై అచ్చటచ్చట శబ్దవ్యతిరేకార్థ వ్యంజకత్వాది లక్షణార్థము లిటు లుండునని నిరూపించుటకై ముఖ్యఘట్టములందు కొన్ని శ్లోకములు ఇటుల చెప్పబడినవి. అవన్నియును కావ్యలక్షణములని గ్రహించి అర్థముచెప్పవలయును. ఇంతమాత్రమే కాక శ్రీమద్వాల్మీకిరామాయణము వేదలక్షణ మగుటచేత పడాగమ రహితముగను, లింగభేదముచేతను చెప్పబడును. అటుల చెప్ప

ఇత్యాదినా. కుత్రచిత్ - స్వరభేదేనాపి అర్థభేదో భవతి తద్యథా ఇతిచే దుక్తం కిల. శ్రుతిష్వేవ శ్రు॥ యదబ్రవీత్స్వాహేంద్ర శత్రుర్వర్ధస్వేతి తస్మాదస్యేంద్ర శ్శత్రు ర భవదభవత్॥ ఇతి తత్రస్థ ఇకారస్య ఉదాత్తత్వే బహువ్రీహ్యర్థోఽభవదితి॥

తథాచే ద్వ్యంజనా ద్వ్యాపారాయత్తార్థః కథ మితి చే దుచ్యతే. శ్రుణుధ్వం. శ్రీరామచంద్రమహిమాప్రస్తావే శ్లో॥ అత్యర్జున యశోరాశిః కృత సంరక్తతర్పణః। ఏకవీరోఽప తాపశ్చ రామో జయతి రాజఘ్నః॥ ఇతి పరశురామప్రతీతి ప్రస్తావ శ్లోకస్యాపి శ్రీరామచంద్రపరత్వేన వ్యంజనా వ్యాపృత్యా అర్థో ఉచ్యతే॥ కేవల సంయోగప్రకరణాది వశేనైవ॥ తథాహి. అత్యర్జున యశోరాశిః = శ్రీరామచంద్రస్తు అతిధవళయశోరాశి రిత్యర్థః (యశోరాశి ర్యస్య యశః ఇతి విగ్రహః) కృతసంరక్తతర్పణః = సంరక్తానాం స్వస్మిన్ భక్తానాం సమనుగ్రహం తర్పణం ప్రదానం యేన కృతస్స ఏవ శ్రీరామచంద్ర ఇత్యర్థః (తత్ర సమ్యక్త్వం యథా శాస్త్ర మిత్యర్థః ఏకవీరః = ఏకే ముఖ్యాన్యే కేవలా ఇత్యుక్తత్వాత్। జగదేకవీర శ్రీరామో ఏకఏవ నాన్య ఇత్యర్థః. పరశురామేణ రాజఘ్నత్వే విశేషానుతాపః పరదుఃఖాఽసహనత్వమేవ శ్రీరామస్య లక్షణం కిల. తథావిధ శ్రీరామో

నను అర్థభేదము లేదనియే గ్రహింపవలయును. అదెట్లన "మిత్రం దృశ్యతాం - మిత్రో దృశ్యత - సా నాసికా - సఘూర్ణః" అనువిధమున-
కాని మఱికొన్నిచోట్ల స్వరభేదము చెతనే అర్థభేదమగును. అదెట్లన "శ్రు॥ వృత్రాసురుని జనింపజేయుటకు హోమముగావించు నప్పుడు మహర్షులు "ఇంద్రశత్రుడా। ఉద్భవింపు" మని మంత్రము చెప్పిరి. కాని అచ్చట ఇకారము ఉదాత్త స్వరముచే చెప్పుటవలన "ఇంద్రుడే శత్రువు గలవాడవు కమ్మని" బహువ్రీహి అర్థము యేర్పడెనని యుండుటవలన. ఇదంతయును సరియేకాని అట్టి వ్యంజనాది వ్యాపారాయత్తమగు శ్లోకశబ్దార్థ మెటులుండునో చెప్పుదంచురా? వినుడు.

లక్షణగ్రంథములందే ఆ విషయముకలదు. శ్రీరామచంద్రమహిమా ప్రస్తావన యందు- "శ్లో॥ అత్యర్జున యశోరాశిఃకృతసంరక్తతర్పణః। ఏకవీరోఽవతాద్వశ్చ రామో జయతి రాజఘః॥ అను శ్లోకమందు కార్తవీర్యార్జునుని సహితము రాజులతోపాటు చంపిన యశోరాశియు తనతండ్రిని చంపిన క్రోధముచే రాజులను వధించి ఆ రక్తముచేతనే పితరులకు తర్పణము కావించిన ఏకవీరుడగు పరశురాముడు ప్రకాశించుచున్నా డనుటకు కేవల సంయోగ వ్యంజనావ్యాపారార్థమున శ్రీరామచంద్రునియం దా శ్లోకార్థము చెప్పబడెను. అదెట్లందురా? వినుడు, "అత్యర్జున యశోరాశిః= ధవళకాంతిని మించిన స్వచ్ఛమగు యశస్సుగలవా డా శ్రీరామచంద్రుడు (రాశీభూతమైన యశస్సుకే యశోరాశి యని పేరు) కృత సరక్త తర్పణః = సంరక్తులగు తనయం దత్యంతానురక్త భక్తులకు కామితార్థము లొసగి వారలను తృప్తిపరచువాడు శ్రీరామచంద్రుడు (ఇచట రక్తపదమే చాలును గదా! "సం" అను ఉపసర్గ యేలనన) సమ్యక్-బాగుగ శాస్త్రోక్త విధమున వారిని యథాక్రతున్యాయమున పాలించువారని యర్థము. రాజఘః (కృత, అనుతాపః సాధిరాజ లందరను పరశురామునిచే విహతు

రాజతి - శరజతే క్వేవేక్వర్థః॥ వక్తవ్యః తత్ప్రశంసా ప్రకరణ మధ్యస్థ వచనత్వాత్. తస్మాత్ శ్రీరామాయణార్థ ప్రవచన శాస్త్రిభిర్యేణం కావ్యరత్న పాండిత్య పరిశీలనార్థమేవ తత్ర తత్రైవద్విధయోక్తవన్ తథాత్వాత్ తత్రైవం వక్తవ్యం -

తథాహి- అత్రత్య మృగశబ్దస్య న కేవల కురంగ నామక పశు రిత్యర్థః. కింతు- మృగ్యతే మునివరైరితి మృగ ఇత్యుక్తత్వాత్. మృగతిచెమణే ఇతి ధాతోశ్చ కేవల కంద మూల ఇత్యేవార్థః. తత్కంద నామాక్షరవివరణార్థేతు మదన పాలనిఘంటుగ్రంథే తత్రైవ శబ్దకౌస్తుభాఖ్య నిఘంటుగ్రంథే చ "శ్లో॥ మృగః పశౌ కురంగేచ గజేచ గజకందకే॥" ఇతి సుస్పష్టతయా చోక్తత్వాత్. గజకంద ఇత్యేవార్థః. సత్యం తథాచేత్ - తత్రైవ మృగశబ్దమనుసృత్య సువ్యక్తతయోక్త వరాహ మృశ్య పృషతి మహారురు మితి పశుపర్యాయ శబ్దోక్త్యా ప్రతిపాదితానాం వాక్యానా మపి కోవా ధ్వన్యర్థ ఇతిచే దుచ్యతే వరాహోనామ- వరం=శ్రేష్ఠం హానసీతి వరాహః। తథాచ- హాన హింసా గత్యోః ఇతి ధాతోః తత్కంద స్యాతి స్థూలత్వాత్. తత్రైకదేశం భిత్వైవానీత మేధ్యద్రవ్యరూపం. న మునయః సంచితం కుర్వంతి. తదహార్యోపయోగ మాత్ర మేవ స్వీకుర్వంతి (ఇదానీం బారాబరుస) ఇత్యుక్త కంద

లయి రసు పరిణామముచే నాతని సహితము జయించి జగదేకవీరుడని ప్రఖ్యాతి చెందిన సాక్షాత్ శ్రీరామచంద్రుడు ప్రకాశించుచున్నాడని అర్థము. (శ్రీరాముని స్తుతించు ప్రకరణమందా శ్లోక ముండుటచే) ఇటుల నర్థము. చెప్పుటవంటిదే ఆ లక్షణ యగును.

కావున శ్రీమ ద్వాల్మీకిరామాయణార్థము చెప్పెడి శాస్త్రివర్యులకు గల కావ్యాలంకార పాండిత్యము పరిశీలించుటకై శ్రీమ ద్వాల్మీకి మహర్షిచే శ్రీమ ద్వాల్మీకిరామాయణమందు దాయా శాస్త్ర నియమముల ననుసరించి ఆ విధమున చెప్పబడినవి. కావున నా శ్లోకముల కిటు లర్థము చెప్ప వలయును. వినుడు,

అచ్చట చెప్పబడిన మృగశబ్దమును స్ఫురింపజేయు శబ్దమునకు కేవలం లేడి మొదలగు పశువని అర్థమేమాత్రమును కాదు. మరేదందురా? వినుడు. మునివరులచే నాహారార్థమై వెదుకబడు పదార్థమునకు మృగమని ధాతువిఘంటు శాస్త్రములందు చెప్పబడియుండుటవలనను (మృగతి చెపడే) అనగా వెతుకబడుదానికి మృగమని పేరను ధాత్వర్థమువలనను ఆమృగ శబ్దమునకు కేవలం కందమూలమనియే అర్థము. అట్టి కందమునకు పేరు మేమనిన వర్ణాది వివరణము శబ్దకౌస్తుభరత్నాకర మందును మదనపాల విఘంటు గ్రంథమందును, శబ్దకౌస్తుభరత్నాకర విఘంటు గ్రంథమందు " శ్లో॥ మృగమన లేడికినీ పశువుకును, గజ...నకును, గజకంద మునకును అర్థమని సుస్పష్టముగ చెప్పబడియుండుట వలన - అది గజకందమను కేవలం వన్యమూలమనియే అర్థము. మరల పూర్వపక్షశాస్త్రి పలుకుచున్నాడు: సత్యము. అదిమాత్రము గజకంద మయినచో ఆ మృగశబ్ద మనుసరించి చెప్పబడిన 1. వరాహ, 2. ఋశ్య, 3. పృషత, 4. రురువను మృగస్ఫోరణ వాక్యములకు ధ్వన్యర్థ మేమందురా? చెప్పెదను వినుడు. అని సిద్ధాంతి చెప్పు చున్నాడు. 1. వరాహ మనగా వరం = శ్రేష్ఠమయినదనియును హనతి= యనగా "భేదించుట- హింసించుట; ప్రయాణము చేయుట" అని ధా

మూల ఇత్యేవార్థః మేదినీకోశేऽపి 505పుటే "శ్లో॥ వరాహ స్సూకరే విష్ణౌ మానభేదే(?)ము స్తయోః॥ ఇత్యు క్తత్వాచ్చ. తథాచ ద్వితీయస్తు ఋశ్యంనామ ఇయ త్తి ఎనంతి,తి ఋశ్యం ఇత్యు క్తత్వాత్- తత్కందస్తు తద్వదేవ లభ్యతే. నేతరత్రే త్యర్థః. అన్యచ్చ పృష ఇత్యత్రాపి పృషతాః బిందవః- ఇత్యు క్తత్వాత్. తత్కందేతు తత్రతత్ర వర్ణాంతర లాంఛనాని విద్యంతే. తత్కంద ఏవేతి మహారురు మిత్యత్రాపి మహాంతం రుతం శబ్దం కరోతీతి మహారురు మిత్యు క్తత్వాత్. తత్కం దస్తు (ఛేదనకాలే ఫెళ ఫెళేతి పెండలాఖ్య కందవత్) శబ్ద ముత్పద్యత ఏవేతి. తథాచ- తథావిధ కందచతుష్టయ మపి స్వనిక టేఏవ పూర్వం దశరథాద త ఖనిత్ర చర్మావృత పిటక ద్వయసాధనే విద్యమానత్వాత్. తత్ర నిక్షిప్యానీయ కాష్ఠా గ్నినా తప్తం కృత్వా హుత్వాచ దినత్రయా పారణ్య భోజ నాభావాత్. అత్యాతురేణ భుక్తవంతా విత్యేవార్థః అతఏవ వాల్మీకిరామాయణేపశుత్వస్ఫురణత్వేపి న తత్రపశుప్రసక్తిః, మాంసప్రసక్తిశ్చ తథావిధ కందమూల భక్షణం కృత్వా సాయంసమయత్వా న్నిద్రార్థం తేత్రయః వృక్షమూల ముపా శ్రితా నిద్రితా శ్చేవేత్యర్థః॥

అత ఏవాऽధ్యాత్మరామాయణే ప్యేవం తద్ఘటేఏవ 6వ సర్గే, 27వ శ్లో॥ తత్ర మేధ్యం మృగం హత్వా పక్త్వా

త్వర్థ ముండుటవలన దాని నొకమూల ఛేదించి తేవలసినదేగాని పూర్తిగా తెచ్చుట కలని కాదు. మనవలె మునులు రేపటికి నిల్వచేయరు. ఆనాటి కెంత యుపయోగమో అంతే తెత్తురు. ప్రస్తుతము దట్టి కందము (బారా దుప్ప) అని పన్నెండేండ్లు ఛేదించిన గాని ఆ గడ్డ పూర్తిగా ఛేదింప వీలు లేనిది అనవులయందు కలదని యోగులు చెప్పెదరు. అదియు నట్టిదియే యగుననిఅర్థము, కావుననే మేదినీకోశమందు 605 పేజిలో "వరాహమన- పంది యనియును, శ్రీ మహావిష్ణుదేవుడనియును, ఒక సంఖ్యయనియును, కొండగడ్డ యనియు నర్థమని కలదు. కావున నది కందమూలమేగాని పంది గాదు. 2, ఋశ్యమన అది ఆ వనమందే యుండునది యనియును, 3. వృషత మన బిందువులు గాన ఆ కందమున కచ్చటచ్చట ఇతరవర్ణ మయిన మచ్చ లుండుననియును. 4. మహారురువన దానిని ఛేదించునపుడు మన మెరిగిన పెంకులవలె పెళపెళ యను శబ్దము కలుగుననియును, అర్థము. అట్టి పవిత్రములయిన కందమూలముల నాల్గింటిని తమవద్ద నంతకుపూర్వము దొరకు దొషగిన త్రివ్వుకోలయు, జింకచర్మ మడుగున పొదిగిన బుట్టయు నుండుటవలన వాటి నా బుట్టయం దుంచుకొని తెచ్చి కాష్ఠాగ్నిచే కాల్చి హోమాదిక మొనరించి మూడుదినముల నుండియు నాహారములేనివా రగుటచే వారు వాటి నత్యాతురతచే భుజించిరని మాత్రమె అర్థము. కావుననే శ్రీమ ద్వాల్మీకిరామాయణమందు పశువని స్ఫురించు శబ్దము మాత్రమే కలదు గాని, అచ్చట మాంస మను శబ్దము లేనేలేదు, అట్టి పవిత్రకందమూలములను వారు భుజించి సాయంకాల మగుటచే నిద్రించుట కచ్చటగల వృక్షమూలము చేరి నిద్రించిరని మాత్రమే అచ్చటి శ్లోకార్థము, కావుననే అధ్యాత్మరామాయణమందును ఈ ఘట్ట మందు 6 వ సర్గలోని 27 శ్లోకమం దీ విధమున శ్లో॥ అచ్చట వారు పవిత్రమైన నా (మృగమును) కందమును ఛేదించి తెచ్చి కాష్ఠాగ్నిచే పక్వము గావించి హోమాదుల నాచరించి భుజించి వృక్షమూలమున

హుత్వాచ తే త్రయః । భుక్త్వా వృక్షతలే సుప్త్వా సుఖమా వసతాం నిశాం॥ ఇతి వాల్మీకిరామాయణేపి స్థలాంతరోక్త పక్వహోమాదిక మపి 'గ్రామం గచ్ఛన్ తృణాం స్పృశేతి' గుణోపసంహారరూపేణ తదీయ కృత్యం వివృతవ్యా. అత్రోక్త వస్తుచతుష్టయమపి కందమూల ద్రవ్యమేవేతి విజ్ఞానార్థ మత్ర మృగ ఇత్యేకవచనేనోక్తం తద్గ్రాహ్యమేవ భవతి-కుత ఇతిచేత్- శ్రీరామచంద్రస్తు పాకయాజిత్వాత్ ।వినాలక్ష్మణ వత్స్వయం పత్నీసహితత్వాచ్చ । వైశ్వదేవస్యావశ్యకత్వాచ్చ । పక్వాన్న కందమూల ఫల జలైరపి శాస్త్రోక్త్యా వైశ్వదేవ నిర్వహణస్యావశ్యకత్వాచ్చ. పునశ్చ వైశ్వదేవార్థం

శయనించి ఆ రాత్రిని సుఖముగా గడపిరి. అని వాల్మీకిరామాయణ మందే ప్రదేశాంతరమందు చెప్పబడిన "పక్వహోమాదులను" అచ్చట "గ్రామమునకు వెళ్ళుచు మధ్య తృణము స్పృశించె ననుటవలె గుణోప సంహారరూపమున వా రాచరించిన కృత్యమును వివరించెను. వాల్మీకిరామా యణమందు నాల్గని మృగపర్యాయశబ్దముచే చెప్పినవన్నియును కందములే యగుటవలన నిచ్చట మృగ (కంద) మని ఏకవచనముచే చెప్పబడెను.

అట్లేల హోమ మాచరించి రనినచో చెప్పుచున్నాము. వినుడు. శ్రీరామచంద్రుడు వైశ్వదేవ మాచరించిన పాకయాజి యగుటవలనను అదియునుగాక లక్ష్మణుడు ఒంటరిగా వచ్చెనుగాన నాతనికి వైశ్వదేవ మంతగా పనిలేదు. కేవలం మంత్రపఠనము మాత్రమే చాలును. శ్రీరామ చంద్రు డటుల కాక భార్యాసహితు డగుటవలన వైశ్వదేవ మాచరించ వలసినదే. కాని వైశ్వదేవము కేవల పక్వాన్నముచేతనేకాక కందమూల

న మాంసద్రవ్యాన్నర్పవిధానాచ్చ - తత్ర శ్రీరామస్తు హుత శేషకందమూలాదిక మేవ స్వీకృతవానేవేతి న మాంసభక్షణం కృతవా నిత్యేవ సిద్ధాంతః॥

ఇత్యేత త్సిద్ధాంత విపరీతార్థ మత్రోక్తం చేత్ - తత్ప రేహ్ని ప్రాతః కాలే శ్రీరామచంద్రోపి సతీసోదరసమేతో భరద్వాజాశ్రమం ప్రవిశ్య, తం మునిం ప్రతి - సత్యసంధ శ్రీరామ ఏవ "శ్లో॥ ధర్మమేవాచరిష్యామః కందమూలఫలాశినః॥" ఇతి విస్పష్టం కంఠరవేణ వక్తుం న శక్యతే ఖలు? అతః - పూర్వోత్తరవచన విరోధాత్. మృగాది పర్యాయశబ్దైరుక్త కేవల కందమూలాన్యేవ శ్రీరామో భక్షితవానితి। తత్ర పశుమాంస శబ్దప్రసక్తి రేవ నాస్తీతి శ్రీమద్వాల్మీకిరామాయణస్యేతి సిద్ధాంతః. నన్వేతచ్ఛ్లోకస్థ మృగశబ్దస్య తదితర వరాహాదిశబ్దానామపి వినా పశుత్వం కేవల కందమూలపరా ఏవేత్యుక్తం చేదపి పునస్తత్రైవాయోధ్యాకాండే త్వయోధ్యా నిర్గమన మారభ్య పంచమేహ్ని శ్రీమద్వాల్మీక్యాశ్రమరూప చిత్రకూటాశ్రమ సమీపే శ్రీమద్వాల్మీక్యాజ్ఞయా స్వీయా వాసార్థం నిర్మిత నూతన పర్ణశాలా బలిప్రదానార్థ ద్రవ్యసంచయేతు లక్ష్మణం ప్రతి శ్రీరామేణైవోక్తం 56 సర్గే, 20 శ్లో॥ ఐణేయం మాంస మాహృత్య శాలాం యక్ష్యామహే వయం మృగం హత్వానయ క్షిప్రం లక్ష్మణేహ శుభేక్షణే త్యుక్త శ్లోకస్య తదనుపదమేవ 26వ శ్లోకే తద్బలిప్రదానార్థ మానీత శ్రీరామేణోక్త లక్ష్మణే

జలాదులచే నయినను చేయవచ్చునని శాస్త్రములందు చెప్పబడిన నిర్ణయ ప్రకారమున నైనను, వైశ్వదేవమునకు మాంసము పనికిరాదని శాస్త్రనిషేధ ముండుటవలన నచ్చట శ్రీరామచంద్రుడు అన్నాభావమగుటచే కేవలం కందమూలాదులచేతనే వైశ్వదేవ మాచరించి ఆ యజ్ఞశిష్టామృతమునే భుజించెను గాని మాంస మేమాత్రమును భక్షింపలేదనియే సిద్ధాంతము. ఇట్టి సిద్ధాంతమునకు విపరీతార్థ మిచ్చటచెప్పినచో ఆ మరునాడుదయమున శ్రీరామచంద్రుడు సతీసోదరసమేతుడై భరద్వాజాశ్రమమును ప్రవేశించి యా మహర్షితో నా సత్యసంధుడగు శ్రీరామచంద్రుడే స్వయముగ "శ్లో॥ మే మీ అరణ్యవాసకాలమున కేవలకందమూలములమాత్రమే భుజించు ధర్మమునె ఆచరించుచున్నా" మని సుస్పష్టకంఠరవముతో చెప్పుటకు వీలులేదు గదా। కావున మొదట కౌసల్యతోడను ఇప్పుడు సాక్షాద్భరద్వాజునితో చెప్పబడిన పూర్వోత్తర వచనవిరోధము లేనివిధమున నా మధ్యన గల మృగాది పర్యాయ శబ్దములకు కేవల కందమూలములను మాత్రమే భక్షించెననియును అచ్చట పశుమాంస శబ్దప్రసక్తియే లేదనియును శ్రీమద్వాల్మీకిరామాయణసిద్ధాంత మగును. మరల పూర్వపక్షశాస్త్రి శంకించుచున్నాడు.

ఇటుల నీ విధమున నిచ్చట గల మృగ వరాహాది శబ్దములకు పశువని అర్థము కాదనియును, అవి కేవల కందమూలములే యగునని అర్థము చెప్పినను మరల నయోధ్యాకాండమునందే అయోధ్యను విడచి వచ్చిన యైదవరోజున శ్రీమద్వాల్మీక్యాశ్రమ మగు చిత్రకూటాశ్రమ సమీపమున శ్రీమద్వాల్మీకిమహర్షియాజ్ఞచే తాము నివసించుటకై నిర్మించిన నూతన పర్ణశాలాబలిప్రదానార్థ ద్రవ్యముల సేకరించు సమయమున సాక్షాచ్ఛ్రీరామచంద్రుడే లక్ష్మణుని గూర్చి 56 సర్గయందు 26 వ శ్లోకమున నిట్లు పలికెను. శ్లో॥ ఐణేయమాంసమును తెచ్చి దానిచేతనే ఈ పర్ణశాలా బలిప్రదానము గావింతము. గాన శుభమైన ఆలోచన గల లక్ష్మణా। నీవు శీఘ్రముగ మృగమును సంహరించి తెమ్ము" అని చెప్పబడిన వచనమునకును, దాని వెంటనే గల 26 వ శ్లోకమున ఆ ప్రకారముగా శ్రీరామ

నానీత ద్రవ్యవివరణేతు "శ్లో॥ సలక్ష్మణః కృష్ణమృగం హత్వా మేధ్యం ప్రతాపవాన్" ఇత్యుక్తవచనస్యచ తదనంతర లక్ష్మణకృత్యే తస్మిన్నేవశ్లోకే -"అథ చిక్షేప సౌమిత్రిస్సమిద్ధే జాతవేదసి తత్తు పక్వం సమాజ్ఞాయ "నిష్టప్తం ఛిన్నశోణితం" ఇత్యుక్త శ్లోకస్థ ఛిన్నశోణితమితి శబ్దస్యచ తదనంతరం 56 సర్గే, 28 వ శ్లోకేతు లక్ష్మణః శ్రీరామంప్రతి తన్మృగమానీయ స్వకృత్య నివేదనే "శ్లో॥ అయం కృష్ణస్సమస్తాంగ శ్శృతః కృష్ణమృగో మయా। దేవతాం దేవసంకాశ యజస్వ కుశలోహ్యసి॥" ఇత్యుక్త శ్లోకస్థ సమస్తాంగ పదస్యాపి- కేవల పశుత్వలక్షణ లక్షిత తన్మృగశబ్దస్యాపి కేవల కందమూలాఖ్య ద్రవ్యమేనేతి వక్తుం న కేనాపి శక్యతే. అథవా భవానపి పశ్చాత్ మృగమాంసాదికమానీయ తత్తు కేవల వైశ్వదేవ విష్ణ్వాది పంచదేవతా పూజనార్థముపయుజ్య తద్విహాయ శ్రీరామస్తు కేవల కందమూలాదికమేవ భక్షితవానితి వక్తుం నోచితం।ధర్మశాస్త్రే తత్తు వైశ్వదేవార్థం న మాంస ముపయుజ్యతేతి వైశ్వదేవ దేవతా నివేదితాన్నమేవ భోక్తవ్యమితి నిరూపణాత్। యద్వా పునశ్చాత్ర వినా కృష్ణమృగం తదితర కందమూల ఫలానయన తద్భోజన వచనప్రసక్తే రభావాచ్చ। యథార్థతః తత్ర వనవాసే శ్రీరామోపి మాంసభక్షణంకృతవానేవేతి వక్తవ్యం కిల ? అత్ర భవతా కి ముచ్యతే ? ఇతి పృష్టే. సిద్ధాంతినాపి కించి త్పూర్వచోద్యం క్రియతే।

చంద్రుడు చెప్పగా లక్ష్మణుడు తెచ్చిన ద్రవ్యవివరణమందు శ్లో॥ ఆ ప్రకార మా లక్ష్మణుడు ప్రతాపవంతుడుగాన పవిత్రమగు నా కృష్ణమృగమును ఛేదించి తెచ్చి" యను వచనమునకును- మరల నా శ్లోకమందే ఆ శ్లోకశేషార్థమందు "శ్లో॥ ఆ మృగమును సమిద్ధాగ్నియందుంచి దాని యందుగల శోణితమంతయు ఇంకిన పిమ్మట నది పక్వమైనదని తెలిసి కొని" అని చెప్పబడిన శ్లోకమందు గల "ఛిన్న శోణితం" అను శబ్దమునకును, తదనంతరము నా శ్లోకము వెంటనే గల 56 సర్గ, 28 వ శ్లోకమందు - లక్ష్మణు డా మృగమును తెచ్చి శ్రీరామచంద్రునకు జూపి తాను జేసిన ఘనకార్యమును చెప్పుచు "శ్లో॥ ఈ నల్లగ కనుపడెడి సమస్తాంగమగు కృష్ణమృగము నాచే నగ్నిపక్వము గావింపబడినది. తాము సాక్షాద్దేవతుల్యులు. గావున మీకంతయును తెలియును. దీనిచే దేవతలను యజింపు" డనెడి శ్లోకమందు గల సమస్తాంగమని కేవల పశుత్వలక్షణములచే చెప్పబడిన మృగశబ్దము మొదలుగా గల వాక్యములకు కేవల కందమూలములని చెప్పుట కెవ్వరికినీ శక్యము కాదు. లేక మీరు స్వసిద్ధాంతము నిలుపుకొనుటకై - అది మృగమే యగుగాక. అయిననేమి? దానిచే వైశ్వదేవ పంచదేవతాపూజా వైశ్వదేవ్యాదిక మొనరించి వర్ణశాలాశాంతి గావించి తాము మాత్రము మది భుజింపక దానిని వదలి కేవల కందమూలములే భుజించెనని చెప్పుటకును వీలులేదు. ఏలయన వైశ్వదేవమునకు మాంసద్రవ్యము పనికిరాదనియును, వైశ్వదేవ దేవతా నివేదితాన్నశేషమే తాము భుజింపవలయునని మీ రిదివరకు చెప్పిన ధర్మశాస్త్ర నియమ ముండుటవలనను, లేక నచ్చట నీ కృష్ణమృగము గాక తదితర కందమూల ఫలములు తెప్పించియు నవి మాత్రమే భుజించుటయు నను వచనప్రసక్తియే లేకపోవుటవలన అచ్చట యథార్థముగ శ్రీరామచంద్రుడుసహితము మాంసభక్షణ మాచరించె ననియే చెప్పవలయును గదా। ఈ విషయమునకు మీ రేమి సమాధానము చెప్పగలరు? అని పూర్వపక్షశాస్త్రి ప్రశ్నింప సిద్ధాంతి దానికి ప్రత్యాఖ్యానముగ ని విధమున సమాధానము చెప్పుచున్నాడు.

అయి భోః! పూర్వపక్ష రామాయణ శాస్త్రివర్య! భవానపి పండితఏవఖలు! తత్రాపి శాస్త్రీయ పూర్వాచార పరాయణశ్చ శ్రీమద్వాల్మీకిరామాయణ స్వరూపవిజ్ఞాన తత్వజ్ఞఏవ తస్మాత్త్వాహం త్విదానీమేవ తత్ర సమన్వయం కథమితి భవంతమేవ పృచ్ఛామి॥ ఉపక్రమోపసంహారాది విరోధేన తన్మధ్యస్థ పక్షమాంసస్ఫురణ వచనానాం యథా తథావా యోగ గౌణ రూఢ్యావా తదర్థం వక్తవ్య మితి ఖలు శాస్త్రనిర్ణయః। గౌణప్రయోగేతు కూలం పిపతిషదిత్యపి వక్తు ముచితఏవ। అగ్నితప్తాయఃఖండేన దహనమాసీ దిత్యుక్తమపి అయఃఖండాశ్రిత అగ్నినైవ దహన మాసీదతి. నాయఃఖండేనేతి వక్తుముచితఏవ॥ ఇత్యాది గౌణశాస్త్ర నిర్ణయ ప్రకారేణ సమన్వయార్థం వదధ్వం అహమపి శ్రుత్వా ఆనందమగ్నో భవామి. ఇత్యుక్తే సిద్ధాంతినా॥ పూర్వపక్షశాస్త్రిణా నమస్కారపూర్వకం ఏవం సమాధీయతే॥ యథాహ - తథా వక్తుం నాహం సమర్థః। కింతు- కేవల పూర్వపక్షమాత్రమేవ కర్తుం శక్నోమీత్యుక్తే తత్సిద్ధాంతినా ఆక్షిప్యతే - త దేతద్వచన మసాంప్రదాయం న శాస్త్రీయ వాదమర్యాదా। యస్తు స్వయంకృత పూర్వపక్షం సిద్ధాంతీకర్తుం సమర్థో భవతి - స ఏవ పూర్వపక్షకరణాధికారీ నోచే త్తూష్ణీం స్థాతవ్యఏవ కిల త దనాదృత్య కేవల జల్ప వితండత్వేన పూర్వపక్షమాత్రం కృతంచేత్ కేనవా॥ కేవల శాస్త్రమర్యాదాజ్ఞేన సిద్ధాంతినా సమాధీయతే ఇత్యుక్తేతు పునః పూర్వపక్షశాస్త్రీ వక్తు మారభ్యతే॥

అహో తథావా ! అహంతు మదీయోపన్యాసారంభ ఏవ భవంతంప్రతి. శ్రీమద్వాల్మీకిరామాయణ వ్యాఖ్యాతారః యథాతథావా వ్యాఖ్యానాం కుర్వంతు, నాహం తత్ఖండన మండనార్థం ప్రవవృతేతి సుస్పష్టతయా అవదమ్ కుత ఇతి చేత్ ! - శ్రీమద్వాల్మీకిరామాయణస్యైవ అస్మద్విదిత వ్యాఖ్యానాని చతుర్వింశత్సంఖ్యాధికాని సంతి. తే వ్యాఖ్యాతార స్సర్వేపి మహానుభావా ఏవేతి మదీయ నిశ్చయః. నాహం తథావిధోఽస్మి. అధునా సద్గురూపసదన వశాత్. శ్రీరామచంద్రప్రేరణయాచ యదుచ్యతే మయా తదుచిత ఏవేతి మన్యతేచేత్॥, తదా తూష్ణీం స్థిత్వా శ్రీరామనామం సంస్మర అథవా ప్రష్టవ్యాశం అస్తిచేత్పృచ్ఛతాం. తత్సమాధానం వచ్మి. శ్రుతీనాం జామితా నాస్తి ఇతి కిలోచ్యతే ఇత్యుక్తే పునః పూర్వపక్షశాస్త్రీ సవినయం పృచ్ఛతి.

తథాహి- అయిభోః మహానుభావ ! తథా చేదపి తత్ర కబంధోక్త శ్లోకానామపి ధ్వన్యర్థాదికం విద్యతేవానవా ! తేషామపి శ్రీమ ద్వాల్మీకిరామాయణోక్తత్వాత్ అర్థం! విద్యతే చేత్ కుతో న వక్ష్యతే ! కిమర్థం మాం కేవల యుక్తివాదేనైవ నిరాకృతోసి. భో, మహాశయ ! తదీయ

ఓహో సిద్ధాంత రామాయణ తత్వ మెరిగిన శాస్త్రీమహాశయా ! నమస్కరించుచున్నాను, క్షమింపుడు. యథార్థముగా నే నీ విధముగ సంభాషించుట చేత కేవల మపరాధిని కానేరను. ఏలయన నేనైనను శ్రీమ ద్వాల్మీకి రామాయణ వ్యాఖ్యాతల యభిప్రాయమును మనస్సునం దుంచుకొని ఇంతవరకును ఈ విధమున సంభాషించితిని," అన విని సిద్ధాంతి పలుకు చున్నాడు.

ఓహో, అదియా సమాచారము ! దీనికి సమాధానము నే నీ యుపన్యాసారంభమందే శ్రీమ ద్వాల్మీకిరామాయణ వ్యాఖ్యానకారు లేవిధముగా నయినను చెప్పవిండు నేను వాటికి ఖండనమండన మండనార్థమై ప్రయత్నింపనని సుస్పష్టముగా చెప్పియుంటిని. అటుల నేం చెప్పుటనంతురా వినుడు. శ్రీమ ద్వాల్మీకిరామాయణమునకు నేనెరిగినవే 24 సంఖ్యకు మించిన వ్యాఖ్యానములు కలవు. ఆ విధమున వ్యాఖ్యానము గావించిన వారందరును మహానుభావు లనియే నా నిశ్చయము. నే నంతటివాడను కాను. ప్రస్తుతము నేను సద్గురువుల నాశ్రయించి తెలుసుకొన శ్రీరామ చంద్రుని ప్రేరణచే నాచే చెప్పబడిన ఈ యుపన్యాసము యుక్తమైనదే యని మీకు తోచినచో ఇంతటితో మూరకుండి శ్రీరామనామస్మరణ గావింపుడు. లేక యింక నేమైనను అడుగవలసియున్నచో ప్రశ్నింపుడు. సమాధానము చెప్పెదను. అడిగినది చెప్పుటయందు శ్రుతులకు సోమరితనము లేదని గదా చెప్పబడినది. అని చెప్ప సిద్ధాంతిని గూర్చి పూర్వపక్ష శాస్త్రి మరల నీ విధముగ ప్రశ్నించుచున్నాడు.

ఓ మహానుభావా ! అటులే యైనచో అచ్చట కబంధుడు పలికిన శ్లోకములకు సహితము ధ్వన్యర్థ ముండునా లేదా ? వాటికినీ అవి శ్రీమ ద్వాల్మీకిరామాయణమందు చెప్పబడిన వచనములే యగుటచేత ధ్వన్యర్థ మున్నచో మాకేల చెప్పరు? ఎందువలన మా ప్రశ్నలను యుక్తివాదము నేచేత నిరాకరించితిరి ? మహాశయా ! ఆ శ్లోకములకు సహితము లోగడ

శ్లోకార్థమపి పూర్వవత్ ధ్వన్యర్థాంచ తాన్ వక్తుం సమర్థః లిదుచ్యతాం. ఇత్యుక్తే వక్తుమారభ్యతే సిద్ధాంతినా.

తథాహి – శృణుష్వం భో ! అత్రత్య శ్లోకానాం ధ్వన్యర్థ మస్తి. అత్యంత క్లిష్టం తత్. తత్రత్య శ్లోకేషు "పంపాయా మిషుభిః" ఇత్యుక్త వాక్యస్యైవ ప్రత్యేకకృత్య సంబోధనార్థే – 'హే శ్రీరామచంద్ర ! యువాం పంపా తీరే గమిష్య న్నిత్యేవార్థో వక్తవ్యః. ఇషుభి రిత్యస్య వచనస్య న బాణ పర్యాయార్థః కింతు- ఇషుర్గతి కర్మణీతి నిరుక్తత్వాత్। తతఃపరం తత్రస్థ పక్షిణాం సాధుత్వ ముక్త్వా తదనంతరం "ఘృతపిండోపమాన్ స్థూలాన్ ద్విజాన్వై భక్షయిష్యథ. ఇత్యుక్తం ఘృత పిండోపమాన్ స్థూలాన్ ఇత్యత్ర మధ్యమపదలోపసమాసః. తద్యథా ఇతిచేత్. పూర్వం కాలే ఇత్యుక్త ప్రదేశే "సాయం" ఇతి పద మధ్యాహృత్య యథోక్త స్తథాత్రాఽపి ఘృతపిండోపమాన్ స్థూలాన్ [illegible] [illegible] [illegible] ణిచ్ వాక్యః ప్రేరణార్థే ణిచ్ ఇత్యుక్తత్వాత్। ద్విజాన్ ఇతి పదస్య [illegible] అత్రత్య పక్షిన్ [illegible] భక్షణార్థం దత్వా భక్షయిష్యథేత్యే వార్థః నను స్వార్థే ణిచ్ ఇత్యుక్తం కిం చేదుచ్యతే.

అత్రత్య శ్లోకేష్వేవోపరి- పంపాజలం లక్ష్మణస్త్వాం పాయయిష్యతీతి. ప్రేరణార్థే ణిచ్ ప్రయోగదర్శనాచ్చ.

వలెనే ధ్వన్యర్థమును సహితము మీరు చెప్పుటకు సమర్థులే యగుదురు కావున దయచేసి సెలవిండు. అన విని సిద్ధాంతి చెప్పుట కారంభించెను.

అయ్యా ! వినుడు. అచ్చట గల శ్లోకములకును ధ్వన్యర్థము గలదు. రాక్షసవచనము లగుటచే నవి అత్యంత క్లిష్టములు. ఎటు లందురా ? వినుడు. "పంపాయా మిషుభిః" అని అచ్చట గల వాక్యము మొదటనే ప్రత్యేకముగా సంబోధనార్థమున గైకొని దాని యర్థ మిటుల చెప్పవలయును. ఓ శ్రీరామచంద్రా ! మీ యన్నదమ్ములు పంపాతీర మందు (ప్రయాణము చేయుచు' ఇషుభిః – అనగా సంచరించుచు అని మాత్రమే అర్థముగాని, ఇషుభిః అనగా బాణపర్యాయార్థము కాదు. అదేల యన "ఇషు ర్గతి కర్మణి" యని నిరుక్తవచన ముండుటవలన; అనగా ఓ శ్రీరామచంద్రా ! మీ రన్నదమ్ములు పంపాతీరమున సంచరింపుచు – అని చెప్పి అచ్చట గల పక్షుల సాధుత్వమును పిమ్మట చెప్పబడినదానిని కూడాచెప్పి అటుపిమ్మట "ఘృతపిండోపమాన్ స్థూలాన్ ద్విజాన్వై భక్షయిష్యథ" అను వాక్యము చెప్పబడినది. ఆ వాక్యము మధ్యమపదలోప సమాసము. అదెట్లన లోగడ "కాలే" యను చోట (సాయం)కాలే యని (సాయం) పద మధ్యాహారముగ గైకొని చెప్పినట్లు నచ్చటను నేతి ముద్దలవలె నుండి లావాటివగు "కటాహ శలాటు" వేరుశనగకాయల లోని బీజములను "జర్తిల" అనవినువ్వకాయలలోని బీజములను – అను పద మధ్యాహారము గావించి వానిని అచ్చట సంచరించు వింతయగు పక్షులచే భక్షింపజేయుదని మాత్రమే అర్థముగాని మీ రా పక్షులను చంపి భక్షింపుదను నర్థ మేమాత్రమును కాదు. అటులేల యందురా వినుడు. అచ్చట "భక్షణం కురుధ్వం" మీరు భక్షింపు డని లేదు. "భక్షయిష్యథ" భక్షింపజేయుడు. అని మాత్రమే కలదు. "భక్షయిష్యథ" అను వాక్యము వ్యాకరణ శాస్త్ర [illegible]ము "ణిచ్" నందును వానికి ప్రేరణార్థే ణిచ్ అనగా అనగా ణిచ్ ధాతువునకు ప్రేరేపించుట యని అర్థమని యుండుట

అత్రాపి తథైవ. వక్తవ్యః తథాచే త్రిత్రాచిచూర్యార్థ మిత్య మితి వ్యక్తం భవతి. తదనంతరం తత్రైవ పంపాసరోవర జలాంతర్గత మత్స్యానపి పూర్వోక్త ఘృత పిండోపమ మూలఛణక జటిలబీజాన్ భక్షయ వ్యథ. (ఖాదయివ్యథే త్యర్థః). న తత్రత్య పక్షీన్ మత్స్యానపి యూయం భక్షణం కుర్వంతి త్యర్థవాసనాపి. సాధారణతః ఘృతపిండోపమ రూపా ఏవ ఖలు. మూలఛణకబీజ జటిలాంశ్చ తథాపి పంపా తీరస్థ మూలఛణకబీజ జటిల విశేషత్వం కిమితిచేత్- తత్ప్రదేశస్థాః అత్యంత స్థూలా ఇత్యేవ తథాతథా విద్యతేతి నేతిచేత్ శృణుధ్వం. తథాహి. అహమపి బాల్యే కల్యాణ (బెంగుళూరు) పట్టణే శృంగగిరి సంబంధ శంకరమఠే ఏవ శాస్త్రాధ్యయనం కుర్వన్ వర్షత్రయ ముషితవానస్మి. తత్రతు ప్రతివర్షం మైసూరుమహారాజ్ఞాం జన్మదివసే తత్పట్టణమధ్యస్థ (మార్కెట్ సమీప దొడ్డన్నహాల్ ఇత్యుక్త) బృహన్మందిరే ప్రాశస్త్య వస్తుసర్వస్వం ప్రదర్శయిష్యంతి. తదిదానీమపి ప్రచలత్యేవ తత్ర కోవా విశేష ఇత్యుక్తే తదితరతత్రాంతస్థ ధాన్య. శాక, కలాటు పత్ర మూల ఫలాదీని సర్వాణి సాధారణప్రమాణాత్ దశసంఖ్యా మారభ్య వింశత్సంఖ్యామాత్ర పర్యంతం అత్యంత బృహదాకారాణ్యేవ సంతి. కిం బహునా ! సర్వేషాం భ్రాంతిం జనయంత్యేవ. అపిచ తథైవ. తదితర ప్రదేశస్థ సుగంధ క్షీరవృక్ష మూలానితు అంగుళే ద్వష్ట షోడశభాగ పరిమితాన్యేవ దృశ్యంతే ఖలు తథాపి శ్రీకాళహస్తి పర్వతప్రాంతేతు

వలన. ద్విజాన్ అను ద్వితీయావిభక్తికి పక్షులను గూర్చి అని అర్థము గుటచేత మీ రా బీజములను అచ్చటి పక్షులను గూర్చి భక్షింపజేయుదని మాత్రమే అర్థమగును. అటులయినచో స్వార్థమందును ణిచ్ కి అర్థము కలదు గదా యనినచో అటుల గాదు. ఏలయన నా శ్లోకముందే తదుపరి "లక్ష్మణస్త్వాం పాయయిష్యతి" అనుచోట లక్ష్మణుడు నీచే త్రాగింపజేయునని ప్రేరణార్థమందే ణిచ్ ఉపయోగించుటవలన నిటులనేచెప్పవలయును. దానికి పిమ్మట నా పక్షులకువలెనే పంపాజలమందు గల మత్స్యములను సహిత మా బీజములను భక్షింపజేయుదని మాత్రమే అర్థము గాని ఆ పక్షులను, ఆ మత్స్యములను మీరు చంపి భక్షింపుదని అర్థము కాదు. అట్టి అర్థము నిచ్చు శబ్దవాసనయు నచ్చట లేదు. సాధారణముగ పేరునకు బీజములను, అడవినువ్వుగింజలను నేతిముద్దలవలెనే యుండును గదా ! అది యటులనే కానిండు, ఆ బీజశబ్దములకు ముందు "స్థూలాన్" అనగా లావాటివని చెప్పుటకు విశేష మేమందురా ? వినుడు. ఆ ప్రదేశమందలివి అత్యంత స్థూలములని అర్థము. అచ్చటమాత్రమే లావాటి వెట్లుండునని యందురా ? చెప్పెదను, వినుడు. నేను బాల్యమున కల్యాణపురమను బెంగుళూరు శృంగగిరి శంకరమఠమందే శాస్త్రాధ్యయనము గావించుచు మూడు సంవత్సరము లచ్చట నుంటిని. అచ్చట ప్రతి సంవత్సరమును మహారాజా జన్మోత్సవమందు ఆ పట్టణమధ్యయందు గల మార్కెటు సమీపమందున్న "దొడ్డన్నహాలు" అను గొప్ప మందిరమందు ఆ దేశమందు గల ప్రాశస్త్యవస్తువుల నన్నింటిని కొనివచ్చి ప్రదర్శింప జేసెదరు. అది ఇప్పటికినీ నడచుచునే యున్నది. అచ్చటగల విశేష మేమందురా? వినుడు ఇతరప్రదేశమందుగల ధాన్యములు, పప్పుగింజలు, కూరలు, కాయలు, గడ్డలు, ఫలములు, మొదలయినవాటికంటె అచ్చటికి వచ్చిన పదార్థములు పది మొదలు ఇరువదిభాగములు కెక్కువగు లావాటివై యుండును. పొట్లకాయ మూడుబారలు, గుమ్మడికాయ గజమెత్తు, విశేషించి చెప్పనేల ? అవి ఎంతటివాని కయినను భ్రాంతిని కలుగజేయును. అటులనే తదితరప్రదేశమందుగల సుగంధపాలవేళ్ళు అంగుళమం దష్టమభాగము లావుండును. కాని అవియే శ్రీకాళహస్తి పర్వతప్రాంతమందు అంగుళము

అంగుళపర్యంత స్థూలమారభ్య ద్వ్యంగుళపర్యంత స్థూలాన్యపి దృశ్యంతే. తన్మధ్యే సూక్ష్మదారుమయం విద్యంతే తద్దేశీయాః తా న్యాదాయ లవణమిశ్రితం కృత్వా వర్ష పర్యంతం తక్రాన్నసాధకార్థ ముపయుజ్యంతే అతఏవ ద్రావిడభాషాయా మేవ మాభాణక వచన మస్తి (నాట్టిలే వళందాల్ నన్నారి మలైయిలే వళందాల్ మాంకళంగ్, ఇతి తథైవ పంపాతీరస్థ తాదృక్ స్థూలాన్ ఘృతపిండసదృశాన్ మూలఫణక జర్జరిలబీజాన్ తత్రస్థ భూమేః వృక్షేభ్యశ్చ ధృత్వా తక్స్వీకాన్ తత్రత్య పక్షిణాం మత్స్యానామపి ఖాదనార్థం దత్వా తేషాం ఖేలనాదివినోదం పశ్యధ్వం తత్రత్య పక్షిణః కీదృశాః ఇత్యుక్తే వక్ష్యతి తత్రైవ శ్లో॥ తత్ర హంసాః, ప్లవాః, క్రౌంచాః, కురరాశ్చైవ రాఘవ। వల్గుస్వనాని కూజంతి పంపా సలిలగోచరాః॥ నోద్విజంతే నరాన్ దృష్ట్వా వధస్యాకోవిదా శ్శుభాః ఇతి. తదనుపదమేవ "ఘృతపిండోపమాన్" ఇత్యుక్తత్వాత్ తేషాం భక్షణార్థత్వేన బీజాన్ దత్వా, తేషు భక్ష్యమాణేషు తద్విలాసం పశ్యథ తథైవ తత్రస్థ మత్స్యా అపి విద్యంతే న నపి భక్షయిష్యథ కింతు తదితరత్ర తథావిధ మత్స్యాన్ రోహితాన్ వక్రతుండాన్ నడమీనాన్ సాధారణ లుబ్ధకనరా జనాః బద్ధ్వా హత్వా (ఆదాయ నిస్త్వక్ప్రత్యాన్ కృత్వా అయఃఖండైశ్చ కాష్ఠాగ్నినా అకృశాని ఏకకంటకాన్ పక్వపర్యంతం తప్త్వా భక్షణార్థం బాధంతే తథానాత్ర). తథాన అద్యాపి ఉస్మంగాబాద్ సమీప, పర్మదానదీస్థ వివిధవర్ణ

మొదలు రెండంగుళముల లావుండును. దాని నడుమమాత్రము ఒక సన్నని పుల్లలాటిది ఉండును. ఆ దేశస్థులా వేళ్ళను తెచ్చి దానిమధ్య నుండు పుల్లను తీసిపారవైచి ముక్కలుగా తరిగి సంవత్సర పర్యంతముండునట్లు ఊరుగాయనుగా పెట్టుకొని తక్రాన్నసాధకముగ నుపయోగింతురు. కావుననే ద్రావిడభాషయం దొక సామెత కలదు. "నాట్టిలే వళందాల్ నన్నారి - మలైయిలే వళంవాల్ మాం కళంగు" అని వాటి నచ్చట "మాంకళంగు" అని అందురు.

అటువంటివే పంపాతీరమందు గల వేరుశనగ, అడవినువ్వుగింజలత్యంత స్థూలముగా నుండును. వేరుశనగ భూమిలో నుండును. నువ్వులు వాటి కాయలలో నుండును. గావున వాటిని వెలుపలికి తీసి అచ్చట గల పక్షులకును. మత్స్యములకును. తినిపించుచు ఆ వేడుకను చూడుడని మాత్రమే అర్థము. అచ్చటగల పక్షులెటువంటివనినచో చెప్పబడుచున్నవి. వినుడు. హంసలు, నెమళ్ళు, చక్రవాకములు, క్రౌంచములు, కురవములు, మొదలయినవి అవ్యక్త మధుర వినాదములతో నచ్చటి జలపక్షులతో కలసిమెలసి యుండును. ఆ పక్షులను గాని, మత్స్యములను గాని ఎవరును చంపరు గాన అవి మానవుల జూచి భయపడవు. చంపెదరను భయమే వాటికి లేదు. అని చెప్పి దానివెంటనే వాటికి "ఘృత పిండోపమాన్ స్థూలాన్ ద్విజాన్వై భక్షయిష్యథ" అని చెప్పబడెను. గావున వాటిని పట్టి చంపి తినుడని అర్థము చెప్పుట పాపము. కావున వాటికి భక్షణార్థమై మీరు మహానుభావులు గాన ఆ బీజముల నొసగుడు. అచ్చట గల మత్స్యములును అలాటివే కావున వాటికి కూడా అటులనే వాటిని భక్షింపజేయుడు. అచ్చట గల మత్స్యములను ధీవరులు బాధింపరుగాని తదితర ప్రదేశములందు గల రోహితక, వక్రతుండ, నడమీనము లను మత్స్యములను ధీవరులు పట్టి చంపి తెచ్చి వాటిపైని గల రెక్కలు, చర్మము ముండ్లును తొలగించి ఇనుపచువ్వలచే కాష్ఠాగ్నియందు పక్వము గావించి భక్షింతురు. కాని అచ్చట నటుల బాధించి చంపరు.

మత్స్యానీవ యవపిష్టపిండదానేన భక్షయిష్యంతి. అత్రాపి పరిహర్తుం నావకాశః యువాం మహానుభావౌ తత్రాయం తథైవ విశేషః. లక్ష్మణస్తు మత్స్యావతారం ధృత త్వదీయ భక్త్యా తన్మత్స్యాన్ అవశ్యం భక్షణార్థం సంప్రదాస్యత్యేవ తాన్ ఖాదంతః స్వేచ్ఛయా సంచరంతస్స పక్షీన్ మత్స్యాంశ్చ సవిలాసతయా పశ్యంతః మోదయధ్వం తతః లక్ష్మణః పంపాసరోవర పరిశుద్ధజలం పద్మపత్రపుటేనాఽనయత్వామపి పాయయిష్యతి. తథా తజ్జలం పీత్వా తన్మార్గేణైవ ఋశ్యమూకం గచ్ఛన్. తన్మధ్యే తపస్వినీం శబరీమ ప్యనుగృహ్యేతా మత్యర్థః. పునశ్చ శత్రత్య ఘృత పిండోపమా నిత్యుక్త వాక్యస్థ పిండశబ్దస్యాపి న తాదృశపక్షిణా మిత్యర్థః-

కింతు-మేదినీకోశే 111 పుటే, శ్లో॥ పిండో బోలే బలే సాంద్రే-' ఇత్యుక్తత్వాత్ - కేవల బలకరవస్తు ఇత్యర్థః॥ అపిచ ఇత్యాద్యంతరార్థ విశేషాణి శ్లోకాని శ్రీమద్వాల్మీకి రామాయణే త్వనేకాని కర్మ, భక్తి. యోగ, వైరాగ్య, వేదాంత, కావ్య లక్షణ, శృంగార, హాస్య. అర్థశాస్త్ర, ధర్మశాస్త్ర, సిద్ధాంత, కర్మవిపాక ఫలనిదర్శన పూర్వకాని ఘట్టాని బహవ స్సంతి. అతస్తాని సర్వాణ్యపి కేవల సద్గురు ముఖాదేవ వేదితవ్యానీత్యే వావధారయ విన్నైతన్మార్గం భాషామంజరీ సమాప్తః ఇతివత్ తత్రత్య ఘట్టాన్ కంఠతః పఠనాద్వా, తదితర శాస్త్ర పరిచయాద్వా శ్రీమద్వాల్మీకి రామాయణార్థం వక్ష్యతిచేత్ రసాభాసం భవత్యేవ. తథాపి

(ఇప్పటికినీ హోషంగాబాద్ సమీపమున గల నర్మదానదియందు పెద్దవియు, నానారంగులలో నున్న మత్స్యములకును యవ గోధుమపిండి ముద్దలు వైచి అవి భక్షించుచు తిరుగుచున్నవాటిని చూచి యానందింతురు గాని చంపుటకు వీలులేదు.) అటుల చేయుటకు మీలో విశేష మేమందువా? వినుము. "నీవు మత్స్యావతారముధరించితివిగాన అట్టి నీయందుగల భక్తిచే లక్ష్మణుడు తప్పక వాటి కా బీజములవైచి భక్షింపజేయును. అటుల మీరు వైచిన ధాన్యముల తినుచు సంతోషముతో సంచరించు నచ్చటి పక్షులను మత్స్యములను చూచి యానందింపుడు, అటుపిమ్మట లక్ష్మణుడు పద్మ సుగంధ శీతయుత స్వచ్ఛమైన పంపయందుగల మంచినీటిని నీ కొనగి నీచే త్రాగింపగలడు. అటుల నా పంపాజలమును గ్రోలి ఆ మార్గముననే ఋశ్యమూకమునకు వెళ్ళుచు ఆ మధ్యన గల తపస్విని యగు శబరి ననుగ్రహించి చనుడు" అని మాత్రమే అచ్చటి శ్లోకముల తాత్పర్యము. ఇంతమాత్రమే కాని అచ్చట గల "ఘృతపిండోపమాన్" అను శబ్దముకు అటువంటి పక్షులని అర్థము కాదు. ఏలయన మేదినీకోశమందు 111 పేజీలో పిండశబ్దమునకు బలకర వస్తువనియును చెప్పబడుటవలన. మరియును ఈలాటి అంతరార్థ విశేషములు గల శ్లోకములు శ్రీమద్వాల్మీకిరామాయణమునం దనేకములు కనబడును.

అటులనే కర్మ, యోగ, భక్తి, వైరాగ్య, వేదాంత, కావ్యలక్షణ, శృంగార, హాస్య, అర్థ, ధర్మశాస్త్ర, సిద్ధాంత, కర్మవిపాక ఫల, నిదర్శన పూర్వకమగు ఘట్టము లనేకములు కలవు. కావున వాటి నన్నిటిని కేవలముగా సద్గురువులవలననే తెలిసికొనవలయునని జ్ఞాపక ముంచుకొనుము. ఈ మార్గమును వదలి "భాషామంజరీ సమాప్తః" అను విధమున అందు గల ప్రధాన ఘట్టములు మాత్రమే వల్లించిగాని, లేక తనకు గల తదితర శాస్త్రపరిచయమువలనగాని శ్రీమద్వాల్మీకిరామాయణార్థమును చెప్పినచో రసాభాసమే సంభవించును. అటులనే నియమము.

అస్మిన్ కలికాలే శ్రోతారః ధనినో దాతారశ్చ నవిద్యంతేతి న. తథాపి తేతు శ్రీమద్రామాయణ సాంప్రదాయజ్ఞాన్ పండితాన్ నానుసరంతి. తేనతు సర్వజ్ఞ పండితసమ్మత సాంప్రదాయప్రవర్తకా న భవంతి. అసాంప్రదాయత్వాత్.

అహం తు న పండితః తథాపి శతాధికా మే గురవః ఇతి జనశ్రోక్త్యా అనేకార్ష రామాయణ తత్వార్థకోవిదాన్ విద్వద్వర్య శ్రీరామోపాసకాన్ ఆంధ్ర, ద్రవిడ, కర్ణాట, కళింగ, వంగ, మహారాష్ట్ర, కొంకణ, గౌడాది దేశస్థాన్ పండితప్రకాండాన్ సంసేవ్యైతావన్మాత్రం శ్రీమద్వాల్మీకి రామాయణతత్వ రహస్యార్థం విదితవానస్మి బాల్యాత్ప్రాంగ్లేయం, ఉపనయనాదారభ్యాష్టాదశ వయఃపర్యంతం వేదాధ్యయనం, తదాది చతుర్వింశతి పర్యంతం కావ్యనాటకాది. తదారభ్య చతుస్త్రింశద్వర్ష పర్యంతం క్వచిత్ క్వచిత్ తర్క, వ్యాకరణ, జ్యోతిష, సంగీత, వైద్యవిద్యా గ్రహణానంతరం వ్యాపారమపి కృత్వా పరిసమాప్య ఏకోనచత్వారింశద్వత్సరే విజయవాటికా మాగత్య తత్పట్టణస్థ సాక్షాత్పండితప్రవర బ్రహ్మశ్రీ మల్లాద్యుపనామక శ్రీ రామకృష్ణ విద్వన్మహాగ్నిచిద్యజ్వానాం సమీపే వేదాంతశాస్త్ర ప్రస్థానత్రయ శాంతిం కృత్వా తదా ద్యేతావత్పర్యంతం శ్రీ కృష్ణవేణీతీర విరాజిత కనకదుర్గాక్షేత్రాత్మిక విజయవాటికాంతర్గత శ్రీ కృష్ణానదీతీర కృష్ణలంకే చిత్రకూటాశ్రమస్థ సాంగ సపరివార చిన్మయ శ్రీరామచంద్ర సేవామేవ మదీయ తను మాన ధనార్పణం నిధాయ, తదీయాజ్ఞా నిర్వహణం కుర్వన్, స్థితోస్మి. తథా ప్యేతన్మధ్యే

ఈ కలికాలమందు సహితము చక్కని శ్రోతలును, ధనికులును, దాతలును లేకపోలేదు. కాని వారు శ్రీమద్రామాయణ సాంప్రదాయజ్ఞులైన పండితుల ననుసరింపరు. తమ యింటికి వచ్చినవారిని మాత్రమే మన్నన రింతురు, కావున వారు సర్వజ్ఞ పండిత సాంప్రదాయప్రవర్తకులు కాజాలరు. అసాంప్రదాయ మగుటవలన. వారికి కేవలకాలక్షేపమయిన చాలును.

“నేనయినను పండితుడను కానుగాని (శతాధికా మే గురవః) నాకు నూర్గురకన్న నెక్కువగా గురువులు గలరు” అని జనకు లనినటుల నాకు నూరుకన్న నెక్కువమంది గురువులు కలరు. అట్టి నేను అనేకార్షరామాయణ తత్వార్థకోవిదులై శ్రీరామోపాసకులయిన ఆంధ్ర, ద్రావిడ, కర్ణాటక, కళింగ, వంగ, మహారాష్ట్ర, కొంకణ, గౌడ దేశస్థులగు పండిత ప్రకాండుల సేవించి ఇంతమాత్రమే తెలుసుకొనగలిగితిని. శ్రీమద్వాల్మీకి రామాయణ యథార్థతత్వము పూర్తిగా తెలుసుకొనుట కేరితరము? నాకు బాల్యమందు ఆంగ్లేయము, ఉపనయనానంతరము 18 సంవత్సరముల వయసు వరకును వేదాధ్యయనము, అదిమొదలు 24 సంవత్సరముల పర్యంతము కావ్య నాటకాదులును, అదిమొదలు 31 సం॥ వరకును కొద్దికొద్దిగా తర్క, వ్యాకరణ, జ్యోతిష, సంగీత, వైద్య విద్యాగ్రహణము; తదనంతరము వ్యాపారము సహితము చేసి సమాప్తి గావించి 39 వ సంవత్సర వయఃకాలమున విజయవాడకు చేరి ఆ పట్టణమందు గల సాక్షాత్పండితప్రవర బ్రహ్మశ్రీ మల్లాది శ్రీరామకృష్ణ విద్వచ్ఛయనులుగారి సమీపమున వేదాంతశాస్త్రమందు ప్రస్థానత్రయ శాంతియు నాచరించి తాది నేటివరకును శ్రీ కృష్ణవేణీ నదీతీరమందు విరాజిల్లుచున్న కనకదుర్గాక్షేత్ర మను విజయవాడలో నొక భాగమగు శ్రీ కృష్ణానదీతీర కృష్ణలంకయందు దివ్య సౌధమున చిత్రకూటాశ్రమమున వెలసిన సాంగ సపరివార చిన్మయ శ్రీరామచంద్ర సేవయందే నా తను మాన ధనార్పణము గావించి తదీయాజ్ఞానిర్వహణ మాచరింపుచు తత్సన్నిధినే యుంటిని.

అట్లుండియు ఈ నడుమ శ్రీరామచంద్రుని యాజ్ఞచే శ్రీరామాయణ సారోద్ధారమను గ్రంథమును సమకూర్చి ఆరు కాండముల వరకును

శ్రీరామాజ్ఞయా శ్రీరామాయణసారోద్ధార గ్రంథం శ్రీరామప్రభు కృపయైవ గ్రథిత్వా కాండషట్క పర్యంతమపి ఇతఃపూర్వ మేవ ముద్రాపితః. తేషు యత్ర ఏతాదృగ్విధ సంశయఘట్టాని విద్యంతే తత్రతత్ర శ్రీరామచంద్రప్రేరణయా యథాశక్తి వాలివధాది ముఖ్యఘట్టేషు విమర్శనోపన్యాసాని నిక్షిప్తాని సాంప్రతం ఉత్తర కాండముద్రణం శ్రీరామచంద్రప్రేరణయా ప్రారంభం కృతవానస్మి. తచ్ఛ్రీరామాయణసారోద్ధారగ్రంథ ఉత్తరకాండపీఠికాయామేవం ఉపన్యాసం విలిఖ్య గ్రథితవానస్మి తేనగ్రంథమపి పండితవర్యాణాం శ్రీరామోపాసకానాం సవిధే నివేదయామి. మహాశయాః! ఇదానీం మదీయ వయోవర్షాణి సప్తసప్తతి సంఖ్యాని. తథాప్యేతద్వయసి యథా ధారణమస్తి తథా శ్రీరామచంద్రప్రేరణ యైతన్మాత్రోపన్యాసః కృతవానస్మి తస్మాన్న చైతావన్మాత్రేణ శ్రీమద్వాల్మీకిరామాయణ తత్వరహస్యార్థమితి మంతవ్యం. సాగరాంతస్థ సర్వాణి రత్నాన్యాహర్తుం వినా భగవంతం న కేనాపి శక్యతే ఖలు. తథాత్వాత్. భోః పూర్వపక్షశాస్త్రివర్య! ఏతావన్మాత్రేణైవాద్య తృప్తి మగమ లోకేతు యేన కేనాపి యత్ర కుత్రాపి పూర్వపక్షోక్తమాత్రేణ సతు నాస్తిక ఇత్యుచ్యతేవ. లోకాః తన్నసంగచ్ఛేతే యథార్థవిచారణే తేనైవం పూర్వపక్షః నోక్తం చేత్. కిం వక్తుం శక్యతే సిద్ధాంతినా తస్మాత్స ఏవ పృచ్ఛకః స్సిద్ధాంతిశ్చేతి వక్తవ్యమేవ.

ముద్రింపించి ప్రకటింపగలిగితిని. ఆ గ్రంథమందచ్చటచ్చటను ఈలాటి సంశయఘట్టములు వాలివధాది సందేశములందు నేను సద్గురువులవలన నేమాత్రము తెలుసుకొంటినో శ్రీరామచంద్ర ప్రేరణచే నా విధమున యథాశక్తి యథామతి ఉపన్యాసముల లిఖించి ముద్రింపజేసితిని ప్రస్తుతము ఉత్తరకాండ ముద్రణము శ్రీరామచంద్ర ప్రేరణచే గావించుట కుపక్రమించితిని. అట్టి శ్రీమద్రామాయణ సారోద్ధారోత్తరకాండ పీఠికయం దీ విధమున ఉపన్యాసము గావించి చేర్చి ఈ గ్రంథమును సహితము పండిత వర్యులగు శ్రీరామోపాసకుల సన్నిధిని నివేదించుచున్నాను. మహాశయులారా! నా కిప్పుడు 77 సంవత్సరముల వయస్సు గలదు. ఐనను ఈ వయస్సునందు నేను గురువులవలన తెలుసుకొనిన విశేషములం దెంత మాత్రము ధారణాశక్తి గలదో అంతమాత్రమయినను సాక్షాచ్ఛ్రీరామ చంద్ర ప్రేరణచే నుపన్యసింపగలిగితిని.

కావున నింతమాత్రమే శ్రీమద్వాల్మీకిరామాయణ తత్వరహస్యార్థ మని యనుకొనగూడదు. సాగరమందు గల రత్నము లన్నియును తేగల్గుటకు ఏరికయినను శక్తిగలదా? భగవంతునకు తప్ప.

కావున నో పూర్వపక్షశాస్త్రివర్యా! ఇంతమాత్రోపన్యాసముచేతనే నీవు తృప్తిని జెందుము. లోకమందెవరిచేత నయినను పూర్వపక్షము గావింపబడెనేని అతనిని లోకులు నాస్తికుడని చెప్పుదురు. అది సరికాదు. ఏలయన యథార్థము విచారించినచో అత డా విధమున పూర్వపక్షము గావింపనిచో సిద్ధాంతిచే నేమి చెప్పబడును? కావున అతడే పూర్వపక్ష శాస్త్రియు, తత్సిద్ధాంతియు నగునని చెప్పవలసియే యుండును. కావున నో పూర్వపక్షశాస్త్రివర్యా! నీ వీ విధమున పూర్వపక్షము గావించుట వలననే ఈ ఉపన్యాసము వెలువడినది. ఇదియే సిద్ధాంతము.

తస్మాదయి భోః పూర్వపక్షశాస్త్రిన్! త్వమేత ద్విషయా పూర్వపక్షకరణాదేతదపి శ్రీరామసేవాత్వాదితః పరం శ్రీరామచంద్ర ప్రసాదేన వృద్ధిం గమిష్యసీ త్యాశాస్మహే ఇత్యేవం సిద్ధాంతిస్సమాప్తిః.

గ్రంథకర్తు ర్విజ్ఞప్తిః. అయిభోః శ్రోతారః శ్రావితారః పఠితారశ్చ సభాసదః పండితవర్యాః యూయం సర్వేపి సాక్షాత్ శ్రీరామభక్తాః అవధత్త మద్వచనం. ఇత్థం మయోక్త శ్రీమద్వాల్మీకిరామాయణార్థ సంశయ నివారణోపన్యాసేతు శ్రీరామచంద్రప్రేరణం విద్యమానమపి తద్గ్రహీతు మహ మసమర్థత్వాత్ యద్యపి దోషాః సంతి చేత్. తాని సర్వాః శ్రీరామభక్తాః పండితవర్యాః సమీకృత్య లోకోద్ధరణం కుర్వంత్వి త్యభ్యర్థయే నతిశతపూర్వకం.

ఇత్థం విజ్ఞాపయతి ములుకట్లోపనామక నరసింహావధానీ పాకయాజీ శర్మా - రామాయణశాస్త్రీత్యేవ పరిచితః జనైః ఘోష్యమాణః శ్రీరామసేవకః ఇత్యేత త్సర్వం సాంగ సపరివార చిన్మయ శ్రీరామచంద్ర పరబ్రహ్మార్పణ మస్తు.

మంగళం మహత్

హరిః ఓం తత్సత్.

ఇదియును భగవత్ప్రేరణయే గావున నీవితఃపరము శ్రీరామచంద్ర ప్రసాదముచే వృద్ధికి తప్పక రాగలవని ఆశీర్వదించుచున్నాను. ఇటుల అయిదు లక్షణములచే సిద్ధాంతము గావింపబడెను.

ఓహో శ్రోతలారా! పఠించి ఇతరులకు వినిపించు సభాసదులారా! పండితాగ్రగణ్యులారా! మీ రందరును సాక్షా చ్ఛ్రీరామభక్తులే యగుదురు గాన నా వచనముల నవధరింపుడు.

ఈ విధమున నాచే నుపన్యసింపబడిన శ్రీమద్వాల్మీకిరామాయణార్థ సంశయనివారణోపన్యాసమునకు సాక్షా చ్ఛ్రీరామచంద్రుని సంపూర్ణానుగ్రహ ప్రేరణముండినను అది గ్రహించుటకు నేను అసమర్థుడ నగుటచే దోషము లున్నచో అవన్నియును శ్రీరామభక్తులయిన పండితవర్యులు వాటి నన్నిటినీ చక్కబరచి సవరించి లోకోద్ధరణ మాచరింపుడని నతిశత పూర్వకముగ ప్రార్థించుచున్నాను.

ఈ విధమున విజ్ఞాపనము చేయుచున్నవా డెవడన - ములుకట్ల నరసింహావధానీ పాకయాజిశర్మ అను సామాన్యుడు. ఆతని నెరిగినవారందరాతని రామాయణశాస్త్రి యని మాత్రమే పిలుతురు. కాని ఆతడు శ్రీరామసేవకుడు మాత్రమే యగును.

ఇదంతయును సాంగ సపరివార చిన్మయ
శ్రీరామచంద్ర పరబ్రహ్మకే యర్పణమగు గావుత.
లోకమునకు గొప్ప మంగళ మేర్పడును గాక!

హరిః ఓం తత్సత్.

15. శ్రీరామనామ తారకత్వ వివేచనమ్.

అపిచ - శ్రీరామోపాసకానా మితరేషాం చోపాసకానాంచ దార్ఢ్యార్థం శ్రీరామ తారకనామప్రభావః వేద వేదాంత పురాణేతిహాస గ్రంథేషు ప్రతిపాదిత ప్రామాణ్య వచనా న్యత్ర కించి దుదాహ్రియతే। తథాహి.

శ్రీరామోత్తరతాపిన్యుపనిషది- "శ్రు॥ అథ హైనం భరద్వాజః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం కిం తారకం కిం తారయతీతి । సహోవాచ యాజ్ఞవల్క్యః । తారకం దీర్ఘానల బిందుపూర్వకం దీర్ఘానలం పునశ్చ రామాయనమః। ఇత్యేత ద్బ్రహ్మాత్మికా సచ్చిదానందాఖ్యా ఇత్యుపాసితవ్యం. ఇత్యేత త్సంసారా త్తారయతి । ఇతి శ్రూయమాణత్వా త్తదేవ సర్వతోముఖ తారక మిత్యవగమ్యతే॥"

నను తారం తారకమితి శబ్దద్వయరూప ముపనిష త్స్వేవ ప్రణవార్థత్వేన నిరూపితం దృశ్యతే. తత్కథ మత్రత్య రామనామే సంగచ్ఛతేతి చే చ్ఛృణు॥ సర్వోపనిషత్స్వపి శ్రీరామస్య నిర్గుణ పరంబ్రహ్మత్వేన - పునశ్చ. సగుణత్వేవచ ప్రతిపాదనాత్. తథైవ ప్రణవస్యాపి సగుణ నిర్గుణత్వేవచ ముండకోపనిషదాది ష్వపి నిరూపణాచ్చ. తద్ద్వయోరపి ఏకత్వాచ్చ సంగచ్ఛతే తథాహి- శ్రీరామో నిర్గుణ ఇత్యుపనిష త్స్వనేకథా యథా శ్రూయతే. తథైవ ప్రణవస్యావయవ ఏవ సగుణపరివారః రామశ్చత్యపి తత్రైవ

15. శ్రీరామనామ తారకత్వ వివేచనము

ఇక శ్రీరామస్వరూపోపాసకాశ్వాసనార్థమై శ్రుతి స్మృతి పురాణాది ప్రమాణతర గ్రంథముల నుండి ప్రమాణ ప్రాశస్త్య ప్రతిపాదక వచనముల నుదహరించెదము. అందు ఉపనిషత్తులలో శ్రీరామోత్తరతాపినీ శ్రుత్యర్థ మిది ఒకప్పుడు యాజ్ఞవల్క్య మహర్షిని భరద్వాజు డిట్లు ప్రశ్నించెను. తారక మన నేమి? అది దేనిని తరింపజేయునని? దానికి యాజ్ఞవల్క్యు డిట్లు సమాధానము చెప్పుచున్నాడు

తారక మనగా దీర్ఘవాయు బిందుపూర్వకముగ దీర్ఘాగ్నిబీజమును, తదుపరి "రామాయ నమః" అను సచ్చిదానంద బ్రహ్మస్వరూపము అని ఉపాసింపవలయును అని యుండుటవలనను, శ్రీరామ షడక్షరమంత్రమే తారకమని అర్థమని యుండుటవలన నిదే సర్వమూలమని తెలియుచున్నది. ఇంతమాత్రమే కాదు. ఇచ్చట మరొక ప్రశ్న. అదేదన?

తారమనినను - తారకమని, ప్రణవమని ఉపనిషత్తులందే కలదని ఇదివరకు వినియున్నారము. అది రామమంత్రస్వరూప మెట్లయ్యెనని? దానికి సమాధాన మేమన - ఉపనిషత్తులందే శ్రీరామస్వరూపము పర బ్రహ్మమనియును - అట్టి పరబ్రహ్మయొక్క మాయామయ స్వరూపమే లీలామయు డగుటవలన శ్రీరామత్వేన సరూప సగుణ స్వరూపమున ప్రకాశించుచున్నదనియును మీరన్న ప్రణవమునకు సగుణ నిర్గుణ స్వరూపము కలదని శ్రుతులం దుండుటవలనను ప్రణవ రామత్వ భేదభావము పోవును. మరల ఉపనిషత్తులందే సపరివార శ్రీరామచంద్ర స్వరూపము ప్రణవావయవ స్వరూపమని చెప్పబడినది, వినుము,

ప్రతిపాద్యతే. తథాహి. ప్రణవాంతర్గత- శ్రు॥ అకారః ప్రథమాక్షరో భవతి. ఉకారో ద్వితీయాక్షరో భవతి. మకారస్తృతీయాక్షరో భవతి అర్ధమాత్రశ్చతుర్థాక్షరో భవతి. బిందుః పంచమాక్షరో భవతి. నాద ష్షష్ఠాక్షరో భవతి. తత్తారకం బ్రహ్మ విద్ధి తదేవోపాసితవ్యం. గర్భ జన్మ, జరా మరణ సంసారమహాభయాత్సంతారయతీతి తస్మాదుచ్యతే తారకమితి.

అకారాక్షర సంభూత స్సౌమిత్రి ర్విశ్వభావనః । ఉకారాక్షర సంభూత శ్శత్రుఘ్న స్తైజసాత్మకః। ప్రాజ్ఞాత్మకస్తు భరతో మకారాక్షరసంభవః । (ఇతి జీవాఖ్య పరమాత్మాఽవస్థాత్రయ రూపభేదేన ప్రణవావయవాక్షర త్రయా ప్రతిపాద్యాంతతః) అర్ధమాత్రాత్మకో రామో బ్రహ్మానంద విగ్రహః॥ (ఇతి నిర్ణీయ బిందుస్వరూప నిర్ణయ తేతు) శ్రీరామసాన్నిధ్యవశా జ్జగదానందకారిణీ। ఉత్పత్తి స్థితి సంహారకారిణీ సర్వదేహినాం । సీతా భగవతీ జ్ఞేయా మూలప్రకృతిరూపిణీ । బిందు స్సీతా భగవతీ (ఇతి ప్రతిపాద్య) నాదాత్మక ఏవోపాసకో జీవ ఏవ హనుమాన్ సోఽపి నాత్మేతరః శ్రీరామభక్తత్వాత్ ఇతి సిద్ధశేషార్థం శ్రూయతే ఏతేన జీవస్తు నిరంతర బ్రహ్మోపాసన మథవా బ్రహ్మవిచారః కర్తవ్య ఏవే త్యుక్తం భవతి. పునః తత స్తత్రైవ తదనంతర శ్రుతిః॥ ప్రణవత్వా త్ప్రకృతిరితి వదంతి బ్రహ్మవాదినః । ఓమిత్యే తదక్షర మిదగ్ం సర్వం తస్యైవ మా వ్యాఖ్యానం ఇతి శ్రూయమాణత్వాత్. ప్రణవత్వాత్త

శ్రు॥ ప్రణవమందు 1. అకార 2. ఉకార 3. మకార 4. అర్ధమాత్ర 5. బిందు 6. నాద మను విభాగములు గలవు. అట్టి ప్రణవమే తారకమని ఉపాసింపవలయును. గర్భ జన్మ జరా మరణ సంసారమహాభయమునుండి తరింపజేయుటవలన దానికే తారకమని పేరనియును. ప్రణవమందు గల 1. అకారాక్షరమే విశ్వమను లక్ష్మణుడున్ను, 2. ఉకారమే పాంజ్ఞరను శత్రుఘ్నుడు, 3. మకారమే ప్రాజ్ఞుడను భరతుడు (అని జీవత్వమొందిన పరమాత్మాఽవస్థా త్రయముగ ప్రణవాక్షర త్రితయము నుపదేశించి) 4. ప్రణవమందు గల అర్ధమాత్రాస్వరూపమే శ్రీరామచంద్రుడు (అని చెప్పి బిందుస్వరూప నిర్ణయమందు) శ్రీరామ సాన్నిధ్యమందున కాలమున జగదుత్పత్తి స్థితి లయమగు నీ జగదానందకారిణి యగు సీతాదేవి బిందుస్వరూపిణి యనియు (అని నిరూపించి, నాదాత్మకాంజనేయుడె ఉపాసకుడగు జీవుడు (కావున జీవుడు నిరంతర బ్రహ్మోపాసన విచారణపరుడై యుండవలయునని తెల్పి) ఇదంతయు ప్రణవస్వరూప మగుటచే దీనికి 'ప్రకృతి' యను పేరని బ్రహ్మవాదు లందురు. ఈ విధమున సావయవ ప్రణవ వ్యాఖ్యాన మీ విధముగ చేయబడినదని శ్రుత మగుటవలన సపరివారుడగు సగుణరూప శ్రీరామచంద్రుడు సాక్షాత్ప్రణవమే యగు ననియు ప్రణవమువలెనే ఆతని నామమంత్రము తరింపజేయును గాన తారకమనియును చెప్పుటవలన ప్రణవమన్నను, శ్రీరామ షడక్షరమంత్రమన్నను తారకమే యగునని సర్వత్ర చెప్పుట ఉచితమే యగును.

త్స్వరూప ఏవ శ్రీరామః పునః ప్రణవావయవ సగుణరూప ఏవ సపరివార శ్రీరామచంద్ర ఇతి స్మృతం తస్మాత్ప్రణవస్య శ్రీరామస్యచ తారకత్వమితి సిద్ధ్యతి। శ్రీరామనామ నిరుక్తిశ్చ శ్రీరామస్య నిర్గుణత్వంచ। అథర్వణి శ్రీరామరహస్యోపనిషది ఏవం శ్రూయతే॥ తథాహి-

శ్రు॥ రకార్య "రా" తత్పదార్థస్స్యాన్మకార స్త్వంపదార్థవాన్। తయోస్సంయోజన మసీత్యేవం తత్త్వవిదో విదుః॥" ఏవం మహావాక్యే జాగరితే సతి కిమర్థం రామత్వ మితిచేత్. శ్రు॥ తత్త్వమస్యాది వాక్యంతు కేవలం ముక్తిదం యతః। భుక్తి ముక్తిప్రదం చైతత్తస్మాదప్యతిరిచ్యతే॥ ఇతి. పునశ్చ తత్కాలం నిర్ణయేతు - శ్రీరామమంత్రాణాం పురశ్చరణాద్రామచంద్రో భవతి. తదేతదృచాభ్యుక్తం. "సదా రామోఽస్మి ఇతివై తత్త్వతః ప్రవదంతి యే। న తే సంసారిణోఽమాసం రామ ఏవ న సంశయః" ఇతిచ అతఏవోక్తం - తత్వసంగ్రహ రామాయణే శివేనైవ శివాం ప్రతి - "శ్లో॥ రామోహం జనయత్యేవ రామోహ మితి ధీర్నచేత్ రమోహావితి విజ్ఞాతుం నరావః సజ్జనాంతికం" ఇతి.

అహో భాగ్యం యదస్మదుక్తం సర్వమపి బహుహితం సాక్షాన్మోక్షసాధకం చేతి విద్మహే మయాపి వాల్మీకిరామాయణం పఠితం చతుర్వింశతిపర్యాయం

నను - ఇత్యేవ శ్రీరామస్య ప్రణవత్వ నిర్గుణత్వ సర్వాత్మకత్వ పరమాత్మత్వాదికం సర్వమప్యుపనిషత్సు అపి

మరల రామశబ్ద నిరుక్తి (అర్థము) సహితము అథర్వ రామరహస్యోపనిషత్తునం దిట్లు చెప్పబడినది. వినుడు. "శ్రు॥ రామశబ్దమందు గల మొదటి "రా" యను అక్షరమునకు తత్ (అది) యని అర్థము. రెండవదగు మకారమునకు త్వం (నీవు) అని అర్థము. ఆ రెంటికిని గల సంబంధమునకు అసి (ఐతివి) అని అర్థము అని తత్వవిదు లెరుంగుదురు. అని కలదు. అటులయినచో తత్వమస్యాది మహావాక్యములే చాలునుగదా, మరల నీ రామనామ మెందు కనినచో చెప్పబడుచున్నది. శ్రు॥ తత్వమస్యాది వాక్యములు కేవల ముక్తిప్రదములు మాత్రమే యగును. కాని ఈ రామనామమును అదే అర్థమయినను భుక్తిముక్తిప్రద మగుటవలన దానికంటె నతిశయమైనది అనియును మరల - శ్రు॥ శ్రీరామమంత్రముల పురశ్చరణచే మానవుడు శ్రీరామచంద్రుడే యగును. అదే యీ క్రింది వేదఋక్కుచే చెప్పబడినది. ఏ మానవుడు నేనా శ్రీరామచంద్రుడనే అగుదునని త్రికరణశుద్ధిగా వచించునో ఆతడు నిస్సంశయముగ శ్రీరామచంద్రుడే గాని సామాన్యమగు మానవసంసారి ఎన్నడును కాజాలడు - అనియును కలదు. కావుననే తత్వసంగ్రహరామాయణమందు పార్వతికి పరమేశ్వరు డిట్లుచెప్పెను. "శ్లో॥ ఏ మానవునకు నేనే రాముడను భావము లేదో - అతనిచే నుచ్చరింపబడిన రామనామమందు గల "రా" అను అక్షరము కేవల అగ్నిబీజ మగుటచే సంసారభక్షమును మాత్రమే

చేతర రామాయణ పురాణాదిష్వేవ ప్రతిపాదిత మితి మన్యే కింతు శ్రీమ ద్వాల్మీకిరామాయణేతు కేవల దశరథాత్మజ మానవత్వ తదీయ లీలాధర్మ ప్రవర్తనాదిక మేవ ప్రతిపాదితం. తస్య నాస్తి సర్వజ్ఞాదికం. శ్రీరామస్య ఇతిచ న్న. ప్రథమతః - యథా పంచోపనిషత్సు తత ఇతరత్రచ - శ్రీరామస్య సగుణ నిర్గుణలీలా సర్వస్వమపి యథా ప్రతిపాదితం తత్సర్వమపి వాల్మీకిరామాయణేఽపి పండిత మహాశయానాం దృశ్యమానత్వాత్. తద్వివరణ సర్వస్వమ ప్యనంతర మూచ్యతే అద్యతు శ్రీరామస్య సగుణ నిర్గుణాత్మక స్వరూపం, వేదే యథా నిరూప్యతే ఉపనిషద్రామాయణా దిష్వపి తదుపన్యస్యతే శ్రుతిబు పండితా ఏవోచ్యంతే శ్రీరామచంద్రః పంచోపనిషన్మయః విగ్రహః ఇతి॥ తదుపనిషన్మతేనైవ.

16. శ్రీరామ పంచోపనిషన్మయవిగ్రహత్వ నిరూపణమ్

కాని తాని పంచోపనిషన్నామానీతి చేత్ ఉచ్యతే - ముక్తికోపనిషచ్ఛ్రుత్యా, శ్రీమ దాంజనేయం ప్రతి శ్రీమ ద్దశరథపుత్ర రామచంద్రేణోక్తాష్టోత్తర శతోపనిషత్సు- ప్రథమం 46 సంఖ్యాక సీతోపనిషత్, ద్వితీయం- 54 సంఖ్యాక శ్రీరామ రహస్యోపనిషత్, తృతీయం - 55 సంఖ్యాక శ్రీరామ పూర్వోత్తర తాపినీయోపనిషత్ । ఇత్యేత త్త్రయమ ప్యథర్వణవేదీయం. అన్యచ్చ చతుర్థం-

ఇచ్చెను. కావున నేనే రాముడనని తెలుసుకొనుటకై సజ్జనులసన్నిధికి వెళదము రమ్ము" అని యున్నది. మరల నొక ప్రశ్న. అదేదందురా ? వినుడు.

ఇవన్నియును ఉపనిషత్తులందు ప్రతిపాదింపబడినవే కావున సాకేత దశరథరామచంద్రుని గూర్చి చెప్పబడినవి కావు. అతడు కేవల సగుణ మాయా మానుషావతారము. అదియే వాల్మీకిరామాయణమునందు చెప్పబడినది అని. అది సరికాదు. ఏలయన ? పైన చెప్పిన ఉపనిషత్తునందే వాల్మీక్యాది రామాయణాదులం దుపపాదించిన లీల లన్నియును శ్రీరామసంబంధములే యని చెప్పబడియుండుట వలన అదే సత్యము. కావుననే శ్రీ సీతారామచంద్రుని పంచోపనిషన్మయ దివ్య సుందర విగ్రహమని చెప్పెదరు పెద్దలు.

16. శ్రీరామ పంచోపనిషన్మయ విగ్రహత్వ నిరూపణము

ఆ పంచోపనిషత్తులు ఏవి యని అందురా వినుడు. శ్రీమదాంజనేయునకు శ్రీమ ద్దశరథరామచంద్రు డుపదేశించిన 108 ఉపనిషత్తులలో (1) 46 వ సీతోపనిషత్తు (2) 54 వ శ్రీరామరహస్యోపనిషత్తు (3) 55 వ శ్రీరామపూర్వోత్తర తాపినీయోపనిషత్తు. (ఈ మూడును అథర్వవేదీయ

91 సంఖ్యాకా తారసారోపనిషత్. పంచమంతు - 108 సంఖ్యాకా ముక్తికోపనిషచ్చ. ఇత్యేతద్వయ మపి యజుర్వేదీయే ఏవేతి విజ్ఞాయతే. తేషు ప్రతిపాదిత శ్రుతి ష్వల్పసంఖ్యాకం రామతత్త్వం పూర్వమేవోక్తం కించి దత్రాపి ప్రతిపాద్యతే తథాహి రామ ఇత్యనేన - "శ్రు॥ "రమంతే యోగినోఽనంతే నిత్యానందే చిదాత్మని । ఇతి రామపదేనాసౌ పరబ్రహ్మాఽభిధీయతే॥" ఇత్యాది పరశ్శత శ్రుత్యుక్త్యా శ్రీరామః పరమాత్మేతి నిరూప్యతే. అపిచ. "శ్రు॥ యథైవ వటబీజస్థః ప్రాకృతశ్చ మహాన్ ద్రుమః । తథైవ రామబీజస్థం జగదేత చ్చరాచర" మితి శ్రీరామం సర్వాత్మకత్వేన శ్రూయతే. అన్యచ్చ - "శ్రు॥ తత స్సింహాసనస్థ స్స ద్విభుజో రఘునందనః ।" ఇత్యాదినా శ్రీరామలీలాదిక మఖిలమ ప్యుపవర్ణితం దృశ్యతే శ్రుతిషు తథైవ పురాణ రామాయణే ష్వపి శ్రీరామస్య సగుణ స్వరూప సపరివార మాయామయ సర్వలీలా ప్రవర్తన మపి విశేషేన స్మర్యతే ఇత్యల మతివిస్తరేణ.

విశేషేణ - అగస్త్య సంహితాయాం - తృతీయాఽ ధ్యాయే ప్యేతథా స్మృతం॥ తథాహి - "శ్లో॥ గోలోకాఖ్యే త్వయోధ్యాయాం మూలసౌధే పరాత్పరః। సరూప సగుణో పేతః శ్రీరామ ఇతి విశ్రుతః॥ స ఏవహ పరో వాసుదేవ శ్శ్రీకృష్ణ ఇత్యపి। హిరణ్యగర్భ నామ్నావై నిర్గుణస్సగుణో ప్యసౌ॥ క్షీరాబ్ధౌ దేవదేవశ్చ లక్ష్మీనారాయణాత్మకః ।

ములు.) (4) 91 వ తారసారోఽపనిషత్తు, (5) 108 వ ముక్తికోపనిషత్తు (ఈ రెండును యజుర్వేదీయములు) అని తెలియవలెను.

ఏతావతా శ్రీరామచంద్రుడు అనగా - "శ్రు॥ జ్ఞానయోగులు తమ హృదయమందు నిరంతరము నేనా సచ్చిదానంద పరబ్రహ్మ మగుదు నను భావనచే స్మరింపబడుటవలన - పరబ్రహ్మమునకు "రామః" అను నామము పర్యాయపదమున నేర్పడెను. అట్టి బ్రహ్మమే మాయావిశేషముచేత శ్రు॥ సింహాసనాసీనుడును, ద్విభుజుడును, ఇత్యాది సగుణస్వరూపు డయ్యెను. అని ఉపనిషద్వచనములుచే శ్రీరామచంద్రుని నిర్గుణుడనియును, సగుణుడనియును భావించి ఉపాసింపవలయును. కావుననే శ్రు॥ సూక్ష్మమగు మర్రిగింజయందు విశాలమైన మర్రివృక్ష మెట్లు లీనమైయుండెనో అట్లే రామనామమందే సగుణ సరూపాత్మక ప్రపంచ మంతయు నాయనయందే కల్పింపబడినది. రామేతరమే లేదని కలదుగావున శ్రీరామచంద్రుని సర్వాత్మకునిగ వేద ముపదేశించుటవలన సర్వ మూ రామమయమగును. రామేతర మేదియును లేదు. గాన రామశబ్దముచే సర్వ ముచ్చరింపవచ్చునని - శ్రీరామనామ నిరుక్తిని (అర్థమును) సంగ్రహముగ చెప్పినట్లే యైనది.

ఇట్లుగావుననే అగస్త్యసంహితయందు 3 వ అధ్యాయమునను ఈ విధమున చెప్పబడెను. స్మృ॥ అయోధ్యయందే దశరథరాముడు ప్రతిపాదింపబడెనో - అతడే అప్రాకృతమగు గోలోకమున గల అయోధ్యా మూలసౌధమందు సపరివారుడై సగుణ సరూపుడై కలడు. అతడే పరమపదమున వాసుదేవుడై యుండెను. అతడే శ్రీ గోలోక మధురయందు శ్రీకృష్ణుడై యుండెను. సగుణ బ్రహ్మలోకమున హిరణ్యగర్భుడు సగుణ నిర్గుణాత్మకుడుగను - క్షీరాబ్ధియందు లక్ష్మీనారాయ

స విరాడ్విశ్వరూపశ్చ తదంతస్థాశ్చ మూలతః॥ మూర్తి త్రయస్వరూపేణ రామ ఏవ స ఏవహి । త్రేతాయుగే దాశరథి ర్భూత్వా సర్వం చకార సః॥ శేషోఽభూ ల్లక్ష్మణో లక్ష్మీ ర్జానకీ శంఖ చక్రకౌ । జాతౌ భరత శత్రుఘ్నౌ దేవా స్సర్వేపి వానరాః॥ రామేణైవం జగత్సర్వం సృష్టం తేన ప్రధాయతే । రామేణ స్థితి మాప్నోతి రామేణైవ ప్రలీయతే॥ రామా న్నాస్త్యంతరం కించి త్సర్వం రామ మయం జగత్॥ ఇతి॥ ఏవమేవ వసిష్ఠ సంహితాయాం బ్రహ్మ పాద్మ పురాణేషు అర్థపంచక వివరణేచ దృశ్యతే. అతఏవోక్తం భారద్వాజసంహితాయా మపి- "శ్లో॥ నారాయణోఽపి రామాంశ శ్శంఖచక్రగదాధరః । చతుర్భుజ స్వరూపేణ వైకుంఠేతు ప్రకాశ్య" తేతి స్మర్యతే.

తదుపబృంహణరూపేణ - అథర్వవేదీయ వేదసారో ఉపనిషత్స్వపి జనక యాజ్ఞవల్క్య సంవాద రూపేణాపి శ్రూయతే - తథాహి "శ్రు॥ విరజాయాః పరేపారే వైకుంఠం యత్పరం పదం । తస్మాదుపరి గోలోక స్సచ్చిదింద్రియగోచరః॥ సర్వైశ్వర్య శ్చాపి లోకైశ్వర్య శ్చత్వం ప్రకృతిమండలాత్ । తన్మధ్యే మధామాస్తి సాకేతం యత్పరాత్పరం॥ ఇతి. (వసిష్ఠసంహితామ ప్యేవం దృశ్యతే) పునశ్చ తదథర్వణవేదీయ వేదసారోఽపనిషద్యేవ- "శ్రు॥ తన్మధ్యే రాజతేఽయోధ్యా సచ్చిదానందరూపిణీ । తత్ర లోకే చతుర్బాహూ రామో నారాయణః ప్రభుః । అయో

ణుడుగను - సృష్టి స్థితి లయ కారణార్థమై మూర్తిత్రియ రూపుడుగనుండి - త్రేతాయుగమున దేవర్షి ప్రార్థనచే దుష్టశిక్షణ, శిష్టరక్షణార్థమై ఆతడే దశరథరాముడై యవతరించి రామాయణమున ప్రతిపాదింపబడిన సర్వలీలల నాచరించెను. ఆ సమయమున శేషుడే లక్ష్మణుడుగను లక్ష్మీదేవి జానకిగను, శంఖ చక్రములే భరత శత్రుఘ్నులుగను దేవతలందరును వానరులుగను పరిణమించిరి. కాని ఇదంతయును రామేతరము కాదు. రామునివలననే సృష్టి స్థితి లయములు కల్పింపబడెను. కావుననే అంతా రామమయమే కాని రామేతరము లేదని కలదు. ఇటులనే వశిష్ఠసంహితయందును అర్థపంచక వివరణ గ్రంథమందును కలదు. మరల భారద్వాజన సంహిత యందును "క్షీరాబ్ధియందుగల ఆదినారాయణుడు శంఖ చక్ర గదా పద్మములు నాలుగు చేతులతో ధరించి లక్ష్మీదేవితో విరాజిల్లును. అట్టి నారాయణుడును రామాంశసంభూతుడే అగును" అని కలదు. అధర్వవేదీయ వేదసారోఽపనిషత్తు నందును జనక యాజ్ఞవల్క్య సంవాదరూపమునను యిట్లే కలదు.

అదెట్లందురా వినుడు. "శ్రు॥ విరజానది కావలప్రదేశమున పరమపద మను వైకుంఠము కలదు. దానిపైని సచ్చిదానందాత్మక మయ్యును తదర్థుల కింద్రియగోచరమగు గోలోకమున నయోధ్య కలదు. అది సర్వలోకములకును ప్రకృతిమండలములకు ఉపరిభాగమున నున్నది. ఆ గోలోకమందే శ్రీరామనిలయమగు సాకేత మను పరాత్పరుని గృహము కలదు. (అని యున్నది.) వశిష్ఠసంహిత యందును యిటులనే కలదు. తదుపరి "శ్రు॥ ఆ గోలోకమున సచ్చిదానందరూపమగు నయోధ్య ప్రకాశించుచున్నది. ఆ లోకమున నే చతుర్బాహువులతో శ్రీమన్నారాయణాత్మకుడగు శ్రీరామచంద్రుడు కలదు. ఆ భగవంతుడే భూలోకమున అయోధ్యయం దవతరించెను. అని ఇది ప్రథమఖండమున కలదు.

ధ్యాయాం స ఏవాత్ర హ్యవతారో భవేదిహ॥ ఇతి ప్రథమః ఖండః॥ అథ ద్వితీయః ఖండః - "శ్రు॥ యాఽయోధ్యాపురీ సా సర్వవైకుంఠానామేవ మూలాధారా. తస్యాం నిత్యమేవ సీతారామయో ర్విహారస్థల మస్తీత్యథర్వణీశ్రుతిః॥" ఇత్యుక్త్వా శ్రీరామోపాసకానాం ముక్తిమార్గమ ప్యేతథా శ్రావితః తథాహి - శ్రు॥ ప్రారబ్ధం పరిభుజ్యాఽథ భిత్వా సూర్యాదిమండలమ్। ప్రకృతే ర్మండలం త్యక్త్వా స్నాత్వాథ విరజాంభసా॥ అతివేగేన తాం తీర్త్వా ప్రాప్య సాకేతకం యథా। నానారత్నమయం దివ్యం శ్రీరామ భవనం శుభం॥ తత్ర శ్రీ భరతాద్యైశ్చ సేవ్యమానం మహాప్రభుం। విరాజమానం వైదేహ్యా రత్నసింహాసనే శుభే॥ స్వస్వరూపాత్మకం ప్రాప్య జ్ఞాత్వా సర్వసుఖప్రదం। పరానందమయో భూత్వాఽవస్థానం ఫలముచ్యతే॥" ఇతి.

పునశ్చ శివసంహితాయాం 5 పటలే 20 అధ్యాయే తు "శ్లో॥ ముక్తిస్థాన మయోధ్యైవ భక్తిస్థానంచ శాశ్వతమ్। అయోధ్యానగరీ నిత్యా సచ్చిదానందరూపిణీ॥ యస్యాంశాంశేన సంభూతా విరజాది సరిద్వరాః। పూర్ణః పూర్ణతమో రామ స్సచ్చిదానంద విగ్రహః॥ అయోధ్యాం క్వాపి సంత్యజ్య స క్వచి న్నైవ గచ్ఛతి।" ఇతి. తథాచ యజుర్వేదశ్రుతిః॥ అష్టాచక్రా నవద్వారా - ఇతి॥ యథా శ్రీరామచంద్రస్య మాహాత్మ్య మస్తి తథైవ సీతా మాహాత్మ్య మపి సంహితోపనిషదాదిషు ఏవం

ఇక ద్వితీయఖండమున అయోధ్యాపురి యనునది సర్వవైకుంఠములకును మూలాధారము. అచట శాశ్వతమగు సీతారాముల విహారస్థలము కలదని అథర్వశ్రుతి పలికి మరల శ్రీరామోపాసకులకు ముక్తిమార్గవిధమును ఆ శ్రుతి యిటుల చెప్పుచున్నది. "శ్రు॥ రామసాకేతముక్తి చెందువాడీలోకముననే సర్వప్రారబ్ధ మనుభవించి సూర్యాది ప్రకృతిమండలముల భేదించుకొని వెళ్ళి విరజానదిలో స్నానమాడి దానిని దాటి సాకేత మను శ్రీరామధామము చేరి అందు నానారత్న విభూషితమగు సింహాసనము చుట్టును భరతాదులు సేవింప సీతతో నాసీనులయి యున్న శ్రీరామచంద్రుడే తానను విజ్ఞాన మాతని కలిగి తత్సుఖమనుభవించి పరమానందమయుడై శ్రీరామునితో చేరుటే ఫలము. (అని చెప్పబడినది.)

మరల శివసంహిత 5 వ పటల 20 వ అధ్యాయమున "శ్లో॥ భక్తిస్థానమును, ముక్తిస్థానమును శాశ్వతమగు నయోధ్యయే యగును. అది సచ్చిదానందరూపము. దాని యంశాంశముచేతనే విరజాదు లుద్భవించెను. అచ్చట పరిపూర్ణతను సచ్చిదానందరూపుడగు శ్రీరామచంద్రుడు కలడు. అతడా సాకేతమును ఎన్నడును విడచి ఎచ్చటికిని పోజాలడు. (అని కలదు.) అటులనే యజుర్వేదమందు "శ్రు॥ ఎనిమిది చక్రములు, తొమ్మిది ద్వారములను అయోధ్య ప్రతిపాదక శ్రుతి కలదు. ఇచ్చట శ్రీరామ మాహాత్మ్య మెట్లు చెప్పబడినదో సంహితోపనిషత్తులం దట్లే సీతా మాహాత్మ్యము సహితము చెప్ప

ప్రతిపాద్యతే॥ తథాహి - అగస్త్య సంహితాయాం 41 అధ్యాయే జానకీ స్తవరాజాఖ్య మస్తి- తదపి 41 శ్లోకాత్మక మేవ తస్య శ్రీమచ్ఛంకరాచార్యప్రణీత సుబోధినీవ్యాఖ్యాన మస్తి సాక్షా చ్ఛేష ఏవాగస్త్యం ప్రతిబోధితవాన్. తస్మిన్ 3 శ్లోకమిదం. శ్లో॥ బ్రవీమి స్తవరాజం తే శ్రీ శివేన ప్రభాషితం । శ్రుతం శ్రీవక్త్రతో దివ్యం పావనానాంచ పావనమ్॥ 4. చిరా రారాధనం తస్య మంత్రరాజేన భక్తితః । కదాచి చ్ఛ్రీ శివో రూపం జ్ఞాతు మిచ్ఛ ద్ధరేః పదం॥ (వ్యా॥ హరేః పద మిత్యత్ర శ్రీరామచంద్రస్య నిజరూప మిత్యర్థః) 6 ప్రసన్నోఽభూ త్తథారామ శ్చిన్మయః కరుణాకరః । మంత్రారాధ్యేన రూపేణ భజనీయ స్సతాం ప్రభుః॥ శ్రీరామ ఉవాచ :- 7 ద్రష్టు మిచ్ఛసి యద్రూపం మదీయం భావనాస్పదం । ఆహ్లాదినీం పరాంశక్తిం స్తుయా త్సాన్త్వత సమ్మతం। 8. శ్లో॥ తయారాధ్య స్సదారామ స్తదాధీన స్తయా వినా । తిష్ఠామి న క్షణం శంభో జీవనం పరమం మమ॥ ఇత్యత్ర ప్రథమశ్లోకస్య వ్యాఖ్యానే జానకీ నామ శ్రీమరాస్య కాచి దనిర్వాచ్యా శక్తి రస్తి. తతః పరం పునశ్చ 45 సంఖ్యాక అథర్వణీయ సీతోపనిషత్సు - సీతాప్రార్థనా శ్లోకః - ఇచ్ఛా జ్ఞాన క్రియా శక్తి త్రయం యద్భావ సాధనం । తద్బ్రహ్మసత్తా సామాన్యం సీతాతత్త్వ ముపాస్మహే॥ ఇతి॥ సకారస్సత్య మమృతం తకార స్తార ఉచ్యతే। విష్ణుః ప్రపంచబీజంచ మాయా ఈకార ఉచ్యతే॥

బడినది. అదెట్లన అగస్త్యసంహితయందు 41 వ అధ్యాయమున జానకీ స్తవరాజమని 41 శ్లోకములతో కలదు. దానికి శ్రీమచ్ఛంకరాచార్య కృత సుబోధినీవ్యాఖ్యానము కలదు. (అది సాక్షాత్ శేషునిచేత నగస్త్యునకు బోధింపబడినది, దానిలోని 3 వ శ్లోకమిది.) శేషుడు చెప్పుచున్నాడు శ్లో॥ ఈ జానకీ స్తవరాజము శ్రీరామచంద్రునిచే శివునకు (శివో మహేశ్వరశ్శంభుః) అను శివాష్టోత్తరనామములతోగల అ పరమశివుడే విష్ణుపత్నియగు శ్రీమహాలక్ష్మికిని, ఆమెచే నాకును వరుసగా నుపదేశింపబడెను. 4 వ శ్లో॥ ఒకప్పుడు శివుడు శ్రీరామచంద్రుని యథార్థస్వరూపమును తెలియగోరి శ్రీరామతారక షడక్షర మంత్రరాజోపాసన చేసెను. 6 శ్లో॥ అంత శ్రీరామచంద్రుడు మంత్రోక్తరూపమున శివునకు ప్రసన్నుడై యిట్లు పలికెను. 7 శ్లో॥ నీవు నా యదార్థస్వరూపమును తెలిసికొనగోరినచో ఆహ్లాదిని యను పరాశక్తిని జానకీరూపమున స్తుతింపుము. 8 శ్లో॥ నేనా శక్తిచే నిరంతర మారాధింపబడి ఆమెకు స్వాధీనుడనై క్షణకాలమైనను వీడక నుందును. నాకా దేవియే జీవకారణము. (అని కలదు.) ఈ జానకీ స్తవరాజమున మొదటిశ్లోక వ్యాఖ్యయందు జానకి యనగా శ్రీరామచంద్రుని అనిర్వాచ్యమైన ఒక శక్తియని మాత్రమే కలదు. అటుపిమ్మట జానకీ స్తవరాజము చెప్పబడినది.

పిమ్మట 45 వ అథర్వణీయ సీతోపనిషత్తునందు ధ్యానశ్లో॥ ఇచ్ఛా జ్ఞాన క్రియాశక్తులే సీతాస్వరూపము. ఏవి పరమాత్మను తెలిసికొనుటకు సాధనము లగునో అట్టి సాక్షాత్పరబ్రహ్మ సామాన్యసత్తా రూపమయిన సీతాదేవిని ధ్యానించుచున్నాను. అని కలదు. శ్రు. సీతా యను శబ్దమందు స - ఈ - తా - యను మూడు విభాగములు కలవు. అందు సకారమే సర్వాత్మకమగు నిర్మల పరమాత్మ. తకారమే తరించు సాధనము. ఈ రెంటిమధ్యన గల ఈకారమే ప్రపంచబీజమగు మాయావిష్ణ్వాత్మకము.

శ్రు॥ ప్రథమా బ్రహ్మమయీ స్వాధ్యాయకాలే ప్రసన్నా ద్వితీయా భూతలే హలాగ్రే సముత్పన్నా. తృతీయా ఈకారరూపిణీ। అవ్యక్తస్వరూపా భగవతీ॥ సీతా ఇత్యుదాహరంతి. శ్రీరామ సాన్నిధ్యవశాజ్జగదానంద కారిణీ। ఉత్పత్తి స్థితి సంహార కారిణీ సర్వదేహినాం॥ సీతా భగవతీ జ్ఞేయా మూలప్రకృతి సంజ్ఞితా। ప్రణవత్వాత్ప్రకృతి రితి వదంతి బ్రహ్మవాదినః॥ శ్రు॥ అథాతో బ్రహ్మజిజ్ఞాసేతిచ సా సర్వవేదమయీ, సా దేవీ త్రిధా భవతి శక్త్యాత్మనా ఇచ్ఛాశక్తిః, క్రియాశక్తిః, జ్ఞానశక్తి రితి। ఇచ్ఛాశక్తి స్త్రిధా భవతి - శ్రీ భూమీ నీలాత్మికా ఇతి॥ తేషు తాకారజ్ఞాన శక్తిరేవ శ్రీమద్వాల్మీకిరామాయణే ప్రతిపాదితా సీతా ఇతి జ్ఞేయం. అపిచ లక్షాత్మక స్కాందే జ్ఞానసంహితాయాం 7 అధ్యాయే -

శ్లో॥ వైదికం వైష్ణవం చైవ, శాక్తం సౌరం గజాననం। విజ్ఞానంచ సమాలోచ్య యదేత త్ప్రతినిశ్చితం॥ ఇత్యస్య శ్లోకస్య వ్యాఖ్యా 1. వైదిక మౌపనిషదం వేదాత్మకంచ తదేవాద్వైతం తత్పూర్వభాగస్యైవ స్మార్తమితి పూర్వమీమాంసాత్మకం. 2. వైష్ణవం పాంచరాత్రోక్తం- 3. శైవం షడర్థాగమ శాస్త్రీయం. 4 శాక్తేయం మహోచ్ఛుష్మాద్యుక్తం. 5. సౌరం ఆదిత్యపురాణోక్తం, 6. గాణాపత్యం ఆర్షం గణేశపురాణోక్తం ఇత్యేత త్సర్వం తత్తన్మత నామ పురస్సర మద్వైత మేవేతి॥ అత

శ్రు. అందు మొదటి సకారము వేదస్వరూపము, స్వాధ్యాయకాల ప్రసన్నాత్మకము. రెండవ తాకారము భూమియందు నాగేటిచాలున నుద్భవించినది. మూడవదగు ఈకారము అవ్యక్తరూపమగు న భగవతీ మాయాస్వరూపము, ఈ మూటిని కలిపి "సీతా" యని చెప్పబడినది. ఆ సీతాతత్వము శ్రీరాముని సాన్నిధ్యవశముచే జగదానందకారణ మగును. లేనిచో సర్వదేహులకు ఉత్పత్తి స్థితి లయకారణ మగును. ఆ సీత మూలప్రకృతియగు భగవతి యని తెలియవలెను. ప్రణవస్వరూప మగుటచే ప్రకృతియని బ్రహ్మవాదుల పిలుతురు. వేదమయి యనగా అథాతో బ్రహ్మజిజ్ఞాసా అనుటాదిగా గల సర్వవేదమయి అని యర్థము. మరల నా దేవి మూడు విధములు. ఇచ్ఛా జ్ఞాన క్రియాశక్తు లవి. మరల నా ఇచ్ఛాశక్తి మూడు విధములు, వారే శ్రీ, భూ, నీలా దేవు లగుదురు. ఇందు శ్రీమద్వాల్మీకిరామాయణ మందు ప్రతిపాదింపబడిన సీత తాకారాత్మికా జ్ఞానశక్తి యగును.

మరియు లక్షాత్మక స్కాందమందు జ్ఞానసంహితలోని 7 వ అధ్యాయమున నిట్లు కలదు. శ్లో. 1. వైదికమనియును 2. వైష్ణవ మనియును 3. శాక్తమనియును 4. సౌరమనియును 5. గాణాపత్యమనియును చెప్పబడిన ఉపాసనావిజ్ఞాన మాలోచించి నిశ్చయింపబడిన దీ యద్వైతము - అను శ్లోకమున కీ విధమయిన వ్యాఖ్యానము కలదు. 1. వైదికమనగా వేదాత్మకోపనిషదుక్తము దానికే అద్వైతమని పేరు. దాని పూర్వభాగమునకే స్మార్తమనియును, పూర్వమీమాంస యనియును పేరు. 2. వైష్ణవ మనగా పాంచరాత్రోక్తము. 3. శైవ మనగా షడర్థాగమ శాస్త్రీయము. 4. శాక్తేయ మనగా మహోచ్ఛుష్మాద్యుక్తము. 5. సౌరమనగా ఆదిత్య పురాణోక్తము 6. గాణాపత్య మనగా ఆర్షము, గణేశపురాణోక్తము. ఇదంతయును ఆ యా నామభేదములచే చెప్పబడిన యద్వైతమే యని.

కావుననే సూత్రభాష్యమందు శ్రీమచ్ఛంకరభగవత్పాదుల

ఏవ సూత్రభాష్యే। "అపిచ స్మర్యతే" ఇత్యస్య సూత్రస్య భాష్యే శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యైః అత్ర త్రిపురారహస్యే సంవర్తక కథామపి ప్రమాణత్వేన ప్రస్తావితం పునః తస్మిన్ గ్రంథే ఏవ సృష్టికారణం సర్వకర్తారస్య స్వతంత్రాత్మకస్యచ పరమాత్మనో యచ్ఛక్త్యా నియతమ్ తం తత్పరమాత్మానం కేచిత్ విష్ణు మాహుః - కేచిద్దైవ శివమన్యే గణేశ్వరం। కర్మప్రధాన రూప సూర్యం వై శక్తిమిత్యపి। ఇతి తస్మాత్సర్వం పరమాత్మాత్మన శక్త్యాత్మకమేవేతి సిద్ధాంతః ఇతి ఉక్తం హి - గోపాలతాపినీయోపనిషత్సు — శ్రు॥ ఓమిత్యేవ నృసింహశ్చ రామః కృష్ణశ్చ బ్రహ్మతత్ । అకారో నారసింహశ్చ ఉకారో రామ ఉచ్యతే। మకారః కృష్ణరూపస్తు ఓంకార ఇవ తే త్రయః॥ ఇతి శ్రూయతే. - తథాత్ర ఉకార ఏవ ప్రణవబీజ రూపత్వాత్ । ఉకారాత్మక శ్రీరామ ఏవ సర్వమితి సిద్ధాంతితం భవతి అధ్యాత్మాది రామాయణేష్వపి ఏవమేవ దృశ్యతే॥ అత స్సత్యం ఉపర్యుక్తం సర్వం.

18. అధ్యాత్మ వాల్మీకి రామాయణయో రాద్యత్వ నిర్ణయః

నను అధ్యాత్మ వాల్మీకిరామాయణయో రాద్యత్వం కస్యేతిచేత్ - ఉచ్యతే. వేదవేదాంత సంహితా పురాణేతిహాసాది శ్రుతి స్మృతి మూలకత్వా దధ్యాత్మరామాయణ

"అపిచ స్మర్యతే" అను సూత్రభాష్యమందు - త్రిపురారహస్యమందు చెప్పబడిన సంవర్తకకథను ప్రమాణముగ గైకొని ప్రస్తావించెను. మరల నా త్రిపురారహస్య గ్రంథమందే - సృష్టికర్తయు స్వతంత్రాత్మకుడగు నే పరమాత్మశక్తిచే నేర్పడెనో అట్టి జగత్కారణమగు నా పరమాత్మను కొందరు విష్ణుదేవుడనియు, శివుడనియు. గణేశ్వరుడనియు, కర్మప్రధాన రూపుడగు సూర్యుడనియు శక్తి యనియు చెప్పెదరు. కాని యిదంతయు నా పరమాత్ముని యాత్మశక్తియనియే సిద్ధాంతము అని చెప్పబడినది.

గోపాలతాపినీయోపనిషత్తునందు శ్రు॥ బ్రహ్మమే ఓంకారము. దానియందు గల అకార ఉకార మకారములే నృసింహ రామ కృష్ణావతారములు కావున నా ముగ్గురును ఓంకారమే యగుదురు. (అని శ్రుతమగుచున్నది.) కావున నా మూటియందును మధ్యగల ఉకారమే ప్రణవబీజ రూపము కావున ఉకారాత్మక రామచంద్రుడే సర్వమని సిద్ధాంతమైనట్లు తోచుచున్నది. అటుల కానిచో నా మూటియందుకారము లోపించినచో "అం" అనియును - దాని కర్థము శూన్యమని యేర్పడునుగావున ఉకారమే బీజభూతమని తెలియుచున్నది. అధ్యాత్మాదిరామాయణము లందును ఈ భావమే కనిపించును. కావున నీ చెప్పిన దంతయు సత్యమే యగును.

అధ్యాత్మ వాల్మీకిరామాయణములలో నేది మొదటిదను నిర్ణయము.

అటులైన నధ్యాత్మ వాల్మీకిరామాయణములలో నేది మొదటిదని నచో ? వేదాంతశ్రుత్యనుసార ప్రధానముగ చెప్పబడియుండుట వలన అధ్యాత్మరామాయణము మొదటి దనియును దాని ననుసరించిన తత

స్యైవాద్యత్వం. తత్రైవ తత్త్వసంగ్రహే ద్వారా రామాయణ సమూహస్యాపి తద్వదేవ ప్రతిపాదనా దేవేతి నిర్వివాదః। ఉక్తంహి - అధ్యాత్మరామాయణోత్తరకాండే షష్ఠసర్గే శ్రీమద్వాల్మీకిరామాయణోత్పత్తి ప్రస్తావనాయాం - శ్లో॥ కృత్స్నం రామాయణం ప్రాహ కావ్యం బాలకయో ర్మునిః శంకరేణ పురాప్రోక్తం పార్వత్యై పరమాగమేతి సూతపౌరాణికవచనరూపేణ తథైవ బ్రహ్మాండ పురాణేపి 42 అధ్యాయే సనత్కుమారం ప్రతి శంకరవచనం. శ్లో॥ శతకోటి శ్లోకమితం తు లోకస్థం ప్రవిస్తరం సహస్రాణి చతుర్వింశ శ్లోకానాం సంఖ్యయా యుతః॥ ఉపదిశ మహం తస్య వాల్మీకే ర్భావితాత్మనః ఇతి॥ "పురాతన స్యాదర్కస్య పురాణం తద్విమర్శధా॥" ఇత్యుక్త్వా శు॥ ఈశాన స్సర్వవిద్యానా మితి శ్రుత్యాచ ఈశ్వరస్సర్వవిద్యానిధి స్వరూపత్వా న్మయా ప్రేరిత మిత్యుక్తం॥ ఉక్త వక్తవ్య వచనానుగ్రహవశాత్. అతః 24 సంఖ్యాక త్రేతాయాం శ్రీరామస్యకాలే దశ సహస్రవర్షాంతే సీతావిసర్జనానంతరం సీతా దేవ్యాః ప్రాతివ్రత్య ప్రకటనార్థమేవ ఖలు శ్రీమద్వాల్మీకిరామాయణోత్పత్తిరితి నిర్ణీయతే అతః అధ్యాత్మాది రామాయణానంతర కాలీనత్వమేవేతి నిశ్చేతవ్యం భవతి. శ్రీమద్వాల్మీకిరామాయణస్య. తదాచేత్ వాల్మీకిరామాయణావిర్భావాత్పూర్వం శ్లోకస్వరూపత్వం నాస్తీతి ప్రాప్తిః. తథాచే ద్వ్యమ్మద్వచనాని కథం సంగచ్ఛతేతిచే త్తన్మందం॥ వేదోక్తాని చార్షాణి

సంగ్రహే ద్వారా రామాయణము లన్నియును మొదటనే యని నిర్వివాద ముగ చెప్పవచ్చును. ఈ విషయ మధ్యాత్మరామాయణోత్తరకాండమున 6 సర్గయందు రామాయణోత్పత్తి ప్రస్తావనయందు- శ్లో॥ శ్రీవాల్మీకిమహర్షి అంతకు పూర్వము శంకరుడు పార్వతికి చెప్పిన రామాయణమును స్వీయ శ్లోకములచే రచించి కుశలవులకు బోధించెను. అని సూత పౌరాణికవచన రూపమున గలదు. బ్రహ్మాండపురాణమందును, 142 అధ్యాయమున సనత్కుమారునితో శంకరు డిట్లు చెప్పుచున్నాడు. "నా నన్నిచిన గం శతకోటిశ్లోకప్రవిస్తర రామాయణమునుండి 24 వేల శ్లోకముల గ్రంథ మును మాత్రము నేను వాల్మీకిమహర్షికి స్ఫురింపజేసితిని" అని సర్వ విద్యాప్రదానావిర్భావ కారణుడగు శివుడు చెప్పుటవలనను వైవస్వత మన్వంతర 24 వ త్రేతాయుగమందు శ్రీరామరాజ్యకాలమందు వాల్మీకి స్వయముగా రామాయణము సీతాపాతివ్రత్య ప్రకటనార్థమై రచించె ననుట సర్వసమ్మత మయినదే కావున తదనంతరమే వాల్మీకిరామాయణ మని నిశ్చయసిద్ధాంతము.

అటులయినచో వాల్మీకిరామాయణావిర్భావమునకు పూర్వము శ్లోకస్వరూపమే లేదను వాదము గలదని చెప్పుట చాలా పొరపాటు

పరంపరా ప్రాప్తాని శ్లోకా న్యనేకాని తత్పూర్వ మపి సంతి । కింతు - కవీనాం స్వయం నిర్మితాని శ్లోకాని కావ్యరూపగ్రంథాని నాస్తీతిచేదభిమతమేవాస్మాకమపి ఇష్టాపత్తిః. తత్పూర్వం శ్లోకలక్షణ స్వరూపాఽవిజ్ఞాత వాల్మీకిముఖతః ఈశ్వరసంకల్పాత్ బ్రహ్మానుగ్రహా త్సరస్వతీప్రేరణాత్ - అనుష్టుప్ ఛందోరూప 'మానిషా'దేతిశ్లోకావిర్భవమాసీత్. ఇతి రామాయణేప్యస్తి కిల శ్రుతిషు అనుష్టుప్ఛందోత్పత్తి కాల ఏవం శ్రూయతే శ్రు॥ పత్త ఏకవింశతి నిరమిమీత తదనుష్టుప్ ఛందోఽన్వసృజత - అనుష్టుప్ సర్వాణి ఛందాంసి మహీయంతే ఇతి తదేవ సర్వఛందోరూపత్వాచ్చ. వేదప్రకాశనకాలస్తు - శ్రు॥ యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యోవై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై॥ ఇతి శ్రూయమాణత్వాత్॥

పునశ్చ సృష్ట్యాదావేవ మనునా ప్రథమతః నిర్మిత మనుస్మృత్యాఖ్య ధర్మశాస్త్రస్మృతిరపి కేవలానుష్టుప్ శ్లోకరూపేణైవ దృశ్యమానత్వాచ్చ॥ వాల్మీకిరామాయణావిర్భావాత్పూర్వమపి ఛందోబద్ధశ్లోకా న్యనేకాని సంతి. కింతు - తత్పూర్వశ్లోకాని సర్వాణి ఋషిపరంపరా ప్రోక్తేతిహాసరూపాణ్యేవ. అతఏవ- ఇతిహాస మిత్యత్ర॥ ఇతి- ఏవం-హా- (పార్వం, ఆస = అస్తీత్యర్థః । అత ఏవోక్త సమాధానం సమీచీనం భవతి॥

నను? శ్రీమ ద్వాల్మీకిరామాయణస్యగాయత్రీ శ్లోక

వాల్మీకికి శ్లోకరచన తెలియకపోయినను ఆతవినోట సరస్వతీప్రేరణచే శ్లోకమే ఆవిర్భవించిన కారణమువలనను. అనుష్టుప్ ఛందోత్పత్తికాలము వేదమునందు - శ్రు॥ వరుసగా ఇరువదియొక్క ఛందస్సులతో అనుష్టుప్ ఛందస్సు సృజింపబడెనని యుండుటవలనను సర్వఛందస్సులందు అనుష్టుప్ గొప్పదని యుండుటవలనను అట్టి సృష్ట్యాదియందే వైవస్వతమనువు తన ధర్మశాస్త్ర నిబంధస్మృతిని కేవలాఽనుష్టుప్ శ్లోకరూపమున రచించుటవలనను, వాల్మీకిరామాయణావిర్భావమునకు పూర్వమే ఛందోబద్ధ శ్లోకము లనేకములు కలవు. కాని ఆశ్లోకములు పౌరుష వాగ్రూపములుగను కావ్య లక్షణ లక్షితరూపముననను లేవు. ఆ శ్లోకము లన్నియును పరంపరా ప్రోక్త ఇతిహాసరూపమున మాత్రమే కలవు. కావుననే వాల్మీకిమహర్షికి ఆదికవి యనియును, ఆయన రచించిన రామాయణమునకు ఆదికావ్యమని కావ్యరూపమున నదివరకు గ్రంథములు లేని కారణముననను విఖ్యాతి కలిగెను అని తెలియవలెను.

అటులయినచో వాల్మీకిరామాయణమందు ప్రతిసహస్రాదియందును గాయత్రీమంత్రాక్షరములు 24 లో నొక్కొక్కటిచొ॥ నుంచి 24 వేల శ్లోకములువాల్మీకి రచించెనుగదా। అట్టివాల్మీకిరామాయణమునకు గాయత్ర్యక్షర మంత్రసంబంధ మేల యందురా ? వినుడు. ఛాందోగ్యమందు "శ్రు॥ ఈ

సంబంధః కుత ఇతిచేత్ ? తత్కావ్యమాహాత్మ్య విశేషార్థ మేవ. సర్వమంత్రాత్మకత్వా ద్గాయత్రీమంత్రస్య తథాహి శ్రుతిః - న గాయత్ర్యాః పరం మంత్ర మిత్యుక్తత్వాత్. గాయత్రీవా ఇదగ్ం సర్వం సైషా గాయత్రీ చతుష్పదా షడ్విధా॥ ఇతి ఛాందోగ్యే శ్రూయమాణత్వా ద్గాయత్రీ మంత్రపాద చతుష్టయే ష్వేకైకపాదస్య షడక్షరపరిమితా ఇత్యాదినా చతుర్వేదస్వరూప ఇతి వ్యజ్యతే। అత ఏవ సైవ శ్రుతిః షట్కుక్షిస్థానాని - 1. వాక్, 2 భూతాని 3. పృథ్వీ, 4 శరీరం, 5 హృదయం, 6. ప్రాణమితి శ్రావ యిత్వా అంతతః శ్రు॥ తావానస్య మహిమా ఇతి శ్రూయతే - అతఏవ తదక్షరాత్మక వాల్మీకిరామాయణస్యాదిమ శ్లోకః॥ శ్రు॥ అథో రామా సావిత్రీ ఇతి - శ్రు॥ న గాయత్ర్యాః పరంమంత్ర మితిచ శ్రూయతే। ఇత్యేత ద్గాయత్రీ చతుర్వేదేష్వపి శ్రూయతే। సర్వత్ర విశ్వామిత్రాద్యా ఏవ ఋషయః కింతు- గాయత్రీ ఛంద ఇత్యత్ర అష్టాక్షరపరిమితి చతుష్పదా ఇత్యుక్తప్రదేశేతు ఋగ్వేదప్రాతిశాఖ్యాయాం గాయత్రీ ఛందేపి ఏకాక్షరలోపే నిచృద్గాయత్రీ ఇతి ద్వ్యక్షర లోపేతు (భూర్గాయత్రీ ఛందఇత్యపినిర్ణీతం.) తథాపి 24 అక్షరత్వం సర్వత్ర సమానమేవ. తథాపి తైత్తిరీయారణ్యకే ఉపనిషత్సుచ గాయత్ర్యాః నిర్గుణోపాసనమ ప్యస్తి। గాయత్రీ నామ స్త్రీపుం రూపత్వాత్ పంచాయతన స్వరూప ఇతిచ ప్రతిపాదితం పురాణాదిషు. అతఏవ శ్రీమ ద్వాల్మీకిమహర్షి

85)

కనబడు, వినబడు, ఊహింపబడునదంతయును గాయత్రియే కదా। అట్టి గాయత్రి మంత్రమునకు 4 పాదములు - ప్రతిపాదమున కారక్షరములని యును - ఆ నాలుగు పాదములే నాలుగు వేదములు. కావుననే దానిక ఆరుకుక్షులని చెప్పబడినది. అట్టి ఆరు విధాక్షరస్వరూపములు 1. వాక్కు. 2. భూతములు, 3. పృథివి, 4. శరీరము, 5 హృదయము. 6. ప్రాణ మని తెలియుచు ఆ గాయత్రీమహిమ యింత గొప్పదని తెలియబడుట వలన. - సరియే కాని -

అటులయిన "శ్రీమ ద్వాల్మీకిరామాయణము"నకు గాయత్రీశ్లోక సంపుటి యేల కలిగినదనినచో - ఆ కావ్య మాహాత్మ్యాతిశయార్థమే వేదార్థమే గావున నటుల గావింపబడినదని తెలియవలెను.

శ్రు॥ గాయత్రికన్న నెక్కువయిన మంత్రమే లేదనియును, శ్రు॥ శ్యామలవర్ణుడయిన శ్రీరాముడును గాయత్రియే యనియును శ్రుతమగు చున్నది. ఇట్టి గాయత్రిమంత్రము నాలుగువేదములందును శ్రుతమగు చున్నది. అన్నిటియందును విశ్వామిత్రుడే ఋషి యనియును కలదు. కాని గాయత్రీఛందస్సుకు 8 అక్షరములను విషయమున ఋగ్వేద ప్రాతి శాఖ్యయందు - గాయత్రీఛందమున దొక అక్షరము లోపించినచో "నిచృ" ద్గాయత్రి ఛందస్సనియును, రెండక్షరములు లోపించినచో "భూ" ర్గాయత్రి ఛందస్సనియును నిర్ణయింపబడినది. అయినను 24 అక్షర స్వరూపము లన్నిటను సమానమే యగును. అటులే యయినను తైత్తిరీయారణ్యక మందును ఉపనిషత్తులందును ఈ గాయత్రిమంత్రము నిర్గుణోపాసన యందు చెప్పబడినది. పురాణములందు గాయత్రిని స్త్రీ పుం రూపమున నిరూపించుటవలన పంచాయతన స్వరూపమనియును తెలియుచున్నది. కావుననే శ్రీమ ద్వాల్మీకిమహర్షి తన రామాయణమందు గాయత్రిని

నాగానాంత్రి స్వరూప శ్రీరామ ఇతి – వ్యాసేనాపి శ్రీమద్భాగవతే శ్రీకృష్ణ ఇతి భావేన గ్రంథే - గ్రథితేతి- శ్రీకృష్ణభాగవతస్య కథం శ్రీత్వ మితిచేత్. తత్పురాణోప పురాణస్య కాళికాపురాణమితి ప్రసిద్ధత్వాదేవ॥ తథాచే ద్వాల్మీకిరామాయణ స్యాదిమశ్లోకం కోవా ఇతిచేత్. ఉక్తంహి. గోవిందరాజేన స్వీయవ్యాఖ్యానే బాలకాండ పంచమసర్గాదిమ శ్లోకరూపేణ "తదిదం వర్తయిష్యామి" త్యుక్త శ్లోక ఇతి। తత్ర కోవా విశయః! తత్పూర్వస్థ సర్గచతుష్టయమ ప్యుత్తరకాండ ఏవేతి పూర్వోక్తవిధయా నిశ్చేతవ్యం భవతి. తత్తు ఆనందరామాయణాదిష్వపి దృశ్యమానత్వాత్।

19. లంకా రావణాది శబ్ద నిరుక్తిః

నను ఉపనిషత్సు - శ్రీరామం వేదాంతవేద్య పరం బ్రహ్మత్వేన శ్రూయతే కిల - తథైవ లంకారావణాదీనాం వేదాంతరీత్యా కోవాఽర్థ ఇతిచే దుచ్యతే. నిఘంటు గ్రంథేషు - లంకానామ॥ లచ్చ॥ భూమౌ భయేఽజ్ఞానే శత్రౌ చాహ్లాదనేపిచ। ఇత్యుక్తత్వాత్. స్వార్థే కప్రత్యయత్వాచ్చ లంకానామ భూతపంచక విశిష్ట అజ్ఞానాహ్లాదన శత్రుభయాత్మక స్థూలశరీర మిత్యర్థః. తత్ర అసురా ఏవ సంతి. అసురా నామ - అసుషు ప్రాణేంద్రియాదిషు రమమాణా ఆత్మజ్ఞాన రహితా నరా ఇత్యర్థః. తే సర్వే విరోచన సిద్ధాంత పారం

శ్రీరామస్వరూపముగను, వ్యాసుడు తన భారతమందు శ్రీకృష్ణస్వరూపముగను భావించి గ్రంథముల వ్రాసిరి. భాగవతమునకు శ్రీత్వ మెట్లనిన నా భాగవతోపపురాణమునకు కాళికాపురాణమని ప్రసిద్ధిచే నిది సిద్ధాంతమే యగును.

అటులయినచో ఆ రామాయణమునకు ప్రథమశ్లోక మేదంనరా-వినుడు. దానికి సమాధానము - గోవిందరాజులే తన వ్యాఖ్యానమందు ఐదవసర్గాదియందు గల "శ్లో॥ తదిదం వర్తయిష్యామి - అను శ్లోకమని చెప్పిరని ఇదివరకే చెప్పబడినది. దానివిషయమై మరల సందేహమేల ? అంతకు పూర్వమందు గల సంగ్రహరామాయణాది నాలుగు సర్గలను ఆనందాది రామాయణములం దుండుటవలన నని రామాయణోపోద్ఘాతార్థమై విచ్చట ప్రక్షిప్తము గావింపబడినవని తెలుసుకొనుటకు శక్యమగును.

19. లంకా రావణాది శబ్దముల నిరుక్తి

మీరు చెప్పిన దంతయును నిజమే. ఇప్పటికే గ్రంథవిస్తార మగుటచే - చాలనుకాని లంకాది శబ్దములకును వేదాంతరీతిగా ఏమి యర్థమనినచో చెప్పబడుచున్నది. " నిఘంటు గ్రంథములందు లంక యన " లకారమునకు భూమియనియు, భయమనియు నాహ్లాదమనియు, తా యనిన స్వార్థమందు తాత్పర్యమనియును చెప్పబడి యుండుటచేత భూతపంచక విశిష్టమై అజ్ఞానాహ్లాద శత్రు భయాత్మకమగు నీ స్థూలశరీర మని అర్థము అట్టి లంకయను శరీరములందు అసురులు మాత్రమే కలరు. గాని అసురులన - అసువు లనగా ప్రాణేంద్రియములు - వాటియందు అహంకార మమకారములతో నున్న మానవులని యర్థము. వారందరు విరోచనసిద్ధాంత

గతా అజ్ఞానజీవా ఇతి జ్ఞేయం. రాక్షసశబ్దస్యాపి అజ్ఞాన రక్షకా ఇతి. తేషు రావణ ఇత్యత్ర రావయతి త్రిలోకానితి రౌతీచ ఇత్యర్థత్వాత్. స్వయం రౌతి ఇతరాన్ రావయతీతిచ జ్ఞాయతే. అతఏవ శ్రూయతేఽథర్వణే రామతాపిన్యుపనిషత్సు - శ్రు॥ శ్రీరామః తీక్ష్ణం వః స్థాం యస్స్వనిర్వృత్యర్థమాదదే - స రావణ ఇతి ఖ్యాతో యద్వా రావాచ్చ రావణ ఇత్యస్తి.

పరమార్థతః శ్రీరామ స్త్వక్షరాత్మకః - తథాహి - అక్షరో నామ ప్రణవత్వేన నక్షరతీ త్యక్షర ఇత్యుక్త్యాచ. శ్రీ భగవద్గీతాసు - అక్షరం పరమం బ్రహ్మేత్యుక్త్యాచ అవినాశీ సాక్షా త్పరబ్రహ్మే త్యర్థః. తథాహి - కూటస్థోఽక్షర ఉచ్యతే ఇత్యుక్తత్వాత్. శ్రీరామః సగుణ సరూపవ దవభాసమానోపి మాయయా యథార్థతః నిర్గుణపరబ్రహ్మైవే త్యర్థః తథైవ సీతాఽపి స-ఇ-తా- సీతా ఇత్యుక్తత్వా త్పరమాత్మాఽభిన్నతయా తస్య జ్ఞాన బల క్రియా శక్తి రేవేతి వ్యజ్యతే. తద్యథా - తటద్వయ స్పర్శా ద్యనేకత్వ లక్షణలక్షిత తరంగా యథా సాగరజలాఽభిన్నరూపా భవతి. తథై వాక్షరాత్మక రామాఽభిన్న శ్రీరామమహిమా సీతేతి జ్ఞాయతే. సైవమాయా అఘటన ఘటనా పటీయసీ సాక్షా దపహ్నవరూపాచ । అపహ్నవో నామ మరుమరీచికాజలవత్ - దృశ్యమానాపి యథార్థతః సా న వస్తురూపా । అత ఏవ కేవల కేవలాక్షర నిర్గుణవస్తురూప శ్రీరామచంద్ర మపి

పారంగతులగు అజ్ఞాన రక్షకులని యర్థము. వారిలో గల రావణుడన - ఏడ్పువాడును, లోకుల నేడ్పించువాడని అర్థమేయగును, కావుననే అథర్వ వేదీయ రామతాపిన్యుపనిషత్తునందు శ్రు॥ దండకారణ్యమందు గల సీతా దేవిని తన మోక్షము కొరకై తెచ్చి స్వీయమగు లంకాపట్టణమం దెవ డుంచెనో వాడే రావణు డనబరగెను. అని కలదు.

యథార్థము విచారించినచో శ్రీరామచంద్రమూర్తి అక్షరాత్మకు డగును. అక్షర మనగా ప్రణవము గాన నశింపని వస్తువనియును శ్రీ భగవద్గీతయందు అక్షరమన పరబ్రహ్మమని చెప్పబడుటవలన సాక్షాత్ పర బ్రహ్మమనియే యర్థము. మరియు నట్లయినను అక్షరుడన కూటస్థుడని గీతలందే చెప్పబడుటవలన సగుణ నిర్గుణాత్మకు డనియును నర్థమగును. గాన శ్రీరామచంద్రుడు మాయచే సగుణరూపముగా భాసించినను యథార్థ స్వస్వరూపమున నిర్గుణ పరబ్రహ్మమనియే అర్థము. అటులనే సీత యన స - ఇ - తా - అనగా పరమాత్మ నెడబాయని యాతని కభిన్నమయిన నాతని జ్ఞాన బల క్రియాశక్తియే యని తెలియుచున్నది. అ దెట్లందురా? వినుడు. జల తరంగ సమూహము రెండు తటములా స్పృశించుచు తరంగా ద్యనేకత్వ లక్షణములు గలదైనట్లు తోచినను సాగర జలాభిన్న మె ట్లగునో - అటులనే అక్షరాభిన్నమగుటచే నక్షరమే యగును. అట్టి పరమాత్మశక్తికే అఘటనముల సహితము సంఘటించుచున్నట్లు భ్రమను కల్పించెడి మాయ యను అపహ్నవరూపము - (అపహ్నవ మన నెండ మావు లందలి జలమువలె) ప్రత్యక్షముగ కనిపించుచున్నను యథార్థము విచారించినచో లేనిదని తాత్పర్యము. కావుననే అక్షరాత్మక శ్రీరామచంద్ర మూర్తి నిర్గుణు డయినను సగుణరూపాత్మకమైనట్లు భ్రాంతిచే కల్పించు

కల్పితజీవ ఇతి భ్రాంత్యుత్పత్తి కారణా సా । ఏతేన పరిదృశ్యమాన జీవభావాదేవ మానవాదయోపి. అక్షర సంబంధినో వయమితి జ్ఞానినశ్చేత్తే సర్వేపి సాక్షరా ఏవ భవంతి అత ఏవోచ్యతే. "ఋ॥ ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధివిశ్వే నిషేదుర్యస్తన్న వేద కిమృచా కరిష్యతి। య ఇత్తద్విదుస్త ఇమే సమాసతే"-ఇతి. తథా చాక్షరాత్మక ప్రతిబింబభూత జీవాభాసంతు న త్వక్షర సంబంధం కింతు – తదుపాధిసంబంధ ఏవ - యథా జలే సూర్యప్రతిబింబ చలనాదికం న సూర్యస్యేతి తత్తు కేవల జల సంబంధ ఏవేతి యథా విజ్ఞాయతే - తద్వత్ ఇత్యర్థః॥ ఇత్యేతావతా అక్షరాత్మక శ్రీరామసంబంధినో యే దేవ మనుష్యాదయః తే సాక్షరా ఇత్యుచ్యంతే॥ తేషు నరాణాం వత్ వానరా అపి సాక్షరా ఏవ భవంతి. కుత ఇతిచేత్ - "వా - వికల్పే ఇత్యుక్తత్వాత్. వికల్పయుత నరాః వానరాః" ఇతి తథా తేపి ఈషద్వైషమ్యేన నరవత్ వర్తమానా వానరా అపి - అక్షరసేవా సంబంధయుతత్వాత్తేపి సాక్షరా ఏవ భవితు మర్హంతి కింతు - తదక్షరసంబంధ భక్తి - అంశ - ఆత్మభావ - రహితా యే వర్తంతే తే సర్వేపి వ్యత్యస్తాక్షరా కల్పనేన రాక్షసా ఏవ భవంతి॥ తేషు ప్రధాన రాక్షసా రావణాదయః. ఇతి సుష్ఠూక్తం భవతి

రాక్షసా అపి అక్షరస్వరూప శ్రీరామభక్తి స్వరూప సీతాశ్రియణా తేపి శ్రీరామబాణైః రాక్షసత్వం విహాయ

చున్నది. ఇదకు జీవత్వలక్షణము లాతనియందు భ్రాంతిచే కల్పించు శక్తిగలదియే మాయ. కావుననే యీ కల్పించుచున్న జీవభావభావితులగు దేవమానవాదులెల్లరును మేము అక్షరాత్మక శ్రీరామసంబంధము గలవారమను జ్ఞానము కలవారయినచో వారందరును సాక్షరు లనబడుదురు. అటుల కావుననే వేదమున ఋక్కులందుగల అక్షరపరమాంశము లందు సర్వదేవతలు నివసించియుందురు. అనునీ విషయము తెలియనివారికి ఋక్కు లేమి శుభముల నివ్వగలవు. పై భావము దృఢముగా తెలిసిన వారి మాత్రమే ఆ మంత్రాక్షరములు శుభదాయకము లగును. అవి కలవు. కావున నక్షరాత్మక పరమాత్మ ప్రతిబింబరూపజీవునియందు కనబడు చలనాదిక మంతయును అక్షరాత్మక బింబసంబంధ మేమాత్రమును కాదు. మరేదందురా? వారి ఉపాధి యగు ప్రకృతిసంబంధమే యగును. అదెట్లందురా? వినుడు. జలమందు సూర్యప్రతిబింబ చలనాదికమంతయును జలసంబంధ మయినదే కాని సూర్యసంబంధ మేమాత్రమును కాదని తెలియవలయును.

ఇటుల చెప్పుటచేత అక్షరాత్మక పరబ్రహ్మ యగు శ్రీరామ సంబంధము గల దేవమనుష్యాదు లందరును సాక్షరులే యనబడుదురు. అటులనే వానరులును శ్రీరామసంబంధముచే సాక్షరులు నగుదురు. వానరు లన - "వా" అన వికల్పమని యర్థము కాన వికల్పనరులు. అనగ కొంచెం మెచ్చుతగ్గు విశేషముచే వానరులును నరతుల్యులే గాన వారును అక్షరాత్మక శ్రీరామసేవాసంబంధము గలవారగుటచేత వానరులును సాక్షరులే యగుదురు.

కాని అటులగాక అక్షరాత్మక శ్రీరామ భక్తిభావాది సంబంధము లేనివా రందరును, వ్యత్యస్తాక్షర కల్పనచేత రాక్షసు లనబడు దురు. అట్టి రాక్షసులందు ప్రధానమయినవారు రావణాదులు అని సిద్ధాంతము చెప్పినట్లయినది.

మరల నట్టి రాక్షసులు సహితము అక్షరసంబంధ సీతాశ్రియణ మాత్రముచే అనగా సీతాశ్రియణమను భక్తిభావమున శ్రీరామబాణము

సాక్షరావేవ ఈషదుచ్చావచరూపేణ భవంతీతి । తదుపాయ స్వరూపనిరూపణ గ్రంథస్యైవ రామాయణ మితి వ్యజ్యతే.

శ్రీరామస్య స్వరూపనిరూపణే శ్రుతిః॥ రామఏవ పరంబ్రహ్మేతి, సీతాంప్రతి - శ్రు॥ శ్రీరామసాన్నిధ్యవశా జ్జగదానందకారిణీతిచ శ్రూయతే ఏతేనఽనా రామసాన్నిధ్య సీతాయాః భజనంతు కేవల జగద్భ్రాంత్యుత్పన్న కారణం భవతి. అతఏవ- సీతారామోపాసనమేవ కుర్వంత్యుపాసకాః. అన్యచ్చ॥ రామ ఇత్యత్ర - 1. రకార, 2. అకార, 3. మకారావయవ రూపావయవీ. "శ్రు॥ ఓమిత్యేకాక్షరం బ్రహ్మ" ఇత్యుక్త్యా ప్రణవోఽపి - 1. అకార, 2. ఉకార, 3. మకారావయవరూపః. తథైవ - అత్రాప్యుక్తా ఏవ॥ కింతు - ప్రణవావయవేతు ద్వితీయస్థానస్థ - ఉకారావయవ ఏవ. రామశబ్దే "ర" ఇతి ప్రథమస్థానే విరాజతే - తథాపి ఉ-కారార్థక ఏవ ర-కార ఇతి జ్ఞేయః. ఉకారస్య సందేహా ర్థక రూపద్వయార్థత్వాత్ । - తథాచ - శ్రు॥ ఉతా విద్వా నముం లోకం ప్రేత్య కశ్చన గచ్ఛతీ౨ ఆహో విద్వానముం లోకం ప్రేత్య కశ్చి త్సమశ్నుతా। ఉ- ఇత్యుక్తత్వాత్. ఉభయాత్మక అసీత్యర్థే ఉకారః వినియుజ్యతే॥ తథైవ రకారోఽప్యగ్న్యర్థకత్వాత్॥ మథనసాధనార ణ్యుత్తరా

36)

లచే రాక్షసత్వ దేహాదులను సహితము వదలుకొని కొంచె మెచ్చుతగ్గుగా సాధనలే యగును నదియును - దాని కుపాయమార్గసాధన మువదేశించు నిరూపణగ్రంథమునకే రామాయణమనియును చెప్పబడుచున్నది.

శ్రీరామస్వరూప నిరూపణమునందు శ్రు॥ రామచంద్రుడన పరం బ్రహ్మమే యగుననియును సీతాదేవిని గూర్చి - శ్రు॥ శ్రీరామ సాన్నిధ్య వశమున జగదానందకారిణియగుననియును చెప్పుటచే శ్రీరామసాన్నిధ్యము లేని సీతను భజించినచో కేవలజగద్భ్రాంత్యుత్పన్నకారిణి యగునని అవాక్య ధ్వన్యర్థముచేత తెలియబడుచున్నది. కావుననే ఉపాసకు లందరును సీతా రామోపాసనమే చేయుదురుగాని కేవల సీతోపాసనము మాత్రమే చేయరు.

ఇది గాక "రామః" అను పదమందు - 1. రకార, 2, అకార, 3. మకారములు అను మూడు అవయవములు కలవు. ఎటుల ప్రణవ మునకు శ్రుతులందు "ఓమ్" అను నేకాక్షరము బ్రహ్మమే యగునని చెప్పి - 1. అకార, 2. ఉకార, 3. మకారములు అవయవము లుగ చెప్పబడినవో అటులనే రామశబ్దమునకును ఆ 3అవయవములు చెప్ప బడినవి. కాని కొంత వ్యత్యాసము లేకపోలేదు. అదేదందురా - వినుడు. ప్రణవావయవములందు ద్వితీయ స్థానమున గల "ఉ - కారావయవము" రామశబ్దమందు - 1. ర - అని ప్రథమావయవముగ చెప్పబడి ప్రకా శించుచున్నది. అయినను ఉ-కారమున కే యర్థమో ర-కారమునకును అదే అర్థమగుటచే వ్యత్యాసము లేదు. ఉ-కారము సందేహాత్మకఉభయార్థక త్వముగలది కావుననే శ్రు॥ ఆత్మవిదు డీలోకమున పుట్టి, నెట్లు చచ్చుచు పుట్టుచుండునో అటులనే ఆత్మవిదుడును ప్రారబ్ధశేషముచే యీలోకమున పుట్టి చచ్చుచుండునా లేక ఆత్మభావమును చెందునా ఉ - అని సందేహించ బడినది. కావున ఉ-కారమునకు ఉభయాత్మకార్థము అనియును ధ్వన్యర్థ మున నగును. అటులనే ర-కారము సహితము అగ్న్యర్థము గలది కావున అగ్నిమథన సాధనములగు అరణ్యుత్తరారణుల యందు అగ్ని కేవలాంత

వినా సాత్వికత్వం కథం భవతీత్యుక్తే! ఉక్తం హి పూర్వమేవ. స్మృ. దేహబుద్ధ్యాస్మి దాసోహం, జీవబుద్ధ్యా త్వదంశకః, ఆత్మబుద్ధ్యా త్వమేవాహ మితి మే నిశ్చితా మతి రితి॥

ఏతావతా శ్రీరామసంబంధత్వమేవ సర్వేషాం ముక్తి సాధనమిత్యుక్తం భవతీతి సిద్ధాంతః.

కుంభకర్ణోఽపి ఆత్మజ్ఞానం విస్మృత్య నిద్రావశమాపన్న ప్రపంచాసక్త కుంభవత్కర్ణః ఇతి॥ తథాపి - విభీషణ ఇత్యత్రతు విగతభీషణో విభీషణ ఇత్యర్థత్వాత్ తేషాం రాక్షసానాం మధ్యే వర్తమానోఽపి సంసారం దుఃఖత్వేన నిరీక్ష్య ఆత్మజ్ఞానయుక్తత్వాత్ భయరహితో భాగవత పురుష ఇత్యేవార్థః. ఏతేన రామవ ద్వర్తితవ్యం న రావణాదివత్ ఇతి రామాయణస్య సిద్ధాంతోపదేశ వాక్యమితి ద్యోత్యతే. నివృత్తరాగస్య గృహం తపోవన మిత్యుక్తత్వాత్.

తథైవాస్తు రామాయణేషు పురాణేతిహాసాదిషుచ శ్రీరామప్రవర్తనాదికేషు కుతో భేదదర్శన మితి చేత్। కల్పాని 32 తథా రామావతారః ప్రతికల్పేపి సంభవిష్యతి. అత ఏవోక్తం భాగవతీయ కాళికోపపురాణే - శ్లో॥ ప్రతి కల్పం భవేద్రామః, రావణశ్చాపి రాక్షసః। తథైవ జాయతే యుద్ధం తథైవ త్రిదశాగమః। ఏవం రామ సహస్రాణి రావణానాం తథైవచ। భవితవ్యాని భూతాని తేషు భేదః క్వచి త్క్వచిత్॥ తథైవ శ్రీకృష్ణప్రవర్తనాదికమపి।

దీనివలన సర్వజీవులను రాక్షసత్వమును పోగొట్టుకొని సాత్వికత్వమెట్లు సాధింపవలయు ననినచో ఇదివరకే ఆ ఉపాయము చెప్పబడినది. వినుడు. స్మృ॥ నేను దేహమను భావముచే నీ దాసుడనని గాని, జీవుడనను బుద్ధిచే నీ యంశజుడనని గాని, నేను పరమాత్మనను బుద్ధిచే అతడే నేనని గాని నిశ్చయమయిన మనస్సుచే నిశ్చయించుకొనవలయునని మతే శుభము. అని దీనివలన సర్వులకును శ్రీరామసంబంధమే ముక్తిసాధన మని సిద్ధాంతము.

కుంభకర్ణుడన్న - కుంభము లెట్లు నీరుపోసినను పోయకున్నను ఒకే విధముగ నుండునో అటులనే ఆత్మజ్ఞానమును మరచి - ప్రపంచ జ్ఞానమను నిద్రాసక్తుడని అర్థమయియును తుద కట్టివానికిని శ్రీరాముని చరిత్రము హనుమంతునిచే రావణసభయందు వినుటచే నాతనికిని జ్ఞానోదయము కలిగెననియును - ఇక విభీషణుడన - అట్టివారి మధ్యలోనుండియును సంసారదుఃఖమును చూచుచు దానికి భయపడక ఆత్మజ్ఞానము గలవాడగుటచే పరమభాగవత పురుషుడని యర్థమగును. దీనివలన శ్రీరామాదులవలె ప్రవర్తింపుము - రావణాదులవలె ప్రవర్తింపకు" మను సిద్ధాంతము రామాయణోక్తమని తెలియుచున్నది. "కోరికలు లేనివానికి తానున్న గృహమే తపోవనమని కదా" లోకోక్తి. ఇది మీరు చెప్పినట్లే కానిండు. పురాణేతిహాసరామాయణాదులందు శ్రీరాముని ప్రవర్తనము వేరువేరుగా ననేకవిధములుగ నేల చెప్పబడిన దనినచో - వినుడు. కల్పములు 32 కలవు. శ్రీరామావతారము ప్రతికల్పమందును సంభవించును. కావుననే భాగవత కాళికోపపురాణమున "శ్లో॥ ప్రతి కల్పమందును, శ్రీరామావతార మేర్పడును. అటులనే రావణాదులును, అటులనే దేవతలను పుట్టుట, యుద్ధము చేయుట మొదలయినవి జరుగును. ఇట్లే యిదివరకు అనేక వేల రామావతారములు రావణాది సహస్రములును వేరువేరు విధమున జరిగినవి. ఇకముందును కానున్నవి. కాని వానియందు, కొంత భేదము మాత్రము కలదు అని యున్నది. అటులనే శ్రీకృష్ణావతారాను

1 బ్రహ్మ. 2. విష్ణు, 3 వామన, 4. వాయు, 5. పాద్మ, 6 కూర్మపురాణ, 7. బ్రహ్మవైవర్త, 8 హరివంశ, 9. భాగవతాదిషు భిన్నభిన్నతయా పరిదృశ్యతే తత్సర్వం కల్ప భేదేనైవేతి జ్ఞేయమ్॥

రామాయణేష్వపి కేచిదేకకల్పీయ రామచరితమాత్ర ప్రతిపాదితాని సంతి తాన్యేవ చతుర్వింశత్యార్ష రామాయణాని మయా రామాయణ సారోద్ధారగ్రంథే సంగ్రథితాని. తద్గ్రంథస్యోత్తరకాండ మిదం.

20 ఉత్తరకాండ శబ్దనిర్వచనం, తత్ప్రయోజన నిరూపణంచ.

ఉత్తరకాండోనామ తత్పూర్వం శ్రీరామచంద్రస్య బాల్య, యౌవన, కాలీన విద్యాదేశయాత్రా తీర్థాటనం యుద్ధ. పట్టాభిషేకాది కానుభవపర్యంతం పూర్వకాండాత్మకం చత్వారింశద్వర్ష వయఃపరిమితం షట్కాండపర్యంత మితి తతః 10,960 వర్షచరిత్రం యత్తదుత్తరం కేవల ధర్మ ప్రవర్తనా ద్యవతార సమాప్తి ముత్తరకాండ మితివా. యద్వా సర్వోత్తరత్వా దుత్తరత్వ మితివా జ్ఞేయం తత్కథ మితిచేత్ శ్రీరామచంద్రస్య ధర్మప్రకాశనాత్ సర్వేషాం పశ్యతాం స్వీయనారాయణస్వరూపేణ వైకుంఠ గమనాది కథాకథనత్వా దితి వక్తుం శక్యతే. సర్వగ్రంథేష్వపి సర్గాప వర్గార్థ కాండద్వయ మేవ నిర్దిశ్యతే. తథాహి - పూర్వ

లకును. 1. బ్రహ్మ, 2. విష్ణు. 3. వామన, 4. వాయు. 5. పాద్మ, 6. కూర, 7. బ్రహ్మవైవర్త, 8. హరివంశ. 9. భాగవతాదులందు భిన్న భిన్న ప్రవర్తనముగా కనిపించును. ఆ భేదమంతయు కల్పములు వేరగుటచేతననవి తెలియవలెను.

రామాయణములందును కొన్నిటికి మాత్రము కల్పములను గురించిన కథాప్రతిపాదకములు గల గ్రంథములు కలవు. అవియే శ్రీ రామాయణ సారోద్ధారమందు నాచే సంగ్రథితమయిన 24 ఆర్షరామాయణములు.

20. ఉత్తరకాండ శబ్దార్థ నిర్వచనము - దాని ప్రయోజన నిరూపణమును.

ఆ రామాయణ సారోద్ధార ఉత్తరకాండమే యీ గ్రంథము. ఉత్తరకాండ మనగా - అంతఃపూర్వము శ్రీరామచంద్రుని బాల్య. యౌవన కాలీనమగు విద్యాభ్యాస దేశాటన, తీర్థాటన, యుద్ధ, పట్టాభిషేకాద్యనుభవపర్యంతము యుద్ధకాండపర్యంత 6 కాండములలో 40 సంవత్సరములు జరిగిన కథకు పూర్వకాండ మనియును, పిమ్మట 10,960 సంవత్సరములవరకును చిరకాలము శ్రీరామచంద్రుని కేవల ధర్మప్రవర్తనాద్యవతార సమాప్తిపర్యంతము జరిగిన కథకు ఉత్తరకాండ మనియును పేరు. లేక సర్వధర్మాదిక వేదాంతార్థ ప్రతిపాదక శ్రేష్ఠమగుటచేతనే ఉత్తరకాండమని అర్థమని తెలియవలెను. అదెట్లన - శ్రీరామచంద్రుని రావణసంహారానంతర ధర్మప్రవర్తనమునను, అతడు సర్వులు చూచుచుండగా స్వకీయనారాయణస్వరూపమున వైకుంఠలోక గమనాది కథావిశేషమచ్చట ప్రకటిత మగుటవలనను ఉత్తరకాండము శ్రేష్ఠమని చెప్పుట యుక్తమే యగును.

సర్వగ్రంథములందును ఇహపర సాధనార్థమై పూర్వోత్తరకాండములు రెండే నిర్దేశింపబడినవి. కాండమన పూర్వమీమాంసా శాస్త్రమందు

మీమాంసాయా మగ్నిధ్యానేతు “శ్లో॥ కాండద్వయోపపాద్యాయ కర్మబ్రహ్మస్వరూపిణే। స్వర్గాపవర్గరూపాయ యజ్ఞేశాయ నమో నమః॥” ఇత్యామ్నాత్సైకాండో నామ గ్రంథైకదేశో భాగ ఇత్యేవార్థః। తత్ర పూర్వమీమాంసానర్హయుతత్వా త్పూర్వకాండ ఇతి। తదంతర్గతాని షట్కాండానా మపి తదేవార్థః। తతః ఉత్తరమీమాంసావత్ వేదాంతాది వాక్యైర్ముక్తిమార్గోపదేశా దుత్తరకాండ ఇతి చ। “న ముక్తేః పరమాగతిః॥” ఇత్యుక్తత్వాదేవ తస్య సర్వోత్తర మితి జ్ఞేయం. తథాపి - అత్ర వక్తవ్యాంశః కిమితి చేత్ ఏత ముత్తరకాండ మవిజ్ఞాయ వాల్మీకిరామాయణ గ్రంథేతు కేవల షట్కాండపర్యంత కథావక్తుం కేనాపి న శక్యం। పూర్వకాండే ష్వనుక్త మన్యతో గ్రాహ్య మితి న్యాయేనైవ ఉత్తరకాండవచనా న్యపి మేళయిత్వైవ వక్తవ్యత్వాత్ - అహంతు చతుర్వింశత్యార్ష రామాయణ రామాయణ సారోద్ధారగ్రంథేపి। తథాచ చతుర్వింశత్యార్షోత్తర రామాయణ కథామపి ఆదిత స్సంగృహ్య “గ్రామం గచ్ఛన్ తృణం స్పృశ”తీతివత్. శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యానుగృహీత గుణోపసంహారమార్గ మనుసృత్య తాని సంగ్రథితవా నస్మి. తథా ప్రవచనే శ్రీరామప్రవర్తనాది సర్వకథాసంశయ విచ్ఛేదం భవిష్యతీతి సిద్ధం తదన్యథా ఇతి చేదుచ్యతేఽత్ర కించిత్. అయోధ్యాకాండే ప్రవర్తిత

శాస్త్రమందు ఇహపరములని చెప్పబడెను. కావుననే (అగ్నిధ్యానమందు)- శ్లో॥ ఇహపరసాధనార్థమై యాచరింపబడు పూర్వోత్తర మార్గము లను కాండములు రెంటియందును చెప్పబడిన స్వర్గాపవర్గములను ప్రతిపాదించునట్టి యిహ కాముష్మికమను నిష్ట కర్మ బ్రహ్మ స్వరూపుడవగు యజ్ఞేశ్వరా! నీకు నమస్కార మని చెప్పినట్లు కాండమన గ్రంథైకదేశమని యర్థము. అందు పూర్వమందు చేయబడిన ధర్మవిచారమును ఆ విధాన మాచరించు పద్ధతియును చెప్పబడు భాగమునకు పూర్వమీమాంసా లక్షణమయినది గావున పూర్వకాండము (షట్కాండములు దంతర్భాగములు) అటు పిమ్మట ఉత్తరమీమాంసాశాస్త్రమునకు వేదాంతాది వాక్యమునారమున ముక్తిమార్గోపదేశ గ్రంథభాగమునకు “ఉత్తరకాండ” మని పేరు. ముక్తి కంటె నుత్తమమయిన దేదియును లేదు అనిగదా చెప్పబడెను. కావున తద్ధర్మమార్గోపదేశ గ్రంథ ముత్తరకాండ మని తాత్పర్యము.

ఇచ్చట చెప్పవలసిన విశేషాంశ మేది యనినచో ఈ యుత్తర కాండము తెలియక వాల్మీకిరామాయణము షట్కాండపర్యంత కథాప్రవచనము చేయుట కెంతవారికైనను శక్యము గాదు అని. అదేల యన పూర్వకాండమందు “అనుక్త మన్యతో గ్రాహ్యం” అను న్యాయము చేతను ఉత్తరకాండ వచనములు కలుపుకొని చెప్పవలసినదే యగుటవలన నిది సిద్ధాంతమే యగును.

నేను మాత్రము మా న్యాయ మనుసరించి చతుర్వింశత్యార్షరామాయణగ్రంథ గ్రథనరూప రామాయణసారోద్ధార గ్రంథమందు 24 ఆర్ష రామాయణోత్తరకాండకథలను మొదటినుండియు కలుపుకొని “గ్రామమునకు వెళ్ళుచు గడ్డిపోచను స్పృశించెను” అను న్యాయమున శ్రీమచ్ఛంకర భగవత్పాదానుగృహీత గుణోపసంహార మార్గము ననుసరించి వాటిని కలుపుకొనినట్టే గ్రంథ గ్రథనము గావించితిని. అట్లు చేసినగాని శ్రీరామచంద్రుని ప్రవర్తనాదులందు సర్వకథాసంశయ నివృత్తి కాజాలదనుట సిద్ధాంతము.

కాకాసుర వృత్తాంతం (కావ్యగ్రంథత్వాత్) సుందర యుద్ధకాండయో ర్వృథా ప్రదర్శితం తథా। అహల్యావృత్త మపి తథా వాల్మీకిరామాయణే బాలకాండే గౌతమవేష ధారిణ మింద్రం జ్ఞాత్వాపి అహల్యా "దేవరాజ కుతూహలా" దితి తదనంతరకథా౽స్తి. అంతేతు త మింద్రం ప్రత్యహల్యా "త్వ మాత్మానంచ మాంచ గౌతమా ద్రక్ష" స్వేతి త్యుక్తవతీత్య స్తి తతః గౌతమో ప్యాగత్య ఇంద్రం తదీయకృత్య మపి జ్ఞాత్వా త్వదీయ ముష్కౌ భూమ్యాం పతిష్యతి ఇత్యాదినా శప్తవాన్। తదనంతర మహల్యాం ప్రతి త్వ మనేకవర్ష పర్యంతం నిరాహారా వాయుభక్షా భస్మశాయినీ భూత్వా సర్వప్రాణినా మదృశ్యత్వే నాత్రైవ వస. యదా శ్రీరామచంద్రో౽ప్యేత దాశ్రమ మాగచ్ఛతి త్వం తదా స్వస్వరూపేణ తస్యాతిథ్యం కృత్వా సుకృతీ భూత్వా పునర్మా ముపైహీతి తదా త్వాం స్వీకరిష్యామీతి శప్తవా నిత్యస్తి తత్రతు న పాషాణరూపేణ తిష్ఠేతి వచనం నాస్తి (అధ్యాత్మాదివత్). తథా౽పి తద్వాల్మీకి రామాయణస్యై వోత్తరకాండేతు - 30 సర్గే - గౌతమ స్త్వింద్రం ప్రతి త్వమేత త్పాపకారణా చ్ఛత్రువశం గమిష్యసీతి విశేషవచన మస్తి। అత ఏ వేంద్రజితా నిగ్బంధిత మింద్రం మోచయిత్వా పద్మజ స్తంప్రతి త్వం గౌతమ శాపాదిద మవస్థాం ప్రాప్తవా నసీ త్యుక్తవా నిత్యస్తి। తథై వాహల్యా ప్రస్తావనాయా మపి గౌతమ స్త్వితఃపరం

అదెట్లందురా ? వినుడు. కొంచెముగా చెప్పుచున్నాను. అయోధ్యా కాండమందు జరిగిన కాకాసుర వృత్తమును - వాల్మీకిరామాయణము కావ్యగ్రంథమగుటవలన సుందర యుద్ధకాండములం దెట్లు ప్రదర్శింపబడినదో - అటులనే అహల్యావృత్తాంతము సహితము బాలకాండమున కొంతమాత్రమే చెప్పబడినది. అదెట్లనిన - వాల్మీకి రామాయణ బాలకాండమున నహల్య గౌతమవేషధారి యగు ఇంద్రుని తెలిసుకొని- "దేవరాజ కుతూహలాత్" - అనుటా ద్యనంతరకథ కలదు. తుదకు ఆ ఇంద్రునితో నహల్య "నీవు గౌతమునివలన హాని లేకుండు విధమున నన్ను నన్నును రక్షింపవలయు" నని చెప్పెననియును, పిమ్మట గౌతము డరుదెంచి యింద్రుని తదీయకృత్యమును తెలిసుకొని ఇంద్రుని "నీముష్కములు భూమియందు వీడి పడుగావుత" మనునిత్యాదిగా శపించెను. తదుపరి అహల్యను సహితము "నీ వనేక వర్షపర్యంతము నిరాహారివై వాయుభక్షణ మాత్రమే చేయుచు భస్మశాయివై సర్వప్రాణుల కదృశ్యరూపమున నిచ్చటనే వసింపుము. ఎప్పటికి శ్రీరామచంద్రమూర్తి ఈ యాశ్రమమున కరుదెంచునో అప్పుడు నీవు నీ స్వస్వరూపమును ధరించి శ్రీరామచంద్రున కాతిథ్య మొసగి సర్వపాపముల నెడనాసి సుకృతివై మరల నా కడకు రమ్ము. నేను స్వీకరించెద" నని మాత్రమే అచ్చట చెప్పబడినది. కాని నీవు పాషాణరూపివై యుండు మను వచన మచ్చట నధ్యాత్మాది రామాయణ ములం దున్నట్లుగాలేదు. అయినను ఆ వాల్మీకిరామాయణో త్తరకాండముననే 30 వ సర్గయందు గౌతము డింద్రుని గూర్చి "నీ వీ వంచనారూప పాపకారణమున శత్రువశుడ వయ్యెదవని శపించె" నను విశేషవచన మచ్చట కలదు. కావుననే పిమ్మట నింద్రజిత్తుచే బంధింపబడిన యింద్రుని బ్రహ్మదేవుడు విడిపించి ఆతనితో నీ వా గౌతముని శాపము వలన నిట్లయితివని చెప్పెననియును కలదు. అటులనే అహల్యయును గౌతముని

త్వదీయ సౌందర్య మితరస్త్రీణాము స్పర్శనీయమ్యతీతి । అద్య ప్రభృతి త్వం బృహచ్ఛిలారూపేణాఽత్రైవ వసేతి శప్త్వా నిత్యస్త్రీత మహల్యాఽప్యహ మజ్ఞానవశాత్ తథా కృతవతీతి గౌతమం ప్రతి అసత్య ముక్తవతీ త్యస్త్యస్తి ఇత్యేతత్ప్ర వచనద్వయం నాస్తిచేత్ తచ్ఛాప ద్వయం నసంగచ్ఛతే । (భారతం పశ్యత,। తస్మాద్బాలకాండస్థ సామాన్యకథాయా ముత్తరకాండస్థ విశేషకథామపి మేళయిత్వా॥ "సామాన్యం శాస్త్రతో నూనం విశేషో బలవాన్ భవే"దితి న్యాయేన - కథాద్వయమపి మేళయిత్వా వక్తవ్యం నోచేత్ - శ్రుత హాన్యశ్రుతకల్పనా దోషో భవతీతి విజ్ఞాపయామి పండితానాం శ్రీమద్వాల్మీకి రామాయణ ప్రవక్త్రాణాం. గౌతమ శాపద్వయం కథం న సంగచ్ఛత ఇతిచేత్ - శ్రీ మన్మహాభారతే ధర్మరాజం ప్రతి వ్యాసోక్త్యా - దేవానాం మానవేషు వ్యభిచారదోషో నాస్తీతి విజ్ఞాపనాత్ - ఇతి. కింతు -తత్ర కేవలానృతవచనా వచనార్థమేవాహల్యాం గౌతమ వేషధారిణేనేంద్ర మపి శప్త్వా నిశ్చేష్టాః । తద్వదహమ ప్యత్రాస్య వ తథా శ్వేత వరాహ కల్పీయ శ్రీరామ చరిత్రే ష్వపి వాల్మీకిరామాయణాఽవిరోధేన అనుక్తా న్యన్యతో గృహీత్వా వాల్మీకిరామాయణేన సమన్వయాత్కృత్స్న గుణోప సంహారః కృతవానస్మీతి ఖ్యాపయామి॥ తద్యథా పద్మ పురాణే - అర్థపంచక వివరణేచ - పాయస ప్రదానఘట్టే నారదం ప్రతి బ్రహ్మదేవవచన మిదం- శ్లో॥ మయాచ ప్రీత.

గూర్చి నేను ఏ రూపమున నున్న విందునని తెలియలేకపోయితినని యసత్యము పలికెననియు వచ్చుట కలదు. ఈ కథయందీ రెండు వచనములు లేనిచో గౌతమశాపము కుదరదు. (భారతము చూడుడు.) కావున బాలకాండమందు గల సామాన్యకథా వచనములలో నుత్తరకాండయందు గల విశేషకథా వచనములను మేళవించి సామాన్యవచనముల విశేషవచనముల కంటె తక్కువ యైనవను శాస్త్రవచనానుసారమే చెప్పవలయును. లేనిచో చెప్పబడినది విడుచుట, లేనిది చెప్పుట యను దోషద్వయ మవశ్యము కలుగునని శ్రీమద్వాల్మీకిరామాయణ ప్రవచన పండితులకు విజ్ఞప్తి గావించుచున్నాను. గౌతముని శాప మేల కుదరదనగా ॥ శ్రీ మహాభారత మందు ధర్మజునితో వ్యాసుడు చెప్పిన విధమున దేవతలకు మానవులందు వ్యభిచారదోషము లేదని తెలియుట వలనను. అచ్చట నహల్య చెప్పిన మృషావచనమునకైయే అహల్యకు శాపము - గోతమ వేషము ధరించి నందున కింద్రునకు శాపమని అర్థము.

నేనును అటువలెనే ప్రకృత శ్వేతవారాహకల్పీయ శ్రీరామచరిత్ర మందును, శ్రీమద్వాల్మీకిరామాయణావిరోధమున ఒక గ్రంథమందు చెప్పబడని విశేషము లితరార్షరామాయణములను స్వీకరించి వాల్మీకి రామాయణానుసారము వాటిని సమన్వయపరచి గుణోపసంహారము గావించితి నని సందేహించువారికిని జ్ఞాపనము చేయుచున్నాను.

అదెట్లందురా ? వినుడు. పద్మపురాణమం దర్థపంచకవివరణమున శ్రీరామజననఘట్టమున పాయసప్రదాన సమయమున - నారదునిగూర్చి బ్రహ్మవచనము - శ్లో॥ ఆ సమయమున దేవతలచేతను, నాచేతను

తో దేవో, విష్ణు స్సర్వగతోఽవ్యయః । వరం దత్వా తదాస్మాకం పాయసాన్నం వివేశహ॥ ఇత్యుక్తవచన మపి వాల్మీకిరామాయణే మేళయిత్వా గ్రంథం గ్రథితం మయా తథైవోత్తరకాండేపి - తదితర రామాయణేష్వపి ప్రతిపాదిత చతుర్వేదోపనిషదా ద్యర్థః - శ్రీరామగీతాదికం చాపి గుణోపసంహారః కృతః తథైవ ప్రవచనమపి కర్తవ్యేతి స్వానుభవసహితం రామాయణ సంప్రదాయార్థ విజ్ఞాన పండితాభిప్రాయపూర్వక మత్ర విశదీకృతం. అపిచాత్ర వాల్మీకి రామాయణగ్రంథంతు-శ్లో॥ న సీతాయాః పరాం భార్యాం వవ్రే స రఘునందనః । యజ్ఞే యజ్ఞేచ పత్న్యర్థం కాంచనీ జానకీ భవత్। ఇత్యాది అడాగమరహిత వేదే లేట్ లక్షణ లక్షిత వేదలక్షణ దర్శనాత్। 1 వేద ఇతి, 2. కేవల ధర్మ నిర్ణయదర్శనా ద్ధర్మశాస్త్ర మితి, 3. దశపంచలక్షణ లక్షిత త్వాత్పురాణమితి, 4. పూర్వవృత్తాది ఖ్యాపనాదితిహాసమితి 5 సర్వకావ్యలక్షణ మూలరూపత్వా దాదికావ్య మితి చ - వక్తుం శక్యతే। తాని తాని మహా కావ్యలక్షణాని - తాని సర్వాణి వాల్మీకి రామాయణే కుత్ర ప్రదర్శితా నీతిచే దుచ్యతే।

ప్రార్థింపబడి సర్వగతుడై అవ్యయు డయిన శ్రీ మహావిష్ణుమూర్తి (పూర్వము క్షీరవారిధి యందు మాకు) వర మిచ్చినవాడగుటవలన పాయసాన్నమందు బ్రవేశించెను." అని చెప్పబడిన వచనము సహితము వాల్మీకిరామాయణకథయందు మేళవించి నాచే రామాయణ సారోద్ధారమను గ్రంథము గ్రథనము గావింపబడినది. అటులనే ఉత్తరకాండమందును తదితరార్ష రామాయణములందు చెప్పబడిన చతుర్వేదోపనిషదాద్యర్థము శ్రీరామగీతలు మొదలయినవి సహితము గుణోపసంహారము గావింపబడినవి. అటులనే ప్రవచనము సహితము చేయవలయునని స్వానుభవమున రామాయణ సాంప్రదాయార్థ విజ్ఞాన పండితాభిప్రాయపూర్వకముగ నిచ్చట విశదీకరింప బడినది. మరియు ఈ వాల్మీకిరామాయణ మందు "న సీతాయాః" అను శ్లోకమందు శ్లో॥ యజ్ఞే యజ్ఞేచ పత్న్యర్థం కాంచనీ జానకీ భవత్॥" అని. అభవత్ అనుట లేని వేదమందు గల లేట్ - లక్షణాంకిత మగుటవలన ఈ రామాయణమే-1. వేదమనియును, 2. కేవల ధర్మనిర్ణయ నిరూపణము గలది ధర్మశాస్త్రమనియును 3, దశ, పంచలక్షణ యుక్తమగుటచే పురాణమనియును, 4. పూర్వవృత్తమును తెలియునది గావున నితిహాసమనియును, 5. సర్వకావ్యలక్షణ మూలరూప మగుటచే నాదికావ్యమనియును చెప్పుటకు శక్యమగును. ఆ కావ్యలక్షణము లేయవి? అవి యన్నియును వాల్మీకిరామాయణమందే యే ప్రదేశములందు ప్రకటింపబడినవందురా? వినుము.

21. కావ్య ప్రశంసా

శ్రీమ ద్వాల్మీకిరామాయణే ఏవ - శ్లో॥ ఆదికావ్య మిదం పుణ్యం ఇతి॥ శ్లో॥ పరం కవీనా మాధార మిత్యుక్త త్వా దిదమే వాదికావ్య మితి వ్యజ్యతే తస్మా ద్వాల్మీకి రామాయణం పురస్కృత్యైవ - 1. కావ్యమీమాంసా, 2 కావ్యాదర్శ మిత్యాది కావ్యలక్షణగ్రంథా న్యుత్పన్నానీ త్యురరీకుర్మః॥ అతఏవోక్తం కావ్యాదర్శే - శ్లో॥ దివ్యేన వా మానుషేన ధీరోదాత్తేన సంయుతం। వీరశృంగారయో రేకః ప్రధానం కావ్య ముచ్యతేతి॥ ఏతల్లక్షణద్వయపూరిత మేవ వాల్మీకిరామాయణమితి విదితమేవ సర్వేషాం తదపి "కవినా నిర్మితం కావ్యం"- "కిం విద్యా కవితాం వినా" "కలా సీమా కావ్యం" ఇత్యుక్త్వా కవినా స్వీయకవితా ప్రాముఖ్యేనోక్తం కావ్యం భవతి॥ తత్కావ్యం- 1. ఉత్తమ కావ్యం, 2 మహాకావ్య మితి ద్వివిధం తత్రాద్యం కేవల వ్యంగ్యప్రాధాన్యేన ఉత్తమకావ్యం భవతి॥ ధ్వనిరితి వ్యపదేశః తాదృగ్ధ్వనిః (5304) చతురుత్తరశతత్రయాధిక పంచ సహస్రాణీతి సుప్రసిద్ధం। తాని సర్వాణ్యపి వాల్మీకిరామాయణే దృశ్యంతే అత్ర తత్ర చ.

ద్వితీయంతు మహాకావ్యం తల్లక్షణముక్తం కావ్య మీమాంసాయాం దండినా కావ్యాదర్శేచ- శ్లో॥ నగరార్ణవ శైలర్తు చంద్రార్కోదయ వర్ణనైః। ఉద్యాన సలిలక్రీడా

21. కావ్య ప్రశంసా

శ్రీమ ద్వాల్మీకిరామాయణమందే- శ్లో॥ ఈ రామాయణము పుణ్య మయిన ఆదికావ్యమనియును, శ్లో॥ ఇటుపైని కవుల కిదియే ఆధారమని చెప్పబడుటవలన నిదే ఆదికావ్య మనియును, దీనిని పురస్కరించి 1. కావ్యమీమాంసా, 2. కావ్యాదర్శము మొదలయిన కావ్యలక్షణ గ్రంథము లుత్పన్నమయినవనియును నిశ్చయించుకొంటిమి. కావుననే కావ్యలక్షణ మిట్లు కావ్యాదర్శమందు చెప్పబడెను. శ్లో॥ వీర శృంగార రసములలో నొకటి ప్రధానముగ గైకొని ధీరోదాత్తాది లక్షణములు గలిగిన దేవాంశము గల మానవుని నాయకునిగ జేకొని అతని చరిత్ర మంతయును కావ్యలక్షణములతో చెప్పబడిన కథకు కావ్యమని పేరు. (అని) శ్రీమ ద్వాల్మీకిరామాయణ మా రెండు లక్షణములు గల శ్రీరామచంద్రుని కథ చెప్పబడినదిగాన నాదికావ్య మగును. "కావ్యశబ్ద నిరుక్తి - కవిచేత నిర్మింపబడినది కావ్యమనియును, కవిత్వములేని విద్య విద్య కాదనియును కవులకు పుట్టినిల్లు కావ్య మనియును చెప్పబడుటచేత కవిచే స్వీయకవితా ప్రాముఖ్యతచే చెప్పబడినదే కావ్యమగును. అట్టి కావ్యము 1. ఉత్తమ కావ్యమనియును, 2. మహాకావ్య మనియును రెండు విధములు. అందు మొదటిది - (వ్యంగ్యము) ధ్వనిప్రాధాన్యము గలది ఉత్తమకావ్య మగును. అట్టి ధ్వనులు 5304 అని సుప్రసిద్ధమే యగును. అవన్నియును వాల్మీకిరామాయణమునం దచ్చటచ్చట కనుపడును. ఇక రెండవది మహాకావ్యము. దాని లక్షణములు - కావ్యమీమాంసయందును, దండి మహాకవిచే కావ్యాదర్శమందును నిట్లు చెప్పబడియున్నవి. శ్లో॥ 1. నగర, 2. సాగర, 3. శైల, 4. ఋతు, 5. చంద్ర, 6. సూర్యోదయముల వర్ణన

మధుపాన రతోత్సవైః । విప్రలంభై ర్వివాహైశ్చ కుమారోదయ వర్ణనైః । మంత్రిద్యూత ప్రయాణాజినాయకాభ్యుదయైరపి - అలంకృత మసంక్షిప్తం రసభావనిరంతరం । సర్గై రనతి విస్తీర్ణైః శ్రావ్య వృత్తైః సుసంధిభిః । కావ్యం కల్పాంతరస్థాయి జాయతే సదలంకృతిః । ఏతాని యత్ర వర్ణ్యంతే తన్మహాకావ్య ముచ్యతే॥ ఇతి॥ తాని సర్వాణ్యపి వాల్మీకిరామాయణేఏవ ద్రష్టుంచ శక్యతే। నేతరేషాం రామాయణా మార్షాణాం । తస్మా ద్వాల్మీకిరామాయణ ముత్తమకావ్యం మహాకావ్యం చేతి వక్తుం శక్యతే॥

పునశ్చ తదపి-1. అధికారికం, 2. ప్రాసంగికంచేతి ద్వివిధమ్ । తయో రాద్యం యత్ర ప్రధాన ఫలభోగినో వృత్త మభివర్ణ్యతే। తదధికారికమ్। యథాస్మిన్ వాల్మీకిరామాయణే సీతారామాది చరితం । ద్వితీయంతుయః స్వకార్యార్థ మాగత స్సన్ పరప్రయోజన నిమి తవశాత్ స్వస్యాఽపి ఫలవతస్య వృత్తప్రాసంగికం భవతి తత్ యథాఽత్ర వాల్మీకిరామాయణేసుగ్రీవాదివృత్తం॥

తత్ప్రాసంగిక మపి పున ర్ద్వివిధమ్ - 1. పతాకా, 2. ప్రకరీచేతి। తత్రాద్యం కించి త్పరప్రధానోఽపకార ప్రసంగా త్స్వకార్యం యత్ర సాధ్యతే సా పతాకా। యథాత్ర వాల్మీకిరామాయణే అరణ్యకాండే మహర్షీణాం ప్రార్థనం । యుద్ధకాండే విభీషణవృత్తంచ । ద్వితీయాతు యత్ర స్వార్థాఽనాదరేణ పరోపకారఏవ సాధ్యతే తస్య

ములను, 7. ఉద్యాన, 8 జలక్రీడా, 9. మధుపానా ద్యుత్సవ వర్ణనము ములను, 10. వివాహ, 11. వియోగ, 12. కుమారోదయ, 13. మంత్రి, 14. ద్యూత, 15. ప్రయాణ, 16. యుద్ధ, 17. నాయకాభ్యుదయాది వర్ణనములచే నలంకృతమై లోపించని నిరంతర రసభావము చిన్న చిన్న సర్గలలో శ్రావ్యమైన వృత్తములతో సంధిక్రియాయుత మయినచో నా కావ్యము కల్పాంతమువరకును సదలంకార శోభితమై భూమియందు స్థిరముగా నుండును గావున నీ విశేషము లే గ్రంథమందు వర్ణింపబడి నవో నా గ్రంథమునకు మహాకావ్యమని పేరు. అవి కావున నీ సర్వస్వ మును శ్రీమ ద్వాల్మీకిరామాయణమందు మాత్రమే చూచుటకు శక్య మగును. ఇతరార్షరామాయణములు ఇతిహాసరూపములుమాత్రమే యగుటచే వాటియం దీ లక్షణములు కనిపించవు. కావున శ్రీమ ద్వాల్మీకిరామాయణము 1. ఉత్తమకావ్యమును, 2. మహాకావ్యము నగునని చెప్పుటకు శక్యమగును.

మరల నట్టి కావ్యమునహితము 1. అధికారికము, 2. ప్రాసంగికము నని రెండు విధములు. అందు మొదటిది ప్రధాన ఫలభోగివృత్త వర్ణన మాత్రమే కలది ఆధికారిక మనబడును. అదియే వాల్మీకిరామాయణమునందు ప్రధానముగ వర్ణింపబడిన సీతారాముల చరిత్రము. ఇక రెండవది - ఎవడు స్వకార్య నిర్వహణార్థమై ప్రయత్నించుచు ఇతరులకు నుపయోగించు కార్యమందును కొంతవరకు పాల్గొని స్వప్రయోజనమును సాధించునో వాని చరిత్రమునకు ప్రాసంగికమని పేరు. అదియే శ్రీమ ద్వాల్మీకిరామాయణమున సుగ్రీవాదివృత్తమని తెలియవలెను. అట్టి ప్రా

వృత్తం ప్రకటీభవతి । యథాస్మిన్ వాల్మీకిరామాయణే సాక్షాచ్ఛ్రీహనుమతో వృత్తం । ఇత్యేతత్సర్వకావ్య నిబంధన పూర్వకం ప్రధాన సీతారామచరిత్రేతిహాసం మహాదేవప్రేరణయా సపత్నీకపద్మజానుగ్రహాత్. శ్రీమద్వాల్మీకిమహర్షిణా శ్వేతవరాహకల్పే తాత్కాలిక వైవస్వతమన్వంతర 24 సంఖ్యాకచతుర్యుగే త్రేతాయుగత్వాత్ వేదధర్మశాస్త్ర సంహితా పురాణేతిహాసరూప శ్రీరామచరితం స్వీయరచనా శ్లోకపూర్వకం ప్రధానకావ్యత్వేన చతుర్వింశత్సహస్రశ్లోక పరిమితం గాయత్రీమంత్రాక్షర సంపుటిత మాదికావ్య గ్రంథం చకారేతి జ్ఞేయమ్।

అథాత్ర మహాకావ్యే ప్రధానతః నాయకచతుష్టయం ప్రతిపాదితవ్యమితి కావ్యలక్షణే నిర్ణయ మస్తికిల ! వాల్మీకి రామాయణే తే కే ఇత్యాకాంక్షాయాం తేషాం నామ నిర్ణయపూర్వక ముచ్యతే। తథాహి - శ్లో॥ ఉదాత్త ఉద్ధత శ్చైవ లలితశ్శాంత ఇత్యపి । ఇత్యుక్తత్వాత్ - అస్మిన్ వాల్మీకిరామాయణేతు। 1. ధీరోదాత్త శ్శ్రీరామచంద్రః, 2. ధీరోద్ధతో రావణః, 3 ధీరలలిత స్సుగ్రీవః, 4. ధీర శాంతో విభీషణ ఇతి. తత్త చ్చరిత్ర విమర్శనేన జ్ఞాతుం

సంగికమును 1. పతాకా, 2. ప్రకరీ యని మరల ద్వివిధము. అందు మొదటిది నిమిత్తమాత్రముగ ప్రధానపాత్ర కుపయోగించిన ట్లుండి స్వకార్యమును సాధించువారి చరిత్రమునకు పతాకా యనిపేరు. అది శ్రీమ ద్వాల్మీకిరామాయణమునం దారణ్యకాండమున మహర్షుల ప్రార్థన మును, యుద్ధకాండమున విభీషణ శరణాగతియు నగును. రెండవది తన స్వప్రయోజన మించుకంతయును గమనింపక కేవల పరోపకార మాచరించువారి చరిత్రమునకు ప్రకరీ యని పేరు. అదియే శ్రీమ ద్వాల్మీకి రామాయణమున సాక్షాచ్ఛ్రీమ దాంజనేయచరిత్రము చెప్పబడినది. ఈ సర్వనిబంధనములతో అదివరకు నితిహాసరూపమున నున్న సీతారామ ప్రధానవృత్తమును మహాదేవుని ప్రేరణచే పద్మజా శారదా అనుగ్రహ వశమున శ్రీమద్వాల్మీకి శ్వేతవారాహకల్పమున తాత్కాలిక వైవస్వత మన్వంతరమందు 24 వ త్రేతాయుగము వాల్మీకియే వ్యాసు డయినందు వలన వేద - ధర్మశాస్త్ర - సంహితా - పురాణేతిహాసరూపమగు శ్రీరామ చరిత్రమును తన కవితాశ్లోకములచే ప్రధానాది కావ్యముగ 24 అక్షర గాయత్రీ మంత్రాక్షర సంపుటితమున 24 వేల శ్లోకములచే నదికావ్య మును రచించెను.

మరియును మహాకావ్యమందు ప్రధానముగ నాయకచతుష్టయము ప్రతిపాదింప వలయునని కావ్యలక్షణమందు నిర్ణయము కలదుగదా ! అవి వాల్మీకిరామాయణమం దెచ్చటెచ్చట నిర్ణయింపబడె ననినచో చెప్ప బడుచున్నది. వినుడు. నాయకచతుష్టయమనగా - శ్లో॥ 1. ఉదాత్త, 2. ఉద్ధత, 3. లలిత, 4. శాంతు లను వారు నలువురు గాన నందు 1. ధీరోదాత్త నాయకుడు శ్రీరామచంద్రుడు. 2. ధీరోద్ధతుడు రావణాసురుడు, 3. ధీరలలితుడు సుగ్రీవుడు, 4. ధీరశాంతుడు విభీషణుడు - అవి

శక్యతే॥ న చైతావన్మాత్రం. పునశ్చతుర్విధ సామాన్య శృంగారనాయకా అపి ఆదికావ్యే స్థాతవ్యం। తేషాం నామాని కానీ త్యుక్తే। శ్లో॥ అనుకూలో దక్షిణశ్చ। ధృష్టశ్చ శఠ ఇత్యపి। ఇత్యుక్తత్వాత్ తథాఽస్మిన్ వాల్మీకి రామాయణేతు శ్రీరామోఽనుకూల నాయకః। కుత ఇతి చేత్ - తల్లక్షణం హ్యేకస్యాం నాయికాయాం విశేషానురక్తోఽనుకూల నాయకఇతి ప్రతిపాదనాత్. సీతాన్వేషణే శ్రీరామచంద్రే తల్లక్షణాని దృశ్యమానత్వాత్। తథైవ లక్ష్మణో దక్షిణః, ధృష్టో వాలీ, శఠశ్చాశ్వపతిః కేకయాధీశః। ఇతి జ్ఞాయతే॥ అంతతః పునః కావ్యే నాయకలక్షణే- శ్లో॥ కావ్యే కథా సుధర్మార్థ కామమోక్షోపయోగిన ఇతి నిర్ణయవశాత్। అత్ర వాల్మీకిరామాయణే - 1. ధర్మోప నాయకో దశరథః, 2 అర్థంనామ ప్రపంచసౌఖ్యం। తాదృశా కైకేయీ। 3. కామ మష్టవిధం - లోకవాసనా ఇత్యర్థః - అష్టాంగద శ్చాంగద ఇత్యుక్తత్వాత్ తత్సర్వమంగదే దృశ్యతేహి॥ మోక్షోపనాయకో భరత ఏవ॥ కుత ఇతిచేత్ సాహిత్య మీమాంసాయాం మోక్షోప యోగనాయక లక్షణాన్యేతథా ప్రతిపాదితాని। శ్లో॥ మహా కులీనత్వోజ్జ్వల్యం మహాభాగ్య ముదారతా। తేజస్వితా విదగ్ధత్వం ధార్మికత్వాదయో గుణాః॥ ఇతి॥ తే సర్వే భరతే సంతి॥ కావ్యలక్షణేతు అంతిమం మహతాం సేవా। తత్తు శత్రుఘ్నఏవ సర్వదా ద్రష్టుం శక్యతే॥

వారివారి చారిత్రములు విచారించిన తెలుసుకొనవచ్చును. అంతమాత్రమే కాక మరియును నలుగురు శృంగారనాయకులు కావ్యమందుండవలెను గదా! వారి నామధేయములు - శ్లో॥ అనుకూలనాయకుడు, 2. దక్షిణ నాయకుడు, 3. ధృష్టుడు, 4. శఠుడు-అనువారీ రామాయణమందెవరవి నచో - వినుడు. అందు 1. అనుకూలనాయకుడు శ్రీరామచంద్రుడే యగును. ఏలయన నాతని లక్షణ మొకే నాయికయందు విశేషానురక్తి యనిగదా చెప్పబడినది. శ్రీమద్వాల్మీకిరామాయణమందు సీతాన్వేషణ సమయ శ్రీరామలక్షణముల పరిశీలించిన తెలియనగును. అట్లనే లక్ష్మణుడు 2. ధీరలలితుడు, 3. ధృష్టుడు వాలి, 4. శఠుడు కేకయాధీశుడగు నశ్వపతియనియును తెలియును. తుదకు మరల కావ్యమందు శ్లో॥ ధర్మార్థ కామ మోక్షోపయోగులగు నాయకుల కథయును వర్ణింపవలయునుకదా! వారెవరనెదవా- వినుము.

శ్రీమద్వాల్మీకిరామాయణమందు 1. ధర్మోపయోగనాయకుడు దశరథుడు, 2. అర్థ మనగా ప్రపంచప్రయోజనము. ఆమెయే కైక, 3. కామ మెనిమిది విధములు. అవన్నియు నంగదునందు కలవు. 4. మోక్షోపయోగ నాయకుడు భరతుడు. అదెట్లనిన సాహిత్యమీమాంసా గ్రంథమందు మోక్షోపయోగ నాయకలక్షణము లీ విధమున చెప్పబడినవి. శ్లో॥ గొప్ప కులమందు పుట్టుట, ఉజ్జ్వలత్వము, మహాభాగ్యము, తేజస్వంతము, పాండిత్యము, ధార్మికత్వాది గుణములు మోక్షోపనాయకున కుండును. ఇవన్నియు భరతునందు కలవు. కావ్యమందు తుదిని పెద్దలసేవయందు నిరతునికథ యొకటుండవలయును కదా! అదేదందురా - వినుడు. ఆ సర్వస్వము శత్రుఘ్నునియందు శ్రీమద్వాల్మీకిరామాయణమున చూడ

నను - కావ్యం నామ నవరసప్రధానం ఖలు! తథా శ్రీమద్వాల్మీకిరామాయణే తన్నవరసపోషణం యత్ర యత్ర ప్రదర్శిత మితిచే దుచ్యతే॥- శ్లో॥ 1 శృంగారం జనకాత్మజే, 2 రఘుపతే ర్వీరం ధనుర్భంజనే, 3 కారుణ్యం ఖగమోక్షణే, 4 అద్భుతరసం సింధౌచ, 5 రక్షస్త్రియాం హాస్యం, 6 తత్ప్రఖరే భయంహి, 7 మూలబల విధ్వంసేతు భీభత్సకం, 8 రౌద్రం రావణభంజనే, 9 మునిజనే శాంతం వపుః పాతునః॥ ఇతి॥ శ్రీరామచంద్రధ్యానే ప్రతిపాదనా త్తత్తద్ఘట్టేషు తత్తద్రసాస్వాదనం కర్తవ్య మితి విజ్ఞాపయామి॥ తస్మాద్వాల్మీకిరామాయణం సంపూర్ణ కావ్య లక్షణ లక్షితత్వా న్మహాకావ్యమితి। ధర్మశాస్త్ర నిర్ణయత్వా ద్ధర్మశాస్త్ర మితి - సంహితా పురాణ లక్షణయుతత్వా త్పురాణసంహితేతి। ఇతిహాసత్వా దితిహాస ఇతి. విధి. నిషేధ, ఫలోదాసీన, ధర్మ, ప్రతిపాదన, పూర్వక సంపూర్ణ వేదవేద్య పరమాత్మ ప్రాపణోపాయ దర్శనాచ్చ సాక్షా ద్వేదఏవేతిచ వక్తవ్యం న తత్ర ద్వాపరః. సిద్ధాంతఏవ భవతి॥

పునః పూర్వపక్షః॥ ఏతత్సర్వం త్వదీయ వాగ్వైభవమేవ॥ కుత ఇతిచేత్। నను - శ్రీమ ద్వాల్మీకిరామాయణే త్వాదావేవ - వాల్మీకినా నారదం ప్రతి - శ్లో॥ కోన్వస్మిన్ సాంప్రతంలోకే గుణవాన్ - ఇత్యారభ్య ద్వాత్రింశ న్మహ

89)

వగును. అటులయినచో కావ్యమనునది నవరసప్రధానమని గదా చెప్పదురు. అవన్నియును వాల్మీకిరామాయణమున నెచ్చటెచ్చట చెప్పబడినవనిచో చెప్పబడుచున్నది. శ్లో॥ 1. శృంగారరసము- సీతాదేవియందును 2. వీరరసము శ్రీరామచంద్రుని ధనుర్భంగకాలమందును 4. అద్భుతరసము సాగరబంధనమందును, 5. హాస్యరసము శూర్పణఖాసంభాషణమందును 6. భయానకరసము - ఖరదూషణాది హననమందును. 7. భీభత్సరసము రావణ మూలబలనాశనమందును. 9. శాంతరసము మునిజనసంఘ సమాగమమందును చక్కగా ప్రదర్శింపబడినవి. కావున నా యా ఘట్టములను పరిశీలించి వక్తృశ్రోత లా యా ఘట్ట రసాస్వాదనము గావింపవలయును.

కావున శ్రీమద్వాల్మీకిరామాయణము 1. సంపూర్ణ కావ్యలక్షణ లక్షిత మగుటచే నాదిమహాకావ్యమనియును, 2. పూర్వవృత్త మగుటచే నితిహాసమనియును 3. పంచలక్షణములచే పురాణమనియును, 4. మహర్షి పరంపరా ప్రాప్తమగుటచే సంహిత యనియును. 5. విధి - నిషేధోదాసీన - ధర్మ - ప్రతిపాదనపూర్వకముగ వేదవేద్యుడగు పరమాత్మచరిత్ర మగుటయే కాక తత్ప్రాపణోపాయదర్శన మగుటచే వేద మనియును టకును సందేహము లేదు. ఇట్లగుటచేక పూర్వము చెప్పిన దంతయును సిద్ధాంతమే యగుచున్నది.

మరల పూర్వపక్షము :- ఈ చెప్పబడినదంతయు మీదగు వాగ్వైభవమే యని తోచుచున్నది. అట్లేల చెప్పితి రందురా - వినుడు, శ్రీమద్వాల్మీకిరామాయణమందు మొదట వాల్మీకిమహర్షి నారదుని గూర్చి - శ్లో॥ ప్రస్తుతకాలమున నీ భూలోకమున 32 మహనీయగుణములు గల మానవు డెవడని ప్రశ్నించి, పిమ్మట - "ఓ నారదమహర్షీ ! ఇలాటి మానవోత్తముడు ఫలానా ఫలానావాడని నీవు తెలుసుకొని చెప్పుడను

నీయ గుణవాన్ కోవా ఇతిపృష్ట్వా అంతతః - శ్లో॥ మహర్షే త్వం సమర్థోఽసి జ్ఞాతు మేవం విధం నరం। ఇతి కేవల నరత్వ లక్షణ ప్రశ్నేన - శ్లో॥ ఇక్ష్వాకువంశ ప్రభవో రామో నామ జనైః శ్రుతః। సచ సర్వ గుణోపేతః కౌసల్యానంద వర్ధనః॥ ఇత్యుక్త్వా శ్రీరామచంద్రస్య కేవల మానుషప్రవర్తనమాత్రోపదేశః కృతవాన్। తథైవ వాల్మీకి స్స్వీయ రామాయణే శ్రీరామః నారాయణాంశతః జనిత్వాపి స్వస్వరూపాజ్ఞానేన సీతా వియోగాది దుఃఖ మనుభూతవాన్। ఇక్ష్వాకువంశవత్త్వాత్. ఇతః ధర్మరతిత్వా త్స్వధర్మానుష్ఠానమపి కృతవా. అతఏవ. శ్రీమద్వాల్మీకిరామాయణే అధ్యాత్మాది రామాయణవత్ - ఉపనిషద్వత్ నిర్గుణ సగుణ పరమాత్మత్వం సర్వజ్ఞత్వం ముక్తి ప్రదానత్వ మస్తీతి భావంతు సుతరాం క్వాపి మాదృశానాం న దృశ్యతే తత్సత్యమేవ ఖలు.॥ ఇతిచే దుచ్యతే।

22. శ్రీమద్వాల్మీకిరామాయణేఽపి శ్రీసీతారామచంద్రయో స్సర్వజ్ఞత్వాది నిరూపణమ్.

శ్రీమద్వాల్మీకి రామాయణే శ్రీరామస్య సర్వజ్ఞతా నిరూపణ స్త్వతి త్వన్ముఖోద్గతం యథాతథా మాదృశానాం న దృశ్యతే ఇతిచే దుచ్యతే। తత్సమాధానం మాదృశానామితి త్వన్ముఖా దేవాగతం తదేవాలం। తాదృశ

నీవు సమర్థుడవు" అని కేవల నరత్వ సద్గుణ లక్షణలక్షిత మానవు డెవడని మాత్రమే ప్రశ్నించెను. అది విని నారదుడును వాల్మీకిమహర్షితో - అట్టి వాడు ఇక్ష్వాకువంశమున పుట్టిన శ్రీరామచంద్రు డను మానవుడు కలడు. అతడు సర్వసద్గుణములు కలవాడని యారంభించి సంగ్రహముగ నాతని చరిత్రాంశయును చెప్పెను. వాల్మీకిమహర్షియును తన రామాయణమును "శ్రీరామచంద్రుడు నారాయణాంశసంభూతుడయినను స్వస్వరూప మాహాత్మ్యాదులు తెలియక సీతావియోగాది దుఃఖముల ననుభవించెను" అను అర్థము వచ్చునట్లును, ఇక్ష్వాకువంశస్థులు అనాదిగా వారలును ధర్మానుష్ఠానపరులు నగుటవలన ధర్మమార్గమున మాత్రము సంచరించెను. అనుభావమున 24 వేల శ్లోకములచే రచించెను. అంతమాత్రమే కాని అధ్యాత్మాది రామాయణములందువలె ఉపనిషత్తులందు చెప్పబడిన సగుణ నిర్గుణ పరమాత్మయే శ్రీరామచంద్రుడనియును, అతనికి సర్వజ్ఞత్వాదులును ముక్తిప్రదానత్వము కలదను భావము శ్రీమద్వాల్మీకిరామాయణమందు మాబోంట్లకేమాత్రము కనిపించుటలేదు. ఇది సత్యమేకదా? అనినచో చెప్పబడుచున్నది:

22. శ్రీ వాల్మీకిరామాయణమందు శ్రీరామచంద్రునకును సీతాదేవికిని గల సర్వజ్ఞత్వాది నిరూపణము.

మీ ప్రశ్నకు సమాధానముగా మాబోంట్లకు యేమాత్రము శ్రీరాముని సర్వజ్ఞత్వాదులు కనుపడలేదను వాక్యము మీ నోటినుండియే వెలు

కేనానాం ప్రియసంభావణవద్భవదీయోక్తిరపి సర్వశిష్ట వైదికగోష్ఠీ బహిష్కృతత్వాత్. న ప్రమాణం భవాదృశానామవిదితమాత్రేణ తత్రత్య శ్రీమద్వాల్మీకిరామాయణ శ్రీరామ స్వరూప మహిమోక్తవచనానాం కించి ద్బాధా ఉపయోగాచ్చ। తదతీవ మందం సాహసంచ। తస్మాత్ హే సోదర ! త్వమితఃపరం శ్రీరామచంద్రోపాసనయా తదనుగ్రహ పాత్ర పండితానాం శ్రీరామాయణ సాంప్రదాయార్థవిన్మహాశయానాం మహాత్మనా మాశ్రయణాది పూర్వకం శ్రీరామాయణతత్త్వ ముపదేశం ప్రాప్య స్వయమనేకథాఽపి పరీక్ష్య శ్రీరామతత్త్వ మవగమ్య తదనంతరమేవ ప్రవచనం కురుధ్వ మితి ఖ్యాపయామి. తద్వివరణ మత్రాపి కించిత్ ప్రస్తూయతే। తథాహి - పూర్వోక్తలక్షణా న్మహాకావ్యత్వా ద్వాల్మీకిరామాయణే నాస్తి కథా సాధారణతాయాం. కింతు వక్తవ్యాంశం తద్గ్రంథే యత్ర కుత్రాపి వక్ష్యతే. తత్రాప్యయం. తం ధ్వన్యర్థాదేవ ముఖ్య తాత్పర్యత్వాత్. తద్యథా ఇతిచేచ్ఛృణు। శ్రీమద్వాల్మీకి రామాయణ బాలకాండారంభేవ వక్తవ్య దేవర్షీణాం వైకుంఠగమనం త్వయోధ్యాకాండే శ్రీరామసద్గుణప్రస్తావే 1 సర్గే-"సహిదేవై రుదీర్ణస్య రావణస్య వధార్థిభిః। అర్థితో మానుషే లోకే జజ్ఞే విష్ణుస్సనాతనః॥" ఇత్యుక్తం.

వదినది. అది చాలును. అటువంటి తెలిసియు తెలియని దేవానాంప్రియుల పల్కులవంటిదే ప్రస్తుతము మీరు చెప్పిన వాక్యము. అది సర్వశిష్ట జన వైదికగోష్ఠి బహిష్కృత మగుటవలన ప్రమాణమును సత్యమయినదియును కాదు. మీబోంట్లకు మాత్రమే కనుపడనంతమాత్రమున వాల్మీకి రామాయణమందు గల శ్రీరామచంద్రుని సర్వజ్ఞ పరమాత్మ స్వరూప మహిమాదులు సిద్ధాంతీకరించిన వాక్యముల కేమాత్రమును లోపము రాదు. కావున నా వాద మత్యంతమందము సాహసమగును: కావున సోదరుడా : నీ విక మీదటనయినను శ్రీరామచంద్రోపాసనచే శ్రీరామానుగ్రహపాత్రత గల పండితులచే శ్రీమద్వాల్మీకిరామాయణ సాంప్రదాయార్థము తెలుసు కొనిన మహాత్ములగు మహాశయుల నాశ్రయించుట మొదలయిన వాచరించి వారిచే శ్రీ రామాయణతత్త్వోపదేశమంది స్వయముగ ననేకమార్లు పరిశీలించి పిమ్మట శ్రీరామతత్త్వమును తెలిసికొని, అటుపిమ్మటనే శ్రీరామాయణ ప్రవచన మాచరింపుమని తెలియపరచుచున్నాను. ఆ సర్వజ్ఞత్వాది శ్రీరామవైభవ మిచ్చటను కొంత ప్రస్తావన చేయబడును. దానిని మొదట వినుము.

ఇదివరకు చెప్పబడిన లక్షణములచే శ్రీమద్వాల్మీకిరామాయణ మాదిమహాకావ్యమగుటచే - కథాసాధారణ మచ్చట నుండదు. అచ్చట మొదటినుండి తుదివరకును ధ్వనియందే ముఖ్యతాత్పర్యము. అదెట్లన - వినుము. అది వరుసగా నుండదు.

ఆ శ్రీమద్వాల్మీకిరామాయణమందు బాలకాండారంభమందే చెప్పబడిన దేవర్షుల వైకుంఠగమనము, అయోధ్యాకాండమున శ్రీరామచంద్రుని సద్గుణ ప్రస్తావనమున "అన్ని సద్గుణము లీ రాముని యందుండుటకు కారణ మాతడు పూర్వము రావణవధార్థులయిన దేవర్షులచే వైకుంఠమున ప్రార్థింపబడి ఇట్లవతరింతునని వరమొసగి మానుష రూపమున నవతరించిన సాక్షాత్సనాతనుడగు శ్రీ మహావిష్ణుదేవుని యవ

అథవా ఏతద్వృత్తం బాలకాండే దశరథాశ్వమేధ ఘట్టే 15 సర్గే - శ్లో॥ ఏతస్మిన్నంతరే విష్ణు రుపయాతో మహాద్యుతిః శంఖచక్రగదాపాణిః పీతవాసా చతుర్భుజః॥ ఇత్యుక్త శ్లోకపూర్వం ఉక్తంచేత్సర్వేషాం జ్ఞాతుం శక్యేత. అత ఏవైత ద్విషయం మనసి నిధాయ స్వయం సర్వజ్ఞ శ్రీరామ ఏవ ఉక్తవాన్. అంతిమే ఉత్తరకాండే - 104 సర్గే దేవర్షి వానరాదీన్ ప్రతి - శ్లో॥ త్రయాణా మపి లోకానాం కార్యార్థం మమ సంభవః। భద్రం వోస్తు గమిష్యామి యథార్థ మహ మాగతః॥ - ఇత్యుక్తవాన్. తేన శ్రీరామచంద్రస్య స్వస్వరూపజ్ఞాన మస్తీతి వాల్మీకిరామాయణేఽపి నారాయణావతార శ్రీరామ ఇతి ప్రతిపాదిత మితి జ్ఞాయతే.

సత్యం శ్రీరామస్వరూప మాహాత్మ్యాదికం తదితరేణ కేనాపి వేత్తీతి వేదితి చేదుచ్యతే। వాల్మీకిరామాయణే బాలకాండే 19 సర్గే దశరథంప్రతి విశ్వామిత్రః- శ్లో॥ న చ పుత్రకృతం స్నేహం కర్తు మర్హసి రాఘవ। అహం వేద్మి మహాత్మానం రామం సత్యపరాక్రమం। వశిష్ఠోఽపి మహాతేజా యేచేమే తపసి స్థితాః ఇతి సర్వేషాం బ్రహ్మర్షి రాజర్షి లౌకిక పూరిత రాజసభాయాం ప్రతిజ్ఞాపూర్వక ముక్తత్వాత్ దశరథశక్త్యతీత కార్యనిర్వహణార్థం శ్రీరామః యజ్ఞసంరక్షణార్థం నిర్భయేన పిత్రాజ్ఞయా గమనా

తారమే - అని చెప్పబడినది. సాధారణముగ నీ సంగతి బాలకాండమున దశరథాశ్వమేధ ఘట్టమున 15 వ సర్గయందు - శ్లో॥ ఆ సమయమున మహాప్రకాశముతో శంఖ చక్ర గదా పాణియై పీతాంబరధారియగు శ్రీమన్మహావిష్ణుమూర్తి యచ్చటి కరుదెంచెను. అని చెప్పబడిన శ్లోకమునకు పూర్వము చెప్పినను నందరకును తెలుసుకొనుటకు వీలయ్యెడిది కావుననే శ్రీరామచంద్రు డీ విషయము మనస్సునం దిడుకొని సర్వజ్ఞుడగుటవలన ఉత్తరకాండమున 104 వ సర్గయందు దేవర్షివానరులతో - శ్లో॥ నే నీ లోకమున లోకత్రయ కార్యనిర్వహణార్థమై యవతరించితిని; (అవన్నియును పూర్తియైనవి.) మీకు మంగళ మగుగాత। నే నెచ్చటనుండి యవతరించితినో మరల నచ్చటి కేగుచున్నాను. (అని చెప్పెను కావున) శ్రీరామచంద్రునకు సర్వజ్ఞత్వము కలదనియును సాక్షాన్నారాయణావతారమే తానని తెలియుననియును శ్రీమద్వాల్మీకిరామాయణమందే కలదని పెద్దలయిన పండితులకు తెలిసియే యున్నది అట్లయినచో శ్రీరామచంద్రుని స్వరూప మాహాత్మ్యము లితరుల కెవరికయిన తెలియునా యనినచో చెప్పబడుచున్నది - వినుము.

వాల్మీకిరామాయణమున బాలకాండమున 19 వ సర్గయందు దశరథునితో విశ్వామిత్రవచనము - "శ్లో॥ శ్రీరామచంద్రునియందు నీవు పుత్రభావము మాత్రమే కలిగి పుత్రస్నేహ ముంచకుము. అతని మాహాత్మ్యము నీకు తెలియలేదు గాని నాకును, నీకు గురువయిన మహాతేజస్వియగు వశిష్ఠునకును, మా వలెనే తపస్వులగు నీ మహర్షిబృందమునకు తెలియును. అతడు సత్యపరాక్రముడు. (అని దశరథుని సభాస్థానమునగల మంత్రివర్గమును రాజర్షి బ్రహ్మర్షిసంఘమును తదితర లౌకికజన పూరితమగు ప్రదేశమున ప్రతిజ్ఞాపూర్వకముగ చెప్పుటవలనను దశరథుని శక్తికి మించిన యజ్ఞసంరక్షణార్థమై శ్రీరామచంద్రుడు నిర్భయముగ

త్ర న్నిర్వహణాచ్చ. తతఃపరం మిథిలామార్గే శ్రీరామ స్వీయ పాదరేణు స్పర్శనాదేవాఽహల్యా శాపవిమోచన వశాత్। తత్రైవ 50 సర్గే - శ్లో॥ గౌతమోఽపి మహాతేజా అహల్యా సహితస్సుఖీ। రామం సంపూజ్య విధివ త్తప స్తేపే మహాయశాః॥ ఇత్యుక్తత్వా చ్ఛ్రీరామ సర్వపాపహరణ సామర్థ్యయుక్త ఇతి సర్వేషాం విదితమేవ వినా భవాదృశాం. పునస్తత్రైవ 76 సర్గే - శ్రీరామః పరశురామం సర్వక్షత్రియాంతకారం నిర్జిత్య తేనైవ - శ్లో॥ అక్షయ్యం మధుహంతారం జానామి త్వాం సురేశ్వరం॥ ఇతి స్తుతిస్వీకరణాత్. తథైవాయోధ్యారణ్య కిష్కింధా సుందరకాండ చతుష్టయేఽపి - 1. భరద్వాజ, 2. వాల్మీకి, 3. సర్వర్షి సంఘ, 4. సుతీక్ష్ణ, 5. అగస్త్య, 6. శరభంగ, 7. శబరీ, 8. హనుమాద్యనేక, బ్రహ్మర్షి దేవర్షి భక్త భాగవత స్తోత్రాదిక మంగీకరణాచ్చ. శ్రీరామస్స్వస్వరూప విజ్ఞానవత ఏవేతి. ఇత్యాద్యనేకాః శ్లోకాస్సంత్యేవేతి సుష్ఠు జ్ఞాతుం శక్యతే శ్రీరామభక్తానాం సర్వేషాం. తథైవ సీతాదేవ్యా అపి సర్వజ్ఞత్వ మస్తీతి. వాల్మీకిరామాయణే ఆరణ్యకాండే 42 సర్గే - శ్లో॥ ద్విజాతి వేషేణ హితం దృష్ట్వా రావణ మాగతం। సర్వై రతిథిసత్కారైః పూజయామాస మైథిలీ॥ ఇతి. తత్రైవ - శ్లో॥ ద్విజాతి వేషేణ సమీక్ష్య మైథిలీ

పితాజ్ఞచే వెడలి తత్కార్య నిర్వహణము చేయుటవలనను తదుపరి మిథిలామార్గమున శ్రీరామచంద్రుడు తన పాదధూళిచేతనే అహల్యాశాప విమోచనము గావించి గౌతమమహర్షిచే పూజింపబడుటవలనను - శ్లో॥ మహాతేజస్వి యగు గౌతమమహర్షి అహల్యా సహితుడై శ్రీరామచంద్రుని విధివిధానమున పూజించి సుఖముగా స్వీకరించి ఆమెతో తప మాచరించె ననియును వాల్మీకిరామాయణమం దుండుటచే శ్రీరామచంద్రుడు సర్వజ్ఞుడును, సర్వపాపహరణ సామర్థ్యయుక్తుడని (మీ బోంట్లకు తప్ప) సర్వులకు తెలిసినదే యగును.

మరల నచ్చటనే 76 వ సర్గయందు శ్రీరామచంద్రుడు 21 పర్యాయములు సమస్తక్షత్రియవంశ నాశహంతకు డగు పరశురాముని జయించి ఆమహర్షిచే శ్లో॥ నీవు శాశ్వతుడవును, మధుసూదనుండగు సాక్షాన్నారాయణుడ వని ఓ దేవతాసార్వభౌమా। రామచంద్రా: తెలిసికొంటిని - అని స్తోత్రము చేయబడుటయే గాక - అటులనే అయోధ్య, ఆరణ్య, కిష్కింధ సుందరకాండ చతుష్టయమందును - 1. భరద్వాజ, 2. వాల్మీకి, 3 సర్వర్షిసంఘ, 4. సుతీక్షణ, 5. అగస్త్య, 6. శరభంగ, 7. శబరి, 8. శ్రీ హనుమదాద్యనేక బ్రహ్మర్షి దేవర్షి, భక్త, భాగవతాదులచే చేయబడిన స్తోత్రము లంగీకరించి శ్రీరామచంద్రు డూరకుండుటచే శ్రీరామచంద్రుడు భగవంతు డనియును, స్వస్వరూప పరిజ్ఞానము కలవాడనియే శ్రీరామభక్తు లందరికిని బాగుగ తెలిసికొనుటకు శక్యమగును.

అటులనే సీతాదేవికిని సర్వజ్ఞత్వము కలదని శ్రీమద్వాల్మీకిరామాయణమందు ధ్వని కలదు. అట్టి ధ్వనివాక్యములను వదలి స్పష్టలింగ వచనములను మాత్రమే ఇచ్చట నుదహరింపబడును - వినుడు।

శ్రీమద్వాల్మీకిరామాయణారణ్యకాండమున 42 వ సర్గయందు శ్లో॥ తనను గొనిపోవుటకై బ్రాహ్మణవేషముతో వచ్చినవాడు రావణుడని తెలిసికొనియును సీతాదేవి సర్వాతిథిసత్కారములచేత నాతని పూజించెను

సమాగతం పాత్రీ కుసుంభధారిణమ్। అశక్య ముద్వేష్టు మపాయ దర్శనా న్యమంత్రయ ద్బ్రాహ్మణవ త్తదంగనా॥ ఇత్యుక్త శ్లోకద్వయస్య వ్యాఖ్యానస్యార్థ పరిజ్ఞానేన సీతా దేవ్యా అపి సర్వజ్ఞత్వ మస్తీతి జ్ఞాయతే। నేతరేషాం తథా లక్ష్మణాదీనా మపీతి. సాఽపి సీతా మాయామయీతి జ్ఞాతుం తత్రైవ 54 సర్గే - 13 1/2 శ్లో॥ విదధే రావణ స్సీతాం మయో మాయామివ స్త్రియం॥" ఇత్యుక్తశ్లోకస్య గోవిందరాజవ్యాఖ్యానే మాహేశ్వర తీర్థీయ వ్యాఖ్యానేచ పశ్యత - తత్రైవ దృశ్యతే। తథాహి గోవిందరాజః - మాయామయీ మిత్యనేన మాయారూపైషా సా సీతా యా లంకా మాగతా - ఇతి ధ్వనితం ముఖ్యసీతా త్వగ్నిం ప్రవిష్టేతి పూర్వమేవ ధ్వనితం. అతఏవ రావణస్యా ప్యపహారిణీ యైషా జాతా। మాయాత్వాదేవ। రావణస్తు తదజ్ఞానా న్నజ్ఞాతవా నిత్యస్తి అతఏవ తత్పూర్వస్థ 49 సర్గే 17 1/2 శ్లోకే త ద్వ్యాఖ్యానేచ। తదనంతర 21 1/2 శ్లోకేతు - "శ్లో॥ సా గృహీతా విచుక్రోశ రావణేన యశస్వినీ।" ఇత్యుక్త శ్లోకద్వయస్య మాహేశ్వరతీర్థ వ్యాఖ్యానేచ తత్పూర్వోక్త భావం సుస్పష్ట మవగమ్యతే। తథాహి। మాహేశ్వరతీర్థీయ వ్యాఖ్యా॥ వాస్తవార్థే సీతయోక్త దైన్యవ త్ప్రతీయమానాని వాక్యాని సర్వాణి లోకరీతి మనుసృత్యోక్తానీతి దృష్టవ్యాని - ఇత్యస్తి - తస్యైవ శ్లోకస్య తిలకవ్యాఖ్యానేతు - విచుక్రోశే త్యాదినా -

(అనియును) మరియు నచ్చటనే- శ్లో॥ కమండలము, కాషాయ వస్త్రములు, మొదలయినవి ధరించి తనవద్దకు వచ్చినవాడు రావణుడని గ్రహించి (కాషాయ దండమాత్రేణ యతిః పూజ్యో న సంశయః) అని యుండుటను స్మరించి ఆతనికి సీతాదేవి బ్రాహ్మణునకు వలెనే నిమంత్రణాదులాచరించెను. అను రెండుశ్లోకములను వాటికిగల వ్యాఖ్యానమును పరిశీలించినచో సీతాదేవికిని సర్వజ్ఞత్వము కలదని వాల్మీకిరామాయణమే చెప్పినట్లయినది. తదితరులయిన లక్ష్మణాదుల కాత్మజ్ఞానము కలదని యెచ్చటను లేదు. ఆవిధమున చెప్పిన సీత యథార్థసీత కాదనియును మాయాసీత యని తెలుసుకొనుటకు వాల్మీకిరామాయణ యుద్ధకాండ 13 1/2 సర్గయందలి శ్లో॥ పూర్వము మయు డెట్లు మాయామయమగు స్త్రీని తెచ్చి తన గృహమం దుంచుకొనెనో అటులనే రావణుడును ఆ సీతను తన గృహము నకు తెచ్చి గృహోపవనమునం దుంచెను. అని చెప్పబడిన శ్లోకమునకు గోవిందరాజ వ్యాఖ్యానమును మాహేశ్వర తీర్థ వ్యాఖ్యానమును చూడుడు. వాటియం దామె మాయాసీత యని స్పష్టముగా కనుపడును. అచట గోవిందరాజ వ్యాఖ్యాన మిట్లు కలదు. "మాయామయీ" యనగా యీ లంకకు తీసికొనివచ్చిన సీత మాయాసీత యనియే యని ధ్వన్యర్థము వచ్చుచున్నది. నిజమైన సీత అగ్నియందు ప్రవేశించెనని పూర్వమందె ధ్వనిరూపమున చెప్పబడినది. మాయాసీత గానననే రావణునిచే గ్రహించుటకు సాధ్యపడెను. అజ్ఞానముచే రావణు డది తెలియక అసలు సీతాదేవినే తెచ్చితినను కొనెను. (అని కలదు. కావుననే అంతకు పూర్వము 49 వ సర్గయందు 7 1/2 శ్లోకార్థము దాని వ్యాఖ్యానార్థమునను - దానికి పిమ్మట 21 1/2 శ్లోకమం దీవిధమున మాహేశ్వరతీర్థీయ వ్యాఖ్యానమున నీ శ్లోకద్వయార్థము వలనను పూర్వోక్తభావము స్పష్టముగ తెలియును. అదెట్లందురా - వినుడు. యథార్థమున వాల్మీకిరామాయణమున సీతచే పలుకబడిన దీనత్వవాక్యము లన్నియును "లోకనీతి ననుసరించి చెప్పబడినవేకాని నిజము కావు. (అని కలదు.) ఆ శ్లోకమునకే తిలకవ్యాఖ్యానమందు "ఇవచుక్రోశ" అను

తచ్ఛాయా అపి మనుష్యభావార్థం చుక్రోశేత్యర్థః । ఇతి దృశ్యతే. తత్రైవ సుందర యుద్ధ కాండద్వయోక్త సీతా వచనానీతి జ్ఞేయం॥

కిమత బహువాక్యనిదర్శనేన ప్రథమతః అయోధ్యా కాండే 28 సర్గే - 21 సంఖ్యాకశ్లోకే శ్రీరామంప్రతి సీతా వచన మిదం - "శ్లో॥ అహం గమిష్యామి వనం సుదుర్గమం మృగాయుతం వానర వారణైర్యుతం॥ ఇత్యుక్తవతి । తస్య శ్లోకస్య గోవిందరాజవ్యాఖ్యాన మిదం। "మృగైః అయుతం" నా మిశ్రిత మిత్యర్థః । అత్రేద మవధేయం - మారీచో మృగో భవిష్యతి తత్ప్రసంగే నావయో ర్వియోగస్స్యాత్॥ అత్రో కో వా సహాయకః । ఇతిచేత్ - వానర వారణైః - వానరశ్రేష్ఠైః సుగ్రీవాదిభిః । ఇత్యాదిక మవతారరహస్యం ఖ్యాపయతీ సర్వం జ్ఞాతవత్యసి అతః పూర్వోక్తం కిం తత శ్రీరామవృత్తం పునర స్యుచ్యతే । శ్రీరామ స్స్వయమేవ మహర్షీణా మభయప్రదానసమయే శ్రీమద్వాల్మీకి రామాయణేఏవ అరణ్యకాండే - "శ్లో॥ స్సంపాలం కరిష్యామి వ్యధ్య త్రైలోక్యచారిణాం" ఇతి ప్రతిజ్ఞాయ "శతో రావణా ద్బలవత్తరాః" ఇత్యుక్త ఖరదూషణత్రిశిర ప్రాది చతుర్దశసహస్రనాయకోపేత రావణ ప్రేరిత సర్వ సైన్యస్య ఏకఏవ సంహరిష్యామీతి ప్రథమతఏవ లక్ష్మణం

కర్థమునకు ఆమె సీతాదేవిఛాయ అయినను "తనయందు రావణునకు మనుష్యత్వభావము స్థిరపడుట" కట్టు ఏడ్చునట్లు నటించెను. కాని యథార్థము కాదని అర్థము. (అని కలదు) దీనివలన సుందర యుద్ధకాండలందుగల సీతాదైన్య వచనములు కంతటికిని - ఇదే అర్థమని తెలిసికొనవలయును.

ఇట్టి మరికొన్నివాక్యముల నుదహరించుటకేల? సీతాదేవిని శ్రీరామచంద్రుడు "నీవు వనమునకు రావల" దని చెప్పినతో సీత 28 వ సర్గ యందు - 2. శ్లో॥ నేను దుర్గమమైన వనమందు మృగవేషము ధరించిన రాక్షసులతోడను వానరశ్రేష్ఠులతో కూడిన దండకావనమునకు తప్పక రావలసినదే గావున వచ్చెదను, అని చెప్పెను. ఆ శ్లోకమునకు గోవిందరాజవ్యాఖ్యాన మిట్లు కలదు. మృగైః + అయుతం = మృగాయుత మని పదచ్ఛేదము. అనగా మృగము కాకనే మృగముగా నుండువాడు అని అర్థము కావున ఈ శ్లోకార్థ మిట్లుగా తెలిసికొనవలయును. ఆ వన మందు మారీచుడు మృగరూపమున రాగలడు. ఆ కారణమ చేగాని మనకు వియోగము సంభవించదు. అట్టియెడ మరల మనలను సంఘటింపజేయువా రెవరనిన - వానరశ్రేష్ఠులయిన సుగ్రీవ హనుమదాదులు - అనుట మొదలుగాగల నవతారరహస్యమును శ్రీరామచంద్రునకు జ్ఞాపక పరచుచున్నదని తాత్పర్యమని కలదు. దీనిచే సీతాదేవికిని సర్వజ్ఞత్వము కలదని తెలియుచున్నది.

తదుపరి శ్రీరామచంద్రుని సర్వజ్ఞ ప్రవర్తనము మరల చెప్ప బడుచున్నది. శ్రీమద్వాల్మీకిరామాయణమందే అరణ్యకాండమున మహర్షులతో శ్రీరామచంద్రుడు స్వయముగ శ్లో॥ మిమ్ము రక్షించుట యను ధర్మస్థాపనార్థమై అధర్మపరులయిన రాక్షసులను లోకత్రయమునందునను నాశము చేయుదును. అని ప్రతిజ్ఞ చేయుటయేకాక "రావణునికన్న బల వంతు" లనదగు ఖర దూషణ త్రిశిరాదులయిన 14 వేల సేనానాయకులతో కూడిన రావణునిచే ప్రేరితులగు రాక్షససైన్యమును సంహరింతునని

ప్రత్యుక్త్వా తథైవ కరణాత్. యుద్ధకాండాదౌ విభీషణ శరణాగతి ఘట్టేఽపి సుగ్రీవాది యోధాన్ప్రతి శ్రీరామస్స్వయమేవ - శ్లో॥ సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే। అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ॥ ఇతి స్వీయసామర్థ్య ఖ్యాపనాచ్చ. తచ్ఛ్రుత్వా సందేహయుతం సుగ్రీవం ప్రతి పున శ్శ్రీరామ ఏవ స్వయం - 18 సర్గే - శ్లో॥ పిశాచాన్దానవాన్యక్షాన్ పృథివ్యాన్ సర్వరాక్షసాన్। అంగుళ్యగ్రేణ తాన్ హన్యా మిచ్ఛన్ హరిగణేశ్వర॥ ఇతి స్వీయసామర్థ్య ఖ్యాపనాచ్చ। శ్రీరామ స్సర్వజ్ఞో భగవానితి స్వయం జానాతీతి వ్యజ్యతే।

ఈదృశ రాక్షసేష్వపి బాలకాండే మారీచేనచ యుద్ధకాండే - 35 సర్గే - రావణంప్రతి మాల్యవతేనచ అంతతః స్వయం రావణేనాఽపి యుద్ధకాండే - 75 సర్గే - శ్రీరామం నిర్దిశ్య - "శ్లో॥ యస్య విక్రమమాసాద్య రాక్షసా నిధనం గతాః। " తం మన్యే రాఘవం వీరం నారాయణ మనామయం॥ " ఇత్యుక్తత్వాత్। తత్రైవ రావణ సంహారానంతరం అగ్నౌ పూర్వ మగ్నిప్రవిష్ట సీతాం సాక్షా దగ్నిదేవః పున రానీయ సీతాపాతివ్రత్య ప్రభావో క్తసమయే తత్రాగత హరబ్రహ్మాది దేవాన్ప్రతి స్వయం శ్రీరామేణో క్తశ్లోకే త ద్వ్యాఖ్యానే చ సర్వం వ్యక్తం భవతి. స్వీయాగమన ప్రయోజనాం తే శ్రీరామ స్వీయదేవానాం త దితరాణాం సుగ్రీవాదీనా మపి

మొదటనే లక్ష్మణునకు చెప్పి ఆ ప్రకారము చేయుటవలనను, యుద్ధకాండమున విభీషణ శరణాగతి ఘట్టమందు సుగ్రీవాది వానరయోధులకో స్వయముగ శ్రీరామచంద్రుడే శ్లో॥ శరణాగతిలక్షణయుక్తుడయిన వాడెవడయినను ఒక పర్యాయమయినను నేను నీ వాడ నని నన్ను యాచించినచో అతని సర్వభూతముల చేతను భయము లేని విధమున కాపాడెద నని నాకు నియమము కలదని తనకు గల సామర్థ్యమును ప్రకటించుటవలనను, ఆ ప్రతిజ్ఞను విని సందేహించుచున్న సుగ్రీవునిగూర్చి మరల శ్రీరామచంద్రుడే స్వయముగా - 18 వ సర్గయందు శ్లో॥ ఓ వానరగణేశ్వరుడ వయిన సుగ్రీవా। (నీ కేల సందేహము) నేను అవసరమయినచో సర్వపిశాచములను, దానవులను యక్షులను - భూమియందుగల సర్వరాక్షసులను నా కొనవ్రేలితోనే చంపగలను - అని తన శక్తిని వెల్లడించుటవలనను శ్రీరామచంద్రునకు నేను సర్వజ్ఞుడగు సాక్షాత్ భగవంతుడనని ఆయనకు తెలియునని విశదమగుచున్నది.

రాక్షసులలో మారీచునిచే బాలకాండయందును, యుద్ధకాండమున రావణ, మాల్యవంతుల చేతను, తుదకు యుద్ధకాండమున 75 వ సర్గయందు స్వయముగా రావణునిచేత "శ్లో॥ ఏ పురుషుని పరాక్రమము వలన త్రిలోక విక్రములగు రాక్షసులు సహితము చంపబడిరో అట్టి శ్రీరామచంద్రుని నేను జయింపరాని సాక్షాన్నారాయణునిగ తలచుచున్నాను "- అని చెప్పబడుటవలనను మరల నచ్చటనే రావణసంహారానంతరము అదివర కగ్నియందు దాచిన సీతను అగ్నిదేవుడు శ్రీరామునకు సమర్పించు నామె పాతివ్రత్యప్రభావమును చెప్పెడి సమయమున నచ్చటి హరబ్రహ్మాది దైవతలతో స్వయముగ శ్రీరామచంద్రుడు ప్రసంగించిన

స్వీయ భగవత్స్వరూపం హర బ్రహ్మేంద్రాది వచనైః తేషాం బోధనార్థం మాయామానుషత్వాచ్ఛ్రీరామ ఏవ 120 సర్గే వక్ష్యతి - "శ్లో॥ అబ్రవీ త్త్రిదశశ్రేష్ఠాన్ రామో ధర్మభృతాం వరః ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజం॥ ఇత్యుక్త్వా - తతః పరం - "శ్లో॥ సోహం యశ్చ యతశ్చాహం భగవాం స్తద్బ్రవీతు మే ।" ఇత్యుక్తవాన్ । తచ్ఛ్లోకస్య గోవిందరాజవ్యాఖ్యానే - ఏవం ప్రతిపాదితమ్ । పరత్వాపేక్షయా మానుషత్వాభినయ ఏవ మమాభిమత ఇత్యర్థః॥ ఇతి॥ తిలక వ్యాఖ్యానేతు॥ అహం మాత్మానం॥ ఆత్మస్వరూపం॥ తథాపి సామాన్యతః॥ అహం దశరథాత్మజ ఇతి మానుషజాతీయ ఇతి మన్యే॥ సోహం యశ్చ యతశ్చాహం భగవాం స్తద్బ్రవీతు మే । ఇత్యుక్తమస్తి ఇత్యుక్తే శ్రీరామచంద్రం ప్రతి దేవతా ప్రతివచనాన్యత్రోదాహ్రియతే । తథాహి - శ్లో॥ కర్తా సర్వస్య లోకస్య శ్రేష్ఠో జ్ఞానవతాం వర । త్రయాణాం త్వంహి లోకానామాదికర్తా స్వయంప్రభుః । రుద్రాణాం త్వష్టమో రుద్ర స్సాధ్యానామసి పంచమః । భవా న్నారాయణో దేవ శ్రీమాన చక్రాయుధో విభుః । ఏకశృంగో వరాహ స్త్వం భూతభవ్య సపత్నజిత్ । అక్షరం బ్రహ్మసత్యంచ - మధ్యే చాంతేచ రాఘవ । త్వం యజ్ఞ స్త్వం వషట్కార స్త్వ

శ్లోకమును దానికి గల వ్యాఖ్యానమును గమనించినచో శ్రీరామస్వరూప సర్వస్వమును వ్యక్తము కాగలదు. అచ్చట నేమి కలదందురా? వినుడు. శ్రీరాముడు తా నవతరించి చేయదగిన రావణసంహార ప్రయోజనానంతరము తనను నిరంతరము సేవించిన సుగ్రీవాదులకు సహితము - తన భగవత్స్వరూపమును హర బ్రహ్మేంద్రాదులచే బోధింపదలచి మాయామానుషావతారుడు గావున శ్రీ రామచంద్రుడు 102 వ సర్గయందు హర బ్రహ్మేంద్రాదులతో యిట్లు పలికెను శ్లో॥ ధర్మవిరతులలో శ్రేష్ఠుడగు శ్రీరామచంద్రుడా త్రిదశశ్రేష్ఠులను గూర్చి ఇట్లు పలుకుచున్నాడు. నేను నన్ను దశరథపుత్రుడగు మనుష్యమాత్రునిగను శ్రీరామచంద్రుడని పిలువబడువాడ నని భావించుచున్నాను. అని చెప్పి అటువెన్మట నట్లుగానిచో - నే నెవడనో ఎట్టి మహిమ కలవాడనో, ఎచ్చటనుండి యిచ్చటకు వచ్చితినో అదంతయు భగవంతులగు మీ రిప్పుడు స్పష్టముగ చెప్పవచ్చును (అనెను) ఈ శ్లోకమునకు గోవిందరాజవ్యాఖ్యానమి విధముగ కలదు. శ్రీరామచంద్రుడు తనకు తన పరత్వాభిమానముకంటె మానుషత్వాభిమానమే ఇష్టమని అర్థము అని కలదు. ఇక తిలకవ్యాఖ్యానమందు - "నేను యథార్థముగ పరమాత్మనే అయినను సామాన్యముగ ప్రస్తుతము దశరథపుత్రుడను శ్రీరామచంద్రుడనబడు మనుష్యుడ నని యనుకొనుచున్నాను. అదికానిచో నే నెవడనో, ఎంత మహిమ కలవాడనో, యెచ్చటనుండి యిచ్చటికి వచ్చితినో అదంతయును భగవంతులగు మీరు ఇప్పుడు స్పష్టముగా చెప్పుడు (అని కలదు.)

ఆ ప్రకారమున శ్రీరామచంద్రుడు పల్కినదానికి ప్రతివచనముగ దేవతలేమి చెప్పిరో అది ఇచ్చట నుదహరించుచున్నాను. వినుడు. శ్లో॥ సర్వలోకకర్తవును, జ్ఞానవంతులలో శ్రేష్ఠుడవయిన శ్రీరామచంద్రా! నీవే లోకత్రయమును మొదట సృజించిన యాదికర్తవు, స్వయంప్రభుడవగుదువు. ఏకాదశరుద్రులలో నెనిమిదవవాడ వగు మహాశివుడ వగుదువు. సాధ్యులలో నయిదవవాడవు నగుదువు. ప్రస్తుతము నీవు రాఘవుడవై యుండినను నీవు యథార్థస్వరూపమున చక్రాద్యాయుధములు ధరించిన

మోంకారః పరంతపః । సహస్రచరణః శ్రీమాన్ శతశీర్ష సహస్రదృక్ । సీతా లక్ష్మీ ర్భవాన్విష్ణుః దేవః కృష్ణః ప్రజాపతిః । వధార్థం రావణస్యేహ ప్రవిష్టో మానుషీం తనుం॥ ఇత్యాది దేవోక్త్యా అత్రత్య చక్రాయుధస్యైవ సుదర్శన మితి పర్యాయనామాస్తి॥ సుదర్శన శబ్ద నిరుక్తి రుక్తా॥ అహిర్బుధ్న్య సంహితాయాం - శ్లో॥ ప్రాణో మాయా క్రియా శక్తిః - భావ ఉన్మేష ఉద్యమః - సుదర్శనంచ - సంకల్పః శబ్దాః పర్యాయవాచకా ఇతి॥

అథ భగవచ్ఛబ్ద నిరుక్తి రప్యుక్తా విష్ణుపురాణే - 5 అంశే, 72 అధ్యాయే - శ్లో॥ శుద్ధే మహావిభూత్యాఖ్యే - పరబ్రహ్మణి వర్తతే । మైత్రేయ భగవచ్ఛబ్దః సర్వకారణ ముచ్యతే॥ సంభర్తాచ తథా భర్తా భకారోర్థద్వయాత్మకః । నేతా - గమయితా - త్రాతా- గకారార్థ స్తథోచ్యతే॥ వసంతి తత్ర భూతాని భూతాత్మ న్యఖిలాత్మని । సచ భూతే ష్వశేషేషు వకారార్థ స్తతోచ్యతే॥ జ్ఞానశక్తి బలైశ్వర్య వీర్య తేజాంస్యశేషతః । భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయగుణాదిభి రితి॥ శ్రీమద్భాగవతే - 10 స్కంధే 2 అ॥ శ్లో॥ వదంత్యేవం తత్త్వవిద స్తత్త్వం యత్ జ్ఞాన మవ్యయం । బ్రహ్మేతి పరమాత్మేతి భగవానితి కథ్యతే॥ ఇతి । అపిచ సుగ్రీవాది వానరాణాం విభీషణాది రాక్షసానాం ప్రతి

క్రమంతరమగు సాక్షా న్నారాయణుడవు. ఇదివరకును, ప్రస్తుతమును రాబోవు కాలమందును శత్రువులను జయించెడి ఏకశృంగ వరాహాది రూపములు గలవాడవు. ఆదిమధ్యాంతములు లేని అక్షరస్వరూప సత్య జ్ఞానానందాత్మక పరబ్రహ్మవు. యజ్ఞమనినను - వషట్కార మనినను ఓంకారమనినను, పరంతపుడ వగు నీవే యగుదువు. వేదమందు గల సహస్రశీర్షాది విరాట్స్వరూపుడవు నీవేకదా । నీ భార్యయగు సీతాదేవి యను ప్రసిద్ధ నామధేయము గల సాధ్వియే మహాలక్ష్మి యగును. నీ వా విష్ణుదేవుడవు - కృష్ణుడనినను ప్రజాపతి యనినను నీవే యగుదువు. అట్టిపరబ్రహ్మవగు నీవు మా ప్రార్థనచే ప్రస్తుతము రావణవధార్థమై ఈ మనుష్య తనువున ప్రవేశించితివి అని పలికెను.

ఇచ్చట చెప్పబడిన చక్రాయుధమునకే సుదర్శన మని పేరు. సుదర్శన శబ్దనిరుక్తి అహిర్బుధ్న్య సంహితయం దిట్లు చెప్పబడినది. శ్లో॥ ప్రాణము - మాయా - క్రియాశక్తి - ఉన్మేషము - ఉద్యమము - సంకల్పము - సుదర్శనము - అను నీ శబ్దము లన్నియును పర్యాయ పదములే యగును. తదుపరి భగవంతుడను భగవచ్ఛబ్దనిరుక్తిని విష్ణుపురాణ- 5 అంశము - 72 అధ్యాయమం దిట్లు చెప్పబడెను. శ్లో॥ శుద్ధము - మహావిభూతి - పరబ్రహ్మము - సర్వకారణము - అను వాటియందు భగవచ్ఛబ్దము వర్తించును. ఓ మైత్రేయా । భ - అనగా సంభర్త - భర్త - అనియును, గ - యనగా నేతా - గమయిత - యనియును, వ - అనగా ఏ పరబ్రహ్మయందు ఏ ఈ చిజ్జడమ లయిన భూతము లన్నియును వసించియున్నవో - అన్ని భూతాత్మలందే వస్తువు గలదో - అశేషభూతములం దేది లేదో అది యని యర్థము. జ్ఞాన బలైశ్వర్య వీర్యతేజము లన్నియును భగవచ్ఛబ్ద వాచ్యములే యగును. కాని హేయ గుణము లందు లేవు. శ్రీమద్భాగవతమందును, 10 వ స్కంధ, 2 అధ్యాయమున శ్లో॥ ఓ పరమాత్మా ! నిన్ను తత్వవిదులు జ్ఞానము - అవ్యయము - బ్రహ్మము - పరమాత్మ - భగవంతుడని పల్కెదరు. అని కలదు. కావున ఇత్యాది హర బ్రహ్మేంద్రా ద్యుపదేశరూపమున తన

శ్రీరామ స్స్వస్వరూపపరిజ్ఞానం శ్రీరామ ఏవ ఉక్తవత్త్వా నాత్ । పూర్వోక్తం సర్వమపి సిద్ధాంతత్వేన సమన్వయం భవతి. తే దేవా అపి తథా పూర్వోక్తమత్వా తతఃపర మిదం శ్రీరామస్య ప్రభావం ఉక్తవంతః । తస్మిన్ మదీయోక్తిమాత్రం నైవ. కింతు - శ్లో॥ ఇమం మార్గం స్తవం నిత్య మితిహాసం పురాతనం । యే నరాః కీర్తయిష్యంతి నాస్తి తేషాం పరాభవః । ఇత్యుక్తాః॥ ఏతేన శ్రీమద్వాల్మీకిరామాయణేపి శ్రీరామచంద్రః నిర్గుణసగుణ బ్రహ్మేతి. మాయావశాత్ కూటస్థ - ఈశ్వర పరవాసుదేవ హైరణ్యగర్భ నారాయణ విరాట్ త్రిమూర్తిస్వరూప ఇతి । రావణ వధార్థమేవ లీలయా మాయామానుషవత్ అవతతారేతి చ ఉక్తమితి స్పష్టతయా ఉక్తం భవతి। ఏత చ్ఛ్రుత్వాపి శ్రీరామ స్తూష్ణీమేవ స్థితత్వా త్తత్సత్య మేవేతి స్వీకృత మితి వ్యజ్యతే। ఇత్యతో ఽధ్యాత్మరామాయణాదిషు ప్రతిపాదనవ ద్వాల్మీకిరామాయణేఽపి శ్రీరామ స్సచ్చిదానంద పరబ్రహ్మైవాహ మితి సర్వ స్వరూపోఽహ మితిచ ఇత్యేతత్సర్వం శ్రీరామస్యాఽపి విదిత మేవేతిచ ఘంటాఘోషేణ ఉక్తం। భవతి - అతఏవ చతుర్వింశ త్యక్షర రామాయణ గణోఽపసంహారకరణం న్యాయ్య మేవేతిచ । మయా సాంప్రదాయపూర్వకమేవ స్వస్వరూపాదికం శ్రీరామేణైవ

యథార్థ స్వరూపపరిజ్ఞానమును వానర రాక్షసబృందమునకు శ్రీరామచంద్రుడే కలిగించుటవలన - మేము మొదటినుండియు చెప్పినదంతయును సిద్ధాంతరూపమున సమన్వయ మగుచున్నది. అంత నా దేవత లాపైని చెప్పినవిధమున సంక్షేపించి మరల నీ విధమున పల్కిరి.

శ్రీరామచంద్రా। నీ ప్రభావము మాచే కల్పించి చెప్పబడినది మాత్రమే కాదు. మరేమన - శ్లో॥ ఇది పూర్వపరంపరగా ప్రసిద్ధమై మహర్షిసంప్రదాయ మయిన పురాతనమగు స్తవము. దీని నే మానవులు కీర్తింతురో వారి కెచ్చటను పరాభవ మనునది లేదు. (అని చెప్పిరి) దీని వలన శ్రీమద్వాల్మీకిరామాయణమందును శ్రీరామచంద్రుడు నిర్గుణ సగుణ పరబ్రహ్మ మనియును, అతడే మాయావశమున కూటస్థ- ఈశ్వర పరవాసుదేవ - హైరణ్యగర్భ - నారాయణ - విరాట్ త్రిమూర్తిస్వరూపుడనియును, ప్రకృతము రావణవధార్థమై లీలచే మాయామనుష్యునివలె నవతరించె ననియును సుస్పష్టముగా చెప్పబడినదని తెలియుచున్నది. ఈ స్తోత్రమును శ్రీరామచంద్రుడు స్వయముగ వినియును, మౌనముచే నంగీకారమును సూచించుటచే నిది సత్యమే యని శ్రీరాముడును సమ్మతించెనని తెలియుచున్నది. కావుననే వాల్మీకి రామాయణమందును అధ్యాత్మాద్యష్టరామాయణదేశికహాసములందును ప్రతిపాదించిన విధమున శ్రీరాముడు సాక్షాత్ సచ్చిదానంద స్వరూపుడనియును యదంతయును శ్రీరామచంద్రునకు తన యాత్మస్వరూపమని తెలియునని యును అని ఘంటాఘోషణముగా చెప్పినట్లగుచున్నది. కావున నిదియే సిద్ధాంతము.

కావుననే చతుర్వింశత్యక్షరరామాయణ గుణోపసంహారము చేయుట న్యాయమే యనియును, సాక్షాచ్ఛ్రీరామచంద్రునిచే నాచే సాంప్రదాయ

పదుక్తం తత్ప్రతిపాదిత మితి సిద్ధాంతో భవతి ఇత్యత
స్సర్వం సుందరం॥ నచైతావన్మాత్రం। పున శ్చోత్తర
కాండే, 8 సర్గే - శ్రీరామంప్రత్యగస్త్యః - శ్లో॥ భవా
న్నారాయణో దేవ శ్చతుర్బాహు స్సనాతనః। రాక్షసాన్
హంతు ముత్పన్నో హ్యజేయః ప్రభురవ్యయః॥ ఇతి॥ అపిచ
తత్రైవ 82సర్గే- శ్లో॥ పావనస్సర్వభూతానాం త్వమేవ రఘు
నందన। ముహూర్తమపి రామ త్వాం యోహి పశ్యంతి
కేచన। పావిత స్సర్వభూతాచ్చ పూజ్యా స్తే సర్వదేవతైః॥
ఈదృశ స్త్వం రఘుశ్రేష్ఠ పావన స్సర్వదేహినాం। భువి
త్వాం కథయంతోఽపి శుద్ధి మేష్యంతి రాఘవ ఇతి॥ "అగ
స్త్యో వేత్తి తత్వతః॥" ఇత్యుక్త్వా శ్రీరామతత్వజ్ఞే నాగస్త్యే
నైవోక్తత్వాత్। పున స్తత్రైవ 97 సర్గే - సీతా భూతల
ఘట్టే - వాల్మీకినైవోక్త శ్లో॥ ప్రాచేతసోహం దశమః పుత్ర
ఇతి వాల్మీకిః - శ్రీరామస్య పుత్రదానానంతరం ప్రతిజ్ఞా
కృతవాన్ తతః - శ్లో॥ వాల్మీకి నైవ ముక్తస్తు రాఘవః
ప్రత్యభాషత। లోకాపవాదో బలవాన్ యేన త్యక్తాహి
మైథిలీ। సేయం లోకభయా ద్బ్రహ్మ న్న పాతివ్రత్య
శంకయా। పరిత్యక్తా మయా సీతా తద్భవాన్ క్షంతు
మర్హసి। జానామి చేమౌ పుత్రౌ మే యమజాతౌ కుశీలవౌ॥

పూర్వకముగ ప్రతిపాదనము చేయించెనవియును సిద్ధాంతమగుచున్నది.
కావున యిది సుందరముగ కుదిరెను. ఇంతమాత్రమే కాదు. మరల
నుత్తరకాండయందు 8 వ సర్గయందు శ్రీరామచంద్రుని గూర్చి అగస్త్య
మహర్షి - శ్లో॥ ఓ శ్రీరామచంద్రా ! నీవు సనాతనుడవును, చతుర్బాహు
వులు గల సాక్షాచ్ఛ్రీమన్నారాయణదేవుడవును, అజేయుడవు, నవ్యయు
డవును, సనాతనుడవు నగు స్వయంప్రభుడవు. ప్రస్తుతము రాక్షసులను
హతమొనర్చుటకై యీ శ్రీరామరూపమును ధరించితివి. (అనియును)
మరల నచ్చటనే 82 సర్గయందు - శ్లో॥ ఓ శ్రీరామచంద్రా ! సర్వభూత
ములను నీవు నీ దర్శనముచేతనే పావనులుగా నొనరింతువు. కావున
నిన్నే మానవుడు ముహూర్తమాత్రము మనస్సుచే నయినను చూచునో
ఆతడును సర్వభూతముల పావన మొనరించును. దేవతల కాతడే పూజ్యు
డగును. ఓ శ్రీరామా ! నీ వీలాటి సర్వదేహులను పావన మొనరించు
శ్రేష్ఠమయిన దేవుడ వగుటచే నిన్ని భూలోకమున నే మానవుడు
స్మరించునో, ఓ రాఘవా ! వాడు సర్వపరిశుద్ధు డగును. అని యిట్లు
"అగస్త్యో వేత్తి తత్వతః" అను వచన ప్రకారము శ్రీరామతత్వజ్ఞుడగు
నగస్త్యునిచేత చెప్పబడుటవలనను - మరల నచ్చటనే 97 వ సర్గయందు
సీతాభూతలప్రవేశ ఘట్టమందు వాల్మీకి స్వయముగా - శ్లో॥ ప్రాచేతసు
లగు బ్రహ్మదేవుని పుత్రులు పదుగురిలో నేను జ్యేష్ఠుడనగు ప్రాచేతసు
డను - అని వాల్మీకి ప్రతిజ్ఞాపూర్వకముగ పుత్రసమర్పణానంతరమందు
చెప్పినపిమ్మట - శ్లో॥ శ్రీరామచంద్రు డీ విధమున వాల్మీకితో ప్రత్యుత్త
రముగ సంభాషించెను. నేను సీతను వదలుటకు బలవంతమగు లోకాప
వాదమే కారణమగును గాని నే నా సీతను పాతివ్రత్యలోపమను ననుమా
నముచే విడువలేదు. (అటుల చేయుట రాజధర్మ మగుటచే) దానికి మీరు
నన్ను క్షమింపవలయును. మీరు నాకు సమర్పించుచున్న యీ కవలబిడ్డలుగా

ఇతి స్వీయవిజ్ఞానం సర్వేషాం శ్రీరామస్యైవ శ్రావితత్వాచ్చ పూర్వోక్తం సత్యమేవ భవతి॥

పునశ్చ 104 సర్గేఽపి - శ్రీ రామచంద్రం ప్రతి - బ్రహ్మణో వచనం- శ్లో॥ దశవర్ష సహస్రాణి దశవర్ష శతాని చ । కృత్వా వాసస్య నియతి స్స్వయమే వాత్మనా పురా। సత్వం మనోమయః పుత్ర - ఇత్యుక్తత్వాత్॥

తత 108 సర్గే - శ్రీరామః స్వీయ స్వస్వరూప ధారణ సమయే విభీషణం ప్రతి- శ్లో॥ రాక్షసేంద్ర మహావీర లంకాం త్వం పాలయిష్యసి । యావ చ్చంద్రశ్చ సూర్యశ్చ యావ త్తిష్ఠతి మేదినీ । యావచ్చ మత్కథా లోకే తావద్రాజ్యం తవాస్త్వితి॥ హనూమంతం ప్రతి-శ్లో॥ మత్కథా ప్రచరిష్యంతి యావల్లోకే హరీశ్వర। తావద్రమస్వ సుప్రీతో మద్వాక్య మనుపాలయ ॥ఇతి॥ జాంబవతాదీన్ ప్రతి-శ్లో॥ జాంబవంతం తథోక్త్వాతు వృద్ధం బ్రహ్మసుతం తథా । మైందంచ ద్వివిదం చైవ పంచ జాంబవతా సహ। ఇతి భవిష్యద్వృత్తనివేదనాత్॥ అంతతః శ్రీరామస్య సరయూనద్యాం స్వస్వరూప ధారణ కాలవివరణే - 109 సర్గే - శ్లో॥ రామస్య దక్షిణే పార్శ్వే సపద్మా శ్రీ స్సమాశ్రితా । సవ్యేతు శ్రీ ర్మహాదేవి వ్యవసాయ స్తథాశ్రితా॥ [illegible] తే సర్వే

జన్మించిన పుత్రులను నా పుత్రులని బాగుగా నే నెరుగుదును. (అని) శ్రీరామచంద్రుడే తన విజ్ఞానమును వాల్మీకిమహర్షికి స్వయముగా వివరించుటవలనను - శ్రీరామచంద్రుడు సర్వజ్ఞుడనుట - సత్యమే యగును. మరల 104 సర్గయందును శ్రీరామచంద్రునితో బ్రహ్మదేవు డీ విధమున మనవిచేయు చున్నాడు. "ఓ శ్రీరామచంద్రా ! నీ వీ యవతారమునకు పూర్వమే సీతతో పదివేల పదివందల వర్షము లీ భూమియం దుండెదనని స్వయముగా సంకల్పించి యవతరించితివి. కావున నీ వా దశరథునకు సంకల్పమాత్రతనయుడవే కాని యథార్థపుత్రుడ వెంతమాత్రము కాజాల వనుటవలనను - పిమ్మట 108 సర్గయందు శ్రీరామచంద్రుడు స్వస్వరూపమును ధరింపబోవు సమయమున విభీషణునితో శ్రీరామచంద్రుడే - "శ్లో॥ మహావీరుడగు రాక్షసేంద్రుడవగు విభీషణా ! ఈ సూర్యచంద్రు లెంతకాల ముందురో, యీ భూమియందు నా చరిత్రమును యెంతకాలము వరకుండునో అంతపర్యంతము నీ వీ లంకారాజ్యమును పాలింపగలవు. (అనియు) శ్రీమదాంజనేయునితో - "శ్లో॥ ఓ శ్రీమదాంజనేయా ! నీవు నా వాక్యమును పాలింపుము. నా చరిత్ర మెంతవరకు భూలోకమం దుండునో అంతకాలమును నేను నీ సన్నిధియందే యుందును. కావున తృప్తితో భక్తిభావమున సుఖముగా నీ వీ లోకమునందే యుండుము. (అనియును) జాంబవదాదులను గూర్చి - "శ్లో॥ జాంబవంతునితోడను (నా కృష్ణావతారము వరకుండుమని) అట్లనే మైంద ద్వివిదుల తోడను మొత్త మైదుగురితో చెప్పి మిగిలినవారిని మీరు మీ మీ దేవతాస్వరూపములఁ బొందుడని భవిష్యత్సర్వవృత్తాంతమును శ్రీరామచంద్రుడే చెప్పుటవలనను - తుదకు శ్రీరామచంద్రుడు సరయూనదీతీరమందు స్వస్వరూపధారణకాలవివరణమున 109 వ సర్గమందు "శ్లో॥ ఆ శ్రీరామచంద్రుని దక్షిణపార్శ్వమున పద్మహస్త యగు సాక్షాల్లక్ష్మీదేవి ఆశ్రయించి నడచెను. సవ్యభాగమున భూమహాదేవియును, ముందుభాగమున నీశ యను వ్యవసాయాదేవియును ఆశ్రయించిరి. సర్వాయుధములును చైతన్యస్వ,

యయుః పురుషవిగ్రహాః । ఇతి॥ తదనుపదమేవ 110 సర్గే - శ్లో॥ సరయూసలిలం రామః పద్భ్యాం సముపచక్రమే। తతః పితామహో వాణీ మంతరిక్షా దభాషత । ఆగచ్ఛ విష్ణో భద్రంతే దిష్ట్యా ప్రాప్తోఽసి రాఘవ । భ్రాతృభి స్సహ దే వాభైః ప్రవిశస్వ స్వకాం తనుం । పితామహవచ శ్శ్రుత్వా వినిశ్చిత్య మహామతిః । వివేశ వైష్ణవం తేజ స్సశరీర స్సహానుజః । తతో విష్ణుమయం దేవం పూజయంతిస్మ దేవతాః॥

ఇతి శ్రీమ ద్వాల్మీకిరామాయణోక్త్యా శ్రీరామ స్యస్వరూపేణైవ విష్ణ్వాత్మక శ్రీమ న్నారాయణ స్వరూప ధారణా దేత దుపన్యాసస్యాత్యంతప్రమాణవిలసితం భవతీతి శమ్॥

విగ్రహములై చుట్టును వ్యాపించియుండెను. (అనియును) దానివెంటనే 110 వ సర్గయందు - శ్లో॥ అంత నా శ్రీరామచంద్రుడు సరయూనది సలిలముపై భూభాగమందువలె కాలినడకతో నడచుచుండె నవియును కలను. అంత పద్మజు డాకాశమందే శ్రీరామచంద్రున కెదురుగా వచ్చుచు నిట్లు పలికెను. ఓ శ్రీరామ చంద్రా ! నీవు దశరథాత్మజుడగు శ్రీరాముడను నామమున గల సాక్షా ద్విష్ణుదేవుడవు. నీవు మా యదృష్టముచే మరల నీవు నీ స్వస్వరూపధారణకాలమున మాకు లభించితివి. రా రమ్ము. నీకు మంగళ మగుగాక ! వెంటనే దేవతాస్వరూపులగు నీ సోదరులతోడ నీ స్వస్వరూపమును ప్రవేశించుము." అను పితామహుని వచనమును విని మహనీయుడగు శ్రీరామచంద్రు డిదే సమయమని నిశ్చయించుకొని అదే శరీరముతో సోదరులతో సాక్షా న్నారాయణస్వరూపమును ధరించెను. (అనగా మారెను) అంత నా శ్రీరామచంద్ర విష్ణుస్వరూపమును దేవత లందరు పూజించిరి. అని వాల్మీకిరామాయణమందే చెప్పబడుటవలన - శ్రీరామచంద్రుడు మాయామయమగు తన మానుషశరీరమునే అప్రాకృతమగు శ్రీమన్నారాయణస్వరూపమును ధరించుటవలన - ఈ యుపన్యాస మంతయు నత్యంత ప్రామాణ్య విలసితమగునని సిద్ధాంతము చెప్పినట్లయినది.

23. శ్రీరామస్యాప్యయోనిసంభవత్వ నిరూపణమ్

అయి భోః మహాశయాః! శ్రీరామభక్తశ్రోతారః! పునశ్చాత్ర ప్రస్తావతః జ్ఞాతవ్య విశేషః కిమితిచేత్ - ఉచ్యతే॥ శ్రీమద్వాల్మీకిరామాయణే యథా జానకీ - అయోనిజా. తథైవ శ్రీరామోపి అయోనిజ ఏవేతి. తత్ర ఘట్టే శ్లో॥ తాత్పర్యార్థేన జ్ఞాతుం శక్యతే॥

తథాహి - వాల్మీకిరామాయణే బాలకాండే - 16 సర్గే - యజ్ఞభాగ స్వీకరణార్థ మాగతస్య శ్రీ మహావిష్ణుం ప్రతి దేవతాప్రార్థనానంతరం- శ్లో॥ పితరం రోచయామాస తథా దశరథం నృపమ్। - స కృత్వా నిశ్చయం విష్ణు రామంత్ర్యచ పితామహం। అంతర్ధానం గతో దేవై పూజ్యమానో మహర్షిభిః। తతో వై యాజమానస్య పావకా దతులప్రభం॥ ప్రాదుర్భూతం మహద్భూతం మహావీర్యం మహాబలం। సముదేత్యాబ్రవీ ద్వాక్య మిదం దశరథం నృపం॥ ప్రాజాపత్యం నరం విద్ధి మా మిహాభ్యాగతం నృప॥ రాజన్నర్చయతా దేవాః సద్య ప్రాప్త మిదం త్వయా॥ ఇదంతు నృపశార్దూల పాయసం దేవనిర్మితం। ప్రజాకరం గృహాణ త్వం ధన్యమారోగ్యవర్ధనం॥ భార్యాణా మనురూపాణా మశ్నీతేతి ప్రయచ్ఛవై। తాసు త్వం ప్రాప్స్యసే పుత్రాన్ యదర్థం యజసే నృప। ఇతి॥

తతశ్చ - శ్లో॥ సోంతఃపురం ప్రవిశ్యైవ కౌసల్యా మిద మబ్రవీత్ - పాయసం ప్రతిగృహ్ణీష్వ పుత్రీయం త్విద

23. శ్రీరామచంద్రు డయోనిసంభవు డనుట.

శ్రోతృజనమహాశయులా మరం విచ్చట నింకను తెలిసికొనవలసిన ముఖ్యవిషయ మేమనిన - చెప్పబడుచున్నది - వినుడు.

శ్రీమద్వాల్మీకిరామాయణమందు ఎట్లు జానకీదేవి అయోనిజ యని చెప్పబడెనో - అటులనే శ్రీరామచంద్రుడును అయోనిసంభవుడే యగునని ఆ యా ఘట్టములందు గల శ్లోక ధ్వని శబ్దార్థ లక్షణా తాత్పర్యములచే తెలిసికొనుటకు శక్య మగును. అ దెట్లందురా వినుడు,

శ్రీమద్వాల్మీకిరామాయణ బాలకాండ 16 వ సర్గయందు దశరథుని యజ్ఞహవిర్భాగమును స్వీకరించుటకు వచ్చిన శ్రీమహావిష్ణుదేవుని దేవతలు ప్రార్థించిన పిమ్మట శ్రీ మహావిష్ణుదేవుడు శ్లో॥ దశరథుని తన తండ్రియని లోకు లనుకొనుటకు సమ్మతించి బ్రహ్మాదిదేవతలకు వరమొసగి వారిచే పూజింపబడి శ్రీమహావిష్ణుమూర్తి అంతర్ధానమొంది ఆ వెంటనే యజమానార్హమగు గార్హపత్యాగ్నియందు మహాతేజస్వియును మహావీర్య పరాక్రమములు గల (ఏకో విష్ణుః మహద్భూతం) విష్ణుదేవు డావిర్భవించి దశరథునితో విట్లనియె. "ఓ మహారాజా! నీచే పూర్వము నందును, ప్రస్తుతమందును పూజింపబడి నీ కడకు అభ్యాగతునివలె బ్రహ్మాదిదేవతల ప్రార్థనచే నీకు వరదానమున పుత్రుడుగా నుండుటకై నిశ్చయించుకొని వచ్చినవానినిగా నన్ను తెలిసికొనుము. ఈ నాచే నిచ్చెడి దేవనిర్మితమగు పుత్రరూపమున పరిణమింపబోవు పాయసమును - ధన్యతను, ఆరోగ్యమును కలిగించెడిదానిని - ఏ భార్య కెంత భాగ మివ్వవలయునో అట్లు విభజించి వారిని భుజింపుమని యిమ్ము. వెంటనే నీ వే యుద్దేశ్యమున నీ క్రతువు చేసితివో యది నెరవేరును. వారియందు పుత్రులను లభించుకొనగలవు. (అని పాయస మిచ్చిన పిమ్మట దశరథుడు)

శ్లో॥ అంతఃపురము ప్రవేశించి కౌసల్యతో నీ విధమున పల్కెను. "కౌసల్యా! పరమాత్మ స్వరూపమగు నీ పుత్రప్రదమగు పాయసమును నీవు స్వీకరింపుమని యిచ్చెను. అట్లే సుమిత్రా కైకేయీల కిచ్చినతర్వాత

మాత్మనః॥ ఇతిచ। (పునః) శ్లో। తతస్తు తాః ప్రాశ్య తదుత్తమస్త్రియో మహీ తే రుత్తమం పాయసం పృథక్। హుతాశనాదిత్య సమానతేజసా ఉచిరేణ గర్భాన్ ప్రతిపేదిరే తదా। తతస్తు రాజా ప్రసమీక్ష్య తాః స్త్రియః ప్రరూఢగర్భాః ప్రతిలబ్ధమానసః॥ ఇత్యుక్త్వాచ పునఃపద్మపురాణస్థ- శ్లో। ఇత్యుక్త్వా పాయసే సాక్షాద్విష్ణు రంత రధీయత। ఇతి-

అధ్యాత్మరామాయణేతు - శ్లో। తస్మాత్తవ జనిష్యేహం। ఇతితు - శ్లో। ఉపభుజ్య చరుం సర్వా స్త్రియో గర్భసమన్వితాః। ఇత్యుక్త వచనత్రయ మపి సమన్వయం భవతి తదా కేవలం నారాయణస్వరూప పాయస భుక్తమాత్రేణైవ గర్భధారణత్వా త్తదితరేషాం దశరథాదీనామపిగర్భిణీత్వ లక్షణ విజ్ఞానకరణాచ్చ।

తదనంతర శ్రీరామావతారావసరావతారేపి। తత్సర్వోత్తమకాలే వాల్మీకిరామాయణే 18 సర్గే - శ్లో। ప్రోద్యమానే జగన్నాథం సర్వలోకనమస్కృతం। కౌసల్యా జనయద్రామం సర్వలక్షణ లక్షితం। విష్ణో రర్ధం మహాభాగం పుత్ర మిక్ష్వాకువర్ధనం। ఇతి సుస్పష్టోక్తత్వాచ్చ। అధ్యాత్మాద్యర్థరామాయణేషు సుస్పష్టతయా ధ్వనిభావ మార్గం విహాయ శబ్దార్థమార్గేణైవ - శ్లో। రామః కౌసల్యాయాః పురోఽభవత్। ఇతి। శ్లో। ఆవిరాసీ జ్జగన్నాథ స్సర్వలోక నమస్కృతః। నీలోత్పల దళశ్యామః పీతవాసా చతుర్భుజః। శంఖచక్ర గదాపద్మ వనమాలా విభూషితః। సహస్రార్క ప్రతీకాశః కిరీటీ కుంచితాలకః॥

వారు భుజించి వెంటనే గర్భములు ధరించి ఆహుతులం గొన్న అగ్నుల వలె, పట్టపగటి సూర్యులవలె మహాతేజస్సుచే ప్రకాశించిరి అంత దశరథుడా గర్భవతులయినవారిని జూచి వారికి గల గర్భలక్షణములచే గర్భము ధరించిరని తెలిసికొని సంతోషించె - నను మొదలగు వాల్మీకిరామాయణ వచనముల వలనను - అటువలెనే పద్మపురాణమందు మహావిష్ణుమూర్తి ఇటుల చెప్పి తా నా పాయసమం దంతర్ధాన మయ్యెను - అనియును - అధ్యాత్మాద్యర్థరామాయణములందు - ఆ యజ్ఞపురుషుడే - శ్లో॥ ఈ పాయసము నీ భార్యలకిమ్ము: అని కారణము చేసికొని నేను వారియందు జనించెద నని చెప్పెను. అనియును - మరల శ్లో॥ ఆ పాయసమును పుచ్చుకొని ఆ దశరథుని భార్యలు మువ్వురును వెంటనే గర్భవతు లయిరి. (అని చెప్పబడిన వచనత్రయమును సమన్వయమగును.) పై వాక్యములందు కేవల నారాయణస్వరూపమగు పాయస ప్రాశన కారణముచేతనే గర్భవతు లగుటయు, వెంటనే ఆ చిహ్నములు చూచి గర్భవతులయిరని తదితరులును గ్రహించిరని యుండుటవలన - శ్రీరామావతారము శుక్లశోణిత సంబంధము కానిదని స్పష్టముగా తెలియుచున్నది. పిమ్మట రామావతారము. ఆ సర్వోత్తమకాలమున వాల్మీకిరామాయణమందు 18 వ సర్గ - శ్లో॥ అట్టి సమయమున సర్వలోకులచే నమస్కరింపబడు సాక్షా జ్జగన్నాథుని. సర్వలక్షణ సమన్వితుని ఇక్ష్వాకువంశవివర్ధనుని (అవతార మగుటచే) విష్ణుకేశవునిలో అర్ధమగు శ్రీరామచంద్రు డను పేరున పిలువబోయెడి మహానుభావుని కౌసల్య తన పూర్వపుణ్యభాగ్యముచే జనింపజేసెను. (అని స్పష్టముగా చెప్పబడియుండుట వలనను) అధ్యాత్మాద్యర్థరామాయణములందు యీ విషయము ధ్వని భావ మార్గములను వదలి కేవలశబ్దార్థమార్గముననే-శ్లో॥ శ్రీరామచంద్రుడు ఆ కౌసల్యాపురోభాగమున నవతరించెను. (అనియును) - శ్లో॥ ఆ సర్వలోక నమస్కృతుడగు సాక్షా జ్జగన్నాథుడు యీక్రింద చెప్పబోయెడి విధమున నామెకు సాక్షాత్కరించెను.

ఇత్యాదినోక్త సర్వేషాం వచనానా ముపబృంహణ శ్చేచ । తదనంతరం వాల్మీకిరామాయణేఽపి బాలకాండే 67 సర్గే – శ్లో॥ జనకానాం కులే కీర్తి మాహరిష్యతి మే సుతా। సీతా భర్తార మాసాద్య రామం దశరథాత్మజ మితి॥ సాతూ జనకేన తత్పూర్వం స్వీయహృదయస్థ సందేహ పరిత్యాగరూప సంతోషవచనాచ్చ । తస్య సందేహః కి మితిచేత్ – ఉక్తం హి – సీతాదేవ్యైవానసూయాంప్రతి – అయోధ్యాకాండే 118 సర్గే। ప్రోక్తవచనాత్ జ్ఞాతుం శక్యతే సర్వేషాం – శ్లో॥ పతిసంయోగ సులభం వయో దృష్ట్వాతు మే పితా। చింతా మభ్యగమ ద్దీనో విత్తనాశ ఇవాధనః॥ అయోనిజాం హి మాం జ్ఞాత్వా నాధ్యగచ్ఛ ద్విచింతయన్ । సదృశం చానురూపంచ మహీపాలః పతిర్మమ॥ ఇతి వ్యక్తీకరణాచ్చ । శ్రీ రామ చంద్రాన్యా స్యస్యా స్సదృశ్యాఽయోనిజాత ఏవేతి జ్ఞాతుం శక్యతే॥ అతఏవ సుందరకాండే ప్యుచ్యతే । సాముద్రికా శాస్త్రజ్ఞేన శ్రీ హనుమతా – శ్లో॥ తుల్యశీల వయోవృత్తాం తుల్యాభిజనలక్షణాం । రాఘవోర్హతి వైదేహీం తం చేయ మసితేక్షణా। ఇత్యుక్తత్వా చ్ఛ్రీరామస్య దశరథస్యతు పుత్రత్వం కేవల మనోభావనా మాత్ర మేవేతి వ్యజ్యతే। అతఏవోచ్యతే – ఉత్తరకాండే, 110 సర్గే శ్రీరామంప్రతి బ్రహ్మపి – శ్లో॥ దశవర్ష సహస్రాణి దశవర్ష శతానిచ । కృత్వా వాసస్య నియతి స్వయమే వాత్మనా పురా॥ నక్త్వం. మనోమయః పుత్రః పూర్ణాయు

ఆ కౌసల్యకు ముందుభాగమున నా శ్రీరామచంద్రుడు నీలోత్పలదళము వలె శ్యామలవర్ణుడై పీతాంబరమును ధరించి. తన నాలుగు భుజములతో శంఖ చక్ర-గదా పద్మములు ధరించి ముఖపద్మమున దర్శనము వేర్లాడ కిరీటాదిభూషణములు ధరించియుండెను – అనునాది గల ఏతనసర్వస్వమును వాల్మీకివచనోప బృంహణములే యగుట వలనను పూర్వోక్తము దృఢమగుచున్నది. అటులనే వాల్మీకిరామాయణమున బాలకాండ 67వ సర్గయందు – శ్లో॥ జనకుడు మా సీత – నా పుత్రిక – ఇదివరకు జనక వంశజుల కుండెడి విదేహులను (నాకే పితృమాతృ శుక్ల శోణిత సంబంధముగు దేహము – నాది యను అభిమానమును లేనివారను) కీర్తిని దశరథ పుత్రుడను పేరున్నను (అయోనిసంభవు డగు) నా శ్రీరాముని భర్తగా వరుసపూర్తిగా స్వీకరించినది – అని తన సందేహము నెరవేరి సంతోషించి బహిర్గతముగ వచించిన వాక్యమువలనను – అయనకు గల సందేహ మేమనినచో సీతాదేవియే అనసూయాదేవితో అయోధ్యాకాండమున 118 సర్గలో ఇట్లు చెప్పెను – శ్లో॥ నా తండ్రి నేను "అయోనిజ" అని తెలిసినవాడు గావున – నాకు తగిన భర్త సంభవింపక పోవుటవలనను, నాకు వివాహవయస్సు మించిపోవుట వలనను దీనుడై చింతచే – నదివరకే దరిద్రునకు కొద్దిగా దొరకిన ధనము నహితము పోయినప్పుడు కలిగెడి దుఃఖము కలిగి దుఃఖించి తుదకీ రామచంద్రుని చూచి సంతోషించెను – అని చెప్పెను గాన తెలిసికొనవచ్చును. కావుననే సుందరకాండయందు సాముద్రికాదిశాస్త్రజ్ఞుడగు శ్రీ హనుమంతునిచే – శ్లో॥ ఈ సీతారాములు అన్ని విధముల తగినవారు – సమానమగు ఆచార వయోప్రవర్తన – జననము గలవారగుటచే పరస్పరము ఒకరి కొకరు తగుదురు – అని చెప్పబడినది. కావున దశరథునకు శ్రీరామ చంద్రుని పుత్రత్వము కేవల మనోభావనా సంబంధమాత్రమే కాని వేరు కాదు. ఇట్లే యనుటకు ఉత్తరకాండమందలి 110 సర్గయందు శ్రీరా ముని బ్రహ్మదేవుడీ విధమున పల్కెను. శ్లో॥ ఓ శ్రీరామచంద్రా! నీవు నీ యవతారమునకు పూర్వమే, పదివేల సంవత్సరములు మాత్రము యీ భూమియందు మనుష్యరూపమున నివసింతునని సంక

ర్మానుపేష్యివా। ఇత్యాది వచనానాం ధ్వన్యర్థశబ్దార్థ పర్యాలోచనయా శ్రీరామ స్త్వయోనిసంభవ మాయా మనుజావతారత్వాత్ కౌసల్యాయాన్ గర్భ చిహ్నాని। పాయసప్రాశన నిమిత్తేన దర్శయిత్వా స్వయం పూర్ణవస్తు స్వరూపత్వాత్। వినా శుక్లశోణితసంబంధం జాత ఇవ ప్రదర్శితవానితి విస్పష్టం భవతి। తథాచే దపత్యత్వ శబ్ద నిరుక్తిః కథమితి చేదుచ్యతే। న చాపత్యపదస్య కేవల శుక్లశోణితసంబంధయోగ జన్యత్వ మేవార్థ ఇతి భ్రమితవ్యం। కింతు 1. వాల్మీకిః, 2. జానకీ, 3. షాణ్మాతురః, 4 పార్వతీ - ఇత్యాది అణ్ ప్రత్యయాదినాఽ ప్యపత్యత్వ బోధనస్య సర్వేషాం స్వారసికతయా - అన్యాదృశధర్మస్యైవా ప్యపత్యత్వ పదప్రవృత్తి నివృత్తి నిమిత్తౌచిత్యాత్। తత్ప్రతీతే శ్శబ్దా స్త్రతి దుర్వారత్వాచ్చ॥

అత్రేద మవధేయం। న హ్యత్ర కేవల శుక్లశోణిత కారణ సత్వమాత్రం। అపత్యత్వ ప్రత్యయప్రయోజకం। కింతు - పోష్యపోషకభావాది సంబంధాంతరాదపి - అపత్యపద స్యాత్మజాది శబ్దపర్యాయతాయా స్త్రీపుంససాధారణ్యేన కోశారూఢత్వాత్। అత ఏవోచ్యతే. శ్రీమద్వాల్మీకి రామాయణేఏవ। వాల్మీకినామత్వ కారణప్రసంగే- శ్లో॥ అథాఽబ్రవీ న్మహాతేజా బ్రహ్మా లోకపితామహః। వల్మీకప్రభవో యస్మా త్తస్య ద్వాల్మీకి రిత్యసౌ। ఇతి॥ తథైవ బ్రహ్మవైవర్తేపి॥ వాక్యం॥ తదప్యభవత్ తత్ప్రభవస్యాఽపి। ఇతి - అపత్యవచన - ప్రయోజకతయా

ర్పించుకొని యవతరించితివి కావున అట్టి నీ వా దశరథునకు మనస్సంకల్పమాత్రపుత్రుండవే కాని యథార్థము కాదు ఇత్యాది వచనముల ధ్వన్యర్థ శబ్దార్థముల పరికించినచో మాయామనుజావతార మగుటవలన- శ్రీరామచంద్రుడు కౌసల్యకు పాయసప్రాశననిమిత్తమునగర్భచిహ్నముల కల్పించి తాను పూర్ణవస్తు స్వరూపుడగుటచే పుట్టినవానివలె శుక్లశోణిత సంబంధము లేకనే అయోనిజుడై సాక్షాత్కరించెనని సిద్ధాంత మగుచున్నది.

అట్లయినచో నపత్యత్వపదమునకు నిరుక్తి ఎట్లనినచో చెప్పబడుచున్నది - వినుడు.

అపత్య శబ్దమునకు కేవల శుక్ల శోణిత సంబంధయోగ మాత్రమున పుట్టినవారికి మాత్రమే అర్థమని భ్రమపడరాదు. మరేదనిన 1. వాల్మీకి, 2. జానకి, 3. షాణ్మాతురః, 4. పార్వతీ - ఇత్యాదులందు- అణ్- ఆది ప్రత్యయముచేత నహితము అపత్య వాచకముండుట వలన తుదకు పోషణాది కారణ మాత్రమున సహితము తెలిసినవారందరును తదితర సంబంధ కారణమున సహితము అపత్యత్వముచే ప్రవృత్తి నివృత్తుల గావించుట సాధారణముగ కనపడుచుండుట వలన నది వారింప శక్యముకాని దగుటచేత నటుల భ్రమపడరాదు.

ఈ విషయమం దీ భావమును గ్రహింపుడు. లోకమందు కేవలం శుక్లశోణిత సంబంధ జాతత్వముకు మాత్రమె అపత్యశబ్దమున కర్థము కాదు. అది వినా కేవల పోష్య పోషకభావాది కారణము సహితము అపత్యశబ్దము, ఆత్మజశబ్దము, మొదలయినవి స్త్రీ పురుష సాధారణముగ శబ్దనిఘంటువు రూఢిచేయబడుటవలన. కావుననే శ్రీమ ద్వాల్మీకిరామాయణముననే వాల్మీకినామత్వ ప్రసంగమున - శ్లో॥ లోకపితామహుండగు బ్రహ్మదేవు డీ విధమున పల్కెను. ఈ మహర్షి వల్మీకమున వెలువడెను గాన వాల్మీకి యనియే యీతనికి పేరు. (ఇ) అటులనే బ్రహ్మవైవర్తమందును, యిట్టి వాక్యము కలదు. ఈ మహర్షి పుత్రుని లెనే వల్మీకమునుంచి వెలువడెను గాన యీతనికిని అణ్ ప్రత్యయ ప్రయోజకతానిర్వచన దర్శనముచేత వాల్మీకిశబ్దము సాధువే యగునని కలదు. కావున

నిర్వచనదర్శనేన - వాల్మీకి శబ్దసాధుతాయా విప్ర
త్యాహత్యేన మార్గాంతరాశ్రయణ మితి । పునశ్చ -
శ్లో॥ కౌసల్యా సుప్రజా రామ ఇత్యత్రాపి కౌసల్యాయాః
పిత్రో ర్భాగ్యమహిమానమేవ తత్ర వర్ణయతీత్యర్థః ఇత్యేత
త్సర్వం॥

సాంగ సపరివార చిన్మయ శ్రీరామచంద్రానుగ్రహా దేత
దుత్తరకాండభూమికా గ్రంథ స్సంపూర్ణ మభవత్.
అథైతత పఠనపాఠక శ్రవణరతా స్సర్వే
జనా స్సుఖినో భవంతు.

24. అథ గ్రంథకర్తృ విజ్ఞప్తిః

శ్లో॥ ఇతరరచితవాక్యా నార్షవాక్యాంశ్చ కేచిత్
సకలబుధజనానాం ప్రీతయే సంగృహీత్వా ।
విపుల విమలదివ్యాన్ సత్పురాణ ప్రయుక్తాన్
ప్రకటిత ఇతి మత్వే మన్ముఖా ద్రామచంద్రః॥
శ్లో॥ ఏతత్సర్వం గ్రాహయాధ్వం వరేణ్యా ।
తత్త్వజ్ఞాయే ప్రథితసుగుణా పండితాః పూర్వపుణ్యాః
ధర్మంచార్థంపుణ్యకామంచ మోక్షం ।
రఘుపతికృపయాయాంతి శ్రోతాస్సుపుణ్యాః॥
శ్లో॥ లోకానందకర స్సమస్తసుకలా సంతానసద్వాత్మకః ।
వక్తృశ్రోతృ జనప్రమోదనకర శ్చాద్వైత తత్త్వార్థదః ।
శ్రీరామాఖ్యరసం సమస్త సుఖదం చానందపూర్ణామృతం।
శాస్త్రార్థంచ సవైదికం రఘుపతే స్సంప్రేరితం పశ్యతాం॥

శబ్దశోధితసహిత మార్గాంతర రాశ్రయణమునకును అవశ్యకత్వమని సిద్ధాంతము. అటులనే "కౌసల్యాసుప్రజా రామ" యను శ్లోకమందు కౌసల్యను కన్నతలిదండ్రుల భాగ్యవర్ణనమే కాని వేరు కాదని యర్థము పెద్దలు చెప్పెదరు.

ఇట్లు సాంగ సపరివార చిన్మయ శ్రీరామచంద్రుని పూర్ణానుగ్రహమువలన
నీ యుత్తరకాండ భూమికా గ్రంథము సంపూర్ణమే అయినది.
దీనిని పఠన పాఠన శ్రవణము చేయువా రందరును
సుఖముగా వర్థిల్లుదురు గావుత ।

24. ఇక నీ గ్రంథకర్త చేయు విజ్ఞప్తి.

శ్లో॥ నా చేత నీ రామాయణసారోద్ధార గ్రంథమున వితరార్షరామాయణ పురాణ మహాజనగృహీత విమలదివ్యవాక్యములను శ్రీమద్వాల్మీకి రామాయణముతో విరోధములేని విధమున కలిపి కొంత సంగ్రహార్థమై స్వీయరచనా యుతముగ సకలబుధజన ప్రీతికొరకై శ్రీరామచంద్రమూర్తియే వ్రాయించెను శ్లో॥ ఇదంతయును పూజ్యులును తత్త్వజ్ఞులును ప్రథితసుగుణులు నయిన పూర్వపుణ్యకృతులగు పండితవరేణ్యులు గ్రహింపుడు. దీనిని వినిన చదివిన పుణ్యాత్ములు చతుర్విధ పురుషార్థముల నీ శ్రీరామచంద్రుని కృపచే సాధింపగలరు.

ఈ రామాయణసారోద్ధార రసామృతపానము లోకానందకము. సర్వానందదాయకము, వక్తృశ్రోతృజన ప్రమోదకరము. కేవలాద్వైత తత్త్వార్థము, సర్వసుఖ పూర్ణామృతరూపము, వైదికమగు శాస్త్రార్థము, సాక్షాత్ శ్రీరామచంద్రప్రేరితమే యగును. కావున సర్వులును పఠించి విని కృతార్థులగుదురు గాత । శ్లో॥ లోకమం దెచ్చటను నిర్దోషమును నిర్గుణము నయిన గ్రంథమే లేదు. కావున నీ గ్రంథమందు గల గుణములనుమాత్రమే గ్రహించి పండితులయిన బుధులు దోషములు ప్రకటించిన సవరణ చేసికొనెదను.

శ్లో॥ దీనిని పఠనము, శ్రవణము గావించిన వారందరును- నిరామయులై సర్వశుభములు ననుభవించుచు దుఃఖరహితులై సుఖులై యుందురు.

శ్లో॥ దృష్టం కిమపి లోకేఽస్మిన్ న నిర్దోషం న నిర్గుణం।
ఆవృణుధ్వమతో దోషా న్వివృణుధ్వం గుణాన్ బుధాః॥
శ్లో॥ సర్వే భవంతు సుఖిన స్సర్వే సంతు నిరామయాః।
సర్వే భద్రాణి పశ్యంతు మా కశ్చి ద్దుఃఖ మాప్నుయాత్॥
శ్రీర్భూయాత్। మంగళంమహత్।
ఏతేన సాంగ సపరివార చిన్మయ శ్రీరామచంద్ర స్సుప్రీత
స్సుప్రసన్నో వరదో భవతు.

శ్రీ సోమా మా గిరోభ్యో నమః

శ్లో॥ యదక్షర పదభ్రష్టం మాత్రాహీనంచ యద్భవేత్।
తత్సర్వం క్షమ్యతాం గ్రంథే శ్రీరాఘవ నమోస్తుతే॥
శ్లో॥ హస్తేక్షమాలా హృది రామతత్వం
జిహ్వాగ్రభాగే వరరామమంత్రం।
యస్యోత్తమాంగేచ్యుత పాదతీర్థం।
శివం మహాభాగవతం స్మరామి॥
శ్లో॥ నాన్యం వదామి న శృణోమి న చింతయామి।
నాన్యం స్మరామి న భజామి న చాశ్రయామి
భక్త్యా త్వదీయ చరణాంబుజ మంతరేణ
శ్రీరామచంద్ర పురుషోత్తమ దేహి దాస్యం॥
ఇతి శ్రీమన్ ములుకుట్లోపనామక నృసింహావధాని శర్మ
పాకయాజినా శ్రీరామచంద్రప్రేరణయా
సంగ్రథిత చతుర్వింశత్యార్ష రామాయణ
సారోద్ధార ఉత్తరకాండభూమికా
సమాప్తా - హరిః ఓం తత్సత్।

గాక ఐశ్వర్య మొనగూడును గాక. గొప్పదయిన మంగళము చేరును గాక. ఈ సర్వమును సాంగ సపరివార చిన్మయ శ్రీరామచంద్రుడు స్వీకరించి నన్ననుగ్రహించుగాక

శ్రీ లక్ష్మి గిరిజా సరస్వతులకు వందనములు. ఈ గ్రంథము శ్రీరామచంద్రా। నీవు వ్రాయించిన దయినను నా నిమిత్తమున అక్షర పదమాత్రాహీనము సంభవించినచో నదంతయును నా వయఃప్రయుక్తమని ఓ శ్రీరామచంద్రా। నన్ను క్షమింపుము - అని.

శ్లో॥ హస్తమందు జపమాలయును, హృదయమందు సాక్షీభూత పరమాత్మభావమును, జిహ్వాగ్రభాగమున సర్వోత్తమమగు శ్రీరామమంత్రమును, తన జటామండలమందు అచ్యుతపాదతీర్థమును ధరించినట్టియు, జగన్మంగళస్వరూపమున పరమభాగవతుడై ప్రకాశించు సాక్షాత్పరశివుని సదా స్మరించెదను.

ఓ శ్రీరామచంద్రా। నేను నీకు భక్తిచే నీ పాదపద్మస్మరణము వినా ఇతరవాక్యములను పలుకను, వినను, చింతింపను, స్మరింపను, భజింపను, ఆశ్రయింపను కావున ఓ పురుషోత్తమా। నిరంతరము నీ దాస్యము నాకు దయచేయుము.

శ్లో॥ నీవు వేద వేదాంతములచే తెలియబడు నాత్మస్వరూపుడవయినను, భక్తపాలనార్థమై మేఘశ్యామలరూపమున సాక్షాత్కరించిన రాజాధిరాజరాజశ్రేష్ఠులగు శ్రీరామచంద్రునికి మంగళమగును. దానిచే జగన్మంగళ మేర్పడును.

ఇట్లు ములుకుట్ల నృసింహావధానీ పాకయాజిచే శ్రీరామచంద్ర ప్రేరణచే
గ్రథనము గావింపబడిన శ్రీ రామాయణ సారోద్ధార
ఉత్తరకాండభూమిక అనునది సంపూర్ణమయ్యెను.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీరామో విజయతు,

జయ జయ జయ.

మంగళము

(యుద్ధకాండ ద్వితీయ శ్లోకే
దృశ్యమాన శ్రీ వేదరామాయణ శేషార్థస్య
శ్రీ వేద రామాయణం
తథాహి ఋగ్వేద॥ శ్రుతిః॥)

తేఽవద న్ప్రథమా బ్రహ్మకిల్బిషేఽ
కూపారః సంలో మాతరిశ్వా ।
వీళహరా స్తప ఉగ్రో మయోభూ
రాపో దేవీ ప్రథమజా ఋతేన॥ ౧౩౨

తేఽవదన్నితి — తే ప్రసిద్ధాః దేవర్షఽయోగ్నినా అనీతాయాఃసీతయాః బ్రహ్మకిల్బిషే బ్రహ్మచర్యరక్షాఖ్యే దోషే విషయే ఋతేన సత్యశపథేన అవదన్, ఇయం నిర్దోషేతి శపథపూర్వకం రామ మవద న్నిత్యర్థః॥ తే కే అకూపారః సముద్రః, సలిలో నిర్మలః సలిలాధిపోవా, వీళహరాః కాలచక్రకాలకాః నిమేషాద్యధిష్ఠాతృశ్రీ దేవతాః, తపో ధర్మః, ఉగ్రః మయః సుఖం. ౧౩౨

పునర్వై దేవా అదదుః పున ర్మనుష్యా ఉత ।
రాజానః।సత్యం కృణ్వానా బ్రహ్మ జాయాంపునర్దదుః॥

పునరితి — దేవాః అగ్న్యాదయః, మనుష్యాః దశరథాదయో రాజానః, ఇంద్రయమ వరుణ సోమాః సత్యం శపథం కృణ్వానాః దదుః రామాయేతి శేషః॥ ౧౩౩

౧౩౨ మం॥ తేఽవదన్నను మంత్రార్థము.

ప్రతి॥ తేఽవదన్నితి॥ తే = ప్రసిద్ధులగు దేవర్షులు బ్రహ్మకిల్బిషే = అగ్నిమధ్యమున్న సీతాదేవియొక్క బ్రహ్మచర్యదోషవిషయమై. ఋతేన = సత్యముపై ఒట్టుకొని, అవదన్ = శుద్ధురాలనిపలికిరి (ఈయమ నిర్దోషురాలని శపథపూర్వకముగ శ్రీరామచంద్రుని సన్నిధినపలికిరని యర్థము,) తే — తే = వారెవరనిన, ప్రథమాః = తొలిదేవతలైన అకూపారః—సలిలః = అగాధమైన సముద్రుడు సలిలోనిర్మలః = నిర్మలులైన వరుణుడు, వీళహరాః (కాలచక్రచాలకాః) = కాలచక్రప్రవర్తకులగు నిమేషాద్యధిష్ఠాన దేవతలు మాతరిశ్వా = వాయుదేవుడు, తపఃధర్మః = తపము ధర్మము, ఉగ్రః = ఈశ్వరుడు, మయోభూః బ్రహ్మ, భూదేవత, మొదలగు ప్రథమజాః = మొదట సృష్టించిన దేవతలు, ఆపః (శరీరః) తచ్చిహ్నవిశేషార్థః = వారి వారిచిహ్నములుగల శరీరధారులై చెప్పిరని యర్థము॥

తా॥ అట్లగ్నిమధ్యనున్న సీతాదేవి బ్రహ్మచర్య పరిశుద్ధినిగూర్చి ప్రసిద్ధులగు దేవర్షులు తమతమ సత్యముపై యొట్టుపెట్టి సీత నిర్దోషురాలని రామునితో పల్కిరి. వారెవరనిన, తొలిదేవతలు, సముద్రుడు, వరుణుడు, నిమేషాదికాలాభిమాన దేవతలు, వాయువు, ధర్మము, తపము, శివుడు, బ్రహ్మ, భూదేవి, మొదలగువారు, వారివారి చిహ్నములుగల శరీరములను ధరించి శపథపూర్వకముగ పల్కిరని తాత్పర్యము.

౧౩౩ మం॥ పునరితిమంత్రార్థము॥

ప్రతి॥ పునరితి॥ పునః = మరల, దేవాః = అగ్న్యాదిదేవతలు, అదదుః = శ్రీరామునికి సీతను సమర్పించిరి, పునః = మరల, మనుష్యాః = దశరథాదిమనుష్యులు, అదదుః = సమర్పించిరి, పునః = మరల, రాజానః = ఇంద్రాగ్ని యమవరుణవాయువ్య కుబేరేశానాదులు, సత్యంకృణ్వానా = శపథము చేయుచున్నవారై, బ్రహ్మజాయాం = బ్రహ్మచర్యవ్రతనిష్ఠయగు సీతాదేవిని, అదదుః = శ్రీరామచంద్రునికి సమర్పించిరని యర్థము.

పునర్దాయ బ్రహ్మజాయాం కృత్వీ దేవై ర్నికిల్బిషమ్।
ఊర్జం పృథివ్యా భక్త్వా యోరుగాయ ముపాసతే॥౧౩౪

పునర్దాయేతి—వివాహాపేక్షయా ఇదానీం పునర్దత్వా దేవై ర్నికిల్బిషం నిర్దోషం యథా స్యా త్తథా కృత్వీ కృత్వా దత్త్వా చ ఉరుగాయం మహాకీర్తిమ్ ఉపాసతే దేవర్షయః। కథం భూతమ్ పృథివ్యాః ఊర్జ మన్నాద్యం భక్త్వాయ విభజ్య విభీషణాయ విభజ్య దేవబ్రాహ్మణయజ్ఞార్థం చ విభజ్య స్థిత మితి శేషః ॥౧౩౪॥

సృజః సింధూగ్ం రహినా జగ్రసానాగ్ం
ఆదితే తాః ప్రవివిజ్రే జవేన ।
ముముక్షమాణా ఉతయా ముముచ్రే
న్ద్రైతా నరమంతే నితిక్తా॥ ॥౧౩౫॥

తత్ర ప్రథమం ప్రకృతై రేవ కర్మభి రుపాసకాః శ్రీరామం స్తువంతి—సృజఇతి। సింధూన్ సముద్రాన్ సప్త చతురోవా అహినా రావణస్య కాలసర్పేణ జగ్రసానాన్ గ్రస్తాన్ సృజ అసృజః అభయదానేన పునః సృష్టవానసి, తథా—ఆదిత్ అస్మాదేవ రావణాత్ ఏతాః సింధుభార్యాః నద్యః ప్రవివిజ్రే ప్రకర్షేణ భీతా శ్చలితవత్యః జవేన వేగేన, తథా ముముక్షమాణా రావణకారాగారా

తా॥ అగ్న్యాదిదేవతలు, దశరథాదులగు మనుష్యులు, ఇంద్రాది దిక్పాలకులును, శపథము చేయుచు శ్రీరామచంద్రునికి సీత పరిశుద్ధురాలని సమర్పించిరి.

౧౩౪ మం॥ పునర్దాయేతి మంత్రార్థము.

ప్రతి॥ పునర్దాయేతి॥ దేవైః = దేవతలచే, పునః = వివాహాపేక్షచే మరల నివ్వబడు. దాయ బ్రహ్మజాయాం = శ్రీరామునిచే ననుభవింపదగిన సీతాదేవిని, నికిల్బిషం = నిర్దోషురాలని, కృత్వీ(కృత్వా,) శపథముచేసియిచ్చిరి, పృథివ్యాః = భూమియొక్క, ఊర్జం = అన్నాదికమును, భక్త్వాయ = కొంతభక్తుడగు విభీషణునకు విభజ్య=విభజించి, దేవబ్రాహ్మణయజ్ఞార్థంచ= కొంత దేవబ్రాహ్మణయజ్ఞాదికృత్యములకై, విభజ్య = విభజించియిచ్చి, ఉరుగాయం = మహాకీర్తిని, ఉపాసతే = దేవర్షులందరు సంపాదించిరని యర్థము.

తా:—వివాహసందర్భమునగాక మరల నివ్వబడు దేవర్షులందరును సీత నిర్దోషురాలని శపథపూర్వకముగ శ్రీరామునకు సమర్పించి లంకా రాజ్యమును భక్తుడైన విభీషణునకు కొంత యిచ్చి దేవబ్రాహ్మణ యజ్ఞాదులనిమిత్తమై కొంతవిభజించి విభీషణునిపరముగనే యిచ్చి మహాకీర్తిని సంపాదించిరి.

౧౩౫ మం॥ సృజఇతి మంత్రార్థము॥

అవ॥ అందు ముందుగ ప్రకృతములైన కర్మలచేతనే ఉపాసకులు శ్రీరాముని స్తుతించుచున్నారు.

ప్రతి॥ సృజఇతి॥ సింధూన్ = ఏడు, లేక నాలుగు, అయిన సముద్రములను అహినా = రావణుడను కాలసర్పముచే, జగ్రసానాన్ = గ్రస్తములైనవాటిని, సృజః (అసృజః) అభయమిచ్చి తిరిగి సృజించితివి, ఆదిత్ = ఈరావణునివలననే, ఏతాః = ఈసముద్రభార్యలగు నదులు, ప్రవివిజ్రే భవేన=భయపడి తమతమ వేగమును వదలి చలించినవి. ముముక్షమాణాః=

దాత్మనో మోక్ష మిచ్ఛంతః ముముచ్రే ముక్తాః, అథ అన్యథా ఏతాః దేవతాః నరమంతే ఇతి ఏవ యతః నితిక్తాః నితరాం కటుకాః శోకోపహతరసాః ఇదానీం సమ్యగవర్తంత ఇత్యర్థః ॥

పక్షే సింధూన్ మైత్రాదీన్, యమనియమప్రాణాయామప్రత్యాహారసంయమతర్కాన్ వా పూర్వోక్తాన్, ఏతాః శమాదయః, ముముక్షమాణాః జీవాః, అహీనా మోహేన॥

సధ్రీచీః సిన్ధు ముశతీ రివా య
స్త్రన్నజ్జార ఆరితః పూర్భిదాసామ్ ।
అస్తమానే పార్థివా వసూ న్యస్మై
జగ్ముః సూనృతా ఇన్ద్రపూర్వీః ॥ ॥౧౩౬॥

సీతా రామం ప్రత్యుపగతే త్యన్యాపదేశేన రామమాహుః—సధ్రీచీరితి। సధ్రీచీః సహధర్మచారిణ్యః। పూజార్థం బహుత్వం । సింధుం సముద్రవ దపారం రామమ్ ఉశతీరివ కామయమానా నద్య ఇవ ఆయన్ ఆగతాః, ఆసాం జారో రావణః సనత్ సర్వదా పూర్భిత్ శరీరశోషణో యః సః ఆరితో హింసితః॥

రావణుని కారాగారమునుండి విడువబడగోరి నట్టివారు, ముముచ్రే = చక్కగవిడువబడిరి. అథ = మరొకసమయమున, ఏతాః = ఈదేవతలు ఎన్నడును, నరమంతే ఇట్లు సంతసించియుండలేదు. నితిక్తాః ఇదానీం సమ్యగవర్తంత ఇత్యర్థః = ఘోరతరమైన శోకమనుభవించి యీదేవత విముక్తులై ప్రస్తుతము సుఖముగ నున్నారని యర్థము. రెండవయర్థము। సింధువులన, మైత్ర, ముదితము మొదలగునవి లేక, యమప్రాణాయామ తర్కములు ఏతాః = వీటిని ముముక్షమాణాః అనగజీవులు, అహీనాః = మోహముచే పోగొట్టుకొని, మరల నభ్యసించి కృతార్థులైరని.

తా:— ఓ రామచంద్రా! రావణుడను విషపూరితకాలసర్పముచే గ్రసింపబడిన, నాల్గు లేక నేడగు, సముద్రముల నాతనిజంపి యభయదానమొసగి మఱల సృజంచితివి, సముద్రుని భార్యలగు నదులీరావణుని జూచి భయముచే తమ తమ వేగము నైతనుమాని స్థిమితములై చలించినవి, రావణుని నిర్బంధమునుండి ఏవ్వరెవ్వరు ముక్తులు కాదలచిరో వారందరును నీ దయచే ముక్తులైరి, ఈదేవతలిదివరకెన్నడిట్టి బాధలుపడియుండలేదు, ఇప్పుడు వీరందరు నీయపారకరుణచే సౌఖ్యముగ నున్నారు.

౧౩౬ మం॥ సధ్రిచీః అను మంత్రార్థము॥

అవ॥ తదనంతరము సీత, శ్రీరామునిగూర్చి వచ్చినదని అన్యాపదేశముగ శ్రీరామచంద్రునితో చెప్పుచున్నారు.

ప్రతి॥ సధ్రీచీరితి॥ సధ్రిచీః = సహధర్మచారిణులు, (ఇచట బహువచనము పూజార్థము) సింధుం = సముద్రవదపారం రామం = సముద్రమువలె నంతులేనిగుణరాశియగు శ్రీరామునిగూర్చి, ఉశతీరివ కామయమానానద్యఇవ = మిక్కిలి కామించిపరువెత్తివచ్చి నదులవలె సీతాదేవి, ఆయన్ = వచ్చెను, యఃజారః = ఏరావణుడు, ఆసాం = ఈమెకు, సనత్ (సర్వదా) ఎల్లప్పుడు, పూర్భిత్ = శరీరశోషణకారణుడయ్యెనో, సః ఆరితః = ఆరావణుడు తమచే చంపబడెను, హే ఇంద్ర = ఓరామచంద్రా!

పక్షే సమూలే కామే హతే శ్రద్ధాదయో బ్రహ్మాభిముఖం ప్రాపు రిత్యర్థః॥ హే ఇన్ద్ర హే రామ, తే తవ అస్తం గృహమ్ అయోధ్యాం హార్దాకాశం వా పార్థివాని వసూని సర్వే కామా ఆజగ్ముః। అస్మే అస్మాంశ్చ త్వద్దర్శినః పూర్వీః సూనృతాః వేదస్య వాచః "ఏష సర్వేశ్వరః" ఇత్యాదయః "అహం బ్రహ్మాఽస్మి" ఇత్యాదయోవా ఆజగ్ముః॥ బ్రహ్మభావేన బహిర్భవంతం హార్దాకాశే చాఽత్మానం త్వాం పశ్యామ ఇత్యర్థః॥ ౧౩౬॥

సచంత యదుషసః సూర్యేణ చిత్రా
మస్య కేతవో రామ విందన్ ।
ఆయన్నక్షత్రం దదృశే దివో న
పున ర్యతో న కిరద్ధాను వేద॥ ॥౧౩౭॥

ఈదృశజ్ఞానే హేతు ముపాసనా మాహ—సచంత ఇతి - కేతవో జ్ఞానవంతోఽస్య రామస్య రాసం పదమ్ ఋచః సామాని యజూంషి— "సా హి శ్రీ రమృతా సతామ్" ఇతి శ్రుతాం త్రయీం తత్సారభూతప్రణవరూపాం శబ్దతోఽర్థత శ్చావిందన్, యస్త్వత్ర శబ్దమయ్యాం సంపది

తే = నీయొక్క, అస్తంగృహమగు నయోధ్యను, పార్థివా = పృథివీసంబంధములగు, వసూని = ధనములు, జగ్ముః = అస్మే = (అస్మాన్) మమ్ములగూర్చి, పూర్వీః = సనాతనములైన సూనృతాః వేదస్యవాచః = వేదవాక్కులు, ఆజగ్ముః = వచ్చిచేరినవని యర్థము.

రెండవయర్థము॥ జారః = అనగా రావణుడను కామము, హతముకాగ, శ్రద్ధాదులు బ్రహ్మను పొందినవి, నీసదనమగు హార్దాకాశమును సర్వకాములు పొందినవి. బహిర్బ్రహ్మవగు నీసాక్షాత్కారముగల మమ్ముగూర్చి "అహంబ్రహ్మస్మి" యను వేదవాక్కులువచ్చి చేరినవి, అనగ నిన్ను వెలుపల బ్రహ్మభావమునను హృదయాకాశమున కూటస్థాత్మభావమునను మేము సాక్షాత్కరించుకొనుచున్నారమని—

తా:— ఓ రామచంద్రా! నీసహచరియగు సీత సముద్రమునుగూర్చి నదులువచ్చినట్లు నీసన్నిధికివచ్చినది. ఈ సీతను దుఃఖపెట్టిన రావణుడు నీచేత చచ్చెను. నీయయోధ్యాపురముగూర్చి సర్వధనధాన్యములు చేరెను. రావణుడు చచ్చుటచే సనాతనములైన వేదవాక్కులు మమ్ము చేరెను. వాటిలోగల "ఏషసర్వేశ్వరః" అను వాక్కులవలన, సర్వేశ్వరునిగ నిన్ను తెలుసుకొనుచున్నారము॥

౧౩౭ మం॥ సచంతయను మంత్రార్థము॥

అవ॥ ఇట్టి జ్ఞానోదయముకలుగుటకు హేతువగు నుపాసన చెప్పబడుచున్నది

ప్రతి॥ సచంతఇతి॥ కేతవః = జ్ఞానవంతులు, అస్య = ఈ శ్రీరామునియొక్క మంత్రమునందలి, రాం సంపదం=రాం యను పదముయొక్క సంపదను "ఋచస్సామాని యను శ్రుత్యుక్తమగు మూడువేదముల సారభూతమైన ప్రణవరూపమైన దానినిగ శబ్దతశ్చార్థతశ్చావిందన్ = శబ్దమునుండియు నర్థమునుండియు నుపాసకులై తెలుసుకొనిరి, యస్త్వత్రశబ్దమయ్యాం సంపది = ఏవరీరాం అను పదముయొక్క శబ్దసంపదయందు

ఉకారో నాస్తీతి మన్యతే, తం ప్రత్యేవం వదేత్, యత్
యతః ఉషసః ఉషసమ్ ఉషోవ దల్పప్రకాశం విరాజమ్
అకారరూపమ్ సూర్యేణ పూర్ణప్రకాశేన హిరణ్యగర్భేణ
ఉకారరూపేణ సచంత ఐక్య మనయన్। కార్యత్వసామాన్యా
దకారమధ్యే ఏవ ఉకారస్యాంఽతర్భావో బోధ్యః। ఏవమపి
అమిత్యాపేక్షితం న తు రామిత్యత ఆహ—చిత్రా మితి-
చిత్రభానుత్వా చ్చిత్రో ఽగ్నిః రేఫః సోఽస్యా మస్తీతి చిత్రా
సప్తాంశబ్దవతీం తతః సవర్ణదీర్ఘే రా మిత్యర్థః। చిత్రశబ్దా
న్మత్వర్థీయే అర్శ ఆద్యచి టాప్। ఏవంచ రేఫార్థే నాగ్నినా
చిదాభాసేన సహితాని సమిష్టిస్థూలసూక్ష్మకారణాని రా
మి త్యనేన దర్శితాని. అర్థమాత్రాతు ప్రణవవ దత్రా ప్యం
తరేస్తి, యాం రాం కేతవ్రోఽవిందన్ సా పున ర్దదృశే రా
మితి రేఫాకార మకారాః పున ర్దృశ్యంత ఇత్యర్థః। తత్ర
దృష్టాంతః—దివో నేతి - నేత్యుపమార్థః । దివః స్వప్నః

ఉకారోనాస్తీ ఇత్యమన్యతే = ఉకారములేదని తలచిరో, తం ప్రత్యేవం
వదేత్ = వారిగూర్చి ఇట్లు చెప్పవలయును. యతః = ఏందువలన
ఉషసః = (ఉషసం) ఉషఃకాలమందువలె నల్పప్రకాశమున విరాజమ్ =
ప్రకాశించు, అకారరూపం = అకారరూపుడైన సూర్యుని ఉకారరూ
పూర్ణప్రకాశిని, సూర్యేణహిరణ్యగర్భేణ = ఉకారరూపుడును పూర్ణప్రకా
శకుడును హిరణ్యగర్భుడను సూర్యునిలో, సచంత = ఐక్యమునొందించిరో,
కార్యత్వసామాన్యాదకారమధ్యే ఏవఉకారస్యాంతర్భావో బోధ్యః = ప్రకా
శకార్యత్వసామ్యమువలన నకారము మధ్యమున నుకారమంతర్భావమున
నున్నదని తెలియదగును, ఏవమపి, అమిత్యాపేక్షితం నతురామిత్యతఆహ =
ఇట్లయిన 'అం' అనునది కాని 'రాం' కాలేదని అహచిత్రామితి చెప్పబడు
చున్నది చిత్రాదుని, చిత్రభానుత్వాచ్చిత్రోఽగ్నిః = చిత్రమైన కిరణములు
గలవాడగుటవలన "చిత్రః" అనగ 'అగ్నిః' రేఫః సోఽస్యామస్తీతిచిత్రా =
అనగ దీనియందు రేఫగలదిగాన "చిత్రా" యని యగును, సప్తాంశబ్దవతీం =
అచ్చుతోకూడిన శబ్దముగలది, ర = అం, అనియుండ. సవర్ణదీర్ఘే రామిత్య
ర్థః = సవర్ణదీర్ఘముచేయ 'రాం' అని యగుచున్నది, చిత్రశబ్దాన్మత్వర్థీయే
అర్శఆద్యచిటాప్ = చిత్రాయనుచోట అస్యాస్తియను నర్థమందు అర్శ
ఆద్యచ్ = అని ప్రత్యయము చేయగ, టాప్ = చేసినచో చిత్రా
యగును, ఏవంచ రేఫార్థేనాగ్నినా చిదాభాసేనసహితాని సమిష్టిస్థూలసూక్ష్మ
కారణానిరామిత్యనేనదర్శితాని = మొత్తమునిది, రేఫార్థమగ్ని 'అనగా
చిదాభాసుడు' ఆచిదాభాసునితోకూడిన సమిష్టిస్థూలసూక్ష్మకారణములు
'రాం' అను పదముచే చూపింపబడినవి, అర్థమాత్రాతుప్రణవవదత్రాప్యంత
రేస్తి = అర్థమాత్ర ప్రణవమునందువలెనే 'రాం' అను దానియందిమిడి
యున్నది, యాం-రాం-కేతవ్రోఽవిందన్ = దేనిని 'రాం' అని జ్ఞానులు
చూచిరో, సాపునర్దదృశేరామితిరేఫాకారమకారాః పునర్దృశ్యంత ఇత్యర్థః
అది తిరిగి రేఫ-అకార-మకారములుగ కనుపింపబడినదని భావము ఈ
విషయమై దృష్టాంతము చెప్పబడుచున్నది.

స్వల్పం ప్రాప్య యథా జాగ్రద్దృష్టమేవార్థజాతం పున స్తత్స దృశం దృశ్యతే, తద్వ త్సమష్టిత్రయవాచికాత్ రాం పదాత్ క్రమేణ సదృశవ్యష్టిస్థూలసూక్ష్మకారణవాచీ రా మితి పదం పునః పఠే దిత్యర్థః॥

అస్య విశేషణమ్—అయ న్నక్షత్ర మితి - అ ఇతి స్వరూపం య ఇవాచరతీతి యత్ ఆచారక్విబంతాత్ యత్ ప్రాతిపదికాత్ కర్తరి క్విబితి తస్మిం స్తసిల్। తేన య ఇతి స్వరూపం సిద్ధమ్। ఇతి వర్ణద్వయం ద్వితీయేన రా మిత్యనేన సహ పఠితమ్ చేత్ రామాయేతి చతుర్థ్యంతం నామ భవతి, నక్షత్రపదేన ముఖ్యత్వా చ్చన్ద్రః తేనాస్య కారణమ్—"హృదయా న్మనో మనస శ్చంద్రమాః" ఇతి శ్రుతిప్రసిద్ధం హృదయం గృహ్యతే। యథా—"తా అన్న మసృజంత" ఇ త్యన్నశబ్దేన పృథివీ తద్వత్। తేనాగమప్రసిద్ధో హృదయ శబ్దార్థో నమఃశబ్ద ఉద్ధృతో భవతి। ఏషాం సర్వేషాం వర్ణానాం సంకలనేన రాం రామాయ నమః ఇతి ఉద్ధృతో వేదితవ్యః। ఏతత్ఫల మాహ—యతో నకిరద్ధాను వేదేతి।

దిద్రా నేతి, ఇచటన అనునది యుపమార్థకము, దిదః = స్వప్నములు స్వల్పమైన నిద్రావస్థలో, జాగ్రద్దశలో కనుపించిన పదార్థజాతము మరల తత్తుల్యముగ కనుపించినట్లు, సమష్టిలో, విరాట్టు, హిరణ్యగర్భుడు, అవ్యా కృతుడు =నను నీశ్వరత్రయము చెప్పునట్టి 'రాం' అను పదమువలన, క్రమ ముగ వ్యష్టిలో నాముగ్గురితో సమానమగు, స్థూలసూక్ష్మ కారణములను చెప్పునట్టి, 'రాం' అను పదమును తిరిగి పఠింపవలెను. ఈ'రాం'అను పదము నకు విశేషణము చెప్పబడుచున్నది "అయన్నక్షత్రం" అని ఏట్లనగా, యను స్వరూపము, 'య' ఇవాచరతీతియత్ య, అనునక్షరమువలె నాచరించు నది. యత్, అనియగును. ఈయత్ అను ప్రాతిపదికచేయుటకంటె కర్త్రర్థమందు, క్విప్ ప్రత్యయముచేతు గాగమము చేయవచ్చును, దానిచే య, అను స్వరూపముసిద్ధించును. మరల నీ, అ కార. య. కారములు రెండును, రెండవమారుచ్చరింపవలసిన 'రాం' అనుపదములో చేర్చి పఠిం చిన రామాయయని, చతుర్థీ విభక్త్యంతమైన నామమగును. నక్షత్రపదేన ముఖ్యత్వాచ్చంద్రః = ఇక నక్షత్రపదముచే నక్షత్రములలో ముఖ్యుడగు చంద్రుని గ్రహింపవలెను. దానిచే దీనికి కారణమగు॥ హృదయాన్మనః, మనసశ్చంద్రమాః॥ అనుశ్రుతి ప్రసిద్ధమగు హృదయమును గ్రహింపవల యును. ఏట్లనగా॥ "తాఅన్నమసృజంత" అనుచోట నన్నశబ్దముచే పృథివి గ్రహింపడినట్లు, ఆగమ ప్రసిద్ధమగు హృదయశబ్దార్థోనమః శబ్దఉద్ధృతో భవతి॥ హృదయశబ్దార్థమగు "నమః" యను శబ్దమును ఉద్ధరింపబడినది. ఏతేషాం సర్వేషాం వర్ణానాం సంకలనేన = వెనుక చెప్పబడిన సర్వవర్ణము లను కలిపిపలికిన రాం = రామాయనమః ఇతి ఉద్ధృతో వేదితవ్యః రాం= రామాయనమః అని మంత్రోద్ధారము కాబడినదని తెలియనగును. ఏతత్ఫల మాహ = ఇక దీనికి ఫలము చెప్పబడుచున్నది—

యత ఇతి తస్య యతమానస్య యతేః నకిః నకిరతి ఇత స్తతో విక్షిప్యత ఇతి, నకిః అవిక్షిప్తం మనః అద్ధా సాక్షాత్ తు న నిశ్చితం వేద జానాతి ఏనం మంత్రమ్ జప న్నేత దర్థం మనసా సాక్షాత్ కరోతీత్యర్థః॥

"మనసైవేద మాప్తవ్యమ్" ఇతిశ్రుతేః। మంత్రార్థస్తు రాం రాం చాసౌ ఆశ్చేతి రాం రామః తస్మై రామాయ నమస్కరోమి ప్రహ్వో భవా మ్యహమ్—"తత్రాకారో వై సర్వావాక్" ఇతిశ్రుతేః। అర్థమాత్రాగర్భితా సాభాసా వ్యష్టి సమష్టిత్రికా అకారార్థః। ఈప్సితతమత్వం చతుర్థ్యర్థః। తచ్చ తత్రాన్వితమపి నాంతఃప్రజ్ఞ మిత్యాది— "స ఆత్మా స విజ్ఞేయః" ఇత్యంతశ్రుత్యా ఇతరేషాం ద్వాదశానాం నిరస్తత్వేనార్థమాత్రాత్మకే త్రయోదశ ఏవ పర్యవస్యతి। తేన నమస్కృత్రయం నమస్కృత్రయం వతిశ్చ తేషాం ప్రకాశార్థం యదీప్సితతమ మర్థమాత్రాఖ్యం వ స్త్వహ మస్మీతి తత్ర "నాన్తః ప్రజ్ఞమ్" ఇతి సౌత్రస్య చిదాభాసస్య నిరాసః—"న బహిః ప్రజ్ఞమ్" ఇతి వైరాజస్య నోభయతః ప్రజ్ఞ మిత్యుపహితా

యతో నకిరద్ధానువేద ఇతి = యతః = యత్నించుచున్న యతికి, నకిః = ఇటు నటు చలనము లేకుండులాగున చేయునది గావున "నకిః" అవిక్షిప్తంమనః = విక్షేపము లేని మనస్సు, అద్ధా = సాక్షాత్తుగ తు నిశ్చయమును, వేద = తెలిసికొనును, యతియగువాడు వెనుకటి మంత్రమును జపించుచు దీని యర్థమును మనస్సుచే సాక్షాత్కరించుకొనునని యర్థము. "మనసైవేద మాప్తవ్యం" అను శ్రుతి వన (మనస్సు చేతనే పరమాత్మను తెలుసుకొనవలయును) ఇక వెనుకటి మంత్రార్థమేమన, రాం = రాం = చాసౌ ఆశ్చేతిరాం = రామః॥ అనగ, అట్టి రామునికొరకు నమస్కరించు చున్నాడను (నమ్రుడనైయుండెదనని) ఇచట "అకారో వై సర్వావాక్" అను శ్రుతి వలన, తెలిన యర్థమేమన నర్థమాత్రమధ్యనగల యాభాసతో కూడుకొనిన వ్యష్టి సమష్టి త్రికములు। వ్యష్టిత్రికములన "విశ్వతైజసప్రాజ్ఞులు" సమష్టి త్రికములన "విరాట్ = హిరణ్యగర్భ = అవ్యాకృతులు" వీరందరును అకారమున కర్థము, ఈప్సితతమత్వం చతుర్థ్యర్థః = అత్యంతప్రియము చతుర్థివిభక్తికర్థము. అది యొచ్చట నన్వయించినను, నాంతః ప్రజ్ఞం నబహిః ప్రజ్ఞమిత్యాది = నఆత్మా విజ్ఞేయః అను వంతవరకుగల మాండూక్యోపనిష ద్వాక్యమందుగల అభానభూతులు వ్యష్టిసమష్టితో నార్గురు. అనుపహితు లార్గురు. (అనగ నుపాధిమిళితులు) మొత్తము పండ్రెండుగురికి, నిరాసము చేయగ నర్థమాత్రాత్మకమైన తురీయుడగు పరమాత్మవానియందే ఆత్మ పర్యవసానమగుచున్నది అందుచే నమస్కరింపదగినవారు మువ్వురు నమస్కరించువారు మువ్వురు నమనము వీటిని ప్రకటించుట కాదికారణమగు నీప్సితమగు నర్థమాత్ర యను పేరుగల వస్తువు "నేనేయగుచున్నాని" యదితరము నేను కాదని నిరాసము చేయనగును. ఎట్లన, అందు నాంతః ప్రజ్ఞం, అను వాక్యముచే సూత్రగతుడైన చిదాభాసుని, నబహిః ప్రజ్ఞం అనుటచే సూత్రిగతుడైన విరాట్టుకు నోభయతః ప్రజ్ఞం అనుటచే "ఉపహిత

నుపహితో భయస్వరూపదర్శిన ఐశ్వర్యస్య నప్రజ్ఞమితి తత్స దృశత్వేఽపి తదన్యస్య తైజసీయస్య—"న ప్రజ్ఞానఘనమ్" ఇతి విశేషవిజ్ఞానవిహీనస్య ప్రాజ్ఞీయస్య, తథా- "అదృష్టమ్" ఇతి దృష్టసజాతీయస్య సౌత్రస్యోపాధేః "అవ్యవహార్యమ్" ఇతి వ్యవహారార్హస్య బైజోపాధేః "అగ్రాహ్యమ్" ఇతి యోగిగ్రాహ్యస్యైశ్వరోపాధేః, "అలక్షణమ్" ఇతి విశేష లక్షణవతో వైశ్వోపాధేః "అచింత్యమ్" ఇతి చింతానిర్వర్త్యస్య తైజసోపాధేః "అవ్యపదేశ్యమ్" ఇతి "న కించి దవేదిషమ్" ఇతివ్యపదేశార్హస్య ప్రాజ్ఞోపాధేః "ఏకాంతప్రత్యయ సారమ్" ఇతి షణ్ణా మాభాసానాం ప్రపంచోపశమమితి షణ్ణా ముపాధీనాం అద్వైతమితి సర్వేషాం నిరాసః శివ మిత్యర్థమాత్రానందమాత్రస్య పరిశేష ఇతి విభాగో జ్ఞేయః ॥౧౩౭॥

తవ శ్రియే మరుతో మర్జయంత
రుద్ర య త్తే జనిమ చారు చిత్రమ్।
పదం యద్విష్ణో రుపమం నిధాయి
తేన పాసి గుహ్యం నామ గోనామ్॥ ॥౧౩౮॥

ఏతస్య ముఖ్య ముపాసకం రుద్రరూపిణం హనుమంతం స్తువంతి—తవ శ్రియఇతి హేరుద్ర హేహనుమాన్ తవశ్రియే త్వదధిగతసంపత్ప్రాప్త్యర్థం రామవిద్యావాప్త్యర్థం మరుతో దేవాః మర్జయంత శోధయంతి, తపో ధ్యానాది నామాత్మానం యత్ యత స్తే తవ జనిమ జన్మ చారు

చైతము, అనుపహితచైతన్యము" అను రెంటిని చూరున్నీ ఈశ్వరునికి నిరాసము చేసి అట్లే మరల నావాక్యముల చేత నే "నప్రజ్ఞానఘనం" మనుఘాల చేతను వారితో నమానులైనను వారికంటె భిన్నులైన విశ్వతై జనప్రాజ్ఞులకును నిరానము చేసి పిమ్మట "అదృశ్యమనుటచే దృష్టసజాతీయడగు సూత్రాత్మోపాధికిని "అవ్యవహార్య" మనుటచే, వ్యవహారమున కర్హమగు బీజోపాధికిని "అగ్రాహ్య" మనుటచే యోగిప్రత్యక్షమగు నీశ్వరోపాధికిని "అలక్షణ" మనుటచే, విశేషలక్షణములుగల విశ్వోపాధికిని, "అచింత్య" మనుటచే చింతచే తెలియందగిన తైజసోపాధికిని "అవ్యపదేశ" మనుటచే నేమియుఁ దెలిసికొనలేన లేదను నిర్దేశమున కర్హమైనప్రాజ్ఞోపాధికిని "ఏకాత్మ్య ప్రత్యయసార" మనుటచే నార్గురగు నాభాసకులకును "ప్రపంచోపశమన" మనుటచే నార్గురైనయుపాధులకును "అద్వైతమనుదానిచే నన్నిటికిని, నిరాసము చేయబడి "శివ" మనుటచేనర్థమాత్రిచే గల్గుచున్న ఆనందాత్మకపర బ్రహ్మమే మిగిలినదని (అదినేనని తెలియందగినదని, రామమంత్రార్థ మిది యని తెలియవలయును. దీని తాత్పర్యమీప్రతిపదార్థమందే చరితార్థమైనది గాన వేరుగ వ్రాయపనిలేదు.

౧౩౮ మం॥ తవశ్రియ ఇతిమంత్రార్థము.

అవ॥ ఈతారకమంత్రోపాసకులలో ముఖ్యుడైన రుద్రరూపుడగు హనుమంతుని స్తుతిచేయబడుచున్నది.

ప్రతి॥ తవశ్రయమితి॥ హేరుద్ర ఓరుద్రరూపుడగు హనుమంతుడా! తవశ్రియే నీచేననుష్ఠింపబడిన రామమంత్రానుష్ఠాన సంపదకొరకు, దేవాః = దేవతలుసైతము, మర్జయంతి = శోధించుచున్నారు, యత్ = ఏందువలన, తే = నీయొక్క, జనిమ = జన్మ, చారు = రమ్యమైనదో, యత స్త్వయా చిత్రం పదం "రేఫాఖ్యేనాగ్నినాయుక్తం =ఏకారణమున నీచే రెఫయనెడి అగ్నితోకూడిక "చిత్రారామస్యకేతవో రామవిందర" అను మంత్రోదాహృతమగు 'రాం' ఇత్యేవం రూపం = 'రాం' అను రూపమంత్రము, విష్ణో రుపమంతి=విష్ణువను పదముయొక్క సమీపమందుండు దానినిగాఁ నిధా

రమ్యం యత స్త్వయా చిత్రం పదం రేఫాఖ్యేనాగ్నినా యుక్తం "చిత్రా మస్య కేతవో రామ విందన్" ఇత్యుదాహృతమంత్రే ప్రసిద్ధం రా మిత్యేవం రూపమ్ విష్ణో రుపమం విష్ణువాచకస్య పదస్య సమీపే దృశ్యమానం యథా స్యాత్తథా నిధాయి న్యధాయి నిహితమ్ అత్ర "గం గణపతయే నమః" దుం దుర్గాయైనమః ఇతి మంత్రశాస్త్రమర్యాదయా రా మిత్యస్య సమీపే సపూర్వక మేవ విష్ణువాచి పదం నిధేయమ్—తచ్చ రాఘవాదిపదేభ్యః శీఘ్రతరం రామపద మేవ వర్ణసామ్యాధిక్యా దుపస్థితం భవతి, తేన రామపదేన సహ నామ నమం త్యనేనేతి నామ నతివాచి పదమ్। ఉపాసినా మవిశిష్టి గోనాం గుహ్యామితి। గోనా మింద్రియాణాం గూహన స్థానం హృదయ మిత్యర్థః। తేన హృదయశబ్దితం నమఃపద ముద్ధృతం భవతి, తద్యోగాచ్చ రామపదాదపి చతుర్థీ భవతి, తేన "రాం రామాయ నమః" ఇతి త్ర్యక్షరా ణ్యుద్ధృతాని భవంతి। యత స్త్వయా చిత్రం పదం విష్ణో రుపమం నిధాయి, యతశ్చ తేన సహ గోనాం గుహ్యానామ పాసి, అ త్ర స్తే జనిమ చా ర్వి త్యన్వయః ॥౧౩౭॥

అహం మను రభవం సూర్య

శ్చాహం కక్షీవాం ఋషి రస్మి విప్రః।

అహం కుత్సమార్జునేయం ప్యృఞ్జే

హం కవి రుశనా పశ్యతా మా॥ ॥౧౩౮॥

ఏవం రామ ముపాసీనో రామతాదాత్మ్యభిమానా

య(న్యధాయి) ఉంచబడినదో (అనగా నిదట-గం గణపతయేనమః, దుం దుర్గాయైనమః" ఇత్యాది మంత్రశాస్త్ర మర్యాదననుసరించి విష్ణువాచకపదము. రాం అను నక్షరము, రాఘవాది పదములకంటె సమీపవర్తిగావున రామపదముతో కలిపిన (రాం-రామాయను) వర్ణసామ్యముండును. అట్టి రామపదముతో, నతిని చెప్పుపదము (అనగ ఇంద్రియముల గృహస్థానమగు హృదయ శబ్దము) హృదయశబ్దము (నమః) అని కావున తత్పదమాపూర్వ శబ్దమగు చతుర్థీవిభక్త్యంతముగ (రామాయ) యనుదానితో చేర్చి పలికిన రాం-రామాయనమః (అనుదానిలో చతుర్థి 'య' హృదయమును (నమః) యనమః. ఇతి త్ర్యక్షరాణ్యుద్ధృతానిభవంతి అని మూడక్షరము ఉద్ధరింపబడినవి. నీవీప్రకారముగ, చిత్రపదము, విష్ణువాచకపదసమీపమును చేర్చి. హృదయవాచకమగు 'నమః' పదమును చేర్చి రాం-రామాయనమః అని యుపాసించితివి గాన, నీజన్మ చాలా రమ్యమైనదని యర్థము. తాత్పర్యమీప్రతిపదార్థమందే గలదు.

౧౩౮ మం. అహంమనురితి మంత్రార్థము.

అవ॥ ఈవిధమున శ్రీరాము నుపాసించి శ్రీరామతాదాత్మ్యమును జెంది, తదభిమానమువలన సర్వాత్మభావభావితుడగు, వామదేవాపరనామధేయుండగు మహారుద్రుండు శ్రీరాముని శేషణములతో తననే స్తుతించుకొనుచున్నాడు, బృహదారణ్యశ్రుతియు నిట్లే. వామదేవుని విషయమునం గొంత ప్రతిపాదించినది. ఏమన, "తద్ధైతత్పశ్యన్నృషిర్వామదేవః ప్రతిపేదే అహం మనురహం సూర్యశ్చేతి" అని "యేవంగడమున నేను జనించితినో, యావంశ ప్రవర్తకుడైన మనువు, సూర్యుడును, నేనే యగుదునని. ఈమంత్రమున నింకను విశేషముగ శ్రీ రామావతార ప్రవర్తకులైనఋష్యశృంగాదులును నేనేనని చెప్పుచున్నాడు.

ప్రతి॥ అహమితి॥ అహం = నేను, మనుః = మనువును, అహం = నేనే, సూర్యశ్చ = సూర్యుడను, కక్షీవాన్ ఋషర్విప్రః అస్మి = కక్షీ

తాసార్వాత్మ్యం ప్రాప్తో వామదేవాపరనామా రుద్రో రామవిశేషణై రేవాత్మానం స్తౌతీత్యాహ బృహదారణ్యకశ్రుతిః, తద్ధైతత్పశ్య న్నృషి ర్వామదేవః ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చేతి। యస్మిన్వంశేఽహ ముత్పన్న స్తత్ప్రవర్తకౌ మనుసూర్యా వహమేవాఽభవమ్, యశ్చ మదవతారనిమిత్తం దశరథేన తోషితః కక్షీవాన్ ఋషి ఋష్యశృఙ్గః భావికార్యజ్ఞః సోఽప్యహ మేవాస్మి, అహమ్ అర్జునేయపుత్రం కుత్సం కుత్సనామానం వృఞ్జే అర్జున్యాః పుత్రం పూర్వబాలత్వా దపక్వమేవ మృతం సంతం నితరాం భర్జితవా నస్మి దీర్ఘాయుష్ప్రదానేన బహుతరతపనపరిస్పందసంపన్నాత్ శిథిలతరత్వచం కృతవా నస్మీత్యర్థః। తథా కవేః పితా భృగుః "అన్నం విరాట్" ఇతివ త్కారణే కార్యోపచారః, యద్వా 'కవిర్యః పుత్రస్స ఇమాచికేత' ఇతిశ్రుత్యా పితా తవ భార్యామన్యో హరిష్యతీతి మహ్యం శాపం దత్తో భృగుః సోఽప్యహమేవేత్యర్థః। తథాను ఉశనా కవేః పుత్రః శుక్రో మచ్ఛత్రూణాం తేజోవృద్ధికరః సోఽప్యహమేవ। అతో మా, మాం సర్వాత్మానం శ్రీరామభద్రం పశ్యత భోః సాధకాః ఇతి శేషః ॥౧౩౮॥

వంతుడను ఋష్యశృంగుడను నేనయగుచున్నాను, అహం = నేనే, అర్జునేయం (పుత్రం) = అర్జునపుత్రుడగు + కుత్సం = కుత్సుడను పేరుగల, బాలుని వృఞ్జే = భర్జించినవాడను, అస్మి = అగుచున్నాడను. (కుత్సుడు బాల్యమందే మృతుడైయుండ నాతనికి దీర్ఘాయువొసగి బహుకాలము తపము చేయించి సూర్యకిరణములచే కండి శిథిలమైన చర్మము కలవానిని భర్జించిన వాడ నేనే) అట్లే కవిః = కవియన, తండ్రి, పితయగు భృగువును "అన్నం విరాట్" అనుచోటువలె కారణమందు కార్యోపచారముచే తండ్రియని యర్థములేక ("కవిర్యః పుత్రస్సఇమాచికేత" ఇత్యారణ్యకశ్రుతిచేత, కవియనగ తండ్రియనియే అర్థము) ఉశనా = భృగుపుత్రుడగు శుక్రాచార్యుడను, అహమస్మి = నేనేయగుచున్నాను. (అనగ నీభార్య నితరుడు హరించుగాతయని నన్ను శపించిన భృగువును నేనే, అట్లే నాశత్రులగు రాక్షసులకు తేజోవృద్ధిగల్గించిన శుక్రుడను నేనే నని భావము) అతో మాం సర్వాత్మానం శ్రీరామభద్రం పశ్యతభో ఉపాసకాః ఇతి శేషః = కావున నన్ను సర్వాత్మకుడగు శ్రీరామభద్రునిగనో యుపాసకులారా! చూడుడని యర్థము॥

తా॥ వామదేవుడగు రుద్రుడిట్లు రామతాదాత్మ్యమున పలుకుచున్నాడు. నేను మనువును, సూర్యుడను, ఋష్యశృంగుడను, అర్జున పుత్రికుని భర్జించినవాడను, భృగుమహర్షిని, శుక్రాచార్యుడను, కావున నన్ను సర్వాత్మకుడగు శ్రీరామభద్రునిగ ఉపాసకులారా తెలుసుకొనుడని శ్రీరామోపాసనాతిశయమున తానే రాముడనని పల్కెను.

౧౪౦ మం॥ దూరం కిలయను మంత్రార్థము.

అవ॥ ఈవిధముగ జీవన్ముక్తుడగు శ్రీరామోపాసకునికి సర్వాత్మ భావము కలుగుననిచెప్పి విదేహముక్తునికి కైవల్యప్రాప్తి చెప్పబడు చున్నది"

ప్రతి॥ దూరంకిలేతి॥ ప్రథమాః=పురాతనులైన సనకాదులు, ఆసాం అపోఅద్భ్యః=ఈయప్పులలో, సృష్టికారణమగు నప్పులనుండి, దూరం=

దూరం కిల ప్రథమా జగ్ము రాసా
మింద్రస్య యాః ప్రసవే సస్రు రాపః।
క్వ స్వి దగ్రం క్వ బుధ్న ఆసా
మాపో మధ్యం క్వ వో నూన మంతః॥ ౧౮౦॥

ఏవం జీవన్ముక్తస్య శ్రీరామోపాసకస్య సార్వాత్మ్యశ్రీ ముక్త్వా విదేహముక్తస్య కైవల్యప్రాప్తిమాహ—దూరం కిలేతి। ప్రథమాః పూర్వే సనకాద్యాః ఆసామ్ అపో అద్భ్యః సకాశా ద్దూరం జగ్ముః, అప ఇంద్రస్యాత్మనః ప్రసవే సృష్టికర్మణి ప్రసస్రుః బ్రహ్మాండరూపేణ ప్రసృతాః, సకారణే పిండ బ్రహ్మాండే పరిత్యజ్యశుద్ధం బ్రహ్మ ప్రాప్తా ఇత్యర్థః। అన్యేతు ఆసా మపామ్ అగ్రమ్ అవసానప్రత్యాసన్నో భావః క్వస్విత్ తథా బుధ్నో మూలం క్వ మధ్యంచ క్వ భో ఆపః వః యుష్మాకమ్ అంతశ్చ నూనం నిశ్చితమ్ క్వ స్వి దస్తి, తం జానీమ ఇతి భ్రామ్యంతీత్యర్థః॥ ౧౮౦॥

ప్రవః పాంతం రఘుమన్యవోంధో
యజ్ఞం రుద్రాయ మీళ్హుషే భరధ్వమ్।
దివో అస్తో ష్యసురస్య వీరై
రిషుధ్యేవ మరుతో రోదస్యోః॥ ౧౮౧॥

ఏవం సఫలోపాసనాం సమాప్య తత్ప్రాప్తికామై స్తత్సంప్రదాయప్రవర్తకో రుద్రో ప్యారాధనీయ ఇత్యాహ—ప్రవః పాంతమితి హేరఘుమన్వయః రామవ్రతవ్రా రామోపాస్తికామా ఇతియావత్, మీఢుషే విద్యామృతవర్షిణే రుద్రాయ యజ్ఞం భరధ్వమ్ కీదృశం యజ్ఞం వః యుష్మాకమ్ అంధః అన్నం తద్వికారం దేహం మనశ్చ పాంతం

దూరముగ, జగ్ముః=వెడలిరి ఆపః=ఈ ఉదకములు, ఇంద్రస్య=పరమాత్మ యొక్క, ప్రసవే=సృష్టికర్మయందు, ప్రసస్రుః=బ్రహ్మాండరూపముచే ప్రసరించినవో, సకారణేపిండబ్రహ్మాండే పరిత్యజ్య=అసృష్టికారణమగు పిండాండ బ్రహ్మాండరూప జలభాగమును పరిత్యజించి, శుద్ధబ్రహ్మప్రాప్తా ఇత్యర్థః=శుద్ధబ్రహ్మను పొందిరని యర్థము, అన్యేతు=మరికొందరు, ఆసామపాం=ఈయుదకములకు, అగ్రంక్వస్విత్=తుదిఎక్కడ, బుధ్నఃక్వ=మూలమెక్కడ, మధ్యంక్వ=మధ్యమెక్కడ, భోఆపః=ఓ ఉదకములారా, వః=మీకు, అంతశ్చనూనం క్వస్విదస్తి=నిశ్చయముగ నంతుగలదా-అది ఎక్కడ, తం జానీమః=దానిని తెలుసుకొనెదమని యడుగుచు భ్రామ్యంతీత్యర్థః=తిరుగుచున్నారని యర్థము.

తా॥ సృష్టికార్య కారణములగు బ్రహ్మాండపిండాండాత్మకములైన ప్రాకృతజలములను విడచి శ్రీరామోపాసకులగు సనకాదులు శుద్ధబ్రహ్మను పొందిరి. మరికొందరు అంతులేని ఈ యుదకములను చూచుచు వీటికి ఆదిమధ్యాంతము లెక్కడనని విచారించుచు దెలిసికొనుటకై భ్రమించి తిరుగుచున్నారని తాత్పర్యము.

౧౮౧ మం॥ ప్రవఃపాంతమను మంత్రార్థము॥

అవ॥ ఈవిధముగ ఫలముతోకూడిన యుపాసనలను పూర్తిచేసి, ఆయా ఉపాసనల ననుష్ఠింప నిచ్ఛగలవారికి. తత్తత్సంప్రదాయముల ప్రవర్తింపజేసిన, ప్రథమోపాసకుడగు రుద్రుడు, సేవింపతగినవాడని, చెప్పబడుచున్నది.

ప్రతి॥ ప్రవః పాంతమితి॥ హేరఘుమన్యవః = ఓ - రామోపాసకులారా! మీళహుషే (మీఢుషే) విద్యామృతవర్షియగు రుద్రాయ=రుద్రుని కొరకు, యజ్ఞంభరధ్వం = యజ్ఞమాచరించుడు, కీదృశంయజ్ఞం = ఆ యజ్ఞమెట్టిదగిన, వః = మీయొక్క, అంధః (అన్నం) = అన్నవికారమైన దేహమును, పాంతం = రక్షించుచున్నది, ‘‘అన్నమయం హిసోమ్య మనః’’ అనుచోట దేహమువలె మనస్సును అన్నవికారముగనే శ్రుతమైనది’’ ఆ

రక్షంతమ్ "అన్నమయం హి సోమ్య మనః" ఇతి దేహావస్థనసోప్యత్ర వికారత్వం శ్రుతమ్ । కీదృశ మంధః యత్ దివః స్వర్గాపేక్షయాపి అస్తాషీ స్స్నుతం వేదే "తా అబ్రువన్ సుకృతం బత" ఇతిమానుషదేహస్య దేవతాభిరపి పుణ్యత్వేన స్తుతత్వాత్ । అసురస్య సురాం వినా ప్యమరస్య బ్రహ్మణో పీరైః పుత్రైః సనకాదిభి రస్తాషీదితి సంబంధః । మరుతాం బాణవదాశుగాః ప్రాణాః రోదస్యో ర్భువిదివిచ వసతాం పుంసాం నృణాం దేవానాంచ ఇషుధా నిమంగే ఇవ దేహే అర్థనిష్క్రాంతాః సంతి, ఇషుధ్యేతి—సుప అచ్ । చంచలత్వా జ్జీవితస్య శీఘ్రం తారకప్రాప్తరుద్రం యజేతేతి భావః ॥౧౮॥

హిరణ్య కర్ణ మ్మణిగ్రీవ మర్ణ స్తే
న్నో విశ్వే వరివస్యన్తు దేవాః ।
అర్వ్యో గిరః సద్య ఆజగ్ముషీ
రుస్రా శ్చకన్తూభ యేష్వస్మే ॥ ॥౧౯॥

అనిజ్యమానోపి రుద్రో దేశవిశేషే కాలవిశేషేచ కారుణికత్వా త్తారకం జనమాత్ర స్యోపదిశతీతి అత్ర హి జన్తోః ప్రాణేషు ప్రయాణేషు రుద్ర స్తారకం బ్రహ్మ వ్యాచష్టే యేనాఽసా వమృతీ భూత్వా మోక్షీ భవతీతి అవిముక్తం ప్రకృత్యజాబాలామ్నాత మర్థమ్ ఋషి రాహ—

దేహమెట్టిదనిన, దివః (స్వర్గాపేక్షయాపి) స్వర్గముకంటెను (శ్రేష్ఠమైనదని,) అస్తాషీ స్స్నుతంవేదే "తా అబ్రువన్ సుకృతంబత" ఇతి—వేదమంత్రమువలన మనుష్యదేహము పుణ్యమైనదిగ స్తుతిచేయబడుటవలన. అసురస్య = సురయన మరణము. మరణములేని, బ్రహ్మణః = బ్రహ్మయొక్క, వీరైః = (వీరులన పుత్రులు) అనగ సనకాదులచేతను, అస్తాషీదితి సంబంధః=స్తోత్రము చేయబడినదని యర్థము, మరుతాం = బాణములవలె, ఆశుగాః = త్వరగాబోవునట్టి, ప్రాణాః = ప్రాణములు, రోదస్యోః = ద్యావాపృథువులందుండువారికి, (దేవతలకును మనుష్యులకును) ఇషుధే నిషంగేఇవదేహే = అంబులపొదినుండి బాణములవలె ఈదేహమునుండి, అర్థనిష్క్రాంతాః సంతి=సగము వెలుపలికివచ్చినవై యున్నవి "ఇషుధ్యేతి సుప అచ్" చంచలత్వాజ్జీవితస్య, శీఘ్రంతారకప్రాప్త రుద్రం యజేతేతి భావః = జీవితము చంచలమైనది కావున శీఘ్రముగ తారకబ్రహ్మమంత్రమునకు రుద్రుని తప్పక సేవింపుమని యర్థము.

తా॥ ఓ శ్రీరామోపాసకులారా! విద్యాద్యుక్తవస్త్రియగు రుద్రుని గూర్చి పూజించుడు. ఆపూజ మీ దేహమును మనస్సును రక్షించునట్టిది, ఆదేహము వేదముచేతను బ్రహ్మమానసపుత్రులగు సనకాదులచేతను, స్వర్గముకంటె పుణ్యమని స్తుతింపబడినది. కాని అట్టిదేహమునుండి దేవమనుష్యాదుల ప్రాణములు అంబులపొదులనుండి సగము వెలుపల కనుపించెడి బాణములవలె, సగము ప్రాణములు వెలుపలికి వచ్చినవి కావున ప్రాంతము రాకమునుపే చంచలమైన దేహముండులోగా తారకబ్రహ్మోపాసకుడగు శ్రీ రుద్రుని సేవింపవలయును. అంతా॥

౧౯ మం॥ హిరణ్యకర్ణమను మంత్రార్థము—

అవ॥ అతి దయామయుడగుటవలన యజింపకపోయినను? కాశ్యాది పుణ్యదేశములందును, పుణ్యకాలములందును. మనుష్యుడు మృతినొందుసమయమున, రుద్రుడుతారకమంత్ర ముపదేశించుచున్నాడు = "అత్రహిజంతోః

హిరణ్యకర్ణమితి—హరణాత్ హిరణ్యం తారకం మహావాక్యం కర్ణే పతతి, యేన తత్ హిరణ్యకర్ణం మణిః ఆత్మతత్త్వం గ్రీవాస్థేన ఉత్క్రమమాణప్రాణేన లభ్యతే, యత్ర తత్ మణిగ్రీవమ్, అర్ణో జలం నోఽస్మాకం విశ్వేదేవాః సర్వాణీంద్రియాణి వరివస్యంతు సేవంతామ్। అత్రాహోరాత్రపదయోః పూర్వాపరవర్ణలోపాత్ హోరాపదమివ హిరణ్యకర్ణమణిగ్రీవపదయోరపి పూర్వాపరావయవలోపేన మణికర్ణపదం నిష్పన్నం। స్త్రీత్వం లోకాత్। తేన మణికర్ణికారూప మర్ణోఽత్ర గ్రాహ్యమ్। పదద్వయస్యైకస్వర్యపాఠేనాంగాంగిభావావగమాత్। తత్త్వజ్ఞానస్య వాక్యకారణకత్వేన తదర్థయోరపి తథాత్వావగమాచ్చ। అతోఽత్రార్ణఃశబ్దేన తదభిమానినీం దేవతా మాలక్ష్య తస్యాంచ విగ్రహవత్త్వం ప్రకల్ప్య తత్రాలంకారకృత్యర్థం పదద్వయమితి క్లిష్టకల్పనా నోత్తిష్ఠతి, గౌరవాదైకస్వర్యపాఠవిరోధాచ్చ॥

అత్ర హి వైదికాః ప్రథమం పద,మాద్యుదాత్తం ద్వితీయం సర్వానుదాత్తంచ పఠంతీతి ప్రసిద్ధమ్। నచ తస్య సర్వానుదాత్తత్వే పూర్వావయవత్వమంతరేణాఽన్యన్నిమిత్తమస్తీతి సర్వశాస్త్రవిదఏవ విదాంకుర్వంతు । అర్ణరస

ప్రాణేషు ప్రయాణేషు రుద్రస్తారకం బ్రహ్మవ్యాచష్టే, యేనాసావమృతీభూత్వా మోక్షీభవతి" అని అవిముక్తక్షేత్రము నుద్దేశించి జాబాలోపనిషత్తున చెప్పబడిన యర్థమీ మంత్రము చెప్పుచున్నది.

ప్రతి॥ హిరణ్యకర్ణమితి॥ హిరణ్యకర్ణం (హరణాత్ హిరణ్యం తారకం మహావాక్యం) సర్వపాపములను హరించుటవలన తారకమను మహావాక్యము, కర్ణే పతతి యేన, తత్ హిరణ్యకర్ణం = ఏ కారణముచే కర్ణమున పడునో అది హిరణ్యకర్ణము. తత్-ఆ, మణిః=ఆయాత్మతత్త్వము, గ్రీవం (గ్రీవాస్థేన ఉత్క్రమమాణే లభ్యతే, యత్ర తత్ మణిగ్రీవమ్, ఉత్క్రమించుచున్న కంఠగతప్రాణిచే యెచట లభ్యమగునో అది మణిగ్రీవము. (అనగ నవిముక్తక్షేత్రమని భావము) అది అర్ణః = జలస్వరూపము. (అట్టి జలస్వరూపమగు నాత్మ తత్త్వమును) నః=మాయొక్క, విశ్వేదేవాః = సమస్తేంద్రియములు, వరివశ్యంతు = సేవించుగాక ఇచట (నహోరాత్ర)పదములలో మొదటి చివర అక్షరములు లోపించుటచే, మధ్యనున్న రెండక్షరములు "హోరా" యను పదమైనట్లు "హిరణ్యకర్ణ, మణిగ్రీవ" పదములలో మొదల తుదలనుండు నవయవములు లోపించుటచే, "మణికర్ణిక" యను పదమేర్పడును. లోకాచారమువలన మణికర్ణికా పదము స్త్రీలింగము. "అర్ణః" అనగ మణికర్ణిక, జలస్వరూపమున నున్న నాత్మతత్త్వమని భావము. అది మాచేత నుపాసింపబడుగాక యని యర్థము) హిరణ్యకర్ణమణిగ్రీవ పదము లొకేస్వరముగ పఠించుటచే, నంగాంగీభావమేర్పడుటవలన, తత్త్వజ్ఞానము, వాక్యార్థచేతను, ఆ పదార్థములు నట్టివే కావున పదార్థభావనచేతను కల్గును. (ఆ కారణమున నిచ్చట వర్ణశబ్దముచే తదభిమానదేవతను లక్షణచే చెప్పి ఆదేవతయందు విగ్రహమును కల్పించి యచట నలంకారము సమర్థించుటకు రెండు పదములని చెప్పుట క్లిష్టకల్పనమును తీసివేయజాలదు. ఏకస్వరపాఠగౌరవ విరోధమగుటవలన నట్లుచేయుట పనికిరాదు.) ఇచ్చట వేదపాఠకులు మొదటి పదము నాద్యుదాత్తముగను, రెండవపదమును సర్వానుదాత్తముగను, పఠించుచున్నది ప్రసిద్ధమే. సర్వానుదాత్తత్వము పూర్వపదమున

సేవాయాః ఫల మాహ—అర్య ఇతి। అర్య ఈశ్వరో మహారుద్రః ఉదాహృతే సూక్తాద్య మంత్రే దృష్టః। గిరిధారకరూపాః ఉస్రాః మన్త్రసిద్ధిరూపాః కామధేనవశ్చ సద్యః తపోజపాదికం వినైవ అకస్మా దాజగ్ముషీః ఆగమనశీలాః సర్వే అస్మే అస్మాన్ చాకంతు తర్పయంతు, ఉభయేషు సవికల్పకనిర్వికల్పకభావేషు సిద్ధిభిః స్వరూపానందేన చ ప్రీణయంతు। అత్ర సమాధ్యర్థాసవ్యక్త్యపేక్షయా బహుత్వమ్। ఆ ఇత్యస్యావృత్త్యా సద్య ఆజగ్ముషీ రిత్యస్య పదద్వయస్యావ్యావృత్తిః। అనారాధితోపి రుద్రో మణికర్ణికాయాం అంతకాలే తారకబ్రహ్మోపదిశతి, కిం పునరారాధితశ్చేతి తదుభయం తారకార్థినా నమోక్తవ్య మిత్యర్థః। యత్తు "వర్ణో రణీయ మపత్యమ్" ఇతి వ్యాఖ్యాతం తదర్ణః శబ్దస్య ఉదకనామసు పాఠా దపత్యనామస్వపాఠాచ్చ శ్రుతహానస్య శ్రుతకల్పనా ప్రసంగా దుపేక్ష్యమ్॥ ౧౭౨॥

కవయవమగుట తప్ప మతియొక నిమిత్తమేదియును లేదని స్వరశాస్త్రవిదులే తెలిసికొందురుగాక॥

(ఇక మణికర్ణికాజలముయొక్క సేవకు ఫలము చెప్పబడుచున్నది,) ఆర్యః=(ఈశ్వరో మహారుద్రః) ఈశ్వరుడు (మహారుద్రుడు) వెనుక నుదహరింపబడిన సూక్తమందు మొదటిమంత్రమున తెలియ జేయబడినవాడు) గిరః=గిరిధారకరూపులైన, ఉస్రాః=మంత్రసిద్ధిరూపులైన, కామధేనవః=కామధేనువులు, సద్యః = తపోజపాదులు లేకుండగనే, అకస్మాత్తుగ, ఆజగ్ముషీః=వచ్చెడి స్వభావము కలిగినవి, సర్వే=అన్నియును, అస్మే=(అస్మాన్) చాకన్తు = (తర్పయంతు) తృప్తినొందించుగాక, ఉభయేషు=సవికల్పక నిర్వికల్పక భావములందు, సిద్ధిభిః=సిద్ధులతో స్వరూపానందముచే మమ్ము సంతోషపెట్టుగాక, ఇచ్చట సమాధినుండితెచినవ్యక్తినిపట్టి బహువచనము ప్రయోగింపబడినది. ఆ॥ అనుదానికి "కావృత్తిచే" నని యర్థము కావున ఆజగ్ముషీః అను రెండుపదములుకూడ మరల పలుకవలయును. అనారాధితోపి రుద్రో మణికర్ణికాయామంతకాలే తారకబ్రహ్మోపదిశతి కింపునరారాధిత ఇతి తదుభయం తారకార్థినాం నమోక్తవ్యమిత్యర్థః=ఆరాధింపకుండినను, మహారుద్రుడు కాశీ మణికర్ణికయందు. అంతకాలమున జనులందరకును తారక బ్రహ్మ నుపదేశించును. ఇక నారాధించిన చెప్పవలసిన దేమున్నది. కావున నీ మణికర్ణికా రుద్రారాధనములు రెండును తారకమంత్రము కోరువారు విడువగూడదని యర్థము కొందరు "వర్ణోరణీయమపత్యమ్" అని సంతానపర్యాయముగ, వ్యాఖ్యానము చేసిరి కాని అర్ణశబ్ద ముదకనామములో నుండుటవలన సంతాననామముల లేకుండుటవలనను ఉన్నది వదలుట లేనిది కల్పించుటయను దోషద్వయము కలుగును. గనుక నట్టియర్థ ముపేక్షణీయమని భావము.

తా॥ సర్వ పాపహారియగు తారక మహావాక్యము కంఠగతప్రాణియై యుత్క్రమించుచున్న ప్రతిజీవుని కర్ణముల శివునిచే నెచ్చట లభ్యమగునో అప్రదేశ మాత్మతత్వము. అవిముక్తక్షేత్రమగు మణికర్ణిక. అచ్చట

న సస్వో దక్షో వరుణధ్రుతిః
సాసురా మన్యు ర్విభీదకో అచిత్తిః ।
అస్తి జ్యాయాన్ కనీయస ఉపారే
స్వప్నశ్చ నేదనృతస్య ప్రయోతా॥ ॥౧౮౩॥

అతఃపరం విగ్రహధర్మైరేవ—స్తువంతి నసస్వ ఇతి—హేవరుణ హేవరణీయస దక్షః తత్సామర్థ్యం సముద్రోల్లంఘనాది హనుమదాదీనాం స్వః స్వకీయం న భవతి, కింతు తవైవ సాధృతిః అధిష్ఠాతృత్వమ్। యతో జ్యాయాన్ భవాన్ ఈశ్వరః కనీయసోఽస్మదాదేర్జీవస్య ఉపారే సమీపేఽస్తి అత స్త్వదీయేనైవ సామర్థ్యేన సముద్రతరణాదిక మేతే కారితాః। అన్యసామర్థ్యేనాన్యః కరోతీ త్యత్ర దృష్టాంతః—సురేతి—సురా మద్యమ్ మన్యుః క్రోధః విభీదక విభీతకః తత్ఫలవిః, అచిత్తిః భూతపిశాచాద్యావేశజన్మఉన్మాదః, ఏతై రావిష్టః పురుషోఽశక్తోఽపి శక నాఖ్యం కర్మ కరోతి తద్వ దయమపీత్యర్థః॥ జాయాం సంవిశన్తి స్వప్నశ్చ నేతి। స్వప్న ఇవ ఇత్ అనృతస్యైవ భయసుఖాదేస్తథేతో శ్చ ప్రయోతా సంయోజయితా వియోజయితా చ। 'యు మిశ్రణామిశ్రణయోః', ఇత్యస్య రూపమ్। యః స్వప్నవ త్కృత్స్నం ప్రపంచం సృజతి సంహరతి చ తస్య అస్మదుపబృంహణం కియదితి భావః॥ ౧౮౩॥

తనసుపాసింపనివారలపసైత, వీశ్వరుడుమరణకాలమందు తారకముపదేశించును. ఉపాశించినవారలకిక కొదువేలేదు. కావున తారకమంత్రోపాసకులీమణి కర్ణికా రుద్రుల నుభయులను ఉపాశింపవలెను.
౧౮౩ మం. నసస్వ యను మంత్రార్థము.

అవ॥ ఇకముందు విగ్రహధర్మములచేతనే స్తుతి చేయబడుచున్నది.

ప్రతి॥ నసస్వఇతి॥ హేవరుణ, ఓపరమేశ్వరా! దక్షః-(తత్సామర్థ్యం హనుమదాదులకు సముద్రోల్లంఘనాదిసామర్థ్యమేదిగలదో।సః_అది-స్వః-(స్వకీయంనభవతి=వారివాస్వకీయమైనదికాదు.) కింతు=ఇకనేమనిన,తవైవ=నీయదియే, సాధృతిః=ఆయధిష్టాతృత్వము, యతోజ్యాయాన్ భవాన్ ఈశ్వరః ఎందువలన నన, నీవీశ్వరుడవు గొప్పవాడవును, కనీయసోఽస్మదాదేర్జీవస్య ఉపారే సమీపేఽస్తి॥ స్వల్పులగు మాబోటి జీవులకు సమీపమునందుంటివి. అత స్త్వదీయేనైవ సామర్థ్యేన సముద్రతరణాదికమేతేకారితాః-కావుననే నీ సామర్థ్యమే వారలచే సముద్రతరణము మొదలైనవి చేయించెను. దృష్టాంతమేమన॥ సురా=మద్యము, మన్యుః=కోపము, విభీతకః=తాండ్రపిచుచెట్టు; వీటియందున్న కలిఃభూతపిశాచావేశజన్యమగు పిచ్చి। ఇవి యేపురుషునాశ్రయించునో వాడశక్తుడైనను వానిచే నది శక్తుడు చేయు పనులను చేయించినట్లు స్వప్నశ్చ-న-స్వప్నమువలె- ఇత్=అబద్ధములైన భయ దుఃఖాదులలో (మానవుల) సంయోగ వియోగముల చేయుచున్నావు. యు-(మిశ్రణామిశ్రణయోః) ఇత్యస్యరూపం-యు-అనగ నెడపడు. స్వప్నంమందు వలె నీసర్వప్రపంచ సృష్టిస్థితి సంహారము చేయుచుండునో అట్టి నీకు మమ్ముల వృద్ధిలోనికి తెచ్చు టెంతమాత్రమని యర్థము.

తా॥ ఓ పరమేశ్వరా హనుమదాదులకుగల సముద్రలంఘనాది సామర్థ్యము వారి స్వకీయమైనదికాదు, నీవధిష్ఠాతవుగ నున్నందున గలిగినది. నీవు గొప్పవాడవైనను అల్పులగు మాబోటుల సమీపముననుండి మా చేపనులు చేయించుచున్నాడవు. ఒకరిసామర్థ్యమున మరొకరు శక్తు

ఏవం స్తుత్వా గతేషు మునిషు సాకేతే శ్రీరామ పట్టాభిషేకానంతరం శ్రీరామరాజ్యే ఉత్తరకాండే అవతార శేషకృత్యం వ్రమో వాల్మీకి రాహ త్వంహేత్యాదినా। తథాహి—

త్వం హ త్య దింద్ర కుత్స మావః
శుశ్రూషమాణ స్తన్వా సమర్యే।
దాసం యచ్ఛుష్ణం కుయవం న్యస్మా
అరంధయ ఆర్జునేయాయ శిక్షన్। ।౧౪౪।

లోకస్థో వ్యతీతం కర్మ కరోషీత్యాహ—త్వం హేతి। హే ఇంద్ర త్వం హ ప్రసిద్ధం త్యత్ ఇతరేషాం పరోక్షం కుత్సన్నామ ఋషిం ఆవః రక్షితవానసి, కదా సమర్యే కాలేన సహ స్పర్ధాయాం సత్యాం। తన్వా మృతస్య పుత్రస్య శరీరేణ సహాగతస్య పితుః వాక్యం శుశ్రూషమాణః మనసి కుర్వన్ మృతం పుత్ర మాదాయ ద్వారి రోచతో విప్రస్య వాక్యం శ్రుత్వా యమ మపి జిత్వా తత్పుత్రో మానీతవాన సీత్యర్థః। ఏవం మృతమపి రక్షితవా నిత్యర్థః ఆహ-దానమితి

బ్రతుకు రాయనిన, భూతాదులచే నావేశింపబడినవా రతక్తులయ్యు శక్తిని చూపుటలేదా మిథ్యాస్వప్నమందువలె జగత్సృష్టిస్థితి సంహారములు చేయు నీకు మమ్ము వృద్ధిలోనికి తెచ్చుటెంతమాత్రమని తా॥

(ఈవిధముగ స్తుతించి మునులేగినంత శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మీ సహాయుడై సాకేతమునకేగి పట్టాభిషిక్తుడైన తరువాత రామరాజ్యమున నుత్తరకాండమున శ్రీరామావతారశేష కృత్యమును వ్రమియను వాల్మీకి ముని చెప్పుచున్నాడు. త్వంహేతి మంత్రాదులచేత నదెట్లనిన చెప్పబడు చున్నది.

౧౪౪ మం॥ త్వంహేతి మంత్రార్థము॥

అవ॥ నీవీలోకమందుండియును, లోకాతీతమైన సేవనులను చేయు చున్నాడవని చెప్పబడు చున్నది.

ప్రతి॥ త్వంహేతి॥ హే ఇంద్ర=ఓ రామచంద్రా! త్వం=హ త్యత్=నీవు ఇతరులకు పరోక్షమైన-కుత్సం-కుత్సుడను ఋషిని, సమర్యే=యమునితో కూడ స్పర్ధకలిగినను, ఆవః=రక్షించితివి, తన్వా=మృతపుత్ర శరీరముగొని వచ్చి, ద్వారి రోచతో విప్రస్యవాక్యం శ్రుత్వా=నీ ద్వారమందుండి రోదనము చేయు తండ్రియగు బ్రాహ్మణుని రోదనమువిని, యమమపి జిత్వా తత్పుత్రో మానీతవానసి=యముని జయించి యాబాలుని బ్రతికించితివి, ఏమిచేసి రక్షించితివన, దాసం=శూద్రుని, శూద్రస్యాయోగ్యేన తపసా శుష్యం=తనకు తగని తపముచే శుష్కించుచున్నవానిని, కువయం=కుత్సితధర్మములో కూడుకొని స్వధర్మము వీడినవానిని, శిక్షన్=లోకమున ధర్మమర్యాదను కాపాడుటకొరకు, ఆర్జునేయాయ=కుత్సునిని బ్రతికించుటకు, వ్యరంధయః=హింసించితివి.

తా॥ ఓ పరమేశ్వరుడగు శ్రీరామచంద్రా! ఇతరులకు ప్రత్యక్షము కాని యముని సాధించి మృతుడైన కుత్సుడను ఋషికుమారుని మరల రక్షించితివి, చచ్చినపుత్రుని శరీరముగొనివచ్చి నీ ద్వారమందు పడవైచి రోదించుచున్న మునిరోదనము విని, తన స్వధర్మమును వీడి పరధర్మమగు

చాసం శూద్రం శూద్రస్యాయోగ్యేన తపసా తుష్యంతం కుయవం కుత్సితేన స్వస్యదోషహేతునా మునిధర్మేణ యుజ్యతే స్వధర్మేణచ సేవయా వియుజ్యత ఇతి కుయవమ్, అస్మై అధ్రునేయాయ అర్జున్యాః పుత్రాయ కుత్సాయ తజ్జీవ నార్థం వ్యరంధయః నితరాం హింసితవా నసి। శిక్షన్ శిక్ష యన్ ధర్మమర్యాదామ్। ౧౮౭॥

అష్టౌ పుత్రాసో అదితేర్యే జాతా
స్తన్వస్పరి। దేవాం ఉపప్రైత్సప్తభిః పరా
మార్తాండ మాస్యత్। ॥౧౮౮॥

ఏవంస్తుత్వా తతో వ్యవశిష్ట మృషి రాహ—అష్టావితి—యథా లక్ష్మణాదయో రామాదనన్యాః ఏవం తద్భార్యాఅపి సీతాతోఽనన్యాః, అత స్తాసాం పుత్రాః అదితేరఖండితాయాః సీతాయాఏవ పుత్రాః, తేచాష్టౌ కుశలవాదయః, తేచాదితేః పృథివ్యా స్తన్వః శరీరస్య పరి ఉపరి జాతాః రాజానఇతి శేషః। రామాదీనాం చతుర్ణామష్టౌ పుత్రా అష్టసు స్థానేషు రాజానో జాతా ఇతి రామాయణాదౌ స్పష్టమ్। సాచ జగన్మాతా దేవాన్ ద్యులోకం సప్తభిః పుత్రైః సహ ఉపప్రైత్ ఉపగతా, తేచ గార్హస్థ్యవంత శ్చత్వారో వర్ణా స్త్రయ ఆశ్రమాశ్చ తాంశ్చ పరా మార్తాండ సూర్యమండలాత్పరస్తాత్ బ్రహ్మలోకే ఆస్యత్ క్షిప్తవతీ ।౧౮౮॥

తపమాచరించు శూద్రుని హింసించి అబాలుని బ్రతికించి తండ్రికిచ్చి లోకమున ధర్మమర్యాదను స్థాపించి యాశూద్రుకు కోరిన మోక్షమిచ్చితివి.

౧౮౭ మం॥ అష్టావితి మంత్రార్థము.

అవ॥ ఈప్రకారము స్తుతించి తదనంతర కృత్యము వర్ణింపబడుచున్నది

ప్రతి॥ అష్టావితి॥ అష్టౌ = (యథా రామలక్ష్మణాదయో రామాదనన్యాః = ఏట్లు రామలక్ష్మణభరతశత్రుఘ్నులు రామునికంటె నన్యులుకారో, ఏవంతద్భార్యాఅపిసీతాతోఽనన్యాః = అట్లె వారి భార్యలగు సీతోర్మిళామాండవీశ్రుతకీర్తులును సీతకంటె నభిన్నలు, అతస్తాసాం పుత్రాః అదితిఖండితాయాః సీతాయాఏవ పుత్రాః = కావుననే వారి నల్వురి పుత్రులెనమండుగురును అదితియను పేరుతో చెప్పబోయెడి సీతకు పుత్రులే, అందువలననే అష్టౌఅనగ = కుశలవాదు లెనిమిదిమంది, అదితేః = సీతాదేవికి, పుత్రాసః = పుత్రుకులో, తే = వారు, అదితేః = భూమియొక్క, తన్వః = శరీరోపరిభాగమందు, రాజానః = రాజులుగ, జాతాః = ఏర్పడిరి. (రామాదులగు నల్వురి పుత్రులును భూభాగమున నెనిమిది పట్టణములందు రాజలుగ నున్నటుల రామాయణాదులందు స్పష్టముగనున్నది, సాచజగన్మాతా = ఆజగన్మాతయగు సీతాదేవి, దేవాన్ = ద్యులోకమును జొచ్చి, సప్తభిః = ఏడుగురు పుత్రులతోడ, ఉపప్రైత్ = వెడలినది, పరామార్తాండం = సూర్యమండలమున కవ్వలనున్న, బ్రహ్మలోకే=బ్రహ్మలోకమునందు, ఆస్యత్ = వారినుంచెను.

తా॥ రామాదులు రాముని కన్యులెట్లుకారో వారి భార్యలగు సీతాదులు సీతకన్యులుగారు. నల్వుర కెనిమిదిమంది పుత్రులుగాన, వారందరు సీతాదేవికి పుత్రులు. వారందరు, భూభాగములకు రాజులైరి. కాని ఆజగన్మాతయగు సీత, భూలోకమునకు రామవంశవృద్ధ్యర్థము. కుశునిమాత్రము వదిలిపెట్టి మిగిలిన నేడ్వురను వెంటపెట్టుకొని ఊర్ధ్వమునకేగి సూర్యమండలమున కవ్వలనున్న బ్రహ్మలోకమున వారలనుంచి తానాత్మయగు శ్రీరా

స_ప్తభిః పుత్రై రదితి రుపప్రై త్పూర్వ్యం
యుగం ప్రజాయై మృత్యవే త్వత్పున
ర్మార్తాండ మాభరత్॥ ॥౧౪౬॥

ఏవం ప్రతికల్పం సీతారామౌ పునఃపునః అవత
రిష్యంతీత్యాహ - పూర్వ్యయుగం యుగ్మే సీతారామాత్మకే
యుగ్మే అదితిఃసీతా। మృత్యవే మృత్యుసంబంధినే ప్రజాయై
మర్త్య సృష్టుం, త్వత్ ఏకం స్వాంశ మాదాయ పున
ర్మార్తాండమ్ ఆభరత్ సృష్ట్వా అప్యాయితవతీ తతో వృష్టి
ద్వారా పునర్భూమౌ ప్రజావృద్ధిం కృతవతీ ఇత్యర్థః॥ ప్రతి
కల్ప మేవంకీత్యా భవదీయావతారో భవిష్యతీతి భావః॥

భూమి ర్భూమి మగా న్మాతా మాతర మప్యగాత్॥
భూయాస్మ పుత్రైః పశుభి ర్యో నో ద్వేష్టి స భిద్యతామ్॥

ము స్థానమగు పరమవైకుంఠమున కేగెను. (అట్లుగా వారలకు సృష్ట్యధికార మొసగి తమతమి మాత్రము ప్రజాపాలన ధర్మప్రవర్తకులు కేవలని తాత్పర్యము.

౧౪౬ మం॥ సప్తభిరితి మంత్రార్థము.

అవ॥ ఇట్లా సీతారాములు మరల మరల ప్రతి కల్పమునందును అవతరించుచుదురని చెప్పబడుచున్నది.

ప్రతి॥ సప్తభిరితి = హేరామ = ఓరామా!) యుగ్మం పూర్వ్యం = పూర్వము, యుగ్మం=యుగ్మే = (మీరిద్దరును) సీతారాములిద్దరును ఒకటే వస్తువుగాన వారిలో-అదితిః = సీతాదేవి, సప్తభిః = ఏడుగురు, (సప్తప్రకృతులను) పుత్రైః = పుత్రులతో. మృత్యవే = మృత్యుసంబంధమైన-ప్రజాయై-ప్రజలను-సృష్టుం=సృజించుకొరకు త్వత్ =నీవలన - ఏకం స్వాంశమాదాయ - ముఖ్యమైన యంశము గ్రహించి, పునః = మరల మార్తాండం = సూర్యమండలమును, ఆరభత్ = సృష్టించి = అప్యాయితవతీ తత్పూర్వమండలముద్వారా మరల భూమండలమున ప్రజావృద్ధిచేసినది; ఇట్లే ప్రతి కల్పమందును నీయవతారము లనేకములు కాగలవని భావము.

తా॥ ఓ శ్రీరామచంద్రా! పూర్వము మీరిద్దరొకటే వస్తువుగాన మీయంశమును గ్రహించి సీత సప్తప్రకృతులను తనపుత్రులతో (అనగ అవ్యక్త మహదహంకార పృధివ్యాపస్తేజోవాయ్వా కాశములను ఏనిమిదింటిలో తా నవ్యక్తాకృతియై తనపుత్రులగు నేడ్గురితో) సృష్ట్యాదిని సూర్యాదులను సృష్టించి తద్వారా ప్రజావృద్ధి చేసినది (ఇట్లే మరల మరల మీర వతరింతురని తా॥

౧౪౭ మం॥ భూమిరితి మంత్రార్థము,

అవ॥ శ్రీరామచంద్రునకు ముందుగ సీతయు లక్ష్మణుడును తమతమ దేహముల స్వాంశములందు లయమొనర్చిరని తెలియఁజేయబడుచున్నది॥

తతః ప్రాగేవ సీతాలక్ష్మణౌ స్వం విగ్రహ ముపసంజహ్రతు రిత్యాహ—భూమిరితి—భూమిః సీతా భూమిమ్ అగాత్ ప్రవివేశ, మాతా భూమే స్తోలయితా శిరసా ధర్తా శేషరూపీ లక్ష్మణః మాతరం స్వప్రకృతి మనంతమ్ అవ్యగాత్ అధిగతః, శ్రీరామోపాసకా వయంచ పుత్రైః పశుభిస్సహ సఙ్గతా భూయాస్మ, యో నో ద్వేష్టి రజకాదిస్సవా మృత్యుర్వా స భిద్యతాం నశ్యతు ॥౧౪౭॥

నావా స క్షోదః ప్రదిశః పృథివ్యాః
స్వస్తిభి రతి దుర్గాణి విశ్వా।
స్వాం ప్రజాం బృహదుక్థో మహిత్వా
వరేష్వధా దావ రేషు। ॥౧౪౮॥

ఉపాధివక్షపాతీ మాయావీ మాయాకృతం సర్వమనుదధాతీత్యాహ—నావానేతి। నావాన నౌకయా యథా క్షోదో మహాసముద్రః లోకాన్ ఆక్రమతే, ఏవం స్వస్తిభిః కల్యాణైః పుష్పకాదిభిః పృథివ్యాః ప్రదిశ ప్రదేశాన్ ఆక్రమ్య స్వాం ప్రజాం విశ్వా సర్వాణి దుర్గాణి సంకటాని అతి పారయిత్వా బృహదుక్థో మహాకర్మా రామఃమహిత్వా

ప్రతి॥ భూరితి॥ భూమిః=సీతాదేవి, భూమిం=భూమిస్వరూపిని, అగాత్= ప్రవేశించెను, మాతా (భూమేస్తోలయితా) శేషరూపీ లక్ష్మణః=భూమిని శిరమున ధరించు శేషుడగు లక్ష్మణుడు! మాతరం (స్వప్రకృతిం) తన యనంతశక్తిస్వరూపిని, అవ్యగాత్=లీనమాయెను. రామోపాసకావయం= రామోపాసకులైన మేము, పుత్రైః=పుత్రులతోడను, పశుభిః=పశువుల తోడను, సంగతాః=కలుసుకొనినవారము, భూయాస్మ=ఉందుము గాక. యః=ఏవడు, నః=మమ్ములను ద్వేష్టి=ద్వేషించునో, (మిమ్ము ద్వేషించిన రజకుడుగాని మృత్యువుగాని వింతకుడుకానియని యర్థము) సః=వాడు, భిద్యతాం=నశించుగాక.”

తా॥ శ్రీరామచంద్రునికంటె ముందుగ సీతాదేవి భూదేవతయం దైక్యమయ్యెను, పిమ్మట శేషాంశజుడగు లక్ష్మణుడును తన యనంతాం శమునం దైక్యమయ్యెను. రామోపాసకులమైన మేము సీతారాముని మహిమలను తలచుచు, పశుపుత్ర ధన ధాన్యాదులతో కూడియుందెదముగాక ఎవడు మమ్ము ద్వేషించుచున్నాడో, (రామద్వేషియగు రజకుడుగాని మృత్యువుగాని యని యర్థము) అట్టివాడు నశించునుగాక!

౧౪౮ మం॥ నావానేతి మంత్రార్థము॥

అవ॥ మాయామానుష విగ్రహుడగు శ్రీరామచంద్రుడు మాయా కృతమగు సర్వప్రపంచమనుసరించుచున్నాడని చెప్పబడుచున్నది.

ప్రతి॥ నావానేతి॥ నావాన=పడవచేత, క్షోదః మహాసముద్రుడు యథా లోకానాక్రమతే = ఎట్లు లోకముల నాక్రమించుచున్నాడో, ఏవం = ఈప్రకారమే, స్వస్తిభిః = మంగళకరములైన, పుష్పకాదిభిః = పుష్పకాదులచేత, పృథివ్యాః = భూమియొక్క, ప్రదిశః = అన్నిదిక్కులను, ఆక్రమ్య = ఆక్రమించి, స్వాంప్రజాం = తన ప్రజలను (విశ్వా, విశ్వాని) సమస్తమైన, దుర్గాణి = సంకటముల దాటించి, బృహదుక్థః = మహాకర్మ కడగు శ్రీరామచంద్రుడు, మహిత్వా = తన మాహాత్మ్యముచే, సంతరియా

స్వమాహాత్మ్యేన సంతతిరూపాం ప్రజామ్ అవరేషు భూలోకేషు జనరూపాం ప్రజాం పరేషు బ్రహ్మలోకేషు య అదధాత్ ॥ ఏతేన పౌరజనపదానాత్మలోకం ప్రాపయన్ మహాకారుణికో రామభద్ర ఏవ శరణీ కరణీయ ఇతి దర్శితమ్ ॥౧౪౨।

లక్ష్మణార్యవరతాం గిరా మిమాం
లక్ష్మణార్యపురుషేణ దర్శితామ్ !
సాంగవేదపదవాక్యమానవి
త్కోఽపి వీక్ష్య సుమతిః ప్రమోదతామ్ ॥ ॥౧॥
దర్శితః సీతయార్థాయం వేదారణ్యే నిరధ్వని । సంతో
విపులయం త్వేనం యాస్కభాష్యానుయాయినః ॥ ౨॥

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణమర్యాదాధురంధర
చతుర్ధరవంశావతంస గోవిందసూరిసూనోః
శ్రీనీలకణ్ఠస్య కృతిః ప్రోద్ధృత వేద
రామాయణవ్యాఖ్యా రహస్య
ప్రకాశికాఖ్యా సమాప్తి
మగమత్.

అవ: అథ విషయాంతరోపన్యాసః క్రియతే—శ్రీరామ ఏవ సర్వోపాధిష్వపి నానానామభి రభిధాయమాణో దృశ్యత ఇతి—తథాహి.

పాం ప్రజాం = తన సంతతిరూపమైన ప్రజలను, అవరేషు=భూలోకమునందుండు (మానవ వానర రాక్షసాదులైన ప్రజలను) పరేషు=బ్రహ్మలోకమునందు, యః = ఏ శ్రీరామచంద్రుడగు పరమాత్మ, అదధాత్ = చేర్చెనో. ఏతేన = పౌరజానపదానాత్మలోకం ప్రాపయన్ మహాకారుణికో శ్రీరామభద్ర ఏవశరణీకరణీయ ఇతిదర్శితమ్॥ అనగ పౌరజానపదులను సైతము తనలోకము చేర్చిన మహాకారుణికుడగు శ్రీరామభద్రుడే శరణీకరణీయుడని భావము.

తా॥ అవినాశియగు మహారుద్రుడు తన శరీరమను నావచే, లోకముల నెట్లాక్రమించుచున్నాడో అట్లే శ్రీరామచంద్రుడును, సుందరకరములైన పుష్పకాది విమానాదులచే భూభాగమంతయు నాక్రమించి "సప్తద్వీపేశ్వరోరామః" అనెడి కీర్తిచే, పరిపాలించి, ప్రజలను కష్టములనుండి కాపాడి మహాకర్మకుడగు శ్రీరామచంద్రుడు తన మహిమచే భూలోకవాసులైన వానర మానవ రాక్షసులగు పౌరజానపదులసైత మాత్మీయమగు బ్రహ్మలోకము చేర్చెను. కాన నట్టి పరమకారుణికుడగు శ్రీరామచంద్రుడే సర్వజనులచేతను సర్వదా శరణముగా జేసికొనదగినవాడని స్పష్టముగ శ్రుతులచే తెలియజేయబడినది.

తా॥ ఈ వేదవాక్యములకు నాబుద్ధి కంతర్యామిగనున్న శ్రీరామచంద్రమూర్తిచే తనపరముగ తోపింపజేయబడిన యర్థమును సాంగవేదములు, వ్యాకరణము, పూర్వమీమాంస, తర్కము, వీటిని దెలిసిన, యొకానొక బుద్ధిమంతుడు చూచి సంతసించును గాక.

తా॥ మార్గములేని వేదమను మహారణ్యమునందు మూల ప్రకృతియగు సీతా మహాదేవిచే, సాక్షాత్తుగ నాకీయర్థము చూపింపబడినది; వేద నిరుక్తకారుడగు యాస్కాచార్యప్రణీత భాష్యానుసారముగ నడుచునట్టి సత్పురుషులీ యర్థమునే విస్తరింప జేయుదురు గాక॥

ఇది

వ్యాకరణ మీమాంసా తర్కశాస్త్రములయొక్క మర్యాద తెలిసినవారిలో గొప్పవాడగునట్టి, చతుర్ధరవంశమున కలంకార భూతుడగు గోవిందపండితుని కుమారుడగు శ్రీ నీలకంఠాచార్య ప్రణీతమగు మంత్రరహస్య ప్రకాశికయను మంత్రరామాయణ వ్యాఖ్యానము ముగిసెను.

బ్రహ్మా దేవానాం పదవీః కవీనా
మృషి ర్విప్రాణాం మహిషో మృగాణాం।
శ్యేనో గృధ్రాణాం స్వధితి ర్వనానాం
సోమః పవిత్ర మత్యేతి రేభన్॥ ౧౪౯

దాశరథాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి
తన్నో రామః ప్రచోదయాత్.

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః.

1. ఏవమేవ శతపథ బ్రాహ్మణే ౧-౮-౧౧-౬ మత్స్యావతార ప్రశంసా,
2. తైత్తరీయా రణ్యకే ౧-౨౩-౩ కూర్మావతార ప్రశంసా।
3. తైత్తరీయ బ్రాహ్మణే ౧-౩-౪-౭ | అపిచ. శతపథ బ్రాహ్మణేచ ౧౪-౧-౨ | వరాహావతార ప్రశంసా.
4. ఋగ్వేదే ౧-౨౨-౧౭-౧౯ వామనావతార ప్రశంసా.
5. ఋగ్వేదే ౧౦ మండలే అథోయద్దారు ప్లవతే॥ ఇత్యాదిషు మన్త్రేషు బుద్ధావతార ప్రశంసాచవర్తతే

తరువాత వితరవిషయోపన్యాసము చేయఁబడుచున్నది. అన్నియుపాధులయందు నానా నామములచే శ్రీరామచంద్రుఁ డొక్కరుఁడే స్తుతింపఁబడుచున్నాడు. అదెట్లనిన.

౧౪౯ మం॥ బ్రహ్మాదేవానా మితిమంత్రార్థము॥

ప్రతి॥ (ఈరామచంద్రుడే) దేవానాం దేవతలలో. బ్రహ్మా=బ్రహ్మగను, కవీనాం = కవులలో, పదవీః = అగస్త్యవ్యాస వాల్మీకులుగను, విప్రాణాం = వైదుకమార్గనిరతులలో, ఋషిః = గోత్రప్రవర్తకుడగు కశ్యపుడుగను, మృగాణాం = మృగములలో, మహిషః = చమరీమృగముగను గృధ్రాణాం = పక్షులలో, శ్యేనః = డేగయను పక్షిగను, వనానాం = వనములకు, (భయంకరచ్ఛేదనరూపమగు) స్వధితిః=పరశువుగను సోమః= సోమలతాత్మకుడై. రేభన్ = మంత్రశబ్దయుక్తుడగుచు, పవిత్రం = గంగ యను పవిత్రజలముకు, (తన పాదరేణువుల పవిత్రము జేసి) పవిత్రతచే నతిక్రమించుచున్నాడు.

దాశరథాయ = దశరథాత్మజుడగు శ్రీరామచంద్రుని, విద్మహే = తెలుసుకొనుచున్నారము, సీతావల్లభాయ = సీతాదేవికి భర్తయగు శ్రీరామచంద్రుని, ధీమహి = ధ్యానించుచున్నారము, తత్ = ఆరామధ్యానమందు, రామః = శ్రీరామమూర్తి, నః =మమ్ములను, ప్రచోదయాత్=ప్రేరేపించుగాక ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః ఆధ్యాత్మిక, అధిభౌతిక, అధిదైవిక తాపత్రయశాంతి మాకుకలుగుగాక.

1 ఇట్లే శతపథబ్రాహ్మణమునందు. ౧. ౮. ౧౧౬. లో మత్స్యావతారప్రశంస గలదు.

2 తైత్తరీయారణ్యకమున ౧. ౨౩. ౩. లో కూర్మావతార ప్రశంస గలదు.

3 తైత్తరీయ బ్రాహ్మణమునందు. ౧. ౩. ౪. ౭. లోను మరియు శతపథబ్రాహ్మణమునందు. ౧౪. ౧-౨. ను వరాహావతార ప్రసక్తిగలదు.

4 ఋగ్వేదమున. ౧. ౨౨. ౧౭. ౧౯. లో వామనావతార ప్రశంస గలదు.

5 ఋగ్వేదమునందు. ౧౦ మండలమున. "అథోయద్దారుప్లవతే" మున్నగు మంత్రములయందు బుద్ధావతారమునుగూర్చి చెప్పబడియున్నది.

ఏవమేవ వేదేషు ప్రదేశాంతరేషు భగవతో నారాయణస్య లీలావతారాః ప్రతిపాదిత ఇతి సుష్ఠు అవగమ్యతే అత్ర రామావతార కృత్యం యథాశక్తి యథా లభ్యం మయా సంపాద్య ప్రకటితమ్॥

రామాయణం వేదార్థ సమ్మతమితి సనత్కుమారం ప్రతి నారద ఏవ ముువాచ ॥ శ్లో॥ రామాయణం మహా కావ్యం సర్వ వేదార్థ సమ్మతం। రామచంద్ర గుణోపేతం సర్వకల్యాణ సిద్ధిదం ॥ ఇతి ॥

తథాచ శ్రీరామః వేదాన్తేషు ప్రతిపాద్యమానాత్మ స్వరూప ఏవేతి ఆత్మబోధనామక గ్రంథే శ్రీమచ్ఛంకర భగవత్పూజ్య పాదై రేవం ప్రతిపాదితం ॥ తథాహి ॥

శ్లో॥ తీర్త్వా మహార్ణవం హత్వా కామక్రోధాది రాక్షసాన్
శాన్తి సీతా సమాయుక్త ఆత్మా రామో విరాజతే॥

ఇతి వేదరామాయణం సోపోద్ఘాతం సంపూర్ణమ్॥

ఇత్థం నివేదయతి

శ్రీరామసేవకః ములుకుట్లోపనామక నృసింహావధానీశర్మా.

సాంగ పరివార చిన్మయ శ్రీరామచంద్రార్పణమస్తు.

ఇట్లే వేదములయందు నాయా ప్రదేశములయందు భగవంతుఁడగు నారాయణమూర్తియొక్క లీలావతారములు ప్రతిపాదింపఁబడియున్నవి. యని తెలియనగును.

అందు రామావతారకృత్యమును యథాశక్తిగ దొరకినంతవరకు సంపాదించి ప్రకటించినాడను.

రామాయణము వేదార్థసమ్మతమని సనత్కుమారునిఁగూర్చి నారదులవారు ఇట్లుచెప్పిరి—. "రామాయణ మహాకావ్యము సర్వవేదార్థ సమ్మతము. అందు శ్రీరామచంద్రుని గుణములు వర్ణింపఁబడియున్నవి. ఈ రామాయణమునుఁ జదువుటచేఁ గల్యాణప్రాప్తియు, గలుగును॥ అని—

శ్రీరాముఁడు వేదాంతములయందుఁ బ్రతిపాదింపఁబడుచున్న ఆత్మస్వరూపమేయని ఆత్మబోధయను గ్రంథమున శ్రీమచ్ఛంకర భగవత్పూజ్యపాదులువారు ఇట్లు చెప్పియున్నారు. "మహాసముద్రమును తరించి కామక్రోధాదులను రాక్షసుల జక్కాడి శాంతియను సీతతోఁగూడి యాత్మారాముఁడు విరాజిల్లు చున్నవాఁడు॥ అని యున్నది.

అని. ఇట్లు వేదరామాయణము సోపోద్ఘాతము సంపూర్ణము—

ఇట్లు నివేదించు శ్రీరామసేవకుడు

ములుకుట్ల నరసింహావధానిశర్మ.

సాంగ సపరివార చిన్మయ శ్రీరామచంద్రార్పణమగుఁగాక॥

ఓం

శ్రీవేదరామాయణే

దుష్టాదుష్ట వివరణపత్రికా

పత్రే	పంక్తౌ	దుష్టః	అదుష్టః
1	7	శతితథా	శతిథా।
4	7	యచ్ఛత్తి	యస్ఫతిస్మృతి।
,,	18	తస్స్యనిషేధో	తస్యనిషేధో
,,	23	మాప్రతి	ప్రతి।
7	21	గుణిచిన	గుణించిన
10	16	త్రఏవ	అతఏవ
15	4	వల్మీకి	వల్మీక
,,	16	కితన	కిచే,తన
16	17	నారధీరయః	నాధరధీరయః
			జాతుజాలమరాః
17	18	,,	,,
18	10	కోనిష	కోవనిష
19	2	నారథీ	నాధరథీ
20	2	కథార	కథార
,,	4	స్నరై	సరై
,,	,,	తథైవా	తథైవా
,,	5	కథార	కథార
,,	,,	౩౨	౩౨౧
,,	10	శతాని	శతా[illegible]
21	2	కథార	కథార
,,	5	,,	,,
22	16	యథా	యథా
29	24	కములు	క్యములు
30	10	తేన	తేన
,,	11	గర్భ	గర్జ

పత్రే	పంక్తౌ	దుష్టః	అదుష్టః
31	2	సౌఖ్యముల	మోక్షముల
,,	14	మషము	మనము
32	7	సాంస్త్రి	సాన్విత్రి
,,	19	స్తస్తైత్ర	స్తస్మిన్నైవై
,,	,,	ఇత్యాదనీ	ఇత్యాదినా
34	1	ఆన్వే	అన్యే
35	2	నిట్లునిరి	నిట్లని
36	20	త్సాగవా	త్సంవా
42	2	తదిద్ధం	తదిత్థం
,,	28	దిసర్వ మేత్వ	సర్వమేతద్వ
43	13	మఘ్యము	మద్యము
,,	22	మధ్యపా	మద్యపా
48	9	మిథిస్య	మిథ్యాస్య
,,	11	ద్యాత్యాని	ద్వాత్యాని
,,	18	ర్యోః పాదే	ర్యోః౨;పాదే
51	5	ఇతి	అను
54	12	శ్రీవృదిభిః	క్షేత్రవృద్ధ్యైః
,,	14	మృగ్థ్య	మృథ్య
55	10	జేర్పిరి	జేర్పితిరి
56	11	బ్రహ్మ	బ్రహ్మ
59	12	తేజస్సుయొక్క నాశనము	పృథివ్యాప స్తేజములే
62	6	కాతవ	కాసే
64	3	మర్ధ్యా	ముక్త్యా
90	7	తను	తనూ
108	13	నిఃశేష	నిశ్శేష
110	4	వాజ్ఞ్మ	వాజ్మ
112	21	దేష్ట	దేష్ట్రు
117	17	యోగమును	యోగము

పత్రే	పంక్తౌ	దుష్టః	అదుష్టః
119	10	స్వమాః	స్వమాః
122	13	పునానస్య	పునానస్య
124	5	లోట్ హిస్వా	లోటో హిస్వౌ వాదతధ్వమోః
125	24	సవలో	సవలో
127	28	నక్షేత్రః	నక్షం స్త్రః
130	2	మఖ్యం	ముఖ్యం
,,	5	చాసి	చాస్తి
,,	17	ఖ్యాయాస్యం	ఖ్యాస్యం
131	14	రించన	రించిన
133	20	పతయత్	పతయక్
134	12	రామే	రామ
136	13	సైర్యభి	తైర్ద్యభి
,,	,,	తిష్ఠను	తిష్ఠన్ను
139	23	భక్షించి	భక్షించి
143	24	రేండవ	రెండవ
144	16	మాత్రు	మాతృ
146	13	సుతీయ	తృతీయ
147	17	,,	,,
149	8	అనధి	అనభి
150	8	భావ్వ	భావ్య
154	8	సిద్య	సిద్ధ్య
,,	13	వాదా	వాద
,,	16	తనుఛిన్నో	తనుచ్ఛిన్నో
167	20	మంయు	మంతయు
176	3	గైశ్యరైః	గైశ్వర్యైః
186	1	మాధిర్భూతాం	మావిర్భూతాం
188	2	ఘుర్మః	ధర్మః

పత్రే	పంక్తౌ	దుష్టః	అదుష్టః
,,	16	ప్వీయం	స్వీయం
189	11	వథవేళ	వధమున
190	10	మస్పై	మస్పై
192	13	శ్రధా	శ్రద్ధా
194	2	దేవాః	దేవైః
196	9	బద్ధం	బన్ధం
198	11	న్వితర	రితర
203	20	వర్ణని	వర్ణని
211	12	ఇరుసు	టిరుసు
216	12	క్రతు స్తమ్	క్రతు స్తమ్
218	8	ఖేతవ్యం	క్ఫేత్తవ్యం
221	1	జూడుము	జూడకుము
,,	12	యుండును	యుండుము
,,	22	రక్షిపిని	రక్షనుని
235	2	కోసము	కొఱకు
,,	13	,,	,,
243	5	నన్వయింప	యన్వయింప
246	2	మేదకుక్ర	మేదక్కుక్ర
249	4	నంర్ధాన	నంతర్ధాన
250	8	త్యశాక్యమ్య	త్వశాక్యమ్య
254	9	ఆహ్వానం	ఆహ్వానం
255	5	రెయుండు	రెయుక్కుండు
263	16	వావాది	వాదాది
265	15	మంకనకు	మంతునకు
266	18	దస్వేషకో	దనాస్వేషకో
267	18	వాగ్గేవ	వాగ్ధేవ
271	23	శాంకతి	శాంతికి
276	2	బ్రహ్మచర్య	బ్రహ్మచర్యం

పత్రే	పంక్తౌ	దుష్టః	అదుష్టః
284	9	జాతభి	జాత్యభి
,,	20	రిత్యర్థః	దిత్యర్థః
291	15	బడివైచి	బడవైచి
304	3	దివిః	దివః
313	19	భయటి	భయపెట్టి
329	4	డీలీతిగ-	డీకితిగ।
330	2	విప్రధిష్ఠ	మిత్రం ప్రధిష్ఠ
331	1	విష్ణుకుభద	విష్ణుభక్తుడ
334	4	నగాదీని	ప్రగాదీని।
336	7	ప్రేమ్లా	ప్రేమ్ణా
337	19	యజమానిని	యజమానుని
339	2	కాద్య్వ	కార్య్వ
,,	16	శ్రయతుం	శ్రయితుం
341	18	వదము	పదము
,,	23	అత్యతి	అత్యేతి.
344	6	అఇష్టా	అజ్ఞష్టా
347	14	జయించివి	జయించితివి
,,	25	ప్రతశరీరము	ప్రతిశరీరము
351	6	కనబడు	కనబడ
353	25	బడినది	బడినవి
355	9	చ్చిరతః	ర్చరతః
,,	11	ఋణవా	ఋణావా
358	14	దీస్వ	దీప్న
359	1	మగ్గితార	మర్దితార
,,	7	ఏవ......అ్లై	ఏన......అష్ట్లే
360	3	కీదృశాఃప్రతిజిగీష	కీదృశాః-ప్రతి
		వేసె	దీప్న-ప్రతిజిగీష
361	1	కనిష్ట	కనిష్ఠ

పత్రే	పంక్తౌ	దుష్టః	అదుష్టః
361	8	ప్రతిదీపే	ప్రతిదీప్నే
,,	7	దప్నే	దీప్నే
,,	24	తంద్రీ×ృహ	తంద్రిగృహ
363	10	తదుప్రభర్వ్యం	ప్రభర్వ్యం
,,	22	మరొకన్య	మరొకకన్య
368	2	రామేణరామేణ	రామేణ
369	22	నీతోపతికూడ	నీపతితో కూడ
,,	23	చింతాకుర్వి	చింతాంకుర్వి
,,	24	కనువర్త	కనుకవర్త
370	3	గతిష్ఠ॥	గతిష్ఠ॥ ౧౨౫॥
371	15	అకృణ్యతీః	అకృణ్వతీః।
,,	23	రుష్ణుక	రుషునకు
,,	24	తేనటుల	లేనటుల
,,	25	పైచినట్లు	వై చినట్లు
372	18	పూతనా	పృతనా
373	25	పురుం	ఉరుం
374	9	ధూర్ధీవకృ	దూర్ధీవకృ
375	15	కేతుపుల	కేతువుల
379	2	శమారులు	శమాదులు
,,	16	బిందువర్తులా	బిందువద్వర్తులా
,,	23	బాహ్యసర్ప	బాహ్యసగలసర్వ
381	26	హాత్రియుగు	హాత్రయుగు
382	7	చిహ్నారితి	చిహ్నైరితి
,,	8	విష్ణన్న	వితిష్ఠన్న
,,	11	దృష్టః	దృష్టః
383	11	తిష్ఠ	తిష్ఠ
,,	12	శ్రద్ధ,	శ్రద్ధచే

పత్రే	పంక్తౌ	దుష్టః	అదుష్టః
387	23	లైవ	లైన
,,	25	భజేన	జపేన
390	2	ప్రిముఖం	ప్రియముఖం
,,	7	హారాకాశే	హాగ్రాకాశే
391	15	సర్వేరః	సర్వేశ్వరః।
,,	24	యస్త్వత్ర	యస్త్వత్ర
393	2	దేవత్	పదేత్
394	2	వాచికాత్	వాపకాత్
,,	3	వాచీ	వాచి
395	5	వ్యష్టిలో	వ్యష్టిలో
3,7	21	నీప్సిత	నీప్సిత
415	16	మవిజతాన్వ	మపిజపితాన్వ
418	5	రిప్యంతీతాన్య	రిప్యతఇతీతాన్య
418	6	బంధినై	బంధినై
,,	9	పతీఇత్యర్థః	పతీత్యర్థః
,,	12	పుత్రేః	పుత్రైః
,,	,,	భిద్యతాం	భిద్యతాం॥ ౧౪౩॥
420	15	ప్రదిశ	ప్రదిశః
421	4	అవ్యగాత్	అవ్యగాత్
422	19	రభిష్టాయ	రభిష్టాయ
426	1	భగతో	భగవతో
,,	2	ప్రతిపాదిత	ప్రదిపాదితా
,,	5	సమ్మతమతి	సమ్మతమితి

———

ఓమ్.

శ్రీరామ శ్శరణం మమ

చతుర్వింశత్యార్ష రామాయణ సారభూతమగు

శ్రీరామాయణ సారోద్ధారము

ఉత్తర కాండము

ప్రథమ భాగము

ఆంధ్ర తాత్పర్య సహితము

ఈ గ్రంథ గ్రథనకర్తా

పౌరాణిక విశారద, రామాయణ సుధాసాగర, అభినవ వాల్మీకి,
విమర్శకాగ్రేసర, బాలసరస్వతీ - ఇత్యాది బిరుదాంకితులును,
శ్రీ కాశీపండితులగు
ములుకుట్ల నరసింహావధానీ శర్మా పాకయాజీగారు,
"రామాయణశాస్త్రీ" యని పిలువబడువారు
చిత్రకూటాశ్రమం,
కృష్ణలంక, విజయవాడ-2.

కాపీరైటు రిజిష్టర్డు]　　[సర్వహక్కులు గ్రంథకర్తవి.

శ్రీర్భూయాత్

శ్రీరామ శ్శరణం మమ.

శ్రీ రామాయణ సారోద్ధారే ఉత్తర కాండే

ప్రథమ స్సర్గః

జయతి రఘువంశ తిలకః కౌసల్యా హృదయానందనో రామః,
దశవదన నిధనకారీ దాశరథిః పుండరీకాక్షః॥ 1

పుణ్యం పాపహరం సదాశివకరం విజ్ఞానభక్తిప్రదం
మాయామోహ భయాపహం సువిమలం ప్రేమాంబుపూరం
శుభం, శ్రీ రామాయణ సారసంగ్రహ మిదం భక్త్యావ
గాహంతి యే, తే సంసారపతంగ ఘోరకిరణైః దగ్ధా
భవేయు శ్శనైః। 2

శ్రీదేవ్యువాచ :-

అథ రామః కిమకరోత్ కౌసల్యానందవర్ధనః,
హత్వా మృధే రావణాదీన్ రాక్షసాన్ భీమవిక్రమః॥ 3

అభిషిక్త స్స్వయోధ్యాయాం సీతయా సహ రాఘవః,
మాయామానుషతాం ప్రాప్య కతివర్షాణి భూతలే। 4

స్థితవాన్ లీలయా దేవః పరమాత్మా సనాతనః, 4½
అత్యజన్మానుషం లోకం కథమంతే రఘూద్వహః। 5
ఏతదాఖ్యాహి భగవన్ శ్రద్ధయా మమ ప్రభో। [illegible]

శ్రీర్భూయాత్

శ్రీరామ శ్శరణం మమ

శ్రీ రామాయణ సారోద్ధారమునందు ఉత్తర కాండమున

మొదటి సర్గము

1 శ్రీ రఘుమహారాజ వంశమునకు అలంకారభూతుండును, కౌసల్యా దేవి హృదయమున కానంద మొదవించువాడును, పదితలలు గల రావణుని బరిమార్చిన మేటివీరుండును తెల్లదామరలబోలిన కన్నుదోయి గల శ్రీరామచంద్రుడు సర్వోత్కృష్టుండై వెలయుగాత.

2 పుణ్యప్రదంబును, పాపముల బోకార్చునదియును, ఎల్లప్పుడు మంగళమును గలిగించునదియు, భక్తి విజ్ఞానముల నిచ్చునదియు, మాయామోహ భయంబులను బోగొట్టునదియు, మిక్కిలి నిర్మలమయినదియు, పూర్ణంబును, శుభంబు నగు నీ చతుర్వింశత్యర్ష శ్రీరామాయణ సారోద్ధారము నెవ్వరలు భక్తితో జదువుచున్నారో యట్టివారికి సంసారమను సూర్యుని కిరణసంతాపము కలుగనేరదు.

పార్వతీదేవి యడుగుచున్నది.

3-4-4½ శ్రీరాముని పట్టాభిషేకానంతరము శ్రీరాముడు యుద్ధమునందు రావణుడు మున్నగు దుష్టరాక్షసులను సంహరించి యయోధ్యానగరమున సీతాదేవితోడ బట్టాభిషిక్తుండయి యటుపిమ్మట నేమి చేసెను ? పరమాత్ముడును సనాతనుడు నగు నద్దేవకీపుండగు శ్రీరామచంద్రుడు మాయామానుషభావంబు నొందినవాడయి, లీలమెయి నన్నెన్ని సంవత్సరములు భూలోకంబున నుండెను ?

5-5½ రఘుప్రవరుండగు నా శ్రీరామచంద్రు డీ భూలోకము నెటుల విడిచెను ? భగవంతుడా ! స్వామీ ! శ్రద్ధగలదాన నగు నాకీ విషయమును జెప్పుము.

కథాపీయూష మాస్వాద్య తృష్ణామేవ వర్ధతే।
రామచంద్రస్య భగవాన్ బ్రూహి విస్తరశః కథామ్, 6 6½

శ్రీ మహాదేవ ఉవాచ

(1) అభిషిక్తేతు కాకుత్స్థే ధర్మేణ విదితాత్మని॥ 7
వ్యతీతా సా నిశా పూర్వా పౌరాణాం హర్షవర్ధనీ,
తస్యాం రజన్యాం వ్యుష్టాయాం ప్రాత ర్నృపతిబోధకాః॥ 8
(2) వందినో మాగధా స్సూతా నర్తక్యశ్చ నటాదయః,
వాదయిత్వాథ వాద్యాని శయ్యా శాలా బహిస్థితాః॥ 9
ఉద్బోధనార్థం సంప్రాప్తా ననృతు శ్చాప్సరోగణాః,
జగు ర్మంగళగీతాని స్తోత్రాణి వివిధానిచ। 10
ప్రాభాతికీః స్తుతీః ప్రోచుః కలకంఠై ర్మనోహరైః, 10½
(3) తే రక్తకంఠిన స్సర్వే కిన్నరా ఇవ శిక్షితాః॥ 11
వం దినః పర్యుపా తిష్ఠన్ సౌమ్యా నృపతి వేశ్మని, 11½
* తుష్టువు ర్నృపతిం సుప్తం యథావత్సం ప్రహర్షిణః॥ 12

---

* తుష్టువు రిత్యత్ర అస్మృతోత్తర కాండే 6 సర్గే.
దేవాన్ప్రతి బ్రహ్మణో వచనం.
శ్లో॥ గానయోగేన యో నిత్యం పూజయంతి జనార్దనం
తానానయత భద్రంవో యది దేవత్వ మిచ్ఛథ॥ ఇతి.
పున స్తత్రైవ 6 సర్గే,
శ్లో॥ తతో నారాయణో దేవః ప్రోక్తవా న్నారదం మునిం, నాహం
(1) వాల్మీకిరా. 32 స.
(2) ఆనంద రా. విలాస కాం. 4 స. (3) వాల్మీకి రా. 32 స.

6-6½ ఓ భగవంతుడా! శ్రీసీతారామ కథాసుధారసమును గ్రోలం గ్రోల నాకు దప్పి యధికమగు చున్నయది. కావున నీ శ్రీరాముని కథను విపులముగా జెప్పుడు.

పరమేశ్వరుడు పార్వతీదేవితో నిట్లు జెప్పుచున్నాడు.

7-8 ధర్మాత్ముడగు శ్రీరామచంద్రుడు పట్టాభిషిక్తుడుకాగా నా యయోధ్యావాసు లెల్లర కానందమును గలిగించు (1)నరాత్రిగడచిపోయెను ఆ రాత్రి యంతిమభాగమున ప్రాతఃకాలమునందు శ్రీరాముని మేల్కొల్పువారలగు-

9-10-10½ వందులు, మాగధులు, సూతులు, నాట్యము చేయు వనితలు, నటకులు మున్నగువారలు శయ్యాగారమునకు వెలుపల నిలచినవారలై నానావిధ వాద్యములను మ్రోయించిరి. శ్రీరాముని మేల్కొల్పుటకై వచ్చియున్న యచ్చరలేమలు నాట్యము చేసిరి. మరియు ప్రాభాతికములగు స్తోత్రములను మనోహరములును, మధురములు నగు తమ కంఠములచే నెఱగెత్తి గానము చేసిరి.

11-11½ మంచి స్వభావము గలవారలును, కిన్నరులవలె గానవిద్య నేర్చినవారలును, ఇంపయిన కంఠము గలవారలు నగు నా స్తుతి పాఠకులు రాజగృహమునకు వచ్చి చేరిరి.

* 12 అంత నా స్తోత్ర పాఠకు లెల్లరు మిక్కిలి సంతోషించినవారై నిద్రపోవుచున్న బిడ్డను మేల్కొల్పునట్లు శ్రీరామచంద్రుని స్తోత్రము చేసిరి.

---

* "తుష్టువు ర్నృపతిం అను శ్లోకమున నస్మృతోత్తరకాండమునందు దేవతలను గూర్చి బ్రహ్మవచనము- ఎవ్వరలు గానయోగముచే జనార్దను నెల్లపుడు సేవించుచున్నారో యట్టివారను ఇచ్చటకు గొనితెండు. మీరు మీ దేవత్వమును గోరినయెడ నట్టి కార్యమును జేసి క్షేమమును బడయగలరు.

జాగర్తి సర్వం స్వపితి త్వయి సుప్తే నరాధిప,
నత్వాం జహాతి కీర్తిశ్చ లక్ష్మీశ్చ పురుషర్షభ। 13

(1)విఘ్నేశ్వర స్సకలవిఘ్న వినాశదక్షో
దక్షాత్మజా భగవతీచ సరస్వతీచ,
దృప్తాష్టభైరవగణా నవ దివ్యదుర్గా
దేవా స్సురాస్తు నృపతే తవ సుప్రభాతం। 14

భానుశ్శశీ కుజబుధౌ గురుశుక్రమందా
రాహుస్సకేతు రదితి ర్దితి రాదితేయాః,
శక్రాదయః కమలభూః పురుషోత్తమేంద్ర
గౌరీధవో విదధతాం తవ సుప్రభాతం। 15

దానేన తపసా నేజ్యయానాపి తీర్థతః। సంతుష్యామి ద్విజశ్రేష్ఠ యథానామ్నాం ప్రకీర్తనాత్ । గానేన నామగుణయో ర్మనసా సాయుజ్య మాప్నుయాత్। ఇతిచ. 2 సర్గే. న కుంఠితేన గూఢేన నిత్యం ప్రావరణాదిభిః । హస్తవిక్షేపభావేన వ్యాదితాస్యేన చైవహి । నిర్యాతజిహ్వాయోగేన నగేయాచ కథంచన । నైకహస్తేన తస్యేత తాళసంఘట్టనం మునే । క్షుధార్తేన భయార్తేన తృష్ణార్తేన తథైవచ । గానయోగో న కర్తవ్యో నాంధకారే కథంచన॥ ఇత్యస్తి.

---

(1) ఆనందరా. విలాసకాండే 4 స.

13 ఓ శ్రీరామచంద్రా ! నీవు నిదురించుచుండ లోకము లన్నియు నిదురించుచున్నవి. ఓ పురుషపుంగవా ! లక్ష్మియు, కీర్తియు నిన్నెల్లప్పుడు విడువక యాశ్రయించియున్నవి.

14 ఓ రామా ! సకల విఘ్నములను బోగొట్టుటయందు సమర్థుడగు విఘ్నేశ్వరుండును, షడ్గుణైశ్వర్య సంపన్నురాలగు దక్షుని కుమార్తెయగు పార్వతీదేవియు, సరస్వతియు, గర్వముగల యెనమండుగురు భైరవులును, నవదివ్య దుర్గయు, దేవతలును నీకు సుప్రభాతము లిత్తురుగాత !

15 సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శని, రాహువు, కేతువు, అదితియు, దితియు, ఇంద్రాది దేవతలు, బ్రహ్మ, పుండరీకాక్షుడు, గౌరీనాథుడగు శంకరుడు నీకు సుప్రభాతమును కలిగింతురుగాక.

మరియు నచ్చటనే యారవసర్గమునందు -

“పిమ్మట దేవదేవుండగు నారాయణమూర్తి మునిపుంగవుడగు నారదమునిని గూర్చి యిట్లు చెప్పెను. ఓ బ్రాహ్మణోత్తముడా ! నామసంకీర్తనముచే నే నెట్లు సంతసించెదనో యట్లు దానము చేతను తపంబుచేతను, యాగము చేతను తీర్థయాత్రల వలన చేతను సంతసించువాడను కాను. గానముచేతను, నామసంకీర్తనము చేతను సాయుజ్యమును బడయగలరు” అని యున్నది. 2 వ సర్గయందు కుంఠితముగను, గూఢముగను ప్రావరణాదులను ధరించియు గానము చేయరాదు.

హస్తవిక్షేపములతోడను, వ్యాదితాస్యముచేతను, నిర్గతజిహ్వాయోగముచేతను గానము చేయుంజనదు. ఓ మునీంద్రా ! ఒక చేతితో తాళము వేయరాదు. ఆకలిగొన్నవారలు, భయభ్రాంతులు దప్పిగొన్నవారలును గానముచేయరాదు ఎటువంటియును చీకటియందు మాత్రము హరినామసంకీర్తనము చేయరాదు” అని యున్నది.

పృథ్వీజలం జ్వలనమారుత పుష్కరాణి
సప్తాద్రయోపి భువనాని చతుర్దశైవ,
శైలావనాని సరితః పరితః పవిత్రా
గంగాదయో విదధతాం తవ సుప్రభాతం॥ 16

దిక్చక్రమేత దఖిలం ద్విరదాదికశ్చ
నాగాసువర్ణ భుజగా నగవీరుధశ్చ,
పుణ్యాని దేవసదనాని బిలాని దివ్యా
శైచవ్యాహతం విదధతాం తవ సుప్రభాతం॥ 17

వేదాష్షడంగ సహితాః స్మృతయః పురాణం
కావ్యస్సదాగమపథో మునయోపి దివ్యాః,
వ్యాసాదయః పరమకారుణికో ఋషీణాం
గోత్రాణివై విదధతాం తవ సుప్రభాతమ్॥ 18

ప్రాతస్స్మరామ రఘునాథ ముఖారవిందం
మందస్మితం మధురభాషి విశాలఫాలం,
కర్ణావలంబిచల కుండల శోభిగండం
కర్ణాంతదీర్ఘ నయనం నయనాభిరామం॥ 19

ప్రాతశ్శ్రయే శ్రుతినుతం రఘునాథమూర్తిం
నీలాంబుజోత్పలసితేతర రత్ననీలాం,
ఆముక్తమౌక్తిక విశేష విభూషణాఢ్యాం,
ధ్యేయాం సమస్తమునినిర్మల మృత్యుహంత్రీం॥ 20

16 భూమియు, జలము, తేజస్సు, వాయువు, ఆకాశము, ఏడు కులపర్వతములు, పదునాలుగు లోకములు, పర్వతములు, వనములు, గంగ. మొదలగు పవిత్రములయిన నదులను మీకు సుప్రభాతము నొసగుదురుగాత.

17 ఈ సమస్తమయిన దిఙ్మండలమును, దిగ్గజములును, దిక్కులను, నాగులను, గరుత్మంతుడును, సర్పములను, పర్వతములను, తీవియలను, పుణ్యవంతములయిన దేవాలయములను, దివ్యములయిన బిలములను నీకు సుప్రభాతమును జేయుదురు గాత.

18 శిక్ష, వ్యాకరణము, ఛందో, నిరుక్త, జ్యోతిష, కల్పము లను షడంగములతో కూడిన ఋగ్యజుస్సామాధర్వణము లను నాలుగు వేదములును, మన్వాది స్మృతులను, పురాణములను, వేదమార్గములను బోధించు కావ్యములును, ఋషులలో పరమ దయామయులగు వ్యాసాది దివ్యమునులును, పర్వతములును మీకు సుప్రభాతమును గలుగజేయుదురుగాత.

19 లేనవ్వులయునదియు, మధురభాషణములు గలదియు, విశాలమైన నొసలు గలదియు, కర్ణములవరకు వ్రేలాడుచుండు కుండలములచే బ్రకాశించు గండస్థలములు గలదియు, కర్ణముల వరకు వ్యాపించి విశాలములయిన నేత్రములచే నొప్పారు శ్రీరామచంద్రుని ముఖకమలమును ప్రాతఃకాలమున స్మరించుచున్నారము.

20 వేదములయందు బ్రతిపాదింపబడినదియును, నల్లకలువలవలె, ఇంద్రనీలమణులవలె నల్లనయినదియు మౌక్తికాభరణములను ధరించినదియు, ధ్యానింపదగినదియు, సమస్తమునుల యొక్క మృత్యువును బోగొట్టునదియు నగు శ్రీరామచంద్రుని మూర్తిని (స్వరూపమును) ప్రాతఃకాలమునందే స్మరించుచున్నాను.

ఇతి వందిజనై స్సూతై స్తోత్రై ర్గీతాదిభి స్స్తుతః,
సుప్రబుద్ధో బభూవాథ రామచంద్ర స్స సీతయా॥ 21
అదౌ ప్రబుద్ధా సా సీతా పశ్చాద్బుద్ధో రఘూత్తమః. 21½

[1]సతద్విహాయ శయనం పాండురం ప్రచ్ఛదాస్తృతం। 22
ఉత్తస్థౌ నాగశయనా ద్ధరి ర్నారాయణో యథా, 22½

[2]తతో ధ్యాత్వా శివం దేవం గురుం దశరథం సురాన్। 23

పుణ్యతీర్థాని మాతౄశ్చ దేవతాయతనానిచ ।
చింతామణిం కామధేనుం చింతయామాస చేతసి॥ 24
నదాం శ్చైవ నదీః పుణ్యా స్తత స్సీతాం దదర్శ సః। 24½

ప్రణమంతీం సముత్థాప్య ధృత్వా సీత కరం విభుః॥ 25

విశ్రాంతిభవనే స్థిత్వా స్వాత్మన్యేవ మహామతిః ।
[3]ఆవశ్యకంతు సంస్మృత్య కృత్వా శౌచవిధిం క్రమాత్। 26
దంతశుద్ధిం చకారాథ రామచంద్ర స్సవిస్తరం। 26½

---

1. వాల్మీకి రా. 32 స.
2. ఆనందరా. రాజ్యకాండే 19 స.
3. ఆనందరా. విలాసకాం. 4. స.

21 అని యీ విధముగా వందిజనులచేతను సూతులచే నానావిధ స్తుతిపాఠములచే స్తోత్రము చేయబడినవాడై గీతాదులచేతను స్తుతియింపబడినవాడై శ్రీరామచంద్రుడు సీతతోడ నిద్రనుంచి మేల్కొనెను. కాని-

21½ మొదట సీతాదేవి మేల్కొనెను. పిదప రఘువంశోత్తము డగు శ్రీరామచంద్రుడు మేల్కొంచెను.

22½ శ్రీమహావిష్ణువు నాగశయనమునుండి లేచునట్లుల శ్రీరామచంద్రుడు తెల్లని వస్త్రముచే బరువబడియున్న నా శయనస్థలమును వీడి పైకి లేచెను.

23-24-24½ పిమ్మట శ్రీరామచంద్రుడు తన యిష్టదైవతమగు శివుని, తండ్రియైన దశరథమహారాజును, దేవతలను, పుణ్యతీర్థములను, తన తల్లులను, దేవతాయతనములను, చింతామణిని, కామధేనువును మనమున దలంచెను. అట్లే పశ్చిమ సముద్రగాములగు పుణ్యనదములను, తూర్పుసముద్రగామినులగు నదులను స్మరియించెను. పిమ్మట నలంకరింపబడిన సీతాదేవిని జూచెను.

25-26-26½ లోకనాథుండగు శ్రీరామచంద్రుడు తన్ను నమస్కరించుచున్న సీతను చేయి పట్టుకొని లేవనెత్తి విశ్రాంతిభవనమున కూర్చుండి తనమనస్సునందే ఆవశ్యకములగు కార్యములను స్మరియించి క్రమముగా శౌచవిధానమునంతయు జేసి సవిస్తరముగా దంతధావనము జేసికొనెను.

(1) కృతోదకశ్శుచి ర్భూత్వా కాలేహుతహుతాశనః॥ 27
ప్రాతస్సంధ్యాం తతఃకృత్వా బ్రహ్మయజ్ఞం విధాయచ॥ 27½
హుత్వా హోమం విధానేన శివం సంపూజ్య సాదరం॥ 28
2* భస్మావకుంఠితో రామో లసత్ఫాలోర్ధ్వపుండ్రకః।
శ్రీరంగశాయినం దేవం సమ్య గర్చయితుం ముదా॥ 29
3 దేవాగారం జగామాశు పుణ్యమిక్ష్వాకు సేవితం। 29½

2* వ్యా॥ భస్మావకుంఠిత ఇతి. అత్రత్య భస్మావధారణస్యావశ్యకత్వేన భస్మజాబాల, బృహజ్జాబాల, జాబాలి, కాలాగ్నిరుద్ర, భస్మోపనిషత్తైత్తిరీయాది బహుశ్రుతయశ్చ. తదుపబృంహకత్వేన పరశ్శత వచసజాలస్య స్మృతిషు పురాణేషుచ ప్రమాణతరత్వేన ప్రతిపాదనం దృశ్యతే॥ వాసుదేవోపనిషది శ్రు॥ గోపీ చందనాభావే తులసీమూలమృత్తికాం। ముముక్షుర్ధారయే న్నిత్య మపరోక్షాత్మ సిద్ధయే॥ ఇత్యారభ్య- అథ రాత్రా వగ్నిహోత్రభస్మనాఽగ్నేర్భసితమిదం। విష్ణు స్త్రీణిపదేతి మంత్రై ర్వైష్ణవగాయత్ర్యా ప్రణవేనోద్ధూళనం కుర్యాత్. ఇత్యంతేన ప్రతిపాదితః అతఃగోపీ చందనేన తదభావే తులసీమృత్తికయాచ వైదికాః అచ్ఛిద్రోర్ధ్వపుండ్రం ధృత్వా రాత్రావగ్నిహోత్ర

1. వాల్మీకిరా. 32 స.
2. ఉమా సంహిత 12 అ.
3. వాల్మీకిరా. 32 స॥

27-28-29-29½ పిమ్మట శ్రీరామచంద్రుడు స్నానము చేసి శుచియై తగిన కాలమున నగ్నుల వ్రేలయించి ప్రాతస్సంధ్య నుపాసించి బ్రహ్మయజ్ఞమును పూర్తిచేసి యథావిధిగా హోమము చేసి మిక్కిలి యాదరముగా శివపూజ లొనర్చి ముఖమున నూర్ధ్వపుండ్రమును భస్మమును ధరించి శ్రీరంగశాయియగు తన కులదైవతమును సేవింప మిక్కిలి ప్రీతితో ఇక్ష్వాకు సేవితమగు నా శ్రీరంగనాథ దేవాగారమును ప్రవేశించెను.

"భస్మావకుంఠిత" అను శ్లోకవ్యాఖ్యానము.

ఇచ్చోట నున్న భస్మధారణ మత్యావశ్యకమని భస్మజాబాల బృహజ్జాబాల, జాబాలి, కాలాగ్నిరుద్ర, భస్మోపనిషత్ తైత్తిరీయాద్యనేకశ్రుతులును తదుపబృంహకములుగా పురాణములయందు ప్రతిపాదింపబడి యున్నవి. వాసుదేవోపనిషత్తునందును "మోక్షమును గోరువాడు గోపీచందనము లేనియెడల తులసీమూలమృత్తికను అపరోక్షాత్మసిద్ధికై ధరింపవలయును" అని యారంభించి "పిమ్మట రాత్రియం దగ్నిహోత్రభస్మము చేతను "విష్ణుస్త్రీణి పదా" అను మంత్రము చేతను విష్ణుగాయత్రి చేతను, ప్రణవము చేతను శరీరమునందంతట బూయవలయును" అనునంత మాత్రమే ప్రతిపాదింపబడియున్నది, కావున గోపీచందనము చేతను అయ్యది లభింపనిచో తులసీమృత్తిక చేతను వైదికులు అచ్ఛిద్రోర్ధ్వపుండ్రమును ధరియించి రాత్రియం దగ్నిహోత్ర భస్మ

1 ఏతస్మిన్నంతరే సీతా స్నాత్వా దేవీం ప్రపూజ్య చ। 30
దేవానగ్నీన్ ద్విజాన్నత్వా శ్వశ్రూన్నత్వా యథాక్రమం। 30½
తతోఽపి త్వా రామచంద్రం తత్పార్శ్వే యత్నతస్స్థితా 31
తత్ర దేవాన్పితౄన్విప్రాన్ సర్చితా సా యథావిధి। 31½
అథ రామో వసిష్ఠస్య ముఖాత్పౌరాణికీం కథాం॥ 32
సమ్యక్ శ్రుత్వైక చిత్తేన పూజయామాస తం గురుం। 32½
యోగనిష్ఠాన్ తపోనిష్ఠాన్ విప్రాన్ జ్యోతిర్విదాస్తదా॥ 33
మీమాంసకాం స్తార్కికాంశ్చ మంత్రశాస్త్ర విశారదాన్। 33½
పూజయామాస శ్రీరామస్సీతయా ప్రణనామ తాన్॥ 34

భస్మనా భస్మోద్ధూళనం కార్యమితి ప్రతిపాదితం భవతి. దివా చ. ఊర్ధ్వపుండ్రసహిత భస్మత్రిపుండ్రం ధృత్వా. ఆర్ద్ర భస్మనా త్రిపుండ్రం ధార్యమితి ఉపర్యుక్తోపనిషదః ప్రతిపాదితాః॥ అస్యోపబృంహణతయా పద్మపురాణే॥

శ్లో॥ ఊర్ధ్వపుండ్రం మృదా పూర్వ్య మనుషాయ సమాచరేత్। అగ్నిహోత్ర సముద్భూత భస్మనాపి త్రిపుండ్రమిత్యాదినా ప్రతిపాదితః। ఏతేన శ్రీరామచంద్రః ఊర్ధ్వపుండ్రం ధృత్వా భస్మధారణమపి కృతవానిత్యేవ జ్ఞాయతే।

పద్మపురాణే 4 పాతాళఖండే 113 అధ్యాయేఽపి శ్రీమద్రామాయణ కథాస్తి. తత్ర శ్రీరామః ఆరణ్య

(1) ఆనందరా. విలాసకాం 4 స॥

30-31-3½-32½ ఇంతలో స్నానముచేసి సీతాదేవియు దేవీపూజన మొనరించి దేవతలకును, అగ్నులకును బ్రాహ్మణులకును నమస్కరించి తన యత్తగారలకు నమస్కరించి శ్రీరామచంద్రునికి మ్రొక్కి యాతని పార్శ్వమున ప్రయత్నమున నుండి యచ్చటి దేవతలను పితరులను యథావిధిగా నర్చించెను. అంత శ్రీరామచంద్రుడు వసిష్ఠమునిచే పిమ్మట పౌరాణికకథను శ్రద్ధగా విని యా గురువును పూజించెను.

33-34 యోగనిష్ఠులను, తపోనిష్ఠులను జ్యోతిశ్శాస్త్ర పారంగతులయిన విప్రులను మీమాంసకులను, తర్కశాస్త్ర పండితులను, మంత్రశాస్త్రవిశారదులు నగు బ్రాహ్మణులకును సీతాసమేతుడై నమస్కరించెను.

ముచే నుద్ధూళనము చేయవలయును" అని యున్నది. పగలూర్ధ్వపుండ్రమును ధరించి యార్ద్రభస్మముచే త్రిపుండ్రమును ధరించవలయును అని యున్నది. కావున శ్రీరాము డచ్చటోర్ధ్వపుండ్రమును ధరించి భస్మమును ధరించెనని తెలియుచున్నది.

పద్మపురాణమునందు 4 వ దయిన పాతాళఖండము నందు 113 అధ్యాయమునందును రామాయణకథ కలదు. అందు శ్రీరామచంద్రమూర్తి ఆరణ్యప్రయాణ సమయమందు భస్మ రుద్రాక్షలు ధరించెనని స్పష్టముగా కలదు. సేతుబంధనారంభమున శివుని ఏకాంతరామేశ్వర మను పేర స్థాపించి స్తుతించెనని కలదు. మరల రావణవధానంతరమున లంకయందే సముద్రతీరమున ఒక శివలింగమును స్థాపించెననియును కలదు. నృసింహపురాణమందు సేతురామేశ్వర ప్రతిష్ఠ సంపూర్ణముగా చెప్పబడినది.

తతో౽భిషక్ సుఖం స్థిత్వా రాఘవాగ్రే తదాజ్ఞయా। 34½
దదర్శ దక్షిణకరే నాడీం రామస్య సాదరం॥ 35
తతస్సగణకః ప్రాహ విస్తీర్యచ స్ఫుటాక్షరం। 35½
పంచాంగపత్రం చిత్రంచ రాఘవాగ్రే స్థితస్సుధీః॥ 36
రాజవస్త్రాదికం ధృత్వా బధ్వాశస్త్రాణి రాఘవః। 36½
అత్రాఽదర్శే దదర్శాథ స్వముఖం రఘునందనః 37
చంద్రోపమం సుస్మితంచ స్మితం పంకజ లోచనం। 37½
1బాహ్యకక్ష్యాంతరం రామో నిర్జగామ ద్విజైస్సహ॥ 38
ఉపతస్థుర్మహాత్మానో మంత్రిణ స్సపురోహితాః। 38½
భరతో లక్ష్మణశ్చాత్ర శత్రుఘ్నశ్చ మహాయశాః॥ 39
ఉపాసాంచక్రిరే హృష్టా వేదాస్త్రయ ఇవాధ్వరం। 39½
తతః కక్ష్యాంతరం రామో నిర్జగామానుజైస్సహ॥ 40
సుగ్రీవప్రముఖా రామ ముపాసత మహౌజసః। 40½

ప్రయాణసమయే భస్మరుద్రాక్షాదీనిధారితవానిత్యస్తి. సేతుబంధనేశివమారాధ్యస్తుతిం చకారేతి. రావణవధానంతరమపి లంకాయాం సాగరతీరేపి ఏకం శివలింగం స్థాపితవానిత్యస్తి.

నృసింహపురాణేఽపి 52 అ. 21 శ్లోకే -

శ్లో॥ ప్రతిష్ఠాప్య మహాదేవం సేతుమధ్యే సరాఘవః।
రామేశ్వర ఇతిఖ్యాతో మహాదేవః పినాకధృత్॥ తస్యదర్శనమాత్రేణ బ్రహ్మహత్యాం వ్యపోహతి॥ ఇత్యస్తి.

---

(1) వాల్మీకిరా. 32 స॥

35 పిమ్మట సీతాదేవియు బంగారుపాత్రయందు పూజాద్రవ్యముల నుంచుకొని తన చెలికత్తియలచే నెత్తించుకొని పోయి నమస్కరించి కామధేనువు నర్చించెను.

36 పిమ్మట వైద్యుడు శ్రీరామచంద్రుని యాజ్ఞానుసారముగా శ్రీరాముని కుడిచేతియందలి నాడిని జూచెను.

37 అటుపిమ్మట జ్యోతిషకుడు స్ఫుటములయిన యక్షరములు గల పంచాంగమును విప్పి శ్రీరామునియెదుట నిలచినవాడై యంతయు వినిపించెను.

38-38½ పిమ్మట శ్రీరామచంద్రుడు రాజవస్త్రములు మున్నగునవి ధరించి చంద్రుని బోలినదియు తామరపూవుల బోలిన చిరునగవుతో గూడిన తన ముఖము నద్దమున చూచుకొనెను.

39-39½-40½ అంత శ్రీరామచంద్రుడు బ్రాహ్మణులతో గూడినవాడై బాహ్యకక్ష్యంతరమునకు బోయెను. మహాత్ములయిన మంత్రిపుంగవులు పురోహితులతో గూడినవారలై శ్రీరామచంద్రుని సేవించిరి. భరతుడు, లక్ష్మణుడు, శత్రుఘ్నుడు అనువారలు మూడు వేదములు యజ్ఞమును వలె నాశ్రయించిరి.

విభీషణశ్చరక్షోభి శ్చతుర్భిః పరివారితః॥ 41

క్షత్రియాశ్చ మహాత్మానో నానా జనపదేశ్వరాః। 41½

తథాపరివృతో రామో శ్రీమద్భిరృషిసత్తమైః॥ 42

బాహ్యకక్ష్యాంతరం రామో నిర్జగామానుజైస్సహ। 42½

1యత్ర హేమమయాశ్చిత్రా బద్ధాస్తే పంజరాశ్శుభాః॥ 43

తేషు వై శాకినో హంసా స్సారసాశ్శారికాశ్శుకాః। 3½

లావకాః కోకిలాద్యాశ్చ నానాయేన్యేపతత్రిణః। 44

సంపాతిశ్చభుశుండశ్చ బకశ్చ వినతాసుతః। 44½

నానాశబ్దాన్ప్రకుర్వంత శ్శతశ స్తేషు సంస్థితాః॥ 45

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే

ఉత్తరకాండే

ప్రథమస్సర్గః.

---

(1) అనందరా. విలాసకాం. 2 స॥

41-42 పిమ్మట శ్రీరామచంద్రుడు తన సోదరులతో గూడినవాడై మరి యొక కక్ష్యాంతరమునకు వచ్చెను. ఇంతలో మిక్కిలి పరాక్రమ సంపన్నులగు సుగ్రీవుడు మున్నగువారలు శ్రీరాము నుపాసించిరి. విభీషణుడు సైతము నల్వురు రాక్షసులతో కూడినవాడయి శ్రీరామచంద్రు నాశ్రయించెను.

42½-43-43½ సమస్తదేశాధీశులగు రాజులు సైతము శ్రీరాము నాశ్రయించిరి. ఆ విధముగా ఋషిపుంగవులచే బరివేష్టింపబడినవాడయి శ్రీరామచంద్రుడు సోదరసహితముగా బాహ్యకక్ష్యాంతరమును దాటెను.

44-45 అచ్చట బంగారపు పంజరములు కట్టబడినవి. ఆ పంజరములయందు హంసములు, బెగ్గురుపక్షులు, గోరువంకలు, చిలుకలు, లావుకపిట్టలు, కోకిలములు మున్నగునవి యుండినవి. మరియు నితరపక్షులు సైతముండినవి.

46 ఇదిగాక నందు సంపాతియు, భుశుండుడును వినతాసుతుడు బకుడు అనేకవిధములగు శబ్దములను సేయుచుండిరి. అట్టి బాహ్యకక్ష్యాంతరమునకు శ్రీరామచంద్రుడు వెళ్ళెనని యర్థము.

ఇట్లు శ్రీరామాయణసారోద్ధారమున ఉత్తరకాండమున ప్రథమభాగమున

మొదటి సర్గము సమాప్తము.

అథ ద్వితీయ స్సర్గః

1తథాగతం రామచంద్రం దృష్ట్వాగీర్జగుస్తదా।
కృతకృత్యా పక్షిరూప ముపాశ్రిత్యాత్ర సంస్థితాః॥ 1

పక్షిణ ఊచుః.

విహంగమ గీతాః.

జయతు రాఘవో జానకీయుతో
జయతు రాజ రాజేశ్వరేశ్వరః।
దశరథాత్మజో లక్ష్మణాగ్రజో
జయతు మాపతి స్తాటకాంతకః॥ 2
2జయతు మానుషంజన్మనా తవ శ్రియతమాసతీజనకసద్మని।
అయిరమాపతేహరిహరాత్మకదయితరఘుకులోదానవాంతకః॥
బాలలీల బహుళ రాక్షసా
ఖీలగర్వ సంహారకో భవాన్ ।
నీల కోమలాకార వర్ణ శ్రీ
లోలమాయయా బాలవిగ్రహః॥ 4

---

(1) ఆనందరా. వివాహకాం. 2. స॥

(2) శివరామాయణే ।

రెండవ సర్గము

1 ఆ విధముగా బాహ్యకక్ష్యంతరమున నున్న వారలందరు కృతార్థులై పక్షిరూపము నాశ్రయించి గానము చేసిరి.

విహంగమ గీతలు

2 జనకరాజనందినీయుతుండగు శ్రీరామచంద్రుడు సర్వోత్కృష్టుడై వెలయుగాత. రాజాధిరాజులకు ప్రభువగు శ్రీరాముడు సర్వోత్కృష్టుడై మనియుగాత. దశరథ రాజనందనుడును లక్ష్మణుని యగ్రజన్ముండును తాటకను సంహరించిన శ్రీరామచంద్రుడు సర్వోత్తముడయి వెలయుగాత.

3 ఓ రమానాథా । హరిహరస్వరూపుడా । ఓ ప్రియుడా । రఘునందనా । రాక్షససంహారకుడా । శ్రీరామచంద్రా నీవీ భూలోకంబున జనించుటచే మానవులెల్ల రుత్తమోత్తములై మనియుదురుగాత । జనకమహారాజ గృహమున జన్మించియున్న లక్ష్మీదేవి నిన్ను ఆశ్రయించెను.

4 ఓ శ్యామల కోమలవిగ్రహా । మాయాకల్పిత మానుష బాలక దేహము గల శ్రీరామచంద్రా । నీవు బాలక్రీడలుగా ననేక రాక్షసుల యొక్క యపరిమిత గర్వము బోగొట్టితివి గదా ।

1జయతుకౌశిక స్యాధ్వరం గతో
జయతు రక్షసాం మారకో మహాన్।
జయతు గౌతమ మాహల్యయా స్తుతో
జయతు జానకీ తాతమానితః॥ 5

జయతు సః పరి శ్చాపఖండనో
జనకజాకరా న్యస్తమాలయా ।
నృపసభాంగణే కౌశికానుగః
పరమశోభిత శ్చాపి హర్షితః॥ 6

జయతు భూమిజాలింగితో మహాన్
జనమనోహర శ్చాతిశోభనః ।
భృగుజధారితం ధృత్యవై ధను
ర్నిజపితు స్తదా దర్శయన్ బలం॥ 7

జయతు సీతయా భోగకృచ్చిరం
జయతు కైకయా ప్రేరితో వనం ।
జయతు పర్వతే వాసకృచ్చిరం
జయతు చాఽత్రిణా పూజితో వనే॥ 8

---

1. ఆనందరామా॥ విలాసకాం॥ 2 స॥ ఇదంచ శ్రీమద్భాగవతే శ్లో॥ జయతి తేఽధికం జన్మనా వ్రజః శ్రయత ఇందిరా శశ్వదత్ర హి, దయిత దృశ్యతాం దిక్షుతావకాః త్వయి ధృతాసవః త్వాం విచిన్వతే॥ ఇత్యుక్త శ్లోకవత్ పఠనీయాః॥

5 కుశికనందనుని యాగసంరక్షణార్థ మేగిన శ్రీరాముడు సర్వోత్కృష్టుడై వెలయుగాక. రాక్షసులనెల్ల సంహరించిన మహావీరుడగు శ్రీరాముడు జయించుగాక. గౌతమునిచేతను, అహల్యచేతను స్తుతియింపబడిన శ్రీరామచంద్రమూర్తి విజయము గాంచుగాక. సీతాదేవికి తండ్రియైన జనకమహారాజుచే గౌరవింపబడిన శ్రీరాముడుత్కృష్టుడై వెలయుగాక.

6 మా ప్రభుపుడు, శివుని ధనస్సును విరిచినవాడై జనకరాజపుత్రియగు సీత తన కంఠమున వరమాలను వైవ రాజసభాంగణమున విశ్వామిత్రునివెంట నడచుచు మిక్కిలి సంతోషముతో శోభిల్లు శ్రీరామచంద్రుడు సర్వోత్కృష్టుడై వెలయుగావుత.

7 భూపుత్రియగు సీతాదేవిచే నాలింగనము జేసికొనబడినవాడును జనుల మనంబుల కానందము నొడగూర్చువాడును మిక్కిలి మంగళకరుండును పరశురామునిచే నీయబడిన వైష్ణవధనువును ఎక్కిడి తన తండ్రికి తన బలము జూపిన శ్రీరామచంద్రుడు సర్వోత్కృష్టుడై వెలయుగాక.

8 సీతాదేవితోడ సకలభోగముల ననుభవించినవాడును కైకేయి వలన వనంబున కేగిన శ్రీరాముడు జయించుగాక ఒకప్పుడు పర్వతమునందు చిరకాల మావాసమొనర్చిన రాముడు జయించును గాక. అత్రిమహర్షిచే నేప్పుడు పూజింపబడెనో యా శ్రీరామచంద్రుడు సర్వోత్కృష్టుండయి వెలయుగాక.

---

* ఈ శ్రీరామ విహంగమగీతలు శ్రీమద్భాగవతమందు గోపికాగీతల వలె చదువవలయును.

జయతు యో విరాధస్యహారకః
జయతు దూషణాది ప్రమర్దనః ।
జయతు యో మృగం మోచయిద్భవాత్
జయతు యో కబంధం క్షణాజ్జహౌ ।
జయతు వాలిహా సేతుకారకో 9
జయతు రావణాది ప్రమర్దకః ।
జయతు స్వంపదం ప్రాప్యసీతయా
జయతు మంగళస్నానకృన్ ముదా ॥ 10
జయతు వాక్యతో భూసురస్య యః
సకల భూతలం పర్యట న్చిరం ।
జయతు యాగకృల్లోకశిక్షయా
జయతు జానకీం రంజయన్ స్థితః ॥ 11
[1]హరిముఖేరితం హరికథామృతం
పరమపావనం పాపనాశనం ।
స్మరణమాత్రసంతరణ మాదరా
దుష్కరతపోబలా ద్భుజ్యత భావుకాః ॥ 12
తేషాం మధ్యే రామచంద్రః శుశుభే నృపతి స్తథా ।
శిబికాయాం తతో రామ స్థిత్వా గేహా ద్బహిర్యయౌ ॥ 13
తత స్తే మాగధా రామం నత్వా దీర్ఘస్వరేణవై ।
సూర్యవంశభవాన్ సర్వాన్ నృపాన్ సంవర్ణయం స్తదా ॥ 14

---

1. శివరామాయణే.

9 ఎవ్వడు విరాధుని బరవైచెనో యా రాముడు జయించు గాక. దూషణాదిరాక్షసులను సంహరించిన శ్రీరాముడు జయించుగాక! ఎవ్వడు కనకమృగమును సంసారమునుండి విడిపించెనో యా దేవుడు జయమునందుగాక, యెవ్వడు కబంధుని యొక క్షణమున సంహరించెనో యా దేవుడు జయించుగాక.

10 వాలిని సంహరించిన వీరుడు జయించుగాక. సముద్రమున సేతువు గట్టినవాడు జయించుగాక, రావణాదుల సంహరించినవాడు విజయము నందుగాక. సీతాదేవితోడ స్వరాజ్యమును పొందిన శ్రీరాముడు విజయమును పొందునుగాక. సంతోషముతో మంగళస్నాన మొనర్చిన శ్రీరాముడు సర్వోత్కృష్టుడై వెలయుగాక.

11 బ్రాహ్మణుని వచనానుసారముగా సకలభూతలమును పర్యటన మొనర్చిన శ్రీరాముడు జయించుగాక. లోకశిక్షణమునకై యాగము చేసిన శ్రీరాముడు జయించుగాక సీతను రంజింపజేయుచు నుండిన శ్రీరాముడు సర్వోత్కృష్టుండయి వెలయుగాక.

12 ఓ శ్రోతలారా! ఇది శివునిముఖముచే జెప్పబడినహరికథామృతము. సమస్తపాపములను బోగొట్టు పరమ పవిత్రమయినది. స్మరించినంతమాత్రముననే సంసారసముద్రమును దరించగలరు మిక్కిలి తపోబలముచే లభింపదగియున్నది. కావున మీ రెల్లరీ హరికథామృతమును గ్రోలుడు.

13 ఆ యనుయాయుల మధ్యంబున శ్రీరామచంద్రుడు నిరుపమానుడై విరాజిల్లుచుండెను. పిమ్మట శ్రీరామచంద్రమూర్తి పల్లకి నెక్కినవాడయి తన యింటికి వెలుపల సంచరించెను.

14 పిమ్మట వందిమాగధు లుచ్చైస్స్వరంబున శ్రీరాముని వర్ణించిరి పిమ్మట క్రమముగా సూర్యవంశపు రాజులనందరిని గొనియాడిరి.

తత స్తే వందిన స్సర్వే తుష్టువూ రఘునందనం ।
నానా తత్కృత చారిత్రై రావణాది వధాదికైః॥ 15
తత స్తే చారణాగానం ప్రచక్రు ర్ముదితం నవాః ।
తతో వినోద ర్వాద్యాని నవవాద్య స్స్వనా అపి॥ 16

తత స్స షష్ఠ కక్ష్యాయా మశ్వారూఢా స్సహస్రశః ।
వీరాన్ దదర్శ శ్రీరామః ప్రబద్ధకర సంపుటాన్॥ 17

తత స్స సప్త కక్ష్యాయాం యయౌ రామ స్సభాంప్రతి ।
శిబికాం చావతీర్యాథ శ్శనై స్సింహాసనం యయౌ॥ 18

కృత్వా ప్రదక్షిణంనత్వా సోపానై శ్శనైః ప్రభుః ।
సింహాసనం సమారోహ ద్వరం ఛత్రం సుశోభితం॥ 19

తస్థౌ పృష్ఠే లక్ష్మణశ్చ భరత స్సవ్యపార్శ్వకే ।
శత్రుఘ్నోసౌ వామపార్శ్వే పురతో వాయునందనః॥ 20

వాయవ్యకోణే రామస్య సుగ్రీవ స్సంస్థితోఽభవత్ ।
ఈశాన్యాం రాక్షసేంద్రో,సా వాగ్నేయ్యా మంగదస్స్థితః॥ 21

నైఋత్యాం జాంబవాం శ్చాపి పౌరాస్సర్వే సమంతతః ।
రాఘవాగ్రే నృపా స్సర్వే స్థితా స్సంబద్ధపాణయః॥ 22
పార్శ్వయో స్తే రాఘవస్య ప్రోచ్చస్థానే మునీశ్వరాః । 22½
తేషాం మధ్యే రామచంద్ర శ్శుశుభేఽనుపమ స్తదా॥ 23

15 అటుతరువాత స్తుతిపాఠకు లందరు రఘునందనుడగు శ్రీరామచంద్రుని తత్కృతములగు రావణసంహారాదికముల నగ్గడించి కొనియాడిరి.

16 అంత నా చారణులందరు పరమ ప్రీతుండయియున్న శ్రీరామచంద్రుని జూచి గానము చేసిరి. పిమ్మట నానావిధవాద్యములు మ్రోగినవి.

17 పిమ్మట శ్రీరామచంద్రు డారవకక్ష్యయందు గుర్రములనెక్కి చేతులు జోడించుకొనియున్న వీరు లందరిని జూచెను.

18 పిమ్మట శ్రీరామచంద్రు డేడవకక్ష్యయందు గల సభామంటపమునకు బోయి పల్లకినుండి దిగి సింహాసనమునొద్దకు బోయెను.

19 ఆ సింహాసనమునకు బ్రదక్షిణ మొనర్చి నమస్కరించి శ్రీరాముడు మెల్లమెల్లగా సోపానముల గడచి శ్వేతచ్ఛత్రశోభితం బగు నుత్తమమయిన యా సింహాసనము నెక్కెను.

20 వెనుకభాగమున లక్ష్మణుడు నిలుచొనియుండెను. కుడివైపున భరతుడును ఎడమవైపున శత్రుఘ్నుడును యెదుట వాయునందనుడగు హనుమంతుడు నుండిరి.

21 వాయువ్యదిక్కున సుగ్రీవు డుండెను. ఈశాన్యభాగమున రాక్షసరాజగు విభీషణుడును, ఆగ్నేయమున అంగదుడు నుండిరి.

22 నైఋతిభాగమున జాంబవంతుడును, చుట్టును పౌరులును శ్రీరామచంద్రునియెదుట సమస్త సామంతరాజులు దోసిలొగ్గి నిలుచొని యుండిరి.

22½ శ్రీరామచంద్రుని పార్శ్వములయం దున్నతస్థానములలో మునీశ్వరులందరు కూర్చొనియుండిరి.

23 వారినడుమ శ్రీరామచంద్రుడు నిరుపమానుండై విరాజిల్లుచుండెను.

స నిషేదు స్సేవకాద్యా స్సుమంత్రిః పురస్స్థితః । 23½
ఏవం స్థిత్వా సభాయాంస కృత్వా కార్యా ణ్యనేకశః। 24
పౌరాన్ జానపదా స్సర్వా న్పరిపాల్య రఘూద్వహః ।
పునరాగత్య మధ్యాహ్నే నిజగేహం స్వబంధుభిః। 25
1*స్నాత్వాహుత్వాచ సంపూజ్య స్వాత్మానం భగవాన్హరిః।

1* స్నాత్వేతి శ్లోకస్థ భగవచ్ఛబ్దార్థ విచారణేన శ్లో। ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశస శ్శ్రియః। జ్ఞాన వైరాగ్యయో శ్చైవ షణ్ణాం భగ ఇతీరణా। ఇత్యుక్త షడ్గుణైశ్వర్యవాన్ శ్రీరామ ఇతి సిధ్యతే । శ్రీరామస్య సమగ్రైశ్వర్యంతు జగదుత్పత్తిలయా ఏవైశ్వర్యం ఖరాది వధే మూలబలే నాశనేచ స్వాత్మాన మనేకధా సంసృష్టత్వాత్. సుగ్రీవ విభీషణాదీన్ పరిపాలనాత్. రావణేంద్రజిదాది వినాశనాచ్చ, బ్రహ్మవిష్ణుమహేశ్వరాతీత వాసుదేవ స్యైకాంత స్థితిరేవ శ్రీరామ ఇత్యుక్త్వాచ. సుస్పష్టం భవిష్యత్యైశ్వర్యం. శ్రీరామస్య యశః। శ్లో। భ్రాంతాది గ్వలయ మిత్యాది హనుమ ద్రామాయణాది పరశ్శతవచనబలా త్సర్వలోక విదితఏవ శ్రీః పరమ మహావైకుంఠే అయోధ్యాఖ్యైకాంతగృహే స్వాఽభిన్నయా అనిర్వచనీయయా సీతాఖ్యయా రమయా రమమాణ శ్రీరామ ఇత్యు

---

1. శివరామాయణే.

23½ సేవకులందరు నిలచొనియే యుండిరి. కాని కూర్చొనరయిరి.
24-25 ఈ విధముగా శ్రీరామచంద్రుడు ఆ సభామంటపమున సింహాసనమున గూర్చొనియుండి రాజకార్యముల నెక్కింటిని జూచుకొని పౌరులను జానపదులను బరిపాలించి మధ్యాహ్నసమయము కాగా తన రాజభవనమునకు బంధువులతోడ విచ్చేసి-
26½ షడ్గుణైశ్వర్య సంపన్నుండగు శ్రీరామచంద్రుడు స్నానము చేసి హోమము చేసి స్వస్వరూపమును బూజించుకొని,

---

* స్నాత్వా హుత్వాచ॥ అను శ్లోకమునందలి భగవచ్ఛబ్దార్థమును విచారింపగా శ్లో॥ ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశస శ్శ్రియః, జ్ఞానవైరాగ్యయో శ్చైవ షణ్ణాం భగ ఇతీరణా॥ అను శ్లోకమునందు జెప్పబడిన షడ్గుణైశ్వర్య సంపన్నుండు శ్రీరామచంద్రుడని సిద్ధించుచున్నది. శ్రీరాముని సమగ్రైశ్వర్య మెద్దియన జగదుత్పత్తి స్థితిలయములే యా దేవు నైశ్వర్యములు. ఖరాది దుష్టరాక్షసులను సంహరించునపుడు మూలము పైతము నశించగా శ్రీరాము డనేకవిధములుగా దన్ను సృజించుకొనెను సుగ్రీవ విభీషణాదులను బరిపాలించెను. రావణుడు, ఇంద్రజిత్తు మున్నగు వారిని సంహరించెను. గాన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల నతిక్రమించిన నేకాంతస్థితియే "శ్రీరామ" యనుటచే సుస్పష్టము.

శ్రీరామచంద్రుని యశస్సు శ్లో॥ భ్రాంతా దిగ్వలయం॥ మొదలగు హనుమద్రామాయణాది గ్రంథములయందలి పరశ్శతము లగు వచనములచే సర్వలోకమునకు దెలిసియే యున్నయది. శ్రీ గంవారనగా పరమమహావైకుంఠమున అయోధ్య యను నేకాంత భవనమున దనకు భిన్నురాలు కానట్టి సీత యను రమాదేవితో

1బ్రహ్మేశాద్యైః పరితఋషివరైః సూపవిష్టైస్సమేతో,
లక్ష్మ్యాశ్లించ ద్వలయకరయా సాదరం వీజ్యమానః
నర్మక్రీడా ప్రహసిత ముఖై ర్హాసయన్ పంక్తి భోక్తౄన్
భుంక్తే పాత్రే కనకవిరచితే షడ్రసాన్ శ్రీ రమేశః॥ 26½
2అథ సీతా స్వహస్తేనైవ చకార పరివేషణం। 27
హేమపాత్రేషు సర్వేషాం పక్వాన్నైర్వివిధైర్ముదా।
కామధేనూద్భవైశ్చైవ మండకా న్పూర్ణపూరితాన్। 28

త్యై సత్రిద్విపైశ్వర్యో రామ ఇత్యుక్త్యాచ ప్రసిద్ధం. విజ్ఞానంతు శ్రీరామః లక్ష్మణంప్రతి శ్రీరామగీతోపదేశాత్ రామాయణే తత్రతత్ర భక్తిక్రియాయోగోపదేశకరణవశాత్ సువ్యక్తం భవిష్యతి

వైరాగ్యం :- సీతాయాః భూతల ప్రవేశానంతరం శ్రీరామచంద్రస్య నిత్యప్రవర్తన విచారణేన జ్ఞాతుం శక్యతే। అన్యచ్చ

శ్లో॥ ఉత్పత్తించ వినాశంచ భూతానా మాగతిం గతిం। వేత్తి విద్యా మవిద్యాంచ స వాచ్యో భగవానితి॥ మహర్ష్యాది సాధారణైశ్వర్యమపి శ్రీరామస్యాస్తీతి. శ్రీరామాయణే తత్ర సూచితం అతః శ్రీరామః ద్వివిధైశ్వర్య పూర్ణ ఇతి సిధ్యతి అతఏవోచ్యతే శ్రీరామో భగవానితి.

---

1. మహానందరామాయణం.
2. ఆనందరా. విలాసకాం. 6 స.

26½ అట్టి సమస్తసంపదలతో దులదూగు రమానాథుడు శివబ్రహ్మాదులతోడను ఋషిపుంగవుల తోడను గూడినవాడయి లక్ష్మీదేవి తన చేతులయందలి కంకణములు మ్రోగ జామరములు బూని వీచుచుండ నర్మక్రీడలచే తన పంక్తియందు భుజించుచున్న వారినెల్ల నవ్వించుచు గనకపాత్రమున షడ్రసములను భుజించుచుండెను.

27-28-29 అంత సీతాదేవి యెల్లరకు బంగారు పాత్రల యందు నానావిధ పక్వాన్నములను కామధేనువుయొక్క యనుగ్రహము వలన వచ్చిన వంటకములను, ఫేనకములను, ఉజ్వలములగు

గ్రహించుచున్నాడనుట చేతను సత్రిద్విపైశ్వర్యములు గలవాడు అనుట చేతను శ్రీరాముని సమగ్రైశ్వర్యము స్పష్టముగా తెలియుచున్నది.

జ్ఞానము :- శ్రీరాముడు లక్ష్మణుని గూర్చి శ్రీరామ గీతలను ఉపదేశించుటవలనను రామాయణమునందే యచ్చటచ్చట భక్తి క్రియాయోగము నుపదేశించుటవలనను స్పష్టమగుచున్నది.

వైరాగ్యము :- సీత భూతలమున బ్రవేశించిన తరువాత శ్రీరాముని నిత్యప్రవర్తనమును విచారింపగా శ్రీరాముని వైరాగ్యము తెలియనగును. మరియు - శ్లో॥ ఉత్పత్తించ వినాశంచ భూతానా మాగతిం గతిం। వేత్తి విద్యా మవిద్యాంచ స వాచ్యో భగవానితి॥ మహర్ష్యాదుల సామాన్యమగు నైశ్వర్యమును శ్రీరామాయణమునందందందు సూచితమయి యున్నది. కావున శ్రీరాముడు ద్వివిధైశ్వర్యసంపన్నుడని సిద్ధించుచున్నది. కావుననే శ్రీరామో భగవానితి॥ యని చెప్పబడుచున్నది.

వటకాన్ ఘనకాంశ్చాపి పాయసాన్ స్వాజ్యలానిచ ।
మరీచా ద్యుపచారైశ్చ సంస్కృతం తత్ర ముత్తమం ॥ 29

తథా భోజనవేళాయాం జానకీచోర్మిళాదయః ।
రామం రాజీవపత్రాక్ష మిద మూచు ర్ముదాన్వితాః ॥ 30

శాలీపక్వాన్నం సుపక్వం శశికరకర శితం పాయసాపూపసూపం లేహ్యం పేయం సుభోజ్యం శ్రితమమృతఫలం భక్షణాద్యం సుఖాద్యం, ఆజ్యం ప్రాజ్యం సమిజ్యం నయనగాచిరం జరన్నైలా మరీచీ, స్వాదీయం శాకరాజీ పరికర మమృతాహార జోషం జుషస్వ ॥ 31

1 ఏవం కృత్వా భోజనంతు కరశుద్ధిం విధాయచ ।
సర్వేషాం నిజహస్తేన దదౌ తాంబూలముత్తమం ॥ 32

స్వయంభుక్త్వాథ తాంబూలం వాసాంసి పరిధాయసః ।
బధ్వా శస్త్రాణి సర్వాణి దృష్ట్వాదర్శే నిజంముఖం ॥ 33

ఆరుహ్యశిబికాందివ్యాం ముక్తాగుచ్ఛవిరాజితాం ।
బంధుభి స్సచివై ర్మిత్రై ర్దాసై స్సర్వత్రవేష్టితః ॥ 34

స్తుతో వందిజనై స్సర్వై ర్యయౌ స జననీగృహం । 34½
తత్రనత్వాథ కౌసల్యాం తథామాన్యా న్యథాక్రమం ॥ 35
ఆశీర్భిరీడితస్తాభి ర్యయౌ రామ స్సభాంతరే । 35½

1. అనుదరా. విలాసకాం. 6 స.

పాయసములను, మిరియములు మొదలగు ద్రవ్యములచే నుపసంస్కృతమగు నుత్తమమగు తక్రమును వడ్డించెను.

30 ఆ విధముగా నెల్లవారలు భుజించుచుండగా సీత, యూర్మిళ మున్నగువారలు తెల్లదామరలు బోలిన కన్నులుగల శ్రీరామచంద్రుని గూర్చి యీవిధముగా జెప్పిరి.

31 శాల్యన్నము, చంద్రునివలె తెల్లనయిన పాయసము, అపూపములు సూపము లేహ్య పేయ భోజ్యములు, అమృతమువలె మిక్కిలి రుచి గలిగిన ఫలములు, అధికముగా నేయి, నేత్రములకు ఆనంద మొదవించు జిలకర ఏలకులు మిరియములు మొదలగు సంబారములచే సంస్కరింపబడిన కూరలు గల యీ మధురాహారమును తృప్తిగా భుజింపవలయును. అని చెప్పిరి.

32 ఈ విధముగా శ్రీరామచంద్రుడు భోజనముచేసి చేతులు కడుగుకొనినపిదప తన చేతితో నెల్లవారలకు తాంబూలముల నిచ్చెను.

33 పిమ్మట శ్రీరామచంద్రుడు తాను భోజనము చేసుకొని వస్త్రములను ధరించి,సమస్త శస్త్రములను గట్టుకొని యద్దమునందు తన సుందర ముఖమును జూచుకొని,

34 ముత్తియపు చేరులచే విరాజిల్లుచున్న దివ్యమగు శిబిక నెక్కి, బంధువులు, మంత్రులు, మిత్రులు, దాసులు అంతట జుట్టుకొని యుండ -

34½ సమస్తమైన వందిమాగధజనములు స్తోత్రములు సేయుచుండగా శ్రీరామచంద్రుడు తన తల్లి యింటికి పోయెను.

35½ అచ్చట శ్రీరామచంద్రుడు తనతల్లి యగు కౌసల్యకు ముమ్మొందు నమస్కారము చేసి పిమ్మట క్రమముగా కైకేయి సుమిత్రలకు నమస్కారము నొనర్చి వారలచే నాశీర్వదింపబడినవాడై సభామంటపమునకు బోయెను.

తత్సింహాసనే స్థిత్వా మంత్రిభిర్లక్ష్మణాదిభిః॥ 36
రాజకార్యాణి సర్వాణి చకార మతిమత్తరః। 36½
శశాస రాజ్యం ధర్మేణ బుద్ధిమాన్చారలోచనః॥ 3.
(1)సంగవేన్యాయవాదంచ హ్యపరాహ్ణేచ సాహసం।
విచార్య శిక్షయా ద్రామో వ్యవహారాన్సకృత్స్నశః॥ 38
కృత్వాయయౌ సహాయాహ్నే నిజగేహం స్వబంధుభిః। 38½
(2)తదా దుందుభి నిర్ఘోషో నవవాద్య స్వనా అపి॥ 39
శంఖానాంగోముఖానాంచ భేరీణాం తుములస్వనాః।
బభూవు ర్యంత్రశబ్దాశ్చ తూర్యాదీనాస్వనాశ్శుభాః॥ 40
ఏతస్మిన్నంతరే దాస్య శ్శతశో రుక్మభూషితాః। 40½
రాఘవాగ్రే దుద్రువుస్తాః స్వస్వకర్మసు తత్పరాః॥ 41
కాచిత్తువ్యజనేనైవ వీజయామాస వేగతః। 41½
దధార చామరే కాచి త్కాచిదాసన ముత్తమం॥ 42
(3)ఏతస్మిన్నంతరే రామః భోజనార్థం ప్రబోధితః। 42½
సాయంకాలే పునస్స్నాత్వా హుత్వా జప్త్వాచ రాఘవః॥ 43
శ్రీరంగశాయినం విష్ణుం సమభ్యర్చ్య యథావిధి। 43½
బంధుభి ర్భోజనం కృత్వా తాంబూలాదిక మాదరాత్॥ 44

---

(1) దేవీరామాయణం.
(2) ఆనందరా. విలాసకాం. 5 స॥
(3) దేవీరామాయణే-

36½ అచ్చట సభాభవనమున సింహాసనమున గూర్చున్నవాడై మంత్రులతోడను, లక్ష్మణాదులతోడను గూడి రాజకార్యములను జక్కచేసుకొనెను.

37 ఈ విధముగా స్వపరరాష్ట్రముల యందలి సమాచారములను చారులచే గనుగొనుచున్నవాడై బుద్ధిమంతుడగు రామచంద్రుడు ధర్మముగా రాజ్యమును పరిపాలించెను.

38-38½ సంగవకాలమున న్యాయవాదమును, (సివిల్) అపరాహ్ణమందు సాహసమును (క్రిమినల్) విచారించి శిక్షించుచు సాయంకాలమున తన బంధులతోడ తనయింటికి బోవుచుండును.

39-40 ఆ సమయమున దుందుభినాదము, నవవాద్యధ్వనులు, శంఖ, గోముఖ భేరీ వినాదములు, యంత్రశబ్దములు, తూర్యాదుల శుభంకరము అయిన నిస్వనములు బయలువెడలినవి.

41 అంతబంగారునగలు ధరించిన దాసీలు శ్రీరామచంద్రుని యొద్దకు, బరువెత్తుకొని వచ్చి వారువారు తమతమ పనులయందు తత్పరులయి యుండిరి.

42 ఒకర్తుక తాటియాకు విసనికర్రను చేబూని శ్రీరామునికి వీచెను.

42½-43-44 ఇంతలో శ్రీరామచంద్రుడు భోజనార్థము ప్రబోధింపబడినవాడై సాయంకాలమున స్నానముచేసి హోమము చేసుకుని గాయత్రి జపించి, గంగానదీ పవిత్ర తోయంబులచే శివునభిషేకించి, బ్రాహ్మణులను బూజించి శ్రీరఙ్గశాయి యగు విష్ణువును యథావిధిగా బూజించి,

*గృహీత్వా గురునాథక్త్యా పురాణ శ్రవణం విభుః। 44½
చకారసీతయా సార్థం బంధుభృత్యానుగైస్సహ। 45
తత స్సీతాయుతో రామో నిద్రాశాలాం యయౌ ముదా।45½
స్తుతో వందిజనాద్యైశ్చ వివేశై కాంతమందిరం॥ 46
ఏకాంతసేవాం తత్రస్థా భక్తా భాగవతాః కృతాః। 46½
1ఏవమాస్తే మహాబాహూ రహన్యహని రాఘవః॥ 47
ప్రశాస త్సర్వకార్యాణి పౌరజాన పదేషుచ। 47½
2చాతుర్వర్ణ్యంచలోకేఽస్మిన్ స్వేస్వేధర్మే నియోజితః॥ 48
బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా శూద్రా లోభవివర్జితాః।
స్వకర్మసు ప్రవర్తంతే తుష్టాస్త్సైవకర్మభిః॥ 49
నపర్యదేవయన్విధవా నచవ్యాళకృతం భయం।
నవ్యాధిజభయంవాపి రామేరాజ్యం ప్రశాసతి॥ 50
నిత్యపుష్పా నిత్యఫలా స్తరవస్కంధవిస్తృతాః।
కాలేవర్షతి పర్జన్య స్సుఖస్పర్శశ్చ మారుతః॥ 51
గార్మణీ పుష్పకంవృక్షే కటకే మునినార్పితే।
ఐరావత కులోద్భూత చతుర్దంతి గజోఽపి వై। 52
ఏతాని ఖలు రామస్య నవరత్నాని సంతిహి। 52½

---

*వ్యా :- గురుణే త్యత్ర ఓతో గుణవచనాత్ ఇతి. జీప్ వికల్పః॥

---

(1) వాల్మీకిరామాయణే. 3వ స.
(2) వాల్మీకి రా. యుద్ధకాం. 131 స.

45-45½ పిమ్మట బంధువులతో గూడినవారై, భోజనముచేసి, తాంబూల చర్వణాదిక మొనర్చి సీతతోడ, బంధుభృత్యానుచరులతో గూడిన వాడై పురాణశ్రవణ మొనర్చెను.

46-46½ పిమ్మట శ్రీరామచంద్రుడు సీతాయుతుడై వందిమాగధులచే స్తోత్రము చేయబడినవాడయి పడకటింటికి బోయెను.

47-48 అచ్చటనున్న భక్తులు భాగవతులు వారికేకాంతసేవ యొనర్చిరి. ఈ విధముగా నాజానుబాహువగు శ్రీరామచంద్రుడు పయి విధముగా పౌరజానపదుల వాక్యములను జక్కజేయుచు భూలోకమును పాలించెను.

48 నాలుగు వర్ణములవారిని వారివారి ధర్మములయందు ప్రవర్తింపజేసెను.

49 ఆ నాలుగు వర్ణములవారును లోభవర్జితులై వారివారి ధర్మములయందు సంతోషముతో మెలగుచుండిరి.

50 రామరాజ్యమందు భర్తలేని స్త్రీలు లేరు. విషజంతుబాధ లేదు. వ్యాధిభయము యేమాత్రమును లేకుండెను.

51 వృక్షములు నిత్యపుష్పఫలవంతములై కోమలములగు శాఖలతో వర్ధిల్లుచుండెను. పర్జన్యుడు సకాలమందు వర్షించుచుండెను. సుఖమయిన స్పర్శతో వాయువులు వీచుచుండెను.

52-52½ కామధేనువును,కుబేరపుష్పకమును,కల్పకపారిజాతవృక్షములను. అగస్త్యమునిచే నర్పింపబడిన కంకణములను, ఐరావతకులసంభవమయిన చౌదంతి గజమును, అను నవరత్నములను రామరాజ్యమున గలిగియుండెను.

సర్గః

[1]స ప్తద్వీపేశ్వరో రామః సతు పృథ్వీశవందితః। 53
సరాజ్యమఖిలం శాస న్నిహతారి ర్మహాయశాః।
రాఘవః పరమోదార శ్శశాస పరయా ముదా। 54
పౌండరీకాశ్వమేధాభ్యాం వాజపేయేన చాఽసకృత్।
అన్యైశ్చ వివిధై ర్యజ్ఞై రయజత్పార్థివర్షభః। 55
రాజ్యం దశసహస్రాణి ప్రాప్య వర్షాణి రాఘవః।
శతాశ్వమేధా నాజహ్రే సదశ్వా న్భూరిదక్షిణాన్। 56
నిర్దస్యు రభవల్లోకో నానర్థః కించి దస్పృశత్।
నచస్మ వృద్ధా బాలానాం ప్రేతకార్యాణి కుర్వతే। 57
సర్వం ముదితమే వాసీ త్సర్వే ధర్మపరాఽభవన్।
రామ మేవానుపశ్యంతో నాభ్యహింసన్ పరస్పరం। 58
ఆసన్ వర్ష సహస్రాణి తథా పుత్రసహస్రిణః। 58½
నిరామయా విశోకాశ్చ రామే రాజ్యం ప్రశాసతి। 59
రామో రామో రామఇతి ప్రజానా మభవత్కథాః। 59½
రామభూతం జగదభూ ద్రామే రాజ్యం ప్రశాసతి। 60
దశవర్ష సహస్రాణి దశవర్ష శతానిచ।
భ్రాతృభిస్సహితశ్శ్రీమాన్ రామో రాజ్యమకారయత్। 61

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే ఉత్తరకాండే
ద్వితీయ స్సర్గ స్సమాప్తః

---

(1) అనంద రా.

53-54 సప్తద్వీపముల కధిపతి శ్రీరామచంద్రుడే అయియుండెను. అచ్చటివారలచే పూజింపబడుచు సర్వశత్రుసంహారకుడై శ్రీరామచంద్రుడు మహాయశస్సుచే ప్రకాశించుచుండెను.

55 శ్రీరామచంద్రుడు అనేక వాజపేయములను, తదితరములగు శతక్రతువులను, శత్రువులను జయించి పౌండరీకాశ్వమేధములను ఆచరించెను.

56 పదివేల సంవత్సరములు నిష్కంటకముగా ధర్మముచే రాజ్యమును పాలించుచు భూరిదక్షిణలతో గూడిన శతాశ్వమేధములం గావించెను.

57-57½ రామరాజ్యమున చోరభయము లేకుండెను. దరిద్రత అంతకంటెను లేకుండెను. బాలురకు వృద్ధులు ప్రేతకర్మ చేయుట నెరుగకుండిరి. సర్వ స్త్రీపురుషాదులు స్వధర్మపరాయణులై సంతోషముగ నుండిరి.

58-58½ రామరాజ్యమందు ప్రజలందరును పరస్పరహింస లేక శ్రీరాముని ధర్మమార్గమే స్మరించుచుండిరి.

59-59½ ఆ ప్రజలు నిరామయులై, శోకరహితులై ప్రసంగమందు ఏ విషయము వచ్చినను శ్రీరాముని కథలను స్మరించుచుండిరి.

60 శ్రీరామచంద్రుడు రాజ్యము చేయుచుండగా జగమంతయు రామమయమై ప్రకాశించుచుండెను.

61 ఇటుల పదివేల సంవత్సరములు సీతతోడను మరి వేయి సంవత్సరములు సోదరపుత్రుల తోడను పాటిలేని రాజ్యమును పాలించెను.

ఇటుల శ్రీరామాయణ సారోద్ధారమునందు ఉత్తరకాండమున
రెండవ సర్గము సమాప్తము.

అథ తృతీయస్సర్గః

తతః కతిపయాహస్సు వైదేహం మిథిలాధిపం ।
యుధాజితంచ కైకేయం కాశీశంచ ప్రతర్దనం॥ 1
విసృజ్యతాన్వయస్యాంశ్చ త్రిశతం పృథివీపతీన్ ।
ప్రహస న్రాఘవో వాక్య మువాచ మధురాక్షరం॥ 2
భవద్భిశ్చ సమానీతా భరతేన మహాత్మనా ।
శ్రుత్వా జనకరాజస్య కాననాత్తనయాం హృతాం॥ 3
యుష్మాంకం చారుభావేన తేజసాచ మహాత్మనాం ।
రావణ స్సగణో యుద్ధే సపుత్రామాత్యబాంధవః॥ 4
హేతుమాత్రమహం తత్ర భవతాం తేజసాహతః ।
ధర్మశ్చ నియతో నిత్యం సత్యంచ భవతాం సదా॥ 5
శత్రుఘ్నానాంచ సర్వేషాం పార్థివానాం మహాత్మనాం।
కాలో వ్యతీత స్సుమహా న్గమనం రోచయామ్యతః॥ 6
(1) దేవాసురై రజేయస్య హంతు ర్వధ్యస్య రక్షసః।
సహాయమే కపీంద్రస్య సాహాయ్యం ఖలు కారణం॥ 7
విభీషణస్య సాహాయ్యం సంస్మరామి సదా హృది। 7½

(1) శ్రీరామ భాగవతే 18 అ॥

మూడవసర్గము

1-2 కొన్నిరోజులు కడచినపిమ్మట శ్రీరామచంద్రుడు మిధిలాధిపతి యగు వైదేహుని, కైకేయిరాజగు యుధాజిత్తుని, కాశీరాజగు ప్రతర్దనుని పిద్కొల్పి మిగిలిన 300మంది రాజులనుగూర్చి మధురములగు నక్షరములతో నవ్వుచు నిట్లనియె.

3 దండకారణ్యమునందుండి సీత రావణాసురునిచే నపహరింపబడె నను సమాచారమును విని మహాత్ముడగు భరతుడు మిమ్ముల నందరను యుద్ధమునకై రావించెను.

4 మహాత్ములరగు మీయొక్క ప్రభావము చేతను, పరాక్రమము చేతను, బంధుమిత్ర పుత్రామాత్ర సమేతుని రావణుని బవరమున బరిమార్చితిని.

5 రావణసంహారమున నేను నిమిత్తమాత్రుండను. మీ పరాక్రమము చేతనే యాతడు మడిసెను. ధర్మము నియతమై యుండు మీ సత్య సంకల్పము రావణసంహారమునకు కారణము.

6 మీరంద రీ కార్యమును జేయ నడుకట్టి వచ్చి చాలాకాలము నడచి నది. కావున మీ రెల్లరు మీ మీ నెలవులకు బోవచ్చును.

7 దేవాసురుల చేతను జంపరాని యా దుష్టరాక్షసుని జంపుటలో నాకు వానరేంద్రుడగు సుగ్రీవుని సాహాయ్యము కారణ మాయెను గదా ।

7½ ఈ కార్యమున నాకు విభీషణుడు చేసిన సహాయమును నే నెన్నటికిని మరువజాలను.

1ప్రత్యూచు స్తంచ రాజానో హర్షేణ మహతావృతాః॥ 8
దిష్ట్యా త్వం విజయీ రామ రాజ్యంచాపి ప్రతిష్ఠితం।
దిష్ట్యా హృతాపి సా సీతా దిష్ట్యా శత్రుః పరాజితః॥ 9
యస్త్వాం విజయినం రామ పశ్యామో హతశాత్రవం। 9½
ఏత త్త్వ య్యుపపన్నంచ యత్వ మస్మాన్ ప్రశంససి॥ 10
ప్రశంసాంహి నజానీమః ప్రశంసాం వక్తుమీదృశం।
వర్తామహే మహాబాహో ప్రీత్యాత్రి మహతావృతాః॥ 11
2నరామరావణం యుద్ధే పశ్యామః పురతస్స్థితం।
భరతేన వయం పశ్చా త్సమానీతా నిరర్థకం॥ 12
3ఆపృచ్ఛామో గమిష్యామో హృదిస్థో న స్సదా భవాన్।
[illegible]థమిత్యేవ రాజానో హర్షేణ మహతావృతాః॥ 13
ఊచుః ప్రాంజలయస్సర్వే రాఘవం గమనోన్ముఖాః।
పూజితా స్తేచ రామేణ జగ్ముర్దేశా న్స్వకా న్స్వకాన్॥ 4
రామః కమలపత్రాక్షః సుగ్రీవ మిద మబ్రవీత్।
అంగద స్తే సుపుత్రోఽయం మంత్రీ చాప్యనిలాత్మజః॥ 15
4గమ్యతాం సౌమ్యకిష్కింధాం దురాధర్షాం సురాసురైః।
పాలయస్వ సహామాత్యైః రాజ్యం నిహతకంటకం॥ 6

1. వాల్మీకిరా. 38 స॥
2. వాల్మీకిరా. 38 స.
3. వాల్మీకిరా. 38 స.
4. వాల్మీకిరా. 40 స.

8-9 ఆ మాటలు విని రాజులందరు పరమానంద భరితులై శ్రీరాము నితో నిట్లనిరి. ఓ రామచంద్రా! దైవవశంబున నీవు విజయి వయితివి. రాజ్యమును సుప్రతిష్ఠితమాయెను. దైవవశంబుచేతనే నీవు సీతను మరల దీసికొని రాగలిగితివి. శత్రువగు రావణుడును దైవయోగంబుననే పరాజితుండాయెను.

10 ఓ రామచంద్రా! శత్రువును జంపి విజయరమా సమాలింగితుం డవగు నిన్ను మేమందరము చూచుటయు మమ్ములనందరను మీరు ప్రశంసించుటయు - నను నీ కార్యములు నీక తగియున్నయవి.

11 నీచే ప్రశంసింపబడిన వారలమై మరల నిన్ను బ్రశంసించుటకు మే మెరుంగకయున్నారము. కేవలము మిక్కిలి యానందముతో గూడినవారలమై యున్నారము.

12 ఓ రామా! రావణుడు నీ యెదుట యుద్ధమున మడియుటెఱుగము. యుద్ధానంతరము భరతుడు మమ్ముల నెల్లరను వ్యర్థముగా రప్పించినాడు.

12½-13-14 పోయివచ్చెదమని యడుగుచున్నారము. పోయివచ్చెదము. నీవు మా హృదయమున నెల్లపుడు నెలకొనియుందువు అని యడుగగా వల్లెయని యంగీకరింపగా రాజులందరును మిక్కిలి యానందముతో గూడినవారలై చేతులు జోడించుకొని శ్రీరాము నిచే పంపబడినవారై సైన్యముతో తమతమ దేశములకు పోయిరి.

15 అంత తామరరేకులవలె విశాలములైన కన్నులుగల శ్రీరామచం ద్రుడు సుగ్రీవునితో నిట్లు చెప్పెను. ఓ సుగ్రీవా! ఈ యంగదుడు నీ సుపుత్రుడు. వాయునందనుడగు హనుమంతుడును నీకు దగిన మంత్రి.

16 ఓ సౌమ్యుడా! దేవదానవులచే దిరస్కరింప శక్యముగాని కిష్కిం ధా నగరమునకు బొమ్ము. మంత్రులతో గూడినవారవై విహత కంటక రాజ్యమును బరిపాలింపుము.

ఏవముక్త్వాచ సుగ్రీవ మాశ్లిష్యచ పునఃపునః ।
విభీషణ ముపాచాథ రామో మధురయా గిరా॥ 17

లంకాం ప్రశాధ ర్మేణ ధర్మజ్ఞ స్త్వం మతో మమ ।
అహంచ నిత్యశో రాజన్ సుగ్రీవసహిత స్త్వయా॥ 18

స్మర్తవ్యః పరయా ప్రీత్యా గచ్ఛ త్వం విగతజ్వరః।
రామస్య భాషితం శ్రుత్వా ఋక్షవానర రాక్షసాః॥ 19
సాధు సాధ్వితి కాకుత్స్థం ప్రశశంసుః పునః పునః। 19½
తేషా మేవం బ్రువాణానాం వానరాణాంచ రక్షసాం। 20

హనూమా న్ప్రణతో భూత్వా రాఘవం వాక్య మబ్రవీత్। 20½

1అహం ప్రపన్నోస్మి పదాంబుజం ప్రభో భవాపవర్గం తవ యోగిభావితం । యథాంజసాఽజ్ఞాన మపార వారిధిం సుఖం తరిష్యామి తథాను శాధి మాం। 21½

తత్వజ్ఞానోప దేశేన ప్రపన్నం శాధి మాం ప్రభో। 22
ఇతి బ్రువంతం ధీమంతం ప్రేమ్ణా స రఘునందనః। 22½
2దృష్ట్వాతదా హనూమన్తం ప్రాంజలిం పురతస్థితం। 23

1. శివరామాయణే.
2. అధ్యాత్మరా. 1 స.

17 ఈవిధముగా సుగ్రీవుని గౌగలించుకొనిచెప్పి మధురములగు వచన రచనలచే విభీషణునితో శ్రీరామచంద్రు డిట్లనియె.

18_18½ నీవు ధర్మము నెరిగినవాడవని నాకు దెలియును. లంకారాజ్యమును ధర్మముగా బాలింపుము. ఓ రాజా ! నన్నును, సుగ్రీవుని బ్రతిదినము స్మరించుచుండవలయును సుమా ! ఏమియు విచారము లేనివాడవై ప్రేమతో బొమ్ము.

19½ ఈ విధముగా జెప్పుచున్న శ్రీరామచంద్రుని మాటలను విని యెలుగుబంట్లు, వానరులు, రాక్షసులును మంచిది మంచిది యని శ్రీరాముని బలుమార్లు శ్లాఘించిరి.

20½ వానరులు, రాక్షసు లీవిధముగా జెప్పుచుండ హనుమంతుడు వినయవినమిత గాత్రుండై శ్రీరామచంద్రుని యొద్దకు బోయి యా దేవునితో నిట్లు చెప్పెను.

21½ ఓ దేవా ! సంసార మోక్షమును గలిగించునదియు, యోగులచే భావింపదగినదియు నగు నీ పాదకమలద్వయమును నే నెట్లు శీఘ్రముగా దరించగలనో యా విధముగా న న్ననుగ్రహింపుము.

22_23_24_25 ✻ శ్రీరామచంద్రుడు తప్పుడు తన ముందట చేమోడ్పు గిలించి తననే గురువుగా వేవించుచు నిలుచొని యున్నవాడును,

✻ తథా అను శ్లోకాది వ్యాఖ్య. ఈ విధముగా సీతాదేవి యును ఆంజనేయునకు తత్వ ముపదేశించుటచే సీతాదేవిని

(14)

కృతకార్యం నిరాకాంక్షం జ్ఞానాపేక్షం మహామతిం। 23½
రామస్సీతా మువాచేదం బ్రూహితత్త్వం హనూమతే॥ 24
నిష్కల్మషోఽయం జ్ఞానస్యపాత్రం నో నిత్యభక్తిమాన్। 24½
*తథేతి జానకీ ప్రాహ తత్త్వం రామస్య నిశ్చితం। 25

---

* వ్యా॥ తథేత్యాది-సీతోపదేశే సీతాయాః సర్వజ్ఞత్వం శ్రీరామస్యాపి భావివృత్తజ్ఞాన మస్తీత్యేవోపలభ్యతే. తథాపి కేచన - శ్రీరామచంద్రస్య సర్వజ్ఞత్వ మసహమానాః। ఏవం ప్రలపంతి. తథాహి. అధ్యాత్మాది రామాయణేష్వేవ శ్రీరామచంద్రస్య సర్వజ్ఞత్వాదిక మస్తీతి జ్ఞాయతే। నచేత్థం వాల్మీకిరామాయణే - తత్రాపి గోవిందరాజవ్యాఖ్యానే సుతరాం న దృశ్యత ఇతి. తన్మందం.

శ్రీమద్వాల్మీకిరామాయణే, అయోధ్యాకాండే - 28 సర్గే 21 శ్లో॥ శ్రీరామంప్రతి సీతాయాః వచనం। శ్లో॥ అహం గమిష్యామి వనం సుదుర్గమం, మృగాయుతం వానరవారణైర్యుతం। ఇత్యస్య శ్లోకస్య గోవిందరాజవ్యాఖ్యా - మృగైః అయుతం - నామిశ్రిత మిత్యర్థః - అత్యేద మవధేయం వనే మారీచః మృగో భవిష్యతి. తత్ప్రసంగే నావయో ర్వియోగస్స్యాత్। తత్ర కో వా పునర్ఘటకః॥ ఇతి

సముద్రసంతరణ సీతాసందర్శనాది దుష్కర కార్యములను జేసి కృతార్థుం డయినవాడును, ఐహికాముష్మిక సుఖములను గోరని వాడును, మోక్షమునకు సాధనమయిన జ్ఞానమును మాత్రమే గోరువాడును, మహాబుద్ధిమంతుడును, ఆత్మానాత్మ వివేకము గోరువా డగు హనుమంతునిజూచి తన పార్శ్వభాగమున నున్న సీతాదేవింగాంచి - "ఈ హనుమంతుడు ఫలాభిసంధానము లేక కర్మంబుల ననుష్ఠించుటం జేసి నిష్కల్మషుడు. మనయందు నిశ్చలమయిన భక్తి గలవాడు. జ్ఞానము నుపదేశింపదగి యున్నవాడు. కాన నీతనికి తత్త్వమును ఉపదేశింపుము" అని యాన విచ్చెను.

సర్వజ్ఞత్వము కలదని తెలియుచున్నది. కొందరు సీతారాములకు సర్వజ్ఞత్వము లేదని ప్రలపింతురు. అధ్యాత్మరామాయణమందువలె శ్రీమద్వాల్మీకిరామాయణమం దెచ్చటను సర్వజ్ఞత్వము గోవిందరాజవ్యాఖ్యానమందు కనబడదందురు. అది సరికాదు. వాల్మీకిరామాయణమందును అయోధ్యకాండమున 28 వ సర్గయందు 21 వ శ్లోక మీ విధమున గలదు. శ్లో॥ నన్నును దండకారణ్యమునకు మీవెంట గొనిపొండు. అది దుర్గమమని సందేహింపకుడు. అచ్చటనే మృగములు, వానరములును కలవుగదా అని. దీనికి శ్రీమద్రామాయణమున గోవిందరాజవ్యాఖ్యానమందు, 'వానరవారణాయుతం' అనగా "అయుతం" అనగా మృగమువలెను వానరములవలెను ఉండువారుకాని యథార్థ మృగవానరములు కావు అని అర్థము, మృగరూపమున నున్న మారీచుని కారణముచే కదా మనకు వియోగము సంభవింపవలయును, అట్టి మన వియోగమును బాపి మరల సంఘటింపగలవా రెవరందురా ? వారే సుగ్రీవ హనుమ

చింతయంతం శ్రీరామంప్రతి సీతా సూచయతి. వానరై రిత్యాది- తథా మారీచః। వానరవారణై ర్వానరశ్రేష్ఠై స్సుగ్రీవాదిభిః - పునర్యాస్యామీతి. 22 శ్లో॥ అనన్య భావా మనురక్తచేతసాం త్వయా వియుక్తాం మరణాయ నిశ్చితాం। నయస్వ మాం సాధు కురుష్వ యాచనాం న తే మయాఽతో గురుతా భవిష్యతి॥ అస్య గోవిందరాజవ్యాఖ్యానం మాం నయస్వేత్యత్ర॥ పరమార్థస్తు రావణగృహీతామపి త్వయ్యేవాసక్తచిత్తామథ వేణ్యుద్గ్రథనేన మరణాయ నిశ్చితాం మాం హనుమత్ప్రేరణాది ముఖేన నయస్వేత్యర్థః।

ఇత్యత్ర సీతారామయోః భావివృత్తిజ్ఞానం సర్వజ్ఞత్వమస్తీత్యేవ గోవిందరాజస్యాభిప్రాయత్వాత్।

సీతాస్వరూప వివరణే। అద్వయతారకోపనిషది తు॥ ప్రణవ ప్రకృతి రూపత్వాత్ సీతా ప్రకృతిరుచ్యతే। స-ఈ-తా ఇతి త్రివర్ణాత్మకా సాక్షాన్మాయామయీ భవేత్। ప్రథమా శబ్దమయీ స్వాధ్యాయకాలే ప్రసన్నా। ద్వితీయా భూతలే హలాగ్రే సముత్పన్నా ఈకారరూపిణీ అవ్యక్తరూపా భవతి. శ్రీరామసాన్నిధ్యవశా జ్జగదానందకారిణీ తృతీయా తాకారవర్ణాత్మికా జగదుత్పత్తి స్థితి సంహారకారిణీ సర్వదేహినా మితి ప్రతిపాదనాత్ సీతా సర్వజ్ఞత్వం జ్ఞాతుం శక్యతే।

దాది వానరరూపమున నున్నదేవతలు కదా। కావున 22 శ్లో॥ నీకు అనన్యనై అనురక్తనై విన్నెడబాసినచో మరణించుదాననై యున్న నా యాచనను త్రోసివేయక నన్ను వెంట గొనిపొండు. నాచే మీరు సాధింపవలసినకార్యము లనేకములుకలవు-అను శ్లోకమునకు గోవిందరాజవ్యాఖ్యనము- పరమార్థమున రావణగృహీతయైన సీత తాను లంకయందు కంఠమునకు జడనురిపోసుకొనిచావవున్న సమయమున మీచే పంపబడిన హనుమంతుడు నన్ను చూచి ఈ విషయము మీకు చెప్పగలడు, పిమ్మట రావణాసురుని వధించి నన్ను తీసుకొని వెళ్ళగలరు - అని కలదు. దీనివలన సీతారాములకు తమ యవతార భావివృత్తాంతము సర్వజ్ఞత్వము కలదని గోవింద రాజవ్యాఖ్యానమునందు కూడా తెలియుచునే యున్నది. ఇక సీతాస్వరూప వివరణమందు అద్వయ తారకోపనిషత్తునం దీ విధముగా చెప్పబడినది. శ్రు॥ ప్రణవమను అక్షరప్రకృతి రూపమున నుండుటచే సీతయే ప్రకృతి యని చెప్పబడినది. కావుననే "సా - ఈ - తా" అని వర్ణత్రయముచే నా మాయయే సీతయని చెప్పబడినది. అందు సా అను ప్రథమ అక్షరమందు చెప్పబడిన సాత్విక ప్రకృతియే స్వాధ్యాయకాలమున కుశధ్వజ మహర్షికి ప్రసన్నమయినది. ఈకారాక్షర ప్రకృతియే అవ్యక్త రూపమున జనకునకు హలాగ్రరూపమున లభించినది. మూడవదగు తకార రూపిణియే రావణునిచే గ్రహింపబడిన దామసరూపిణి. ఆమె శ్రీరామచంద్రుని సమీపమున ఉన్నంతవరకే జగదుత్పత్తిస్థితిలయ కారిణియయినను జ్ఞానస్వరూపిణియై యుండును. అని ప్రతిపాదింపబడుటచే నయివిషయము సిద్ధాంతము అని తెలియుచున్నది.

హనూమతే ప్రపన్నాయ సీతా లోకైకమోహినీ। 25½

* రామం విద్ధి పరం బ్రహ్మ సచ్చిదానంద మద్వయం। 26

---

* వ్యా॥ రామం విద్ధి పరంబ్రహ్మేత్యత్ర॥ అత్ర కిం రామదృష్టిః బ్రహ్మణ్యధ్యస్తవ్యా కింవా రామే బ్రహ్మదృష్టి రధ్యస్తవ్యేతి సంశయః- కుత స్సంశయః? రామబ్రహ్మణోః సామానాధికరణ్య దర్శనాత్। గౌరశ్వ ఇతివ న్నరామ బ్రహ్మశబ్దయోః సామానాధికరణ్యం- నను మృచ్ఛరావాదివత్ వికార సామాన్యాధికరణ్యం స్యాదితిచేన్న - పరమాత్మవాక్యంచే త్తదానీంస్యాత్। తతశ్చ శ్రీరామోపాసనాధికారో బాధ్యేత। పరిచ్ఛిన్నవిగ్రహో విశ్వోపాదానంచ వ్యర్థం। కిం ప్రాప్తమితిచేత్। శ్రీరామ

25½ బ్రహ్మవిదులలో నుత్తమోత్తముడగు జనకమహారాజు యొక్క కూతురు గాన సీతయు బ్రహ్మవిద్వరిష్ఠ యాయెను. తానే సమస్త లోకముల మోహమునకు గారణభూతురాలు. కావున తానే యా మోహమును నివారింపదగియుండుటచే శ్రీరామాజ్ఞానుసారముగా హనుమంతునకు సమస్త వేదాంతములయందు విశ్రుతమైయున్న శ్రీరామతత్వము నుపదేశింపబూనెను. ఓ హనుమంతుడా!

26½-27½ * ఆదిమధ్యాంతరహితంబును, జ్ఞానానందమయంబును నై పరమాత్మయందు యోగులు రమించుచున్నారో యట్టి పరబ్రహ్మస్వరూపము శ్రీరాముడే యని యెరుంగుము. మరియు కాలత్రియాబాధ్యుండును, జ్ఞానస్వరూపుడును సజాతీయ విజాతీయ స్వగత భేదత్రియ శూన్యుండును, స్థూల సూక్ష్మ కారణరూప

---

* వ్యా॥ రామం విద్ధి పరంబ్రహ్మ॥ అను శ్లోకవ్యాఖ్యానము- ఇచ్చట రాముడనుబుద్ధి బ్రహ్మయం దధ్యాసము చేయవలయునా? లేక శ్రీరామునియందు బ్రహ్మదృష్టి యధ్యాసము చేయుదగియున్నదా? యని సందేహము కలుగుచున్నది. శ్రీరామునకు బ్రహ్మమునకు నభేదమగుటచే రామబ్రహ్మ శబ్దములకు సామానాధికరణ్య ముండుటచే నీ సందేహమున కే యవకాశము లేదు. గోవు అశ్వము అను రెండు శబ్దములకు సామానాధికరణ్య మెట్లు పొసగదో యట్లు రామబ్రహ్మ శబ్దములకు సామానాధికరణ్యము పొసగకయుండలేదు. మృచ్ఛరావాది శబ్దములయందు మృద్వికారమయిన శరావము (మూకుడు) అని వికారార్థమున సామానాధికరణ్యము పొసగియున్నటుల రామబ్రహ్మ శబ్దసామానాధికరణ్యమును వికారార్థముననే యని యేల చెప్పరాదనిన పరమాత్మవాక్యమయిన నటులే చెప్పవచ్చును. శ్రీరామోపాసనాధికారము బాధింపబడును. పరిచ్ఛిన్నమయిన నొక వికృతి నుపాసించుట వ్యర్థమే యగును, దానిచే నేమివచ్చెననగా - శ్రీరాముని

సర్వోపాధివినిర్ముక్తం సత్తామాత్ర మగోచరం ।

ఆనందం నిర్మలం శాంతం నిర్వికారం నిరంజనం॥ 27

సర్వవ్యాపిన మాత్మానం స్వప్రకాశ మకల్మషం । 7½

దృష్ట్యా బ్రహ్మైవోపాస్యం భవతి । బ్రహ్మోపాసనంచ ఫలవదితి శాస్త్రమర్యాదా । తస్మాత్ న బ్రహ్మదృష్ట్యా రామోపాసన మిత్యేవం ప్రాప్తేబ్రూమః॥ బ్రహ్మదృష్టిరేవ శ్రీరామేస్యాదితి । తస్మాత్ । ఉత్కర్షాత్. తథాచ లౌకికో న్యాయోనుగతో భవతి । ఉత్కృష్ట దృష్టివాన్ నికృష్టే అధ్యసితవ్యేతి-లౌకికో న్యాయః యథారాజదృష్టిః క్షత్తరి. సచ అవగంతవ్యః। విపరీతే ప్రత్యవాయ ప్రసంగత్వాత్ । నచ లౌకికేన న్యాయేన శాస్త్రీయా దృష్టిః నియంతుం యుక్తేతిచేత్ । అతో౽చ్యతే నిర్ధారితే శాస్త్రార్థే ఏతదేవం స్యాత్. సందిగ్ధేతు తస్మిన్ తన్నిర్ణయం ప్రతి లౌకికోపి

సమస్తోపాధి విరహితుండును అగువాడు శ్రీరాముడు. మరియు మిథ్యాభూతమగు ప్రపంచమునకు సత్తావ్యవహార మెవ్వని వలన గలుగుచున్నదో యాతడే శ్రీరాముడు. మరియు వాక్కునకును మనస్సునకును అగోచరుండు. ఏజ్ఞానమం దితరము చూడదో, ఇతరమును వినదో ఇతరము నెఱుంగదో యట్టి పరమానందజ్ఞానస్వరూపుడు శ్రీరాముడు. దోషరహితుడు, క్రియారహితుడు, రాముడు. జాయతే, అస్తి, వర్ధతే, విపరిణమతే, అపక్షీయతే, నశ్యతే అను ఆరు వికారములు లేనివాడు. కర్తృత్వాది దోషరహితుడు. మరియు నన్నిటియందు వ్యాపించి యుండువాడు శ్రీరాముడు. తనంతదాను ప్రకాశించువాడు శ్రీరాముడు. అట్టి యకల్మషుండయిన శుద్ధచిన్మాత్రుండు శ్రీరాముడని యెఱుంగుము.

బ్రహ్మమని యుపాసింపదగియున్నది యని సిద్ధించును. బ్రహ్మోపాసనము ఫలవత్తరము అని శాస్త్ర సంప్రదాయము. బ్రహ్మమును శ్రీరాముడని యుపాసించుట కంటె శ్రీరాముని బ్రహ్మ యని ఉపాసించుటయే కర్తవ్యము. బ్రహ్మమందే రామ దృష్టి యనినచో సమాధానము చెప్పబడుచున్నది.

బ్రహ్మత్వదృష్టియే శ్రీరామునియం దర్పింపదగియున్నది. ఏలనన బ్రహ్మ ముత్కృష్టము. "ఉత్కృష్టదృష్టి నికృష్టమునం దర్పింపవలయును." అను లోకన్యాయము సంగతమగును. రాజనుభావము ద్వారపాలకునియందుంచవలయును. అటులే రాముని యందు బ్రహ్మదృష్టి యుంచదగియున్నది. తద్విపరీతముగా భావించిన ప్రత్యవాయము వాటిల్లును. లౌకికన్యాయముచే శాస్త్రీయదృష్టి నియమింపబడరాదు అని యనరాదు. నిర్ధారిత మగుశాస్త్రార్థమునసే అటుల చెప్పవచ్చునుగాని సందిగ్ధమున నటుల

న్యాయ ఆశ్రీయమాణో న విరుధ్యతే। ప్రాథమ్యాద్రామ శబ్దస్య ముఖ్యార్థత్వం న్యాయావిరోధాత్ గృహీతవ్యం। ఉక్తం బ్రహ్మణి రామోపాసనమేవాత్ర ఆదరణీయం। ఫలవత్త్వాదేతి। తదయుక్తం। రామతాపిన్యాదిషు రామాయణేషు చోక్తన్యాయేన శ్రీరామస్యైవ ఉపాస్యత్వావగమాత్। ఫలంతు అతిథ్యాద్యుపాసన ఇవ శ్రీరామోపాసనేపి బ్రహ్మైవ దాస్యతి-సర్వాధ్యక్షత్వాదితి-పునశ్చ॥ శ్లో॥ ప్రణవం వైదికం ప్రోక్తం సర్వేషాం తాంత్రికంతునా ఇత్యుక్తత్వాత్ స్త్రీద్విజేతరవర్ణానాం ప్రణవరహిత రామమంత్రగ్రామం గ్రాహ్యమిత్యుక్తం భవతి. అపిచ॥ రామమంత్రేతు - రా2 - మ5- ఆహత్య 7 సంఖ్యా భవతి శ్రీరామచంద్రస్య సప్తసంఖ్యానియమత్వం బహుగ్రంథేషు - సప్తమావతారత్వేన సప్తమనక్షత్రత్వేన సప్తద్వీపాధిపతిత్వేన సప్త (హనుమ ద్విభీషణ శ్రీ సీతా రామ లక్ష్మణ భరత శత్రుఘ్నౌ)నాయకత్వేనచ సిద్ధం భవతి. అన్యచ్చ-శ్రీరామేతి త్ర్యక్షర్యాం శ్రీశబ్దార్థః ఉచ్యతే. తథాహి. శ్లో॥ మహాలక్ష్మ్యర్థకశ్చ స్యాత్ ధనార్థే రేఫ ఉచ్యతే। (ఈ, తుష్ట్యర్థో౽పరోనాదో బంధ దుఃఖ హరార్థకః॥ లక్ష్మీదేవ్యా బీజమేతత్ తేన దేవీం ప్రపూజయేత్ ఇతి-యద్వా॥ శ్రీశబ్దస్య 1 శ్రీయతే 2 శృణోతి 3 శ్రావయతి 4 శృణాతి 5 శ్రీణాతీతి పంచ విధార్థో గ్రాహ్యః॥ తేషు 1 శ్రీయతే భగవదాశ్రయా ఇతి 2 శృణోతి

కాదు మొదట రామశబ్ద ముండుటచే నద్దానినే ముఖ్యార్థముగ గ్రహింపవలయును. ఫలముగల దగుటచే బ్రహ్మోపాసనమే యాదరణీయ మనుట తగదు. రామతాపిన్యాదుల యందును రామాయణమునందును పై న్యాయము ననుసరించి శ్రీరాము డుపాస్యుడనియు, అతిథ్యుపాసనాదులయందు వలె రామోపాసనము నందును బ్రహ్మయే సర్వాధ్యక్షుడుగాన ఫలము నొసగు ననుట యుక్తియుక్తము.

ఇంతమాత్రమే గాక - శ్లో॥ రామమంత్రమందు ప్రణవము వైదికమనియు అది ద్విజులకు మాత్రమే అర్హమనియు తదితర సర్వ స్త్రీద్విజేతరులకును ప్రణవరహిత రామమంత్రములే గ్రాహ్యములని చెప్పబడియున్నది. మరియును ద్వ్యక్షర రామ మంత్రమందు గల "రా" యను ప్రథమాక్షరమునకు 2 అనియును "మ" యన 5 అనియును ఆ రెండును కలిపిన సప్తసంఖ్యాక మగుననియును తాత్పర్యము. శ్రీరామచంద్రునకు అనేక గ్రంథములయందు ఏడవ యవతార మగుటవలనను, ఏడవ నక్షత్రమందు జన్మించుటవలనను సప్తద్వీపాధిపతి అగుటవలనను - 1 హనుమ 2 విభీషణ 3 సీత 4 శ్రీరామ 5 లక్ష్మణ 6 భరత 7 శత్రుఘ్ను లను సప్తనాయకులును శ్రీరామస్వరూపులే యగుటవలనను సప్త సంఖ్యాకత్వము సిద్ధమగుచున్నది యని కలదు. శ్రీరామ యను త్ర్యక్షరాత్మక మైన రామమంత్రమందు గల శ్రీ శబ్దమునకు అర్థము చెప్పబడుచున్నది. శ్రీయన 1 భగవదాశ్రయము కల దనియు 2 భగవద్గుణానుభవ శ్రవణ మనియు

మాం విద్ధి మూలప్రకృతిం సర్గస్థిత్యంత కారిణీం। 28

తస్య సన్నిధి మాత్రేణ సృజామీద మతన్ద్రితా। 28½

* తత్సాన్నిధ్యా న్మయాసృష్టం తస్మిన్నారోప్యతే
ఽబుధైః॥ 29

భక్తజనార్తిం 3 శ్రావయతి స్వీయాభయదానం 4 శృణాతి నాశయతి నిఖిలాన్ దోషానితి 5 శ్రీణాతి సమస్తదోష హారిణీ స్వీయ గుణైర్జగత్ పూరయిత్వా తేషాం ప్రీణాతీ త్యర్థః - తథాచ శ్రీరామమంత్ర గ్రహణ పరిగ్రహేతు - నాస్తి నక్షత్ర సంబంధో న నిమిత్త నిరీక్షణం। శ్రద్ధైవ కారణం నిత్యం రామమంత్ర పరిగ్రహే॥

---

* వ్యా॥ తత్సాన్నిధ్యా దిత్యత్ర। రామం విద్ధీత్యారభ్య ఏతచ్ఛ్లోకపర్యంతం అజ్ఞానాద్వైపరీత్య లోకదృష్టి ముద్దిశ్యోక్తం-తథాచ. స్కందోపనిషది శ్రుతిః। న నిజం నిజవద్భాతి అంతఃకరణ జృంభణాత్। అంతఃకరణనాశేన సంవిన్మాత్ర స్థితో హరిః ఇతి।

28½ శ్రీరాము డట్టివా డగుచో జగత్కారణత్వ మాతనియం దెట్లు పొనగును? అనిన సమాధానము చెప్పుచున్నాను. నేను దాని దాని కుపాదానకారణములయిన మహదాదులకు మూలమై మాయ యని నామాంతరము గలదానను. నేనే జగదుత్పత్తి స్థితి లయములను గావించుదానను, అయితే రాముడే జగత్కారణుడని శ్రుతుల యందు చెప్పబడియున్నదే యనిన నేను రాముని సన్నిధాన మాత్రంబుననె తత్సంకల్పములకు వశంవదనయి, యతంద్రితనయి యీప్రపంచమును సృష్టించుచున్నాను. కావున నేచేయు కార్యములన్నియు రాముని కార్యంబులుగా జెప్పబడుచున్నవి.

29 *అ రాముని సన్నిధానమువలన నేను సృజియించుచున్నాను. రామసన్నిధానమున నేను సృజించుచున్నానని తెలియక పామరులు నా కార్యములను శ్రీరాముని యం దారోపించుచున్నారు.

---

3 ఇతరులకు బోధించునదియు 4 సమస్తదోష పరిహారిణి యనియు 5 జగత్తునకు సృష్టి స్థితులను గలిగించునది యని 5 యర్థములు గలవు. అట్టి 108 శ్రీరామమంత్రోపదేశములకును శ్రీరామచంద్రుని శ్రద్ధయే ముఖ్యముహూర్తము కాని తదితర తిథివార నక్షత్ర లగ్నాదులతో పనిలేదనియును శాస్త్రములందు చెప్పబడినది.

---

*వ్యా. తత్సాన్నిధ్యాత్॥ అను శ్లోక వ్యాఖ్యానము.
రామంవిద్ధి పరంబ్రహ్మ - యను శ్లోకము మొదలు 29శ్లో॥వరకు వైపరీత్యలోకదృష్టి నుద్దేశించి చెప్పబడియున్నది. స్కందోపనిషత్తునందు - న నిజం నిజవద్భాతి అంతఃకరణ జృంభణాత్। అంతఃకరణనాశేన సంవిన్మాత్రస్థితో హరిః॥ అని యున్నది.

*అయోధ్యానగరే జన్మ రఘువంశేఽతి నిర్మలే ।
విశ్వామిత్ర సహాయత్వ మహల్యాశాపమోచనమ్॥ 30

మత్పాణిగ్రహణం పశ్చా ద్భార్గవస్య సమాగమం ।
అయోధ్యానగరేవాసో దండకే వసనం తతః॥ 31

---

* వ్యా. అయోధ్యానగరే జన్మ త్యారభ్య- నిర్వికారే ఖిలాత్మని । ఇతి 34½ శ్లోకాంతేన ప్రకారేణ శ్రీరామస్య కేవల నిర్గుణ పరంబ్రహ్మత్వం దృశ్యతే । సీతావిషయేపి సీతోపనిషది॥ శ్రు॥ మూలప్రకృతిరూపత్వా త్సా సీతా ప్రకృతిస్స్మృతా । ఇచ్ఛాశక్తి క్రియాశక్తి జ్ఞానశక్తిరితి శ్రీదేవ్యైవ త్రివిధం రూపం కృత్వా భగవత్సంకల్పానుగుణ్యేన లోక రక్షణార్థం నానారూపాణి ధారయతి । శ్రీరితి-లక్ష్మీరితి వక్ష్యమాణా సీతాదేవ్యైవ విరాజతే । భూదేవీతు ససాగరాంభః సప్తద్వీపా వసుంధరా । భూరాది చతుర్దశ భువనానా మాధారాధేయా ప్రణవాత్మికా ఇతి జ్ఞాయతే। నీళానామక విద్యున్మాలినీతు సర్వౌషధీనాం సర్వప్రాణినాం పోషణార్థం సర్వరూపాభవతి- ఇత్యాదినా ప్రతిపాదితం.

అద్భుతరామాయణే 1 సర్గేపి -

జానకీ ప్రకృతి స్సృష్టే రాదిభూతా మహాగుణా ।
తపస్సిద్ధి స్స్వర్గసిద్ధి ర్భూతి ర్భూతిమతాం సతీ॥
విద్యావిద్యాచ మహతీ గీయతే బ్రహ్మవాదిభిః ।

30-31 * అయోధ్యానగరమునందు మహనీయమైన రఘువంశంబునం జన్మించుటయు, విశ్వామిత్రునకు సహాయుండయి యాగసంరక్షణము సేయుటయు, అహల్యాశాపశమనంబు సేయుటయు, అటుపిమ్మట నన్ను వివాహమాడుటయు, పరశురామ గర్వభంగంబు సేయుటయు, అయోధ్యానగరంబున నాతోడ బండ్రెండు సంవత్సరముల సుఖముగా నుండుటయు, దండకారణ్యమునకు బోవుటయు -

---

* అయోధ్యా నగరేజన్మ॥ అనునది మొదలు నిర్వికారేఖిలాత్మని॥ అను 34½ శ్లో॥వరకు చెప్పబడినవిధముగా సీతాస్వరూపము సీతోపనిషత్తునందును కలదు. సీత మూలప్రకృతిరూపిణి యగుటచే ప్రకృతి యని చెప్పబడియున్నది శ్రీదేవి - ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి జ్ఞానశక్తి యని మూడు విధములయిన రూపములను ధరించి భగవత్సంకల్పానుగుణముగ లోకసంరక్షణమునకై అనేక రూపములను ధరించుచున్నది. శ్రీ యనియు, లక్ష్మి యనియు సీతాదేవియే తెలియబడుచున్నది. భూదేవి సముద్రముల సప్తద్వీపములతో గూడిన భూరాది చతుర్దశలోకముల కాధారభూతయై ఓంకారస్వరూపిణియైయున్నది. నీళాయనునది విద్యున్మాలిని. ఆమె సర్వౌషధులకును, సర్వప్రాణులకును, పోషణమునకై సర్వరూపములు గలది యగుచున్నది. అని యున్నది.

అద్భుతరామాయణమున 1 వ సర్గయందును - సీత సృష్టికి కారణభూతురాలయిన సత్వరజస్తమోగుణాత్మికయగు ప్రకృతి. ఆమెనే బ్రహ్మవాదుల తపస్సిద్ధి యనియు, స్వర్గసిద్ధి యనియు, భూతిమంతుల సద్భూతి యనియు విద్యా విహావిద్యా యనియును

*మాయామారీచమరణం మాయాసీతా హృతి స్తథా ।
వాలినస్తు వధః పశ్చాత్ సీతాన్వేషణ మేవచ॥ 32

ప్రకృతి ర్వికృతి ర్దేవీ చిన్మయీ చిద్విభాసినీ॥
తస్యా విలసితం సర్వం జగదేత చ్చరాచరం ।
యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి సువ్రత ।
అభ్యుత్థాన మధర్మస్య తదా ప్రకృతిసంభవః॥
రామస్సాక్షా త్పరంజ్యోతిః పరంధామా పరః పుమాన్ ।
ఆకృతౌ పరమో భేదో న సీతా రామయోర్యతః ।
రామస్సీతా జానకీ రామభద్రో నాణుర్భేదో నైతయోర స్తి కశ్చిత్ । సంతో బుద్ధ్వా తత్త్వమేతద్విబుద్ధాః పారం యాతా స్సంసృతే ర్మృత్యువక్త్రాత్॥ రామోచింత్యో నిత్యచి త్సర్వసాక్షీ స ర్వాంతస్థః సర్వలోకైకకర్తా । భర్తా హర్తాఽనందమూ ర్తి స్త్రిధామా సీతా యోగా చ్చింత్యతే యోగిభిస్సః॥ అపాణిపాదో జవనో గృహీతా పశ్యత్యచక్షుః సశృణోత్యకర్ణః । సవేత్తి విశ్వం నహితస్య వేత్తా తమాహు రగ్ర్యం పురుషం పురాణం॥

---

*వ్యా॥ మాయాసీతేత్యత్ర - కూర్మపురాణే ఉత్తర భాగే 34 అధ్యాయే హ్యేవమేవార్థో వర్ణితః । తథాహి॥
శ్లో॥ రామస్య సుభగాం భార్యాం రావణో రాక్షసేశ్వర॥

32 * మాయామారీచుని జంపుటయు, మాయాసీతను రావణు డపహరించుకొని పోవుటయు, అటుపిమ్మట వాలిని జంపుటయు, సీతను వెదకుటయు వెదకించుటయు —

చెప్పుచున్నారు. ఈ చరాచరాత్మక ప్రపంచకమంతయు నా దేవీ విలసితము. ఆ దేవియే ప్రకృతి, వికృతి, చిద్విభాసిని యని చెప్పబడుచున్నది. ధర్మ మెప్పుడెప్పుడు క్షీణించుచుండునో. అధర్మము ప్రబలుచుండునో - అప్పుడు ఓ సువ్రతుడా । ప్రకృతి పుట్టుచున్నది. శ్రీరాముడు సాక్షా త్పరంజ్యోతిస్స్వరూపుడు. ఉత్తమ తేజస్సు. పరమపురుషుడు, ఆకృతియం దుభయులకు భేదమున్నను, సీతారాములకు యథార్థముగా భేదము లేదు. శ్రీరాముడే సీత. సీతయే శ్రీరాముడు. వారిరువురకు భేద మిసుమంతయును లేదు. సత్పురుషు లీ తత్త్వమును బుద్ధిచే విమర్శించి కనుగొని మృత్యుముఖమగు సంసార సముద్రమును దరించిరి. శ్రీరాముడు నిత్యుడు నిత్యజ్ఞానస్వరూపుడు. సర్వసాక్షి. అన్నిటియందునుండువాడు. సర్వలోకములకు కర్తయైనవాడు. కాపాడువాడు. సంహరించువాడు నిత్యానంద స్వరూపుడు. మాయాసంబంధము వలన నాతని సగుణునిగా యోగు లెరుంగుచున్నారు. హస్తములు, పాదములు, లేనివాడయ్యును మిక్కిలి వేగముగా బోవువాడును, గ్రహించువాడు నగుచున్నాడు. నేత్రములు లేనివాడయ్యును చూచుచున్నాడు. చెవులు లేనివాడయ్యు వినుచున్నాడు. విశ్వ మాతని నెరుంగదు. అతడు విశ్వము నెరుంగుచున్నాడు. అట్టివాడే పురాణపురుషుడని పెద్దలు వచించుచున్నారు.

---

* వ్యా మాయాసీత నపహరించుట యనుచోట కూర్మపురాణమున ఉత్తరభాగమున 34 వ అధ్యాయమునందును ఈ విషయము వర్ణింపబడియున్నది. "సుందరాంగి యగు శ్రీరాముని

సేతుబంధశ్చ జలధౌ లంకాయాశ్చ నిరోధనం ।
రావణశ్చ వధోయుద్ధే సపుత్రస్య దురాత్మనః॥ 33
అయోధ్యా నగరే పశ్చా ద్రాజ్యే రామాభిషేచనం । 33½
ఏవమాదీని కర్మాణి మయైవా చరితాన్యపి॥ 34
1ఆరోపయంతి రామేస్మి న్నిర్వికారేఖిలాత్మని । 34½

సీతాం విశాలనయనాం చకమే కాలచోదితః । గృహీత్వా మాయయా వేషం చరంతం విజనేవనే । విజ్ఞాయ సా చ తద్భావం స్మృత్వా దాశరథిం పతిం । జగామ శరణం వహ్నిమా వివేశ శుచిస్మితా॥ అథావసథ్యా ద్భగవా న్హవ్యవాహో మహేశ్వరః । ఆవిరాసీ త్సుదీప్తాత్మా తేజసా నిర్దహన్నివ । సృష్ట్వా మాయామయీం సీతాం రావణస్య వధేచ్ఛయా । సీతా మానీయ రామేష్టాం పావకోంతరధీయత । కృత్వాతు రావణవధం రామో లక్ష్మణసంయుతః । సమాదాయా వదత్సీతాం శంకాకులిత మానసః। సా ప్రత్యయాయ భూతానాం సీతామాయామయీ పునః॥ వివేశ పావకం దీప్తం దదాహ జ్వలనో పితాం । దగ్ధ్వా మాయామయీం సీతాం భగవాను గ్రదీధితిః । రామాయాదర్శయ త్సీతాం పావకోసౌ సురప్రియ ఇత్యాది వివరణం తత్రాస్తి

---

(1) దేవీరామాయణం.

33-34-34½ సముద్రమునందు సేతువును బంధించుటయు లంకానగరమును ముట్టడించుటయు, దుర్మార్గుడగు నా రావణుని యుద్ధమున పుత్రసమేతముగా జంపుటయు, అగ్నినుండి నన్ను స్వీకరించుటయు, మరల నయోధ్యానగరమున శ్రీరామునకు పట్టాభిషేకము సేయుటయు మున్నగు కార్యము లన్నియును నాచే జేయబడినవి. అయినను వికారరహితుడును అఖిలాత్ముడగు నా దేవునియం దాకార్యముల నజ్ఞు లారోపించుచున్నారు.

భార్యను రావణుడు కాలప్రేరితుడై అపహరింపదలచెను. జనసంచారము లేని యా వనమునందు మాయాకల్పిత వేషమును ధరించి తిరుగుచున్న ఆతని యభిప్రాయము నెరింగి తనభర్తయగు శ్రీరాముని దలచి శుచిస్మితయగు నా సీత యగ్నిని శరణుజొచ్చెను. ఆ యావసథ్యము నుండి హవ్యవాహనుడు దీప్తాత్ముడయి తేజస్సుచే వెలుగుచు రావణ సంహారార్థమై మాయాసీతను గల్పించి - యథార్థసీతను తనలో దాచి యగ్నిదేవుం డంతర్హితుం డాయెను. శ్రీరామచంద్రుడు సోదరుడగు సౌమిత్రితో గూడినవాడయి సంగరరంగమున రావణుని వధించి సీతను జేకొన శంకాకులిత మానసుండై యుండెను. సర్వభూతములు విశ్వసించుటకై మాయాసీత యగ్నిలో బ్రవేశించెను. సురప్రియుడగు నా వీతిహోత్రుడు మాయాసీతను దహించి యథార్థసీతను శ్రీరాముని మ్రోలనుంచి చూపించెను" అని యున్నది.

రామో న గచ్ఛతి న తిష్ఠతి నానుశోచ
త్యాకాంక్షతే త్యజతి నో న కరోతి కించిత్ ।
ఆనందమూర్తి రచలః పరిణామహీనో
మాయాగుణా ననుగతో హి తథా విభాతి॥ 35½

సీతా ఉవాచ :-

తత్త్వంతు రామ ఏవ త్వాం వక్ష్యతి శృణు మారుతే । 36
హిత ముక్తం మయా శ్రీత్వ న్మంత్రం రామః
ప్రదాస్యతి॥ 36½
1స్త్రియ శ్శూద్రాదయశ్చాపి బోధయేయు ర్హితాహితే॥ 37
యథార్థం మాననీయాశ్చ నార్హాం త్యాచార్యతాం క్వచిత్। 37½
*నజాతు మంత్రదా నారీ న శూద్రో నాంతరోద్భవః । 38
నాచార్యః కులజాతోపి జ్ఞానభక్త్యాది వర్జితః॥ 38½

వ్యా॥ నజాతీత్యత్ర -
సూత సంహిత :-
ఉత్తమో బ్రాహ్మణః ప్రోక్తో మధ్యమో క్షత్రియ స్తథా ।
అధమో వైశ్య ఇత్యుక్త స్సర్వశాస్త్రార్థ వేదిభిః॥ బ్రాహ్మ
ణో క్షత్రి విట్ఛూద్ర స్త్రీణాం చైవ గురుర్భవేత్ । క్షత్రి

---

1. శాండిల్య సం. 3వ అధ్యాయం.

35½ శ్రీరాముడానంద స్వరూపుడు. అచంచలుడు. నిర్వికారుడు. మాయా సంబంధము వలన బ్రపంచాకారముగా గనబడు చున్నాడు. గాని యతడెంత మాత్రము నెచటికి బోవువాడు కాడు. నిలుచుటయు లేదు. దేనికిని దుఃఖించుటయు లేదు. దేనిం గోరుటలేదు. విడుచుటయు లేదు. అతడెంత మాత్రమును నేకార్యమును జేయుటయును లేదు, అని సీతాదేవి హనుమంతున కుపదేశించెను.

36½ ఓ వాయునందనుడా ! తత్వమును నీకా రామచంద్రుడే వచింప గలడు.

37½-38½ * స్త్రీలు శూద్రులున్నగువారలు హితాహితములనుమాత్రమే చెప్పవచ్చును, కాని వార లాచార్యత్వమునకు తగరు. పూజ్యులగు పెద్దలు యధార్థము నుపదేశింతురు, స్త్రీ యెన్నటికి మంత్రము నుపదేశింపజనదు. అటులే శూద్రులను మంత్రము నుపదేశించుట కెంతమాత్రమును తగరు, బ్రాహ్మణేతర జాతులు అచార్యులు కానేరరు. సత్కులమునందు బుట్టినవారయ్యును, జ్ఞానభక్త్యాదిరహితుడు ఆచార్యుడు కాజాలడు.

వ్యా॥ సూతసంహితయం దిటుల కలదు. ఏమన - బ్రహ్మ క్షత్రియ వైశ్యులు ఉత్తమ మధ్యమాధములని సర్వశాస్త్రవిదులందురు. ఈ మువ్వురకును స్త్రీ శూద్రులకును బ్రాహ్మణుడు గురువగును. ఒకవేళ అపత్కాలమున క్రింది జాతులకు పై జాతివారు

యో వైద్య శూద్రాణాం వైశ్యో శూద్రస్యవై గురుః॥ శూద్రాణాంచ తథా స్త్రీణాం గురుత్వం న కదాచన॥

ఉపరిష్ఠ శ్లోక వ్యాఖ్యా॥

గురు శబ్దార్థః॥ గృహ్ణాతి ఉపదిశతి ధర్మ మితి గురుః॥ 2 గిరత్య జ్ఞానదో గురుః॥ 3 గీయతే స్తూయతే దేవ గంధర్వాదిభిరితి గురుః॥ 4 శ్లో॥ గుశబ్ద స్త్వంధకారస్యాత్ రుశబ్ద స్తన్నిరోధకః। అంధకార నిరోధిత్వా ద్గురురి త్యభిధీయతే॥ ఇతి- 5 గుకారశ్చ గుణాతీతో రుకారో రూప వర్జితః గుణాతీత మరూపంచ య స్తత్వం స గురు స్స్మృతః॥ ఇతి - తథాపి - అజ్ఞానాత్ అనభిజ్ఞం గురుం ప్రాప్య విజ్ఞాయతం త్యక్త్వా సంశయచ్ఛేదకారకం గుర్వంతరంతు గత్వాన నైతద్దోషేణ లిప్యతే॥ మధులుబ్ధో యథాభృంగః పుష్పాత్పుష్పాంతరం వ్రజేత్॥ జ్ఞానలుబ్ధ స్తథా శిష్యో గురో ర్గుర్వంతరం వ్రజేత్॥

పునశ్చ సూతసంహితాయాం - శ్లో॥ అశాస్త్రోపదేశంతు యో గృహ్ణాతి దదాతి యః। భుంక్తేతా వృథా ఘోరా న్నరకా నేకవింశతిః। శూద్రశిష్యం తథాచైవ నారీశిష్యం తథా ద్విజం। చండాల కర్మణా నిత్యం యో

వులు కూడా గురువులు కావచ్చును. కాని స్త్రీ లెన్నటికిని గురువులు కాజాలరు. ఇటుల నువరి చెప్పబడిన గురువను శబ్దమున కర్థమేమన చెప్పబడుచున్నది. 1 గృహ్ణాతి అను ధాతువుచే యోగ్యుడయిన శిష్యుని స్వీకరించి ధర్మము చెప్పువాడు గావున నాతనికి గురువని పేరు. 2 గిరయతి - శబ్దార్థజ్ఞానము తెలియజేయువాడు గురువు. 3 గీర్యతే యని - దేవ గంధర్వాదులచే సహితము స్తుతింపబడువాడు కావున గురుడని పేరు. గు-శబ్దమున కంధకారమని యర్థము. రు-శబ్దమునకు దానిని పోగొట్టువాడని యర్థము. కావున నజ్ఞానాంధకారమును పోగొట్టువాడే గురుడు. 5. లేక గు-కారమునకు గుణాతీతుడనియును, రు-కారమునకు రూపరహితుడనియును అర్థము. కావున గుణాతీత రూపరహిత పరబ్రహ్మమునకే గురువని పేరు. ఇటువంటివాడని తెలియక ఎవరయినను పొరపాటుచే తెలియనివానిని గురువుగా స్వీకరించి ఆతని సంగతి తెలిసి - అట్టివానిని వదలి - సర్వసందేహ నివారకుడగు మరొక సద్గురువు నాశ్రయించుట శిష్యుని కేమాత్రమును దోషము కాదు.

లోకమందు తేనెయం దాసక్తి గల తేనెటీగ ఒక పుష్పము నుండి మరొక పుష్పము నెట్లాశ్రయించునో - అటులనే జ్ఞానాపేక్ష గల శిష్యు డెంతమంది గురువుల నయినను ఆశ్రయింప వచ్చును.

మరల నా సూతసంహితయందే ఇటుల కలదు. ఏ గురువు తనకు తెలియని యశాస్త్రీయ తత్వోపదేశము శిష్యునకు చేయునో - దాని నెవడు స్వీకరించి యాచరించునో వా రుభయులును 21 నరకము లనుభవింపవలసినవారేఅగుదురు. శ్లో॥ ఏ ద్విజుడు శూద్రశిష్యుడో, లేక స్త్రీ శిష్యుడో అట్టి త్రైవర్ణికులను ప్రభువు - చండాలులు చేయవలసిన కర్మలయందు నియోగింపవలయును.

జయేత్తు నరాధిపః॥ మనుః:- నపత్నీం దీక్షయేద్భర్తా నపితా దీక్షయేత్సుతాం। నపుత్రంచ తథాభ్రాతా భ్రాతరంచనదీక్షయేత్॥ రుద్రయామళే ప్యేవమేవాస్తి. యజుర్వేదీయముక్తికోపనిషత్- హనుమానువాచ॥ మం॥ రామ త్వం పరమాత్మాఽసి సచ్చిదానంద విగ్రహః, త్వద్రూపం జ్ఞాతుమిచ్ఛామి తత్త్వతో రామముక్తయే॥ అనాయాసేన యేనాహం జీవన్ముక్తో భవామ్యహం॥ శ్రీరామ ఉవాచ- సాధుపృష్టం మహాబాహో వదామి శృణు తత్త్వతః, వేదాంతే సుప్రతిష్ఠోఽహం వేదాంతం సముపాశ్రయః- హనుమానువాచ :- వేదాంతాః కే రఘుశ్రేష్ఠ వర్తంతే కుత్రతే వద। రామ వేదాః కతివిధా తేషాం శాఖాశ్చ రాఘవ॥ తాసూపనిషదః కాస్స్యుః కృపయా వద తత్త్వతః॥

శ్రీరామః :- ఋగ్వేదాది విభాగేన వేదాశ్చత్వార ఈరితాః, తేషాం శాఖా హ్యనేకాస్స్యు స్తాసూపనిషద స్తథా॥ ఋగ్వేదస్యతు శాఖాస్స్యు రేకవింశతి సంఖ్యయా, నవాధిక శతం శాఖా యాజుషో మారుతాత్మజ। సహస్రసంఖ్యయా జాతా శ్శాఖాస్సామ్నః పరంతప, అథర్వణస్య శాఖాస్స్యుః పంచాశద్భేదతో హరే, ఏకైకస్యాస్తు శాఖాయా ఏకైకోపనిషన్మతా, ఈశ కేన కఠప్రశ్నేత్యష్టోత్తరశతం వరం,

మనుస్మృతియందును, రుద్రయామళమందును విటుల కలదు. భార్యకు భర్తయును, కుమారునకును కూతురికిని తండ్రియును, సోదరున కన్నయును దీక్ష నీయకూడదు. అవి కలదు.

ఇటుల సీతాదేవి చెప్ప విని హనుమంతుడు శ్రీరామచంద్రునకు నమస్కరించి ఇటుల ప్రశ్నించెను. (యజుర్వేదీయ ముక్తికోపనిషత్తునం దీ విధమున కలదు.) ఓ శ్రీరామచంద్రా! నీవు సాక్షత్పరమాత్మవు. సచ్చిదానందమే స్వరూపముగా గలవాడవు. అనాయాసముగా నే నెటుల జీవన్ముక్తుడ నగుదునో అట్టి నీ యథార్థస్వరూపమును నాకు తెలుపుడన శ్రీరామచంద్రుడు చెప్పుచున్నాడు. నేనువేదాంతము నెడి ఉపనిషత్ప్రతిపాద్యుడను అని తెలుసుకొను మన - మరల హనుమంతుడిట్లు శ్రీరాముని ప్రశ్నించుచున్నాడు. ఓ శ్రీరామచంద్రా! వేదశాఖ లెన్ని? వాటి అంతములగు వేదాంతోపనిషత్తు లెన్ని! ఎచ్చట గలవు? అన శ్రీరామచంద్రుడు చెప్పుచున్నాడు. ఓ యాంజనేయా! ఋగ్యజుస్సామాథర్వములని వేదములు నాలుగును అనాదులు. అవి వేదవిదుల వాక్కులందు గలవు. వాటికి అనేక శాఖలు గలవు. ప్రతి వేద శాఖాంతమునను వేదాంతమను నుపనిషత్తుండును. అందు ఋగ్వేదమునకు 21 శాఖలు - యజుర్వేదమునకు 109 యును - సామవేదమునకు 1000 యును, అధర్వవేదమునకు 50 శాఖలును కలవు. అవన్నియును లభింపనిచో ఈశ - కేన - కఠప్రశ్నాదు

మాండూక్యమేక మేవాలం ముముక్షూణాం విముక్తయే,
తథాప్యసిద్ధంచే ద్జ్ఞానం దశోపనిషదం పఠ, జ్ఞానం
లబ్ధ్వా చిరాదేవ మామకం ధామయాస్యసి॥

తథాపి దృఢతానోచే ద్విజ్ఞాన స్యాంజనాసుత, ద్వాత్రింశాఖ్యోపనిషదం సమభ్యస్య నివర్తయ, విదేహముక్తావిచ్ఛాచే దష్టోత్తరశతం పఠ, ఇద మష్టోత్తరశతం నదేయం యస్య కస్యచిత్, సమ్యక్పరీక్ష్య దాతవ్య మేవ మష్టోత్తరం శతం॥ అనామగోత్రం మమరూప మీదృశం. భజస్వ నిత్యం పవనాత్మజాహం, దృశి స్వరూపం గగనోపమం పరం, సకృద్విభాంతం హ్యజమేక మక్షరం॥ ఇత్యుక్తవాన్ - పునశ్చ తదష్టోత్తరశతోపనిషత్సు -

1.	ఆరుణికోఽపనిషదాది సన్యాసోపనిషదః	20
2	అద్వయతారకాది యోగోఽపనిషదః	20
3.	అక్ష్యుపనిషదాది వేదాంతోఽపనిషదః	24
4	అవ్యక్తోఽపనిషదాది వైష్ణవోపనిషదః	14
5	అక్షమాలికోఽపనిషదాది శైవోఽపనిషదః	15
6	త్రిపుర ఉపనిషదాది శక్త్యుపనిషదః	8
7.	మహానారాయణీయాది యాజ్ఞికోపనిషదః	7
	సర్వ మాహాత్మ్య ఉపనిషదః	.08

ఇతి వేదితవ్యః.

లను 108 ఉపనిషత్తులను పఠించిన చాలును. అసలు వాటియందుగల మాండూక్యమను నుపనిషత్తు ఒకటివలననే జ్ఞాన మబ్బును. అంత సూక్ష్మబుద్ధి లేనివానికి 10 ఉపనిషత్తులు పఠించినచో నా స్వరూపమను ముక్తి లభించును. ఒకవేళ నీ కంతమాత్రముచే జ్ఞానము దృఢము కాకున్నచో 32 ను, అది గాకున్నచో 108 ఉపనిషత్తులను పఠింపుము. కాని ఈ ఉపనిషద్విద్య శిష్యులను పరీక్షించి అధికారి యైనచో నుపదేశింపుము. అందరికిని చెప్పరాదు. వాటియందు చెప్పబడిన నామ రూప గోత్ర దూర సమీపాది రహితమయిన స్వస్వరూపమును భజింపుము. నేను చూడబడు వాడను గాను. చూచెడి తెలివియే నేను. చావు పుట్టుకలు లేని ఒకడనయి ఆకాశమువలె ప్రకాశించెడి అక్షరస్వరూపుడనని చెప్పెను.

మరల నా 108 ఉపనిషత్తులందును -

1-	ఆరుణికోఽపనిషదాది సన్యాసోపనిషత్తులు	20
2-	అద్వయతారకాది యోగోఽపనిషత్తులు	20
3-	అక్ష్యుపనిషదాది వేదాంతోఽపనిషత్తులు	24
4-	అవ్యక్తోఽపనిషదాది వైష్ణవోఽపనిషత్తులు	14
5-	అక్షమాలికోఽపనిషదాది శైవోపనిషత్తులు	15
6-	త్రిపురోఽపనిషదాది శక్త్యుపనిషత్తులు	8
7-	మహానారాయణీయాది యాజ్ఞికోఽపనిషత్తులు	7

ఇవన్నియును కలసి 108 ఉపనిషత్తులని తెలియవలెను.

1తతో రామః స్వయం ప్రాహ హనూమంత ముపస్థితం। 39

శృణు తత్వం ప్రవక్ష్యామి హ్యాత్మానాత్మపరాత్మనాం। 39½

ఆకాశస్య యథాభేద స్త్రివిధో దృశ్యతే మహాన్। 40

జలాశయే మహాకాశ స్తదవచ్ఛిన్న ఏవహి।
ప్రతిబింబాఖ్య మపరం త్రివిధం దృశ్యతే నభః॥ 41

బుధ్యవచ్ఛిన్నచైతన్య మేకం పూర్ణ మథాఽపరం।
ఆభాస స్త్వపరం బింబ భూతమేవం త్రిధాచితిః॥ 42

1. అధ్యాత్మ. బాం, 1 స.

39 అంత శ్రీరామచంద్రుడు హనుమంతునకు ప్రకృతాంశమును గురించి తానే యిట్లని యుపదేశించెను.

39½ 1 ఈశ్వరుడు 2 జీవుడు 3 శుద్ధచైతన్యము ఈ మూడు పదార్థముల స్వరూపమును జెప్పెద వినుము.

40 ఎటుల నాకాశము మూడు విధములుగా నగుపడుచున్నదో ఆ ప్రకారంబున బరిశుద్ధచైతన్యమును మూడువిధములుగా గన్పట్టుచున్నది.

41 తటాకమునందు వ్యాపించి తటాకమునకంటె భిన్నముగా నగుపడక యున్న యాకాశము వకటి, ఆ తటాకమునందు ప్రతిఫలించిన ప్రతిబింబాకాశము రెండు, మూడవది మహాకాశము. ఇది తటాకమునందును, తటాక బహిఃప్రదేశమునందును సర్వవ్యాపకమై యుండును. ఇట్లాకాశము తటాకావచ్ఛిన్నాకాశము, తటాక ప్రతిబింబాకాశము, మహాకాశము అని మూడు విధములుగా తెలియబడుచున్నది.

42 తటాకావచ్ఛిన్నాకాశము, ప్రతిబింబాకాశము - ఈ రెండును మహాకాశమునకంటె భిన్నములుగా నగుపడుచున్నను స్వరూపభిన్నములు కావియటుల- బుద్ధ్యవచ్ఛిన్న చైతన్యము బుద్ధిప్రతిబింబచైతన్యమును బుద్ధిరూపమయిన యుపాధిచేత బరిశుద్ధచైతన్యమునకంటె భిన్నములుగా దోచుచున్నవే కాని స్వరూపముచే నెంతమాత్రము భిన్నములు కానేరవు. మరియు నుపాధి మిథ్య యగుటచే తదవచ్ఛిన్న ప్రతిబింబము యొక్క యవచ్ఛిన్నత్వమును, ప్రతిబింబత్వమును మిథ్యయని యెరుంగవలయును.

సాభాసబుద్ధేః కర్తృత్వ మవిచ్ఛిన్నేఽవికారిణి ।
సాక్షి ణ్యారోప్యతేభ్రాంత్యా జీవత్వంచ తథాఽబుధైః ॥ 43

ఆభాసస్తు మృషాబుద్ధే రవిద్యాకార్య ముచ్యతే।
అవిచ్ఛిన్నంతు తద్బ్రహ్మ విచ్ఛేదస్తు వికల్పతః॥ 44

అవిచ్ఛిన్నస్య పూర్ణేన ఏకత్వం ప్రతిపాద్యతే ।
తత్త్వమస్యాదివాక్యైశ్చ సాభాస స్యాహమ స్తథా॥ 45

1ఐక్యజ్ఞానం యదోత్పన్నం మహావాక్యేనచాత్మనోః ।
తథాఽవిద్యా స్వకార్యైశ్చ నశ్యత్యేవ నసంశయః॥ 46

నిత్య స్సర్వగతో హ్యాత్మా కూటస్థో దోషవర్జితః ।
ఏక స్సభిద్యతే శక్త్యా మాయయా నస్వభావతః॥ 47

1. అద్భుత రా. ఉత్తరకాం. 10 స.

43 చైతన్య మంతఃకరణమునందు ప్రతిఫలించియున్నది. తత్ప్రతిబింబ విశిష్టంబయిన యంతఃకరణమునందే కర్తృత్వము గలుగుచున్నది. సాక్షిభూతుడయినచేతనునియందుఎంతమాత్రమును కర్తృత్వము లేదు. అజ్ఞానులు అపరిచ్ఛిన్నుండును, నిర్వికారుండును, సాక్షిభూతుండయిన చేతనుని గర్తయనియు జీవుడు యనియు భ్రాంతిచే బలుకుచున్నారు.

44 ఆత్మప్రతిబింబమయిన జీవుడును మిథ్యయే. మరియు నవిద్యోపాధి వలన నట్టి జ్ఞానము గలుగుట వలన బరస్పరాధ్యాసరూప మయిన అవిద్యవలనసృజింపబడినవానివలెనగుచున్నాడు. శుద్ధచిన్మాత్రరూప మయిన బ్రహ్మము సజాతీయ విజాతీయ స్వగతములు అను త్రివిధభేదములు లేనిది. కాని భేదముమాత్ర ముపాధిగుణాధ్యాసమువలన గల్పితము. వాస్తవము కాదని యెఱుంగనగును.

45 అటుల కల్పితభేదము గల అత్మప్రతిబింబరూపుడయిన జీవునికిని పూర్ణుడయిన యీశ్వరునకును తత్త్వమస్యాది మహావాక్యములచే నైక్యముపదేశింపబడు చున్నది. భేదమే కల్పితము కానియెడల నీ మహావాక్యోపదేశము నిరర్థకమగును,

46 మహావాక్యములచే నీ జీవాత్మ పరమాత్మల కభేదము తెలిసినంతనే యవిద్యయు, యవిద్యాకార్యములును దప్పక నశించును.

47 పరమాత్మ నిత్యుండును. సర్వగతుండును, కూటస్థుడును, దోష రహితుండును, ఒక్కరుండయ్యు మాయచే భిన్నునివలెనగుచున్నాడు గాని స్వభావముచే భిన్ను డగుటలేదు.

తస్మా దద్వైతమేవాహు ర్మునయః పరమార్థతః ।
భేదోవ్యక్తస్వభావేన సాచమాయాత్మసంశయా॥ 48
సర్వతః పాణిపాదోఽహ మంతర్యామీ సనాతనః ।
అపాణిపాదో జవనోఽగ్రహీతో హృది సంస్థితః॥ 49
అచక్షురపి పశ్యామి తథాఽకర్ణ శ్శృణోమ్యహం ।
వేదాహం సర్వమేవేదం నమాం జానాతి కశ్చన॥ 50
ప్రాహుర్మహాంతం పురుషం మామేకం తత్త్వదర్శినః।
నిర్గుణం పరమం వ్యోమా తద్జ్ఞానం సూరయో విదుః॥ 51
1ననాస్తి మత్పరంభూతం మాం విజ్ఞాయ విముచ్యతే। 51½
వక్ష్యే సమాహితమనాః శృణుష్వ పవనాత్మజ॥ 52
నాహం తపోభి ర్వివిధై ర్నదానేన నచేజ్యయా ।
శక్యోహి పురుషైర్జ్ఞాతు మృతేభక్తి మనుత్తమం॥ 53
2మాయా మాశ్రిత్య జాతోఽహం గృహే దశరథస్యహి ।
రామోఽహం లక్ష్మణో హ్యేవ శత్రుఘ్నో భరతోఽపిచ॥ 54
చతుర్ధాసంప్రభూతోఽహం కథితం తేఽనిలాత్మజ । 54½

1. అద్భుత రా. ఉత్తరకాం. 11 స.
2. అద్భుతరా. ఉత్తరకాం. 14 స.

48 కావున మునులందరు యథార్థముగా జీవాత్మ పరమాత్మల కభేదమును జెప్పుచున్నారు. భేద మవ్యక్తస్వభావముచే గల్పితము. మాయయు నాత్మ నాశ్రయించుకొని యున్నది. సర్వప్రాణులు నా యందే యుండుటవలన నేను సర్వతః పాణిపాదములు గలవాడ నయి యున్నాడను. అన్నిటియందును నేనే యుందును సనాతనుడను. పాణిపాదములు లేనివాడనయ్యు మిక్కిలి వేగముగా సంచరించువాడను, గ్రహించువాడను. హృదయాకాశమున నుందును.

50 నేత్రములు లేనివాడనయ్యు నన్నిటిని చూచుచుందును. కర్ణములు లేనివాడనయ్యు వినుచున్నాను. దీని నంతయు నే నెరుంగుదును. కాని యిది యంతయు న న్నెరుంగదు.

51-51½ తత్త్వదర్శులగు మునులు నన్నొక్కనినే మహాపురుషునిగా వచించుచున్నారు. విద్వాంసులు గుణములు లేనట్టి పరమగు వ్యోమముగా న న్నెరుంగుచున్నారు. నాకంటె నుత్తమమగు వస్తువు లేదు. న న్నెరింగినవాడు సంసార సముద్రమును దరించ గలడు.

52-53 ఓ వాయునందనుడగు హనుమంతుడా! ఏకాగ్రచిత్తుడవయి సావధానముగా వినుము. లోకమున పురుషులు భక్తియోగమున దప్ప వివిధవిధములగు తపంబులచేతను, దానంబులచేతను, యజ్ఞంబులచేతను, నన్నెరుంగంజాలరు.

54-54½ దశరథమహారాజుయొక్క గృహమున మాయ నాశ్రయించిన వాడనయి యిట్లవతరించియున్నాడను. నే నొక్కరుడనే. శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నులను నాలుగు రూపములుగా నవతరించి యున్నాడను. ఈ రహస్యమును నీకు మాత్రమే చెప్పితిని.

యేనేదం పఠ్యతే నిత్యం సంవాదో భవతో మమ। 55
జీవన్ముక్తో భవేత్సోఽపి సర్వపాపైః ప్రముచ్యతే। 55½
యశ్చైతచ్ఛృణుయాన్నిత్యం భక్తియుక్తో దృఢవ్రతః॥ 56
సర్వపాపవినిర్ముక్తో బ్రహ్మలోకే మహీయతే।
తస్మాత్సర్వప్రయత్నేన పఠితవ్యో మనీషిభిః॥ 57
నాపుత్ర శిష్యయోగిభ్యో దాతవ్యం హనుమన్క్వచిత్।
యదుక్త మేతద్విజ్ఞానం సాంఖ్యయోగ సమాశ్రయం। 58
* ఏతద్విజ్ఞాయ మద్భక్తో మద్భావాయోపపద్యతే। 58½

---

*వ్యా॥ ఏతదితి॥ ఏతేన శ్రీరామహృదయోపన్యాసేన శ్రీరామస్సగుణ ఇత్యుపాసితవ్యోవా. ఉత. నిర్గుణ ఏవేతి సంశయే సమాధాన ముచ్యతే। తథాహి। రామోత్తర తాపిన్యుపనిషది॥ శ్రు॥ ఓంతత్స ద్యత్పరం బ్రహ్మ రామ చంద్ర చిదాత్మకం, సోఽహమోం, ఇత్యాత్మనా ఆత్మాన మాదాయ మనసా బ్రహ్మణైకీకుర్యాత్।శ్రు॥సదా రామోఽహమస్మీతి తత్వతః ప్రవదంతి యే। న తే సంసారిణో నూనం రామ ఏవ న సంశయ ఇతి।

55½ నీకును, నాకును జరిగిన ఈసంవాదము నెవ్వరు శ్రద్ధగా జదువుచున్నాడో యాతడు సర్వపాపవిముక్తుండయి సంసారమునుండి మోక్షమును బడయగలడు.

56–57 ఎవ్వడు భక్తియుక్తుడై దృఢవ్రతుడయి యీ సంవాదమును వినుచున్నాడో యాతడు సమస్త పాపములనుండి విముక్తుండయి బ్రహ్మలోకమును బడయుచున్నాడు. కావున విద్వాంసులగువారీ సంవాదమును శ్రద్ధతో జదువవలయును.

58 పుత్రులకును, శిష్యులకును, యోగులకును, తప్ప తదితరులకో హనుమంతుడా! నాచే చెప్పబడిన యీ సాంఖ్యయోగాశ్రయమగు విజ్ఞానము నుపదేశింపరాదు.

58½ * నాయందు భక్తిగలవాడు దీని నెరింగి నా స్వరూపమును బొందగలడు.

---

* ఏతదిత్యాది శ్లోక వ్యాఖ్యానము :–

వ్యా॥ ఇట్టి యీ శ్రీరామహృదయోపన్యాసముచే శ్రీరామచంద్రుని సగుణుడుగా నుపాసన చేయవలయునా? లేక నిర్గుణుడుగా నుపాసన జేయవలయునా? యని సందియము గలుగుచున్నది. అందులకు సమాధానము చెప్పబడుచున్నది. రామతాపిన్యుపనిషత్తులందు – శ్రీరామచంద్ర పరబ్రహ్మస్వరూప మనునది యేది గలదో యదియే నేను – అని పరబ్రహ్మముతో జీవుడు తన మనమున నేకము సేయవలయును. నేనే శ్రీరాముడనని యెవరు యథార్థముగా ననుసంధానము జేయుచున్నారో వారు సంసారబంధమునుండి విముక్తులు కాగలరు. శ్రీరాముడే యగుచున్నాడు –

పునశ్చ రామతాపిన్యుపనిషది 1 అనువాకే - శ్రు॥ రమంతే యోగినోఽనంతే నిత్యానందే చిదాత్మని। ఇతి రామపదేనాసౌ పరబ్రహ్మాభిధీయతే॥ చిన్మయస్యాద్వితీయస్య నిష్కళస్యాఽశరీరిణః। ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా। ఇత్యాది శ్రీరామతత్త్వదృష్ట్యా నిర్గుణోపాసనం। శ్రీరామస్య శరీరదృష్ట్యా సగుణోపాసన మిత్యధికారభేదేన ప్రతిపాదితం। తత్త్వతో రామాదన్యత్కించిదపి నాస్తీత్యుక్తేః। సగుణ నిర్గుణభేదవాదో మృషైవ। యస్య యావా నధికారః స తథైవోపాసితవ్య ఇత్యేవ తాత్పర్యం॥ లోకే తావత్ - సగుణోపాసన మతిస్థాపకేన పరాశరభట్టర్ ఇతి ప్రఖ్యాతేన శ్రీ వేదాంతదేశిక మహాశయేనాపి। శ్రీ రామశరీరాంతర్వర్తినం పరమాత్మానం రామత్వేనోపాసితవ్యమి త్యస్మత్సిద్ధాంతానుసారేణైవోక్తం। పరవ్యూహ విభవార్చాంతర్యామ్యాది భగవద్రూపే ష్వపి అమూర్తం సత్। శాంతానంత నిర్గుణ పరబ్రహ్మరూపమస్తీతి తదేవ హరేః ప్రథమ్యస్థితి రితిచ ప్రతిపాదితం॥ చతుశ్శ్లోక్యా మంతిమే శ్లోకే॥ తథాహి. శ్లో॥ శాంతానంత మహావిభూతిసహితం యద్బ్రహ్మరూపం హరేః। మూర్తం బ్రహ్మతతోఽపి తత్ప్రియతరం రూపం యదత్యద్భుతం। యాన్యన్యాని యథా

అని యున్నది. మరియు రామతాపిన్యుపనిషత్తునందు 1వ యనువాకము - నాశము లేనివాడును, నిత్యానంద స్వరూపుడును, చిన్మయుడు నగు శ్రీరామునియందు యోగులు రమించుచున్నారు. కావున రామపదముచే పరబ్రహ్మమే చెప్పబడుచున్నది. చిన్మయుడును, అద్వితీయుండును, నిష్కళుండును, శరీరము లేనివాడగు బ్రహ్మమునకు రూపకల్పన ముపాసకుల సౌకర్యమునకే యని యెరుంగవలయును. ఇత్యాదికము కలదు. శ్రీరామతత్త్వదృష్టితో నిర్గుణోపాసనమును, శ్రీరామశరీరదృష్టితో సగుణోపాసనము - అని యధికారిభేదము ననుసరించి ద్వివిధోపాసనము చెప్పబడియున్నది. యథార్థముగా శ్రీరామునకంటె నితరములేవియు చెప్పబడియున్నది. సగుణ నిర్గుణ భేదవాదము మృషయే యగుచున్నది. ఎవ్వని కెంత యధికారము గలదో యతడా రామునటులే యుపాసన జేయవలయును. లోకమున సగుణోపాసనము జేయవలయును అను మతమును స్థాపించు పరాశరభట్టర్ అని ప్రసిద్ధి చెందిన శ్రీ వేదాంతదేశికాచార్యులవారున్నూ శ్రీరాముని శరీరమునందున్న పరమాత్మను శ్రీరాముడని యుపాసన జేయవలయును - అని యస్మత్సిద్ధాంతము ననుసరించియే చెప్పియున్నారు. పరవ్యూహ విభవార్చాంతర్యామి యున్నగు భగవంతుని రూపములలో నమూర్తమై శాంతానంత నిర్గుణ పరబ్రహ్మస్వరూపము గలదనియు నదియే హరికి ప్రథమస్థితి యనియు చతుశ్శ్లోకియందలి చివర శ్లోకమున చెప్పియున్నారు. ఎట్లన - శ్లో॥ శాంతానంతమహావిభూతిసహితం యద్బ్రహ్మరూపం హరేః, మూర్తం బ్రహ్మతతోఽపి తత్ప్రియతరం రూపం యదత్యద్భుతం। యా

సుఖం విహరతో రూపాణి సర్వాణితా, న్యాహుస్స్వైస్వై రను రూపరూపవిభవై ర్గాఢోపగూఢాని తే॥ తస్య వ్యాఖ్యా॥ శాం తానంత మహావిభూతి రపరం బ్రహ్మస్వరూపం హరేః, అమూర్తంప్రథమంరూపం-పునఃయన్మూర్తంవాసుదేవాత్మ కం హరేః ద్వితీయం పరం నామకం రూపం। తదపి ప్రియ తరం భక్తానా మిత్యర్థః। పున రత్యద్భుతం సంకర్షణాది వ్యూహాత్మకంరూపం,యత్తదపినామరూపాత్మకం.యథాసుఖ మేవతదుపాసకానామితి శేషః। అన్యాని యానిఅవతారాత్మక విభవాది రూపాణి స్వైస్వై రనురూపగాఢోపగూఢానీ త్యాహు రితి తాత్పర్యం। ఏతేన యేనకేనాపి భావేన రామోపాసన మధికార భేదేనోక్తం-సర్వ శ్రుతి స్మృతి పురాణేతిహాసాది ష్వపీతి। సర్వవస్యతే। అతఏవ స్కందోపనిషది॥ శ్రు॥ తుషేణ బద్ధో వ్రీహిస్స్యా త్తుషాభావేతు తండులః। ఏవంబద్ధ స్తథా జీవః కర్మనాశే సదాశివః॥ ఇతి ప్రతిపా దితః॥

న్యన్యాని యథాసుఖం విహరతో రూపాణి సర్వాణితా, న్యాహు స్స్వైస్వై రనురూప రూపవిభవై ర్గాఢోపగూఢానితే॥ అనగా శాంతా నంత మహావిభూతులతో గూడిన యే విష్ణువుయొక్క బ్రహ్మరూ పముగలదో అదియు శరీరములేక యమూర్తమయినది ప్రథమరూపము. మూర్తమయిన వాసుదేవాత్మకమగునది రెండవది యగు పరము అనురూపము. అది భక్తులకు ప్రియము. మరియు నత్యద్భుతమగు వ్యూహాత్మకమగు నారాయణరూప మేది గలదో యదియు యథా సుఖముగానుపాసకులకు ప్రియమయినదియే. తదితరములయినయవ తారాత్మకములగు విభవార్చ్యాది రూపము లేవిగలవో యవియును ఆయా యధికారుల కనురూపముగా నుపాసించుట కనుకూలము లై యున్నవి యని తాత్పర్యము. ఇందుచే జీవువి యందే రామోపాసనము సర్వశ్రుతిస్మృతి పురాణాదులయందును జెప్ప బడియున్నది. కావుననే స్కందోపనిషత్తునందు వడ్లు మొదలగు ధాన్యములు పొట్టుచే గప్పబడియున్నను, పొట్టును దీసివేసినయెడల నవియే బియ్యమగుచున్నవి. ఈ విధముగనే కర్మబద్ధుడయి యుండ జీవుడవియు కర్మనాశమున సదాశివపరబ్రహ్మ మవియును చెప్ప బడుచున్నాడు. అవి స్పష్టముగా చెప్పబడియున్నది.

¹ఇదం రహస్యం హృదయం మమాత్మనో
మయైవ సాక్షా త్కథితం తవానఘ ।
మద్భక్తిహీనాయ శఠాయ న త్వయా
దాతవ్య మైంద్రాదపి రాజ్యతోఽధికం॥ 59½

శ్రుత్వా రామోదితంసర్వం మారుతిర్జ్ఞానమాప్తవాన్॥ 60
యోఽతిభ్రష్టోఽతి పాపీ పరధనపరదారేషు నిత్యోద్యతో వా,
స్తేయీ బ్రహ్మఘ్న మాతా పితృవధ నిరతో యోగిబృం
దాపకారీ । యస్సంపూజ్యాభిరామం పఠతిచ హృదయం
రామచంద్రస్య భక్త్యా । యోగీంద్రైరప్యలభ్యం పదమిహ
లభతే సర్వదేవై స్సుపూజ్యం॥ 61

ఇతి శ్రీ రామాయణసారోద్ధారే ఉత్తరకాండే
ప్రథమభాగే తృతీయస్సర్గః.

1. అధ్యాత్మరా. 1 స.

59½ ఆత్మస్వరూపుడయిన నా యొక్క హృదయమనువీరహస్యము నో పాపరహితుడా ! నేనే స్వయముగా నీకు జెప్పియున్నాను. నా యందు భక్తిలేనివానికి, శఠునకు నీ శ్రీరామ హృదయమును ఇంద్రుని రాజ్యమునకంటె వేయిమడుంగు లధిక మిచ్చినను ఉపదేశింపకుము.

60 ఈ విధముగా శ్రీరామునిచే చెప్పబడిన శ్రీరామహృదయమును విని హనుమంతుడు జ్ఞానమును వడసెను.

61 ఎవ్వడు భ్రష్టుడో, పాపాత్ముడో, పరధన పరభార్యలను గోరువాడో, దొంగతనము సేయునో బ్రాహ్మణులను, మాతాపితరులను జంపునో, యోగుల కపకారము చేయునో యట్టివాడు సహితము శ్రీరాముని పూజించి, శ్రీరామహృదయమును భక్తితో జదువుచున్నయెడల - యోగిపుంగవులకు బొందరానిదియు, సర్వదేవతలచే పూజింపదగిన యుత్తమ మయిన కైవల్యపదమును బొందగలడు.

ఇట్లు శ్రీ రామాయణసారోద్ధారమున ఉత్తరకాండమున ప్రథమభాగమున
మూడవ సర్గము సమాప్తము.

అథ చతుర్థస్సర్గః

1ధ్యాత్వాహృదిస్థం ప్రణిపత్య మూర్ధ్నా
బద్ధాంజలి ర్వాయుసుతో మహాత్మా।
ఓంకార ముచ్చార్య విలోక్య దేవ
మంతశ్శరీరే నిహితం గుహాయాం॥ 1

రామం మహాత్మాన మచింత్యశక్తిం
సనంద ముఖ్యై స్తుత మప్రమేయం।
తుష్టావచ బ్రహ్మ మయైర్వచోభి
రానంద పూర్ణాయత మానసస్సన్॥ 2

త్వామేకమీశం పురుషం పురాణం।
ప్రాణేశ్వరం రామ మనంత యోగం।
నమామి సర్వాంతర సన్నివిష్టం
ప్రచేతసం బ్రహ్మమయం పవిత్రం॥ 3

పశ్యంతి త్వాం మునయో బ్రహ్మయో ం
దాంతాశ్శాంతా విమలం రుక్మవర్ణం।
ధ్యాత్వాత్మస్థం చాచలంస్వే శరీరే
కవింపరేభ్యః పరమం పరంచ॥ 4

1. అమృతోత్తర కాండే 15 స.

నాల్గవసర్గము

1 అంత మహాత్ముడగు వాయునందనుడు ఓంకారము నుచ్చరించి తన హృదయగుహ యందున్న రామదేవునికి శిరంబున నమస్కరించి చేతులు జోడించుకొని యా దేవుని జూచి -

2 ఆనందపూర్ణ మానసుడయి సనక సనందనాది మునిపుంగవులచే స్తోత్రము చేయబడినవాడును, ప్రమాణాతీతుండును, అకుంఠ శక్తియు, మహాత్ముండు నగు శ్రీరామచంద్రుని బ్రహ్మమయంబు లగు వచనంబులచే నీ విధముగ స్తోత్రము జేసెను.

3 ఓ దేవా! పురాణపురుషుండును, జగదీశ్వరుండును, ప్రాణేశ్వరుండును, అనంతయోగయుక్తుండును యోగహృదయములయందు రమించువాడును, అన్నిటియందు నుండువాడును, ప్రచేతసుడును, బ్రహ్మమయుండును, పవిత్రుండు నగు నీకు నమస్కరించుచున్నాడను.

